# Social Science
## సాంఘిక శాస్త్రం

# OUR PASTS
## మన గతాలు

8

विद्यया ऽ मृतमश्नुते

एन सी ई आर टी
NCERT

0864



Free distribution by Samagra Shiksha, Government of Andhra Pradesh

Social Science

Our Pasts

8th Class



State Council of Educational Research & Training
Andhra Pradesh

www.schools360.in

सत्यमेव जयते

# CONSTITUTION OF INDIA

## Preamble

WE, THE PEOPLE OF INDIA, having
solemnly resolved to constitute India into a
SOVEREIGN SOCIALIST SECULAR DEMOCRATIC REPUBLIC
and to secure to all its citizens:
JUSTICE
Social, economic and political;
LIBERTY
of thought, expression, belief, faith and worship;
EQUALITY
of status and of opportunity; and to
promote among them all
FRATERNITY
assuring the dignity of the individual and the unity and
integrity of the Nation;
IN OUR CONSTITUENT ASSEMBLY
this twenty-sixth day of November, 1949, do
HEREBY ADOPT, ENACT AND GIVE TO
OURSELVES THIS CONSTITUTION

## భారత రాజ్యాంగం - పౌర విధులు

1. రాజ్యాంగమునకు బద్ధుడై వుండుట, దాని ఆదర్శాలను, సంస్థలను, జాతీయ పతాకమును,జాతీయ గీతమును గౌరవించుట;
2. జాతీయ స్వాతంత్ర్య పోరాటమునకు స్ఫూర్తినిచ్చిన ఉన్నతాదర్శములను మనస్సుయందు ఉంచుకొని వాటిని అనుసరించుట;
3. భారత సార్వభౌమత్వం, ఐక్యత, అఖండతను సమర్థించుట మరియు సంరక్షించుట.
4. దేశమును రక్షించుట మరియు కోరినపుడు జాతికి సేవ చేయుట;
5. భారత ప్రజల మధ్య మత, భాష, ప్రాంతీయ, వర్గ వైవిధ్యములను అధిగమించి, సామరస్యమును, సోదర భావమును పెంపొందించుట, స్త్రీల గౌరవం తగ్గించు ఆచారములను విడనాడుట;
6. మన ఉమ్మడి సంస్కృతినీ, సుసంపన్న సంప్రదాయాలను గౌరవించి రక్షించుట;
7. అడవులు, సరస్సులు, నదులు, అడవి జంతువులతో సహా ప్రాకృతిక పరిసరాలను కాపాడి అభివృద్ధి చేయుట మరియు సమస్త జీవుల యెడల కరుణార్ద్రత కలిగి వుండుట.
8. శాస్త్రీయ దృక్పథాన్ని, మానవతావాదాన్ని, జిజ్ఞాసను, సంస్కరణ తత్వాన్ని పెంపొందించుకొనటం;
9. ప్రజల ఆస్తిని సంరక్షించుట, హింసను విడనాడుట;
10. ప్రయత్నాలు, సాధనల ఉన్నతస్థాయిలను నిరంతరం అందుకొనునట్లుగా వైయక్తిక, సమిష్టి కార్య రంగాలన్నింటిలో శ్రేష్ఠత కోసం, కృషి చేయుట ప్రాథమిక కర్తవ్యమై వుండవలెను.
11. ఆరు నుండి పద్నాలుగు సంవత్సరముల వయస్సు కలిగిన బాలునికి లేదా బాలికకు తల్లి తండ్రి లేదా సంరక్షకునిగావున్న వ్యక్తి తనబిడ్డ లేదా సందర్భానుసారము తన సంరక్షితునికి విద్యార్జనకు అవకాశములు కల్పించవలెను.

(అధికరణం 51 A)

## విద్యాహక్కు చట్టం

6 నుండి 14 సంవత్సరముల పిల్లలందరికి ఉచిత నిర్బంధ ఎలిమెంటరీ విద్యనందించడానికి ఉద్దేశించబడినవి. ఇది ఏప్రిల్ 1, 2010 నుండి అమల్లోకి వచ్చింది.

**చట్టంలోని ముఖ్యాంశాలు:**

- పిల్లలందరికి అందుబాటులో పాఠశాలలను ఏర్పాటుచేయాలి.
- పాఠశాలలకు మౌలిక వసతులను కల్పించాలి.
- పిల్లలందరిని వయస్సుకు తగిన తరగతిలో చేర్పించాలి.
- వయస్సుకు తగ్గ తరగతిలో చేర్చిన తర్వాత తోటి వారితో సమానంగా ఉండటానికి ప్రత్యేకశిక్షణ ఇప్పించాలి.
- ప్రత్యేక అవసరాలు కల్గిన పిల్లలకు సాధారణ పిల్లలతోపాటు విద్యకొనసాగించడానికి తగువసతులు ఏర్పాట్లు చేయాలి.
- బడిలో చేర్చుకోడానికి ఎలాంటి పరీక్షలు నిర్వహించరాదు. ఎటువంటి రుసుము, చార్జీలు వసూలు చేయరాదు.
- బడిలో చేరిన పిల్లల పేరు తీసివేయడం, అదే తరగతిలో కొనసాగించడం చేయరాదు.
- పిల్లల్ని శారీరకంగా, మానసికంగా హింసించరాదు.
- వయస్సు నిర్ధారణ పత్రం, ఇతర ధృవీకరణ పత్రాలు లేవనే కారణం చేత పిల్లలకు బడిలో ప్రవేశాన్ని నిరాకరించరాదు.
- తగిన అర్హతలున్న వారిని మాత్రమే ఉపాధ్యాయులుగా నియమించాలి.
- పిల్లలు నిర్దేశించిన సామర్థ్యాలు సాధించేలా బోధనాభ్యసనం, మూల్యాంకనం ఉండాలి.
- ఎలిమెంటరీ విద్య పూర్తయ్యేవరకు పిల్లలకు ఎలాంటి బోర్డు పరీక్షలు నిర్వహించరాదు.
- పద్నాలుగు సంవత్సరాలు పూర్తయినప్పటికినీ, ఎలిమెంటరీ విద్య పూర్తయ్యేవరకు పాఠశాలలో పిల్లలు కొనసాగవచ్చును.
- బలహీన వర్గాలకు, ప్రతికూల పరిస్థితులను ఎదుర్కొంటున్న బృందాలకు చెందిన పిల్లలు ఏ విధమైన వివక్షతకు గురికాకుండా చూడాలి.
- రాజ్యాంగంలో పొందుపరిచిన విలువలకు అనుగుణంగా, విద్యార్థులను భయం, ఆందోళనకు గురిచేయని రీతిలో వారి సర్వతోముఖాభివృద్ధికి తోడ్పడే పాఠ్యప్రణాళిక రూపొందించాలి.

www.schools360.in

## Text Book Development Committee

Sri **S. Suresh Kumar,** I.A.S

Commissioner of School Education & State Project Director, Samagra Shiksha AP

Smt. **Vetriselvi. K,** I.A.S

Special Officer, English Medium Project, O/o CSE, AP

Dr. **B. Pratap Reddy,** MA., B.Ed., Ph.D.

Director, SCERT, AP

Sri **K. Ravindranadh Reddy,** M.A., B.Ed.

Director - Govt. Text book Press, AP

## Programme Co-ordinators

Dr. **G. Kesava Reddy**
Prof. C&T, SCERT, AP

Smt. **V. Swarnalatha**
Lecturer, C&T, SCERT, AP

## Subject Co-ordinator

Dr. **K. Saritha**
Prof. T.E, SCERT, AP

## Asst. Subject Co-ordinator

Smt. **Ch. Siva Kumari**
Lecturer, SCERT, AP

## Technical Co-ordinator

Dr. **Ch.V.S. Ramesh Kumar**
Lecturer, SCERT, AP

**Published by Samagra Shiksha, Government of Andhra Pradesh, Amaravati.**

www.schools360.in

© Government of Andhra Pradesh, Amaravati

*First Published 2022*
*New Impression - 2023*

**All rights reserved**

No part of this publication may be reproduced, stored in a retrieval system, or transmitted, in any form or by any means without the prior permission in writing of the publisher, nor be otherwise circulated in any form of binding or cover other than that in which it is published and without a similar condition including this condition being imposed on the subsequent purchaser.

The copyright holder of this book is the Commissioner of School Education, Amaravati, Andhra Pradesh.

This book has been printed on 70 G.S.M. SS Maplitho
Title Page 200 G.S.M. White Art Card

**Free distribution by Samagra Shiksha, Government of Andhra Pradesh**

Printed in India
at the A.P. Govt. Text Book Press
Amaravati
Andhra Pradesh

www.schools360.in

## Translation Editors

Sri **K. Dasapathi Rao**
Lecturer (Rtd), STPM Govt IASE,
Nellore Dist,

Dr. **Aravínd Kumar**
Professor, Dravidian University,
Kuppam, Chittoor Dist.

Dr. **Kasimsetty Satyanarayana**
LLb,Pgdcpa, Net(qualified)Reader in
history(retired)Bvk college,Visakhapatnam.

Smt. **G. Sudha Lakshmi**
Lecturer , SCERT, AP

## Translators

Sri **AM. Srinivasarao**
Gazetted Headmaster, KVVR ZP High School,
Ananthavaram, Bapatla District

Sri **Molabanti Venkateswarlu**
Gazetted Headmaster, ZP Girls High School,
Epurupalem, Chirala (Md), Bapatla Dist.

Sri **KSV. Krishna Reddy**
Gazetted Headmaster, ZPHS,
Ethakota, East Godavari Dist.

Dr. **D.Vani Prabha** (SA)
ZPHS, Gorripudi, Karapa mandal,
Kakinada dist.

Sri **Kunati Suresh** (SA)
ZPHS, Urandur, Srikalahasti Mandal,
Tirupati Dist.

Sri **Chapala Sudhakar** (SA)
ZPHS, Nagavaram, Chitvel Mandal,
Annamayya Dist.

Smt. **M.Swarna Latha**
ZPHS Rachapalli, Vontimitta Mandal,
Kadapa, Dist.

Sri **D. Siva Reddy**
ZPHS, Ramireddypalli,
vempalli mandal, kadapa district.

Sri **S. Baba Fakruddin** (TGT)
MJPAPBCWR School For Boys, PERUR
Ramagiri Mandal, Anantapur Dist.

Smt. **D. Krishnaveni**
Care and share MCH School,
Vijayawada, NTR Dist

Smt. **G. Sesha Varalakshmi** (SA)
ZPHS Girls Epurupalem, Chirala Mandal,
Bapatla District.

Smt. **T.L. Sailaja**
Faculty, SCERT, AP

**DTP & Layout Designing : Stockassortment, Bapatla.**

www.schools360.in

# TEXTBOOK DEVELOPMENT COMMITTEE (NCERT)

**Chairperson, Advisory Committee for Textbooks in Social Science**

Hari Vasudevan, *Professor,* Department of History, University of Calcutta, Kolkata

**Chief Advisor**

Neeladri Bhattacharya, *Professor*, Centre for Historical Studies, Jawaharlal Nehru University, New Delhi

**Members**

Anil Sethi, *Professor*, Department of Education in Social Sciences, NCERT, New Delhi

Anjali Khullar, *PGT*, History, Cambridge School, New Delhi

Archana Prasad, *Associate Professor*, Centre for Jawaharlal Nehru Studies, Jamia Millia Islamia, New Delhi

Janaki Nair, *Professor*, Centre for Studies in Social Sciences, Kolkata

Prabhu Mohapatra, *Associate Professor*, University of Delhi, Delhi

Ramachandra Guha, *Freelance Writer*, anthropologist and historian, Bangalore

Rashmi Paliwal, Eklavya, Hoshangabad, Madhya Pradesh

Sanjay Sharma, *Associate Professor*, Zakir Husain College, University of Delhi, New Delhi

Satwinder Kaur, *PGT*, History, Kendriya Vidyalaya No. 1, Jalandhar, Punjab

M. Siraj Anwar, *Professor*, PPMED, NCERT, New Delhi

Smita Sahay Bhattacharya, *PGT*, History, Blue Bells School, New Delhi

Tanika Sarkar, *Professor*, Centre for Historical Studies, Jawaharlal Nehru University, New Delhi

Tapati Guha-Thakurta, *Professor*, Centre for Studies in Social Sciences, Kolkata

**Member-coordinator**

Reetu Singh, *Assistant Professor,* History, Department of Education in Social Sciences, NCERT, New Delhi

www.schools360.in

# FOREWORD

The National Curriculum Framework, 2005, recommends that children's life at school must be linked to their life outside the school. This principle marks a departure from the legacy of bookish learning which continues to shape our system and causes a gap between the school, home and community. The syllabi and textbooks developed on the basis of NCF signify an attempt to implement this basic idea. They also attempt to discourage rote learning and the maintenance of sharp boundaries between different subject areas. We hope these measures will take us significantly further in the direction of a child-centred system of education outlined in the National Policy on Education (1986).

The success of this effort depends on the steps that school principals and teachers will take to encourage children to reflect on their own learning and to pursue imaginative activities and questions. We must recognise that, given space, time and freedom, children generate new knowledge by engaging with the information passed on to them by adults. Treating the prescribed textbook as the sole basis of examination is one of the key reasons why other resources and sites of learning are ignored. Inculcating creativity and initiative is possible if we perceive and treat children as participants in learning, not as receivers of a fixed body of knowledge.

These aims imply considerable change in school routines and mode of functioning. Flexibility in the daily time-table is as necessary as rigour in implementing the annual calendar so that the required number of teaching days are actually devoted to teaching. The methods used for teaching and evaluation will also determine how effective this textbook proves for making children's life at school a happy experience, rather than a source of stress or boredom. Syllabus designers have tried to address the problem of curricular burden by restructuring and reorienting knowledge at different stages with greater consideration for child psychology and the time available for teaching. The textbook attempts to enhance this endeavor by giving higher priority and space to opportunities for contemplation and wondering, discussion in small groups, and activities requiring hands-on experience.

www.schools360.in

NCERT appreciates the hard work done by the textbook development committee responsible for this book. We wish to thank the Chairperson of the Advisory Committee for Textbook in Social Science, Professor Hari Vasudevan and the Chief Advisor for this book, Professor Neeladri Bhattacharya for guiding the work of this committee. Several teachers contributed to the development of this textbook; we are grateful to their principals for making this possible. We are indebted to the institutions and organisations, which have generously permitted us to draw upon their resources, material and personnel. We are especially grateful to the members of the National Monitoring Committee, appointed by the Department of Secondary and Higher Education, Ministry of Human Resource Development under the Chairpersonship of Professor Mrinal Miri and Professor G. P. Deshpande, for their valuable time and contribution. As an organisation committed to systemic reform and continuous improvement in the quality of its products, NCERT welcomes comments and suggestions which will enable us to undertake further revision and refinement.

*Director*
National Council of Educational
Research and Training

New Delhi
*30 November 2007*

# Foreword

The Government of Andhra Pradesh has committed to adopt the National Educational Policy (NEP)- 2020, framed by the Government of India in 2020. As a part of its implementation, the Government of Andhra Pradesh wants to introduce several reforms in its education system, including School Education. One of the reforms is the introduction of NCERT curriculum in a phased manner, from class 8th onwards. It aims to transform the standards of students from local to national, thereby to the global level. As a part of the curricular reforms, the APSCERT has translated the NCERT Social Studies Textbook for Class 8th (Our Pasts) into Telugu language with the consent of the NCERT, to meet the guidelines of NEP-2020, which is giving high priority for Local Language along with English.

This textbook comprises of 10 chapters, which seems to be important for a class 8 student to understand his/her own country's recent history that has a significant impact on his/her present day life. First we tried to explain the significance of history periods. Then we talked about the capturing of power by the English company in India. Then we brought a vivid discussion on the policies of company which elevated the company position in India. Then we introduced the impact of policies on Indian society, economy and politics. Thereafter the struggle against the company and the British is introduced. To make this text book more relevant and to highlight the problem of social divisions, we also introduced the topics like women, caste and reform. Finally we talked about the major initiatives brought in India after independence. The gap generated due to implementation of NCERT syllabus will be filled by teacher's training handbook.

www.schools360.in

Regarding the features of the Textbook -QR codes are placed wherever possible to provide additional detailed information to the students. Self-learning activities are given wherever possible, to adopt the principle of Learning by Doing. Colourful pictures, tables, and graphs are provided to absorb the content quickly. Learning Outcomes are designed for every lesson to identify the targets of learning. Keywords are given for every lesson to recall the major concepts and words. And finally, questions are framed to generate comprehension, analysis, and critical Higher Order Thinking of the concepts.

We are grateful to Sri Y.S. Jagan Mohan Reddy, Honourable Chief Minister, Government of Andhra Pradesh, for being our source of inspiration to carry out this extensive reform in the education department. We extend our gratitude to Sri Botcha Satyanarayana, Hon'ble Minister for Education, Government of Andhra Pradesh, for striving towards qualitative education. Our special thanks to Sri Budithi Rajsekhar IAS, Special Chief Secretary to Government, School Education Department, Andhra Pradesh, and Sri S. Suresh Kumar, IAS, Commissioner of School Education and State Project Director, Samagra Shiksha, Andhra Pradesh Smt. Vetriselvi. K, IAS, Special Officer, English Medium Project, Andhra Pradesh, for their constant motivation and guidance. We convey our special thanks to the NCERT for their cooperation and assistance in adopting their curriculum. We also thank our coordinators, editors, translators, and layout designers for contributing in developing this Textbook. We invite constructive feedback from the teachers and the parents to further refine the reader.

***Dr. B. Pratap Reddy***
Director
SCERT – Andhra Pradesh

# ACKNOWLEDGEMENTS

The book is the product of a collective effort of a large number of historians, educationists and teachers. The chapters were written and revised over several months. They evolved through discussions in workshops, and exchanges of ideas through emails, with each member contributing their skill in many different ways. All of us learnt a lot in the process.

Many individuals and institutions helped in the production of the book. Professor Muzaffar Alam and Dr Kumkum Roy read drafts and offered suggestions for change. We drew upon the image collections of several institutions in illustrating the book. A number of photographs of the city of Delhi and of the events of 1857 are from the Alkazi Foundation for the Arts. Many of the nineteenth-century illustrated books on the British Raj are to be found in the valuable India Collection of the India International Centre. We are particularly glad that Sunil Janah, now 90 years of age, has given us permission to reproduce his photographs. From the early 1940s, he has explored the tribal areas and recorded with his camera the daily life of different communities. Some of these photographs are now published (*The Tribals of India*, Oxford University of Press, 2003), and many are at the Indira Gandhi National Centre for Arts.

Shalini Advani and Shyama Warner have done several rounds of editing with care and understanding, suggesting changes, tracking mistakes and improving the text in innumerable ways. We thank them both for their involvement in the project.

We have made every effort to acknowledge credits, but we apologise in advance for any omission that may have inadvertently taken place.

www.schools360.in

**FOR EXTENDED LEARNING**

0864PGVI

You may access the following chapters through QR Code.

- Colonialism and the City
- The Changing World of Visual Arts.

These chapters were printed in the previous textbooks, the same are being provided in digital mode for extended learning.

# CREDITS

**Individuals**

Sunil Janah (Ch. 4, Figs. 4, 8, 9, 10)

**Institutions**

The Alkazi Foundation for the Arts (Ch. 5, Fig. 11)
Victoria Memorial Museum (Ch. 5, Fig. 1)

**Books**

Andreas Volwahsen, *Imperial Delhi: The British Capital of the Indian Empire* (Ch. 1, Fig. 4)

C.A. Bayly, ed., *An Illustrated History of Modern India,1600-1947* (Ch. 1, Fig.1; Ch. 2, Figs. 5, 12; Ch. 3, Fig. 1)

Colesworthy Grant, *Rural Life in Bengal* (Ch. 3, Figs. 8, 9, 11, 12, 13)

Colin Campbell, *Narrative of the Indian Revolt from its Outbreak to the Capture of Lucknow* (Ch. 5, Figs. 3, 5, 6, 7, 8)

Gautam Bhadra, *From an Imperial Product to a National Drink: The Culture of Tea Consumption in Modern India* (Ch. 1, Fig. 2)

Matthew H. Edney, *Mapping an Empire: The Geographical Construction of British India, 1765-1843* (Ch. 1, Fig. 1)

R.H. Phillimore, *Historical Records of the Survey of India* (Ch. 1, Fig. 6)

Robert Montgomery Martin, *The Indian Empire* (Ch. 1, Fig. 7; Ch. 2, Fig. 1; Ch. 5, Figs. 7, 9)

Rudrangshu Mukherji and Pramod Kapoor, *Dateline –1857: Revolt Against the Raj* (Ch. 5, Figs. 2, 7)

Susan S. Bean, *Yankee India: American Commercial and Cultural Encounters with India in the Age of Sail, 1784-1860* (Ch. 2, Fig. 8; Ch. 3, Fig. 2)

Susan Stronge, ed., *The Arts of the Sikh Kingdom* (Ch. 2, Fig. 11)

Tiziana and Gianni Baldizzone, *Hidden Tribes of India* (Ch. 4, Figs. 1, 2, 5, 6, 7)

www.schools360.in

# CREDITS

**Institutions**

The Osian Archive and Library Collection, Mumbai (Ch. 6, Figs. 1, 8)

Nehru Memorial Museum and Library, New Delhi (Ch. 8, Figs. 4, 5, 7, 13; Ch. 10, Figs. 1, 2, 4, 6, 7, 9)

Photo Division, Government of India, New Delhi (Ch. 9, Fig. 20; Ch. 10, Figs. 3, 10)

**Journals**

*The Illustrated London News* (Ch. 8, Fig. 15)

www.schools360.in

**Books**

Aman Nath and Jay Vithalani, *Horizons: The Tata-India Century, 1904-2004* (Ch. 6, Figs. 10, 14, 15)

C.A. Bayly, ed., *An Illustrated History of Modern India, 1600-1947* (Ch. 6, Fig.11; Ch. 7, Figs. 2, 4, 6; Ch. 9, Figs. 3, 4, 5, 10 )

Jan Breman, *Labour Bondage in Western India* (Ch. 8, Fig. 11)

Jyotindra Jain and Aarti Aggarwal, *National Handicrafts and Handloom Museum*, New Delhi, Mapin (Ch. 6, Figs. 4, 5)

Malavika Karlekar, *Re-visioning the Past* (Ch. 8, Figs. 6, 8; Ch. 7, Fig. 11)

Marina Carter, *Servants, Sirdars and Settlers* (Ch. 8, Fig. 9)

Peter Ruhe, *Gandhi* (Ch. 9, Figs. 1, 6, 12, 13, 14, 16, 17, 18, 19, 21)

Susan S. Bean, *Yankee India: American Commercial and Cultural Encounters with India in the Age of Sail, 1784-1860* (Ch. 8, Figs. 3, 7)

U.Ball, *Jungle Life in India* (Ch. 6, Fig. 12)

Verrier Elwin, *The Agaria* (Ch. 6, Fig. 13)

*Textiles for Temple Trade and Dowry, Collection Sanskriti Museum of Everyday Art* (Ch. 6, Figs. 2, 6)

# Contents

## Semester - 1

1. How, When and Where -12
ఎలా, ఎప్పుడు – ఎక్కడ

2. From Trade to Territory The Company Establishes Power -28
వాణిజ్య స్థావరాల నుంచి సామ్రాజ్య స్థాపన వరకు కంపెనీ అధికార స్థాపన

3. Ruling the Countryside -62
గ్రామీణ ప్రాంతాల పరిపాలన

4. Tribals, *Dikus* and the Vision of a Golden Age -88
గిరిజనులు, దికూలు – ఒక స్వర్ణ యుగ వీక్షణ

5. When People Rebel 1857 and After -112
**1857** ప్రజా తిరుగుబాటు – అనంతర పరిణామాలు

## Semester - 2

6. Weavers, Iron Smelters and Factory Owners -140
చేనేత కార్మికులు, ఇనుము శుద్ధి చేయువారు, కర్మాగార యజమానులు

7. Civilising the “Native”, Educating the Nation -172
“స్థానికులను” నాగరికులుగా చేయుట, దేశానికి విద్యను అందించడం

8. Women, Caste and Reform -198
మహిళలు, కులాలు– సంస్కరణలు

9. The Making of the National Movement: 1870s–1947 -228
భారత జాతీయ ఉద్యమం: **1870--1947**

10. India After Independence -266
స్వాతంత్ర్యానంతర భారతదేశం



P1H1I7
**Teacher Corner**

V1Z5X8
**Student Corner**

www.schools360.in


www.schools360.in

**The British Resident at the court of Poona concluding a treaty, 1790**

**1790లో బ్రిటీష్ నివాసి పూనా కోర్టులో ఒక ఒప్పందం చేసుకుంటున్నాడు**

# 1 How, When and Where

0864CH01




*Fig. 1 – Brahmans offering the Shastras to Britannia, frontispiece to the first map produced by James Rennel, 1782*

Rennel was asked by Robert Clive to produce maps of Hindustan. An enthusiastic supporter of British conquest of India, Rennel saw preparation of maps as essential to the process of domination. The picture here tries to suggest that Indians willingly gave over their ancient texts to Britannia – the symbol of British power – as if asking her to become the protector of Indian culture.

## How Important are Dates?

There was a time when historians were fascinated with dates. There were heated debates about the dates on which rulers were crowned or battles were fought. In the common-sense notion, history was synonymous with dates. You may have heard people say, "I find history boring because it is all about memorising dates." Is such a conception true?

History is certainly about changes that occur over time. It is about finding out how things were in the past and how things have changed. As soon as we compare the past with the present we refer to time, we talk of "before" and "after".

Living in the world we do not always ask historical questions about what we see around us. We take things for granted, as if what we see has always been in the world we inhabit. But most of us have our moments of wonder, when we are curious, and we ask questions that actually *are* historical. Watching someone sip a cup of tea at a roadside tea stall you may wonder – when did people begin to drink tea or coffee? Looking out of the window of a train you may ask yourself – when were railways built and how did people travel long distances before the age of railways? Reading the newspaper in the morning you may be curious to know how people got to hear about things before newspapers began to be printed.

**Activity**

**Look carefully at Fig.1 and write a paragraph explaining how this image projects an imperial perception.**

www.schools360.in

# 1 ఎలా, ఎప్పుడు - ఎక్కడ

Q6Q7H3

## తేదీలకు ఎంత ప్రాధాన్యత ఉంది?

చరిత్రకారులు తేదీలకు ఎంతో ప్రాముఖ్యత ఇచ్చే ఒక కాలం ఉండేది. పాలకులు సింహాసనాలను అధిష్టించిన తేదీలు, యుద్ధాలు జరిగిన తేదీల గురించి ఎంతో తీవ్ర వాదోపవాదాలు జరిగేవి. సాధారణ పరిభాషలో చరిత్ర అంటే తేదీలు అని భావిస్తారు. "చరిత్ర అంటే తేదీలు బట్టీ పట్టడమే. అందుకే నాకు చరిత్ర అంటే ఇష్టం ఉండదు" అని జనం అనుకోవడం మీరు వినే ఉంటారు. ఇలాంటి భావన సరియైనదేనా?

కొంత కాల వ్యవధిలో జరిగే మార్పుల గురించి చరిత్ర చెబుతుంది. గతంలో పరిస్థితులు ఎలా ఉండేవి, ప్రస్తుతం ఎలా మార్పు చెందాయి. అనేది తెలుసుకోవడమే చరిత్ర. గతాన్ని వర్తమానంతో పోల్చేటప్పుడు కాలం గురించి చెప్పవలసి వస్తుంది. అప్పుడు మనం 'ముందు', 'తరువాత' అంటాం.

సాధారణ పరిస్థితులలో మనం చరిత్రకు సంబంధించిన ప్రశ్నలు అడగం. ఉన్న పరిస్థితులను యధాతధంగా తీసుకుంటాం. ఇవి ఎప్పుడూ ఇలాగే ఉంటూ ఉన్నాయి అని భావిస్తాము. మనలో చాలా మంది 'అద్భుతాలు' అని భావించే కొన్ని క్షణాలు ఉంటాయి. మనం చాలా ఆసక్తిగా ఉన్నప్పుడు, చరిత్రకు సంబంధించిన ప్రశ్నలు అడుగుతాము. ఎవరైనా ఒక వ్యక్తి రోడ్డు ప్రక్కన టీస్టాల్‌లో టీ త్రాగుతూ ఉండటం గమనించి ప్రజలు ఎప్పటి నుండి టీ లేదా కాఫీ త్రాగడం ప్రారంబించారని నీవు ఆశ్చర్యపోవచ్చు. రైలు కిటికీలో నుంచి నీవు చూసినప్పుడు ఈ రైల్వేలు ఎప్పుడు నిర్మించారు, రైల్వేలు రాక ముందు ప్రజలు ఇంత దూరాలు ఎలా ప్రయాణించేవారు? అనే ఆలోచనలు రావచ్చును. ఉదయాన్నే వార్తా పత్రిక చదివేటప్పుడు వార్తా పత్రికల ప్రచురణ లేనప్పుడు ప్రజలు వార్తలు ఎలా తెలుసుకునేవారు అనే ఆలోచనలు వస్తూ ఉంటాయి.




***చిత్రం 1–*** *బ్రాహ్మణులు బ్రిటానియాకు శాస్త్రాలు ఇస్తున్నారు. 1782 లో జేమ్స్ రెనేల్ చే చిత్రీకరించబడిన మొదటి పటపు ముఖ చిత్రం.*

భారతదేశపు మ్యాప్‌లు తయారు చేయమని రాబర్ట్ క్లైవ్, రెనేల్‌ను అడిగాడు. ఆంగ్లేయులు భారతదేశాన్ని ఆక్రమించడానికి, ఆధిక్యత ప్రదర్శించడానికి మ్యాపులు అవసరమని రెనేల్ భావించాడు. ఈ బొమ్మలో భారతీయులు పురాతన భారతీయ గ్రంధాలను ఉద్దేశపూర్వకంగా బ్రిటీష్ వారికి ఇచ్చినట్లు చూపబడింది. బ్రిటీష్ ఆధిపత్యానికి చిహ్నంగా భారతీయ సంస్కృతిని కాపాడవలసినదిగా మనమే బ్రిటీష్ వారిని కోరినట్లు చూపబడింది.

### ➤ కృత్యం

పైన చెప్పబడిన ఒకటవ చిత్రాన్ని జాగ్రత్తగా గమనించండి. సామ్రాజ్యవాద భావనను ఈ చిత్రం ఎలా ప్రతిబింబిస్తుందో ఒక పేరాలో వివరించండి.

www.schools360.in

All such historical questions refer us back to notions of time. But time does not have to be always precisely dated in terms of a particular year or a month. Sometimes it is actually incorrect to fix precise dates to processes that happen over a period of time. People in India did not begin drinking tea one fine day; they developed a taste for it over time. There can be no one clear date for a process such as this. Similarly, we cannot fix one single date on which British rule was established, or the national movement started, or changes took place within the economy and society. All these things happened over a stretch of time. We can only refer to a span of time, an approximate period over which particular changes became visible.

Why, then, do we continue to associate history with a string of dates? This association has a reason. There was a time when history was an account of battles and big events. It was about rulers and their policies. Historians wrote about the year a king was crowned, the year he married, the year he had a child, the year he fought a particular war, the year he died, and the year the next ruler succeeded to the throne. For events such as these, specific dates can be determined, and in histories such as these, debates about dates continue to be important.

As you have seen in the history textbooks of the past two years, historians now write about a host of other issues, and other questions. They look at how people earned their livelihood, what they produced and ate, how cities developed and markets came up, how kingdoms were formed and new ideas spread, and how cultures and society changed.




***Fig. 2*** *– Advertisements help create taste*

Old advertisements help us understand how markets for new products were created and new tastes were popularised. This 1922 advertisement for Lipton tea suggests that royalty all over the world is associated with this tea. In the background you see the outer wall of an Indian palace, while in the foreground, seated on horseback is the third son of Queen Victoria of Britain, Prince Arthur, who was given the title Duke of Connaught.

## Which dates?

By what criteria do we choose a set of dates as important? The dates we select, the dates around which we compose our story of the past, are not important on their own. They become vital because we focus on a particular set of events as important. If our focus of study changes, if we begin to look at new issues, a new set of dates will appear significant.

Consider an example. In the histories written by British historians in India, the rule of each Governor-General was important. These histories began with the rule of the first Governor-General, Warren Hastings, and ended with the last Viceroy, Lord Mountbatten. In separate chapters we read about the deeds of others –

www.schools360.in

అలాంటి చారిత్రక ప్రశ్నలన్నీ మనల్ని కాలం అనే భావనవైపు తీసుకొని వెళ్తాయి. కాని కాలాన్ని ఒక నిర్దిష్ట సంవత్సరమని, నెల అని ఖచ్చితంగా చెప్పలేము. కొంత కాల వ్యవధిలో జరిగిన మార్పులను ఒక్కోసారి ఖచ్చితమైన తేదీలలో జరిగాయని చెప్పడము సరైనది కాదు. భారతదేశంలో ప్రజలు టీ త్రాగడం ఒక్క రోజులో ప్రారంభం కాలేదు. భారతీయులు ఈ అభిరుచిని కొంత కాల వ్యవధిలో మాత్రమే అలవాటు చేసుకొన్నారు. ఇలాంటి ప్రక్రియ ప్రారంభమగుటకు ఖచ్చితమైన తేదీ ఉండదు. ఇదే విధంగా మనం మన దేశంలో బ్రిటీష్ పరిపాలన ఏ తేదీన ప్రారంభమైందీ, జాతీయ ఉద్యమం ఏ తేదీన ప్రారంభమైందీ ఖచ్చితంగా చెప్పలేము. అదే విధముగా భారత ఆర్థిక వ్యవస్థలో, సమాజంలో కుడా మార్పులు ఏ తేదీన ప్రారంభమయ్యాయో చెప్పలేము. ఈ మార్పులన్నీ కొంత కాలవ్యవధిలో మాత్రమే సంభవించాయి. కొంత కాల వ్యవధిని మాత్రమే ఇక్కడ చెప్పగలం. ఈ మార్పులన్నీ గోచరమయ్యే నిర్దిష్ట కాలవ్యవధిని మాత్రమే ఇక్కడ చెప్పగలం.

అలాంటప్పుడు చరిత్రను తేదీల క్రమంతో ఎందుకు అనుసంధానం చేయాలి? ఇలా అనుసంధానపరచటానికి కారణం ఉంది. ఒకప్పుడు చరిత్ర అంటే యుద్ధాలు, గొప్ప గొప్ప సంఘటనల వివరణ అన్న కాలం ఉండేది. అది పరిపాలకులు, వారి విధి విధానాలకు సంబంధించినదిగా ఉండేది. ఏ రాజు ఎప్పుడు సింహాసనాన్ని అధిష్ఠించాడు, ఎప్పుడు వివాహం చేసుకున్నాడు, ఏ సంవత్సరములో సంతానాన్ని కన్నాడు, ఏ సంవత్సరములో యుద్ధం చేశాడు, ఏ సంవత్సరములో చనిపోయాడు, ఏ సంవత్సరములో అతని వారసుడు రాజు అయ్యాడు మొదలైన విషయాలన్నీ చరిత్రకారులు వ్రాసేవారు. ఇలాంటి సంఘటనలకు ప్రత్యేకమైన తేదీలు నిర్ణయించవచ్చును. ఇలాంటి చరిత్రలలో తేదీలపై వాదోపవాదాలు ముఖ్యమైనవిగా ఉంటూ ఉన్నాయి.

గత రెండు సంవత్సరాల చరిత్ర పాఠ్య గ్రంథాలను పరిశీలిస్తే, చరిత్రకారులు తేదీలేకాక అనేక ఇతర సమస్యల గురించి ప్రస్తావిస్తున్నారు. ప్రజలు జీవనోపాధిని ఎలా సంపాదించారు, ప్రజలు ఏమి ఉత్పత్తి చేసారు, ఏమి తిన్నారు, నగరాలు ఎలా అభివృద్ధి చెందాయి, మార్కెట్లు ఎలా ఆవిర్భవించాయి, రాజ్యాలు ఎలా ఏర్పడ్డాయి, నూతన భావనలు ఎలా వ్యాపించాయి, సంస్కృతులు సమాజాలు ఎలా మార్పు చెందాయి – వంటి అంశాలపై వారు దృష్టిసారించారు.




*చిత్రం 2* – ప్రకటనలు అభిరుచిని పెంపొందిస్తాయి

కొత్త వస్తువులకు మార్కెట్లు ఎలా సృష్టించబడతాయో, కొత్త అభిరుచులు ఎలా ప్రాచుర్యం పొందుతాయో అర్థం చేసుకోవడంలో పాత ప్రకటనలు సహాయపడతాయి. 1922 లో లిప్టన్ టీ ప్రకటన ప్రపంచ వ్యాప్తంగా టీ యొక్క హుందాతనాన్ని తెలియజేస్తుంది. పై చిత్రంలో వెనుక వైపు నుంచి భారతీయ కోటల యొక్క బయటి గోడను చూడవచ్చును. ముందువైపు డ్యూక్ ఆఫ్ కానట్ బిరుదు పొందిన బ్రిటన్ విక్టోరియా మహారాణి యొక్క మూడవ కుమారుడు గుర్రం మీద కూర్చొని ఉండటాన్ని చూడవచ్చును.

## ఏ తేదీలు?

కొన్ని తేదీలు ముఖ్యమైనవని ఏ ప్రాతిపదికన ఎంపిక చేస్తాము? మనం ఎంపిక చేసుకొన్న తేదీలకు, వాటి చుట్టూ మనం అల్లిన చరిత్రకు ఒక ప్రత్యేకమైన ప్రాముఖ్యత ఏదీ లేదు. ఆయా తేదీలలోని సంఘటనలు ముఖ్యమైనవి కనుక ఆ తేదీలు ముఖ్యమైనవి. మనం కొత్త సమస్యల వైపు, మార్పులవైపు దృష్టిసారిస్తే కొత్త తేదీల సముదాయం ముఖ్యమైనవిగా కనిపిస్తాయి.

ఒక ఉదాహరణను పరిశీలిద్దాం. భారతదేశంలో బ్రిటీష్ చరిత్రకారులు వ్రాసిన చరిత్రలో ప్రతి గవర్నరు జనరల్ పరిపాలన ముఖ్యమైనది. ఈ చరిత్ర మొదటి గవర్నరు జనరల్ వారన్ హేస్టింగ్స్ పరిపాలనతో ప్రారంభమై చివరి వైస్రాయి లార్డ్ మౌంట్ బాటెన్ పరిపాలనతో అంతమవుతుంది.

www.schools360.in

Hastings, Wellesley, Bentinck, Dalhousie, Canning, Lawrence, Lytton, Ripon, Curzon, Harding, Irwin. It was a seemingly never-ending succession of Governor-Generals and Viceroys. All the dates in these history books were linked to these personalities – to their activities, policies, achievements. It was as if there was nothing outside their lives that was important for us to know. The chronology of their lives marked the different chapters of the history of British India.

Can we not write about the history of this period in a different way? How do we focus on the activities of different groups and classes in Indian society within the format of this history of Governor-Generals?

When we write history, or a story, we divide it into chapters. Why do we do this? It is to give each chapter some coherence. It is to tell a story in a way that makes some sense and can be followed. In the process we focus only on those events that help us to give shape to the story we are telling. In the histories that revolve around the life of British Governor-Generals, the activities of Indians simply do not fit, they have no space. What, then, do we do? Clearly, we need another format for our history. This would mean that the old dates will no longer have the significance they earlier had. A new set of dates will become more important for us to know.



***Fig. 3** – Warren Hastings became the first Governor-General of India in 1773*

While history books narrated the deeds of Governor-Generals, biographies glorified them as persons, and paintings projected them as powerful figures.

### How do we periodise?

In 1817, James Mill, a Scottish economist and political philosopher, published a massive three-volume work, *A History of British India*. In this he divided Indian history into three periods – Hindu, Muslim and British. This periodisation came to be widely accepted. Can you think of any problem with this way of looking at Indian history?

Why do we try and divide history into different periods? We do so in an attempt to capture the characteristics of a time, its central features as they appear to us. So the terms through which we periodise – that is, demarcate the difference between periods – become important. They reflect our ideas about the past. They show how we see the significance of the change from one period to the next.

Mill thought that all Asian societies were at a lower level of civilisation than Europe. According to his telling of history, before the British came to India, Hindu and Muslim despots ruled the country. Religious intolerance, caste taboos and superstitious practices dominated

**Activity**

**Interview your mother or another member of your family to find out about their life. Now divide their life into different periods and list out the significant events in each period. Explain the basis of your periodisation.**

www.schools360.in

తరువాతి అధ్యాయాలలో హేస్టింగ్స్, వెల్లస్లీ, బెంటింక్, డల్‌హౌసీ, కానింగ్, లారెన్స్, లిట్టన్, రిప్పన్, కర్జన్, హార్డింగ్, ఇర్విన్, మొదలైనవారు చేపట్టిన చర్యల గురించి చదువుతాము. ఈ విధంగా గవర్నర్ జనరల్‌లు, వైస్రాయిల వరుస క్రమము ఎప్పటికీ అంతం కానిదిగా కనిపిస్తుంది. ఈ చరిత్ర పుస్తకాలలోని తేదీలన్నీ ఈ గొప్ప వ్యక్తులతోనూ వారి కార్యకలాపాలు, విధానాలు, విజయాలతోనే అనుసంధానించబడి ఉండేవి. ఇవి కాకుండా మనకు చరిత్రలో ముఖ్యమైనవి ఏవీ లేనట్లుగా అనిపిస్తుంది. వారి జీవిత క్రమం బ్రిటీష్ ఇండియా చరిత్రలో వివిధ అధ్యాయాలలో వ్రాయబడ్డాయి.

ఈ కాలపు చరిత్రను వేరే విధముగా వ్రాయలేమా? గవర్నర్ జనరల్‌ల చరిత్ర వ్రాసేటప్పుడు మనం భారతీయ సమాజంలో వివిధ సమూహాల, వర్గాల ప్రజల కార్యకలాపాలపై ఎలా దృష్టిసారిస్తాము?

మనం చరిత్రను లేదా కథను వ్రాసేటప్పుడు దానిని కొన్ని అధ్యాయాలుగా విభజిస్తాము. మనం ఇది ఎందుకు చేస్తాం? అధ్యాయాల మధ్య సంబంధం ఉండేందుకు, సంఘటనలను ఒక వరుస క్రమంలో అమర్చేందుకు ఇలా చేస్తాం. కథను అర్థవంతంగా చెప్పేందుకు, ఇతరులు అర్థం చేసుకునేందుకు ఇలా చేస్తాం. ఈ క్రమంలో మనం చెప్పే కథకు ఒక రూపాన్ని ఇవ్వటానికి ఉపయోగపడే ముఖ్యమైన సంఘటనలపై దృష్టి పెడతాము. బ్రిటీష్ గవర్నర్ జనరల్‌ల చుట్టూ తిరిగే ఈ చరిత్రలలో భారతీయుల కార్యకలాపాలు ఇమడవు. వాటికి తగిన స్థానం ఉండదు. అప్పుడు మనం ఏమి చెయ్యాలి. మన చరిత్రకు తగిన విధంగా మనం వేరొక ప్రణాళిక తయారుచేసుకోవాలి. అంటే పాత తేదీలకు అంతకుముందు ఉన్న ప్రాముఖ్యత ఇకపై ఉండదని అర్థం. కొత్త తేదీల సముదాయం తెలుసుకోవటం మనకు ఎంతో ముఖ్యమైనది.

### మనం కాలాన్ని ఎలా వర్గీకరిస్తాము?

1817 లో స్కాటిష్ ఆర్థికవేత్త, రాజకీయ తత్త్వవేత్త జేమ్స్ మిల్ *'బ్రిటీష్ ఇండియా చరిత్ర'* అనే మూడు అతిపెద్ద సంపుటాల పుస్తకాన్ని ప్రచురించాడు. ఈ పుస్తకంలో భారతదేశ చరిత్రను హిందూ, ముస్లిం, బ్రిటీష్ యుగాలుగా వర్గీకరించారు. ఈ వర్గీకరణ విస్తృతంగా ఆమోదించబడింది. ఈ విధంగా భారతదేశ చరిత్రను చూడటంలో ఏమైనా సమస్యలున్నాయా?

చరిత్రను ఆ విధముగా ఎందుకు కాలాల వారీగా విభజించటానికి ప్రయత్నిస్తాం? ఆ కాలపు ప్రత్యేక లక్షణాలను, ప్రధాన లక్షణాలను తెలుసుకోవటానికి అలా చేస్తాం. అవి గతం గురించిన మన భావలను ప్రతిబింబిస్తాయి. ఇలా కాలాలుగా వర్గీకరించడానికి మనం ఉపయోగించే పదాలు చాల ముఖ్యమైనవి. అంటే వివిధ కాలాల మధ్య తేడాలను స్పష్టీకరించడానికి ఉపయోగించేవి. ఒక కాలం నుంచి వేరొక కాలానికి మార్పు చెందేటప్పుడు ప్రాముఖ్యత వహించే అంశాలను ఇవి తెలియజేస్తాయి.

జేమ్స్ మిల్‌కు ఆసియా సమాజాల నాగరికతల స్థాయి ఐరోపా వారి కంటే తక్కువ స్థాయిలో ఉన్నాయనే అభిప్రాయం ఉంది. చరిత్ర అంటే బ్రిటీష్ వారు భారతదేశానికి రాకముందు హిందూ, ముస్లిం నియంతలు భారతదేశాన్ని పరిపాలించారని అతని అభిప్రాయం. మత అసహనము, కులపు కట్టుబాట్లు, మూఢనమ్మకాలు సమాజంలో ప్రబలంగా ఉండేవని ఆయన భావన.



***చిత్రం 3*** *– వారన్ హేస్టింగ్స్ 1773లో భారతదేశానికి తొలి గవర్నరు జనరల్ అయ్యారు.*

చరిత్ర పుస్తకాలు గవర్నర్ జనరల్స్ చేపట్టిన చర్యలను వర్ణించగా, జీవిత చరిత్రలు ఆ వ్యక్తులను గొప్ప వ్యక్తులుగా అభివర్ణించాయి, వారి యొక్క పెయింటింగ్స్ వారిని శక్తివంతులుగా చూపించాయి.

**కృత్యం**

మీ తల్లి లేదా ఇతర కుటుంబ సభ్యుల గురించి తెలుసుకొనుటకు వారిని ఇంటర్వ్యూ చేయండి. వారి జీవితాలను కొన్ని భాగాలుగా వేర్వేరు కాలవ్యవధులలో విభజించి, ప్రతి కాల వ్యవధిలోని సంఘటనల ప్రాముఖ్యతను తెలుసుకొనండి. ప్రతి కాలవ్యవధికి ప్రాతిపదికను వివరించండి.

www.schools360.in

social life. British rule, Mill felt, could civilise India. To do this it was necessary to introduce European manners, arts, institutions and laws in India. Mill, in fact, suggested that the British should conquer all the territories in India to ensure the enlightenment and happiness of the Indian people. For India was not capable of progress without British help.

In this idea of history, British rule represented all the forces of progress and civilisation. The period before British rule was one of darkness. Can such a conception be accepted today?

In any case, can we refer to any period of history as "Hindu" or "Muslim"? Did not a variety of faiths exist simultaneously in these periods? Why should we characterise an age only through the religion of the rulers of the time? To do so is to suggest that the lives and practices of the others do not really matter. We should also remember that even rulers in ancient India did not all share the same faith.

Moving away from British classification, historians have usually divided Indian history into 'ancient', 'medieval' and 'modern'. This division too has its problems. It is a periodisation that is borrowed from the West where the modern period was associated with the growth of all the forces of modernity – science, reason, democracy, liberty and equality. Medieval was a term used to describe a society where these features of modern society did not exist. Can we uncritically accept this characterisation of the modern period to describe the period of our study? As you will see in this book, under British rule people did not have equality, freedom or liberty. Nor was the period one of economic growth and progress.

Many historians therefore refer to this period as 'colonial'.

## What is colonial?

In this book you will read about the way the British came to conquer the country and establish their rule, subjugating local nawabs and rajas. You will see how they established control over the economy and society, collected revenue to meet all their expenses, bought the goods they wanted at low prices, produced crops they needed for export, and you will understand the changes that came about as a consequence. You will also come to know about the changes British rule brought about in values and tastes, customs and practices. When the subjugation of one country by another leads to these kinds of political, economic, social and cultural changes, we refer to the process as colonisation.

You will, however, find that all classes and groups did not experience these changes in the same way. That is why the book is called *Our Pasts* in the plural.

www.schools360.in

బ్రిటీష్ పరిపాలన భారతదేశాన్ని నాగరికము చేయగలదని మిల్ అభిప్రాయము. అలా చెయ్యాలంటే యురోపియన్‌ల అలవాట్లు, పద్ధతులు కళలు, సంస్థలు, చట్టాలు భారతదేశంలో ప్రవేశాపెట్టాలంటాడు. భారతీయ ప్రజలు విజ్ఞానవంతులుగా, సుఖ సంతోషాలతో జీవించడానికి భారతదేశంలోని అన్ని భూభాగాలను బ్రిటీష్ వారు జయించాలని, బ్రిటీష్ సహాయము లేకుండా భారతదేశము అభివృద్ధి చెందలేదని మిల్ అభిప్రాయపడ్డాడు.

ఈయన వ్రాసిన చరిత్ర గ్రంథాల ప్రకారం బ్రిటీష్ పరిపాలన నాగరికత, ప్రగతులకు చిహ్నాము. బ్రిటీష్ పరిపాలనకు ముందు భారతదేశ పరిపాలనాకాలము ఒక చీకటి యుగం. ఇలాంటి భావనను ఈ రోజు అంగీకరించగలమా?

ఏ సందర్భములోనైనా మనం చరిత్ర కాలవ్యవధిని హిందువులది, ముస్లింలదిగా పేర్కొనవచ్చా? అదే సమయంలో అనేక రకాల మతాలు లేవా? ఆ కాలంలో పరిపాలించిన పరిపాలకుల మతాన్ని బట్టి ఆ కాలాన్ని ఎందుకు చిత్రీకరించాలి? అలా చేస్తే ఇతరుల జీవితాలు, వారి పద్ధతులతో చరిత్రకు ఎటువంటి సంబంధముండదు. ప్రాచీన భారతదేశ పరిపాలకులు అందరూ ఒకే మతాన్ని ఆచరించలేదనే విషయాన్ని మనం గుర్తుంచుకోవాలి.

బ్రిటీష్ వారి వర్గీకరణకు భిన్నంగా చరిత్రకారులు భారతదేశ చరిత్రను ప్రాచీన, మధ్య, ఆధునిక యుగాలుగా విభజించారు. ఈ విభజనలో కూడా సమస్యలు ఉన్నాయి. పశ్చిమ దేశాల నుంచి ఈ విభజనా భావాన్ని తీసుకొన్నారు. విజ్ఞాన శాస్త్రం, హేతువాదము, ప్రజాస్వామ్యం, స్వేచ్ఛ, సమానత్వాలతో కూడి ఉన్నదే ఆధునిక యుగం అని పశ్చిమ దేశాల భావన. ఆధునిక సమాజంలోని లక్షణాలు ఏవీ లేని సమాజం–అని తెలియజేయడానికి మధ్యయుగం అనే పదాన్ని వాడతారు. మనం ప్రస్తుతం చదువుతున్న ఆధునిక యుగాన్ని ఇలా చిత్రీకరించటాన్ని విచక్షణారహితంగా ఆమోదించగలమా? ఈ పుస్తకములో మనం చూసిన విధంగా బ్రిటీష్ వారి పరిపాలనలో సమానత్వము, స్వేచ్ఛ లేవనే విషయాన్ని మీరు గమనిస్తారు. ఆ కాలంలో మన దేశంలో ఆర్థిక వృద్ధి, ప్రగతి కూడా లేవు.

చాలా మంది చరిత్రకారులు ఈ కాలాన్ని వలసవాదకాలం అన్నారు.

## వలసవాదకాలం అనగానేమి?

బ్రిటీషు వారు స్థానిక నవాబులను రాజులను లొంగదీసుకోవడం ద్వారా భారతదేశాన్ని జయించి, వారి పరిపాలనను ఎలా స్థాపించారో ఈ పుస్తకంలో చదువుతారు. రాజ్య స్థాపన చేసిన విధానాన్ని ఈ పుస్తకములో చదవవచ్చును. మన ఆర్థిక వ్యవస్థ మీద, సమాజము మీద వారు ఏ విధముగా నియంత్రణను నెలకొల్పారు, వారికి అవసరమైన వస్తువులను తక్కువ ధరలకు ఎలా కొన్నారో, ఎగుమతి కోసం పంటలు ఎలా పండించారో మీరు గమనిస్తారు. దీని ఫలితంగా వచ్చిన మార్పులను కూడా మీరు అవగాహన చేసుకొంటారు. బ్రిటీష్ పరిపాలన ద్వారా భారతీయ విలువలలో, అభిరుచులలో, సంప్రదాయాలలో, అలవాట్లలో వారు తీసుకువచ్చిన మార్పులను తెలుసుకుంటారు. ఒక దేశం వేరొక దేశాన్ని లొంగదీసుకోవడం ద్వారా ఆ దేశంలో రాజకీయ, ఆర్థిక, సాంఘిక, సాంస్కృతిక మార్పులు వస్తాయి. దీనినే మనం వలసవాదం అంటాము.

అన్ని వర్గాలు సముదాయాలు ఒకే విధమైన ప్రభావానికి లోను కాలేదనే విషయాన్ని మీరు గమనిస్తారు. కాబట్టే ఈ పుస్తకాన్ని "మన గతాలు" అనే పేరుతో పిలుస్తాము.

www.schools360.in

## How do We Know?

What sources do historians use in writing about the last 250 years of Indian history?

### Administration produces records

One important source is the official records of the British administration. The British believed that the act of writing was important. Every instruction, plan, policy decision, agreement, investigation had to be clearly written up. Once this was done, things could be properly studied and debated. This conviction produced an administrative culture of memos, notings and reports.

The British also felt that all important documents and letters needed to be carefully preserved. So they set up record rooms attached to all administrative institutions. The village *tahsildar*'s office, the collectorate, the commissioner's office, the provincial secretariats, the lawcourts – all had their record rooms. Specialised institutions like archives and museums were also established to preserve important records.

Letters and memos that moved from one branch of the administration to another in the early years of the nineteenth century can still be read in the archives. You can also study the notes and reports that district officials prepared, or the instructions and directives that were sent by officials at the top to provincial administrators.

In the early years of the nineteenth century these documents were carefully copied out and beautifully written by calligraphists – that is, by those who specialised in the art of beautiful writing. By the middle of the nineteenth century, with the spread of printing, multiple copies of these records were printed as proceedings of each government department.



***Fig. 4*** – *The National Archives of India came up in the 1920s*

When New Delhi was built, the National Museum and the National Archives were both located close to the Viceregal Palace. This location reflects the importance these institutions had in British imagination.

**Source 1**

### Reports to the Home Department

In 1946 the colonial government in India was trying to put down a mutiny that broke out on the ships of the Royal Indian Navy. Here is a sample of the kind of reports the Home Department got from the different dockyards:

> Bombay: Arrangements have been made for the Army to take over ships and establishment. Royal Navy ships are remaining outside the harbour.
>
> Karachi: 301 mutineers are under arrest and a few more strongly suspected are to be arrested … All establishments … are under military guard.
>
> Vizagapatnam: The position is completely under control and no violence has occurred. Military guards have been placed on ships and establishments. No further trouble is expected except that a few men may refuse to work.

*Director of Intelligence, HQ. India Command, Situation Report No. 7. File No. 5/21/46 Home (Political), Government of India*

www.schools360.in

## మనకు ఎలా తెలుసు?

గత 250 సంవత్సరాల భారతదేశ చరిత్రను వ్రాసే చరిత్రకారులు ఏ ఆధారాలను ఉపయోగించారు?

### పరిపాలన వలన రికార్డ్‌లు తయారవుతాయి.

బ్రిటీష్ వారి పరిపాలనకు సంబధించిన అధికారిక రికార్డులు చరిత్ర రచనకు ఒకానొక ముఖ్యమైన ఆధారం. 'వ్రాయడాన్ని' చాలా ముఖ్యమైన ప్రక్రియగా బ్రిటీష్ వారు భావించారు. ప్రతి ఆదేశం, ప్రణాళిక విధానం, నిర్ణయం, ఒప్పందం, పరిశోధన స్పష్టంగా వ్రాయాలి. ఒకసారి ఇది జరిగిన తర్వాత, విషయాలను మనం సరిగా అధ్యయనం చేయవచ్చును, చర్చించవచ్చును. ఈ దృఢమైన భావన వలన తాఖీదులు, ఉత్తర్వులు, నోట్స్‌లు, నివేదికలు అనే పరిపాలనా సంస్కృతి ఏర్పడింది.

బ్రిటీష్ వారు అన్ని ముఖ్యమైన డాక్యుమెంట్‌లను ఉత్తర ప్రత్యుత్తరాలను జాగ్రత్తగా భద్రపరచాలని భావించారు. అన్ని పరిపాలనా విభాగాలకు అనుసంధానంగా వారు రికార్డ్ గదులను ఏర్పాటు చేసారు. గ్రామతహసిల్దార్ కార్యాలయం, కలెక్టరు కార్యాలయం, కమీషనర్ కార్యాలయం, ప్రాంతీయ సచివాలయాలు, కోర్టులు మొదలైన వాటన్నింటిలో రికార్డులను భద్రపరచడానికి అభిలేఖాగారాలు, మ్యూజియంల వంటి ప్రత్యేక సంస్థలు ఏర్పాటు చేయబడ్డాయి.

19వ శతాబ్ద తొలి కాలంలో పరిపాలనలో ఒక పరిపాలనా శాఖ నుంచి వేరొక పరిపాలనా శాఖకు మారిపోయినా ఉత్తరాలు, తాఖీదులను ప్రస్తుతం అభిలేఖాగారాలలో చదవవచ్చును. జిల్లా అధికారులు తయారు చేసిన నోట్స్‌లు, రిపోర్టులు లేదా ప్రొవిన్షియల్ ఉన్నతాధికారులు జారీచేసిన సూచనలు, ఆదేశాలు అన్నీ చదవవచ్చును.

19వ శతాబ్దం తొలి కాలంలో ఈ డాక్యుమెంట్‌ల నకళ్ళు అన్నీ జాగ్రత్తగా, చేతివ్రాత నిపుణుల చేత వ్రాయబడ్డాయి. 19వ శతాబ్ద మధ్యలో ప్రింటింగ్ రావడం వలన ప్రభుత్వశాఖలు, రికార్డుల యొక్క చాలా కాపీలు ప్రింట్ చేయబడినవి.



***చిత్రం 4 –*** *1920లో ఏర్పాటుచేయబడిన భారత జాతీయ అభిలేఖాగారం*

న్యూఢిల్లీ నిర్మించబడిన తరువాత జాతీయ మ్యూజియం, జాతీయ అభిలేఖా గారం, వైశ్రాయి భవనానికి దగ్గరలో నిర్మించబడినవి. ఇది బ్రిటీష్ వారి దృష్టిలో ఈ భవనాల ప్రాధాన్యతను తెలియజేస్తుంది.

1వ ఆధారం

**హోమ్ శాఖ వారికి అందిన నివేదికలు**

1946 లో భారతదేశంలోని వలస ప్రభుత్వం భారత్ రాయల్ ఇండియన్ నౌకాదళంలో చెలరేగిన తిరుగుబాట్లను అణచివేయడానికి ప్రయత్నిస్తున్నపుడు వేర్వేరు నౌకాశ్రయాల నుంచి హోం శాఖ వారికి అందిన నివేదికలను ఇక్కడ పొందుపరుస్తున్నాం.

బొంబాయి: నౌకలు, ఇతర సంస్థలను సైన్యం స్వాధీనం చేసుకోడానికి తగిన ఏర్పాట్లు జరిగాయి రాయల్ నేవీ నౌకలన్నియు నౌకాశ్రయము బయట ఉన్నాయి.

కరాచి: 301 మంది తిరుగుబాటుదారులను అరెస్టు చేశారు. మరికొద్ది మంది అనుమానితులను అరెస్టు చేయాలి. అన్ని సంస్థలు మిలిటరీ పహారా క్రింద ఉన్నాయి.

విశాఖపట్టణం: పరిస్థితి పూర్తిగా అదుపులో ఉంది. హింస ఎక్కడా జరగలేదు. నౌకలకు, సంస్థలకు మిలిటరీ కాపలాదారులను ఏర్పాటు చేయడమైనది. తదుపరి ఎటువంటి సమస్యా లేదు. కొద్దిమంది మాత్రమే పనిచేయడానికి నిరాకరిస్తున్నారు.

*డైరెక్టర్ ఆఫ్ ఇంటలిజెన్స్ హెడ్ క్వార్టర్స్ ఇండియా కమాండ్ సిట్యు ఏషన్ రిపోర్ట్ నం: 7 ఫైల్ నం: 5/21/46 హోం డిపార్టుమెంటు(రాజకీయ) భారత ప్రభుత్వము.*



***Fig. 5*** *– A custard-apple plant, 1770s*

Botanical gardens and natural history museums established by the British collected plant specimens and information about their uses. Local artists were asked to draw pictures of these specimens. Historians are now looking at the way such information was gathered and what this information reveals about the nature of colonialism.

## Surveys become important

The practice of surveying also became common under the colonial administration. The British believed that a country had to be properly known before it could be effectively administered.

By the early nineteenth century detailed surveys were being carried out to map the entire country. In the villages, revenue surveys were conducted. The effort was to know the topography, the soil quality, the flora, the fauna, the local histories, and the cropping pattern – all the facts seen as necessary to know about to administer the region. From the end of the nineteenth century, Census operations were held every ten years. These prepared detailed records of the number of people in all the provinces of India, noting information on castes, religions and occupation. There were many other surveys – botanical surveys, zoological surveys, archaeological surveys, anthropological surveys, forest surveys.

## What official records do not tell

From this vast corpus of records we can get to know a lot, but we must remember that these are official

www.schools360.in



***Fig. 6*** *– Mapping and survey operations in progress in Bengal, a drawing by James Prinsep, 1832*

Note how all the instruments that were used in surveys are placed in the foreground to emphasise the scientific nature of the project.



**చిత్రం 5** – ఒక సీతాఫలం మొక్క 1770 లో

బ్రిటీష్ వారు ఏర్పాటు చేసిన బొటానికల్ తోటలు, సహజ చరిత్ర వస్తుప్రదర్శనశాలలో వివిధ రకాల మొక్కల నమూనాలను, వాటి గురించిన సమాచారాన్ని ఉపయోగాలను సేకరించారు. స్థానికంగా బొమ్మలు గీసే వారిచే ఈ నమూనాలను గీయించారు. ఈ సమాచారాన్ని ఎలా సేకరించారు, ఈ సమాచారము వలస వాదుల స్వభావాన్ని ఎలా వివరిస్తుంది అనే అంశాలను ప్రస్తుతం చరిత్రకారులు పరిశీలిస్తున్నారు.

## సర్వేలు ముఖ్యమవుతాయి

వలస పాలనలో సర్వేలు నిర్వహించటం సర్వ సాధారణ విషయంగా ఉండేది. ఒక దేశాన్ని సమర్థవంతంగా పరిపాలించాలంటే ఆ దేశం గురించి సరిగ్గా తెలుసుకోవాలనేది బ్రిటీషు వారి అభిప్రాయం.

సంపూర్ణ భారతదేశము గురించి అవగాహనకు 19వ శతాబ్దపు తొలిరోజులలో ఒక సవివరమైన సర్వే నిర్వహించడం జరిగింది. గ్రామాలలో రెవిన్యూ సర్వేలు నిర్వహించారు. భౌగోళిక స్వరూపం, నేల నాణ్యత, వృక్ష జంతుజాలాలు, స్థానిక చరిత్రలు, పంటల విధానం మొదలైనవన్నీ సర్వేల ద్వారా తెలుసుకోవటానికి ప్రయత్నించారు. ఒక ప్రాంతాన్ని పరిపాలించాలంటే పైవివరాలన్నీ తెలుసుకోవడం అవసరం. 19వ శతాబ్దం చివరి నుంచి ప్రతి 10 సంవత్సరాలకు ఒకసారి జనాభా లెక్కలు జరుగుతున్నాయి. వీటిలో భారతదేశంలో వివిధ ప్రాంతాల జనాభా వివరాలు వున్నాయి. వివిధ కులాలు, మతాలు, వృతుల సమాచారము సేకరించబడింది. వృక్ష సర్వేలు, జంతు సర్వేలు, పురావస్తు సర్వేలు, మానవ శాస్త్రం పై సర్వేలు, అడవుల సర్వేలు, ఇతర సర్వేలు జరిగాయి.

## అధికారిక రికార్డులు వేటిని తెలియజేయవు

ఇంతటి విస్తృతమైన రికార్డుల నుంచి చాలా విషయాలు తెలుస్తాయి. ఇది కేవలం అధికారిక సమాచారము మాత్రమే అని గుర్తుంచుకోవాలి.

www.schools360.in



**చిత్రం 6** – *బెంగాల్ లో మ్యాపింగ్, సర్వే కార్యకలాపాలు (జేమ్స్ ప్రిన్స్ ప్ గీసిన చిత్రం) 1832.*

*ప్రాజెక్టు కార్యకలాపాల యొక్క శాస్త్రీయ స్వభావాన్ని నొక్కి చెప్పుటకు సర్వేలలో ఉపయోగించిన పరికరాలను ప్రదర్శించుట.*



***Fig. 7** – The rebels of 1857*

Images need to be carefully studied for they project the viewpoint of those who create them. This image can be found in several illustrated books produced by the British after the 1857 rebellion. The caption at the bottom says: "Mutinous sepoys share the loot". In British representations the rebels appear as greedy, vicious and brutal. You will read about the rebellion in Chapter 5.

records. They tell us what the officials thought, what they were interested in, and what they wished to preserve for posterity. These records do not always help us understand what other people in the country felt, and what lay behind their actions.

For that we need to look elsewhere. When we begin to search for these other sources we find them in plenty, though they are more difficult to get than official records. We have diaries of people, accounts of pilgrims and travellers, autobiographies of important personalities, and popular booklets that were sold in the local bazaars. As printing spread, newspapers were published and issues were debated in public. Leaders and reformers wrote to spread their ideas, poets and novelists wrote to express their feelings.

All these sources, however, were produced by those who were literate. From these we will not be able to understand how history was experienced and lived by the tribals and the peasants, the workers in the mines or the poor on the streets. Getting to know their lives is a more difficult task.

Yet this can be done, if we make a little bit of effort. When you read this book you will see how this can be done.

**Source 2**

## "Not fit for human consumption"

Newspapers provide accounts of the movements in different parts of the country. Here is a report of a police strike in 1946.

> More than 2000 policemen in Delhi refused to take their food on Thursday morning as a protest against their low salaries and the bad quality of food supplied to them from the Police Lines kitchen.
>
> As the news spread to the other police stations, the men there also refused to take food ... One of the strikers said: "The food supplied to us from the Police Lines kitchen is not fit for human consumption. Even cattle would not eat the *chappattis* and *dal* which we have to eat."

*Hindustan Times,*
22 March, 1946

**Activity**

**Look at Sources 1 and 2. Do you find any differences in the nature of reporting? Explain what you observe.**

www.schools360.in



*చిత్రం 7 – 1857 తిరుగుబాటుదారులు*

బొమ్మలను జాగ్రత్తగా పరిశీలిస్తే అవి సృష్టించిన వారి దృక్పథం తెలుస్తుంది. 1857 తిరుగుబాటు తరువాత బ్రిటీషువారు తయారు చేసిన చాలా పుస్తకాలలో ఇలాంటి బొమ్మలు ఉన్నాయి. బొమ్మ అడుగున ఉన్న శీర్షిక కింద "దోపిడీ సొమ్మును పంచుకుంటున్న సిపాయిలు" అని ఉంది. బ్రిటీష్ వారి దృష్టిలో తిరుగుబాటుదారులు దురాశాపరులు, విషపూరిత ఆలోచనలు కలవారు, దుర్మార్గులు. 5వ అధ్యాయంలో మీరు దీనిని గురించి చదువుతారు.

అధికారులు ఏమనుకుంటారో, వారికి ఏది ఇష్టమో, వారు భావి తరాల కొరకు ఏమి భద్రపరచాలని కోరుకుంటున్నారో అవి రికార్డుల ద్వారా తెలుస్తాయి. మిగతా ప్రజల భావనలు, వారి చేతల వెనుక ఉద్దేశాలు తెలుసుకోవటానికి ఈ రికార్డులు ఉపయోగపడవు.

వీటి కొరకు మనము వేరే చోట వెతకాలి. ప్రభుత్వ రికార్డుల కంటే వీటిని పొందటం చాలా కష్టమైనా వీటికొరకు వెతకడం మొదలు పెడితే మనకు అధిక సంఖ్యలో లభిస్తాయి. ప్రజల దిన చర్యలు యాత్రికులు, తీర్థయాత్రికుల కథనాలు, ప్రముఖ వ్యక్తుల స్వీయ చరిత్రలు, బజారులలో బాగా ప్రాచుర్యం పొందిన పుస్తకాలలో లభిస్తాయి. ముద్రణ ప్రాచుర్యంలోకి వచ్చిన తరువాత, వార్తా పత్రికలూ ప్రచురించబడ్డాయి. అందులోని వార్తా విషయాలపై బహిరంగ చర్చ జరిగింది. నాయకులు, సంస్కర్తలు తమ విధానాలను వ్యాప్తి చేసేందుకు రచనలు చేశారు. కవులు, నవలా రచయితలు తమ భావాలను వ్యక్తం చేయటానికి రచనలు చేశారు.

ఈ ఆధారాలన్నీ విద్యావంతులైన వారిచే తయారుచేయబడ్డాయి. వీటి ద్వారా గిరిజనులు, రైతులు, గనికార్మికులు, వీధులలోని పేదల గురించి తెలుసుకోలేం. వారి గురించి తెలుసుకోవడం చాలా కష్టమైన పని.

నీవు కొద్ది ప్రయత్నము చేస్తే ఇది కూడా చేయవచ్చును. నీవు ఈ పుస్తకం చదివితే అది ఎలా జరిగిందో తెలుస్తుంది.

2వ ఆధారం

## "మానవ వినియోగానికి పనికిరావు"

వార్తాపత్రికలు దేశంలో వివిధ ప్రాంతాలలో జరిగే ఉద్యమాల గురించి తెలియజేస్తాయి. 1946 లో ప్రభుత్వము పై పోలీసులు సమ్మె చేశారు. దాని గురించి వార్త ఇలా ఉంది.

డిల్లీలో రెండువేల మందికిపైగా పోలీసులు వారికి ఇస్తున్న తక్కువ వేతనాలు, నాసిరకం ఆహారాలకు నిరసనగా గురువారం ఎటువంటి ఆహారం తీసుకోలేదు.

ఈ వార్త ఇతర పోలీస్ స్టేషన్‌లకు అందింది. అక్కడ కూడా పోలీసులు ఆహరం తీసుకోలేదు. ఒక సమ్మె చేసే పోలీస్ "పోలీస్ శాఖ వారు అందించే ఆహారం మేము తినడానికి తగినదిగా లేదు. మేము తినే ఈ ఆహారాన్ని గుర్రాలు కూడా తినవు" అని చెప్పారు.

*హిందూస్తాన్ టైమ్స్*
*మార్చి, 22, 1946*

### కృత్యం

ఆధారం 1, 2 గమనించుము. రిపోర్టు చేసే విధానంలో నీవు ఏమైనా తేడాను గమనించావా? నీవు ఏది గమనించావో వివరించుము.

www.schools360.in

## Let's imagine

Imagine that you are a historian wanting to find out about how agriculture changed in a remote tribal area after independence. List the different ways in which you would find information on this.

## Let's recall

1. State whether true or false:

   (a) James Mill divided Indian history into three periods – Hindu, Muslim, Christian.

   (b) Official documents help us understand what the people of the country think.

   (c) The British thought surveys were important for effective administration.

## Let's discuss

2. What is the problem with the periodisation of Indian history that James Mill offers?

3. Why did the British preserve official documents?

4. How will the information historians get from old newspapers be different from that found in police reports?

## Let's do

5. Can you think of examples of surveys in your world today? Think about how toy companies get information about what young people enjoy playing with or how the government finds out about the number of young people in school. What can a historian derive from such surveys?

www.schools360.in

### ఊహించుకుందాం

నీవే ఒక చరిత్రకారునిగా ఊహించుకొని స్వాతంత్ర్యం తర్వాత మారుమూల గిరిజన ప్రాంతంలో వ్యవసాయం ఎలా మారిందో తెలుసుకోవాలనుకుంటున్నావు. నీవు ఈ సమాచారాన్ని కనుగొనే మార్గాల జాబితాను తయారుచేయి.

## గుర్తు చేసుకుందాం

1. తప్పు, ఒప్పు తెలియజేయుము.

(ఎ) జేమ్స్ మిల్ భారతీయ చరిత్రను హిందూ, ముస్లిం, క్రిస్టియన్ అను మూడు భాగాలుగా విభజించాడు.

(బి) అధికారిక డాక్యుమెంట్‌లు ప్రజలు ఏ విధంగా ఆలోచిస్తున్నారో తెలియజేయుటకు సహాయపడతాయి.

(సి) సమర్థవంతమైన పరిపాలనకు సర్వేలు అవసరమని బ్రిటీష్ వారు భావించారు.

## చర్చించుకుందాం

2. భారతీయ కాలవ్యవధిని వర్గీకరించుటకు జేమ్స్ మిల్ సూచించిన ఇబ్బందులు, పరిష్కారాలేవి?
3. బ్రిటీష్ వారు అధికారిక డాక్యుమెంట్లను ఎందుకు పరిరక్షించుకున్నారు?
4. పాత వార్తాపత్రికల నుంచి చరిత్రకారులు తీసుకొన్న చరిత్రకు, పోలీస్ రిపోర్టుల నుంచి తీసుకొన్న చరిత్రకు తేడాలేవి?

## చేద్దాం

5. ప్రస్తుత ప్రపంచంలో సర్వేలకు ఉదాహరణలను ఆలోచించగలవా? యువకులు ఏయే ఆటలు ఆడటానికి ఇష్టపడుతున్నారనే సమాచారాన్ని ఆట వస్తువు కంపెనీలు ఎలా సేకరిస్తాయి? పాఠశాలలోని పిల్లల సంఖ్యను ప్రభుత్వం ఎలా తెలుసుకుంటుంది? అలాంటి సర్వేల ద్వారా చరిత్రకారుడు ఎలాంటి నిర్ణయాలకు వస్తాడు. పై అంశాల గురించి ఆలోచించండి.

www.schools360.in

# 2 From Trade to Territory
## The Company Establishes Power

0864CH02

Aurangzeb was the last of the powerful Mughal rulers. He established control over a very large part of the territory that is now known as India. After his death in 1707, many Mughal governors (*subadars*) and big zamindars began asserting their authority and establishing regional kingdoms. As powerful regional kingdoms emerged in various parts of India, Delhi could no longer function as an effective centre.

By the second half of the eighteenth century, however, a new power was emerging on the political horizon – the British. Did you know that the British originally came as a small trading company and were reluctant to acquire territories? How then did they come to be masters of a vast empire? In this chapter you will see how this came about.



***Fig. 1*** *– Bahadur Shah Zafar and his sons being arrested by Captain Hodson*

After Aurangzeb there was no powerful Mughal ruler, but Mughal emperors continued to be symbolically important. In fact, when a massive rebellion against British rule broke out in 1857, Bahadur Shah Zafar, the Mughal emperor at the time, was seen as the natural leader. Once the revolt was put down by the company, Bahadur Shah Zafar was forced to leave the kingdom, and his sons were shot in cold blood.

www.schools360.in

# 2

# వాణిజ్య స్థావరాల నుంచి సామ్రాజ్య స్థాపన వరకు
## కంపెనీ అధికార స్థాపన

YZL1Q6

శక్తివంతులైన మొఘల్ పరిపాలకులలో ఔరంగజేబు చివరి వాడు. ప్రస్తుతం భారతదేశంగా పిలవబడుతున్న అతి విశాలమైన భూభాగం మీద ఇతడు పట్టు సాధించాడు. 1707లో అతని మరణం తరవాత చాలామంది మొఘల్ గవర్నర్లు (సుబేదార్లు), పెద్ద పెద్ద జమీందార్లు వారి అధికారాన్ని దృఢపరుచుకోవడానికి ప్రాంతీయ రాజ్యాలను ఏర్పాటు చేసుకోవడం ప్రారంభించారు. ఇలా భారతదేశమంతటా బలమైన ప్రాంతీయ రాజ్యాలు ఏర్పడడం వలన ఢిల్లీ ఎక్కువకాలం సమర్ధవంతమైన పరిపాలనా కేంద్రంగా కొనసాగలేకపోయింది.

అయితే 18వ శతాబ్దపు చివరి భాగంలో రాజకీయ తెరపై ఆవిర్భవించిన అతి శక్తివంతమైన నూతన అధికార వ్యవస్థ ఆంగ్లేయులు. అసలు బ్రిటీష్ వారు మొదట ఒక చిన్న వ్యాపార సంస్థగా వచ్చారనీ, వారు ఇక్కడ భూభాగాలను పొందడానికి ఆసక్తి కనపరచలేదనే విషయం మీకు తెలుసా? మరి అటువంటివారు ఒక విశాల సామ్రాజ్యానికి పరిపాలకులు ఎలా కాగలిగారు? ఇది ఎలా సాధ్యమైందో మీరు ఈ పాఠ్యాంశంలో తెలుసుకుంటారు.

www.schools360.in



*చిత్రం 1* – బహదూర్ షా జాఫర్, అతని కుమారులు కెప్టెన్ హడ్సన్‌చే నిర్బంధింప బడడం

ఔరంగజేబు అనంతరం శక్తివంతులైన మొఘల్ పరిపాలకులు లేక వారు కేవలం అలంకారప్రాయంగా మిగిలారు. వాస్తవానికి 1857లో బ్రిటీష్ పాలనకు వ్యతిరేకంగా అతి పెద్ద ప్రజా తిరుగుబాటు చెలరేగినపుడు బహదూర్ షా జాఫర్ మొఘల్ పాలకుడుగా ఉన్నాడు. తిరుగుబాటును కంపెనీ అణచివేసిన తరువాత బ్రిటీష్ వారు బహదూర్ షా జాఫర్‌ను రాజ్యభ్రష్టుడిని చేసి. అతని కుమారులను అత్యంత క్రూరంగా చంపారు.




*Fig. 2 – Routes to India in the eighteenth century*

## East India Company Comes East

In 1600, the East India Company acquired a charter from the ruler of England, Queen Elizabeth I, granting it the sole right to trade with the East. This meant that no other trading group in England could compete with the East India Company. With this charter the Company could venture across the oceans, looking for new lands from which it could buy goods at a cheap price, and carry them back to Europe to sell at higher prices. The Company did not have to fear competition from other English trading companies. **Mercantile** trading companies in those days made profit primarily by excluding competition, so that they could buy cheap and sell dear.

**Mercantile** – A business enterprise that makes profit primarily through trade, buying goods cheap and selling them at higher prices

The royal charter, however, could not prevent other European powers from entering the Eastern markets. By the time the first English ships sailed down the west coast of Africa, round the Cape of Good Hope, and crossed the Indian Ocean, the Portuguese had already established their presence in the western coast of India, and had their base in Goa. In fact, it was Vasco da Gama, a Portuguese explorer, who had discovered this sea route to India in 1498. By the early seventeenth century, the Dutch too were exploring the possibilities of trade in the Indian Ocean. Soon the French traders arrived on the scene.

The problem was that all the companies were interested in buying the same things. The fine qualities of cotton and silk produced in India had a big market in Europe. Pepper, cloves, cardamom and cinnamon too were in great demand. Competition amongst the European companies inevitably pushed up the prices at which these goods could be purchased, and this reduced the profits that could be earned. The only way the trading companies could flourish was by eliminating rival competitors. The urge to secure markets therefore led to fierce battles between the trading companies. Through the seventeenth and eighteenth centuries they regularly sank each other's ships, blockaded routes, and prevented rival ships from moving with supplies of

www.schools360.in




*చిత్రం 1 – 18వ శతాబ్దంలో భారతదేశానికి చేరడానికి కల మార్గాలు*

## తూర్పు వైపుకు ఈస్ట్ ఇండియా కంపెనీ గమనం

1600 సం.లో తూర్పు దేశాలతో వర్తకం చేయడానికి పూర్తిహక్కును తనకు మంజూరు చేసినట్లు ఇంగ్లాండ్ పరిపాలకురాలైన క్వీన్ ఎలిజబెత్–1 నుండి ఈస్ట్ ఇండియా కంపెనీ ఒక పట్టా( చార్టర్)ను పొందింది. ఇంగ్లాండ్ లోని మరి ఏ ఇతర వ్యాపార సంస్థ కూడా ఈస్ట్ ఇండియా కంపెనీతో పోటీ పడకూడదు అని దీని అర్థం. ఈ చార్టర్ వలన ఈస్ట్ ఇండియా కంపెనీ సముద్రాల మీదుగా అనువైన మార్గాలలో ప్రయాణం, కొత్త భూభాగాల కోసం అన్వేషించడం చేయవచ్చు. అక్కడనుండి తక్కువ ధరకు వస్తువులను కొని, ఎక్కువ ధరకు అమ్మడానికి యూరోప్ తీసుకెళ్ళవచ్చు. మిగిలిన బ్రిటిష్ వర్తక సంస్థలు పోటీకి వస్తాయనే భయం కంపెనీకి లేదు. ఆ రోజులలో ప్రధానంగా **వాణిజ్య** సంస్థలు పోటీ లేకుండా చూసుకోవడం వలననే ఎక్కువ లాభాలు సంపాదించేవి. దీని వలన తక్కువ ధరకు కొని ఎక్కువకు అమ్మవచ్చు.

**వాణిజ్యం** – ఒక వర్తక సంస్థ ప్రధానంగా వస్తువులను తక్కువ ధరకి కొని ఎక్కువకి అమ్మడం ద్వారా లాభాలు గడించడం

అయితే ఈ రాజపత్రం తూర్పు దేశాల మార్కెట్లలో ఇతర యూరోపియన్ దేశాలు అడుగు పెట్టకుండా నివారించ లేకపోయింది. మొదటిసారి ఆంగ్లేయుల ఓడలు ఆఫ్రికా పశ్చిమ తీరంలోని గుడ్ హోప్ అగ్రాన్ని చుట్టి హిందూ మహాసముద్రాన్ని దాటి వచ్చే సమయానికి అప్పటికే భారతదేశ పశ్చిమ తీరంలో పోర్చుగీస్ వారు గోవా కేంద్రంగా వారి ఉనికిని చాటుకున్నారు. వాస్తవంగా పోర్చుగీస్ నావికుడైన వాస్కోడగామా 1498లో భారతదేశానికి సముద్రమార్గాన్ని కనుగొన్నాడు. 17వ శతాబ్ద ప్రారంభానికి డచ్ వారు కూడా హిందూ మహా సముద్రంలో వర్తకం సాగించడానికి కల అవకాశాలను అన్వేషించసాగారు. త్వరలోనే ఫ్రెంచ్ వర్తకులు కూడా రంగంలోకి దిగారు.

ఇక్కడ సమస్య ఏమిటంటే అన్ని కంపెనీలు ఒకే రకమైన వస్తువులను కొనడానికి ఆసక్తి చూపాయి. భారతదేశంలో తయారయ్యే మేలు రకానికి చెందిన నూలు, పట్టుకు యూరోప్‌లో గొప్ప మార్కెట్ ఉండేది. మిరియాలు, లవంగాలు, యాలకులు, దాల్చిన చెక్కకు కూడా చాలా గిరాకీ ఉండేది. యూరోపియన్ కంపెనీల మధ్య ఉన్న పోటీ వలన ఈ వస్తువుల ధరల పెరుగుదల అనివార్యమై వాటిని ఎక్కువ ధరకు కొనవలసి వచ్చేది. దీనివలన వారు పొందాల్సిన లాభాలు తగ్గాయి. వర్తక సంస్థలు అభివృద్ధి చెందాలంటే ప్రత్యర్థులను తప్పించడం ఒకటే ఇపుడు ఉన్న ఏకైక మార్గం. మార్కెట్లను కైవసం చేసుకోవాలనే బలమైన కోరిక వర్తక సంస్థల మధ్య తీవ్రమైన యుద్ధాలకు దారితీసింది. 17, 18 శతాబ్దాలలో వీరు తరచుగా ఒకరి ఓడలను మరొకరు ముంచి వేసుకునేవారు, మార్గాలను దిగ్బంధం చేసుకొనేవారు, వస్తువులతో నిండిన శత్రువుల ఓడలను అడ్డుకునేవారు.

www.schools360.in

goods. Trade was carried on with arms and trading posts were protected through fortification.

This effort to fortify settlements and carry on profitable trade also led to intense conflict with local rulers. The company therefore found it difficult to separate trade from politics. Let us see how this happened.

## East India Company begins trade in Bengal

The first English factory was set up on the banks of the river Hugli in 1651. This was the base from which the Company's traders, known at that time as "factors", operated. The factory had a warehouse where goods for export were stored, and it had offices where Company officials sat. As trade expanded, the Company persuaded merchants and traders to come and settle near the factory. By 1696 it began building a fort around the settlement. Two years later it bribed Mughal officials into giving the Company zamindari rights over three villages. One of these was Kalikata, which later grew into the city of Calcutta or Kolkata as it is known today. It also persuaded the Mughal emperor Aurangzeb to issue a ***farman*** granting the Company the right to trade duty free.

***Farman*** – A royal edict, a royal order

The Company tried continuously to press for more concessions and manipulate existing privileges. Aurangzeb's *farman*, for instance, had granted only the Company the right to trade duty free. But officials of the Company, who were carrying on private trade on the side, were expected to pay duty. This they refused to pay, causing an enormous loss of revenue for Bengal. How could the Nawab of Bengal, Murshid Quli Khan, not protest?



***Fig. 3*** *– Local boats bring goods from ships in Madras, painted by William Simpson, 1867*

www.schools360.in

ఆయుధాల సహాయంతో వర్తకం చేస్తూ వర్తక కేంద్రాలను కోటల నిర్మాణం ద్వారా రక్షించుకోసాగారు.

నివాస ప్రాంతాలలో కోటలు కట్టుకోవడం, లాభదాయకమైన వ్యాపారాన్ని నడపాలన్న ఈ ప్రయత్నం స్థానిక పాలకులతో తీవ్రమైన ఘర్షణలకు దారితీసింది. దానితో కంపెనీ వర్తకాన్ని రాజకీయాల నుంచి వేరు చేయడం కష్టమని భావించింది. ఇది ఎలా జరిగిందో ఇపుడు మనం చూద్దాం.

## బెంగాల్‌లో ఈస్ట్ ఇండియా కంపెనీ వర్తకం ప్రారంభం

ఆంగ్లేయుల మొదటి కర్మాగారం 1651లో హుగ్లీ నది ఒడ్డున స్థాపించబడింది. ఆ రోజుల్లో క్రియాశీలకంగా ఉండి "ఫాక్టర్స్" గా పిలవబడే కంపెనీ వర్తకులకు ఇది స్థావరంగా ఉండేది. ఈ కర్మాగారంలో ఎగుమతి చేసే వస్తువులను భద్రపరిచే గిడ్డంగి, కంపెనీ అధికారులు కూర్చునే కార్యాలయాలు ఉండేవి. వ్యాపారం విస్తరించిన తరువాత, వర్తకులను ఫ్యాక్టరీ వద్దకే వచ్చి స్థిరపడే విధంగా కంపెనీ ఒప్పించింది. 1696 నాటికి ఈ నివాస ప్రాంతం చుట్టూ కంపెనీ కోట కట్టడం ప్రారంభించింది. రెండు సంవత్సరాల తరువాత, మొఘల్ అధికారులకు లంచమిచ్చి, మూడు గ్రామాలపై జమీందారీ హక్కులను పొందింది. వాటిలో ఒకటి కాలికట, తరువాత కాలంలో ఇది కలకత్తా నగరంగా పెరిగి, ప్రస్తుతం కోల్‌కతగా పిలవబడుతోంది. కంపెనీ మొఘల్ చక్రవర్తి అయిన ఔరంగజేబును, సుంకం లేకుండా వ్యాపారం చేసుకునే హక్కుని ధారాదత్తం చేస్తున్నట్లు ఒక **ఫర్మానా** ఇచ్చేలా ఒప్పించింది.

**ఫర్మాన్ –** ఒక రాజ శాసనం, రాజాజ్ఞ

కంపెనీ ఉన్న ప్రత్యేక సదుపాయాలను దుర్వినియోగం చేస్తూనే మరిన్ని రాయితీల కొరకు ఎడతెగని ప్రయత్నాలు చేసింది. ఉదాహరణకు ఔరంగజేబ్ ఫర్మానా కంపెనీకి మాత్రమే వర్తక సుంకం నుంచి మినహాయింపు ఇచ్చింది. కంపెనీ అధికారులు ఎవరైతే వ్యక్తిగతంగా వ్యాపారాలు చేస్తారో వారు పన్ను చెల్లించాలి. కానీ వారు పన్ను చెల్లించడానికి నిరాకరించి, బెంగాల్ ఆదాయానికి అపారమైన నష్టాన్ని కలిగించారు. బెంగాల్ నవాబు ముర్షీద్ ఖులి ఖాన్ దీనిని ప్రతిఘటించకుండా ఎలా ఉంటాడు?



*చిత్రం 3* – మద్రాస్‌లోని ఓడలనుండి స్థానిక పడవలు సరుకులు తేవడం. చిత్రకారుడు–విలియం సింప్సన్ 1867

www.schools360.in



***Fig. 4** – Robert Clive*

How trade led to battles

Through the early eighteenth century the conflict between the Company and the nawabs of Bengal intensified. After the death of Aurangzeb, the Bengal nawabs asserted their power and autonomy, as other regional powers were doing at that time. Murshid Quli Khan was followed by Alivardi Khan and then Sirajuddaulah as the Nawab of Bengal. Each one of them was a strong ruler. They refused to grant the Company concessions, demanded large tributes for the Company's right to trade, denied it any right to mint coins, and stopped it from extending its fortifications. Accusing the Company of deceit, they claimed that the Company was depriving the Bengal government of huge amounts of revenue and undermining the authority of the nawab. It was refusing to pay taxes, writing disrespectful letters, and trying to humiliate the nawab and his officials.

The Company on its part declared that the unjust demands of the local officials were ruining the trade of the Company, and trade could flourish only if the duties were removed. It was also convinced that to expand trade it had to enlarge its settlements, buy up villages, and rebuild its forts.

The conflicts led to confrontations and finally culminated in the famous Battle of Plassey.

**Puppet** – Literally, a toy that you can move with strings. The term is used disapprovingly to refer to a person who is controlled by someone else.

## The Battle of Plassey

When Alivardi Khan died in 1756, Sirajuddaulah became the nawab of Bengal. The Company was worried about his power and keen on a **puppet** ruler who would willingly give trade concessions and other privileges. So it tried, though without success, to help one of Sirajuddaulah's rivals become the nawab. An infuriated Sirajuddaulah asked the Company to stop meddling in the political affairs of his dominion, stop fortification, and pay the revenues. After negotiations failed, the Nawab marched with 30,000 soldiers to the English factory at Kassimbazar, captured the Company officials, locked the warehouse, disarmed all Englishmen, and blockaded English ships. Then he marched to Calcutta to establish control over the Company's fort there.

### Did you know?

Did you know how Plassey got its name? Plassey is an anglicised pronunciation of Palashi and the place derived its name from the *palash* tree known for its beautiful red flowers that yield *gulal*, the powder used in the festival of Holi.

On hearing the news of the fall of Calcutta, Company officials in Madras sent forces under the command of Robert Clive, reinforced by naval fleets. Prolonged negotiations with the Nawab followed. Finally, in 1757, Robert Clive led the Company's army against Sirajuddaulah at Plassey. One of the main reasons for

www.schools360.in



*చిత్రం 4* – రాబర్ట్ క్లైవ్

వర్తకం యుద్ధాలకు ఎలా దారితీసింది

18వ శతాబ్దపు ఆరంభంలో బెంగాల్ నవాబు, కంపెనీ మధ్య వివాదం మరింత తీవ్రతరమైంది. ఔరంగజేబు మరణం తరువాత బెంగాల్ నవాబులు ఆ సమయంలో ఇతర ప్రాంతీయ రాజ్యాల వలె వారి అధికారాన్నీ, స్వయం ప్రతిపత్తినీ ప్రకటించుకున్నారు. ముర్షిద్ ఖులి ఖాన్ తరువాత అలీవర్ది ఖాన్, అతని తరువాత సిరాజుద్దౌలా బెంగాల్ నవాబు అయ్యారు. వీరిలో ప్రతి ఒక్కరూ శక్తివంతులైన పాలకులే. వీరు కంపెనీకి రాయితీలివ్వడానికి వ్యతిరేకించారు. కంపెనీకి వర్తకం చేసుకునే హక్కును ఇచ్చినందుకు గాను భారీ మొత్తంలో కప్పం చెల్లించమని కోరారు. ఏ రకమైన నాణెములను ముద్రించడానికి అనుమతించలేదు. కోటలను విస్తరించడాన్ని అడ్డగించారు. బెంగాల్ ప్రభుత్వానికి రావలసిన ఆదాయాలను భారీ మొత్తంలో కొల్లగొడుతోందనీ, నవాబు అధికారాన్ని విస్మరిస్తోందనీ, కంపెనీ మీద నిందారోపణ చేసారు. కంపెనీ పన్నులు చెల్లించకుండా నవాబును, అతని అధికారులను కించ పరుస్తూ ఉత్తరాలు రాస్తూ ఉండేవారు.

కంపెనీ కూడా దాని వంతుగా అది స్థానిక అధికారుల అన్యాయమైన కోరికల వలన వర్తకం నాశనమవుతోందనీ, పన్నులను ఎత్తివేయడం వలన మాత్రమే వర్తకం వృద్ధి చెందుతుందనీ చెప్పసాగింది. వ్యాపారాన్ని పెంచుకోవాలంటే నివాసప్రాంతాలను విస్తరింవ చేసుకోవాలనీ, గ్రామాలను కొనాలనీ, మళ్ళీ కోటలను పునరుద్ధరించుకోవాలనీ చెప్పసాగింది.

ఈ విభేదాలు ఘర్షణలకి దారితీయగా ప్రసిద్ధ ప్లాసీ యుద్ధ సమయానికి పరాకాష్టకి చేరుకున్నాయి.

**తోలుబొమ్మ** – సాహిత్యపరంగా, తీగల ద్వారా కదిలించబడే బొమ్మ. ఈ పదాన్ని మరొకరి ద్వారా నియంత్రించబడే వ్యక్తి అనే అర్థంలో వాడతారు.

## ప్లాసీ యుద్ధం

1756లో అలీవర్ది ఖాన్ మరణానంతరం, సిరాజుద్దౌలా బెంగాల్ నవాబు అయ్యాడు. దీంతో అతని అధికారంపై కంపెనీ ఆందోళన చెందింది. స్వచ్ఛందంగా వర్తక రాయితీలు, ఇతర ప్రత్యేక సదుపాయాలు ఇవ్వడానికి సమ్మతించే **తోలుబొమ్మ** పాలకుడి కోసం కంపెనీ ఎదురు చూసింది. కానీ అది విజయవంతంకాలేదు. కానీ, సిరాజుద్దౌలా ప్రత్యర్థులలో ఒకరికి నవాబు అవడానికి సహాయం చేయడానికి ప్రయత్నించింది. దీనితో కోపోద్రిక్తుడైన సిరాజుద్దౌలా అతని రాజ్యం యొక్క రాజకీయ వ్యవహారాలలో కంపెనీ జోక్యం మానుకోవాలని, కోటల నిర్మాణాన్ని ఆపాలనీ, శిస్తులను చెల్లించమని కోరాడు. చర్చలు విఫలమైన తర్వాత, నవాబు 30,000 మంది సైనికులతో కాసింబజార్‌లోని ఆంగ్లేయుల ఫ్యాక్టరీపై దాడిచేసి, కంపెనీ అధికారులను పట్టుకుని, గిడ్డంగికి తాళం వేసి, ఆంగ్లేయులందరినీ నిరాయుధులను చేసి, నౌకలను దిగ్బంధించాడు. తర్వాత కలకత్తాలోని కంపెనీ కోటపై నియంత్రణ సాధించడానికి కలకత్తాకు బయలుదేరాడు.

కలకత్తాలో ఓటమి వార్త విన్న మద్రాసులోని కంపెనీ అధికారులు రాబర్ట్ క్లైవ్ ఆధ్వర్యంలో నావికాదళాలతో కూడిన బలమైన సైన్యాన్ని పంపారు. తరువాత దీర్ఘకాలం నవాబుతో చర్చలు జరిగాయి. అంతిమంగా 1757లో, రాబర్ట్ క్లైవ్ కంపెనీ సైన్యాన్ని సిరాజుద్దౌలాకి వ్యతిరేకంగా ప్లాసీ వైపు నడిపాడు.

**మీకు తెలుసా ?**

ప్లాసీ అనే పేరు దానికెలా వచ్చిందో తెలుసా? ప్లాసీ అనేది పలాషి అనే పదానికి ఆంగ్లీకరించబడిన ఉచ్చారణ. హోలీ పండుగలో ఉపయోగించే గులాల్ పొడిని ఇచ్చే అందమైన ఎరుపు పువ్వులు పూసే పలాస చెట్టునుండి ఈ స్థలానికి ఆ పేరు వచ్చింది.



www.schools360.in



*Fig. 5 – The General Court Room, East India House, Leadenhall Street*

The Court of Proprietors of the East India Company had their meetings in the East India House on Leadenhall Street in London. This is a picture of one of their meetings in progress.



**Fig. 6** – Sirajuddaulah

the defeat of the Nawab was that the forces led by Mir Jafar, one of Sirajuddaulah's commanders, never fought the battle. Clive had managed to secure his support by promising to make him nawab after crushing Sirajuddaulah.

The Battle of Plassey became famous because it was the first major victory the Company won in India.

www.schools360.in

**Source 1**

## The promise of riches

The territorial ambitions of the mercantile East India Company were viewed with distrust and doubt in England. After the Battle of Plassey, Robert Clive wrote to William Pitt, one of the Principal Secretaries of State to the English monarch, on 7 January 1759 from Calcutta:

> But so large a sovereignty may possibly be an object too extensive for a mercantile Company … I flatter myself … that there will be little or no difficulty in obtaining the absolute possession of these rich kingdoms: ... Now I leave you to judge, whether an income yearly of two million sterling with the possession of three provinces … be an object deserving the public attention ...



*చిత్రం 5* – సామాన్య సభా మందిరము. ఈస్ట్ ఇండియా హౌస్, లీడెన్ హాల్ స్ట్రీట్.

ఈస్ట్ ఇండియా కంపెనీ యజమానుల సమావేశాలు ఈస్ట్ ఇండియా హౌస్, లీడెన్‌హాల్ వీధి, లండన్‌లో జరిగేవి. ఇది వారి సమావేశాలు జరుగుతున్నప్పటి చిత్రాలలో ఒకటి.



*చిత్రం 6* – సిరాజుద్దౌలా

సిరాజుద్దౌలా సైన్యాధిపతి అయిన మీర్ జాఫర్ యుద్ధంలో పాలుపంచుకోకపోవడం నవాబు ఓటమికి ప్రధాన కారణాలలో ఒకటి. క్లైవ్ సిరాజుద్దౌలాని అణచివేసిన తరువాత మీర్ జాఫర్ని నవాబుని చేస్తానని ఆశ చూపి వశపరుచుకున్నాడు.

ఈస్ట్ ఇండియా కంపెనీ భారతదేశంలో సాధించిన మొదటి ఘనవిజయంగా ప్లాసీ యుద్ధం ప్రసిద్ధి చెందింది.

1వ ఆధారం

## సంపదలకై వాగ్దానం

వర్తక ఈస్ట్ ఇండియా కంపెనీ యొక్క ప్రాదేశిక ఆశయాలు ఇంగ్లాండులో అపనమ్మకం, సందేహంతో చూడబడ్డాయి. ప్లాసీ యుద్ధం తర్వాత రాబర్ట్ క్లైవ్ 1759 జనవరి 7వ తేదీన కలకత్తా నుండి ఆంగ్ల చక్రవర్తికి ప్రధాన కార్యదర్శులలో ఒకరైన విలియం పిట్‌కు లేఖ రాశారు.

> లోతుగా ఆలోచిస్తే ఒక వాణిజ్య కంపెనీకి ఒక విశాలమైన దేశంపై సార్వభౌమాధికారం సంపాదించడం బహుశా చాలా కష్టసాధ్యమైన పనే కావచ్చు … నా అంతట నేనే గట్టిగా చెబుతున్నాను … సంపదతో తులతూగుతున్న ఈ రాజ్యాలను సంపూర్ణంగా స్వాధీనం చేసుకోవడం కొంత కష్ట సాధ్యమైన పనే కావచ్చు, లేదా ఏ మాత్రం కష్టం కాకపోవచ్చు … మూడు ప్రావిన్సులను స్వాధీనం చేసుకొని సంవత్సరానికి రెండు మిలియన్ స్టెర్లింగ్‌ల ఆదాయం పొందాలా వద్దా అనే విషయం మీ నిర్ణయానికే వదలిపెడుతున్నాను … ప్రజల దృష్టిని ఆకర్షించే ఒక పనిముట్టుగా ఉండండి …

www.schools360.in

Source 2

## The Nawab complains

In 1733 the Nawab of Bengal said this about the English traders:

> When they first came into the country they petitioned the then government in a humble manner for liberty to purchase a spot of ground to build a factory house upon, which was no sooner granted but they built a strong fort, surrounded it with a ditch which has communication with the river and mounted a great number of guns upon the walls. They have enticed several merchants and others to go and take protection under them and they collect a revenue which amounts to Rs 100, 000 … they rob and plunder and carry great number of the king's subjects of both sexes into slavery into their own country …

After the defeat at Plassey, Sirajuddaulah was assassinated and Mir Jafar made the nawab. The Company was still unwilling to take over the responsibility of administration. Its prime objective was the expansion of trade. If this could be done without conquest, through the help of local rulers who were willing to grant privileges, then territories need not be taken over directly.

Soon the Company discovered that this was rather difficult. For even the puppet nawabs were not always as helpful as the Company wanted them to be. After all, they had to maintain a basic appearance of dignity and sovereignty if they wanted respect from their subjects.

What could the Company do? When Mir Jafar protested, the Company deposed him and installed Mir Qasim in his place. When Mir Qasim complained, he in turn was defeated in a battle fought at Buxar (1764), driven out of Bengal, and Mir Jafar was reinstalled. The Nawab had to pay Rs 500,000 every month but the Company wanted more money to finance its wars, and meet the demands of trade and its other expenses. It wanted more territories and more revenue. By the time Mir Jafar died in 1765 the mood of the Company had changed. Having failed to work with puppet nawabs, Clive declared: "We must indeed become nawabs ourselves."

Finally, in 1765 the Mughal emperor appointed the Company as the Diwan of the provinces of Bengal. The Diwani allowed the Company to use the vast revenue resources of Bengal. This solved a major problem that the Company had earlier faced. From the early eighteenth century its trade with India had expanded. But it had to buy most of the goods in India with gold and silver imported from Britain. This was because at this time Britain had no goods to sell in India. The outflow of gold from Britain slowed after the Battle of Plassey, and entirely stopped after the assumption of Diwani. Now revenues from India could finance Company expenses. These revenues could be used to purchase cotton and silk textiles in India, maintain Company troops, and meet the cost of building the Company fort and offices at Calcutta.

### Company officials become "nabobs"

What did it mean to be nawabs? It meant of course that the Company acquired more power and authority. But it also meant something else. Each company servant began to have visions of living like nawabs.

www.schools360.in

2వ ఆధారం

## నవాబు ఫిర్యాదు

1733 లో బెంగాల్ నవాబు ఆంగ్ల వ్యాపారులు గురించి ఈవిధంగా చెప్పాడు:

వారు మొదటిసారి భారతదేశానికి వచ్చినపుడు అప్పటి ప్రభుత్వాన్ని ఎంతో వినయపూర్వకంగా అభ్యర్థించారు. ఏమనంటే ఫ్యాక్టరీ కట్టుకోవడానికి చిన్న స్థలం కొనుక్కునేందుకు అనుమతి ఇవ్వమని. అది అంత వెంటనే మంజూరు కాలేదు. కానీ వారు బలమైన కోటను నిర్మించి దాని చుట్టూ ఒక పెద్ద నీటి వాగుని ఏర్పాటు చేసి, దీనిని నదితో అనుసంధానం చేసారు. అలాగే కోటగోడల మీద ఎక్కువ మొత్తంలో తుపాకులు ఎక్కుపెట్టేలా ఏర్పాటు చేసారు. చాలామంది వ్యాపారులను తమ వద్దకు వచ్చి, రక్షణ పొందేలా ప్రలోభ పెట్టారు. 100000 రూపాయల రాబడిని వసూలు చేశారు...వారు దొంగిలించారు, దోపిడీ చేసారు. రాజు యొక్క ప్రజలని లింగభేదంతో సంబంధం లేకుండా స్త్రీ పురుషులిద్దరినీ బానిసలుగా మార్చి తమ స్వంత దేశానికి తరలించారు...

ప్లాసీ యుద్ధంలో ఓడిపోయిన తరువాత, సిరాజుద్దౌలా హత్య చేయబడ్డాడు, మీర్ జాఫర్ నవాబు అయ్యాడు. అప్పటికి కూడా పరిపాలన బాధ్యతని తీసుకోవడానికి కంపెనీ సుముఖంగా లేదు. దాని ప్రధాన ఉద్దేశ్యం వ్యాపార విస్తరణ మాత్రమే. కంపెనీకి ప్రత్యేక రాయితీ ఇవ్వడానికి దేశీయ పాలకులు అనుమతిస్తే భూభాగాలను ఆక్రమించవలసిన అవసరం లేదు.

ఇది కష్టసాధ్యమని త్వరలోనే కంపెనీ కనుగొన్నది. ఎందుకంటే ఈ కీలుబొమ్మ నవాబులు కూడా కంపెనీ కోరుకున్నట్లు ఎల్లప్పుడూ సహాయకారిగా ఉండేవారు కాదు. అన్నిటికీ మించి వారు ప్రజలనుండి గౌరవం పొందాలంటే వారి హుందాతనం, సార్వభౌమత్వాలను కాపాడుకోవాలి.

కంపెనీ ఏం చేయగలదు? మీర్ జాఫర్ ఎదురు తిరిగినపుడు కంపెనీ అతనిని తొలగించి మీర్ ఖాసింను అతని స్థానంలో నవాబుని చేసింది. మీర్ ఖాసిం ఫిర్యాదు చేసినపుడు బక్సార్ (1764) వద్ద జరిగిన యుద్ధంలో అతనిని ఓడించి బెంగాల్ నుండి తరిమివేసి, మీర్ జాఫర్‌ని మరల నవాబుని చేసింది. నవాబు ప్రతీ నెల 500,000 చెల్లించవలసి ఉండేది. కానీ కంపెనీ యుద్ధాలు చేయడానికి అవసరమయ్యే ఖర్చు కోసం, వర్తక అవసరాలు తీర్చుకోవడం కోసం, ఇతర ఖర్చుల కోసం ఇంకా ఎక్కువ డబ్బు చెల్లించాలని కోరింది. కంపెనీ మరింత రాబడిని మరిన్ని భూభాగాలను ఆశించింది. మీర్ జాఫర్ 1765లో మరణించే సరికి కంపెనీ ఆలోచన మారింది. ఈ కీలుబొమ్మ నవాబులతో పనిచేసి వైఫల్యం పొందేకంటే "మనంతట మనమే నవాబులు అవ్వాలి" అని క్లైవ్ ప్రకటించాడు.

చివరకు 1765లో మొఘల్ చక్రవర్తి కంపెనీని బెంగాల్ ప్రావిన్సుల దివాన్‌గా నియమించాడు. కంపెనీని విస్తారమైన బెంగాల్ ఆదాయ వనరులను ఉపయోగించుకోవడానికి ఈ దివానీ అనుమతించింది. ఇది కంపెనీ అంతకు ముందు ఎదుర్కొన్న ఒక ప్రధాన సమస్యను పరిష్కరించింది. పద్దెనిమిదో శతాబ్దం ప్రారంభం నుండి భారతదేశంతో దాని వాణిజ్యం విస్తరించింది. కానీ బ్రిటన్ నుంచి దిగుమతి చేసుకున్న బంగారం, వెండితో భారతదేశంలోని చాలా వస్తువులను కొనవలసి వచ్చేది. ఎందుకంటే ఈ సమయంలో భారతదేశంలో విక్రయించడానికి బ్రిటన్ వద్ద ఎలాంటి వస్తువులు లేవు. ప్లాసీ యుద్ధం తరువాత బ్రిటన్ నుండి క్రమంగా బంగారం ఎగుమతులు క్షీణించి దివానీ లభించిన తరువాత పూర్తిగా ఆగిపోయాయి. ఇప్పుడు భారతదేశం నుండి వచ్చే రాబడులు కంపెనీ ఖర్చులను తీర్చేవి. ఈ ఆదాయాన్ని భారతదేశంలో పత్తి, పట్టు వస్త్రాలు కొనుగోలు చేయడానికి, కంపెనీ సైన్యాన్ని నిర్వహించడానికి, కలకత్తాలో కార్యాలయాలు, కోట నిర్మాణానికి అయ్యే ఖర్చుల కోసం ఉపయోగించే వారు.

### కంపెనీ అధికారులు 'నబాబ్స్' అవడం

నవాబులుగా ఉండడం అంటే ఏమిటి? కంపెనీ ఎక్కువ అధికారాన్ని పొందడం, ఎక్కువ శక్తివంతమవడం అని దీని అర్థం. అయితే ఇందులో మరొక అర్థం కూడా ఉంది. ప్రతీ కంపెనీ సేవకుడూ నవాబ్‌లా జీవించాలనే దృక్పథం కలిగి ఉండడం.



www.schools360.in

After the Battle of Plassey the actual nawabs of Bengal were forced to give land and vast sums of money as personal gifts to Company officials. Robert Clive himself amassed a fortune in India. He had come to Madras (now Chennai) from England in 1743 at the age of 18. When in 1767 he left India his Indian fortune was worth £401,102. Interestingly, when he was appointed Governor of Bengal in 1764, he was asked to remove corruption in Company administration but he was himself cross-examined in 1772 by the British Parliament which was suspicious of his vast wealth. Although he was acquitted, he committed suicide in 1774.

However, not all Company officials succeeded in making money like Clive. Many died an early death in India due to disease and war and it would not be right to regard all of them as corrupt and dishonest. Many of them came from humble backgrounds and their uppermost desire was to earn enough in India, return to Britain and lead a comfortable life. Those who managed to return with wealth led flashy lives and flaunted their riches. They were called "nabobs" – an anglicised version of the Indian word nawab. They were often seen as upstarts and social climbers in British society and were ridiculed or made fun of in plays and cartoons.

Source 3

### How did Clive see himself?

At his hearing in front of a Committee in Parliament, Clive declared that he had shown admirable restraint after the Battle of Plassey. This is what he said:

> Consider the situation in which the victory at Plassey had placed me! A great prince was dependent on my pleasure; an opulent city lay at my mercy; its richest bankers bid against each other for my smiles; I walked through vaults which were thrown open to me alone, piled on either hand with gold and jewels! Mr Chairman, at this moment I stand astonished at my moderation.

## Company Rule Expands

If we analyse the process of annexation of Indian states by the East India Company from 1757 to 1857, certain key aspects emerge. The Company rarely launched a direct military attack on an unknown territory. Instead it used a variety of political, economic and diplomatic methods to extend its influence before annexing an Indian kingdom.

After the Battle of Buxar (1764), the Company appointed Residents in Indian states. They were political or commercial agents and their job was to serve and further the interests of the Company. Through the Residents, the Company officials began interfering in the internal affairs of Indian states. They tried to decide who was to be the successor to the throne, and who was to be appointed in administrative posts. Sometimes the Company forced the states into a "subsidiary alliance". According to the terms of this alliance, Indian rulers were not allowed to have their independent armed forces. They were to be protected by the Company, but

**Activity**

**Imagine that you are a young Company official who has been in India for a few months. Write a letter home to your mother telling her about your luxurious life and contrasting it with your earlier life in Britain.**

www.schools360.in

ప్లాసీ యుద్ధం తర్వాత భూమిని, పెద్ద మొత్తంలో డబ్బును కంపెనీ అధికారులకు వ్యక్తిగత బహుమతులుగా ఇవ్వాలని స్థానిక బెంగాల్ నవాబులను బలవంతం చేశారు. రాబర్ట్ క్లైవ్ స్వయంగా భారతదేశంలో గొప్ప సంపదను కూడబెట్టాడు. 1743లో ఇంగ్లండ్ నుండి మద్రాసు (ప్రస్తుతం చెన్నై) వచ్చేసరికి అతని వయస్సు 18 సంవత్సరాలు. 1767లో అతను భారతదేశాన్ని విడిచిపెట్టే నాటికి అతని సంపద విలువ 401,102 పౌండ్లు. ఆసక్తికరంగా అతను 1764 లో బెంగాల్ గవర్నర్‌గా నియమించబడినపుడు కంపెనీ పరిపాలనలో అవినీతిని తొలగించమని ఆయనని కోరారు. కానీ అతను అపరిమితమైన సంపదను కలిగి ఉన్నాడని బ్రిటీష్ పార్లమెంట్ అనుమానించడం చేత, 1772లో అతనే పార్లమెంట్ చేత ప్రతి విచారణను ఎదుర్కొన్నాడు. అతను నిర్దోషిగా తేలినప్పటికీ, 1774లో ఆత్మహత్య చేసుకున్నాడు.

ఏమైనప్పటికీ కంపెనీ అధికారులందరూ క్లైవ్ వలే ధనార్జన చేయలేకపోయారు. వీరిలో చాలామంది జబ్బులతోనూ, యుద్ధంలోనూ చిన్న వయసులోనే చనిపోయారు. వీరందరూ లంచగొండులు, అవినీతిపరులు అనడం కూడా సరికాదు. వీరిలో చాలామంది చాలా గౌరవప్రదమైన నేపథ్యాల నుండి వచ్చారు. భారతదేశంలో బాగా సంపాదించుకుని బ్రిటన్‌కి తిరిగి వెళ్లి సౌకర్యవంతమైన జీవితం గడపాలనేది వీరందరి కోరిక. ఎవరైతే ఇలా సంపదతో వెనుదిరిగారో వారు ఆడంబరమైన జీవితం గడుపుతూ వారి దర్పాన్ని ప్రదర్శించేవారు. వాళ్ళని "నబాబ్స్" అని పిలిచేవారు–నవాబ్ అనే భారతీయ పదానికి ఆంగ్లీకరించబడిన ఉచ్చారణ ఇది. వీరిని తరచుగా బ్రిటిష్ సమాజంలో ఉన్నత శ్రేణి వారిగా సామాజిక అత్యున్నత వర్గం వారిగా పరిగణించేవారు. వ్యంగ్య చిత్రాలు, నాటికలలో వీరిని పరిహాసం చేస్తూ హాస్యం కోసం వాడుకునే వారు.

## కంపెనీ అధికార విస్తరణ

1757 నుండి 1857 వరకు ఈస్ట్ ఇండియా కంపెనీ భారతీయ రాజ్యాలను విలీనం చేసుకున్న విధానాన్ని విశ్లేషిస్తే కొన్ని ముఖ్య విషయాలు గోచరమవుతాయి. కంపెనీ అపరిచిత భూభాగాలపై చాలా అరుదుగా మాత్రమే ప్రత్యక్ష సైనిక దాడికి దిగేది. దానికి బదులు ఒక భారతీయ రాజ్యాన్ని విలీనం చేసుకునే ముందు దానిని ప్రభావితం చేయడానికి అనేక రకాలైన రాజకీయ, ఆర్థిక, దౌత్య పద్ధతులను ఉపయోగించేది.

1764లో బక్సార్ యుద్ధం తరువాత, కంపెనీ భారతీయ రాజ్యాలలో రాజ ప్రతినిధులను నియమించింది. వారు కంపెనీకి రాజకీయ, ఆర్థిక గుత్తేదారులుగా పని చేసేవారు. కంపెనీకి సేవ చేయడం, కంపెనీ ఆసక్తులను ప్రోత్సహించడం వారి విధి. ఈ రాజప్రతినిధుల ద్వారా కంపెనీ అధికారులు భారతీయ రాజ్యాల అంతర్గత వ్యవహారాలలో జోక్యం చేసుకోవడం ప్రారంభించారు. వారు సింహాసనానికి తదుపరి వారసుడు ఎవరు, పరిపాలనా అధికారులుగా ఎవరిని నియమించాలి వంటివి నిర్ణయించడానికి ప్రయత్నించేవారు. కొన్నిసార్లు కంపెనీ రాజ్యాలను సైన్య సహకార పద్ధతికి అంగీకరించాలని ఒత్తిడి తెచ్చేది. ఈ ఒప్పందం ప్రకారం భారతీయ పాలకులు స్వతంత్ర సాయుధ దళాన్ని కలిగి ఉండడానికి అనుమతింప బడలేదు. వారి రక్షణ బాధ్యతను కంపెనీ చూసుకుంటుంది, కానీ

3వ ఆధారం

### క్లైవ్ తనని తాను ఎలా అభివర్ణించుకున్నాడు?

పార్లమెంట్ కమిటీ ఎదుట తనవాణిని వినిపించినపుడు క్లైవ్ ప్లాసీ యుద్ధం తరువాత ప్రశంసనీయమైన సంయమనం చూపినట్లు తెలిపాడు. అతను ఇలా చెప్పాడు :

ప్లాసీ విజయం నన్ను ఎలాంటి స్థితిలో ఉంచిందో చూడండి! ఒక గొప్ప యువరాజు నా సంతోషం మీద ఆధారపడ్డాడు: ఒక సుసంపన్న నగరం నా దయా దాక్షిణ్యాల మీద ఆధారపడి ఉంది: ఐశ్వర్యవంతులైన వ్యాపారులు నా చిరునవ్వు కోసం ఒకరిపై ఒకరు పందాలు వేసుకున్నారు: బంగారము, రత్నాలు ఇరువైపులా గుట్టలుగా పోసి ఉన్న సొరంగాలు నాకోసమే తెరిచి ఉండేవి. మిస్టర్ ఛైర్మన్! నా వైభవానికి నేనే ఆశ్చర్య పడుతున్నాను అని తన ఉనికిని చాటుకున్నాడు.

### కృత్యం

మీరు భారతదేశంలో కొన్ని నెలల పాటు ఉన్న ఒక యువ కంపెనీ అధికారి అని ఊహించుకోండి. బ్రిటన్‌లో మీరు ఇంతకు ముందు గడిపిన జీవితానికి, ఇక్కడ అనుభవిస్తున్న విలాసవంతమైన జీవితానికి మధ్యగల తేడాలను గురించి తెలియజేస్తూ మీ తల్లిగారికి ఒక ఉత్తరం వ్రాయండి.



www.schools360.in



***Fig. 7*** *– Nawab Shujauddaulah of Awadh, with his sons and the British Resident, painted by Tilly Kettle (oil, 1772)*

The treaties that followed the Battle of Buxar forced Nawab Shujauddaulah to give up much of his authority. Here, however, he poses in regal splendour, towering over the Resident.

had to pay for the "subsidiary forces" that the Company was supposed to maintain for the purpose of this protection. If the Indian rulers failed to make the payment, then part of their territory was taken away as penalty. For example, when Richard Wellesley was Governor-General (1798-1805), the Nawab of Awadh was forced to give over half of his territory to the Company in 1801, as he failed to pay for the "subsidiary forces". Hyderabad was also forced to cede territories on similar grounds.

**Source 4**

## What power did the Resident have?

This is what James Mill, the famous economist and political philosopher from Scotland, wrote about the residents appointed by the Company.

> We place a resident, who really is king of the country, whatever **injunctions** of non-interference he may act under. As long as the prince acts in perfect **subservience**, and does what is agreeable to the residents, that is, to the British Government, things go on quietly; they are managed without the resident appearing much in the administration of affairs … but when anything of a different nature happens, the moment the prince takes a course which the British Government think wrong, then comes clashing and disturbance.

*James Mill (1832)*

**Injunction** – Instruction

**Subservience** – Submissiveness

www.schools360.in



***Fig. 8*** *– Tipu Sultan*

### Tipu Sultan – The "Tiger of Mysore"

The Company resorted to direct military confrontation when it saw a threat to its political or economic interests. This can be illustrated with the case of the southern Indian state of Mysore.

Mysore had grown in strength under the leadership of powerful rulers like Haidar Ali (ruled from 1761 to 1782) and his famous son Tipu Sultan (ruled from 1782 to 1799). Mysore controlled the profitable trade of the Malabar coast where the Company purchased pepper and cardamom. In 1785 Tipu Sultan stopped the export of sandalwood, pepper and cardamom through the ports of his kingdom, and disallowed local merchants from

రక్షణ కల్పించడానికి అవసరమైన సహకార సైన్యాన్ని నిర్వహించుటకు గాను కొంత మొత్తం కంపెనీకి చెల్లించవలసి ఉంటుంది. ఒకవేళ ఈ భారతీయ పాలకులు చెల్లింపు చేయడంలో విఫలమైతే వారి భూభాగంలో కొంత భాగాన్ని పరిహారంగా తీసుకుంటుంది. ఉదాహరణకు, రిచర్డ్ వెల్లస్లీ గవర్నర్ జనరల్ (1798–1805) గా ఉన్నప్పుడు 1801 లో అవధ్ నవాబు సహకార సైన్యం కొరకు చెల్లింపులు చేయనందున కంపెనీకి అతని భూభాగంలో సగం ఇవ్వ వలసినదిగా ఒత్తిడి చేసింది. హైదరాబాద్ విషయంలో కూడా ఇదేవిధంగా భూభాగాలను వదులుకునేలా ఒత్తిడి చేసారు .



*చిత్రం 7* – *బ్రిటీష్ రెసిడెంట్‌తో అవద్ నవాబ్ సిరాజుద్దౌలా అతనికుమారులు*
*చిత్రకారుడు టిల్లీ కెటిల్ (1772)*

బక్సార్ యుద్ధానంతరం జరిగిన సంధుల వలన సిరాజుద్దౌలా తన ఆధిపత్యాన్ని చాలావరకు కోల్పోవలసి వచ్చింది. అయినప్పటికీ ఇక్కడ రెసిడెంట్ కంటే కూడా అతను రాజ ఠీవి, శోభను కనపరుస్తున్నాడు

4వ ఆధారం

### రెసిడెంట్‌కి ఎటువంటి అధికారం ఉంటుంది?

ఇది జేమ్స్ మిల్ అనే ప్రసిద్ధ స్కాట్లాండ్ ఆర్థిక వేత్త, రాజకీయ తత్వ వేత్త కంపెనీచే నియమింపబడిన రెసిడెంట్‌ల గురించి రాసినది.

మేము ఒక రెసిడెంట్‌ని నియమించాం. దేశానికి అతనే నిజమైన రాజు కూడా. అతడు ఎలాంటి జోక్యరహితమైన **ఉత్తర్వులైనా** ఇవ్వవచ్చు. ఆ యువరాజు వాటికి నిజంగా **విధేయత** చూపించినంత వరకు, రెసిడెంట్స్ అంటే బ్రిటీష్ ప్రభుత్వానికి నచ్చినట్లు చేసినంతవరకు అన్నీ సవ్యంగా జరుగుతాయి. వారి పరిపాలనా వ్యవహారాలలో రెసిడెంట్ ఎక్కువగా జోక్యం చేసుకోకుండా చూసుకున్నంత వరకూ ఇది బాగుంటుంది... కానీ ఇందుకు విరుద్ధంగా ఏదైనా జరిగి, యువరాజు తీసుకున్న చర్యని బ్రిటీష్ ప్రభుత్వం తప్పుగా భావిస్తే, అప్పుడు ఘర్షణలు, స్పర్ధలు పొడచూపేవి.

**ఉత్తర్వు** – ఆదేశం
**విధేయత** – లోబడిఉండుట

## టిప్పు సుల్తాన్ – " మైసూరు పులి"

కంపెనీ తన రాజకీయ ఆర్థిక ఆసక్తులకు ముప్పు వాటిల్లడం చూసి చివరికి ప్రత్యక్ష సైనిక పోరాటాలకు ఉపక్రమించింది. దీనికి దక్షిణ భారత రాష్ట్రమైన మైసూరు సంఘటనను ఉదాహరణగా తీసుకోవచ్చును.



*చిత్రం 8* – టిప్పు సుల్తాన్

మైసూర్ హైదర్ అలీ(1761 నుండి1782), అతని కుమారుడైన ప్రసిద్ధ టిప్పు సుల్తాన్ (1782 నుండి 1799 వరకు) వంటి శక్తివంతమైన పాలకుల నాయకత్వంలో బలమైన రాజ్యంగా ఎదిగింది. మలబారు తీరంలో జరిగే లాభదాయకమైన వర్తకాన్ని మైసూరు రాజ్యం తన నియంత్రణలో ఉంచుకుంది. కంపెనీ వారు ఇక్కడ నుంచి మిరియాలు, ఏలకులు కొనుగోలు చేసేవారు. 1785లో టిప్పు సుల్తాన్ అతని రాజ్యం లోని ఓడరేవుల ద్వారా చందనం, మిరియాలు, యాలకులు ఎగుమతిని నిలిపివేసి, స్థానిక వ్యాపారులను కంపెనీతో వ్యాపారం చేయడానికి అనుమతించలేదు.

www.schools360.in



***Fig. 9** – Cornwallis receiving the sons of Tipu Sultan as hostages, painted by Daniel Orme, 1793*

The Company forces were defeated by Haidar Ali and Tipu Sultan in several battles. But in 1792, attacked by the combined forces of the Marathas, the Nizam of Hyderabad and the Company, Tipu was forced to sign a treaty with the British by which two of his sons were taken away as hostages. British painters always liked painting scenes that showed the triumph of British power.

trading with the Company. He also established a close relationship with the French in India, and modernised his army with their help.

The British were furious. They saw Haidar and Tipu as ambitious, arrogant and dangerous – rulers who had to be controlled and crushed. Four wars were fought with Mysore (1767-69, 1780-84, 1790-92 and 1799). Only in the last – the Battle of Seringapatam – did the Company ultimately win a victory. Tipu Sultan was killed defending his capital Seringapatam, Mysore was placed under the former ruling dynasty of the Wodeyars and a subsidiary alliance was imposed on the state.

www.schools360.in



***Fig. 10** – Tipu's toy tiger*

This is the picture of a big mechanical toy that Tipu possessed. You can see a tiger mauling a European soldier. When its handle was turned the toy tiger roared and the soldier shrieked. This toy-tiger is now kept in the Victoria and Albert Museum in London. The British took it away when Tipu Sultan died defending his capital Seringapatam on 4 May 1799.

## The legend of Tipu

Kings are often surrounded by legend and their powers glorified through folklore. Here is a legend about Tipu Sultan who became the ruler of Mysore in 1782. It is said that once he went hunting in the forest with a French friend. There he came face to face with a tiger. His gun did not work and his dagger fell to the ground. He battled with the tiger unarmed until he managed to reach down and pick up the dagger. Finally he was able to kill the tiger in the battle. After this he came to be known as the "Tiger of Mysore". He had the image of the tiger on his flag.



*చిత్రం 9* – కారన్ వాలీస్ టిప్పు సుల్తాన్ కొడుకులకు బందీలుగా స్వాగతం పలకడం *1793 లో డేనియల్ ఓర్మ్ వేసిన చిత్రపటం*

కంపెనీ సేనలు హైదర్ అలీ, టిప్పు సుల్తాన్‌చే అనేక యుద్ధాలలో ఓడింపబడ్డాయి. కానీ 1792లో మరాఠాల బలగాలు, హైదరాబాద్ నిజాం, కంపెనీ సంయుక్తంగా చేసిన దాడిలో బ్రిటీష్ వారితో ఒక ఒప్పందంపై సంతకం చేసేలా టిప్పు బలవంతపెట్టారు. దీని వలన అతని ఇద్దరు కుమారులను బందీలుగా తీసుకెళ్లారు. బ్రిటీష్ చిత్రకారులు ఎల్లప్పుడూ బ్రిటీష్ అధికారుల విజయోత్సవాన్ని చాటిచెప్పే సన్నివేశాలను చిత్రించడానికి ఇష్టపడేవారు.

అతను భారతదేశంలో ఉన్న ఫ్రెంచ్ వారితో సత్సంబంధాలు ఏర్పాటు చేసుకున్నాడు. వారి సహాయంతో సైన్యాన్ని ఆధునీకరించుకున్నాడు.

దీనితో బ్రిటీష్ వారికి ఆగ్రహం కలిగింది. వారు హైదర్, టిప్పులను దురాశాపరులుగానూ, పొగరుబోతులుగానూ, ప్రమాదకారులుగానూ భావించి–ఈ పాలకులను నియంత్రించాలని అణచివేయాలని చూశారు. మైసూర్‌తో నాలుగు యుద్ధాలు జరిగాయి. (1767–69, 1780–84, 1790–92 మరియు 1799 లో) చివరిది అయిన – శ్రీరంగపట్నం యుద్ధంలో మాత్రమే తుదకు కంపెనీ విజయం సాధించింది. టిప్పు సుల్తాన్ తన రాజధాని శ్రీరంగపట్టణాన్ని రక్షించుకునే ప్రయత్నంలో చనిపోయాడు. మైసూర్‌ను పూర్వపు పాలక వంశం అయిన వడయార్‌ల క్రింద ఉంచారు. ఈ రాజ్యంపై సైన్య సహకార ఒప్పందం రుద్దబడింది.



**చిత్రం 10** – టిప్పు యొక్క బొమ్మ పులి

*ఇది టిప్పు వద్ద ఉండే పెద్ద మర బొమ్మ. ఇది ఒక యూరోపియన్ సైనికుడిని కొరకడాన్ని మీరు చూడవచ్చు. దీని పిడిని తిప్పినపుడు ఈ బొమ్మ పులి గాండ్రిస్తుంది. సైనికుడు పెద్ద కేక పెడతాడు. ఈ బొమ్మ పులిని ప్రస్తుతం లండన్ లోని విక్టోరియా అండ్ ఆల్బర్ట్ మ్యూజియంలో ఉంచారు. టిప్పుసుల్తాన్ తన రాజధాని శ్రీరంగపట్టణాన్ని రక్షించుకునే ప్రయత్నంలో మే 4,1799లో చనిపోయినపుడు బ్రిటీష్ వారు దీనిని తీసుకుపోయారు.*

### టిప్పు ఘన చరిత్ర

రాజుల చుట్టూ తరచుగా కథలు అల్లుతారు– వారి వైభవాన్ని జానపద కథల ద్వారా కీర్తిస్తారు. 1782లో మైసూర్ పాలకుడు అయిన టిప్పు గురించి ఒక కథ ఉంది. ఒకసారి ఒక ఫ్రెంచ్ స్నేహితునితో కలిసి ఇతను అడవిలో వేటకు వెళ్ళాడు. అక్కడ అతనికి పులి ఎదురుగా వచ్చింది. అతని తుపాకీ పని చేయలేదు, బాకు నేల మీద పడిపోయింది. అతను క్రిందకి వంగి బాకు తీసుకునేంత వరకు నిరాయుధుడు గానే పులితో పోరాడాడు. చివరకు ఈ పోరాటంలో పులిని చంపగలిగాడు. ఆ తరువాత ఇతనిని "మైసూరు పులి" గా పిలిచేవారు. అతని పతాకం మీద పులి చిహ్నం ఉండేది.



www.schools360.in

**Activity**

Imagine that you have come across two old newspapers reporting on the Battle of Seringapatam and the death of Tipu Sultan. One is a British paper and the other is from Mysore. Write the headline for each of the two newspapers.

**Confederacy** – Alliance



*Fig. 11* – *Lord Hastings*



*Fig. 12* – *A Statue of the Queen of Kitoor (Karnataka)*

War with the Marathas

From the late eighteenth century the Company also sought to curb and eventually destroy Maratha power. With their defeat in the Third Battle of Panipat in 1761, the Marathas' dream of ruling from Delhi was shattered. They were divided into many states under different chiefs (*sardars*) belonging to dynasties such as Sindhia, Holkar, Gaikwad and Bhonsle. These chiefs were held together in a **confederacy** under a Peshwa (Principal Minister) who became its effective military and administrative head based in Pune. Mahadji Sindhia and Nana Phadnis were two famous Maratha soldiers and statesmen of the late eighteenth century.

The Marathas were subdued in a series of wars. In the first war that ended in 1782 with the Treaty of Salbai, there was no clear victor. The Second Anglo-Maratha War (1803-05) was fought on different fronts, resulting in the British gaining Orissa and the territories north of the Yamuna river including Agra and Delhi. Finally, the Third Anglo-Maratha War of 1817-19 crushed Maratha power. The Peshwa was removed and sent away to Bithur near Kanpur with a pension. The Company now had complete control over the territories south of the Vindhyas.

### The claim to paramountcy

It is clear from the above that from the early nineteenth century the Company pursued an aggressive policy of territorial expansion. Under Lord Hastings (Governor-General from 1813 to 1823) a new policy of "paramountcy" was initiated. Now the Company claimed that its authority was paramount or supreme, hence its power was greater than that of Indian states. In order to protect its interests it was justified in annexing or threatening to annex any Indian kingdom. This view continued to guide later British policies as well.

This process, however, did not go unchallenged. For example, when the British tried to annex the small state of Kitoor (in Karnataka today), Rani Channamma took to arms and led an anti-British resistance movement. She was arrested in 1824 and died in prison in 1829. But Rayanna, a poor *chowkidar* of Sangoli in Kitoor, carried on the resistance. With popular support he destroyed many British camps and records. He was caught and hanged by the British in 1830. You will read more about several cases of resistance later in the book.

www.schools360.in

**కృత్యం**

మీరు శ్రీరంగ పట్నం యుద్ధం, టిప్పు సుల్తాన్ మరణం గురించి ప్రచురించిన రెండు పాత వార్తా పత్రికలను చదువుతున్నట్లు ఊహించుకోండి. వాటిలో ఒకటి బ్రిటీష్ వార్తాపత్రిక కాగా రెండవది మైసూరు నుంచి వెలువడేది. ఆ రెండు వార్తాపత్రికలలో ఒక్కొక్క దానిలో ప్రధాన శీర్షిక ఏమై ఉంటుందో ఊహించండి.

**సమాఖ్య** - కూటమి



*చిత్రం 11* – లార్డ్ హేస్టింగ్స్



*చిత్రం 12* – కిత్తూర్ రాణి విగ్రహం (కర్ణాటక)

మరాఠాలతో యుద్ధం

పద్దెనిమిదవ శతాబ్దం మలిదశలో కంపెనీ మరాఠాల అధికారాన్ని కూడా అరికట్టాలని, క్రమంగా తుద ముట్టించాలని ప్రయత్నించింది. 1761లో మూడవ పానిపట్ యుద్ధంలో ఓటమితో, ఢిల్లీ నుంచి పాలించాలన్న మరాఠాల కల చెదిరిపోయింది. వీరిని అనేక రాష్ట్రాలుగా విభజించి సింధియా, హోల్కర్, గైక్వాడ్, భోన్స్లే వంటి రాజవంశాలకు చెందిన నాయకుల (సర్దార్లు) కింద ఉంచారు. ఈ నాయకులంతా కలిసి ఒక **సమాఖ్య**గా ఏర్పడి, పూణే కేంద్రంగా పనిచేసే సమర్థవంతమైన సైన్యంగల పీష్వా (ప్రధాన మంత్రి) అధ్వర్యంలో ఉండేవారు పద్దెనిమిదవ శతాబ్దపు మలిదశలో మహద్జీ సింధియా, నానా ఫడ్నీస్ అనేవారు ఇద్దరూ మరాఠా సైనికులు, రాజనీతిజ్ఞులుగా ప్రసిద్ధి పొందారు.

మరాఠాలు వరుస యుద్ధాలలో అణచివేయబడ్డారు. 1782లో సల్బాయి ఒప్పందంతో ముగిసిన మొదటి యుద్ధంలో స్పష్టమైన విజేత లేరు. రెండవ ఆంగ్లో-మరాఠా యుద్ధం (1803-05) వివిధ విభాగాల్లో జరిగింది, దీని ఫలితంగా బ్రిటీష్ వారికి ఒరిస్సా, ఆగ్రాతో సహా యమునా నదికి ఉత్తరాన ఉన్న భూభాగాలు, ఢిల్లీ లభించాయి. తుదకు మూడవ ఆంగ్లో-మరాఠా యుద్ధం (1817-19) మరాఠాల అధికారాన్ని అణిచివేసింది. పీష్వాను తొలగించి కాన్పూర్ సమీపంలోని బిఠూర్‌కు భరణం ఇచ్చి పంపారు. ఇప్పుడు కంపెనీ వింధ్య పర్వతాలకు దక్షిణంగా ఉన్న భూభాగాలపై పూర్తి పట్టు సాధించింది.

## అత్యున్నత హోదా పొందుట

పంతొమ్మిదవ శతాబ్దం ప్రారంభం నుండి ప్రాదేశిక విస్తరణ విషయంలో కంపెనీ దూకుడు విధానాన్ని అనుసరించిందని పైన పేర్కొన్నదాన్నిబట్టి స్పష్టమవుతోంది. లార్డ్ హేస్టింగ్స్ అధ్వర్యంలో (గవర్నర్-జనరల్ 1813 నుండి 1823 వరకు) "అత్యున్నత" హోదా అనే కొత్త విధానం మొదలయింది. అంటే భారతీయ రాజ్యాల కంటే తన అధికారమే అత్యున్నతమని, గొప్పదని ఇప్పుడు కంపెనీ పేర్కొంది. అంటే దాని ప్రయోజనాలను కాపాడుకోవడానికి గాను ఏ భారతీయ రాజ్యాన్ని అయినా విలీనం చేసుకోవడాన్ని, విలీనం చేసుకుంటానని బెదిరించడాన్ని సమర్థించుకోసాగింది. ఈ దృక్పథం తర్వాత కాలంలో బ్రిటీష్ వారి విధానాలకు మార్గదర్శకమైనది.

అయితే, ఈ ప్రక్రియ అప్రతిహతంగా కొనసాగలేదు. ఉదాహరణకు, బ్రిటీష్ వారు కిత్తూర్ అనే (ప్రస్తుతం కర్ణాటక) చిన్న రాష్ట్రాన్ని స్వాధీనం చేసుకోవడానికి ప్రయత్నించినప్పుడు అక్కడి రాణి చెన్నమ్మ ఆయుధాలు పట్టి బ్రిటీష్ వారిని వ్యతిరేకిస్తూ ప్రతిఘటన ఉద్యమాన్ని నడిపింది. ఆమెను 1824లో అరెస్టు చేసారు. 1829లో జైలులో మరణించింది. కానీ కిత్తూర్ లోని సంగోలికి చెందిన రాయన్న అనే పేద చౌకీదార్ ఈ ప్రతిఘటనను కొనసాగించాడు. ప్రజల మద్దతుతో అతడు అనేక బ్రిటీష్ వారి శిబిరాలను, రికార్డులను నాశనం చేసాడు. 1830లో ఇతనిని బ్రిటీష్ వారు పట్టుకుని ఉరితీశారు. ఈ పుస్తకములో ఆ తరువాత జరిగిన ఇటువంటి ప్రతిఘటనలకు సంబంధించిన మరిన్ని సంఘటనల గురించి చదువుతారు.

www.schools360.in

In the late 1830s the East India Company became worried about Russia. It imagined that Russia might expand across Asia and enter India from the north-west. Driven by this fear, the British now wanted to secure their control over the north-west. They fought a prolonged war with Afghanistan between 1838 and 1842 and established indirect Company rule there. Sind was taken over in 1843. Next in line was Punjab. But the presence of Maharaja Ranjit Singh held back the Company. After his death in 1839, two prolonged wars were fought with the Sikh kingdom. Ultimately, in 1849, Punjab was annexed.



***Fig. 13*** *– Maharaja Ranjit Singh holding court*

## The Doctrine of Lapse

The final wave of annexations occurred under Lord Dalhousie who was the Governor-General from 1848 to 1856. He devised a policy that came to be known as the Doctrine of Lapse. The doctrine declared that if an Indian ruler died without a male heir his kingdom would "lapse", that is, become part of Company territory. One kingdom after another was annexed simply by applying this doctrine: Satara (1848), Sambalpur (1850), Udaipur (1852), Nagpur (1853) and Jhansi (1854).

Finally, in 1856, the Company also took over Awadh. This time the British had an added argument – they said they were "obliged by duty" to take over Awadh in order to free the people from the "misgovernment" of the Nawab! Enraged by the humiliating way in which the Nawab was deposed, the people of Awadh joined the great revolt that broke out in 1857.



***Fig. 14*** *– A portrait of Veer Surendra Sai*

**Activity**

**Imagine that you are a nawab's nephew and have been brought up thinking that you will one day be king. Now you find that this will not be allowed by the British because of the new Doctrine of Lapse. What will be your feelings? What will you plan to do so that you can inherit the crown?**

www.school360...

1830 చివరలో ఈస్ట్ ఇండియా కంపెనీ రష్యా గురించి ఆందోళన చెందసాగింది. ఇది రష్యా ఆసియా అంతటా విస్తరించి వాయువ్యం నుండి భారతదేశంలోకి ప్రవేశించవచ్చునని కంపెనీ ఊహించింది. ఈ భయం వలన బ్రిటీష్ వారు వాయువ్యంపై తమ నియంత్రణను సుస్థిర పరచుకోవాలని భావించారు. 1838, 1842 మధ్య ఆఫ్ఘనిస్తాన్‌తో దీర్ఘకాలం యుద్ధం చేసి అక్కడ పరోక్షంగా కంపెనీ పాలనను స్థాపించారు. 1843లో సింధ్‌ని స్వాధీనం చేసుకున్నారు. ఇక తర్వాత వరుసలో ఉన్నది పంజాబ్. కానీ అక్కడ మహారాజా రంజిత్ సింగ్ ఉండడం కంపెనీని వెనక్కి తగ్గేలా చేసింది. 1839లో అతని మరణం తరువాత సిక్కు రాజ్యంతో రెండు దీర్ఘకాలిక పోరాటాలు జరిగాయి. ఫలితంగా, 1849లో పంజాబ్ విలీనం చేయబడింది.



చిత్రం 13 – మహారాజా రంజిత్ సింగ్ కోర్టు నిర్వహణ

### రాజ్య సంక్రమణ సిద్ధాంతం

1848 నుండి 1856 వరకు గవర్నర్ జనరల్‌గా పనిచేసిన లార్డ్ డల్హౌసీ కాలంలో అంతిమంగా అనేక భూభాగాలు విలీనం చేయబడినవి. ఇతడు ప్రవేశపెట్టిన విధానాన్ని రాజ్య సంక్రమణ సిద్ధాంతంగా పిలిచారు. ఈ సిద్ధాంతం ప్రకారం ఏ భారతీయ పాలకుడైనా మగ వారసుడు లేకుండా చనిపోతే అతడు రాజ్యాన్ని కోల్పోతాడు. ఆ రాజ్యం కంపెనీ భూభాగంలో ఒక భాగం అవుతుంది. సతారా (1848), సంబల్ పూర్, (1850), ఉదయపూర్ (1852 ), నాగపూర్(1853 ) ఝాన్సీ (1854)–ఇలా ఒక రాజ్యం తరువాత మరొకటి ఈ సిద్ధాంతాన్ని అనుసరించి కలిపివేయ బడ్డాయి.

చివరకు 1856లో, కంపెనీ అవధ్‌ను కూడా స్వాధీనం చేసుకుంది. ఈసారి బ్రిటీష్ వారు మరో వాదనను జోడించారు – నవాబు 'దుష్పరిపాలన' నుంచి విముక్తి కలిగించడానికి అవధ్‌ను స్వాధీనం చేసుకోవడం వారి "బాధ్యతాయుతమైన విధి" గా వీరు చెప్పుకున్నారు! అవమానకరమైన రీతిలో నవాబు పదవీచ్యుతుడు కావడం పట్ల ఆగ్రహించిన అవధ్ ప్రజలు 1857లో జరిగిన గొప్ప తిరుగుబాటులో పాలు పంచుకున్నారు.



చిత్రం 14 – వీర సురేంద్ర సాయి వర్ణ చిత్రం

#### కృత్యం

మీరు ఎప్పుడో ఒక రోజు రాజు అవుతారని భావిస్తూ పెరిగిన ఒక నవాబు మేనల్లుడుగా ఊహించండి. కానీ ప్రస్తుతం కొత్తగా వచ్చిన రాజ్య సంక్రమణ సిద్ధాంతం ప్రకారం మీరు బ్రిటీష్ వారిచే రాజుగా అనుమతింపబడరని తెలుసుకున్నారు. మీ భావాలు ఎలా ఉంటాయి? వారసుడిగా సింహాసనం అధిష్ఠించడానికి మీరెలాంటి వ్యూహం రచిస్తారు?




***Fig. 14 a*** *– India, 1797*




***Fig. 14 b*** *– India, 1840*




***Fig. 14 c*** *– India, 1857*

***Fig. 14 a, b, c*** *– Expansion of British territorial power in India*

Look at these maps along with a present-day political map of India. In each of these maps, try and identify the different parts of India that were not under British rule.

www.schools360.in




***చిత్రం14*** *ఎ – భారతదేశం, 1797*




***చిత్రం14*** *బి – భారతదేశం, 1840*




***చిత్రం14*** *సి – భారతదేశం, 1857*

***చిత్రం14*** ఎ, బి, సి –భారతదేశంలో బ్రిటీష్ వారి భూభాగ విస్తరణ

ప్రస్తుత భారతదేశ పటంతో కలిపి ఈ పటాలను చూడండి. ప్రతీ పటంలోనూ బ్రిటీష్ వారి పరిపాలనలో లేని వివిధ ప్రాంతాలను గుర్తించడానికి ప్రయత్నించండి.

www.schools360.in

## Setting up a New Administration

Warren Hastings (Governor-General from 1773 to 1785) was one of the many important figures who played a significant role in the expansion of Company power. By his time the Company had acquired power not only in Bengal, but also in Bombay and Madras. British territories were broadly divided into administrative units called Presidencies. There were three Presidencies: Bengal, Madras and Bombay. Each was ruled by a Governor. The supreme head of the administration was the Governor-General. Warren Hastings, the first Governor-General, introduced several administrative reforms, notably in the sphere of justice.

From 1772 a new system of justice was established. Each district was to have two courts – a criminal court (*faujdari adalat*) and a civil court (*diwani adalat*). Maulvis and Hindu pandits interpreted Indian laws for the European district collectors who presided over civil courts. The criminal courts were still under a ***qazi*** and a ***mufti*** but under the supervision of the collectors.

***Qazi*** – A judge

***Mufti*** – A jurist of the Muslim community responsible for expounding the law that the *qazi* would administer

**Impeachment** – A trial by the House of Lords in England for charges of misconduct brought against a person in the House of Commons



***Fig. 15*** *– The trial of Warren Hastings, painted by R.G. Pollard, 1789*

When Warren Hastings went back to England in 1785, Edmund Burke accused him of being personally responsible for the misgovernment of Bengal. This led to an **impeachment** proceeding in the British Parliament that lasted seven years.

www.schools360.in

## నూతన పరిపాలనా విధానాన్ని అమలు చేయుట

కంపెనీ అధికార విస్తరణలో కీలక పాత్ర పోషించిన అనేకమంది ముఖ్యమైన వ్యక్తులలో వారెన్ హేస్టింగ్స్ ( 1773 నుండి 1785 వరకు గవర్నర్ జనరల్ ) ఒకరు. ఇతను వచ్చే సమయానికి కంపెనీ బెంగాల్‌లో మాత్రమే కాక బొంబాయి, మద్రాస్‌లో కూడా అధికారాన్ని చేజిక్కించుకుంది. బ్రిటీష్ భూభాగాలు స్థూలంగా ప్రెసిడెన్సీలు అనే పరిపాలనా విభాగాలుగా విభజించ బడ్డాయి. బెంగాల్, మద్రాస్, బొంబాయి అనే మూడు ప్రెసిడెన్సీలు గవర్నర్ పాలనలో ఉండేవి. పరిపాలనలో అత్యున్నత అధికారం గవర్నర్ జనరల్ చేతిలో ఉండేది. మొట్టమొదటి గవర్నర్ జనరల్ అయిన వారెన్ హేస్టింగ్స్, ప్రధానంగా న్యాయ విభాగంలో వివిధ పరిపాలనా సంస్కరణలను ప్రవేశ పెట్టాడు.

వాటి ప్రకారం 1772 నుండి కొత్త న్యాయ విధానం అమలులోనికి వచ్చింది. ప్రతీ జిల్లాలోనూ క్రిమినల్ కోర్ట్ (ఫౌజ్ దారి అదాలత్), సివిల్ కోర్ట్ (దివానీ అదాలత్) అనే రెండు న్యాయస్థానాలు ఉంటాయి, మౌల్వీలు, హిందూ పండితులు సివిల్ కోర్ట్‌లను నిర్వహించే యూరోపియన్ కలెక్టర్ల కొరకు న్యాయ చట్టాలకు భాష్యం చెప్పేవారు. క్రిమినల్ కోర్టులు ఇప్పుడు కూడా **క్వాజీ** లేదా **ముఫ్తీ** ఆధీనంలోనే ఉంటూ కలెక్టర్ల పర్యవేక్షణ క్రింద పనిచేసేవి.

**క్వాజీ :** న్యాయమూర్తి

**ముఫ్తీ:** క్వాజీ ఇచ్చిన తీర్పులను వివరించే బాధ్యత గల ముస్లిం మతానికి చెందిన న్యాయ శాస్త్రవేత్త

**అభిశంసన:** ఇంగ్లాండ్‌లోని హౌస్ ఆఫ్ కామన్స్ లోని దుష్ప్రవర్తన గల వ్యక్తిపై హౌస్ ఆఫ్ లార్డ్స్‌లో విచారణ చేపట్టడం.

www.schools360.in



***చిత్రం15 – వారన్ హేస్టింగ్స్ విచారణ. ఆర్.జి. పొల్లార్డ్ చిత్రీకరణ, 1789***

1785లో వారన్ హేస్టింగ్స్ ఇంగ్లాండ్‌కి తిరిగి వెళ్ళినపుడు బెంగాల్‌లో దుష్పరిపాలనకు అతనిని వ్యక్తిగతంగా బాధ్యుడిని చేస్తూ ఎడ్మండ్ బర్క్ ఆరోపణలు చేసాడు. ఇది బ్రిటీష్ పార్లమెంట్‌లో 7 సంవత్సరాలపాటు కొనసాగిన **అభిశంసన వ్యవహారం.**

**Source 5**

## "I impeach the common enemy and oppressor of all."

Here is a passage from Edmund Burke's eloquent opening speech during the impeachment of Warren Hastings:

> I impeach him in the name of the people of India, whose rights he has trodden under his foot and whose country he has turned into a desert. Lastly in the name of human nature itself, in the name of both the sexes, in the name of the every age, in the name of every rank, I impeach the common enemy and oppressor of all.

***Dharmashastras*** – Sanskrit texts prescribing social rules and codes of behaviour, composed from *c.* 500 BCE onwards

***Sawar*** – Men on horses

**Musket** – A heavy gun used by infantry soldiers

**Matchlock** – An early type of gun in which the powder was ignited by a match

A major problem was that the Brahman pandits gave different interpretations of local laws based on different schools of the ***dharmashastra***. To bring about uniformity, in 1775 eleven pandits were asked to compile a digest of Hindu laws. N.B. Halhed translated this digest into English. By 1778 a code of Muslim laws was also compiled for the benefit of European judges. Under the Regulating Act of 1773, a new Supreme Court was established, while a court of appeal – the Sadar Nizamat Adalat – was also set up at Calcutta.

The principal figure in an Indian district was the Collector. As the title suggests, his main job was to collect revenue and taxes and maintain law and order in his district with the help of judges, police officers and *darogas*. His office – the Collectorate – became the new centre of power and patronage that steadily replaced previous holders of authority.

### The Company army

Colonial rule in India brought in some new ideas of administration and reform but its power rested on its military strength. The Mughal army was mainly composed of cavalry (***sawars***: trained soldiers on horseback) and infantry, that is, *paidal* (foot) soldiers. They were given training in archery (*teer-andazi*) and the use of the sword. The cavalry dominated the army and the Mughal state did not feel the need to have a large professionally trained infantry. The rural areas had a large number of armed peasants and the local zamindars often supplied the Mughals with *paidal* soldiers.

A change occurred in the eighteenth century when Mughal successor states like Awadh and Benaras started recruiting peasants into their armies and training them as professional soldiers. The East India Company adopted the same method when it began recruitment for its own army, which came to be known as the sepoy army (from the Indian word *sipahi*, meaning soldier).

As warfare technology changed from the 1820s, the cavalry requirements of the Company's army declined. This is because the British empire was fighting in Burma, Afghanistan and Egypt where soldiers were armed with **muskets** and **matchlocks**. The soldiers of the Company's army had to keep pace with changing military requirements and its infantry regiments now became more important.

In the early nineteenth century the British began to develop a uniform military culture. Soldiers were

www.schools360.in

5వ ఆధారం

" నేను అందరినీ పీడించే వాడిని, అందరి ఉమ్మడి శత్రువుని అభిశంసించాను."

ఎడ్మండ్ బర్క్ వారెన్ హేస్టింగ్స్ అభిశంసన సమయంలో ఇచ్చిన ప్రారంభ ఉపన్యాసం నుండి ఒక ప్రకరణ ఇవ్వబడింది.

ఎవరి హక్కులని అయితే అతను కాలరాసాడో, ఎవరి దేశాన్నైతే ఎడారిగా మార్చి వేసాడో ఆ భారతీయ ప్రజల పేరు మీద నేను ఇతనిని అభిశంసిస్తున్నాను. చివరగా మానవ స్వభావ రీత్యా, స్త్రీ పురుషులిద్దరి పేరు మీదుగా, అన్ని వయసుల వారి పేరు మీదుగా, అన్ని స్థాయిల వారి పేరు మీదుగా నేను అందరినీ పీడించే వాడిని, అందరి ఉమ్మడి శత్రువుని అభిశంసిస్తున్నాను.

**ధర్మశాస్త్రములు –** క్రీస్తు పూర్వం 500 నుండి పాటిస్తున్న సామాజిక నిబంధనలు, ప్రవర్తనా నియమావళిని సూచించే సంస్కృత గ్రంథములు

**సవార్ –** అశ్వికుడు

**మస్కట్ –** పదాతిదళ సైనికులు ఉపయోగించే బరువైన తుపాకి

**మ్యాచ్ లాక్ –** తుపాకిలో పొడిని నింపి అగ్గిపుల్లతో వెలిగించే పాతకాలపు తుపాకి

ఇక్కడ ఒక ప్రధాన సమస్య ఏమంటే బ్రాహ్మణ పండితులు వేరువేరు **ధర్మశాస్త్ర** భావనలను అనుసరించి స్థానిక చట్టాలకు విభిన్న భాష్యాలు చెప్పసాగారు. దీనిలో ఏకరూపతను తీసుకురావడం కోసం 1775 లో పదకొండుమంది పండితులను హిందూ న్యాయ స్మృతి తయారుచేయమని అడిగారు. ఎన్.బి. హాల్హెడ్ ఈ న్యాయ స్మృతిని ఆంగ్లంలోకి అనువదించారు. 1778 లో యూరోపియన్ న్యాయమూర్తులకు ఉపయోగపడే విధంగా ముస్లిం న్యాయ స్మృతి కూడా తయారు చేయబడింది. 1773 నాటి రెగ్యులేటింగ్ చట్టాన్ని అనుసరించి క్రింది తీర్పులపై అప్పీల్ చేసుకొనుటకు – సర్దార్ నిజామత్ అదాలత్–అనే ఒక కొత్త ఉన్నత న్యాయస్థానం కలకత్తాలో ఏర్పాటు చేయబడింది.

భారతదేశంలో జిల్లాలో ఉన్నత అధికారి కలెక్టర్ ఆ పేరు సూచిస్తున్నట్లుగా, పన్నులు, శిస్తులు వసూలు చేయుట, న్యాయమూర్తులు, పోలీస్ అధికారులు, దారోగాల సహకారంతో శాంతి భద్రతలను కాపాడుట అతని ముఖ్యమైన పని. అతని కార్యాలయం అయిన కలెక్టరేట్, అధికారానికి, వైభవానికి కొత్త కేంద్రస్థానంగా మారి నెమ్మదిగా మునుపు ఆ అధికారం కలవారి స్థానాలను భర్తీ చేయసాగింది.

## కంపెనీ సైన్యం

భారతదేశంలో వలస పరిపాలన, సంస్కరణలలో కొన్ని కొత్త పోకడలు తీసుకువచ్చింది. కానీ దాని శక్తి దాని సైనిక బలం మీద ఆధారపడింది. మొఘల్ సైన్యం ప్రధానంగా అశ్విక దళం (**సవార్స్** : గుర్రం మీద నుంచి యుద్ధం చేయడంలో శిక్షణ పొందిన సైనికులు), పదాతిదళం అంటే పైదల్ (కాలినడక) సైనికులతో కూడి ఉండేది. వారికి విలువిద్య (తీర్–అందాజీ), కత్తిని ఉపయోగించడంలో శిక్షణ ఇవ్వబడేది. అశ్వికదళం సైన్యంపై ఆధిపత్యం కలిగి ఉండడంతో మొఘల్ రాజ్యం శిక్షణ పొందిన భారీ పదాతిదళం యొక్క అవసరం ఉందని అంతగా భావించేవారు కాదు. గ్రామీణ ప్రాంతాలు పెద్ద సంఖ్యలో సాయుధ రైతులని కలిగి ఉండడమే కాకుండా, స్థానిక జమీందార్లు మొఘలులకి తరచుగా పదాతిదళ సైనికులను (పైదల్) సమకూర్చేవారు.

అవధ్, బెనారస్ వంటి మొఘల్ వారసుల రాజ్యాలు రైతులను తమ సైన్యంలోకి చేర్చుకోవడం, వారికి వృత్తిపరమైన సైనిక శిక్షణ ఇవ్వడం ప్రారంభించడం వలన పద్దెనిమిదవ శతాబ్దంలో ఒక మార్పు సంభవించింది. ఈస్ట్ ఇండియా కంపెనీ సిపాయి సైన్యం(భారతీయ పదం సిపాహి నుండి – అంటే సైనికుడు అని అర్థం)గా పిలవబడిన తన సొంత సైన్యాన్ని నియమించుకోవడం ప్రారంభించినప్పుడు కూడా ఇదే పద్ధతిని అనుసరించింది.

1820ల నుంచి యుద్ధంలో సాంకేతిక మార్పుల కారణంగా కంపెనీ సైన్యంలో అశ్విక దళ అవసరం తగ్గింది. ఎందువలనంటే బ్రిటీష్ వారు బర్మా, ఆఫ్ఘనిస్తాన్, ఈజిప్ట్ దేశాలతో పోరాడేటపుడు అక్కడ సైనికులు భుజాన వేసుకుని మోసే **తుపాకులు, పొదరు నింపి వెలిగించి పేల్చే పాతకాలపు తుపాకులను** ఉపయోగించారు. కంపెనీ సైన్యంలోని సైనికులు మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా మారవలసి వచ్చింది. పదాతిదళ విభాగం ఇప్పుడు మరింత ముఖ్యమైనదిగా మారింది.

పంతొమ్మిదవ శతాబ్దం ప్రారంభంలో బ్రిటీష్ వారు ఏకీకృత సైనిక వ్యవస్థను అభివృద్ధి చేయడం ప్రారంభించారు. సైనికులు

www.schools360.in



***Fig. 16*** – *A* sawar *of Bengal in the service of the Company, painted by an unknown Indian artist, 1780*

After the battles with the Marathas and the Mysore rulers, the Company realised the importance of strengthening its cavalry force.

increasingly subjected to European-style training, drill and discipline that regulated their life far more than before. Often this created problems since caste and community feelings were ignored in building a force of professional soldiers. Could individuals so easily give up their caste and religious feelings? Could they see themselves only as soldiers and not as members of communities?

What did the sepoys feel? How did they react to the changes in their lives and their identity – that is, their sense of who they were? The Revolt of 1857 gives us a glimpse into the world of the sepoys. You will read about this revolt in Chapter 5.

## Conclusion

Thus the East India Company was transformed from a trading company to a territorial colonial power. The arrival of new steam technology in the early nineteenth century also aided this process. Till then it would take anywhere between six and eight months to travel to India by sea. Steamships reduced the journey time to three weeks enabling more Britishers and their families to come to a far-off country like India.

By 1857 the Company came to exercise direct rule over about 63 per cent of the territory and 78 per cent of the population of the Indian subcontinent. Combined with its indirect influence on the remaining territory and population of the country, the East India Company had virtually the whole of India under its control.

www.schools360.in



*చిత్రం 16* – *కంపెనీ సేవలో బెంగాల్ సవార్ (అశ్వికుడు) అజ్ఞాత భారతీయ చిత్రకారుడు, 1780*
మరాఠాలు, మైసూరు పాలకులతో యుద్ధాల తరువాత కంపెనీ అశ్విక దళాన్ని బలోపేతం చేయవలసిన అవసరాన్ని గుర్తించింది.

ఎక్కువగా ఐరోపా తరహా శిక్షణ పొందవలసి రావడంతో పాటు సైనిక విన్యాసాలు క్రమశిక్షణ ఇంతకు ముందు కంటే ఎక్కువగా వారి జీవితాలని శాసించసాగాయి. సుశిక్షితులైన సైనికులను తయారు చేయడంలో కుల, సామాజిక కట్టుబాట్లను విస్మరించడం సమస్యలను సృష్టించింది. వ్యక్తులు వారి కుల, మత భావనలను అంత సులభంగా విడనాడగలరా? వారు కేవలం సైనికులేనా? సమాజంలో సభ్యులు కాదా?

సిపాయిలు ఏమనుకున్నారు? మేము ఎవరము అనే భావన అనగా-వారి జీవితాలలో, సంభవించిన మార్పులపై, గుర్తింపుపై వారు ఎలా స్పందించారు? 1857 తిరుగుబాటు మనకు సిపాయిల ప్రపంచం పట్ల ఒక సంగ్రహ అవలోకనం కలిగిస్తుంది. 5వ అధ్యాయంలో ఈ తిరుగుబాటు గురించి మీరు చదువుతారు.

## ముగింపు

ఆ విధంగా ఈస్టిండియా కంపెనీ ఒక వ్యాపార సంస్థ నుండి ఒక ప్రాదేశిక వలస శక్తిగా రూపాంతరం చెందింది. పంతొమ్మిదవ శతాబ్దం ప్రారంభంలో కొత్తగా ఆవిరి యంత్రాల రాక కూడా ఈ ప్రక్రియకు ఉపకరించింది. అప్పటివరకు ఎక్కడ నుంచైనా భారతదేశానికి సముద్రం మీదుగా ప్రయాణించి చేరుకోవడానికి ఆరు నుండి ఎనిమిది నెలల కాలం పట్టేది. ఆవిరి ఓడలు ఈ ప్రయాణాన్ని మూడు వారాలకు తగ్గించడం వలన ఎక్కువమంది బ్రిటీష్ వారు ఎంతో దూరంలో ఉన్న భారతదేశానికి వారి కుటుంబాలతో సహా రావడానికి ఉపయోగపడింది.

1857 నాటికి కంపెనీ భారత ఉపఖండంలోని దాదాపు 63 శాతం భూభాగం, 78 శాతం జనాభాపై ప్రత్యక్ష పాలనను అమలులోకి తెచ్చింది. మిగిలిన భూభాగం, దేశ జనాభా పై దాని పరోక్ష ప్రభావంతో కలిపి ఈస్ట్ ఇండియా కంపెనీ వాస్తవంగా భారతదేశం మొత్తాన్ని తన ఆధీనంలోకి తెచ్చుకుంది.

www.schools360.in

## ELSEWHERE

### Slave Trade in South Africa



*The Dutch trading ships reached southern Africa in the seventeenth century. Soon a slave trade began. People were captured, chained, and sold in slave markets. When slavery ended in 1834 there were 36,774 privately owned slaves at the Cape – located at the southern most tip of Africa.*

*A visitor to the Cape in 1824 has left a moving account of what he saw at a slave auction:*

> *Having learned that there was to be sale of cattle, farm-stock, etc by auction, … we halted our wagon for the purpose of procuring fresh oxen. Among the stock … was a female slave and her three children. The farmers examined them, as if they had been so many head of cattle. They were sold separately, and to different purchasers. The tears, the anxiety, the anguish of the mother, while she … cast heart-rending look upon her children, and the simplicity and touching sorrow of the poor young ones while they clung to their distracted parent … contrasted with the marked insensitivity and jocular countenances of the spectators*

*Quoted in Nigel Wordon et. al., The Chains that Bind us: a History of Slavery at the Cape, 1996.*

www.schools360.in

## Let's imagine

You are living in England in the late eighteenth or early nineteenth century. How would you have reacted to the stories of British conquests? Remember that you would have read about the immense fortunes that many of the officials were making.

## Let's recall

1. Match the following:

| | |
|---|---|
| Diwani | Tipu Sultan |
| "Tiger of Mysore" | right to collect land revenue |
| *faujdari adalat* | *Sepoy* |
| Rani Channamma | criminal court |
| *sipahi* | led an anti-British movement in Kitoor |

2. Fill in the blanks:

   (a) The British conquest of Bengal began with the Battle of __________.

   (b) Haidar Ali and Tipu Sultan were the rulers of __________.

## వేరేచోట

### దక్షిణ ఆఫ్రికాలో బానిస వ్యాపారం



పదిహేడవ శతాబ్దంలో డచ్ వాణిజ్య నౌకలు దక్షిణ ఆఫ్రికాకుచేరుకున్నాయి. త్వరలోనే బానిస వ్యాపారం ప్రారంభమైంది. ప్రజలను పట్టుకుని, బంధించి బానిస మార్కెట్లలో అమ్మేవారు. 1834లో బానిసత్వం అంతమయ్యే నాటికి ఆఫ్రికా దక్షిణ కొన అయిన కేప్ వద్ద 36,774 మంది ప్రైవేటు యాజమాన్యంలోని బానిసలు ఉన్నారు.

1824లో ఒక కేప్ సందర్శకుడు బానిసల వేలం వద్ద తను చూస్తున్న దాని గురించి చలించిపోయి ఇలా వర్ణించారు :

పశువులు, గొడ్లు మొదలైనవాటిని వేలం ద్వారా విక్రయించడం తెలుసు.......మేము మా బండిని కోడె దూడల కోసం నిలిపాము.. ఆ మందలో ఒక బానిస స్త్రీ, ఆమె ముగ్గురు పిల్లలు కూడా ఉన్నారు. రైతులు వారిని పశువుల తలలను పరీక్షించినట్లే పరీక్షించసాగారు. వారు వేర్వేరు కొనుగోలుదారులకు విడివిడిగా అమ్మబడ్డారు. తల్లి కన్నీళ్లు, ఆందోళన, ఉక్రోషం.......పిల్లలవైపు చూసిన హృదయ విదారకమైన చూపు–నిరాడంబరమైన ఆ పేద పసిపిల్లలు దుఃఖంతో పరధ్యానంగా, మౌనంగా ఉన్న తల్లిని అతుక్కుపోవడం........చూసేవారికి ప్రేక్షకుల ముఖాలలో విషాద ఛాయలకు బదులుగా హాస్య ధోరణి కన్పించింది.

*ది చైన్స్ దట్ బైండ్ అజ్ : ఎ హిస్టరీ ఆఫ్ స్లేవరీ ఎట్ ది కేప్ ,1996 నుండి. నిగెల్ వార్డన్ లో రాయబడింది.*

www.schools360.in

### ఊహించుకుందాం

నువ్వు 18 వ శతాబ్దం చివరలో కానీ 19 వ శతాబ్దం ప్రారంభంలో కానీ ఇంగ్లాండ్‌లో నివసిస్తున్నావు. బ్రిటీష్ వారి విజయాలపై నీవు ఎలా స్పందిస్తావు? నీవు చాలామంది అధికారులు పట్టుకువస్తున్న గొప్ప సంపదలని గురించి చదివి ఉన్నావని గుర్తుంచుకోవాలి.

### గుర్తు చేసుకుందాం

1. కింది వాటిని జతపరచండి.

| | |
|---|---|
| దివానీ | టిప్పు సుల్తాన్ |
| "టైగర్ ఆఫ్ మైసూరు" | భూమి శిస్తు వసూలు చేసే అధికారం |
| ఫౌజ్ దారీ అదాలత్ | సిపాయి |
| రాణి చెన్నమ్మ | క్రిమినల్ కోర్ట్ |
| సిపాహి | కిట్టూర్‌లో బ్రిటీష్ వ్యతిరేక ఉద్యమం |

2. ఖాళీలను పూరించండి:

(ఎ) బ్రిటీష్ వారు బెంగాల్‌ని జయించడం .................. యుద్ధంతో మొదలైంది.

(బి) హైదర్ అలీ మరియు టిప్పు సుల్తాన్ ................పాలకులు.

(c) Dalhousie implemented the Doctrine of ________.

(d) Maratha kingdoms were located mainly in the ________ part of India.

3. State whether true or false:

(a) The Mughal empire became stronger in the eighteenth century.

(b) The English East India Company was the only European company that traded with India.

(c) Maharaja Ranjit Singh was the ruler of Punjab.

(d) The British did not introduce administrative changes in the territories they conquered.

## Let's discuss

4. What attracted European trading companies to India?

5. What were the areas of conflict between the Bengal nawabs and the East India Company?

6. How did the assumption of Diwani benefit the East India Company?

7. Explain the system of "subsidiary alliance".

8. In what way was the administration of the Company different from that of Indian rulers?

9. Describe the changes that occurred in the composition of the Company's army.

www.schools360.in

## Let's do

10. After the British conquest of Bengal, Calcutta grew from a small village to a big city. Find out about the culture, architecture and the life of Europeans and Indians of the city during the colonial period.

11. Collect pictures, stories, poems and information about any of the following – the Rani of Jhansi, Mahadji Sindhia, Haidar Ali, Maharaja Ranjit Singh, Lord Dalhousie or any other contemporary ruler of your region.

(సి) డల్హౌసీ అమలు పరచిన సిద్ధాంతం ................

(డి) మరాఠా రాజ్యాలు ప్రధానంగా భారతదేశ ...........భాగంలో ఉన్నాయి.

3. క్రింది వాక్యాలు తప్పో ఒప్పో చెప్పండి.

(ఎ) మొఘల్ సామ్రాజ్యం 18వ శతాబ్దంలో మరింత బలోపేతం అయింది.

(బి) భారతదేశంతో వర్తకం చేసిన ఏకైక యూరోపియన్ కంపెనీ ఈస్ట్ ఇండియా కంపెనీ మాత్రమే

(సి) మహా రాజా రంజిత్ సింగ్ పంజాబ్ పాలకుడు.

(డి) బ్రిటీష్ వారు వారు జయించిన భూభాగాల్లో పరిపాలనా పరమైన మార్పులు ఏమీ చేయలేదు.

## చర్చిద్దాం

4. యూరోపియన్ వర్తక సంస్థలను భారతదేశంలో ఆకర్షించినది ఏమిటి?

5. బెంగాల్ నవాబులు, ఈస్ట్ ఇండియా కంపెనీ మధ్య వైరుధ్యానికి దారితీసిన అంశాలేవి?

6. దివానీల నిర్వహణ ఈస్ట్ ఇండియా కంపెనీకి ఎలా ఉపయోగపడింది?

7. సైన్య సహకార పద్ధతి గురించి వివరించండి.

8. భారతీయ పాలకుల కంటే కంపెనీ పాలన ఏ విధంగా భిన్నమైనది?

9. కంపెనీ సైనిక వ్యవస్థ నిర్మాణంలో చోటుచేసుకున్న మార్పులను వర్ణించండి.

www.schools360.in

## ఇలా చేద్దాం

10. బెంగాల్‌పై బ్రిటీష్ దండయాత్ర తరువాత కలకత్తా చిన్న గ్రామం నుండి పెద్ద నగరంగా పెరిగింది. వలస పాలనా కాలంలో ఈ నగరంలోని యూరోపియన్లు, భారతీయుల సంస్కృతి, వాస్తుశిల్పం, జీవనం గురించి తెలుసుకోండి.

11. కిందివానిలో ఏదైనా ఒక దాని గురించి కథలు, పద్యాలు, సమాచారాన్ని సేకరించండి-ఝాన్సీరాణి, మహాద్జి సింధియా, హైదర్ ఆలీ, మహారాజా రంజిత్ సింగ్, లార్డ్ డల్హౌసీ లేక మరెవరైనా మీ ప్రాంతానికి చెందిన సమకాలీన పాలకుడు.

# 3 Ruling the Countryside

0864CH03



***Fig. 1*** *– Robert Clive accepting the Diwani of Bengal, Bihar and Orissa from the Mughal ruler in 1765*

www.schools360.in

## The Company Becomes the Diwan

On 12 August 1765, the Mughal emperor appointed the East India Company as the Diwan of Bengal. The actual event most probably took place in Robert Clive's tent, with a few Englishmen and Indians as witnesses. But in the painting above, the event is shown as a majestic occasion, taking place in a grand setting. The painter was commissioned by Clive to record the memorable events in Clive's life. The grant of Diwani clearly was one such event in British imagination.

As Diwan, the Company became the chief financial administrator of the territory under its control. Now it had to think of administering the land and organising its revenue resources. This had to be done in a way that could yield enough revenue to meet the growing expenses of the company. A trading company had also to ensure that it could buy the products it needed and sell what it wanted.

# 3 గ్రామీణ ప్రాంతాల పరిపాలన

E4W6T7



*చిత్రం 1* – రాబర్ట్ క్లైవ్
*1765లో మొఘల్ చక్రవర్తి నుండి బెంగాల్, బీహార్, ఒరిస్సాల యొక్క దివాని అధికారాన్ని అంగీకరించుట.*

www.schools360.in

## కంపెనీ దివాన్ అవడం

1765, ఆగస్టు 12 న , మొఘల్ చక్రవర్తి ఈస్టిండియా కంపెనీని బెంగాల్‌కు దివాన్‌గా నియమించాడు. వాస్తవంగా ఈ సంఘటన కొద్దిమంది ఇంగ్లీష్ వారు, భారతీయుల సమక్షంలో రాబర్ట్ క్లైవ్ శిబిరంలో జరిగివుండవచ్చు. కానీ పై చిత్రములో ఈ సంఘటన వైభవోపేతమైన ఏర్పాటుతో రాజ సంబరంలా చూపించారు. రాబర్ట్ క్లైవ్ తన జీవితంలో గుర్తించుకోదగిన సంఘటనల్ని నమోదు చేయుటకు ఈ చిత్రకారుని నియమించినాడు. దివానీ అధికారం పొందడం అనేది బ్రిటీష్ వారి దృష్టిలో గుర్తించుకోదగిన ఒక ముఖ్య సంఘటన.

దివానీ కారణంగా, కంపెనీ తన నియంత్రణలోని భూభాగాలపై ముఖ్య ఆర్థిక పరిపాలకుడయ్యింది. ఇప్పుడు ఇది భూపరిపాలన, ఆదాయ వనరుల నిర్వహణల గురించి ఆలోచించవలసి వచ్చింది. కంపెనీ యొక్క పెరుగుతున్న ఖర్చులకు అనుగుణంగా ఆదాయం వచ్చే విధంగా ఇది చేయబడాలి. ఒక వ్యాపార కంపెనీ తమకు అవసరమైన వస్తువులు కొనగలిగేలా, ఉన్న వస్తువులు అమ్మగలిగేలా ఏర్పాటుచేసుకోవలసి ఉంటుంది.

Over the years the Company also learnt that it had to move with some caution. Being an alien power, it needed to pacify those who in the past had ruled the countryside, and enjoyed authority and prestige. Those who had held local power had to be controlled but they could not be entirely eliminated.

How was this to be done? In this chapter we will see how the Company came to colonise the countryside, organise revenue resources, redefine the rights of people, and produce the crops it wanted.

## Revenue for the Company

The Company had become the Diwan, but it still saw itself primarily as a trader. It wanted a large revenue income but was unwilling to set up any regular system of assessment and collection. The effort was to increase the revenue as much as it could and buy fine cotton and silk cloth as cheaply as possible. Within five years the value of goods bought by the Company in Bengal doubled. Before 1765, the Company had purchased goods in India by importing gold and silver from Britain. Now the revenue collected in Bengal could finance the purchase of goods for export.

Soon it was clear that the Bengal economy was facing a deep crisis. Artisans were deserting villages since they were being forced to sell their goods to the Company at low prices. Peasants were unable to pay the dues that were being demanded from them. Artisanal production was in decline, and agricultural cultivation showed signs of collapse. Then in 1770 a terrible famine killed ten million people in Bengal. About one-third of the population was wiped out.

www.schools360.in

***Fig. 2*** *– A weekly market in Murshidabad in Bengal*

Peasants and artisans from rural areas regularly came to these weekly markets (*haats*) to sell their goods and buy what they needed. These markets were badly affected during times of economic crisis.



కాలం గడిచేకొద్దీ కంపెనీ కొంత జాగ్రత్తగా వ్యవహరించాలనే విషయం నేర్చుకొంది. ఒక పరాయిశక్తిగా, గతంలో గ్రామీణ ప్రాంతాలను పాలిస్తూ తమ అధికారాన్ని, గౌరవాన్ని ఇనుమడింప చేసుకున్న పాలకులను సంతృప్తిపరచాల్సి ఉంది. స్థానికంగా అధికారం కలిగిన వారిని నియంత్రించాలి కానీ వారిని పూర్తిగా తొలిగించకూడదు.

ఇది ఎలా చేయాలనుకుంది? కంపెనీ గ్రామీణ ప్రాంతాల్ని వలసలుగా ఎలా మార్చుకుందీ, ఆదాయ వనరుల్ని ఎలా నిర్వహించిందీ, ప్రజల హక్కుల్ని ఎలా పునర్నిర్వచించిందీ, తనకు కావాల్సిన పంటల్ని ఎలా ఉత్పత్తి చేసిందీ ఈ అధ్యాయంలో మనం చూడబోతున్నాం.

## కంపెనీకి ఆదాయం

కంపెనీ దివాన్ అయ్యింది. కానీ ఇప్పటికీ ఇది తనను తాను ప్రాథమికంగా ఒక వ్యాపారిలాగానే భావించింది. ఇది ఎక్కువ రాబడిని కోరుకుంది. కానీ పన్ను నిర్ణయం, వసూలుకు ఒక క్రమబద్ధమైన వ్యవస్థను ఏర్పాటు చేయుటకు సుముఖంగా లేదు. అదాయాన్ని పెంచుకొనుటకు వీలైనంత వరకు ప్రయత్నం చేసింది. సాధ్యమైనంత తక్కువ ధరలకు నాణ్యమైన నూలు, పట్టు వస్త్రాలను కొనాలనుకుంది. ఐదు సంవత్సరాలలోపే బెంగాల్‌లో కంపెనీ కొనుగోలు చేసిన వస్తువుల విలువ రెట్టింపయ్యింది. 1765కు ముందు, ఇంగ్లాండ్ నుండి బంగారం, వెండి దిగుమతి చేసుకుని భారతీయ వస్తువులను కొనుగోలు చేసేది. ఇప్పుడు బెంగాల్ నుండి వసూలు చేసిన అదాయాన్ని ఎగుమతికి కావాల్సిన వస్తువుల కొనుగోలుకు పెట్టుబడిగా పెట్టగలిగింది.

అతిత్వరలో బెంగాల్ ఆర్థిక వ్యవస్థ తీవ్ర సంక్షోభాన్ని ఎదుర్కొనుటతో ఇది స్పష్టమైంది. కంపెనీ తక్కువ ధరలకు తమ ఉత్పత్తుల్ని అమ్మాలని ఒత్తిడి చేయడం వలన చేతివృత్తులవారు గ్రామాల్ని వదిలివెళుతుండేవారు. కంపెనీవారి బకాయిలను రైతులు చెల్లించలేకపోయారు. చేతివృత్తుల ఉత్పత్తులు తగ్గిపోసాగాయి. వ్యవసాయ సాగు పతనానికి చేరువయింది. దీనికితోడు 1770లో, బెంగాల్‌లో వచ్చిన భయంకరమైన కరువు 10 మిలియన్ల మందిని పొట్టనబెట్టుకుంది. సుమారు 1/3వ వంతు జనాభా తుడిచిపెట్టుకు పోయింది.

*చిత్రం 2* – *బెంగాల్‌లోని ముర్షిదాబాద్ వారపు సంత.*

గ్రామీణ ప్రాంతాల నుండి రైతులు, చేతివృత్తుల వారు నిత్యం ఈ సంతకు తమ వస్తువులను అమ్మటానికి, వారికి అవసరమైన వస్తువులను కొనటానికి ఈ వారపు సంతకు వస్తుంటారు. ఆర్థిక సంక్షోభ కాలంలో ఈ మార్కెట్లు దారుణంగా ప్రభావితమైనాయి.



www.schools360.in



*Fig. 3* – *Charles Cornwallis*
Cornwallis was the Governor-General of India when the Permanent Settlement was introduced.

**Source 1**

### Colebrook on Bengal ryots

In many villages of Bengal, some of the powerful *ryots* did not cultivate, but instead gave out their lands to others (the under-tenants), taking from them very high rents. In 1806, H. T. Colebrook described the conditions of these under-tenants in Bengal:

> The under-tenants, depressed by an excessive rent in kind, and by usurious returns for the cattle, seed, and subsistence, advanced to them, can never extricate themselves from debt. In so abject a state, they cannot labour in spirit, while they earn a scanty subsistence without hope of bettering their situation.

## The need to improve agriculture

If the economy was in ruins, could the Company be certain of its revenue income? Most Company officials began to feel that investment in land had to be encouraged and agriculture had to be improved.

How was this to be done? After two decades of debate on the question, the Company finally introduced the Permanent Settlement in 1793. By the terms of the settlement, the rajas and *taluqdars* were recognised as zamindars. They were asked to collect rent from the peasants and pay revenue to the Company. The amount to be paid was fixed permanently, that is, it was not to be increased ever in future. It was felt that this would ensure a regular flow of revenue into the Company's coffers and at the same time encourage the zamindars to invest in improving the land. Since the revenue demand of the state would not be increased, the zamindar would benefit from increased production from the land.

## The problem

The Permanent Settlement, however, created problems. Company officials soon discovered that the zamindars were in fact not investing in the improvement of land. The revenue that had been fixed was so high that the zamindars found it difficult to pay. Anyone who failed to pay the revenue lost his zamindari. Numerous zamindaris were sold off at auctions organised by the Company.

By the first decade of the nineteenth century the situation changed. The prices in the market rose and cultivation slowly expanded. This meant an increase in the income of the zamindars but no gain for the Company since it could not increase a revenue demand that had been fixed permanently

Even then the zamindars did not have an interest in improving the land. Some had lost their lands in the earlier years of the settlement; others now saw the possibility of earning without the trouble and risk of investment. As long as the zamindars could give out the land to tenants and get rent, they were not interested in improving the land.

**Activity**

**Why do you think Colebrook is concerned with the conditions of the under-ryots in Bengal? Read the preceding pages and suggest possible reasons.**

www.schools360.in



*H.T. Colebrook*



*చిత్రం 3* — చార్లెస్ కారన్ వాలిస్ శాశ్వత శిస్తు నిర్ణయాన్ని ప్రవేశ పెట్టినపుడు భారత గవర్నర్ జనరల్ చార్లెస్ కారన్ వాలిస్

1వ ఆధారం

**బెంగాల్ రైతులపై కోల్ బ్రూక్**

బెంగాల్‌లోని చాలా గ్రామాలలోని శక్తివంతమైన రైతులు తమ భూముల్ని సాగు చేయడానికి బదులుగా కౌలు రైతులకు ఇచ్చి వారి నుండి అధిక మొత్తంలో కౌలు వసూలు చేసేవారు. 1806లో H.T. కోల్ బ్రూక్ బెంగాల్‌లోని ఉప కౌలు రైతుల దుస్థితిని వర్ణించాడు:

ఉప కౌలు రైతులు అధిక కౌలు చేత భాధించబడ్డారు, రైతులు పశువులు, విత్తనాలు, జీవనోపాధి కోసం చేసిన అప్పులవల్ల అధిక వడ్డీతో కృంగిపోయారు. వారు ఎప్పటకీ అప్పుల నుండి బయటపడలేక పోయారు. కాబట్టి దుర్బలమైన స్థితిలోవారు ఉత్సాహంగా పని చేయలేరు. వారికి తమ పరిస్థితిని మెరుగుపరచుకోగలమనే ఆశే లేకుండా పోయింది. చాలా తక్కువ జీవనోపాధి పొందేవారు.

## వ్యవసాయాన్ని అభివృద్ధి చేయాల్సిన అవసరం

ఒకవేళ ఆర్థిక వ్యవస్థ పతనమైతే కంపెనీ నిర్దిష్టమైన ఆదాయం పొందగలదా? చాలామంది కంపెని అధికార్లు వ్యవసాయంలో పెట్టుబడిని ప్రోత్సాహించాలని, వ్యవసాయాన్ని అభివృద్ధి పరచాలని భావించడం ప్రారంభించారు.

ఇది ఎలా చేయాలి? ఈ సమస్యపై రెండు శతాబ్దాల తర్జన భర్జనల తర్వాత, 1793లో శాశ్వత శిస్తు నిర్ణయ పద్ధతిని కంపెనీ ప్రవేశపెట్టింది. ఈ నిబంధనల ప్రకారం, రాజులు, తాలుకాదార్లు జమీందారులుగా గుర్తించ బడ్డారు. వారిని రైతుల నుండి పన్నులు వసూలు చేసి కంపెనీకి చెల్లించమన్నారు. జమీందార్లు చెల్లించాల్సిన శిస్తు స్థిరంగా నిర్ణయించారు. కనుక ఇది భవిష్యత్‌లో ఎప్పటికీ పెంచడానికి వీలుపడదు. ఇది కంపెనీ కోశాగారానికి క్రమబద్ధమైన రాబడినిస్తుంది. అదే సమయంలో జమీందార్లు భూమి అభివృద్ధిపై పెట్టుబడులు పెట్టడానికి ప్రోత్సాహకరంగా ఉంటుందని కంపెనీ భావించింది. భూమి నుండి ఉత్పత్తి పెరగడం ద్వారా జమీందార్లు లాభపడ్డారు కానీ కంపెనీకి కావాల్సిన ఆదాయం పెరగలేదు.

## సమస్యలు

ఏమైనప్పటికీ శాశ్వత శిస్తు పద్ధతి సమస్యల్ని సృష్టించింది. జమీందార్లు భూమి అభివృద్ధికి పెట్టుబడులు పెట్టడం లేదని కంపెనీ అధికార్లు త్వరలోనే గ్రహించారు. నిర్ణయించిన శిస్తు అధికంగా ఉండటంతో జమీందార్లు శిస్తు చెల్లించడం కష్టమని భావించారు. శిస్తు చెల్లించడంలో విఫలమైన జమీందార్లు తమ జమీందారీలను కోల్పోయారు. కంపెనీ వారు నిర్వహించిన వేలంలో లెక్కలేనన్ని జమీందారీలు అమ్మబడ్డాయి.

19వ శతాబ్దపు ప్రథమార్థంలో పరిస్థితి కొంత మారింది. మార్కెట్లో ధరలు పెరిగాయి. సాగు నెమ్మదిగా విస్తరించింది. కంపెనీ శిస్తును శాశ్వతంగా నిర్ణయించడం వలన జమీందార్ల ఆదాయం పెరిగింది. కానీ కంపెనీకి ఎలాంటి లాభం చేకూరలేదు.

అయినప్పటికి జమీందార్లు భూమి అభివృద్ధిపై శ్రద్ధ కనపరచలేదు. గడచిన సంవత్సరాల్లో అధిక శిస్తు వల్ల చాలా మంది తమ భూములు కోల్పోయారు. మిగిలిన వారు ఇప్పుడు ఎటువంటి శ్రమ, నష్టభయం లేకుండా వీలైనంత వరకు సంపాదించాలని చూశారు. క్రమంగా జమీందార్లు భూముల్ని కౌలు రైతులకు ఇచ్చి కౌలు పొందారు. వారు భూమి అభివృద్ధి పై శ్రద్ధ వహించలేదు.

**కృత్యం**

బెంగాల్‌లోని ఉప కౌలు రైతుల దుస్థితిపై కోల్ బ్రూక్ ఆందోళన చెందారని నీవు భావిస్తున్నావా? ముందు జరిగిన పేజీలను చదివి సాధ్యమైనన్ని కారణాలను సూచించండి.

www.schools360.in

On the other hand, in the villages, the cultivator found the system extremely oppressive. The rent he paid to the zamindar was high and his right on the land was insecure. To pay the rent he had to often take a loan from the moneylender, and when he failed to pay the rent he was evicted from the land he had cultivated for generations.

***Mahal*** **–** In British revenue records *mahal* is a revenue estate which may be a village or a group of villages.

### A new system is devised

By the early nineteenth century many of the Company officials were convinced that the system of revenue had to be changed again. How could revenues be fixed permanently at a time when the Company needed more money to meet its expenses of administration and trade?

In the North Western Provinces of the Bengal Presidency (most of this area is now in Uttar Pradesh), an Englishman called Holt Mackenzie devised the new system which came into effect in 1822. He felt that the village was an important social institution in north Indian society and needed to be preserved. Under his directions, collectors went from village to village, inspecting the land, measuring the fields, and recording the customs and rights of different groups. The estimated revenue of each plot within a village was added up to calculate the revenue that each village (***mahal***) had to pay. This demand was to be revised periodically, not permanently fixed. The charge of collecting the revenue and paying it to the Company was given to the village headman, rather than the zamindar. This system came to be known as the *mahalwari* settlement.

***Fig. 4*** *– Thomas Munro, Governor of Madras (1819-26)*



### The Munro system

In the British territories in the south there was a similar move away from the idea of Permanent Settlement. The new system that was devised came to be known as the *ryotwar* (or *ryotwari*). It was tried on a small scale by Captain Alexander Read in some of the areas that were taken over by the Company after the wars with Tipu Sultan. Subsequently developed by Thomas Munro, this system was gradually extended all over south India.

Read and Munro felt that in the south there were no traditional zamindars. The settlement, they argued, had to be made directly with the cultivators (*ryots*) who had tilled the land for generations. Their fields had to be carefully and separately surveyed before the revenue assessment was made. Munro thought that the British

www.schools360.in

మరోవైపు గ్రామాలలో రైతులు ఈ పద్ధతిని తీవ్రమైన అణచివేతగా పరిగణించారు. రైతులు జమీందార్లకు చెల్లించే పన్ను చాలా ఎక్కువగా ఉండేది. భూమిపై అతనికి గల హక్కులకు భద్రత లేదు. పన్ను చెల్లించడానికి రైతులు తరచుగా వడ్డీ వ్యాపారుల వద్ద అప్పులు తీసుకోవాల్సి వచ్చేది. కౌలు చెల్లించడంలో విఫలమైనపుడు తరాలుగా సాగు చేస్తున్న భూమి నుండి వెళ్లగొట్టబడేవారు.

**మహాల్ –** బ్రిటీష్ రెవిన్యూ రికార్డుల్లో మహాల్ అనేది ఒక రెవిన్యూ క్షేత్రం. ఇది ఒక గ్రామం కావచ్చు లేదా కొన్ని గ్రామాల సమూహం కావచ్చు

## కొత్త విధానం రూపుదిద్దుకుంది

19వ శతాబ్దం తొలిదశలో అనేకమంది కంపెనీ అధికార్లు భూమి శిస్తు పద్ధతిని మరోసారి మార్చాలని బలంగా విశ్వసించారు. కంపెనీకి పరిపాలన, వ్యాపారపరమైన ఖర్చులను భరించుటకు మరింత ధనం కావలసినందున శిస్తును స్థిరంగా ఎలా నిర్ణయించగలరు.?

బెంగాల్ ప్రెసిడెన్సీలోని వాయువ్య ప్రావిన్స్‌లలో (ఈ ప్రాంతంలోని చాలా భాగం ప్రస్తుత ఉత్తర్‌ప్రదేశ్‌లో ఉంది) హోల్ట్ మెకంజీ ఒక కొత్త విధానాన్ని రూపొందించారు. ఇది 1822 నుండి అమలులోకి వచ్చింది. ఉత్తర భారత సమాజంలో గ్రామం ఒక ముఖ్యమైన సామాజిక సంస్థ అని, దాన్ని పరిరక్షించాల్సిన అవసరం ఉందని భావించాడు. ఇతని సూచనలతో కలెక్టర్లు ప్రతి గ్రామానికి వెళ్ళి భూమిని తనిఖీ చేసి, పొలాలను కొలిచారు. వివిధ వర్గాల వారి ఆచారాల్ని, హక్కులను నమోదు చేశారు. గ్రామంలోని ప్రతీ పొలం నుండి వచ్చే రాబడిని లెక్కించి ప్రతీ గ్రామం (**మహల్**) చెల్లించాల్సిన రాబడిని లెక్కకట్టారు. శిస్తును శాశ్వతంగా కాకుండా నిర్దిష్టమైన కాలానికి పునస్సమీక్షించవలసి ఉంటుంది. పన్ను వసూలు చేసి కంపెనీకి చెల్లించే బాధ్యతను జమీందార్లకు కాకుండా గ్రామ పెద్దకు అప్పగించారు. ఈ పద్ధతి మహల్వారీ పద్ధతిగా ప్రసిద్ధి పొందింది.

*చిత్రం 4 – థామస్ మన్రో, మద్రాస్ గవర్నర్ (1819-1826)*



## మన్రో విధానం

దక్షిణాదిన బ్రిటీష్ భూభాగాల్లో శాశ్వత శిస్తుకు బదులుగా ఇలాంటి విధానాన్నే (మహల్వారీ) తీసుకువచ్చారు. ఈ కొత్త విధానం రైత్వారీ గా పేరు పొందింది. టిప్పు సుల్తాన్‌తో యుద్ధాల అనంతరం కంపెనీ స్వాధీనం చేసుకున్న కొన్ని ప్రాంతాల్లో, కెప్టెన్ అలెగ్జాండర్ రీడ్ చిన్న స్థాయిలో ఈ విధానాన్ని ప్రవేశపెట్టడానికి ప్రయత్నం చేశాడు. తదనంతరం థామస్ మన్రో దీన్ని అభివృద్ధి చేశాడు. ఈ విధానాన్ని క్రమంగా దక్షిణ భారత దేశమంతటా అమలుచేసారు.

దక్షిణ భారతంలో సంప్రదాయ జమీందార్లు లేరని మన్రో, రీడ్ భావించారు. శిస్తు విధానం అనేది తరతరాలుగా సాగుచేస్తున్న రైతులతో కంపెనీ నేరుగా సంబంధం కల్గి ఉండాలని వాదించారు. శిస్తు నిర్ణయానికి ముందుగా రైతుల పొలాలను జాగ్రత్తగా, ప్రత్యేకంగా సర్వే చేయాలి.

www.schools360.in

> **Activity**
>
> Imagine that you are a Company representative sending a report back to England about the conditions in rural areas under Company rule. What would you write?

should act as paternal father figures protecting the *ryots* under their charge.

### All was not well

Within a few years after the new systems were imposed it was clear that all was not well with them. Driven by the desire to increase the income from land, revenue officials fixed too high a revenue demand. Peasants were unable to pay, *ryots* fled the countryside, and villages became deserted in many regions. Optimistic officials had imagined that the new systems would transform the peasants into rich enterprising farmers. But this did not happen.

## Crops for Europe

The British also realised that the countryside could not only yield revenue, it could also grow the crops that Europe required. By the late eighteenth century the Company was trying its best to expand the cultivation of opium and indigo. In the century and a half that followed, the British persuaded or forced cultivators in various parts of India to produce other crops: jute in Bengal, tea in Assam, sugarcane in the United Provinces (now Uttar Pradesh), wheat in Punjab, cotton in Maharashtra and Punjab, rice in Madras.

How was this done? The British used a variety of methods to expand the cultivation of crops that they needed. Let us take a closer look at the story of one such crop, one such method of production.

www.schools360.in



***Fig. 5*** *– A* kalamkari *print, twentieth- century India*



***Fig. 6*** *– A Morris cotton print, late-nineteenth-century England*

### Does colour have a history?

Figs. 5 and 6 are two images of cotton prints. The image on the left (Fig. 5) shows a *kalamkari* print created by weavers of Andhra Pradesh in India. On the right is a floral cotton print designed and produced by William Morris, a famous poet and artist of nineteenth-century Britain. There is one thing common in the

> **కృత్యం**
>
> గ్రామీణ ప్రాంతాల్లో పరిస్థితులపై ఇంగ్లాండ్‌కు నివేదిక రాసిన కంపెనీ ప్రతినిధిగా మిమ్మల్ని ఊహించుకోండి. నీవేమి రాయగలవు?

బ్రిటీష్ వారు తమ ఆధీనంలోని రైతులను సొంత తండ్రిలా రక్షించాలని మన్రో ఆశించాడు.

**అంతా సక్రమంగా లేదు**

కొత్త విధానం అమలుచేసిన తర్వాత కొన్ని సంవత్సరాలకే అంతా సవ్యంగా లేదని స్పష్టమైంది. భూమి నుండి అధిక ఆదాయం పొందాలన్న కోరిక వలన రెవిన్యూ అధికారులు ఎక్కువ మొత్తంలో శిస్తును నిర్ణయించారు. కౌలు రైతులు పన్ను చెల్లించలేకపోయారు. రైతులు గ్రామాలు వదిలి పారిపోయారు. చాలా ప్రాంతాలలో గ్రామాలు నిర్మానుష్యమైనాయి. కొత్త విధానం కౌలు రైతుల్ని ఔత్సాహిక ఉద్యమకార్లుగా మారుస్తుందని ఆశావహులైన కంపెనీ అధికారులు ఊహించారు. అయితే ఇది జరగలేదు.

## యూరప్ కొరకు పంటలు

గ్రామీణ ప్రాంతాలు కేవలం ఆదాయాన్ని అందించడమే కాదు ఐరోపాకు అవసరమైన పంటల్ని కూడా పండించగలవని బ్రిటీష్‌వారు గ్రహించారు. 18వ శతాబ్దం చివరినాటికి కంపెనీ నీలిమందు, నల్లమందు సాగు విస్తరింపచేయడానికి బాగా ప్రయత్నించింది. దీని తరువాత ఒకటిన్నర శతాబ్ద కాలం పాటు భారత దేశంలోని అనేక భూభాగాల్లో ఇతర పంటల్ని పండించమని రైతుల్ని బ్రిటీష్ వారు బలవంతంగా ఒప్పించారు. ఉదాహరణకు బెంగాల్‌లో జనుము, అస్సాంలో తేయాకు, యునైటెడ్ ప్రావిన్స్‌లో చెరకు, (ప్రస్తుత ఉత్తర్ ప్రదేశ్, పంజాబ్‌లో గోధుమ, మహారాష్ట్ర, పంజాబ్‌లలో ప్రత్తి, మద్రాస్‌లో వరి.

ఇది ఎలా చేశారు? బ్రిటీష్ వారు తమకు కావాల్సిన పంటల సాగును విస్తరింపజేయడానికి అనేక పద్ధతులను ఉపయోగించారు. ఇప్పుడు అటువంటి ఒక పంట కథ గురించి, అటువంటి పంట ఉత్పత్తి పద్ధతి గురించి నిశితంగా పరిశీలిద్దాం.



*చిత్రం 5 – 20వ శతాబ్దం నాటి భారత దేశ కలంకారీ ముద్రణ*



*చిత్రం 6 –19 వ శతాబ్దం చివరి నాటికి ఇంగ్లాండ్‌కు చెందిన మోరిస్ ముద్రణ*

**రంగులకు చరిత్ర ఉందా?**

చిత్రం 5, 6 లు నూలు ముద్రణ చిత్రాలు. ఎడమ వైపున గల 5వ చిత్రం భారతదేశంలోని ఆంధ్ర ప్రదేశ్‌లో గల మచిలీ పట్నం నేత పనివారు సృష్టించిన కలంకారీ ముద్రణను చూపుతున్నది. కుడి వైపున గల పూల డిజైన్ చిత్రం 19వ శతాబ్దంలో బ్రిటన్‌కు చెందిన ప్రముఖ కవి, కళాకారుడు విలియం మోరిస్ రూపొందించినది. ఈ రెండు ముద్రణలకు ముదురు నీలి

www.schools360.in

two prints: both use a rich blue colour – commonly called indigo. Do you know how this colour was produced?

The blue that you see in these prints was produced from a plant called indigo. It is likely that the blue dye used in the Morris prints in nineteenth-century Britain was manufactured from indigo plants cultivated in India. For India was the biggest supplier of indigo in the world at that time.

### Why the demand for Indian indigo?

The indigo plant grows primarily in the tropics. By the thirteenth century Indian indigo was being used by cloth manufacturers in Italy, France and Britain to dye cloth.

However, only small amounts of Indian indigo reached the European market and its price was very high. European cloth manufacturers therefore had to depend on another plant called woad to make violet and blue dyes. Being a plant of the temperate zones, woad was more easily available in Europe. It was grown in northern Italy, southern France and in parts of Germany and Britain. Worried by the competition from indigo, woad producers in Europe pressurised their governments to ban the import of indigo.

Cloth dyers, however, preferred indigo as a dye. Indigo produced a rich blue colour, whereas the dye from woad was pale and dull. By the seventeenth century, European cloth producers persuaded their governments to relax the ban on indigo import. The French began cultivating indigo in St Domingue in the Caribbean islands, the Portuguese in Brazil, the English in Jamaica, and the Spanish in Venezuela. Indigo **plantations** also came up in many parts of North America.

**Plantation** – A large farm operated by a planter employing various forms of forced labour. Plantations are associated with the production of coffee, sugarcane, tobacco, tea and cotton.

By the end of the eighteenth century, the demand for Indian indigo grew further. Britain began to industrialise, and its cotton production expanded dramatically, creating an enormous new demand for cloth dyes. While the demand for indigo increased, its existing supplies from the West Indies and America collapsed for a variety of reasons. Between 1783 and 1789 the production of indigo in the world fell by half. Cloth dyers in Britain now desperately looked for new sources of indigo supply.

From where could this indigo be procured?

### Britain turns to India

Faced with the rising demand for indigo in Europe, the Company in India looked for ways to expand the area under indigo cultivation.

www.schools360.in

రంగు వాడడం ఈ చిత్రలలోని ఉమ్మడి అంశం: సాధారణంగా దీన్ని నీలిమందు అంటారు. ఈ రంగును ఎలా తయారు చేశారో మీకు తెలుసా?

ఈ ముద్రణల్లో మీరు చూసిన నీలిరంగు ఇండిగో అనే మొక్క నుండి తయారు చేస్తారు. 19వ శతాబ్దంలో మోరిస్ ముద్రణలో ఉపయోగించిన నీలిరంగు భారత దేశంలో సాగుచేసి పండించిన నీలిమందు మొక్క నుండి తయారు చేశారు. ఆ కాలంలో భారత దేశం ప్రపంచంలోనే అతి పెద్ద నీలిమందు సరఫరాదారుగా ఉండేది.

### భారతీయ నీలిమందుకు ఎందుకు అంత గిరాకీ?

నీలిమందు మొక్క ప్రధానంగా ఉష్ణ మండల ప్రాంతాలలో పెరుగుతుంది. 13వ శతాబ్దం నాటికి భారతీయ నీలిమందును ఇటలీ, ఫ్రాన్స్, బ్రిటన్‌లోని దుస్తుల తయారీదారులు దుస్తులకు రంగు అద్దడానికి ఉపయోగించే వారు.

అయితే కొద్ది మొత్తంలో మాత్రమే భారతీయ నీలిమందు యూరోపియన్ మార్కెట్‌కు చేరేది. దీని ధర చాలా ఎక్కువగా ఉండేది. అందువల్ల యూరోపియన్ తయారీదారులు నీలం, వైలెట్ రంగుల తయారీ కోసం వోడ్ అనే మరో మొక్కపై ఆధారపడాల్సి వచ్చేది. సమశీతోష్ణ మండలాల మొక్క కావడంతో, వోడ్ ఐరోపాలో మరింత సులభంగా అందుబాటులో ఉండేది. ఇది ఉత్తర ఇటలీ, దక్షిణ ఫ్రాన్స్, ఇంగ్లాండ్, జర్మనీలలోని కొన్ని భాగాలలో ఈ మొక్క పెరిగేది. నీలిమందు పోటీ వలన కలత చెందిన యూరోపియన్ తయారీదారులు నీలిమందు దిగుమతిని నిషేధించాలని తమ ప్రభుత్వాల మీద ఒత్తిడి చెయ్యసాగారు.

అయినప్పటికి దుస్తులకు రంగులు అద్దేవారు నీలిమందుకే మొగ్గుచూపారు. నీలిమందు ఒక మంచి నీలం రంగును ఉత్పత్తి చేయగా, ఓడ్ నుంచి వచ్చే రంగు పాలిపోయినట్లుగా, నిస్తేజంగా ఉండేది. 17వ శతాబ్దం నాటికి యూరోపియన్ తయారీదారులు నీలిమందు దిగుమతిపై ఉన్న నిషేధాన్ని తొలగించాల్సిందిగా తమ ప్రభుత్వాన్ని ఒప్పించారు. ఫ్రెంచివారు కరేబియన్ దీవులులోని సెయింట్ డొమింగోలో, పోర్చుగీసువారు బ్రెజిల్లో, ఇంగ్లీషువారు జమైకాలో, స్పానిష్ వారు వెనిజులాలో నీలిమందు పండించడం ప్రారంభించారు. ఉత్తర అమెరికా లోని చాలా భూభాగాల్లో నీలిమందు **తోటలసాగు** ప్రారంభించారు.

> **తోటలసాగు** – వివిధ రకాల కార్మికుల్ని బలవంతంగా నియమించుకుని తోట యజమాని నిర్వహించే పెద్ద పొలం. ఈ తోటలు కాఫీ, చెరకు, పొగాకు, పత్తి ఉత్పత్తికి సంబంధించినవి.

18వ శతాబ్దం చివరి నాటికి భారతీయ నీలిమందుకు డిమాండ్ పెరిగింది. బ్రిటన్‌లో పారిశ్రామికీకరణ ప్రారంభమైంది. దాని నూలు ఉత్పత్తి గణనీయంగా విస్తరించడం ప్రారంభమైంది. దీనివలన దుస్తుల రంగులకు విపరీతమైన డిమాండ్ పెరిగింది. అప్పటి వరకు వెస్టిండీస్, అమెరికా నుండి వచ్చే సరఫరా విభిన్న కారణాలవల్ల నిలిచిపోయింది. 1783– 1789 మధ్య ప్రపంచ నీలి మందు ఉత్పత్తి సగానికి పడిపోయింది. బ్రిటన్లోని దుస్తుల తయారీదారులు ఇప్పుడు గత్యంతరం లేక నీలిమందు సరఫరా కోసం కొత్త మార్గాలు అన్వేషించారు.

ఈ నీలిమందును ఎక్కడ నుండి సమకూర్చుకోవాలి?

### బ్రిటన్ భారత్ వైపు మళ్లింది

యూరప్‌లో పెరుగుతున్న డిమాండ్‌ను ఎదుర్కొనుటకు భారత దేశంలోని కంపెనీ నీలిమందు సాగు విస్తరణకు మార్గాలను అన్వేషించసాగింది.



www.schools360.in



*Fig. 7* – *The Slave Revolt in St Domingue, August 1791, painting by January Scuhodolski*

In the eighteenth century, French planters produced indigo and sugar in the French colony of St Domingue in the Caribbean islands. The African **slaves** who worked on the plantations rose in rebellion in 1791, burning the plantations and killing their rich planters. In 1792 France abolished slavery in the French colonies. These events led to the collapse of the indigo plantations on the Caribbean islands.

From the last decades of the eighteenth century indigo cultivation in Bengal expanded rapidly and Bengal indigo came to dominate the world market. In 1788 only about 30 per cent of the indigo imported into Britain was from India. By 1810, the proportion had gone up to 95 per cent.

As the indigo trade grew, commercial agents and officials of the Company began investing in indigo production. Over the years many Company officials left their jobs to look after their indigo business. Attracted by the prospect of high profits, numerous Scotsmen and Englishmen came to India and became planters. Those who had no money to produce indigo could get loans from the Company and the banks that were coming up at the time.

### How was indigo cultivated?

There were two main systems of indigo cultivation – *nij* and *ryoti*. Within the system of *nij* cultivation, the planter produced indigo in lands that he directly controlled. He either bought the land or rented it from other zamindars and produced indigo by directly employing hired labourers.

### The problem with *nij* cultivation

The planters found it difficult to expand the area under *nij* cultivation. Indigo could be cultivated only on fertile lands, and these were all already densely populated. Only small plots scattered over the landscape could be acquired. Planters needed large areas in compact blocks to cultivate indigo in plantations. Where could they get such land from? They attempted to lease in the land around the indigo factory, and evict the peasants from the area. But this always led to conflicts and tension.

Nor was labour easy to mobilise. A large plantation required a vast number of hands to operate. And labour was needed precisely at a time when peasants were usually busy with their rice cultivation.

**Slave** – A person who is owned by someone else – the slave owner. A slave has no freedom and is compelled to work for the master.

www.schools360.in



*చిత్రం 7 – సెయింట్ డొమింగోలో 1791 ఆగస్టు నాటి బానిస తిరుగుబాటు. జనవరి స్కూచెడోల్ స్కి వేసిన చిత్రమిది.*

కరేబియన్ దీవుల్లోని ఫ్రెంచ్ కాలనీ అయిన సెయింట్ డొమింగోలో 18వ శతాబ్దంలో ఫ్రెంచ్ తోటల యజమానులు నీలిమందు, చక్కెర ఉత్పత్తి చేసేవారు. ఈ తోటల్లో పనిచేసే ఆఫ్రికన్ బానిసలు 1791లో తిరుగుబాటు చేసి తోటలను కాల్చారు, ధనికులైన తోటల యజమానులను చంపేశారు. 1792లో ఫ్రాన్స్ (France) తమ వలసల్లో బానిసత్వం నిషేధించింది. ఈ సంఘటనలు కరీబియన్ దీవుల్లో నీలిమందు తోటల పతనానికి దారి తీశాయి.

పద్దెనిమిదవ శతాబ్దపు చివరి దశాబ్దాల నుండి బెంగాల్‌లో నీలిమందు సాగు వేగంగా విస్తరించింది. ప్రపంచ మార్కెట్‌లో బెంగాల్ నీలిమందు ఆధిపత్యం చెలాయించింది. 1788లో బ్రిటన్ దిగుమతి చేసుకున్న నీలిమందులో కేవలం 30శాతం మాత్రమే భారతదేశం నుండి వచ్చింది. 1810 నాటికి, ఈ నిష్పత్తి 95శాతం వరకు పెరిగింది.

నీలిమందు వ్యాపారం పెరగడంతో, కంపెనీకి చెందిన వాణిజ్య ఏజెంట్లు, అధికారులు నీలిమందు ఉత్పత్తిపై పెట్టుబడులు పెట్టడం ప్రారంభించారు. సంవత్సరాలు గడిచేకొద్దీ చాలా మంది కంపెనీ అధికారులు తమ నీలిమందు వ్యాపారాన్ని చూసుకోవడానికి తమ ఉద్యోగాలను విడిచిపెట్టారు. అధిక లాభాల అవకాశాలతో ఆకర్షితులైన అనేకమంది స్కాట్‌లాండ్ వారు, ఆంగ్లేయులు భారతదేశానికి వచ్చి తోటల పెంపకందారులుగా మారారు. నీలిమందు ఉత్పత్తి చేయడానికి డబ్బు లేనివారు కంపెనీ నుండి, ఆ సమయంలోనే వచ్చిన బ్యాంకుల నుండి రుణాలు పొందారు.

## నీలి మందు ఎలా సాగు చేయబడింది?

నీలిమందు సాగులో రెండు ప్రధాన పద్ధతులు ఉండేవి. అవి నిజ్, రైతీ. నిజ్ సాగు విధానంలో తోటల యజమాని నేరుగా తమ ఆధీనంలోని భూమిలో నీలిమందు ఉత్పత్తి చేసేవాడు. అతడు భూమిని కొనుగోలు చేయడం లేదా ఇతర జమీందారుల నుండి కౌలుకు తీసుకుని కూలీలను నియమించడం ద్వారా ఉత్పత్తి చేసేవాడు.

## నిజ్ సాగులో సమస్యలు

నిజ్ సాగులో ఉన్న భూమిని విస్తరించడం కష్టమని తోటల యజమానులు భావించారు. నీలిమందు సారవంతమైన భూములలో మాత్రమే సాగు చేయవచ్చు. ఇవన్నీ అప్పటికే జనసాంద్రతతో కూడిన ప్రాంతాలు. దూరంలో కంటికి కనిపించే చెల్లాచెదురుగా ఉన్న చిన్న చిన్న కమతాలను మాత్రమే సేకరించగలరు. నీలిమందు సాగు చేసేందుకు తోటల యజమానులకు సంఘటితంగా ఉన్నటువంటి విశాల ప్రాంతాలు అవసరం. అటువంటి భూమిని వారు ఎక్కడి నుంచి పొందగలరు? నీలిమందు కర్మాగారం చుట్టూ ఉన్న భూమిని కౌలుకు తీసుకుని ఆ ప్రాంతం నుంచి రైతులను వెళ్ళగొట్టేందుకు ప్రయత్నించారు అయితే ఇది ఎల్లప్పుడూ వివాదాలకు, ఉద్రిక్తతలకు దారితీసింది.

శ్రామికులను సమీకరించడం అంత సులభం కాదు. విశాలమైన తోటల నిర్వహణకు పెద్ద సంఖ్యలో కూలీలు అవసరం. సాధారణంగా రైతులు వరి సాగులో తీరిక లేకుండా ఉన్న సమయంలో కూలీలు ఖచ్చితంగా అవసరం

**బానిస** – వేరొకరి యాజమాన్యంలో ఉన్న వ్యక్తి. బానిసకు స్వేచ్ఛ లేదు. యజమాని కోసం పని చేయాలని వత్తిడి చేస్తారు.

www.schools360.in

*Nij* cultivation on a large scale also required many ploughs and bullocks. One ***bigha*** of indigo cultivation required two ploughs. This meant that a planter with 1,000 *bighas* would need 2,000 ploughs. Investing on purchase and maintenance of ploughs was a big problem. Nor could supplies be easily got from the peasants since their ploughs and bullocks were busy on their rice fields, again exactly at the time that the indigo planters needed them.

Till the late nineteenth century, planters were therefore reluctant to expand the area under *nij* cultivation. Less than 25 per cent of the land producing indigo was under this system. The rest was under an alternative mode of cultivation – the *ryoti* system.

***Bigha*** – A unit of measurement of land. Before British rule, the size of this area varied. In Bengal the British standardised it to about one-third of an acre.

### Indigo on the land of *ryots*

Under the *ryoti* system, the planters forced the *ryots* to sign a contract, an agreement (*satta*). At times they pressurised the village headmen to sign the contract on behalf of the *ryots*. Those who signed the contract got cash advances from the planters at low rates of interest to produce indigo. But the loan committed the *ryot* to cultivating indigo on at least 25 per cent of the area under his holding. The planter provided the seed and the drill, while the cultivators prepared the soil, sowed the seed and looked after the crop.



***Fig. 8*** – *Workers harvesting indigo in early-nineteenth-century Bengal. From Colesworthy Grant,* Rural Life in Bengal, *1860*

In India the indigo plant was cut mostly by men.



***Fig. 9*** – *The Indigo plant being brought from the fields to the factory*

www.schools360.in

విశాలమైన ప్రాంతాల్లో నిజ్ సాగుకు చాలా నాగళ్లు, ఎద్దులు అవసరమవుతాయి. ఒక **భీఘా** నీలిమందు సాగు చేయడానికి రెండు నాగళ్లు అవసరం. దీని అర్థం తోట యజమానులకు 1000 భీఘాల భూమి సాగు చేయుటకు 2000 నాగళ్లు అవసరం. నాగళ్ల కొనుగోలు, నిర్వహణపై పెట్టుబడి పెట్టడం పెద్ద సమస్య. రైతుల నాగళ్లు, ఎద్దులు వారి వరి పొలాలపై తీరికలేకుండా ఉన్నపుడు నీలిమందు తోటల యజమానులకు వారికి అవసరమైన సమయంలో రైతుల నుండి వీటిని పొందడం అంత సులభం కాదు.

19వ శతాబ్దపు చివరి వరకూ తోట యజమానులు నిజ్ సాగు కింద ఉండే ప్రాంతాన్ని విస్తరించడానికి ఇష్టపడలేదు. ఈ విధానంలో నీలిమందు ఉత్పత్తిచేసే భూమి 25 శాతం కంటే తక్కువగా ఉండేది. మిగిలినది-ప్రత్యామ్నాయ రైతీ సాగు విధానంలో ఉండేది.

**భీఘా** – ఇది భూమిని కొలుచుటకు ప్రమాణం. బ్రిటీష్ పాలనకు ముందు, ఈ ప్రాంతం భూమి కొలత యొక్క పరిమాణం మారుతూ ఉండేది. బెంగాల్‌లో బ్రిటీష్ వారు దీనిని ఎకరంలో 1/3 వంతుగా ప్రమాణీకరించారు.

## రైతుల భూములలో నీలిమందు సాగు

రైతీ పద్ధతిలో తోటల యజమానులు రైతులను ఒప్పంద పత్రంపై సంతకం చేయమని బలవంతం చేసేవారు(*satta*). కొన్నిసార్లు రైతుల తరపున ఒప్పందంపై సంతకం చేయమని గ్రామ పెద్దలపై ఒత్తిడి తెచ్చారు. ఒప్పందంపై సంతకం చేసిన రైతులు నీలిమందు ఉత్పత్తి చేయడానికి తోటల యజమానుల నుండి తక్కువ వడ్డీకి రుణాలు పొందేవారు. కానీ రుణం పొందాలనుకున్న రైతులు తమ భూవిస్తీర్ణంలో కనీసం 25 శాతం నీలిమందును సాగు చేయాల్సి ఉంటుంది. తోటల యజమానులు రైతులకు విత్తనాలు, శిక్షణ అందించేవారు. రైతులు భూమిని సిద్ధం చేయడం, విత్తనం విత్తడం, పంటను జాగ్రత్తగా చూసుకోవడం చేసేవారు.



*చిత్రం 8* – *పంతొమ్మిదవ శతాబ్ద ప్రారంభంలో బెంగాల్‌లో నీలిమందు కోసే కార్మికులు. బెంగాల్‌లో గ్రామీణ జీవితం – కోల్స్ వర్ది గ్రాంట్, 1860లో తీసిన చిత్రం. భారతదేశంలో నీలిమందు మొక్కను ఎక్కువగా పురుషులు కోసేవారు.*



*చిత్రం 9* – *నీలిమందు పంటను పొలాల నుండి ఫ్యాక్టరీకి తరలిస్తున్న చిత్రం*

www.schools360.in

## How was indigo produced?




*Fig. 10 – An indigo factory located near indigo fields, painting by William Simpson, 1863*

The indigo villages were usually around indigo factories owned by planters. After harvest, the indigo plant was taken to the **vats** in the indigo factory. Three or four vats were needed to manufacture the dye. Each vat had a separate function. The leaves stripped off the indigo plant were first soaked in warm water in a vat (known as the fermenting or steeper vat) for several hours. When the plants fermented, the liquid began to boil and bubble. Now the rotten leaves were taken out and the liquid drained into another vat that was placed just below the first vat.

In the second vat (known as the beater vat) the solution was continuously stirred and beaten with paddles. When the liquid gradually turned green and then blue, lime water was added to the vat. Gradually the indigo separated out in flakes, a muddy sediment settled at the bottom of the vat and a clear liquid rose to the surface. The liquid was drained off and the sediment – the indigo pulp – transferred to another vat (known as the settling vat), and then pressed and dried for sale.



***Fig. 11*** *– Women usually carried the indigo plant to the vats.*



***Fig. 12*** *– The Vat-Beater*

The indigo worker here is standing with the paddle that was used to stir the solution in the vat. These workers had to remain in waist-deep water for over eight hours to beat the indigo solution.

**Vat** – A fermenting or storage vessel



***Fig. 13*** *– The indigo is ready for sale*

Here you can see the last stage of the production – workers stamping and cutting the indigo pulp that has been pressed and moulded. In the background you can see a worker carrying away the blocks for drying.

www.schools360.in



**Fig. 8**

## నీలిమందును ఎలా ఉత్పత్తి చేస్తారు?




*చిత్రం 10* – *నీలిమందు తోటల దగ్గర గల నీలిమందు కర్మాగారం, 12 విలియం సింప్సన్ 1863లో చిత్రించిన చిత్రం.*

నీలిమందు గ్రామాలు సాధారణంగా తోటల యజమానుల ఆధీనంలోని నీలిమందు కర్మాగారాల చుట్టూ ఉండేవి. పంటకోత తర్వాత, నీలిమందు కర్మాగారంలోని **తొట్టె**ల వద్దకు నీలిమందు మొక్కను తీసుకుపోతారు. రంగును తయారు చేయడానికి మూడు లేదా నాలుగు తొట్లు అవసరమవుతాయి. ప్రతి తొట్టి ఒక ప్రత్యేక పనికి కేటాయించబడి ఉంటుంది. నీలిమందు మొక్కలనుండి ఆకులు తొలగించిన తర్వాత వెచ్చని నీటిలో చాలా గంటలు నానబెడతారు. (పులియబెట్టడం లేదా నిటారుగా ఉండే తొట్టి అని పిలుస్తారు) మొక్క పులిసినపుడు దాని నుండి ద్రవం ఉడకడం, బుడగలు రావడం ప్రారంభమవుతుంది. ఇప్పుడు కుళ్లిన ఆకులు తీసివేయబడతాయి. ద్రావణం మొదటి తొట్టి కింద ఉంచిన రెండవ తొట్టిలోకి ప్రవహిస్తుంది.

రెండవ తొట్టిలో (కొట్టే తొట్టి అని పిలుస్తారు) ద్రావణాన్ని కదిలించడం, తెడ్డులతో కొట్టడం కొనసాగుతుంది. ద్రవం క్రమంగా ఆకుపచ్చ రంగులోకి, తర్వాత నీలం రంగులోకి మారినప్పుడు సున్నపునీరు ఆ తొట్టిలో కలుపుతారు. క్రమంగా నీలిమందు తరకలు తరకలుగా వేరుపడి, తొట్టి దిగువన ఒక బురద వంటి అవక్షేపంగా అడుగు భాగానికి చేరుతుంది. తర్వాత స్వచ్ఛమైన ద్రవం ఉపరితలం పైకి చేరుతుంది. ద్రవాన్ని తీసివేసి అప్పుడు అవక్షేపమైన నీలిమందు గుజ్జును మరొక తొట్టిలోకి మారుస్తారు. (ఏర్పాటు చేసిన తొట్టి అని పిలుస్తారు), తర్వాత గుజ్జును పిండి, ఎండబెట్టి అమ్మకానికి పెడతారు.



*చిత్రం 11*– *సాధారణంగా నీలిమందు మొక్కల్ని తొట్టి వద్దకు మహిళలు తీసుకెళతారు.*



*చిత్రం 12* – *తొట్టి కొట్టేవాడు.* ఇక్కడ నీలిమందు కార్మికుడు తొట్టిలోని ద్రావణాన్ని కలియబెట్టడానికి ఉపయోగించే తెడ్డుకర్రతో నిలబడి ఉన్నాడు. ఈ కార్మికులు నీలిమందు ద్రావణాన్ని కలియబెట్టుటకు నడుము లోతు నీటిలో ఎనిమిది గంటల పైగా ఉండవలసి వచ్చేది.

**తొట్టి** – పులియబెట్టే లేదా నిల్వ చేసే పాత్ర



*చిత్రం 13* – *అమ్మకానికి సిద్ధమైన నీలిమందు* కార్మికులు నొక్కిన, అచ్చు వేయబడిన నీలిమందు గుజ్జును ముద్ర కొట్టడం, కత్తిరించడం వంటి ఉత్పత్తి యొక్క చివరి దశను మీరు ఇక్కడ చూడవచ్చు. ఒక కార్మికుడు ఎండబెట్టడం కోసం నీలిమందు దిమ్మెలను తీసుకువెళుతుండడాన్ని చూడవచ్చు.

www.schools360.in

When the crop was delivered to the planter after the harvest, a new loan was given to the *ryot*, and the cycle started all over again. Peasants who were initially tempted by the loans soon realised how harsh the system was. The price they got for the indigo they produced was very low and the cycle of loans never ended.

There were other problems too. The planters usually insisted that indigo be cultivated on the best soils in which peasants preferred to cultivate rice. Indigo, moreover, had deep roots and it exhausted the soil rapidly. After an indigo harvest the land could not be sown with rice.

## The "Blue Rebellion" and After

In March 1859 thousands of *ryots* in Bengal refused to grow indigo. As the rebellion spread, *ryots* refused to pay rents to the planters, and attacked indigo factories armed with swords and spears, bows and arrows. Women turned up to fight with pots, pans and kitchen implements. Those who worked for the planters were socially boycotted, and the *gomasthas* – agents of planters – who came to collect rent were beaten up. *Ryots* swore they would no longer take advances to sow indigo nor be bullied by the planters' *lathiyals* – the lathi-wielding strongmen maintained by the planters.

Why did the indigo peasants decide that they would no longer remain silent? What gave them the power to rebel? Clearly, the indigo system was intensely oppressive. But those who are oppressed do not always rise up in rebellion. They do so only at times.

In 1859, the indigo *ryots* felt that they had the support of the local zamindars and village headmen in their rebellion against the planters. In many villages, headmen who had been forced to sign indigo contracts, mobilised the indigo peasants and fought pitched battles with the *lathiyals*. In other places even the zamindars went around villages urging the *ryots* to resist the planters. These zamindars were unhappy with the increasing power of the planters and angry at being forced by the planters to give them land on long leases.

The indigo peasants also imagined that the British government would support them in their struggle against the planters. After the Revolt of 1857 the British government was particularly worried about the possibility of another popular rebellion. When the news spread of a simmering revolt in the indigo districts,

**Source 2**

### A song from an indigo-producing village

In moments of struggle people often sing songs to inspire each other and to build a sense of collective unity. Such songs give us a glimpse of their feelings. During the indigo rebellion many such songs could be heard in the villages of lower Bengal. Here is one such song:

> The long lathis wielded by the planter of Mollahati / now lie in a cluster
>
> The babus of Kolkata have sailed down / to see the great fight
>
> This time the *raiyats* are all ready, / they will no longer be beaten in silence
>
> They will no longer give up their life / without fighting the *lathiyals*.

www.schools360.in

పంట కోత తర్వాత పంటను యజమాని దగ్గరకు చేర్చగానే రైతుకు కొత్త రుణం ఇచ్చేవారు. ఇది ఒక చక్రంలాగా మళ్ళీ మొదలవుతుంది. పంట సాగు ప్రక్రియ మళ్ళీ ప్రారంభమౌతుంది. మొదట్లో రుణాల కోసం ఆకర్షితులైన రైతులు ఈ వ్యవస్థ ఎంత కఠినంగా ఉందో త్వరలోనే గ్రహించారు. వారు ఉత్పత్తి చేసే నీలిమందుకు వారు పొందే ధర చాలా తక్కువగా ఉండేది. ఈ ఋణ చక్రం ఎప్పటికీ అంతం అయ్యేదికాదు.

ఇతర సమస్యలు కూడా ఉండేవి. రైతులు వరిని పండించడానికి ఇష్టపడే సారవంతమైన నేలల్లో నీలిమందు సాగు చేయాలని తోటల యజమానులు రైతులను బలవంతం చేసారు. నీలిమందు మొక్కలు లోతైన వేర్లను కలిగి ఉండడం వలన నేల త్వరితగతిన నిస్సారమయ్యేది. నీలిమందు పంట పండిన తర్వాత ఆ భూమి వరి సాగుకు పనికిరాదు.

## "నీలి మందు తిరుగుబాటు", దాని తరువాత

మార్చి 1859లో బెంగాలోని వేలమంది రైతులు నీలిమందును పండించడానికి తిరస్కరించారు. ఉద్యమం వ్యాపించేకొద్దీ, రైతులు తోటల యజమానులకు కౌలు చెల్లించడానికి తిరస్కరించారు. వారు విల్లంబులు, కత్తులు, ఈటెల వంటి ఆయుధాలు ధరించి నీలిమందు కర్మాగారాలపై దాడిచేసారు. మహిళలు కుండలు, పెనాలు, వంట గది సామాగ్రితో పోరాటానికి దిగారు. తోటల యజమానుల కోసం పని చేసేవారిని సామాజికంగా బహిష్కరించారు. కౌలు వసూలుకై వచ్చిన గుమస్తాలు రైతుల చేతుల్లో దెబ్బలుతిన్నారు. రైతులు ఇకపై యజమానుల నుంచి ముందస్తు రుణాలు తీసుకోకూడదని, తోటల యజమానుల యొక్క లఠియాల (తోటల యజమానుల చేత పోషించబడే లాఠీలు ధరించిన బలమైన వ్యక్తులు) బెదిరింపులకు భయపడబోమని ప్రతిజ్ఞ చేశారు.

నీలిమందు రైతులు ఇకపై ఎక్కువ కాలం మౌనంగా ఉండకూడదని ఎందుకు నిర్ణయించుకున్నారు? తిరుగుబాటు చేసే శక్తి వారికి ఇచ్చింది ఏమిటి? స్పష్టంగా, నీలిమందు వ్యవస్థ తీవ్రమైన అణచివేతకు గురిఅయ్యింది. కానీ అణచివేతకు గురైన వారు ఎల్లప్పుడూ తిరుగుబాటు లేవనెత్తరు. వారు కొన్ని సమయాల్లో మాత్రమే తిరుగుబాటు చేస్తారు.

1859లో, నీలిమందు యజమానులకు వ్యతిరేకంగా జరిగిన తిరుగుబాటులో స్థానిక జమీందారులు, గ్రామపెద్దల మద్దతు తమకు ఉందని నీలిమందు రైతులు భావించారు. అనేక గ్రామాలలో, నీలిమందు ఒప్పందాలపై బలవంతంగా సంతకం చేయవలసిందిగా గ్రామ పెద్దలను బలవంతం చేసారు. అప్పుడు వారు నీలిమందు రైతులను సమీకరించి లఠియాలతో చిన్న చిన్న పోరాటాలు చేశారు. కొన్ని ప్రాంతాలలోని జమీందార్లు కూడా గ్రామాల చుట్టూ తిరుగుతూ రైతులను తోటల యజమానులను ఎదిరించాలని కోరారు. నీలిమందు యజమానుల శక్తి పెరగడం పట్ల ఈ జమీందారులు అసంతృప్తితో ఉన్నారు. తమ భూమిని దీర్ఘకాల ఒప్పందంపై కౌలుకు ఇవ్వాలని తోటల యజమానులు బలవంతం చేయడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు.

తోటల యజమానులకు వ్యతిరేకంగా చేసే పోరాటంలో తమకు బ్రిటీష్ ప్రభుత్వం మద్దతు ఇస్తుందని నీలిమందు రైతులు ఊహించారు. 1857 తిరుగుబాటు తర్వాత బ్రిటీష్ ప్రభుత్వం మరొక గొప్ప తిరుగుబాటు సంభవించే అవకాశం ఉందని ప్రత్యేకంగా ఆందోళన చెందింది. నీలిమందు జిల్లాలలో తీవ్రమైన తిరుగుబాటు జరిగే అవకాశం ఉందన్న వార్త వ్యాపించినప్పుడు

2వ ఆధారం

### నీలిమందు ఉత్పత్తి చేసే గ్రామం నుండి ఒక పాట

పోరాట క్షణాలలో ప్రజలు ఒకరినొకరు ప్రేరేపించడానికి సామూహిక ఐక్యతను పెంపొందించడానికి తరచుగా పాటలు పాడేవారు. అలాంటి పాటలు వారి భావాలను మనకు తెలియజేస్తాయి. నీలిమందు తిరుగుబాటు సమయంలో బెంగాల్లోని దిగువ గ్రామాలలో ఇలాంటి పాటలు చాలా వినిపించాయి. ఇక్కడ అటువంటి పాట ఒకటి ఉంది:

తోటల పెంపకందారుల యొక్క
మొల్లహతిలు పట్టుకున్న పొడవాటి
లాఠీలు/ఇప్పుడు సముదాయంలో
పడి ఉన్నాయి.
ఈగొప్ప పోరాటాన్నిచూడటానికి/
కలకత్తా బాబులు తరలివచ్చారు.

ఈసారి రైతులందరూ సిద్ధంగా
ఉన్నారు / వారు ఇకపై తమను
కొడుతుంటే ఎంత మాత్రం
మౌనంగా ఉండరు.
లఠియాలతో పోరాడకుండా/
వారు ఇకపై తమ జీవితాన్ని
వదులుకోరు.

www.schools360.in

the Lieutenant Governor toured the region in the winter of 1859. The *ryots* saw the tour as a sign of government sympathy for their plight. When in Barasat, the magistrate Ashley Eden issued a notice stating that *ryots* would not be compelled to accept indigo contracts, word went around that Queen Victoria had declared that indigo need not be sown. Eden was trying to placate the peasants and control an explosive situation, but his action was read as support for the rebellion.

As the rebellion spread, intellectuals from Calcutta rushed to the indigo districts. They wrote of the misery of the *ryots*, the tyranny of the planters, and the horrors of the indigo system.

Worried by the rebellion, the government brought in the military to protect the planters from assault, and set up the Indigo Commission to enquire into the system of indigo production. The Commission held the planters guilty, and criticised them for the coercive methods they used with indigo cultivators. It declared that indigo production was not profitable for *ryots*. The Commission asked the *ryots* to fulfil their existing contracts but also told them that they could refuse to produce indigo in future.

**Source 3**

## "I would rather beg than sow indigo"

Hadji Mulla, an indigo cultivator of Chandpore, Thana Hardi, was interviewed by the members of the Indigo Commission on Tuesday, 5 June 1860. This is what he said in answer to some of the questions:

**W.S. Seton Karr, President of the Indigo Commission:** Are you now willing to sow indigo; and if not on what fresh terms would you be willing to do it?

**Hadji Mulla:** I am not willing to sow, and I don't know that any fresh terms would satisfy me.

**Mr Sale:** Would you not be willing to sow at a rupee a bundle?

**Hadji Mulla:** No I would not; rather than sow indigo I will go to another country; I would rather beg than sow indigo.

*Indigo Commission Report, Vol. II, Minutes of Evidence, p. 67*

**Activity**

Imagine you are a witness giving evidence before the Indigo Commission. W.S. Seton Karr asks you "On what condition will *ryots* grow indigo?" What will your answer be?

www.schools360.in

లెఫ్టినెంట్ గవర్నర్ 1859 శీతాకాలంలో ఈ ప్రాంతాల్లో పర్యటించాడు. రైతులు ఈ పర్యటనను తమ బాధల పట్ల బ్రిటీష్ ప్రభుత్వ సానుభూతికి సంకేతంగా భావించారు. బరాసత్‌లో ఉన్నపుడు నీలిమందు ఒప్పందాలను అంగీకరించమని ఈడెన్ రైతులను బలవంతం చేయరాదని పేర్కొంటూ మెజిస్ట్రేట్ యాస్లే ప్రకటన జారీ చేశాడు. నీలిమందు నాటాల్సిన అవసరం లేదని విక్టోరియా రాణి ప్రకటించింది. రైతులను శాంతింపజేయడానికి, విస్ఫోటక పరిస్థితిని నియంత్రించడానికి ఈడెన్ ప్రయత్నించాడు. అయితే అతని చర్యను తిరుగుబాటుకు మద్దతుగా భావించారు.

తిరుగుబాటు వ్యాప్తి చెందడంతో, కలకత్తా నుండి మేధావులు నీలిమందు జిల్లాలకు తరలివచ్చారు. వారు రైతుల బాధలను, నీలిమందు తోటల యజమానుల దౌర్జన్యాన్ని, నీలిమందు వ్యవస్థ యొక్క భయానక స్థితిని గురించి రాశారు.

తిరుగుబాటుతో కలతచెందిన బ్రిటీష్ ప్రభుత్వం, తోటల యజమానులను దాడుల నుండి రక్షించడానికి సైన్యాన్ని తీసుకువచ్చింది. నీలిమందు ఉత్పత్తి వ్యవస్థపై విచారణకు నీలిమందు కమీషన్‌ను ఏర్పాటు చేసింది. కమిషన్ తోటల యజమానులను దోషులుగా నిర్ధారించింది. వారు ఉపయోగించిన బలవంతపు పద్ధతులను తప్పు పట్టింది. నీలిమందు ఉత్పత్తి రైతులకు లాభదాయకం కాదని ప్రకటించింది. ప్రస్తుతం ఉన్న ఒప్పందాలను పూర్తి చేయాలని కమీషన్ రైతులను కోరింది. అయితే భవిష్యత్తులో వారు నీలిమందు ఉత్పత్తిని తిరస్కరించవచ్చని కూడా వారికి తెలియజేసింది.

3వ ఆధారం

### నేను నీలిమందు నాటడం కంటే అడుక్కుంటాను

చాంద్‌పూర్‌కు చెందిన నీలిమందు సాగు చేసే హడ్జీ ముల్లా, థానా హార్దీ మంగళవారం, 5 జూన్ 1860న నీలిమందు కమిషన్ సభ్యుల చేత ఇంటర్వ్యూ చేయబడ్డాడు. కొన్ని ప్రశ్నలకు సమాధానంగా అతను ఇలా చెప్పాడు:

**W.S సెటన్ కరే, నీలిమందు కమిషన్ అధ్యక్షుడు:** మీరు ఇప్పుడు విత్తడానికి సిద్ధంగా ఉన్నారా? ఒకవేళ లేకపోతే, ఎటువంటి కొత్త నిబంధనలపై మీరు దీన్ని చేయడానికి ఇష్టపడతారు?

**హడ్జీ ముల్లా :** నేను విత్తడానికి ఇష్టపడను, ఏవైనా తాజా నిబంధనలు నన్ను సంతృప్తి పరుస్తాయని నేను భావించటం లేదు.

**మిస్టర్ సేల్ :** మీరు రూపాయికి ఒక కట్ట విత్తడానికి ఇష్టపడటం లేదా?

**హడ్జీ ముల్లా :** లేదు, నేను చేయను. నీలిమందు నాటేదాని కన్నా నేను వేరే దేశానికి వెళ్తాను నేను నీలిమందు నాటడం కన్నా అడుక్కుంటాను.

*ఇండిగో కమిషన్ నివేదిక, సంపుటము2, సాక్ష్యం యొక్క ముఖ్యాంశాలు, పేజీ 67.*

**కృత్యం**

ఇండిగో కమిషన్ ముందు ఆధారాలు ఇస్తున్న సాక్షిగా మిమ్మల్ని మీరు ఊహించుకోండి. W.S.సెటన్ కర్ మిమ్మల్ని అడుగుతున్నాడు "ఎటువంటి పరిస్థితిలో రైతులు నీలిమందును పండిస్తారు." దీనికి మీ సమాధానం ఏమిటి?

www.schools360.in

After the revolt, indigo production collapsed in Bengal. But the planters now shifted their operation to Bihar. With the discovery of synthetic dyes in the late nineteenth century their business was severely affected, but yet they managed to expand production. When Mahatma Gandhi returned from South Africa, a peasant from Bihar persuaded him to visit Champaran and see the plight of the indigo cultivators there. Mahatma Gandhi's visit in 1917 marked the beginning of the Champaran movement against the indigo planters.

**ELSEWHERE**

### Indigo making in the West Indies

*In the early eighteenth century, a French missionary, Jean Baptiste Labat, travelled to the Caribbean islands, and wrote extensively about the region. Published in one of his books, this image shows all the stages of indigo production in the French slave plantations of the region.*

*You can see the slave workers putting the indigo plant into the settler vat on the left. Another worker is churning the liquid with a mechanical churner in a vat (second from right). Two workers are carrying the indigo pulp hung up in bags to be dried. In the foreground two others are mixing the indigo pulp to be put into moulds. The planter is at the centre of the picture standing on the high ground supervising the slave workers.*



***Fig. 14*** *– Making indigo in a Caribbean slave plantation*

www.schools360.in

## Let's recall

1. Match the following:

| | |
|---|---|
| *ryot* | village |
| *mahal* | peasant |
| *nij* | cultivation on *ryot's* lands |
| *ryoti* | cultivation on planter's own land |

తిరుగుబాటు తర్వాత, బెంగాల్‌లో నీలిమందు ఉత్పత్తి పడిపోయింది. కానీ తోటల యజమానులు ఇప్పుడు తమ కార్యకలాపాలను బీహార్‌కు తరలించారు. పంతొమ్మిదవ శతాబ్దం చివరలో సింథటిక్ రంగుల ఆవిష్కరణతో వారి వ్యాపారం తీవ్రంగా ప్రభావితమైంది. అయినప్పటికీ వారు ఉత్పత్తిని విస్తరించగలిగారు. మహాత్మా గాంధీ దక్షిణాఫ్రికా నుండి తిరిగి వచ్చినప్పుడు, చంపారన్‌ను సందర్శించి అక్కడి నీలిమందు రైతుల దుస్థితిని చూడమని బీహార్‌కు చెందిన ఒక రైతు ఆయనను ఒప్పించాడు. 1917లో మహాత్మా గాంధీ సందర్శన నీలిమందు తోటల యజమానులకు వ్యతిరేకంగా చంపారన్ ఉద్యమానికి నాంది పలికింది.

**వేరేచోట**

## వెస్టిండీస్‌లో నీలిమందు తయారీ

*పద్దెనిమిదవ శతాబ్దం ప్రారంభంలో, ఒక ఫ్రెంచ్ మిషనరీ, జీన్ బాప్టిస్ట్ లబాట్, కరేబియన్ దీవులకు ప్రయాణించి, ఆ ప్రాంతం గురించి వివరంగా రాశాడు. అతని పుస్తకాలలో ఒకటి ప్రచురించబడింది. ఈ చిత్రం ఫ్రెంచ్ బానిసలు తోటలలో నీలిమందు ఉత్పత్తి యొక్క అన్ని దశలను చూపుతుంది. బానిస కార్మికుడు నీలిమందు మొక్కను ఎడమ వైపున ఏర్పాటు చేసిన తొట్టిలో ఉంచడం మీరు చూడవచ్చు. మరొక కార్మికుడు తొట్టిలో యాంత్రిక చర్నర్‌తో ద్రవాన్ని కలుపుతున్నాడు (కుడి నుండి రెండవది). ఇద్దరు కార్మికులు వేలాడదీసిన నీలిమందు గుజ్జును ఎండబెట్టడానికి మోసుకెళుతున్నారు. ముందు భాగంలో మరో ఇద్దరు నీలిమందు గుజ్జును అచ్చుల్లో వేయడానికి కలుపుతున్నారు. చిత్రం మధ్యలో, తోట యజమాని ఎత్తైన ప్రదేశంపై నిలబడి బానిస కార్మికులను పర్యవేక్షిస్తున్నారు.*



***చిత్రం 14*** – కరేబియన్ దీవుల్లోని బానిస తోటల్లో నీలిమందు తయారు చేయడం.

www.schools360.in

## గుర్తు చేసుకుందాం

1 కింది వాటిని జతపరచండి.

| | |
|---|---|
| రైతు | గ్రామం |
| మహల్ | రైతు |
| నిజ్ | రైతుల భూమిలో సాగు చేయుట |
| రైతీ | తోట యజమాని యొక్క స్వంత భూమిలో సాగు చేయుట |

### Let's imagine

Imagine a conversation between a planter and a peasant who is being forced to grow indigo. What reasons would the planter give to persuade the peasant? What problems would the peasant point out? Enact their conversation.

2. Fill in the blanks:

   (a) Growers of woad in Europe saw ________ as a crop which would provide competition to their earnings.

   (b) The demand for indigo increased in late-eighteenth-century Britain because of ________.

   (c) The international demand for indigo was affected by the discovery of ________.

   (d) The Champaran movement was against ________.

## Let's discuss

3. Describe the main features of the Permanent Settlement.
4. How was the *mahalwari* system different from the Permanent Settlement?
5. Give two problems which arose with the new Munro system of fixing revenue.
6. Why were *ryots* reluctant to grow indigo?
7. What were the circumstances which led to the eventual collapse of indigo production in Bengal?

## Let's do

8. Find out more about the Champaran movement and Mahatma Gandhi's role in it.
9. Look into the history of either tea or coffee plantations in India. See how the life of workers in these plantations was similar to or different from that of workers in indigo plantations.

www.schools360.in

### ఊహించుకుందాం

నీలిమందు పండించమని బలవంతం చేయబడిన ఒక రైతు, తోట యజమానిల మధ్య సంభాషణను ఊహించుకోండి. రైతును ఒప్పించేందుకు తోట యజమాని ఏ కారణాలు చెబుతాడు? రైతు ఏ సమస్యలను ఎత్తి చూపుతారు? వారి సంభాషణను అభినయించండి.

2. ఖాళీలను పూరించండి.

(ఎ) యూరప్‌లోని వోడ్ సాగుదారులు తమ ఆదాయానికి పోటీని ఇచ్చే పంటగా __________ చూశారు.

(బి) పద్దెనిమిదవ శతాబ్దం చివర్లో బ్రిటన్‌లో __________ కారణంగా నీలిమందుకు డిమాండ్ పెరిగింది.

(సి) నీలిమందుకు అంతర్జాతీయ డిమాండ్ __________ యొక్క ఆవిష్కరణ వలన ప్రభావితమైంది.

(డి) చంపారన్ ఉద్యమం __________ కు వ్యతిరేకంగా జరిగింది

## చర్చిద్దాం

3. శాశ్వత శిస్తు యొక్క ప్రధాన లక్షణాలను వివరించండి.
4. మహల్వారీ వ్యవస్థ శాశ్వత శిస్తు కంటె ఎలా భిన్నమైనది?
5. మన్రో రూపొందించిన కొత్త శిస్తు పద్ధతి విధానం వల్ల ఉత్పన్నమైన రెండు సమస్యలను తెలియ చేయండి.
6. నీలిమందు పండించడానికి రైతులు ఎందుకు విముఖత చూపారు?
7. బెంగాల్‌లో నీలిమందు ఉత్పత్తి క్రమంగా పతనమవడానికి దారితీసిన పరిస్థితులు ఏమిటి?

## ఇది చేయండి

8. చంపారన్ ఉద్యమం, అందులో మహాత్మా గాంధీ పాత్ర గురించి మరింత తెలుసుకోండి.
9. భారతదేశంలో టీ లేదా కాఫీ తోటల చరిత్రను చూడండి. ఈ తోటలలోని కార్మికుల జీవితం నీలిమందు తోటలలోని కార్మికుల జీవితం ఒకేవిధంగా ఉందా లేదా భిన్నంగా ఉందా చూడండి.

www.schools360.in

# 4 Tribals, *Dikus* and the Vision of a Golden Age

0864CH04

In 1895, a man named Birsa was seen roaming the forests and villages of Chottanagpur in Jharkhand. People said he had miraculous powers – he could cure all diseases and multiply grain. Birsa himself declared that God had appointed him to save his people from trouble, free them from the slavery of *dikus* (outsiders). Soon thousands began following Birsa, believing that he was *bhagwan* (God) and had come to solve all their problems.

Birsa was born in a family of Mundas – a tribal group that lived in Chottanagpur. But his followers included other tribals of the region – Santhals and Oraons. All of them in different ways were unhappy with the changes they were experiencing and the problems they were facing under British rule. Their familiar ways of life seemed to be disappearing, their livelihoods were under threat, and their religion appeared to be in danger.

What problems did Birsa set out to resolve? Who were the outsiders being referred to as *dikus*, and how did they enslave the people of the region? What was happening to the tribal people under the British? How did their lives change? These are some of the questions you will read about in this chapter.

You have read about tribal societies last year. Most tribes had customs and rituals that were very different from those laid down by Brahmans. These societies also did not have the sharp social divisions that were characteristic of caste societies. All those who belonged to the same tribe thought of themselves as sharing common ties of kinship. However, this did not mean that there were no social and economic differences within tribes.



***Fig. 1*** *– Women of the Dongria Kandha tribe in Orissa wade through the river on the way to the market*

www.schools360.in

# 4 గిరిజనులు, దికూలు - ఒక స్వర్ణ యుగ వీక్షణ

R1I1I3

1895 సంవత్సరంలో బిర్సా అనే వ్యక్తి జార్ఖండ్‌లోని చోటానాగపూర్ ప్రాంతంలో గల అడవులు, గ్రామాలలో సంచరిస్తూ ఉండేవాడు. అతనికి అద్భుతమైన శక్తులు కలవని, తద్వారా అతను వ్యాధులు నయం చేయగలడని, ధాన్యాన్ని రెట్టింపు చేయగలడని అక్కడి ప్రజలు నమ్మేవారు. ప్రజలను కష్టాల నుండి రక్షించడానికి, దికూ (అన్యులు) బానిసత్వం నుండి వారికి స్వేచ్ఛను ప్రసాదించడం కోసం తనను *భగవంతుడు* నియమించాడని బిర్సా తనకు తానే ప్రకటించుకున్నాడు. అనతికాలం లోనే అతనిని *భగవంతుడుగా* నమ్మి, అతనిని తమ సమస్యలు తీర్చడానికి వచ్చిన వ్యక్తిగా భావించి, వేలాది మంది ప్రజలు అతనికి అనుచరులుగా మారారు.

బిర్సా చోటానాగపూర్ ప్రాంతంలో నివసించే ముండా – అనే తెగలో జన్మించారు. కానీ అతని అనుచరులుగా ఆ ప్రాంతంలో నివసించే సంతాలులు, ఓరన్స్ మొదలైన ఇతర తెగల వారు కూడా ఉన్నారు. వారందరూ బ్రిటీషు పరిపాలన వలన తాము ఎదుర్కొన్న మార్పుల పట్ల, అనుభవిస్తున్న సమస్యల పట్ల అసంతృప్తిగా ఉన్నారు. వారి దృష్టిలో వారికి అలవాటైన జీవనవిధానం కనుమరుగవుతున్నట్లు, వారి జీవనోపాధికి ముప్పు ఏర్పడుతున్నట్లు, వారి మతం ప్రమాదంలో పడుతున్నట్లు భావించసాగారు.

బిర్సా ఏ సమస్యలను పరిష్కరించాలని భావించాడు? దికూలుగా పిలువబడిన అన్యులు ఎవరు? వారు ఆ ప్రాంత ప్రజలను ఎలా బానిసలుగా మార్చారు? బ్రిటీష్ పరిపాలనలో గిరిజనులకు ఏమి జరుగుతోంది? వారి జీవితాలు ఎలా మారాయి? ఇలాంటి ప్రశ్నలు మీరు ఈ అధ్యాయంలో చదువుతారు.

మీరు గత సంవత్సరం గిరిజన సమాజాల గురించి చదివారు. చాలా తెగల ఆచారాలు, కర్మకాండలు బ్రాహ్మణులు నిర్దేశించిన వాటితో కంటే భిన్నంగా ఉండేవి. కులవ్యవస్థ సమాజాలలో ఉండే స్పష్టమైన సామాజిక విభజనలు ఈ సమాజాలలో లేవు. ఒకే తెగకు చెందిన ప్రజలందరూ తామంతా ఉమ్మడి బంధుత్వాన్ని పంచుకుంటున్నట్టు భావించేవారు. అలాగని ఈ తెగలలో సామాజిక, ఆర్థిక అసమానతలు లేవని దీని అర్థం కాదు.

*చిత్రం 1* – విపణి (మార్కెట్)కు వెళ్ళడానికి నదిని దాటుతున్న ఒడిశా లోని డోంగ్రియ కంధా తెగకు చెందిన స్త్రీలు



www.schools360.in

## How Did Tribal Groups Live?

By the nineteenth century, tribal people in different parts of India were involved in a variety of activities.

### Some were *jhum* cultivators

Some of them practised *jhum* cultivation, that is, shifting cultivation. This was done on small patches of land, mostly in forests. The cultivators cut the treetops to allow sunlight to reach the ground, and burnt the vegetation on the land to clear it for cultivation. They spread the ash from the firing, which contained potash, to fertilise the soil. They used the axe to cut trees and the hoe to scratch the soil in order to prepare it for cultivation. They broadcast the seeds, that is, scattered the seeds on the field instead of ploughing the land and sowing the seeds. Once the crop was ready and harvested, they moved to another field. A field that had been cultivated once was left **fallow** for several years,

**Fallow** – A field left uncultivated for a while so that the soil recovers fertility

***Sal*** – A tree

***Mahua*** – A flower that is eaten or used to make alcohol

Shifting cultivators were found in the hilly and forested tracts of north-east and central India. The lives of these tribal people depended on free movement within forests and on being able to use the land and forests for growing their crops. That is the only way they could practise shifting cultivation.

### Some were hunters and gatherers

In many regions tribal groups lived by hunting animals and gathering forest produce. They saw forests as essential for survival. The Khonds were such a community living in the forests of Orissa. They regularly went out on collective hunts and then divided the meat amongst themselves. They ate fruits and roots collected from the forest and cooked food with the oil they extracted from the seeds of the ***sal*** and ***mahua***. They used many forest shrubs and herbs for medicinal purposes, and sold forest produce in the local markets. The local weavers and leather workers turned to the Khonds when they needed supplies of *kusum* and *palash* flowers to colour their clothes and leather.

*__Fig. 2__ – Dongria Kandha women in Orissa take home* pandanus *leaves from the forest to make plates*



www.schools360.in

## గిరిజనులు ఎలా జీవించారు?

పంతొమ్మిదవ శతాబ్దం నాటికి భారతదేశం లోని వివిధ ప్రాంతాలలోని గిరిజనులు వివిధ రకాల ఆర్థిక కార్యకలాపాలు చేపట్టినారు.

**ఝూమ్ సాగుదారులుగా కొందరు**

వారిలో కొందరు ఝూమ్ సాగును అంటే విస్తాపన వ్యవసాయ పద్ధతిని అవలంబించారు. ఇది చాలావరకు అడవులలోని చిన్న చిన్న భూకమతాలలో జరిగేది. సూర్యరశ్మి భూమిని చేరడానికి వీలుగా చెట్ల పైభాగాలను కొట్టేసి, వృక్షాలను కాల్చి, భూమిని (నేలను) వ్యవసాయానికి అనుకూలంగా మారుస్తారు. వృక్షాలను కాల్చడం ద్వారా వచ్చిన బూడిదను నేలంతా చల్లేవారు. బూడిదలోని పొటాష్ నేలను సారవంతం చేయడానికి తోడ్పడుతుంది. వారు చెట్లను నరకడానికి గొడ్డలి, నేలను తవ్వడానికి పారను ఉపయోగించి నేలను సాగుకు అనుకూలంగా మార్చేవారు. భూమిలో విత్తనాలు వెదజల్లేవారు. అంటే భూమిని దున్నడం, విత్తనాలను విత్తడానికి బదులుగా విత్తనాలను చెల్లా చెదురుగా నేలమీద వేసేవారు. ఒకసారి పంట సిద్ధమైన తరువాత, దానిని కోత కోసిన తరువాత, వారు వేరే వ్యవసాయ క్షేత్రానికి వెళ్లేవారు. ఒక వ్యవసాయ క్షేత్రాన్ని ఒకసారి సాగు చేసిన తరువాత దానిని కొన్ని సంవత్సరాల పాటు **బీడు భూమి**గా వదిలేసేవారు.

విస్తాపన సాగుదారులు ఈశాన్య, మధ్య భారతదేశం లోని కొండ, అటవీ ప్రాంతాలలో నివసించేవారు. ఈ గిరిజన ప్రజల జీవనం అడవులలో స్వేచ్ఛగా సంచరించడం మీద, పంటలు పండించడానికి నేలను, అడవులను ఉపయోగించడం మీద ఆధారపడి ఉండేది. వారు విస్తాపన వ్యవసాయాన్ని అవలంబించడానికి ఉన్న ఏకైక మార్గం అది.

**బీడుభూమి** – కొంతకాలం సాగు చేయకుండా వదిలిన భూమి. అందువలన భూమి కోల్పోయిన సారాన్ని తిరిగి పొందుతుంది.

**సాల్** – ఒక చెట్టు

**మహువా**– తినడానికి లేదా మద్యం తయారీలో ఉపయోగించే ఒక పువ్వు

**వేటగాళ్లుగా, సేకరణ దారులుగా కొందరు**

చాలా ప్రాంతాలలో గిరిజనులు జంతువులను వేటాడటం, అటవీ ఉత్పత్తులు సేకరించడం ద్వారా జీవించేవారు. అడవులను వారి మనుగడకు అత్యవసరమైనవిగా వారు భావించారు. ఒరిస్సా అడవులలో నివసించే ఖోండులు అలాంటి గిరిజనులే. వారు సాధారణంగా సామూహిక వేటకు వెళ్లేవారు. దొరికిన మాంసాన్ని అందరూ పంచుకునేవారు. వారు అడవుల నుంచి సేకరించిన పండ్లు, వేర్లను తినేవారు. **సాల్, మాహువా** వృక్షాల విత్తనాల నుండి తీసిన నూనెతో ఆహారం వండుకునేవారు. వారు చాలా రకాల అటవీ మొక్కలు, మూలికలను ఔషధ ప్రయోజనాలకోసం వాడేవారు. అటవీ ఉత్పత్తులను స్థానిక విపణి(మార్కెట్)లో విక్రయించేవారు. స్థానిక చేనేత, చర్మ కార్మికులు తమ బట్టలు, తోలుకు అవసరమైన రంగులలో వాడే కుసుమ, పలాస పూల కోసం అవసరమైనపుడు ఖోండులను ఆశ్రయించేవారు.

*చిత్రం 2 – విస్తరాకుల తయారీకి వాడే పండానస్ చెట్ల ఆకులను అడవుల నుంచి తెస్తున్న ఒడిశా లోని డొంగ్రియ కంధా మహిళలు*



www.schools360.in

From where did these forest people get their supplies of rice and other grains? At times they exchanged goods – getting what they needed in return for their valuable forest produce. At other times they bought goods with the small amount of earnings they had. Some of them did odd jobs in the villages, carrying loads or building roads, while others laboured in the fields of peasants and farmers. When supplies of forest produce shrank, tribal people had to increasingly wander around in search of work as labourers. But many of them – like the Baigas of central India – were reluctant to do work for others. The Baigas saw themselves as people of the forest, who could only live on the produce of the forest. It was below the dignity of a Baiga to become a labourer.




***Fig. 3*** *– Location of some tribal groups in India*

Tribal groups often needed to buy and sell in order to be able to get the goods that were not produced within the locality. This led to their dependence on traders and moneylenders. Traders came around with things for sale, and sold the goods at high prices. Moneylenders gave loans with which the tribals met their cash needs, adding to what they earned. But the interest charged on the loans was usually very high. So for the tribals, market and commerce often meant debt and poverty. They therefore came to see the moneylender and trader as evil outsiders and the cause of their misery.

## Some herded animals

Many tribal groups lived by herding and rearing animals. They were pastoralists who moved with their herds of cattle or sheep according to the seasons. When the grass in one place was exhausted, they moved to another area. The Van Gujjars of the Punjab hills and the Labadis of Andhra Pradesh were cattle herders, the Gaddis of Kulu were shepherds, and the Bakarwals of Kashmir reared goats. You will read more about them in your history book next year.

www.schools360.in

ఈ అటవీ ప్రజలు తమకు అవసరమైన బియ్యం, ఇతర ధాన్యాలను ఎక్కడ నుండి పొందేవారు? కొన్నిసార్లు తమ విలువైన అటవీ ఉత్పత్తులను ఇచ్చి అవసరమైన వస్తువులను వస్తుమార్పిడి పద్ధతిలో పొందేవారు. ఇంకొన్ని సార్లు తమ వద్ద ఉన్న కొద్దిపాటి సంపాదనతో వస్తువులను కొనుక్కునేవారు. వారిలో కొందరు గ్రామాలలో బరువులు మోయడం లేదా రోడ్లు నిర్మించడం లాంటి కష్టతరమైన పనులు చేయగా, ఇంకొందరు రైతాంగం వద్ద వ్యవసాయ క్షేత్రాలలో పని చేసేవారు. అటవీ ఉత్పత్తుల సరఫరా తగ్గినపుడు గిరిజనులు కూలీ పని కోసం ఎక్కువగా తిరగాల్సి వచ్చేది. కానీ వారిలో చాలామంది – ఉదాహరణకు మధ్య భారతదేశంలో కనిపించే 'బైగాలు' లాంటి వారు ఇతరుల వద్ద పనిచేయడానికి ఇష్టపడే వారు కాదు. బైగాలు అటవీ ఉత్పత్తుల మీద మాత్రమే ఆధారపడి జీవించే అటవీ ప్రజలుగా తమను తాము భావించారు. శ్రామికునిగా మారడం అనేది తమ స్థాయిని తగ్గిస్తుందని భావించేవారు.



*చిత్రం 3* – భారతదేశంలోని కొన్ని గిరిజన సమూహాల నివాస ప్రదేశాలు

స్థానికంగా ఉత్పత్తి కాని వస్తువులను పొందడానికి గిరిజన సమూహాలకు తరచుగా అమ్మడం, కొనడం అనేది అవసరం అయ్యేది. వారు వ్యాపారస్తుల మీద, వడ్డీ వ్యాపారుల మీద ఆధారపడటానికి ఇది దారి తీసింది. వ్యాపారస్తులు అమ్మడం కోసం వస్తువులను తెచ్చేవారు. వస్తువులను అధిక ధరలకు అమ్మేవారు. వడ్డీ వ్యాపారులు గిరిజనులకు రుణాలు ఇచ్చేవారు. వీటి ద్వారా గిరిజనులు తమ దగ్గర ఉన్న సంపాదనతో పాటు అదనపు ధనాన్ని సమకూర్చుకొని తమ ద్రవ్య అవసరాలు తీర్చుకునేవారు. కానీ సాధారణంగా రుణాల మీద విధించే వడ్డీ చాలా ఎక్కువగా ఉండేది. దీనితో విపణి(మార్కెట్), వాణిజ్యం అనేవి తరచుగా గిరిజనులకు అప్పు, పేదరికాన్ని తెచ్చిపెట్టాయి. దీని వలన గిరిజనులు వడ్డీ వ్యాపారిని, వర్తకుడిని దుష్ట స్థానికేతరులుగానూ, వారిని తమ కష్టాలకు కారణంగానూ భావించేవారు.

www.schools360.in

### పశువుల కాపరులుగా కొందరు

అనేక గిరిజన సమూహాలు పశువులను మేపడం, పెంచడం ద్వారా జీవనం సాగించేవి. వీరు కాలానుగుణంగా తమ దగ్గర ఉన్న పశువుల లేదా గొర్రెల మందలతో ఒక ప్రాంతం నుంచి ఇంకొక ప్రాంతానికి వెళ్లే పశు పోషకులు. ఒక ప్రాంతంలో ఉన్న పశుగ్రాసం తరిగిపోయినపుడు వారు ఇంకొక ప్రాంతానికి తరలి వెళ్లేవారు. పంజాబ్ కొండల్లో ఉండే వాన్ గుజ్జర్లు, ఆంధ్రప్రదేశ్‌లోని లంబాడీలు ఆవులను మేపేవారు. కులూ ప్రాంతానికి చెందిన గద్దీలు గొర్రెల కాపరులు. కాశ్మీర్‌కు చెందిన బకర్వాలాలు మేకల కాపరులు. వీరి గురించి మీ చరిత్ర పుస్తకంలో రాబోయే సంవత్సరంలో చదువుకుంటారు.

Source 1

## A time to hunt, a time to sow, a time to move to a new field

Have you ever noticed that people living in different types of societies do not share the same notion of work and time? The lives of the shifting cultivators and hunters in different regions were regulated by a calendar and division of tasks for men and women.

Verrier Elwin, a British anthropologist who lived among the Baigas and Khonds of central India for many years in the 1930s and 1940s, gives us a picture of what this calendar and division of tasks was like. He writes:

> In *Chait* women went to clearings to ... cut stalks that were already reaped; men cut large trees and go for their ritual hunt. The hunt began at full moon from the east. Traps of bamboo were used for hunting. The women gathered fruits like sago, tamarind and mushroom. Baiga women can only gather roots or *kanda* and *mahua* seeds. Of all the *adivasis* in Central India, the Baigas were known as the best hunters ... In *Baisakh* the firing of the forest took place, the women gathered unburnt wood to burn. Men continued to hunt, but nearer their villages. In *Jeth* sowing took place and hunting still went on. From *Asadh* to *Bhadon* the men worked in the fields. In *Kuar* the first fruits of beans were ripened and in *Kartik kutki* became ripe. In *Aghan* every crop was ready and in *Pus* winnowing took place. *Pus* was also the time for dances and marriages. In *Magh* shifts were made to new ***bewars*** and hunting-gathering was the main subsistence activity.
>
> The cycle described above took place in the first year. In the second year there was more time for hunting as only a few crops had to be sown and harvested. But since there was enough food the men lived in the *bewars*. It was only in the third year that the diet had to be supplemented with the forest products.

*Adapted from Verrier Elwin,* Baiga *(1939) and Elwin's unpublished 'Notes on the Khonds' (Verrier Elwin Papers, Nehru Memorial Museum and Library)*



***Fig. 4*** *– A Santhal girl carrying firewood, Bihar, 1946*

Children go with their mothers to the forest to gather forest produce.

**Activity**

**Look carefully at the tasks that Baiga men and women did. Do you see any pattern? What were the differences in the types of work that they were expected to perform?**

www.schools360.in

## వేటాడే సమయం, విత్తడానికి సమయం, కొత్త పొలానికి వెళ్ళే సమయం

వివిధ రకాలైన సమాజాలలో నివసించే ప్రజలు వారి పని, సమయం గురించి ఒకే విధమైన భావనలు కలిగి ఉండరని మీరు ఎప్పుడైనా గమనించారా? వివిధ ప్రాంతాలలోని విస్తాపన సాగుదారుల, వేటగాళ్ల జీవితాలు ఒక కాలమానం ( క్యాలెండరు ) చేత, స్త్రీ, పురుషుల మధ్య పని విభజన చేత నియంత్రణకు లోనవుతాయి.

1930, 1940లలో మధ్య భారతదేశంలోని బైగాలు, ఖోండుల మధ్య గడిపిన వెరియర్ ఎల్విన్ అనే బ్రిటీషు మానవ శాస్త్రవేత్త ఈ కాలమానం (క్యాలెండరు), పని విభజన గురించి మనకు స్పష్టమైన సమాచారం అందించారు. అతడు ఇలా వ్రాశారు

చైత్ (చైత్రం)లో అప్పటికే కోసిన పంట దుబ్బులను తొలగించడానికి స్త్రీలు వెళ్లేవారు. పురుషులు పెద్ద చెట్లను నరికేవారు. అలాగే వారి సంప్రదాయ వేటకు వెళ్లేవారు. పౌర్ణమి రోజు తూర్పు నుండి వేట ప్రారంభిస్తారు. వెదురుతో చేసిన ఉచ్చులు వేటకు ఉపయోగించే వారు. స్త్రీలు సాగో, చింత లాంటి పండ్లు, పుట్టగొడుగులను సేకరించేవారు. బైగా స్త్రీలు వేర్లు లేదా కాండాలు, మహువా విత్తనాలను మాత్రమే సేకరించేవారు. మధ్య భారతదేశం లోని ఆదివాసీలందరిలో బైగాలు ఉత్తమ వేటగాళ్లుగా ప్రసిద్ధి చెందారు... బైశాఖ్ (వైశాఖం) లో అడవిని కాల్చేవారు. కాలని కలపను స్త్రీలు తెచ్చి కాలేలా చూసేవారు. పురుషులు తమ గ్రామాల దగ్గరలోనే వేటను కొనసాగించేవారు. జేత్ (జ్యేష్ఠం) లో విత్తడం ప్రారంభించేవారు. వేట కొనసాగేది. ఆషాడ్ (ఆషాడం) నుండి భాదన్ (భాద్రపదం) వరకు పురుషులు పొలాల్లో పని చేసేవారు. కార్‌లో బీన్స్ మొదటి పండ్లు పక్వానికి వచ్చేవి. కార్తీక్ (కార్తీకం)లో కుత్కి పక్వానికి వచ్చేది. అఘాన్ (మార్గశిరం)లో ప్రతి పంట కోతకు సిద్ధమయ్యేది. పుష్ (పుష్యం)లో తూర్పార పట్టేవారు. వీరి పండుగలు, నృత్యాలు పుష్ మాసములోనే జరిగేవి. మాగ్ (మాఘం)లో కొత్త **బెవార్**లకు వెళ్లేవారు. అప్పుడు వేట–సేకరణ ప్రధాన జీవనాధార కృత్యం అయ్యేది.

పైన వివరించిన పంట చక్రం అనేది మొదటి సంవత్సరంలో జరిగేది. రెండో సంవత్సరంలో కొన్ని పంటలు మాత్రమే విత్తుకొని, కోయాల్సి రావడంతో వేటకు తగినంత సమయం ఉండేది. కానీ బెవార్ లలో నివసించే పురుషులకు తగినంత ఆహారంఉండటం వలన, మూడో సంవత్సరంలో మాత్రమే అటవీ ఉత్పత్తులను అనుబంధ ఆహారంగా స్వీకరించేవారు.

*వెరియర్ ఎలివన్ రాసిన బైగా(1939) ప్రచురితం కాకుండా ఉండిపోయిన ఎలివన్ యొక్క 'Notes on the Khonds' (వెరియర్ ఎలివన్ పేపర్స్, నెహ్రూ మెమోరియల్ మ్యూజియం, లైబ్రరీ నుండి తీసుకున్నారు.*



***చిత్రం 4** – కట్టెలను మోసుకెళుతున్న ఒక సంతాలుల బాలిక, బీహార్, 1946.*

అటవీ ఉత్పత్తులు సేకరించడం కోసం పిల్లలు వారి అమ్మలతో పాటు అడవికి వెళతారు.

### కృత్యం

బైగా స్త్రీలు, పురుషులు చేసిన పనులను జాగ్రత్తగా గమనించండి. మీరు ఏదైనా ఒక ధోరణిని కనిపెట్టారా? వారు చేయాల్సిన పనులలో ఉన్న తేడాలు ఏమిటి?

www.schools360.in

### Some took to settled cultivation

Even before the nineteenth century, many from within the tribal groups had begun settling down, and cultivating their fields in one place year after year, instead of moving from place to place. They began to use the plough, and gradually got rights over the land they lived on. In many cases, like the Mundas of Chottanagpur, the land belonged to the clan as a whole. All members of the clan were regarded as descendants of the original settlers, who had first cleared the land. Therefore, all of them had rights on the land. Very often some people within the clan acquired more power than others, some became chiefs and others followers. Powerful men often rented out their land instead of cultivating it themselves.

British officials saw settled tribal groups like the Gonds and Santhals as more civilised than hunter-gatherers or shifting cultivators. Those who lived in the forests were considered to be wild and savage: they needed to be settled and civilised.

***Bewar*** – A term used in Madhya Pradesh for shifting cultivation

## How Did Colonial Rule Affect Tribal Lives?

The lives of tribal groups changed during British rule. Let us see what these changes were.

### What happened to tribal chiefs?

Before the arrival of the British, in many areas the tribal chiefs were important people. They enjoyed a certain amount of economic power and had the right to administer and control their territories. In some places they had their own police and decided on the local rules of land and forest management. Under British rule, the functions and powers of the tribal chiefs changed considerably. They were allowed to keep their land titles over a cluster of villages and rent out lands, but they lost much of their administrative power and were forced to follow laws made by British officials in India. They also had to pay tribute to the British, and discipline the tribal groups on behalf of the British. They lost the authority they had earlier enjoyed amongst their people, and were unable to fulfil their traditional functions.



***Fig. 5*** *– A log house being built in a village of the Nyishi tribes of Arunachal Pradesh.*

The entire village helps when log huts are built.

### What happened to the shifting cultivators?

The British were uncomfortable with groups who moved about and did not have a fixed home. They wanted tribal

www.schools360.in

### స్థిర సాగును చేపట్టినవారు కొందరు

పంతొమ్మిదవ శతాబ్దానికి ముందే గిరిజన సమూహాలలోని చాలా మంది ఒక ప్రదేశం నుండి మరొక ప్రదేశానికి వెళ్ళడానికి బదులుగా స్థిర నివాసం ఏర్పాటు చేసుకోవడం, ప్రతి సంవత్సరం ఒకే ప్రదేశంలో వారి వ్యవసాయ క్షేత్రాలను సాగు చేయడం ప్రారంభించారు. వారు నాగలి ఉపయోగించడం ప్రారంభించారు. క్రమక్రమంగా వారు నివసించే భూమి మీద హక్కులు పొందారు. చాలా సందర్భాలలో, చోటానాగపూర్‌లోని ముండాల మాదిరిగా, భూమి తెగ మొత్తానికి చెందేది. తెగలోని సభ్యులు అందరూ తాము నివసించే భూభాగాన్ని మొదటగా ఏర్పరిచిన మూలవాసులకు వారసులుగా భావించేవారు. కావున వారందరికీ భూమి మీద హక్కు ఉండేది. చాలా తరచుగా ఒక తెగలోని కొందరు ప్రజలు ఆ తెగలోని మిగతావారి కంటే ఎక్కువ అధికారం పొందగా, ఇంకొందరు నాయకులుగా మారారు. ఇతరులు అనుచరులుగా మారారు. శక్తివంతులైన వ్యక్తులు తమ భూమిని తాము సాగు చేయకుండా తరచుగా కౌలుకి ఇచ్చేవారు.

వేటాడి–సేకరణ చేసేవారు లేదా విస్తాపన సాగుదారులకంటే స్థిర జీవనాన్ని కలిగిన గోండులు, సంతాలులు లాంటి తెగల సమూహాలను మరింత నాగరికులుగా బ్రిటీషు అధికారులు భావించారు. అడవులలో నివసించే వారిని ఆటవిక, క్రూరమైన వారిగా పరిగణించి, వారు స్థిర నివాసులుగా, నాగరికులుగా మారాల్సిన అవసరం ఉందని భావించారు.

> **బెవార్ :** విస్తాపన వ్యవసాయాన్ని మధ్యప్రదేశ్‌లో ఈ పదంతో పిలుస్తారు.

## వలస పాలన గిరిజనుల జీవనాన్ని ఎలా ప్రభావితం చేసింది?

బ్రిటీషు వారి పరిపాలనలో గిరిజన సమూహాల జీవితాలు మార్పు చెందాయి. ఆ మార్పులు ఏమిటో ఇప్పుడు పరిశీలిద్దాం.

### గిరిజన నాయకులకు ఏమైంది?

బ్రిటీషు వారు రాక ముందు, చాలా ప్రాంతాలలో గిరిజన నాయకులు ప్రముఖమైన వ్యక్తులుగా ఉండేవారు. కొంత ఆర్థిక అధికారం వారు అనుభవించారు. వారి భూభాగాలను పరిపాలించే, నియంత్రించే హక్కు వారికి ఉండేది. కొన్ని ప్రాంతాలలో వీరికి సొంత రక్షక దళాలు ఉండేవి. స్థానిక చట్టాలు, అటవీ నిర్వహణ చేపట్టేవారు. బ్రిటీషు వారి పరిపాలనలో తెగల నాయకుల విధులు, అధికారాలు చాలావరకు మార్పు చెందాయి. గ్రామ సముదాయాలలోని భూమిపై వారికుండే హక్కులను, కొనసాగించారు. భూమిని కౌలుకు ఇవ్వడానికి అనుమతించారు. కానీ తెగల అధినాయకులు చాలా వరకు తమ పరిపాలనాధికారాన్ని పోగొట్టుకున్నారు. బ్రిటీషు అధికారులు భారతదేశంలో రూపొందించిన చట్టాలను పాటించేలా వారిని బలవంత పెట్టారు. వారు బ్రిటీషు వారికి కప్పం కూడా చెల్లించాల్సి వచ్చేది. బ్రిటీషు వారి తరపున గిరిజన సమూహాలలో క్రమశిక్షణ నెలకొల్పవలసి వచ్చేది. ప్రజలలో ఇంతకుముందు వారికి ఉన్న అధికారాన్ని వారు కోల్పోయారు. వారి సంప్రదాయ విధులను వారు నిర్వర్తించ లేకపోయారు.



*చిత్రం 5 – అరుణాచల్ ప్రదేశ్‌లోని ఒక గ్రామంలో ఉన్న నైషి తెగవారు కడుతున్న ఒక దుంగ ఇల్లు.*
దుంగ గుడిసెలు నిర్మించేటపుడు గ్రామం మొత్తం సహాయం చేస్తుంది.

### విస్తాపన సాగుదారులకు ఏమి జరిగింది?

స్థిర నివాసం లేకుండా, సంచార జీవితం గడుపుతున్న సమూహాల పట్ల బ్రిటీషు వారు అసౌకర్యంగా ఉండేవారు.

www.schools360.in



***Fig. 6** – Bhil women cultivating in a forest in Gujarat*

Shifting cultivation continues in many forest areas of Gujarat. You can see that trees have been cut and land cleared to create patches for cultivation.

groups to settle down and become peasant cultivators. Settled peasants were easier to control and administer than people who were always on the move. The British also wanted a regular revenue source for the state. So they introduced land settlements – that is, they measured the land, defined the rights of each individual to that land, and fixed the revenue demand for the state. Some peasants were declared landowners, others tenants. As you have seen (Chapter 2), the tenants were to pay rent to the landowner who in turn paid revenue to the state.

The British effort to settle *jhum* cultivators was not very successful. Settled plough cultivation is not easy in areas where water is scarce and the soil is dry. In fact, *jhum* cultivators who took to plough cultivation often suffered, since their fields did not produce good yields. So the *jhum* cultivators in north-east India insisted on continuing with their traditional practice. Facing widespread protests, the British had to ultimately allow them the right to carry on shifting cultivation in some parts of the forest.



***Fig. 7** – Tribal workers in a rice field in Andhra Pradesh*

Note the difference between rice cultivation in the flat plains and in the forests.

www.schools360.in



*చిత్రం 6* – *గుజరాత్‌లోని ఒక అడవిలో సాగు చేస్తున్న భిల్లు మహిళలు.*

గుజరాత్‌లోని చాలా అటవీ ప్రాంతాలలో విస్తాపన వ్యవసాయం ఇంకా కొనసాగిస్తున్నారు. చెట్లు నరికి, వ్యవసాయానికి అనువైన క్షేత్రాలుగా ఏర్పాటు చేయడం మీరు చూడవచ్చు.

గిరిజన సమూహాలు స్థిరపడాలని, రైతు సాగుదారుగా మారాలని వారు కోరుకున్నారు. సంచార జీవనం గడుపుతున్న ప్రజలకంటే, స్థిర జీవనం గడుపుతున్న రైతాంగాన్ని నియంత్రించడం సులభమని వారు భావించారు. క్రమం తప్పకుండా ప్రభుత్వానికి వచ్చే ఒక రాబడి వనరును కూడా బ్రిటీషు వారు కోరుకున్నారు. కాబట్టి భూమి కొలతలు తీయించడం, భూమి మీద ప్రతి వ్యక్తికి ఉన్న హక్కులను నిర్వచించడం, ప్రభుత్వానికి చెల్లించాల్సిన శిస్తును నిర్ధారించడం లాంటి భూమి శిస్తు పద్ధతులు ప్రవేశపెట్టారు. కొంతమంది రైతులను భూయజమానులుగాను, మరికొంత మందిని కౌలుదారులు గాను ప్రకటించారు. మీరు రెండవ అధ్యాయంలో చూసినట్లుగా కౌలుదారులు భూయజమానికి కౌలు చెల్లిస్తే, భూయజమాని ప్రభుత్వానికి శిస్తు చెల్లిస్తాడు.

ఝూమ్ సాగుదారులను స్థిర నివాసులుగా మార్చడానికి బ్రిటీషు వాళ్ళు చేసిన కృషి ఎక్కువగా ఫలించలేదు. నీటి కొరత, పొడి నేల ఉన్న ప్రాంతాలలో స్థిర నాగలి సాగు సాధ్యపడదు. నిజానికి నాగలి సాగును అవలంబించిన ఝూమ్ సాగుదారుల వ్యవసాయ క్షేత్రాలు తగినంత దిగుబడి ఇవ్వకపోవడం వలన వారు తరచుగా నష్టపోయేవారు. కాబట్టి ఈశాన్య భారతదేశంలో ఉండే ఝూమ్ సాగుదారులు వారి సంప్రదాయ పద్ధతిలోనే సాగును కొనసాగించాలని పట్టుబట్టారు. నిరసనలు విస్తృతమవడంతో బ్రిటీష్ వారు కొన్ని అటవీ ప్రాంతాలలో విస్తాపన సాగును చేసుకునే హక్కును వారికి అంతిమంగా కల్పించారు.



*చిత్రం 7* – *ఆంధ్రప్రదేశ్‌లోని ఒక వరి పొలంలో పనిచేస్తున్న గిరిజన కార్మికులు.*

సమతల మైదాన ప్రాంతాలలో వరి సాగుకు, అటవీ ప్రాంతాలలో వరి సాగుకు మధ్య ఉన్న తేడాను గుర్తించండి.

www.schools360.in

## Forest laws and their impact

The life of tribal groups, as you have seen, was directly connected to the forest. So changes in forest laws had a considerable effect on tribal lives. The British extended their control over all forests and declared that forests were state property. Some forests were classified as Reserved Forests for they produced timber which the British wanted. In these forests people were not allowed to move freely, practise *jhum* cultivation, collect fruits, or hunt animals. How were *jhum* cultivators to survive in such a situation? Many were therefore forced to move to other areas in search of work and livelihood.

But once the British stopped the tribal people from living inside forests, they faced a problem. From where would the Forest Department get its labour to cut trees for railway sleepers and to transport logs?

**Sleeper** – The horizontal planks of wood on which railway lines are laid

Colonial officials came up with a solution. They decided that they would give *jhum* cultivators small patches of land in the forests and allow them to cultivate these on the condition that those who lived in the villages would have to provide labour to the Forest Department and look after the forests. So in many regions the Forest Department established forest villages to ensure a regular supply of cheap labour.

www.schools360.in

**Source 2**

### "In this land of the English how hard it is to live"

In the1930s Verrier Elwin visited the land of the Baigas – a tribal group in central India. He wanted to know about them – their customs and practices, their art and folklore. He recorded many songs that lamented the hard time the Baigas were having under British rule.

In this land of the English how hard it is to live
How hard it is to live
In the village sits the landlord
In the gate sits the Kotwar
In the garden sits the Patwari
In the field sits the government

In this land of the English how hard it is to live
To pay cattle tax we have to sell cow
To pay forest tax we have to sell buffalo
To pay land tax we have to sell bullock
How are we to get our food?
In this land of the English

*Quoted in Verrier Elwin and Shamrao Hivale,* Songs of the Maikal, *p. 316.*

## అటవీ చట్టాలు - వాటి ప్రభావం

మీరు ఇంతకుముందు చూసినట్లు, గిరిజన సమూహాల జీవనం అడవితో ప్రత్యక్ష సంబంధం కలిగి ఉండేది. అటవీ చట్టాలలో మార్పులు జరిగితే అది గిరిజనుల జీవనంపై గణనీయమైన ప్రభావం చూపేది. బ్రిటీషు వారు అన్ని రకాల అడవుల మీద వారి నియంత్రణను నెలకొల్పి, అడవులను ప్రభుత్వ ఆస్తిగా ప్రకటించారు. బ్రిటీషు వారికి అవసరమైన కలపను ఇచ్చే కొన్ని రకాల అడవులను రక్షిత అడవులుగా వర్గీకరించారు. ఈ అడవులలో స్వేచ్ఛగా సంచరించడానికి, విస్తాపన వ్యవసాయం చేయడానికి, పండ్లు సేకరించుకోవడానికి లేదా జంతువులను వేటాడటానికి ప్రజలకు అనుమతి ఇవ్వలేదు. అలాంటి పరిస్థితిలో విస్తాపన సాగుదారులు ఎలా మనుగడ సాగించగలరు. అందువలన చాలామంది పని, జీవనోపాధి కోసం ఇతర ప్రాంతాలకు బలవంతంగా వెళ్ళవలసి వచ్చింది.

కానీ బ్రిటీషు వారు గిరిజన ప్రజలను అడవులలో నివసించడాన్ని నిషేధించిన తరువాత వారు ఒక సమస్యను ఎదుర్కొన్నారు. అటవీ శాఖ వారు రైల్వే స్లీపర్ల కోసం అవసరమైన చెట్లను నరకడానికి, దుంగలను తరలించడానికి కూలీలను ఎక్కడ నుండి తెస్తారు?

వలస అధికారులు దీనికొక పరిష్కారం కనిపెట్టారు. అటవీ గ్రామాలలో నివసించేవారు అటవీ శాఖకు కూలీలను అందిస్తామని, అడవులను సంరక్షిస్తామని ఒప్పుకుంటే వారికి అడవులలో చిన్న చిన్న భూక్షేత్రాలు ఇవ్వాలని, వాటిని సాగు చేసుకోవడానికి వారికి అనుమతి ఇవ్వాలని వారు నిర్ణయించారు. కాబట్టి చాలా ప్రాంతాలలో అటవీ గ్రామాలను ఏర్పాటు చేయడం ద్వారా నిరంతరం చౌకగా శ్రామికులు లభ్యమయ్యేలా చేశారు.

**స్లీపర్** – రైల్వే లైనులు వేయడంలో వాడే అడ్డ చెక్క పలకలు

2వ ఆధారం

### " ఈ ఆంగ్లేయుల భూమిలో బ్రతకడం ఎంత కష్టమో "

1930లలో వెరియర్ ఎల్విన్ మధ్య భారతదేశంలో ఒక గిరిజన సమూహమైన బైగాలు నివసిస్తున్న ప్రాంతాన్ని సందర్శించాడు. అతను వారి గురించి - వారి ఆచారాలు, పద్ధతులు, కళలు, జానపదాలు మొదలైనవి, తెలుసుకోవాలనుకున్నాడు. బ్రిటీషు పరిపాలనలో బైగాలు పడుతున్న కష్టాలను తెలియజేసే అనేక పాటలను అతను నమోదు చేసాడు.

ఈ ఆంగ్లేయుల భూమిలో బ్రతకడం ఎంత కష్టమో
బ్రతకడం ఎంత కష్టమో
గ్రామంలో భూస్వామి కూర్చున్నాడు
గుమ్మం దగ్గర కొత్వాల్ కూర్చున్నాడు
తోటలో పట్వారీ కూర్చున్నాడు
భూమి(క్షేత్రం)లో ప్రభుత్వం కూర్చొన్నది
ఈ ఆంగ్లేయుల భూమిలో బ్రతకడం ఎంత కష్టమో
పశువుల పన్ను కట్టాలంటే ఆవును అమ్మాలి
అటవీ పన్ను కట్టాలంటే గేదెను అమ్మాలి
భూమి పన్ను కట్టాలంటే ఎద్దును అమ్మాలి
మా ఆహారాన్ని మేము ఎలా పొందాలి.
ఈ ఆంగ్లేయుల భూమిలో

*వెరియర్ ఎల్విన్ , షాంరావ్ హివాలె, రాసిన Songs of Maikalలో p:316.లో పొందుపరచారు.*

www.schools360.in



***Fig. 8*** *– Godara women weaving*

Many tribal groups reacted against the colonial forest laws. They disobeyed the new rules, continued with practices that were declared illegal, and at times rose in open rebellion. Such was the revolt of Songram Sangma in 1906 in Assam, and the forest satyagraha of the 1930s in the Central Provinces.

### The problem with trade

During the nineteenth century, tribal groups found that traders and money-lenders were coming into the forests more often, wanting to buy forest produce, offering cash loans, and asking them to work for wages. It took tribal groups some time to understand the consequences of what was happening.

Let us consider the case of the silk growers. In the eighteenth century, Indian silk was in demand in European markets. The fine quality of Indian silk was highly valued and exports from India increased rapidly. As the market expanded, East India Company officials tried to encourage silk production to meet the growing demand.

Hazaribagh, in present-day Jharkhand, was an area where the Santhals reared cocoons. The traders dealing in silk sent in their agents who gave loans to the tribal people and collected the cocoons. The growers were paid Rs 3 to Rs 4 for a thousand cocoons. These were then exported to Burdwan or Gaya where they were sold at five times the price. The middlemen – so called because they arranged deals between the exporters and silk growers – made huge profits. The silk growers earned very little. Understandably, many tribal groups saw the market and the traders as their main enemies.



***Fig. 9*** *– A Hajang woman weaving a mat*

For women, domestic work was not confined to the home. They carried their babies with them to the fields and the factories.

www.schools360.in



*చిత్రం 8.* నేత నేస్తున్న గొదారా మహిళలు.

వలస అటవీ చట్టాలకు వ్యతిరేకంగా అనేక గిరిజన సమూహాలు ప్రతిస్పందించాయి. వారు కొత్త నియమాలను ఉల్లంఘించి, చట్ట విరుద్ధమని ప్రకటించిన వారి పద్ధతులను కొనసాగించారు. కొన్నిసార్లు బహిరంగ తిరుగుబాటు చేశారు. 1906 లో అస్సాంలో జరిగిన సొంగ్రామ్ సంగ్మా తిరుగుబాటు, 1930లలో మధ్య పరగణాలలో జరిగిన అటవీ సత్యాగ్రహం- అలాంటివే.

## వర్తకంతో సమస్య

పంతొమ్మిదవ శతాబ్దంలో అటవీ ఉత్పత్తులు కొనుగోలు చేయడం కోసం, నగదు రుణాలు అందించడం కోసం, వేతనాలకు పని చేయమని కోరడం కోసం చాలా తరచుగా వ్యాపారులు, వడ్డీ వ్యాపారస్తులు అడవులలోకి వస్తున్నట్లు గిరిజనులు గమనించారు. జరుగుతున్న దాని పర్యవసానాలను అర్థం చేసుకోవడానికి గిరిజనులకు కొంత సమయం పట్టింది.

పట్టును సాగు చేసే వారి స్థితిని ఇప్పుడు పరిగణనలోకి తీసుకుందాం. పద్దెనిమిదవ శతాబ్దంలో భారతీయ పట్టుకు ఐరోపా లోని విపణిలో (మార్కెట్) గిరాకీ ఉండేది. భారతీయ పట్టుకు గల మంచి నాణ్యత వల్ల దానికి విలువ ఎక్కువగా ఉండేది. భారతదేశం నుండి పట్టు ఎగుమతులు గణనీయంగా పెరిగాయి. విపణి (మార్కెట్) విస్తరించడంతో ఈస్ట్ ఇండియా కంపెనీ అధికారులు పెరిగిన గిరాకీ (డిమాండ్)కి తగినట్టుగా పట్టు ఉత్పత్తిని ప్రోత్సహించేందుకు ప్రయత్నించారు.

ప్రస్తుత ఝార్ఖండ్‌లోని హజరీభాగ్ ప్రాంతంలో సంతాలులు పట్టు గూళ్లను పెంచేవారు. పట్టు వ్యాపారులు తమ ప్రతినిధులను గిరిజన ప్రజల వద్దకు పంపి, వీరి ద్వారా గిరిజనులకు రుణాలు అందించేవారు, పట్టుగూళ్ళను సేకరించేవారు. పట్టు గూళ్లను పెంచే వాళ్ళకు ఒక వెయ్యి పట్టు గూళ్లకు 3 నుంచి 4 రూపాయలు వరకు ఇచ్చేవారు. తరువాత వీటిని బర్ద్వాన్ లేదా గయకు ఎగుమతి చేసి ఐదు రెట్లు ఎక్కువ ధరకు అమ్మేవారు. పట్టు ఉత్పత్తిదారులకు, ఎగుమతిదారులకు మధ్య ఒప్పందం కుదుర్చే మధ్యవర్తులు భారీ లాభాలు ఆర్జించేవారు. పట్టు సాగు చేసేవారు చాలా తక్కువగా సంపాదించేవారు. దీనిని అర్థం చేసుకున్న గిరిజనులు విపణి (మార్కెట్)ని, వ్యాపారులను తమ ప్రధాన శత్రువులుగా భావించారు.



*చిత్రం 9* : చాపను అల్లుతున్న ఒక హజాంగ్ మహిళ.

స్త్రీలకు ఇంటి పని అనేది ఇంటికి మాత్రమే పరిమితం కాలేదు. వారు పసిబిడ్డలను కూడా వారితో పాటు వ్యవసాయ క్షేత్రాలకు, కర్మాగారాలకు తీసుకెళ్లేవారు.

www.schools360.in



*Fig. 10 – Coal miners of Bihar, 1948*

In the 1920s about 50 per cent of the miners in the Jharia and Raniganj coal mines of Bihar were tribals. Work deep down in the dark and suffocating mines was not only back-breaking and dangerous, it was often literally killing. In the 1920s over 2,000 workers died every year in the coal mines in India.

www.schools360.in

### The search for work

The plight of the tribals who had to go far away from their homes in search of work was even worse. From the late nineteenth century, tea plantations started coming up and mining became an important industry. Tribals were recruited in large numbers to work the tea plantations of Assam and the coal mines of Jharkhand. They were recruited through contractors who paid them miserably low wages, and prevented them from returning home.

**Activity**

**Find out whether the conditions of work in the mines have changed now. Check how many people die in mines every year, and what are the reasons for their death.**

## A Closer Look

Through the nineteenth and twentieth centuries, tribal groups in different parts of the country rebelled against the changes in laws, the restrictions on their practices, the new taxes they had to pay, and the exploitation by traders and moneylenders. The Kols rebelled in 1831-32, Santhals rose in revolt in 1855, the Bastar Rebellion in central India broke out in 1910 and the Warli Revolt in Maharashtra in 1940. The movement that Birsa led was one such movement.



చిత్రం *10* : బీహార్ బొగ్గు గని కార్మికులు, 1948.

1920లలో బీహార్ లోని ఝరియా, రాణిగంజ్ బొగ్గు గనులలో తవ్వకాలు జరిపేవారిలో సుమారు యాభై శాతం మంది గిరిజనులు కలరు. చీకటిగా ఉన్న, ఊపిరాడని, లోతుగా ఉన్న గనులలో పనిచేయడం అనేది కేవలం ప్రమాదకరమైనది, అసాధ్యమైనది మాత్రమే కాదు, కొన్నిసార్లు ప్రాణాంతకం కూడాను. 1920లలో, భారతదేశంలోని బొగ్గు గనులలో ప్రతి సంవత్సరం రమారమి 2,000 మంది కార్మికులు చనిపోయేవారు.

www.schools360.in

### పనికోసం వెతుకులాట

పనికోసం తమ నివాసాలు వదిలి సుదూర ప్రాంతాలకు వెళ్లే గిరిజనుల దుస్థితి మరీ దారుణంగా ఉండేది. పంతొమ్మిదవ శతాబ్దం మలి భాగం నుండి తేయాకు తోటల సాగు ప్రారంభమైంది. అలాగే గనుల తవ్వకం అనేది ఒక ప్రధాన పరిశ్రమగా మారింది. అస్సాం లోని తేయాకు తోటలలో, ఝార్ఖండ్‌లోని బొగ్గు గనులలో పనిచేయడానికి గిరిజనులను పెద్ద సంఖ్యలో నియమించారు. వారిని నియమించిన కాంట్రాక్టర్లు వారికి తక్కువ వేతనం చెల్లించేవారు. వారిని ఇంటికి తిరిగి వెళ్ళనిచ్చేవారు కాదు.

## నిశిత పరిశీలన

పంతొమ్మిదవ, ఇరవై శతాబ్దాలంతా చట్టాలలో వచ్చిన మార్పులు, వారి పద్ధతులపై విధించిన ఆంక్షలు, వారు చెల్లించాల్సిన కొత్త పన్నులు, వర్తకులు, వడ్డీ వ్యాపారస్తుల దోపిడీకి వ్యతిరేకంగా గిరిజనులు తిరుగుబాటు చేశారు. 1831-32లో కోలులు, 1855లో సంతాలులు, 1910 లో బస్తరులు (బస్తరు తిరుగుబాటు) 1940లో మహారాష్ట్రలో వర్లీలు (వర్లీ తిరుగుబాటు) తిరుగుబాటు చేశారు. బిర్సా నడిపిన ఉద్యమం అలాంటి ఉద్యమాలలో ఒకటి.

**కృత్యం**

ప్రస్తుతం గనులలోని పని పరిస్థితులలో ఏదైనా మార్పు వచ్చిందేమో కనుక్కోండి. ప్రతి సంవత్సరం గనులలో ఎంత మంది ప్రజలు చనిపోతున్నారు. వారి మరణానికి కారణాలు ఏమిటో కనుక్కోండి.

Source 3

> ## 'Blood trickles from my shoulders'
>
> The songs the Mundas sang bemoaned their misery.
>
> Alas! under [the drudgery of] forced labour
> Blood trickles from my shoulders
> Day and night the emissary from the zamindars,
> Annoys and irritates me, day and night I groan
> Alas! This is my condition
> I do not have a home, where shall I get happiness
> Alas!
>
> *K.S. Singh,* Birsa Munda and His Movement, *p.12.*

**Vaishnav** – Worshippers of Vishnu

### Birsa Munda

Birsa was born in the mid-1870s. The son of a poor father, he grew up around the forests of Bohonda, grazing sheep, playing the flute, and dancing in the local *akhara*. Forced by poverty, his father had to move from place to place looking for work. As an adolescent, Birsa heard tales of the Munda uprisings of the past and saw the *sirdars* (leaders) of the community urging the people to revolt. They talked of a golden age when the Mundas had been free of the oppression of *dikus*, and said there would be a time when the ancestral right of the community would be restored. They saw themselves as the descendants of the original settlers of the region, fighting for their land (*mulk ki larai*), reminding people of the need to win back their kingdom.

Birsa went to the local missionary school, and listened to the sermons of missionaries. There too he heard it said that it was possible for the Mundas to attain the Kingdom of Heaven, and regain their lost rights. This would be possible if they became good Christians and gave up their "bad practices". Later Birsa also spent some time in the company of a prominent **Vaishnav** preacher. He wore the sacred thread, and began to value the importance of purity and piety.

Birsa was deeply influenced by many of the ideas he came in touch with in his growing-up years. His movement was aimed at reforming tribal society. He urged the Mundas to give up drinking liquor, clean their village, and stop believing in witchcraft and sorcery. But we must remember that Birsa also turned against missionaries and Hindu landlords. He saw them as outside forces that were ruining the Munda way of life.

In 1895 Birsa urged his followers to recover their glorious past. He talked of a golden age in the past – a *satyug* (the age of truth) – when Mundas lived a good life, constructed embankments, tapped natural springs, planted trees and orchards, practised cultivation to earn their living. They did not kill their brethren and relatives. They lived honestly. Birsa also wanted people to once again work on their land, settle down and cultivate their fields.

What worried British officials most was the political aim of the Birsa movement, for it wanted to drive out missionaries, moneylenders, Hindu landlords, and the government and set up a Munda Raj with Birsa at its head. The movement identified all these forces as the cause of the misery the Mundas were suffering.

www.schools360.in

3వ ఆధారం

**నా భుజాల నుండి రక్తం చిమ్ముతోంది**

ముండాలు పాడిన పాటలు వారి దుస్థితిని విలపించాయి

అయ్యో! వెట్టి చాకిరీ క్రింద నా
భుజాల నుండి రక్తం చిమ్ముతోంది

జమిందారుల దూతలు పగలు-
రాత్రి నన్ను వేధిస్తారు,
విసిగిస్తారు-పగలు రాత్రి నేను
రోదిస్తాను

అయ్యో! ఇదీ నా పరిస్థితి

నాకు ఇల్లు లేదు, సంతోషాన్ని
నేనెక్కడ నుండి పొందేది

అయ్యో!

*కె.ఎస్. సింగ్, బిర్సా ముండా అతని ఉద్యమం, పేజి. 12.*

**వైష్ణవులు** - విష్ణువును ఆరాధించే వారు

## బిర్సా ముండా

1870 మధ్య కాలంలో బిర్సా జన్మించాడు. ఒక పేద తండ్రికి కొడుకుగా అతను బోహెూండా అడవుల చుట్టూ గొర్రెలు మేపుతూ, వేణువు వాయిస్తూ, స్థానిక అఖాడాలలో నృత్యం చేస్తూ పెరిగాడు. పేదరికం కారణంగా అతని తండ్రి పనికోసం ఒక చోటు నుండి మరొక చోటికి వెళ్ళేవాడు. యుక్త వయస్సులో, బిర్సా గతంలో జరిగిన ముండాల తిరుగుబాట్ల గురించి కథలుగా విన్నాడు. ముండా సమూహానికి చెందిన సిర్దార్‌లు (నాయకులు) ప్రజలని తిరుగుబాటు చేయమని కోరడం చూచాడు. దికూల అణచివేతకు ముందు ముండాలు స్వేచ్ఛగా గడిపిన స్వర్ణ యుగం గురించి వారు చర్చించేవారు. వారి తెగ పూర్వీకుల హక్కును పునరుద్ధరించే సమయం వస్తుందని వారు చెప్పేవారు. ఆ ప్రాంతానికి చెందిన మూలవాసులకు తాము వారసులు గాను, వారి భూమి (ముల్క్ కి లడాయ్) కోసం పోరాటం చేస్తున్నట్టు భావించి, వారి రాజ్యాన్ని తిరిగి పొందాల్సిన అవసరం గురించి ప్రజలకు గుర్తు చేసారు.

బిర్సా స్థానిక మిషనరీ పాఠశాలకు వెళ్ళేవాడు. మెషినరీల ప్రబోధాలు వినేవాడు. ముండాలు స్వర్గ రాజ్యాన్ని, కోల్పోయిన హక్కులను తిరిగి పొందుతారని అక్కడ కూడా చెప్పడం అతను విన్నాడు. చెడు పద్ధతులు వదిలి వారు మంచి క్రైస్తవులుగా మారినప్పుడు ఇది సాధ్యపడుతుందని చెప్పేవారు. ఆ తరువాత బిర్సా ఒక ప్రముఖ వైష్ణవ బోధకుడి సహవాసంలో కొంతకాలం గడిపాడు. అతను జంధ్యాన్ని ధరించాడు. స్వచ్ఛత, దైవభక్తికి ఉన్న ప్రాధాన్యతకు విలువనివ్వడం ప్రారంభించాడు.

బిర్సా తాను ఎదుగుతున్న వయసులో తారసపడిన అనేక ఆలోచనల ద్వారా ఎక్కువగా ప్రభావితం అయ్యాడు. గిరిజన సమాజాన్ని సంస్కరించాలనేది అతని ఉద్యమ లక్ష్యంగా ఉండేది. మద్యపానం వదిలేయాలని, గ్రామాన్ని శుభ్రంగా ఉంచాలని, మంత్ర విద్యలు, చేతబడులను నమ్మడం మానేయాలని అతను ముండాలను అభ్యర్థించాడు. కానీ బిర్సా మిషనరీలకు హిందూ భూస్వాములకు కూడా వ్యతిరేకంగా మారాడనే విషయం మనం తప్పక గుర్తుంచుకోవాలి. ముండాల జీవనవిధానాన్ని నాశనం చేస్తున్న బాహ్య శక్తులుగా వారిని అభివర్ణించాడు.

వారి పూర్వ వైభవాన్ని తిరిగి పొందమని1895లో బిర్సా అతని అనుచరులకు పిలుపునిచ్చాడు. అతను గతం లోని ఒక స్వర్ణయుగం గురించి మాట్లాడుతూ-అది సత్యయుగం అని, అందులో ముండాలు మంచి జీవితాన్ని గడిపారని, కర కట్టలు నిర్మించారని, సహజ నీటి బుగ్గలు వాడుకున్నారని, చెట్లు, పండ్ల మొక్కలు నాటారని, జీవనోపాధి కోసం వ్యవసాయం చేసారని తెలిపాడు. వారు తమ సహెూదరులను, బంధువులను చంపలేదు. వారు నిజాయితీగా జీవించారు. బిర్సా కూడా తన ప్రజలు మరొక సారి వారి భూములలో పని చేసుకోవాలని, స్థిరపడాలని, వారి భూములను సాగు చేసుకోవాలని కోరుకున్నాడు.

మిషనరీలను, వడ్డీ వ్యాపారులను, హిందూ భూస్వాములను, ప్రభుత్వాన్ని తరిమి కొట్టాలని, బిర్సా అధిపతిగా ముండా రాజ్యం ఏర్పాటు కావాలనే రాజకీయ లక్ష్యంతో కొనసాగిన బిర్సా ఉద్యమం బ్రిటీషు అధికారులను ఎక్కువగా కలవరపెట్టింది. ఈ కారకాలన్నీ ముండాలు అనుభవిస్తున్న దుస్థితికి కారణంగా ఈ ఉద్యమం గుర్తించింది.



www.schools360.in

The land policies of the British were destroying their traditional land system, Hindu landlords and moneylenders were taking over their land, and missionaries were criticising their traditional culture.

As the movement spread the British officials decided to act. They arrested Birsa in 1895, convicted him on charges of rioting and jailed him for two years.

When Birsa was released in 1897 he began touring the villages to gather support. He used traditional symbols and language to rouse people, urging them to destroy "Ravana" (*dikus* and the Europeans) and establish a kingdom under his leadership. Birsa's followers began targeting the symbols of *diku* and European power. They attacked police stations and churches, and raided the property of moneylenders and zamindars. They raised the white flag as a symbol of Birsa Raj.

In 1900 Birsa died of cholera and the movement faded out. However, the movement was significant in at least two ways. First – it forced the colonial government to introduce laws so that the land of the tribals could not be easily taken over by *dikus*. Second – it showed once again that the tribal people had the capacity to protest against injustice and express their anger against colonial rule. They did this in their own specific way, inventing their own rituals and symbols of struggle.

www.schools360.in

## ELSEWHERE

### *Why do we need cash!*

*There are many reasons why tribal and other social groups often do not wish to produce for the market. This tribal song from Papua New Guinea gives us a glimpse of how the tribals there viewed the market.*

*We say cash,*
*Is unsatisfactory trash;*
*It won't keep off rain*
*And it gives me pain*

*So why should I work my guts*
*From coconut trees*
*For these government mutts;*

*Cash cropping is all very well*
*If you've got something to sell*
*But tell me sir why,*
*If there's nothing to buy;*
*Should I bother?*

*Adapted from a song quoted in Cohn, Clarke and Haswell, eds, The Economy of Subsistence Agriculture, (1970).*

## Let's recall

1. Fill in the blanks:

   (a) The British described the tribal people as ___________.

   (b) The method of sowing seeds in *jhum* cultivation is known as ___________.

   (c) The tribal chiefs got ___________ titles in central India under the British land settlements.

   (d) Tribals went to work in the ___________ of Assam and the ___________ in Bihar.

బ్రిటీషువారి భూవిధానాలు వారి సంప్రదాయ భూవ్యవస్థను నాశనం చేసేవి. హిందూ భూస్వాములు, వడ్డీ వ్యాపారులు వారి భూమిని స్వాధీనం చేసుకునేవారు. మిషనరీలు వారి సంప్రదాయ సంస్కృతిని విమర్శిస్తుండేవి.

ఈ ఉద్యమం వ్యాప్తి చెందటంతో బ్రిటీషు అధికారులు చర్య తీసుకోవాలని నిర్ణయించుకున్నారు. 1895లో బిర్సాను అరెస్ట్ చేసి, అల్లర్లకు పాల్పడ్డాడనే ఆరోపణల మీద దోషిగా నిర్ధారించి, రెండు సంవత్సరాలు జైలులో ఉంచారు.

1897లో బిర్సాను విడుదల చేసినపుడు ప్రజల మద్దతు పొందడం కోసం అతను గ్రామాలు పర్యటించడం ప్రారంభించాడు. అతను సంప్రదాయ చిహ్నాలు, భాషను ఉపయోగించి ప్రజలను ప్రేరేపించి, "రావణుని" (దికూలు మరియు ఐరోపా వారు) అంతం చేయాలని, అతని నాయకత్వంలో రాజ్యాన్ని స్థాపించాలని కోరాడు. దీనితో బిర్సా అనుచరులు దికూల, ఐరోపా వారి అధికారానికి చిహ్నాలుగా ఉన్న వాటిని లక్ష్యం చేసుకున్నారు. వారు రక్షకభట నిలయాల మీద, చర్చిల మీద దాడి చేసారు. వ్యాపారుల, జమిందారుల ఆస్తులను దోచుకున్నారు. బిర్సా రాజ్యానికి చిహ్నంగా వారు తెల్ల జెండాను ఎగురవేశారు.

1900లో బిర్సా కలరా వ్యాధితో మరణించడంతో ఉద్యమం నీరుగారిపోయింది. అయినప్పటికీ ఈ ఉద్యమం రెండు విషయాలలో ప్రాముఖ్యత సంతరించుకుంది. మొదటిది – ఆదివాసీల భూమిని దికూలు సులభంగా స్వాధీనం చేసుకోలేని విధంగా చట్టాలను ప్రవేశపెట్టేలా వలస ప్రభుత్వాన్ని ప్రోద్బలం చేసింది. రెండోది – ఆదివాసీ ప్రజలకు అన్యాయానికి వ్యతిరేకంగా నిరసన చేయగల సమర్థత కలదని, వలస పాలనపై వారు ఆగ్రహాన్ని వ్యక్తం చేయగలరని మరోసారి నిరూపించింది. వారి స్వీయ ఆచారాలు, పోరాట చిహ్నాలు ఆవిష్కరించుకొని వారి సొంత నిర్దిష్ట మార్గాలలో ఇది చేశారు.

## గుర్తు చేసుకుందాం

1. ఖాళీలను పూరించండి.

ఎ) బ్రిటీషు వారు గిరిజన ప్రజలను ___________ అని పిలిచారు.

బి) ఝూమ్ సాగులో విత్తనాలు విత్తే విధానాన్ని ___________ అంటారు.

సి) బ్రిటీషు భూమి శిస్తు విధానాల ప్రకారం మధ్య భారతదేశం లోని గిరిజన నాయకులు ___________ లను పొందారు.

డి) బీహార్ లోని _________ లో, అస్సాం లోని _______ లో పనిచేయడానికి గిరిజనులు వెళ్లారు.

**వేరేచోట**

**నగదు అవసరం మనకెందుకు!**

*గిరిజనులు, ఇతర సామాజిక వర్గాలు తరచుగా, విపణి (మార్కెట్) కోసం ఉత్పత్తి చేయడానికి ఇష్ట పడక పోవడానికి చాలా కారణాలు ఉన్నాయి. గిరిజనులు విపణిని ఎలా చూస్తారనే విషయాన్ని, పాపువ న్యూ గినియాలోని ఒక గిరిజనుల పాట మనకు సంగ్రహ పరుస్తుంది.*

*మేమంటాము నగదుని,*
*అసంతృప్తినిచ్చే చెత్తని,*
*ఇది వర్షించడాన్ని ఆపలేదు*
*అది నన్ను బాధిస్తుంది.*

*కాబట్టి నేనెందుకు నా శ్రమశక్తిని*
*ధారపోయాలి*
*కొబ్బరి చెట్ల మీద*
*ఈ ప్రభుత్వ దుష్టుల కోసం,*

*నగదు పంటలు వేయడం అన్నివేళలా*
*చాలా మంచిదే*
*నీకు అమ్ముకోవడానికి ఏదైనా మిగిలితే*
*కానీ నాకు చెప్పండయ్యా,*
*కొనడానికి ఏమీ లేనప్పుడు,*
*నేనెందుకు దాని గురించి ఆలోచించాలి?*

*కోహన్, క్లార్కే,హాస్వేల్ సంపాదకత్వం వహించిన The Economy of Subsistence Agriculture, 1970, అనే పుస్తకం నుండి ఈ పాట తీసుకోవడం జరిగింది.*

www.schools360.in

## Let's imagine

Imagine you are a *jhum* cultivator living in a forest village in the nineteenth century. You have just been told that the land you were born on no longer belongs to you. In a meeting with British officials you try to explain the kinds of problems you face. What would you say?

2. State whether true or false:
   (a) *Jhum* cultivators plough the land and sow seeds.
   (b) Cocoons were bought from the Santhals and sold by the traders at five times the purchase price.
   (c) Birsa urged his followers to purify themselves, give up drinking liquor and stop believing in witchcraft and sorcery.
   (d) The British wanted to preserve the tribal way of life.

## Let's discuss

3. What problems did shifting cultivators face under British rule?
4. How did the powers of tribal chiefs change under colonial rule?
5. What accounts for the anger of the tribals against the *dikus*?
6. What was Birsa's vision of a golden age? Why do you think such a vision appealed to the people of the region?

## Let's do

7. Find out from your parents, friends or teachers, the names of some heroes of other tribal revolts in the twentieth century. Write their story in your own words.
8. Choose any tribal group living in India today. Find out about their customs and way of life, and how their lives have changed in the last 50 years.

www.schools360.in

## ఊహించుకుందాం

19వ శతాబ్దంలో ఒక అటవీ గ్రామంలో ఉన్న ఒక ఝూమ్ సాగుదారుడిగా మిమ్మల్ని మీరు ఊహించుకోండి. మీరు పుట్టిన భూమి ఇక ఏమాత్రం మీది కాదని మీకు అప్పుడే చెప్పారు. బ్రిటీషు అధికారులతో జరుగుతున్న సమావేశంలో మీ సమస్యలు వివరించడానికి ప్రయత్నం చేస్తున్నారు. అప్పుడు మీరు ఏమి చెబుతారు?

2. ఈ కింది వాక్యాలలో సత్యమేదో, అసత్యమేదో తెలియజేయండి.
   ఎ) ఝూమ్ సాగుదారులు భూమిని దున్ని విత్తనాలు విత్తుతారు.
   బి) పట్టుగూళ్ళను సంతాలుల నుండి కొని, తను కొన్న ధర కంటే ఐదు రెట్లు ఎక్కువగా వ్యాపారస్తులు అమ్మేవారు.
   సి) బిర్సా తన అనుచరులను వారిని వారు శుద్ధి చేసుకొమ్మని, మద్యపానం వదిలిపెట్టమని, మంత్ర విద్యలు, చేతబడులను నమ్మ వద్దని కోరాడు.
   డి) బ్రిటీషు వారు గిరిజనుల జీవనవిధానాన్ని పరిరక్షించాలనుకున్నారు.

## మనం చర్చిద్దాం

3. బ్రిటీషు వారి పరిపాలనలో విస్తాపన సాగుదారులు ఎదుర్కొన్న సమస్యలు ఏమిటి?

4. వలస పాలనలో గిరిజన నాయకుల అధికారాలు ఎలా మార్పు చెందాయి?

5. ఏ కారణాల వలన గిరిజనులకు దికూల మీద కోపం కలిగింది?

6. బిర్సా యొక్క స్వర్ణయుగ వీక్షణ ఎలా ఉండేది? అలాంటి దృక్పథంతో ప్రజలకు విజ్ఞప్తి చేసాడని నీవు ఎందుకు అనుకుంటున్నావు?

## మనం చేద్దాం

7. 20వ శతాబ్దంలో గిరిజన తిరుగుబాట్లు నడిపిన కొంతమంది వీరుల పేర్లను మీ తల్లిదండ్రులు, స్నేహితులు లేదా ఉపాధ్యాయులను అడిగి తెలుసుకోండి. వారి కథను మీ సొంత మాటల్లో రాయండి.

8. ప్రస్తుతం భారతదేశంలో నివసిస్తున్న ఏదైనా ఒక తెగను తీసుకోండి. వారి ఆచారాలు, జీవనవిధానం, గత యాభై సంవత్సరాలలో వారి జీవితాలలో ఎలాంటి మార్పులు వచ్చాయో తెలుసుకోండి.

www.schools360.in

# 5 When People Rebel
## 1857 and After

0864CH05



***Fig. 1** – Sepoys and peasants gather forces for the revolt that spread across the plains of north India in 1857*

www.schools360.in

## Policies and the People

In the previous chapters you looked at the policies of the East India Company and the effect they had on different people. Kings, queens, peasants, landlords, tribals, soldiers were all affected in different ways. You have also seen how people resist policies and actions that harm their interests or go against their sentiments.

### Nawabs lose their power

Since the mid-eighteenth century, nawabs and rajas had seen their power erode. They had gradually lost their authority and honour. Residents had been stationed in many courts, the freedom of the rulers reduced, their armed forces disbanded, and their revenues and territories taken away by stages.

Many ruling families tried to negotiate with the Company to protect their interests. For example, Rani Lakshmibai of Jhansi wanted the Company to recognise her adopted son as the heir to the kingdom after the death of her husband. Nana Saheb, the adopted son of

# 5 1857 ప్రజా తిరుగుబాటు - అనంతర పరిణామాలు

E7X5Q2



*చిత్రం1 – 1857లో భారతదేశ ఉత్తర మైదానాలలో వ్యాపించిన తిరుగుబాటు కోసం సిపాయిలు, రైతులు బలగాలను సమీకరించటం*

www.schools360.in

## ప్రజలు–విధానాలు

మునుపటి అధ్యాయాలలో మీరు ఈస్ట్ ఇండియా కంపెనీ విధానాలు, వివిధ వర్గాల ప్రజలపై వాటి ప్రభావం తెలుసుకున్నారు. రాజులు, రాణులు, రైతులు, భూస్వాములు, గిరిజనులు, సైనికులు మొదలైన వారందరూ అనేక రకాలుగా ప్రభావితమయ్యారు. ప్రజలు తమ ప్రయోజనాలకు హానికరమైన, వారి మనోభావాలకు వ్యతిరేకంగా ఉండే అంశాలను, చర్యలను ఎలా వ్యతిరేకిస్తారో ఇంతకు ముందే మీరు తెలుసుకున్నారు.

**నవాబులు తమ అధికారాన్ని కోల్పోవటం**

పద్దెనిమిదవ శతాబ్దం మధ్యకాలం నుండి నవాబులు, రాజుల ఆధిపత్యం బలహీనపడటం చూశాం. వారు క్రమంగా తమ ఆధిపత్యాన్ని, గౌరవాన్ని కోల్పోయారు. చాలా ఆస్థానాలలో బ్రిటీష్ రాజప్రతినిధులు నియమించబడ్డారు. పాలకుల స్వేచ్ఛ హరించబడింది. వారి సాయుధ దళాలను రద్దుచేశారు. అంతేకాకుండా వారి ఆదాయాలు, భూభాగాలు దశల వారీగా తగ్గించబడ్డాయి.

అనేక రాజ కుటుంబాలు వారి ప్రయోజనాలను రక్షించుకోవడానికి కంపెనీతో సంప్రదింపులు జరపడానికి ప్రయత్నించారు. ఉదాహరణకు ఝాన్సీకి చెందిన రాణి లక్ష్మీబాయి తన భర్త మరణించిన తరువాత తన దత్త పుత్రుడిని తన రాజ్యానికి వారసునిగా గుర్తించాలని కంపెనీని కోరింది.

Peshwa Baji Rao II, pleaded that he be given his father's pension when the latter died. However, the Company, confident of its superiority and military powers, turned down these pleas.

Awadh was one of the last territories to be annexed. In 1801, a subsidiary alliance was imposed on Awadh, and in 1856 it was taken over. Governor-General Dalhousie declared that the territory was being misgoverned and British rule was needed to ensure proper administration.

The Company even began to plan how to bring the Mughal dynasty to an end. The name of the Mughal king was removed from the coins minted by the Company. In 1849, Governor-General Dalhousie announced that after the death of Bahadur Shah Zafar, the family of the king would be shifted out of the Red Fort and given another place in Delhi to reside in. In 1856, Governor-General Canning decided that Bahadur Shah Zafar would be the last Mughal king and after his death none of his descendants would be recognised as kings – they would just be called princes.

### The peasants and the sepoys

In the countryside peasants and zamindars resented the high taxes and the rigid methods of revenue collection. Many failed to pay back their loans to the moneylenders and gradually lost the lands they had tilled for generations.

The Indian sepoys in the employ of the Company also had reasons for discontent. They were unhappy about their pay, allowances and conditions of service. Some of the new rules, moreover, violated their religious sensibilities and beliefs. Did you know that in those days many people in the country believed that if they crossed the sea they would lose their religion and caste? So when in 1824 the sepoys were told to go to Burma by the sea route to fight for the Company, they refused to follow the order, though they agreed to go by the land route. They were severely punished, and since the issue did not die down, in 1856 the Company passed a new law which stated that every new person who took up employment in the Company's army had to agree to serve overseas if required.

Sepoys also reacted to what was happening in the countryside. Many of them were peasants and had families living in the villages. So the anger of the peasants quickly spread among the sepoys.

**Activity**

**Imagine you are a sepoy in the Company army, advising your nephew not to take employment in the army. What reasons would you give?**

www.schools360.in

పీష్వా రెండో బాజీరావు దత్తపుత్రుడైన నానాసాహెబ్ తన తండ్రి మరణానంతరం తన తండ్రికి రావలసిన ఫించనును తనకు ఇవ్వవలసినదిగా అభ్యర్థించాడు. కంపెనీ తన ఆధిక్యత, సైనికశక్తి మీద ఉన్న అపారమైన నమ్మకం కారణంగా వారి అభ్యర్థనను తిరస్కరించింది.

విలీనం చేసుకున్న భూభాగాలలో అవధ్ చివరిది. 1801లో అవధ్‌పై సైన్య సహకార పద్ధతి బలవంతంగా రుద్ది, దానిని 1856లో స్వాధీనం చేసుకున్నారు. ఆయా ప్రాంతాలలో పరిపాలన సక్రమంగా లేదని, సరియైన పరిపాలన జరగాలంటే బ్రిటీష్ పాలన అవసరమని గవర్నర్ జనరల్ డల్హౌసీ ప్రకటించాడు.

మొఘలాయి వంశాన్ని ఎలా అంతం చేయాలా అని కంపెనీ పథకాలు వేయడం ప్రారంభించింది. కంపెనీ ముద్రించే నాణేల పైన మొఘలు రాజు పేరు తొలగించబడింది. బహుదూర్ షా జాఫర్ మరణానంతరం రాజకుటుంబ నివాసాన్ని ఎర్రకోట నుండి ఢిల్లీలోని మరొక ప్రాంతానికి మార్చబడుతుందని గవర్నర్ జనరల్ డల్హౌసీ 1849లో ప్రకటించాడు. బహుదూర్ షా జాఫర్ మొఘల్ రాజులలో చివరివాడని అతని మరణానంతరం అతని వారసులునెవరినీ రాజులుగా గుర్తించటం జరగదనీ, వారిని కేవలం యువరాజులుగా మాత్రమే పిలవటం జరుగుతుందని 1856లో గవర్నర్ జనరల్ కానింగ్ ప్రకటించాడు.

www.schools360.in

## రైతులు–సిపాయిలు

గ్రామీణ ప్రాంత రైతులు, జమిందారులు అధికపన్నులను, కఠినమైన పన్ను వసూలు విధానాలను నిరసించారు. చాలామంది తమ రుణాలను వడ్డీ వ్యాపారస్తులకు తిరిగి చెల్లించలేకపోయారు. దీని ఫలితంగా తరతరాలుగా తాము సాగుచేస్తున్న భూమిని కోల్పోయారు.

కంపెనీ ఉద్యోగస్తులైన భారతీయ సైనికులు సైతం అసంతృప్తిగా ఉండుటకు కారణాలు ఉన్నాయి. వారి వేతనాలు, భత్యాలు, ఉద్యోగ నిబంధనలకు సంబంధించి వారు అసంతృప్తిగా ఉన్నారు. అంతేకాక నూతన పరిపాలనా అంశాలు వారి మతపరమైన సున్నిత అంశాలను, నమ్మకాలను ఉల్లంఘించాయి. చాలామంది ప్రజలు ఆ రోజులలో సముద్రాన్ని దాటితే తమ మతాన్ని, కులాన్ని కోల్పోతామని భావించే వారని మీకు తెలుసా? 1824లో కొంతమంది సైనికులను కంపెనీ తరఫున పోరాడటానికి సముద్రమార్గం ద్వారా బర్మాకు వెళ్ళమని అన్నప్పుడు భూమార్గం ద్వారా వెళ్ళటానికి అంగీకరించారు కానీ సముద్ర మార్గం ద్వారా వెళ్ళుటకు నిరాకరించారు. దీని కారణంగా వీరు కఠినంగా శిక్షించబడ్డారు. కాని, ఆ సమస్య అంతటితో పరిష్కరించబడలేదు. ఎవరైనా కొత్త వ్యక్తి కంపెనీ సైన్యంలో ఉద్యోగం చేయాలంటే అవసరమైనప్పుడు సముద్రమార్గంలో వెళ్ళడానికి అంగీకరించాలని 1856లో కంపెనీ ఒక కొత్త చట్టాన్ని తీసుకువచ్చింది.

గ్రామీణ ప్రాంతాలలో జరుగుతున్న విషయాలపై కూడా సైనికులు ప్రతిస్పందించడం ప్రారంభించారు. వారిలో చాలా మంది గ్రామీణ రైతు కుటుంబాల నేపథ్యం కలిగినవారు. దీని కారణంగా రైతుల ఆగ్రహం సిపాయిలలో కూడా వేగంగా వ్యాపించింది.

### కృత్యం

కంపెనీ సైన్యంలో ఒక సైనికుడుగా మిమ్మల్ని మీరు ఊహించుకోండి. మీ మేనల్లుడికి సైన్యంలో చేరవద్దు అని సలహా ఇవ్వడానికి ఎలాంటి కారణాలు నువ్వు చెప్పగలవు.

## Responses to reforms

The British believed that Indian society had to be reformed. Laws were passed to stop the practice of sati and to encourage the remarriage of widows. English-language education was actively promoted. After 1830, the Company allowed Christian missionaries to function freely in its domain and even own land and property. In 1850, a new law was passed to make conversion to Christianity easier. This law allowed an Indian who had converted to Christianity to inherit the property of his ancestors. Many Indians began to feel that the British were destroying their religion, their social customs and their traditional way of life.

There were of course other Indians who wanted to change existing social practices. You will read about these reformers and reform movements in Chapter 7.



***Fig. 2** – Sepoys exchange news and rumours in the bazaars of north India*

# Through the Eyes of the People

To get a glimpse of what people were thinking those days about British rule, study Sources 1 and 2.

**Source 1**

### The list of eighty-four rules

Given here are excerpts from the book *Majha Pravaas*, written by Vishnubhatt Godse, a Brahman from a village in Maharashtra. He and his uncle had set out to attend a *yajna* being organised in Mathura. Vishnubhatt writes that they met some sepoys on the way who told them that they should not proceed on the journey because a massive upheaval was going to break out in three days. The sepoys said:

> the English were determined to wipe out the religions of the Hindus and the Muslims … they had made a list of eighty-four rules and announced these in a gathering of all big kings and princes in Calcutta. They said that the kings refused to accept these rules and warned the English of dire consequences and massive upheaval if these are implemented … that the kings all returned to their capitals in great anger … all the big people began making plans. A date was fixed for the war of religion and the secret plan had been circulated from the cantonment in Meerut by letters sent to different cantonments.

*Vishnubhatt Godse,* Majha Pravaas, *pp. 23-24.*

www.schools360.in

## సంస్కరణలకు ఎలా స్పందించారు ?

భారతీయ సమాజం సంస్కరించబడాలని బ్రిటీషువారు భావించారు. సతీసహగమనాన్ని నిషేధించడంతోబాటు వితంతు వివాహాలను ప్రోత్సహిస్తూ చట్టాలను చేశారు. ఆంగ్ల భాష భోధనను అధికంగా ప్రోత్సహించారు. 1830 తరువాత క్రైస్తవ మిషనరీలకు భూములను, ఆస్తులను కేటాయించి వాటి కార్యకలాపాలను నిర్వర్తించడానికి అనుమతించారు. క్రైస్తవ మతంలోకి మారడాన్ని సులభతరం చేస్తూ 1850లో ఒక కొత్త చట్టాన్ని కూడా చేశారు. ఈ చట్టం క్రైస్తవ మతంలోకి మారిన భారతీయులకు తమ పూర్వీకుల నుండి వచ్చిన వారసత్వపు ఆస్తిని పొందే వీలు కల్పించింది. తమ మతాన్ని, తమ మత విశ్వాసాలను, ఆచారాలను బ్రిటీష్ వారు నాశనం చేస్తున్నారనే భావన ఎక్కువమంది భారతీయులలో మొదలయ్యింది.

అయితే ఆనాటి సమాజంలో వున్న దురాచారాలను రూపుమాపాలనుకునే భారతీయులు కూడా ఉన్నారు. అలాంటి సంస్కర్తల గురించి, సంస్కరణోద్యమాలను గురించి 7వ అధ్యాయంలో మీరు తెలుసుకుంటారు.



*చిత్రం 2 – ఉత్తర భారతదేశ వీధులలో వార్తలను, పుకార్లను ఒకరికొకరు అడిగి తెలుసుకుంటున్న సిపాయిలు*

## ప్రజల దృష్టిలో బ్రిటీషు పాలన

ఆనాటి బ్రిటీషు పాలన గురించి ప్రజల ఆలోచన ఎలా ఉందో ఈ కింది రెండు ఆధారాల ద్వారా తెలుసుకోవచ్చు.

www.schools360.in

1వ ఆధారం

### ఎనభై నాలుగు నియమాల జాబితా

మహారాష్ట్రలోని ఒక గ్రామానికి చెందిన బ్రాహ్మణుడు విష్ణుభట్ గాడ్సే రాసిన మజాప్రవాస్ లోని కొన్ని అంశాలు ఇక్కడ ఇవ్వబడినాయి. గాడ్సే, అతని మామయ్య మధురలో నిర్వహిస్తున్న ఒక యజ్ఞంలో పాల్గొనడానికి బయలుదేరారు. దారిలో వారిని కలిసిన కొంతమంది సైనికులు ముందుకు వెళ్ళవద్దని, మూడురోజుల్లో ఒక పెద్ద తిరుగుబాటు జరగబోతోందని తమకు చెప్పారని విష్ణుభట్ తన పుస్తకంలో రాశారు.

> హిందూ, ముస్లిం మతాలను రూపుమాపాలనే ఉద్దేశంతో బ్రిటీషువారు ఎనభై నాలుగు నియమాలతో ఒక జాబితాను తయారుచేసి కలకత్తాలో సమావేశమైన రాజులు, యువరాజుల సమావేశంలో ప్రకటించారు. అయితే ఆ రాజులు ఆ నియమాలను పాటించడాన్ని వ్యతిరేకించారు. ఈ నియమాలను అమలుచేస్తే పెద్ద ఎత్తున తిరుగుబాటును ఎదుర్కోవాల్సి వుంటుందని హెచ్చరించి విపరీతమైన ఆగ్రహావేశాలతో తమ రాజ్యాలకు తిరిగి వెళ్ళారని, వారు తిరుగుబాటుకు ప్రణాళికలు తయారుచేస్తున్నారని ఆ సైనికులు చెప్పారు. తమ మతాన్ని రక్షించుకోటానికి చేసే తిరుగుబాటుకి తేదీని కూడా నిర్ణయించారని, మీరట్‌లోని సైనిక శిబిరం నుంచి మిగతా సైనిక శిబిరాలకు కూడా ఆ రహస్య సమాచారాన్ని చేరవేశారని చెప్పారు.

***విష్ణుభట్ గాడ్సే, మజాప్రవాస్ 23-24 పేజీలు***

Source 2

## "There was soon excitement in every regiment"

Another account we have from those days are the memoirs of Subedar Sitaram Pande. Sitaram Pande was recruited in 1812 as a sepoy in the Bengal Native Army. He served the English for 48 years and retired in 1860. He helped the British to suppress the rebellion though his own son was a rebel and was killed by the British in front of his eyes. On retirement he was persuaded by his Commanding Officer, Norgate, to write his memoirs. He completed the writing in 1861 in Awadhi and Norgate translated it into English and had it published under the title *From Sepoy to Subedar*.
Here is an excerpt from what Sitaram Pande wrote:

> It is my humble opinion that this seizing of Oudh filled the minds of the Sepoys with distrust and led them to plot against the Government. Agents of the Nawab of Oudh and also of the King of Delhi were sent all over India to discover the temper of the army. They worked upon the feelings of sepoys, telling them how treacherously the foreigners had behaved towards their king. They invented ten thousand lies and promises to persuade the soldiers to mutiny and turn against their masters, the English, with the object of restoring the Emperor of Delhi to the throne. They maintained that this was wholly within the army's powers if the soldiers would only act together and do as they were advised.



***Fig. 3*** *– Rebel sepoys at Meerut attack officers, enter their homes and set fire to buildings*

**Source 2 contd.**

www.schools360.in

## ప్రతీ సైనిక పటాలంలో చెలరేగిన ఉద్వేగం

మనకి లభించిన మరియొక ఆధారం సుబేదార్ సీతారం పాండే జ్ఞాపకాలు. పాండే 1812లో స్థానిక బెంగాల్ ఆర్మీలో సిపాయిగా నియమించబడ్డాడు. బ్రిటీషువారికి 48 సంవత్సరాలు సేవ చేసి 1860లో పదవీ విరమణ చేసాడు. తన కుమారుడు తిరుగుబాటు ఉద్యమంలో పాల్గొని, తన కళ్ళముందే చంపబడినా, ఆ ఉద్యమాన్ని అణచివేయటంలో బ్రిటిషు వారికే అనుకూలంగా పనిచేసాడు. పదవీ విరమణ తర్వాత తన అనుభవాలను వ్రాయడానికి కమాండింగ్ అధికారి అయిన నార్గేట్ పాండేను ఒప్పించారు. అవధి భాషలో రాసిన ఆ పుస్తక రచన 1861లో పూర్తయింది. దానిని నార్గేట్ ఆంగ్లంలోకి అనువదించారు. సిపాయి నుండి సుబేదార్ వరకు అనే శీర్షికతో ఈ పుస్తకం ప్రచురించబడింది.

సీతారాం పాండే రాసిన ఆ పుస్తకంలోని ఒక భాగం ఇక్కడ ఇవ్వబడింది:

> అవధ్‌ను బ్రిటీషువారు స్వాధీనం చేసుకోవడం వలన సిపాయిలలో అశాంతి నెలకొని ప్రభుత్వానికి వ్యతిరేకంగా కుట్ర చేయడానికి దోహదం చేసిందని నా ప్రగాఢమైన అభిప్రాయం. సైన్యం యొక్క ఆగ్రహాన్ని అంచనా వేయటానికి అవధ్ నవాబు, ఢిల్లీ సుల్తాన్ ప్రతినిధులు భారతదేశం అంతటా పంపబడ్డారు. విదేశీయులు తమ రాజుల పట్ల ఎంత క్రూరంగా ప్రవర్తించారో వివరిస్తూ సైనికుల మనోభావాలను ప్రభావితం చేశారు. తమ రాజులకు అనుకూలంగా మారటానికి, విదేశీయులకు వ్యతిరేకంగా తిరుగుబాటు చేయడానికి పదివేల అసత్యాలను సృష్టించి, వాగ్దానాలతో వాళ్ళని ఒప్పించారు. ఈ తిరుగుబాటు ముఖ్య లక్ష్యం బ్రిటీషువారిని ఎదిరించడం, ఢిల్లీ చక్రవర్తిని తిరిగి సింహాసనం ఎక్కించడం. ఈ తిరుగుబాటు కేవలం సిపాయిలు మాత్రమే చేయగలరని, తమ సూచనలకు అనుగుణంగా సైనికులు అందరూ కలిసికట్టుగా పని చేస్తే ఇది సాధ్యం అవుతుందని సిపాయిలకు చెప్పారు.



***చిత్రం 3*** : మీరట్‌లో అధికారులపై దాడిచేసి, వారి ఇళ్ళలోకి ప్రవేశించి, వారి ఇళ్ళను తగలబెడుతున్న తిరుగుబాటు సిపాయిలు

2వ ఆధారం కొనసాగుతోంది.

www.schools360.in

**Source 2 contd.**

It chanced that about this time the Sarkar sent parties of men from each regiment to different garrisons for instructions in the use of the new rifle. These men performed the new drill for some time until a report got about by some means or the other, that the cartridges used for these new rifles were greased with the fat of cows and pigs. The men from our regiment wrote to others in the regiment telling them about this, and there was soon excitement in every regiment. Some men pointed out that in forty years' service nothing had ever been done by the Sarkar to insult their religion, but as I have already mentioned the sepoys' minds had been inflamed by the seizure of Oudh. Interested parties were quick to point out that the great aim of the English was to turn us all into Christians, and they had therefore introduced the cartridge in order to bring this about, since both Mahommedans and Hindus would be defiled by using it.

The Colonel sahib was of the opinion that the excitement, which even he could not fail to see, would pass off, as it had done before, and he recommended me to go to my home.

*Sitaram Pande,* From Sepoy to Subedar, *pp. 162-63.*

**Activity**

1. What were the important concerns in the minds of the people according to Sitaram and according to Vishnubhatt?
2. What role did they think the rulers were playing? What role did the sepoys seem to play?

## A Mutiny Becomes a Popular Rebellion

Though struggles between rulers and the ruled are not unusual, sometimes such struggles become quite widespread as a popular resistance so that the power of the state breaks down. A very large number of people begin to believe that they have a common enemy and rise up against the enemy at the same time. For such a situation to develop people have to organise, communicate, take initiative and display the confidence to turn the situation around.

Such a situation developed in the northern parts of India in 1857. After a hundred years of conquest and administration, the English East India Company faced a massive rebellion that started in May 1857 and threatened the Company's very presence in India. Sepoys mutinied in several places beginning from Meerut and a large number of people from different sections of society rose up in rebellion. Some regard it as the biggest armed resistance to colonialism in the nineteenth century anywhere in the world.

**Mutiny** – When soldiers as a group disobey their officers in the army

www.schools360.in

ఈ సమయంలోనే ప్రభుత్వం వేర్వేరు దళాలకు చెందిన సిపాయిలకు తుపాకులను వాడడంలో తర్ఫీదు ఇవ్వడానికి వేర్వేరు శిబిరాలకు పంపడం జరిగింది. ఈ తుపాకులలో వాడే తూటాలు ఆవు, పంది కొవ్వుతో తయారుచేయబడ్డాయని వదంతి వ్యాపించే వరకు ఈ శిక్షణ శిబిరాలు బాగానే నడిచాయి. మా శిబిరంలోని కొంతమంది సిపాయిలు వేరే శిబిరాలలోని సిపాయిలకు ఉత్తరాలు రాయటంతో మిగతా శిబిరాలలో ఉద్రిక్త వాతావరణం ఏర్పడింది. కొంతమంది సిపాయిలు తమ నలభై సంవత్సరాల అనుభవంలో ప్రభుత్వం తమ మతాన్ని కించపరుస్తూ ఎప్పుడూ ఇలా ప్రవర్తించలేదని భావించారు. దానికి తోడు నేను ముందర చెప్పినట్లుగా అవధ్‌ను ఆక్రమించుకోవటంతో సిపాయిలలో ఆగ్రహజ్వాలలు రగిలాయి. దీనికోసమే కాచుకొని వున్న కొంతమంది వ్యక్తులు తమందరినీ క్రైస్తవ మతంలోకి మార్చాలనే లక్ష్యంతోనే ఈ తూటాలను ప్రభుత్వం ప్రవేశపెట్టిందని, ఈ తూటాలను వాడితే హిందు, ముస్లిమ్ సిపాయిలు అపవిత్రం అవుతారని నూరిపోశారు.

గతంలో ఎప్పుడూ లేని ఉద్రిక్త వాతావరణం ఏర్పడిందని, గతంలో లాగానే అది సమసిపోతుందని భావించిన మా కల్నల్ సాహెబ్ నన్ను ఇంటికి వెళ్ళమని సూచించాడు.

*సీతారాం పాండే, సిపాయి నుండి సుబేదార్ వరకు అనే పుస్తకం నుంచి ; పేజీలు 162-63*

## కృత్యం

1) సీతారాం, విష్ణుభట్ అభిప్రాయం ప్రకారం ప్రజల మనస్సులలో ఏర్పడిన ముఖ్యమైన ఆందోళనలు ఏమిటి ?
2) ఈ ఆందోళనలలో పాలకుల పాత్ర ఏమిటి? సిపాయిలు ఎలాంటి పాత్ర పోషించినట్లు మీరు భావిస్తున్నారు?

## సిపాయిల ఉద్యమం ఒక ప్రముఖ తిరుగుబాటుగా మారింది

పాలకులు, పాలితుల మధ్య పోరాటాలు సర్వసాధారణమే అయినా, కొన్ని పోరాటాలు ప్రభుత్వాలను కూలదోయగలిగినంత అసాధారణ ప్రతిఘటనలుగా విస్తృతం అవుతాయి. ఎక్కువమంది ప్రజలు తమందరి శత్రువు ఒక్కడేనని భావించి, ఆ శత్రువుకు వ్యతిరేకంగా ఒకేసారి తిరగబడతారు. అలాంటి పరిస్థితి ఏర్పడాలి అంటే ప్రజలు సంఘటితం కావాలి. పరస్పర సంబంధాలు ఏర్పరచుకోవాలి. చొరవతీసుకోవాలి, పరిస్థితిని మార్చటానికి కావలసిన ఆత్మవిశ్వాసాన్ని ప్రదర్శించాలి.

1857లో భారతదేశ ఉత్తర భాగంలో ఇలాంటి సంఘటన జరిగింది. భారతదేశాన్ని ఆక్రమించి వంద సంవత్సరాలు పరిపాలించిన తర్వాత ఈస్ట్ ఇండియా కంపెనీ మే 1857లో ప్రారంభమైన ఒక భారీ తిరుగుబాటును ఎదుర్కోవలసి వచ్చింది. ఇది భారతదేశంలో కంపెనీ ఉనికికే ప్రమాదకరంగా పరిణమించింది. మీరట్‌లో మొదలై వివిధ ప్రాంతాలలో జరిగిన ఈ ఉద్యమం, సమాజంలోని వివిధ వర్గాల నుండి ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొనటంతో ఒక పెద్ద తిరుగుబాటుగా మారింది. వలసవాదానికి వ్యతిరేకంగా 19వ శతాబ్దంలో జరిగిన ఈ సాయుధ తిరుగుబాటును ప్రపంచంలోనే అతి పెద్ద తిరుగుబాటుగా కొంతమంది అభివర్ణించారు.

**తిరుగుబాటు** – సైన్యంలోని సైనికులు వారి అధికారుల ఆజ్ఞలను తిరస్కరించడం

www.schools360.in



***Fig. 4*** *– The battle in the cavalry lines*

On the evening of 3 July 1857, over 3,000 rebels came from Bareilly, crossed the river Jamuna, entered Delhi, and attacked the British cavalry posts. The battle continued all through the night.




***Fig. 5*** *– Postal stamp issued in commemoration of Mangal Pandey*

***Firangis*** – Foreigners The term reflects an attitude of contempt.

## From Meerut to Delhi

On 8 April 1857, a young soldier, Mangal Pandey, was hanged to death for attacking his officers in Barrackpore. Some days later, some sepoys of the regiment at Meerut refused to do the army drill using the new cartridges, which were suspected of being coated with the fat of cows and pigs. Eighty-five sepoys were dismissed from service and sentenced to ten years in jail for disobeying their officers. This happened on 9 May 1857.

The response of the other Indian soldiers in Meerut was quite extraordinary. On 10 May, the soldiers marched to the jail in Meerut and released the imprisoned sepoys. They attacked and killed British officers. They captured guns and ammunition and set fire to the buildings and properties of the British and declared war on the ***firangis***. The soldiers were determined to bring an end to their rule in the country. But who would rule the land instead? The soldiers had an answer to this question – the Mughal emperor Bahadur Shah Zafar.

The sepoys of Meerut rode all night of 10 May to reach Delhi in the early hours next morning. As news of their arrival spread, the regiments stationed in Delhi also rose up in rebellion. Again british officers were killed, arms and ammunition seized, buildings set on fire. Triumphant soldiers gathered around the walls of the Red Fort where the Badshah lived, demanding to meet him. The emperor was not quite willing to challenge the mighty British power but the soldiers persisted. They forced their way into the palace and proclaimed Bahadur Shah Zafar as their leader.

www.schools360.in



*చిత్రం 4 – అశ్విక దళంతో జరిగిన యుద్ధం*

1857 జులై 3 సాయంత్రం, బరేలీ నుంచి వచ్చిన 3000 మంది తిరుగుబాటుదారులు, యమునా నదిని దాటి బ్రిటీష్ అశ్వికదళ కేంద్రంపై దాడిచేసారు. ఈ దాడి తెల్లవారేవరకు కొనసాగింది.




*చిత్రం 5* – మంగళ్ పాండే స్మారకార్థం భారత ప్రభుత్వం విడుదల చేసిన తపాలా స్టాంపు

**ఫిరంగీలు** – విదేశీయులు (బ్రిటీష్ వారు) ఈ పదం బ్రిటీష్ వారి పట్ల ధిక్కార వైఖరిని సూచిస్తుంది.

## మీరట్ నుంచి ఢిల్లీ వరకు

బారక్‌పూర్‌లో తన సైనిక అధికారిపై దాడిచేసినందుకు, మంగళ్‌పాండే అనే ఒక యువ సైనికుడ్ని 8 ఏప్రిల్ 1857న ఉరితీశారు. కొన్ని రోజుల తర్వాత మీరట్ శిబిరంలోని కొంతమంది సైనికులు కొత్తరకం తూటాలను ఉపయోగించి సైనిక కవాతులో పాల్గొనటానికి వ్యతిరేకించారు. ఎందుకంటే ఆ కొత్త తూటాలపై ఆవుకొవ్వు, పందికొవ్వు పూసినట్లు వారు అనుమానించారు. తమ అధికారుల ఆజ్ఞలను వ్యతిరేకించినందుకు 85 మంది సిపాయిలను ఉద్యోగం నుండి తొలగించి 10 సంవత్సరాల జైలు శిక్ష విధించారు. ఈ సంఘటన 9 మే 1857న జరిగింది.

ఈ సంఘటనకు మీరట్‌లోని మిగతా భారతీయ సైనికులు చాలా తీవ్రంగా స్పందించారు. మే 10న భారతీయ సైనికులు మీరట్‌లోని జైలుకు వెళ్ళి జైలుశిక్ష పడిన సైనికులను విడుదల చేసారు. ఈ క్రమంలో వారు బ్రిటీష్ అధికారులపై దాడిచేసి వారిని హతమార్చారు. తుపాకులను, మందుగుండు సామగ్రిని స్వాధీనం చేసుకొని బ్రిటీషు అధికారుల ఇళ్ళు, ఆస్తులను తగలబెట్టి ***ఫిరంగీల*** (విదేశీయులు) పై యుద్ధాన్ని ప్రకటించారు. భారతదేశంలో బ్రిటీషువారి పాలనను అంతం చేయాలని సైనికులు నిశ్చయించుకున్నారు. అయితే బ్రిటీష్ వారికి బదులుగా భారతదేశాన్ని ఎవరు పాలిస్తారు? ఈ ప్రశ్నకు సిపాయిలకు తోచిన సమాధానం మొఘల్ చక్రవర్తి బహదూర్-షా-జాఫర్.

సిపాయిలు మే 10న మీరట్‌లో బయలుదేరి తెల్లవారుఝామున ఢిల్లీ చేరుకోవడానికి రాత్రంతా ప్రయాణించారు. వీరి రాక గురించిన వార్తలు వ్యాపించడంతో, ఢిల్లీలో వున్న సైనిక బెటాలియన్లు కూడా తిరుగుబాటుకు సన్నద్ధమయ్యాయి. ఇక్కడ కూడా బ్రిటీషు ఆఫీసర్లు చంపబడ్డారు. ఆయుధాలు, మందుగుండు సామగ్రిని స్వాధీనం చేసుకొని, భవనాలను తగులబెట్టారు. సైనికులు విజయోత్సాహంతో బాద్‌షాను కలవడానికి ఎర్రకోట చుట్టూ గుమిగూడారు. అయితే చక్రవర్తి శక్తివంతమైన బ్రిటీష్ సామ్రాజ్యానికి ఎదురునిలబడటానికి సుముఖత చూపలేదు. అయితే సైనికుల పట్టువదలక బలవంతంగా రాజభవనంలోనికి ప్రవేశించి బహదూర్-షా-జాఫర్‌ను తమ నాయకుడిగా ప్రకటించారు.

www.schools360.in

The ageing emperor had to accept this demand. He wrote letters to all the chiefs and rulers of the country to come forward and organise a confederacy of Indian states to fight the British. This single step taken by Bahadur Shah had great implications.

The Mughal dynasty had ruled over a very large part of the country. Most smaller rulers and chieftains controlled different territories on behalf of the Mughal ruler. Threatened by the expansion of British rule, many of them felt that if the Mughal emperor could rule again, they too would be able to rule their own territories once more, under Mughal authority.

The British had not expected this to happen. They thought the disturbance caused by the issue of the cartridges would die down. But Bahadur Shah Zafar's decision to bless the rebellion changed the entire situation dramatically. Often when people see an alternative possibility they feel inspired and enthused. It gives them the courage, hope and confidence to act.



***Fig. 6*** *– Bahadur Shah Zafar*



***Fig. 7*** *– Rani Laxmibai*

## The rebellion spreads

After the British were routed from Delhi, there was no uprising for almost a week. It took that much time for news to travel. Then, a spurt of mutinies began.

Regiment after regiment mutinied and took off to join other troops at nodal points like Delhi, Kanpur and Lucknow. After them, the people of the towns and villages also rose up in rebellion and rallied around local leaders, zamindars and chiefs who were prepared to establish their authority and fight the British. Nana Saheb, the adopted son of the late Peshwa Baji Rao who lived near Kanpur, gathered armed forces and expelled the British garrison from the city. He proclaimed himself Peshwa. He declared that he was a governor under Emperor Bahadur Shah Zafar. In Lucknow, Birjis Qadr, the son of the deposed Nawab Wajid Ali Shah, was proclaimed the new Nawab. He too acknowledged the suzerainty of Bahadur Shah Zafar. His mother Begum Hazrat Mahal took an active part in organising the uprising against the British. In Jhansi, Rani Lakshmibai joined the rebel sepoys and

***Fig. 8*** *– As the mutiny spread, British officers were killed in the cantonments*



www.schools360.in

వయస్సుపైబడ్డ బహదూర్ షా ఈ అభ్యర్థనను అంగీకరించాల్సి వచ్చింది. భారతీయ రాష్ట్రాల సమాఖ్యను ఏర్పాటుచేసి, బ్రిటీషువారితో పోరాడదామని భారతదేశంలోని పాలకులకు, ముఖ్యులకు లేఖలు రాసాడు. బహదూర్ షా చేసిన ఈ చిన్న పని తర్వాత గొప్ప చిక్కులను తెచ్చిపెట్టింది.

మొఘల్ రాజవంశం భారతదేశంలోని విశాల భూభాగాన్ని పరిపాలించింది. మొఘల్ పాలకుల తరఫున సామంతులు, అధిపతులు దేశంలోని వివిధ ప్రాంతాలను నియంత్రించారు. అయితే వారు బ్రిటీషు సామ్రాజ్య విస్తరణకు భయపడి మొఘల్ చక్రవర్తి తిరిగి అధికారంలోకి వస్తే చక్రవర్తి నీడలో తాము కూడా తమ భూభాగాలను తిరిగి పరిపాలించవచ్చని భావించారు.

ఇలా జరుగుతుందని బ్రిటీషు వాళ్ళు ఊహించలేదు. తూటాల వల్ల వచ్చిన సమస్య సమసిపోతుందని వారు భావించారు. తిరుగుబాటుదార్లను సమర్థిస్తూ బహదూర్ షా జాఫర్ తీసుకున్న నిర్ణయం ఈ పరిస్థితిని నాటకీయంగా మార్చింది. ప్రజలకు ఎప్పుడైతే ప్రత్యామ్నాయ మార్గాలు లభిస్తాయో వారు దాని నుంచి ప్రేరణ, ఉత్సాహాన్ని పొందుతారు వారికి ఇది ధైర్యాన్ని, ఆశను, విశ్వాసాన్ని కల్పిస్తుంది.



చిత్రం *6* – బహదూర్ షా జాఫర్



చిత్రం *7* – రాణి ఝాన్సీ లక్ష్మీబాయి

## ఉద్యమ విస్తరణ

ఢిల్లీ నుండి బ్రిటీష్ వారిని తరిమికొట్టిన తర్వాత ఒక వారంపాటు ఎలాంటి తిరుగుబాటు జరగలేదు. ఈ వార్త అందిరికీ చేరటానికి దాదాపు ఒక వారం పట్టింది. అప్పుడు చిన్న చిన్న తిరుగుబాట్లు మొదలయ్యాయి.

ఒక బెటాలియన్ తర్వాత మరొక బెటాలియన్ తిరుగుబాటు చేసి చివరకు ఢిల్లీ, కాన్పూర్, లక్నో వంటి ముఖ్య కేంద్రాలలో వున్న బెటాలియన్లతో కలిసాయి. సైనికుల తర్వాత పట్టణ, గ్రామీణ ప్రజలు కూడా తిరుగుబాటులో పాల్గొన్నారు. తమ ఆధిపత్యాన్ని నిలుపుకోవడానికి సిద్ధమైన స్థానిక నాయకులు, జమీందార్లు, ముఖ్యులతో కలిసి పోరాడటానికి సిద్ధమయ్యారు. కాన్పూర్ దగ్గరలో నివశిస్తున్న దివంగత పీష్వా బాజీరావు దత్తపుత్రుడు నానాసాహెబ్ సాయుధ బలగాలను సమీకరించి కాన్పూర్‌లో వున్న బ్రిటీష్ దళాలను అక్కడి నుండి వెళ్ళగొట్టాడు. తనను తాను పీష్వాగా ప్రకటించుకున్నాడు. చక్రవర్తి బహదూర్ షా జాఫర్ అజమాయిషీలో పనిచేసే గవర్నరుగా తనని తాను ప్రకటించుకున్నాడు. లక్నోలో పదవీచ్యుతుడైన నవాబ్ వాజిద్ ఆలీషా కుమారుడు బిర్జిస్ ఖాదిర్ నవాబ్‌గా ప్రకటించుకున్నాడు. ఇతను కూడా బహదూర్ షా జాఫర్ యొక్క ఆధిపత్యాన్ని అంగీకరించాడు. ఇతని తల్లి బేగం హజ్రత్ మహల్ బ్రిటీష్ వారికి వ్యతిరేకంగా చెలరేగిన తిరుగు బాటులో చురుకైన పాత్ర పోషించారు. ఝాన్సీలో రాణీ లక్ష్మీబాయి తిరుగుబాటు సిపాయిలను కూడగట్టుకొని

చిత్రం *8* – తిరుగుబాటు క్రమంగా పెరిగి పటాలంలోని బ్రిటీషు అధికారులను చంపుతున్న దృశ్యం



www.schools360.in

**Activity**

1. Why did the Mughal emperor agree to support the rebels?
2. Write a paragraph on the assessment he may have made before accepting the offer of the sepoys.



***Fig. 9*** *– A portrait of Nana Saheb*



***Fig. 10*** *–*
*A portrait of Vir Kunwar Singh*

fought the British along with Tantia Tope, the general of Nana Saheb. In the Mandla region of Madhya Pradesh, Rani Avantibai Lodhi of Ramgarh raised and led an army of four thousand against the British who had taken over the administration of her state.

The British were greatly outnumbered by the rebel forces. They were defeated in a number of battles. This convinced the people that the rule of the British had collapsed for good and gave them the confidence to take the plunge and join the rebellion. A situation of widespread popular rebellion developed in the region of Awadh in particular. On 6 August 1857, we find a telegram sent by Lieutenant Colonel Tytler to his Commander-in-Chief expressing the fear felt by the British: "Our men are cowed by the numbers opposed to them and the endless fighting. Every village is held against us, the zamindars have risen to oppose us."

Many new leaders came up. For example, Ahmadullah Shah, a maulvi from Faizabad, prophesied that the rule of the British would come to an end soon. He caught the imagination of the people and raised a huge force of supporters. He came to Lucknow to fight the British. In Delhi, a large number of *ghazis* or religious warriors came together to wipe out the white people. Bakht Khan, a soldier from Bareilly, took charge of a large force of fighters who came to Delhi. He became a key military leader of the rebellion. In Bihar, an old zamindar, Kunwar Singh, joined the rebel sepoys and battled with the British for many months. Leaders and fighters from across the land joined the fight.

## The Company Fights Back

Unnerved by the scale of the upheaval, the Company decided



***Fig. 11*** *– British forces attack the rebels who had occupied the Red Fort (on the right) and Salimgarh Fort in Delhi (on the left)*

www.schools360.in

## కృత్యం

1) మొఘల్ చక్రవర్తి తిరుగు బాటుదారులకు ఎందుకు మద్దతు తెలిపాడు?
2) సిపాయిలయొక్క ప్రతిపాదనలను అంగీకరించే ముందు అతని ఆలోచనను ఒక పేరాలో రాయండి.



*చిత్రం 9* – నానాసాహెబ్ యొక్క వర్ణచిత్రం



*చిత్రం 10* – వీర్ కున్వర్ సింగ్ వర్ణచిత్రం

నానాసాహెబ్ జనరల్ అయిన తాంతియా తోపేతో కలిసి బ్రిటీషువారితో పోరాడింది. మధ్యప్రదేశ్‌లోని మాండ్లా ప్రాంతంలోని రామ్‌ఘడ్‌కు చెందిన రాణి అవంతిబాయి లోధి తమ రాజ్యాన్ని స్వాధీనం చేసుకున్న బ్రిటీష్‌వారితో తాను సిద్ధం చేసుకున్న నాలుగువేల సైన్యంతో పోరాడింది.

బ్రిటీషువారి కంటే తిరుగుబాటు సైన్యమే ఎక్కువగా ఉంది. అనేక యుద్ధాలలో బ్రిటీషువారు ఓడిపోయారు. బ్రిటీషువారి పాలన అంతంకావడం మంచికేనని ప్రజలు భావించారు. ఉద్యమంలోకి దూకడానికి తిరుగుబాటుదారులతో కలవడానికి వారికి నమ్మకం కలిగింది. ముఖ్యంగా అవధ్ ప్రాంతంలో ప్రజా తిరుగుబాటు విస్తృతంగా మారింది. 1857 ఆగష్టు 6వ తేదీన లెఫ్టినెంట్ కల్నల్ టైట్లర్ తన కమాండర్ ఇన్ చీఫ్‌కు పంపిన టెలిగ్రామ్ బ్రిటీషువారిలోని భయాన్ని వ్యక్తంచేస్తుంది. "మనకు వ్యతిరేకంగా ఉన్నవారి సంఖ్య, వారి నిరంతర పోరాటాన్ని చూసి మనవారు భయభ్రాంతులవుతున్నారు. ప్రతి గ్రామం మనల్ని వ్యతిరేకిస్తోంది, జమీందార్లు కూడా మనకు వ్యతిరేకంగా తిరగబడ్డారు".

కొత్తగా చాలామంది నాయకులు తిరుగుబాటులోకి వచ్చారు. ఉదాహరణకు ఫైజాబాద్‌కు చెందిన మౌల్వీ అహ్మదుల్లా షా బ్రిటీష్ పాలన త్వరలో అంతం కానున్నదని జోస్యం చెప్పారు. ప్రజల నాడిని తెలుసుకుని భారీ సంఖ్యలో మద్దతుదారులను కూడగట్టాడు. బ్రిటీష్ వారితో పోరాడటానికి లక్నో వచ్చాడు. ఢిల్లీలో భారీ సంఖ్యలో ఘాజీలు లేదా మత యోధులు తెల్లజాతివారిని తుడిచిపెట్టేందుకు ఏకమయ్యారు. బరేలీకి చెందిన భక్త్‌ఖాన్ అనే సైనికుడు ఢిల్లీకి చేరిన సమరయోధులకు నాయకత్వం వహించాడు. అతను తిరుగుబాటులో ఒక కీలక సైనిక నాయకుడిగా ఎదిగాడు. బీహార్‌కి చెందిన మాజీ జమిందారు కున్వర్ సింగ్ తిరుగుబాటు సిపాయిలతో కలిసి బ్రిటీష్‌వారితో చాలా నెలలు పోరాడాడు. దేశం నలుమూలల నుంచి నాయకులు, యోధులు ఈ పోరాటంలో పాలుపంచుకున్నారు.

### తిరుగుబాటు అణచివేత

తిరుగుబాటు స్థాయిని చూసి కలవరపడినా, తన సర్వశక్తులను ఉపయోగించి తిరుగుబాటును అణచివేయాలని కంపెనీ నిర్ణయించుకొంది. ఇంగ్లండ్ నుండి



*చిత్రం 11* – ఎర్రకోటను స్వాధీనం చేసుకున్న తిరుగుబాటుదారులపై దాడి చేస్తున్న బ్రిటీషు సైన్యం. (కుడివైపు), సలీమ్‌ఘడ్ కోట, ఢిల్లీ (ఎడమవైపు)

www.schools360.in



*Fig. 12– The siege train reaches Delhi*

*The British forces initially found it difficult to break through the heavy fortification in Delhi. On 3 September 1857 reinforcements arrived – a 7- mile-long siege train comprising cartloads of canons and ammunition pulled by elephants.*

to repress the revolt with all its might. It brought reinforcements from England, passed new laws so that the rebels could be convicted with ease, and then moved into the storm centres of the revolt. Delhi was recaptured from the rebel forces in September 1857. The last Mughal emperor, Bahadur Shah Zafar was tried in court and sentenced to life imprisonment. He and his wife Begum Zinat Mahal were sent to prison in Rangoon in October 1858. Bahadur Shah Zafar died in the Rangoon jail in November 1862.

The recapture of Delhi, however, did not mean that the rebellion died down after that. People continued to resist and battle the British. The British had to fight for two years to suppress the massive forces of popular rebellion.

Lucknow was taken in March 1858. Rani Lakshmibai was defeated and killed in June 1858. A similar fate awaited Rani Avantibai, who after initial victory in Kheri, chose to embrace death when surrounded by the British on all sides. Tantia Tope escaped to the jungles of central India and continued to fight a guerrilla war with the support of many tribal and peasant leaders. He was captured, tried and killed in April 1859.

Just as victories against the British had earlier encouraged rebellion, the defeat of rebel forces encouraged desertions. The British also tried their best to win back the loyalty of the people. They announced rewards for loyal landholders would be allowed to continue to enjoy traditional rights over their lands. Those who had rebelled were told that if they submitted




***Fig. 13** – Postal stamp Essued in commemoration of Tantia Tope*

**Activity**

**Make a list of places where the uprising took place in May, June and July 1857.**

www.schools360.in



*చిత్రం 12* – *ఢిల్లీకి చేరిన తిరుగుబాటు దారుల సమూహం*

*ఢిల్లీలోని కోటలను ముట్టడించిన తిరుగుబాటుదారులను చెదరగొట్టడం కష్టమని బ్రిటీషువారు భావించారు 1857 సెప్టెంబర్ 3న 7 మైళ్ళ పొడవున్న కవాతులో, బండ్లలో ఫిరంగులను మందు గుండు సామగ్రిని ఏనుగులు లాగుతున్న దృశ్యం.*

బలగాలను తెచ్చుకుంది. తిరుగుబాటుదారులను సులభంగా శిక్షించడానికి కావలసిన కొత్త చట్టాలను చేసింది. బ్రిటీషు సైన్యం తిరుగుబాటుదారుల ప్రధాన స్థావరాలవైపు కదిలింది. 1857 సెప్టెంబర్‌లో ఢిల్లీని తిరుగుబాటుదారుల నుంచి తిరిగి స్వాధీనం చేసుకొంది. చివరి మొఘల్ చక్రవర్తి బహదూర్ షా జాఫర్‌ను కోర్టులో విచారించి జీవిత ఖైదు విధించారు. అక్టోబర్ 1858లో చక్రవర్తి, ఆయన భార్య బేగం జీనత్ మహల్‌ను రంగూన్‌లోని జైలుకు పంపారు. బహదూర్ షా జాఫర్ రంగూన్ జైలులో నవంబర్ 1862లో మరణించాడు.

ఢిల్లీని స్వాధీనం చేసుకున్నారు అంటే ఆ తర్వాత తిరుగుబాటు ముగిసిపోయింది అని కాదు. ప్రజలు బ్రిటీష్‌వారిని ప్రతిఘటించడం, వారితో యుద్ధాలు చేయడం కొనసాగిస్తూనే ఉన్నారు. ఈ ప్రజా తిరుగుబాటులో పాల్గొన్న భారీ దళాలను అణచడానికి బ్రిటీషువారు రెండు సంవత్సరాలు పోరాడవలసి వచ్చింది.

1858 మార్చిలో లక్నోను స్వాధీనం చేసుకున్నారు. రాణి లక్ష్మీబాయిని జూన్ 1858లో ఓడించి చంపివేశారు. రాణి అవంతీబాయికి కూడా ఇలాంటి పరిస్థితే ఎదురైంది. బ్రిటీష్ సేనలు ఖేరిలో విజయం సాధించి ఆమెను చుట్టుముట్టినప్పుడు మరణాన్ని స్వీకరించాలని ఆమె భావించారు. తాంతియా తోపే తప్పించుకొని మధ్యభారతంలోని అడవులలోకి వెళ్ళాడు. అనేకమంది గిరిజన, రైతు నాయకుల మద్ధతుతో గెరిల్లా యుద్ధాన్ని కొనసాగించాడు. అతనిని పట్టుకొని, విచారించి ఏప్రియల్ 1859లో చంపారు.

విజయాలు ఎలాగైతే తిరుగుబాటును ప్రోత్సహించాయో, పరాజయాలు తిరుగుబాటు నుండి వెనుతిరగడానికి కారణమయ్యాయి. బ్రిటీష్‌వారు కూడా ప్రజల నమ్మకాన్ని పొందేందుకు శాయశక్తులా కృషిచేసారు. తమపై విశ్వాసాన్ని ఉంచిన భూస్వాములకు బహుమతులు, వారి భూములపై వారికి వున్న సంప్రదాయ హక్కులను కొనసాగించుకునే వీలు కల్పిస్తామని ప్రకటించారు.




**చిత్రం 13** – తాంతియా తోపే స్మారకార్థం విడుదలచేసిన తపాలా స్టాంపు

**కృత్యం**

1857 మే, జూన్, జూలైలలో తిరుగుబాటు జరిగిన ప్రదేశాల జాబితాను తయారుచేయండి.

www.schools360.in



***Fig. 14*** *– British troops blow up Kashmere Gate to enter Delhi*

to the British, and if they had not killed any white people, they would remain safe and their rights and claims to land would not be denied. Nevertheless, hundreds of sepoys, rebels, nawabs and rajas were tried and hanged.



***Fig. 15*** *– British forces capture the rebels near Kanpur*

Notice the way the artist shows the British soldiers valiantly advancing on the rebel forces.

## Aftermath

The British had regained control of the country by the end of 1859, but they could not carry on ruling the land with the same policies any more.

Given below are the important changes that were introduced by the British.

1. The British Parliament passed a new Act in 1858 and transferred the powers of the East India Company to the British Crown in order to ensure a more responsible management of Indian affairs. A member of the British Cabinet was appointed Secretary of State for India and made responsible for all matters related to the governance of India. He was given a council to advise him, called the India Council. The Governor-General of India was given the title of Viceroy, that is, a personal representative of the Crown. Through these measures the British government accepted direct responsibility for

www.schools360.in



**చిత్రం 14** – బ్రిటీష్ దళాలు ఢిల్లీలోకి ప్రవేశించటానికి కాశ్మీరీ గేటును పేల్చివేస్తున్న దృశ్యం.

తిరుగుబాటుదారులు బ్రిటీష్ వారికి లొంగిపోతే, ఏ తెల్ల జాతీయుడిని చంపియుండకపోతే వారిపై ఎలాంటి చర్యలు తీసుకోబోమని, భూమిపై వారికి వున్న హక్కులు, అధికారాన్ని నిరాకరించమని బ్రిటీషువారు హామీ ఇచ్చారు. అయినప్పటికీ వందలాది సిపాయిలను, తిరుగుబాటుదారులను, నవాబులను, రాజులను విచారించి ఉరితీసారు.



**చిత్రం 15** – కాన్పూర్ సమీపంలో తిరుగుబాటుదార్లను బ్రిటీష్ సైన్యం బందీ చేస్తున్న దృశ్యం.

తిరుగుబాటు దళాల నుంచి బ్రిటీష్ సైనికులు నిర్భయంగా ముందుకు వెళుతున్నట్లు చిత్రకారుడు చిత్రించిన విధానాన్ని గమనించండి.

## తదనంతర పరిణామాలు

బ్రిటీషు వారు 1859 చివరినాటికి భారతదేశంపై నియంత్రణను సాధించగలిగారు. కానీ వారు తమ పాత విధానాలతో భారతదేశ పరిపాలనను కొనసాగించలేకపోయారు.

బ్రిటీషు వారు ప్రవేశపెట్టిన ముఖ్యమైన మార్పులు ఈ క్రింది విధంగా ఉన్నాయి.

1. 1858లో బ్రిటీష్ పార్లమెంట్ ఒక కొత్త చట్టాన్ని చేసింది. భారతదేశ వ్యవహారాలను మరింత సమర్థవంతంగా నిర్వహించడానికి ఈస్ట్ ఇండియా కంపెనీ అధికారాలను ఈ చట్టం బ్రిటీష్ ప్రభుత్వానికి బదిలీచేసింది. బ్రిటీషు మంత్రివర్గంలోని ఒక మంత్రిని భారతదేశ వ్యవహారాల మంత్రిగా ఒక పరిపాలనా శాఖ కేటాయించి అతనిని భారతదేశపు పరిపాలనకు బాధ్యుడిని చేసారు. అతనికి సలహాలు ఇవ్వడానికి ఒక కార్యవర్గాన్ని ఏర్పాటుచేసారు. దానిని ఇండియా కౌన్సిల్ అని పిలిచారు. భారతదేశపు గవర్నర్ జనరల్ ఇక నుండి వైస్రాయి అని పిలువబడతాడు. వైస్రాయి అంటే బ్రిటీషు వారిచే నియమించబడిన ప్రతినిధి. ఈ విధానాల ద్వారా బ్రిటీషు ప్రభుత్వం భారతదేశాన్ని పాలించే ప్రత్యక్ష బాధ్యతను తీసుకొంది.



www.schools360.in

ruling India.

2. All ruling chiefs of the country were assured that their territory would never be annexed in future. They were allowed to pass on their kingdoms to their heirs, including adopted sons. However, they were made to acknowledge the British Queen as their Sovereign Paramount. Thus the Indian rulers were to hold their kingdoms as subordinates of the British Crown.

3. It was decided that the proportion of Indian soldiers in the army would be reduced and the number of European soldiers would be increased. It was also decided that instead of recruiting soldiers from Awadh, Bihar, central India and south India, more soldiers would be recruited from among the Gurkhas, Sikhs and Pathans.

4. The land and property of Muslims was confiscated on a large scale and they were treated with suspicion and hostility. The British believed that they were responsible for the rebellion in a big way.

5. The British decided to respect the customary religious and social practices of the people in India.

6. Policies were made to protect landlords and zamindars and give them security of rights over their lands.

Thus a new phase of history began after 1857.




***Fig. 16*** *– Some important centres of the Revolt in North India*

www.schools360.in

2. స్వదేశీ రాజుల భూభాగం భవిష్యత్తులో ఎప్పటికీ విలీనం చేయమనే హామీని వారికి ఇచ్చారు. వారి రాజ్యాలను వారి వారసులకు (దత్త పుత్రులతో సహా) ఇచ్చుకోవచ్చని అనుమతించారు. అయితే వారు బ్రిటీష్ రాణిని తమ సార్వభౌమాధికారిణిగా అంగీకరించాలి. ఆ విధంగా భారతీయ సంస్థానాలు బ్రిటీష్ ప్రభుత్వ విధేయులుగా ఉండవలసి వచ్చింది.

3. సైన్యంలో భారతీయ సైనికుల నిష్పత్తిని తగ్గించి యూరోపియన్ సైనికుల సంఖ్యను పెంచాలని నిర్ణయించారు. అవధ్, బీహార్, మధ్య భారతదేశం, దక్షిణ భారతదేశం నుంచి సైనికులను నియమించకుండా, గూర్ఖాలు, సిక్కులు, పఠాన్ల నుండి ఎక్కువమందిని నియమించేలా నిర్ణయం తీసుకున్నారు.

4. ముస్లింలకు చెందిన భూములను, ఆస్తులను పెద్ద ఎత్తున జప్తు చేసారు. వారిని అనుమానంతోనూ, శత్రువులుగానూ చూశారు. తిరుగుబాటుకు ప్రధాన కారణం వీరే అని బ్రిటీషు వారు భావించారు.

5. భారతీయ ప్రజల మతపరమైన, సామాజిక ఆచారాలను గౌరవించాలని నిర్ణయించారు.

6. భూస్వాములు, జమీందార్లను సంరక్షించడానికి, వారి భూములపై వారి హక్కులకు భద్రతను కల్పించటానికి విధానాలు రూపొందించబడ్డాయి.

ఈ విధంగా చరిత్రలో 1857 తర్వాత ఒక కొత్త దశ ప్రారంభమైంది.




*చిత్రం 16* – ఉత్తర భారతదేశంలో తిరుగుబాటు జరిగిన కొన్ని ముఖ్య ప్రదేశాలు

www.schools360.in

## The Khurda Uprising – A Case Study

Much before the event of 1857, there had taken place another event of a similar nature at a place called Khurda in 1817. Here, it would be instructive for us to study that event and reflect on how resentment against the colonial policies of the British had been building up since the beginning of the 19th century in different parts of the country.

Khurda, a small kingdom built up in the late 16th century in the south-eastern part of Odisha, was a populous and well-cultivated territory consisting of 105 *garhs*, 60 large and 1109 small villages at the beginning of the 19th century. Its king, Raja Birakishore Dev had to earlier give up the possession of four *parganas*, the superintendence of the Jagannath Temple and the administration of fourteen *garjats* (Princely States) to the Marathas under compulsion. His son and successor, Mukunda Dev II was greatly disturbed with this loss of fortune. Therefore, sensing an opportunity in the Anglo-Maratha conflict, he had entered into negotiations with the British to get back his lost territories and the rights over the Jagannath Temple. But after the occupation of Odisha in 1803, the British showed no inclination to oblige him on either score. Consequently, in alliance with other feudatory chiefs of Odisha and secret support of the Marathas, he tried to assert his rights by force. This led to his deposition and annexation of his territories by the British. As a matter of consolation, he was only given the rights of management of the Jagannath Temple with a grant amounting to a mere one-tenth of the revenue of his former estate and his residence was fixed at Puri. This unfair settlement commenced an era of oppressive foreign rule in Odisha, which paved the way for a serious armed uprising in 1817.

Soon after taking over Khurda, the British followed a policy of resuming service tenures. It bitterly affected the lives of the ex-militia of the state, the *Paiks.* The severity of the measure was compounded on account of an unreasonable increase in the demand of revenue and also the oppressive ways of its collection. Consequently, there was large scale desertion of people from Khurda between 1805 and 1817. Yet, the British went for a series of short-term settlements, each time increasing the demands, not recognising either the productive capacity of the land or the paying capacity of the *ryots.* No leniency was shown even in case of natural calamities, which Odisha was frequently prone to. Rather, lands of defaulters were sold off to scheming revenue officials or speculators from Bengal.

The hereditary Military Commander of the deposed king, Jagabandhu Bidyadhar Mahapatra Bhramarabar Rai or Buxi Jagabandhu as he was popularly known, was one among the dispossessed land-holders. He had in effect become a beggar, and for nearly two years survived on voluntary contributions from the people of Khurda before deciding to fight for their grievances as well as his own. Over the years, what had added to these grievances were (a) the introduction of *sicca* rupee (silver currency) in the region, (b) the insistence on payment of revenue in the new currency, (c) an unprecedented rise in the prices of food-stuff and salt, which had become far-fetched following the introduction of salt monopoly because of which the traditional salt makers of Odisha were deprived of making salt, and (d) the auction of local estates in Calcutta, which brought in absentee landlords from Bengal to Odisha. Besides, the insensitive and corrupt police system also made the situation worse for the armed uprising to take a sinister shape.

The uprising was set off on 29 March 1817 as the *Paiks* attacked the police station and other government establishments at Banpur killing more than a hundred men and took away a large amount of government money. Soon its ripples spread in different directions with Khurda becoming its epicenter. The *zamindars* and *ryots* alike joined the *Paiks* with enthusiasm. Those who did not, were taken to task. A ‘no-rent campaign’ was also started. The British tried to dislodge the *Paiks* from their entrenched position but failed. On 14

www.schools360.in

# ఖుర్దా తిరుగుబాటు - ఒక వివరణాత్మక పరిశీలన

1857 నాటి తిరుగుబాటుకు చాలా ముందు, 1817లో ఒడిషాలోని ఖుర్దా అనే ప్రదేశంలో ఇలాంటి సంఘటన జరిగింది. ఆ సంఘటన తెలుసుకుంటే బ్రిటీషు వారి వలస విధానాలపై ఆగ్రహం ఎలా వ్యక్తమయిందో మనం అధ్యయనం చేయవచ్చు. 19వ శతాబ్దం ప్రారంభంలోనే దేశంలోని వివిధ ప్రాంతాలలో బ్రిటీష్ వారిపై తిరుగుబాటు మొదలయింది.

ఒడిషాకు ఆగ్నేయ భాగంలో 16వ శతాబ్దంలో ఏర్పడిన చిన్న రాజ్యం ఖుర్దా. అది 19వ శతాబ్దపు ప్రారంభం నాటికి 105 కోటలు, 60 పెద్ద గ్రామాలు, 1109 చిన్న గ్రామాలుగా, సారవంతమైన భూములు, జనాభాను కలిగి వుంది. ఆనాటి రాజైన రాజా బీరకిషోర్ దేవ్ నిర్భంధం మీద మరాఠాకు నాలుగు పరగణాలు, జగన్నాథ ఆలయ పర్యవేక్షణ, 14 సామంత రాజ్యాలను అప్పగించాల్సి వచ్చింది. జరిగిన నష్టానికి అతని కుమారుడు, వారసుడైన రెండవ ముకుంద్ దేవ్ కలత చెందాడు. మరాఠాలకు, ఆంగ్లేయులకు మధ్య వివాదాలు వున్నందున, కోల్పోయిన భూభాగాలను, జగన్నాథ ఆలయంపై హక్కులను తిరిగి పొందటానికి అవకాశం ఉందని భావించి, బ్రిటీష్ వారితో చర్చలు జరిపాడు. అయితే 1803లో ఒడిషాను ఆక్రమించిన తర్వాత, అతనికి సహాయం చేయటానికి బ్రిటీషువారు మొగ్గు చూపలేదు. ఆ తరువాత అతను ఒడిషాలోని కొంతమంది సామంతరాజులు, మరాఠాలతో జరిగిన రహస్య ఒప్పందంతో తన హక్కులను తిరిగి పొందటానికి ప్రయత్నించాడు. అయితే ఈ చర్య బ్రిటీషువారు అతనిని తొలగించి అతని భూభాగాలను కలుపుకోవడానికి దారి తీసింది. అయితే ఉపశమనంగా ఇతనికి జగన్నాధ ఆలయ నిర్వహణ హక్కులను ఇచ్చారు. అతని పూర్వపు జమీందారీ ఆదాయంలో 10వ వంతును మంజూరు చేసారు. అతను పూరీలోనే నివాసం ఉండాలని నిర్దేశించారు. న్యాయబద్ధంకాని ఈ పరిష్కారం ఒడిషాలో నిరంకుశ విదేశీపాలనకు నాంది పలికింది. ఈ సంఘటన 1817లో విదేశీపాలనపై సాయుధ తిరుగుబాటుకు దారితీసింది.

ఖుర్దాను స్వాధీనం చేసుకున్న తర్వాత బ్రిటీషువారు ఆ భూభాగాలపై వారి పరిపాలనను ప్రారంభించారు. వారి విధానాలు రాజ్యంలోని పైక్స్ (మాజీ సైన్యం) యొక్క జీవితాల్ని తీవ్రంగా ప్రభావితం చేసింది. ఈ చర్య ఆదాయం కోసం అసంబద్ధమైన పన్ను వసూళ్ళు, వాటిని వసూలు చేసే విధానాలపై తీవ్రమైన ప్రభావాన్ని చూపించింది. దీనివల్ల 1805 మరియు 1817 మధ్య ప్రజలు పెద్ద ఎత్తున ఖుర్దాను విడిచివెళ్ళారు. భూమి సామర్థ్యం, పంట దిగుబడి లేదా రైతుల చెల్లింపు సామర్థ్యాలను తెలుసుకోకుండా బ్రిటీషువారు పన్నులను పెంచుతూనే వున్నారు. ఒడిషా ప్రకృతి విపత్తులకు ఎక్కువగా లోనవుతుంది. ఇలాంటి ప్రకృతి విపత్తులు సంభవించిన సందర్భాలలో కూడా ఎలాంటి కనికరం చూపలేదు. అంతేకాక పన్నులు చెల్లించని వారి భూములను బెంగాల్‌కు చెందిన రెవెన్యూ అధికారులకు, మారకందారులకు (స్పెక్యులేటర్‌లకు) అమ్మేశారు.

భూమిని కోల్పోయిన వారిలో పదవి నుంచి తొలగించబడిన రాజు గారి మిలటరీ కమాండర్ బక్షి జగబంధు అనే పేరుతో ప్రసిద్ధి చెందిన జగబంధు విద్యాధర్ మహాపాత్ర భ్రమరావర్ రాయ్ ఒకరు. బ్రిటీష్ చర్యతో అతను బిచ్చగాడిగా మారి, దాదాపు రెండు సంవత్సరాలు ఖుర్దా ప్రజలు స్వచ్ఛందంగా ఇచ్చిన విరాళాలతో జీవనం సాగించాడు. తర్వాత ప్రజల బాధలు, తన కష్టాలకు వ్యతిరేకంగా బ్రిటీష్ వారితో పోరాడాలని నిశ్చయించుకొన్నాడు. తరువాతి కాలంలో పెరిగిన సమస్యలు 1) ఆ ప్రాంతంలో సిక్కా ద్రవ్యం (వెండి నాణాలు) ప్రవేశపెట్టడం 2) పన్నులను సిక్కా ద్రవ్యంలోనే చెల్లించాలని ఒత్తిడి చేయడం 3) ఉప్పు, ఆహారపదార్థాల ధరలలో విపరీతమైన పెరుగుదల, స్థానికంగా ఉప్పు తయారీదారులను తీసివేయడం, ఉప్పు తయారీని వ్యతిరేకించడం వల్ల, ఉప్పు తయారీలో ఏర్పడిన ఏకస్వామ్యంతో ఉప్పు ధర అసాధారణంగా పెరిగింది. 4) ఒడిషాలోని భూములను కలకత్తాలో వేలంవేయడం. ఈ చర్య ఒడిషాకు సంబంధం లేని బెంగాల్ భూస్వాములను తీసుకువచ్చింది. కనికరంలేని, అవినీతిమయమైన పోలీసుల దుష్ప్రవర్తన పరిస్థితులను మరింత దిగజార్చి తిరుగుబాటుకు దారితీసే దారుణమైన పరిస్థితి ఏర్పడింది.

29 మార్చి 1817న పైక్స్ బాణాపూర్‌లోని పోలీస్‌స్టేషన్, ఇతర ప్రభుత్వ సంస్థలపై దాడిచేసి, వందమందికి పైగా వ్యక్తులను చంపి భారీ మొత్తంలో ప్రభుత్వ ధనాన్ని ఎత్తుకెళ్ళడంతో తిరుగుబాటు ప్రారంభమయ్యింది. ఖుర్దా కేంద్రంగా తిరుగుబాటు కెరటాలు అన్నివైపులా త్వరితగతిన వ్యాపించాయి. రైతులు, జమిందారులు ఉత్సాహంగా పైక్స్‌తో కలిసారు. ఇలా తమతో కలవనివారిపట్ల కఠినంగా వ్యవహరించారు. కౌలు వ్యతిరేక ఉద్యమం ప్రారంభమయ్యింది. పైక్స్‌ను వారి ఆధిపత్య స్థితి నుండి తొలగించడానికి బ్రిటీషు వారు ప్రయత్నించి విఫలం అయ్యారు. 14 ఏప్రిల్

www.schools360.in

April 1817, Buxi Jagabandhu, leading five to ten thousand *Paiks* and men of the Kandh tribe seized Puri and declared the hesitant king, Mukunda Dev II as their ruler. The priests of the Jagannath Temple also extended the *Paiks* their full support.

Seeing the situation going out of hand, the British clamped Martial Law. The King was quickly captured and sent to prison in Cuttack with his son. The Buxi with his close associate, Krushna Chandra Bhramarabar Rai, tried to cut off all communications between Cuttack and Khurda as the uprising spread to the southern and the north-western parts of Odisha. Consequently, the British sent Major-General Martindell to clear off the area from the clutches of the *Paiks* while at the same time announcing rewards for the arrest of Buxi jagabandhu and his associates. In the ensuing operation hundreds of *Paiks* were killed, many fled to deep jungles and some returned home under a scheme of amnesty. Thus by May 1817 the uprising was mostly contained.

However, outside Khurda it was sustained by Buxi Jagabandhu with the help of supporters like the Raja of Kujung and the unflinching loyalty of the *Paiks* until his surrender in May 1825. On their part, the British henceforth adopted a policy of 'leniency, indulgence and forbearance' towards the people of Khurda. The price of salt was reduced and necessary reforms were made in the police and the justice systems. Revenue officials found to be corrupt were dismissed from service and former land-holders were restored to their lands. The son of the king of Khurda, Ram Chandra Dev III was allowed to move to Puri and take charge of the affairs of the Jagannath Temple with a grant of rupees twenty-four thousand.

In sum, it was the first such popular anti-British armed uprising in Odisha, which had far reaching effect on the future of British administration in that part of the country. To merely call it a 'Paik Rebellion' will thus be an understatement.

www.schools360.in

## *ELSEWHERE*

### *For a Heavenly Kingdom of Great Peace*



**Fig. 17** – *Taiping army meeting their leader*

*While the revolt was spreading in India in 1857, a massive popular uprising was raging in the southern parts of China. It had started in 1850 and could be suppressed only by the mid-1860s. Thousands of labouring, poor people were led by Hong Xiuquan to fight for the establishment of the Heavenly Kingdom of Great Peace. This was known as the Taiping Rebellion.*

*Hong Xiuquan was a convert to Christianity and was against the traditional religions practised in China such as Confucianism and Buddhism. The rebels of Taiping wanted to establish a kingdom where a form of Christianity was practised, where no one held any private property, where there was no difference between social classes and between men and women, where consumption of opium, tobacco, alcohol, and activities like gambling, prostitution, slavery, were prohibited.*

*The British and French armed forces operating in China helped the emperor of the Qing dynasty to put down the Taiping Rebellion.*

1817న బక్షి జగబంధు 5 నుండి 10వేల మంది పైక్స్‌లు, ఖాండ్‌జాతి వారితోకలిసి పూరీని వశంచేసుకున్నాడు. సంకోచిస్తున్న పాలకుడు రెండవ ముకుంద్ దేవ్‌ను తమ పాలకునిగా ప్రకటించాడు. జగన్నాథ ఆలయంలోని పూజారులు కూడా పైక్స్‌కు మద్దతు ఇచ్చారు.

పరిస్థితి చేయిదాటిపోతోందని గ్రహించిన బ్రిటీష్‌వారు సైనిక పాలన విధించారు. వెంటనే రాజును బంధించి, రాజును, అతని కుమారుని కటక్‌లోని జైలులో బంధించారు. తిరుగుబాటు ఒడిషాలోని దక్షిణ, వాయువ్య ప్రాంతాలకు వ్యాపించడంతో కటక్, ఖుర్దా మధ్య సమాచార వ్యవస్థను నిలిపివేయడానికి బక్షి, అతని సన్నిహితుడైన కృష్ణచంద్ర భ్రమరావర్ రాయ్ ప్రయత్నించారు. పైక్స్ ఆధీనంలోని ఆ ప్రదేశాన్ని చేజిక్కించుకోడానికి, పరిస్థితిని చక్కదిద్దడానికి మేజర్ జనరల్ మార్టిన్ డెల్‌ను పంపారు. అదే సమయంలో బక్షి, అతని అనుచరులను బంధించిన వారికి బహుమతులు ప్రకటించారు. తదుపరి చర్యలలో వందలకొద్దీ పైక్స్ చంపబడ్డారు. కొంతమంది దట్టమైన అడవులలోకి తప్పించుకున్నారు, కొంతమంది క్షమాభిక్ష తీసుకొని ఇళ్ళకు తిరిగివెళ్ళారు. ఈ విధంగా ఆ తిరుగుబాటు మే 1817 నాటికి అదుపులోకి వచ్చింది.

మే 1825లో తను లొంగిపోయేవరకు బక్షి జగబంధు కుజంగ్ రాజు వంటి అత్యంత విధేయులు, బలవంతులైన పైక్స్ సహాయంతో తిరుగుబాటును కొనసాగించాడు. తమ వైపు నుండి ఖుర్దా ప్రజలపై దయ, సహనంతో మెలిగేటట్లుగా బ్రిటీషువారు శాంతి ఒప్పందాన్ని చేసుకున్నారు. ఉప్పు ధర తగ్గించబడింది. పోలీసు, న్యాయ వ్యవస్థలో అవసరమైన సంస్కరణలు చేసారు. లంచగొండులైన రెవెన్యూ అధికారులను తొలగించి, గతంలోని భూస్వాములకు వారి భూములను తిరిగి అప్పజెప్పారు. ఖుర్దా రాజు యొక్క కుమారుడు మూడవ రామచంద్రదేవ్‌ను పూరీకి వెళ్ళడానికి అంగీకరించి, ఇరవైనాలుగువేల రూపాయల భరణంతో జగన్నాథ ఆలయ పర్యవేక్షణ బాధ్యతలను అప్పజెప్పారు.

మొత్తానికి ఇది ఒడిషాలో మొట్టమొదటిగా బ్రిటీషు వారికి వ్యతిరేకంగా జరిగిన ప్రముఖ సాయుధ తిరుగుబాటు. దేశంలోని ఈ ప్రాంతంలో జరిగిన తిరుగుబాటు తరువాతి కాలంలో ఆ ప్రాంతంలో బ్రిటీష్ పరిపాలనపై ప్రభావాన్ని చూపింది. ఈ తిరుగుబాటును కేవలం పైక్స్ తిరుగుబాటు అనడం చాలా తక్కువచేసి చూపడమే.

www.schools360.in

### వేరేచోట

## శాంతిని కాంక్షించే స్వర్గంలాంటి రాజ్యం కోసం



*చిత్రం 17 – తైపింగ్ సేనలు వారి నాయకుడిని కలుసుకొనుట*

*1857లో భారతదేశంలో తిరుగుబాటు జరుగుతున్న సమయంలో చైనాలోని దక్షిణ ప్రాంతంలో కూడా భారీ ప్రజా తిరుగుబాటు చెలరేగింది. ఈ తిరుగుబాటు 1850 సంవత్సరంలో ప్రారంభమై 1860 మధ్య నాటికి అణచివేయబడింది. హాంగ్ జియుక్వాన్ నాయకత్వంలో వేలాదిమంది కార్మికులు, పేద ప్రజలు శాంతిని కాంక్షించే స్వర్గంలాంటి రాజ్య స్థాపనకోసం ఉద్యమించారు. దీనిని తైపింగ్ తిరుగుబాటు అని పిలుస్తారు.*

*హాంగ్ జియుక్వాన్ క్రైస్తవ మతంలోకి మారి, చైనాలోని సంప్రదాయక మతాలైన బౌద్ధమతం, కన్ఫ్యూషియనిజం లాంటి మతాలను వ్యతిరేకించేవాడు. క్రైస్తవ మతాన్ని ఆచరిస్తూ, స్వంత ఆస్తులు లేకుండా, సామాజిక అసమానతలు లేని, స్త్రీ పురుష భేదాలు లేని, నల్లమందు, పొగాకు, మద్యం, జూదం, వ్యభిచారం, బానిసత్వాన్ని నిషేధించే రాజ్యాన్ని స్థాపించాలని తైపింగ్ తిరుగుబాటుదారులు కోరుకున్నారు.*

*చైనాలో కార్యకలాపాలు నిర్వహిస్తున్న బ్రిటీష్, ఫ్రెంచి సాయుధ దళాలు క్వింగ్ వంశస్థుడైన చక్రవర్తికి ఈ తైపింగ్ తిరుగుబాటును అణచివేసేందుకు సహాయం చేసాయి.*

## Let's imagine

Imagine you are a British officer in Awadh during the rebellion. What would you do to keep your plans of fighting the rebels a top secret.

## Let's recall

1. What was the demand of Rani Lakshmibai of Jhansi that was refused by the British?
2. What did the British do to protect the interests of those who converted to Christianity?
3. What objections did the sepoys have to the new cartridges that they were asked to use?
4. How did the last Mughal emperor live the last years of his life?

## Let's discuss

5. What could be the reasons for the confidence of the British rulers about their position in India before May 1857?
6. What impact did Bahadur Shah Zafar's support to the rebellion have on the people and the ruling families?
7. How did the British succeed in securing the submission of the rebel landowners of Awadh?
8. In what ways did the British change their policies as a result of the rebellion of 1857?



***Fig. 18*** – *Ruins of the Residency in Lucknow*

In June 1857, the rebel forces began the siege of the Residency. A large number of British women, men and children had taken shelter in the buildings there. The rebels surrounded the compound and bombarded the building with shells. Hit by a shell, Henry Lawrence, the Chief Commissioner of Awadh, died in one of the rooms that you see in the picture. Notice how buildings carry the marks of past events.

## Let's do

9. Find out stories and songs remembered by people in your area or your family about San Sattavan ki Ladaai. What memories do people cherish about the great uprising?
10. Find out more about Rani Lakshmibai of Jhansi. In what ways would she have been an unusual woman for her times?

www.schools360.in

### ఊహించుకుందాం

సిపాయిల తిరుగుబాటుకాలంలో నీవు ఆ ప్రాంతంలో నివసించే సాధారణ పౌరుడవు అయ్యుంటే ఎలా స్పందిస్తావు?

## గుర్తు చేసుకుందాం

1. ఝాన్సీ లక్ష్మీబాయి యొక్క ఏ అభ్యర్థనలను బ్రిటీష్ వారు తిరస్కరించారు ?
2. క్రైస్తవ మతాన్ని స్వీకరించిన వారి ప్రయోజనాలను కాపాడడానికి బ్రిటీషు వారు ఏమి చేసారు.
3. కొత్తగా ప్రవేశపెట్టిన తూటాలను వాడటానికి సిపాయిలకు ఉన్న అభ్యంతరాలు ఏమిటి ?
4. చివరి మొఘల్ చక్రవర్తి తన చివరి సంవత్సరాలలో ఎలా జీవించాడు?

## చర్చిద్దాం



*చిత్రం 18*– లక్నోలోని రెసిడెన్సీ భవన శిథిలాలు

జూన్ 1857లో తిరుగుబాటు దళాలు రెసిడెన్సీని ముట్టడించడం ప్రారంభమైంది. అక్కడి భవనాలలో బ్రిటీష్ మహిళలు, పురుషులు, పిల్లలు పెద్ద సంఖ్యలో నివశిస్తున్నారు. తిరుగుబాటు దారులు ఆ భవనాన్ని చుట్టుముట్టి బాంబులతో, తుపాకీ గుండ్లతోను దాడిచేసారు. అవధ్ ప్రధాన కమీషనర్ హెన్రీ లారెన్స్ మనకి కనిపిస్తున్న ఈ భవన గదులలో ఒకదానిలో తుపాకీ గుండుతో చంపబడ్డాడు. గత సంఘటనలకు చిహ్నంగా ఈ భవనాలపై ఏర్పడిన గుర్తులను గమనించండి.

5. మే 1857కి ముందు భారతదేశంలో బ్రిటీష్ పాలకులు ధైర్యంగా వుండటానికి కారణాలు ఏమై వుంటాయి?
6. తిరుగుబాటుకు బహదూర్ షా జాఫర్ మద్దతు తెలపడం వలన ప్రజలపై, రాజకుటుంబాలపై ఎలాంటి ప్రభావం చూపించింది ?
7. అవధ్ ప్రాంతంలో తమని వ్యతిరేకించిన భూస్వాములను తమకు విధేయులుగా మార్చుకోవడంలో బ్రిటీషు వారు ఎలా సఫలీకృతులయ్యారు.
8. 1857 తర్వాత బ్రిటీష్ పాలకులు తమ విధానాలను ఏ విధంగా మార్చుకున్నారు?

## ఇది చేద్దాం

9. 1857 పోరాటాలకు సంబంధించిన పాటలు, కథలు మీ ఇంటిలో వారి నుండి గాని, మీ ప్రాంతంలో నివసించే వారి వద్ద నుండి సేకరించండి. ఈ తిరుగుబాటు జ్ఞాపకాలను ప్రజలు ఎలా ఆదరిస్తున్నారు? ఈ సమాచారాన్ని ఇంటర్‌నెట్ నుండి కూడా సేకరించండి.
10. ఝాన్సీ లక్ష్మీబాయి గురించి మరింత సమాచారాన్ని సేకరించండి. తన కాలంలో ఆమె అసాధారణ స్త్రీగా ఎలా పరిగణింపబడిందో తెలుసుకోండి.

www.schools360.in

# 6 Weavers, Iron Smelters and Factory Owners

0864CH06



*Fig. 1 – Trading ships on the port of Surat in the seventeenth century*
Surat in Gujarat on the west coast of India was one of the most important ports of the Indian Ocean trade. Dutch and English trading ships began using the port from the early seventeenth century. Its importance declined in the eighteenth century.

www.schools360.in

This chapter tells the story of the crafts and industries of India during British rule by focusing on two industries, namely, textiles and iron and steel. Both these industries were crucial for the industrial revolution in the modern world. Mechanised production of cotton textiles made Britain the foremost industrial nation in the nineteenth century. And when its iron and steel industry started growing from the 1850s, Britain came to be known as the "workshop of the world".

The industrialisation of Britain had a close connection with the conquest and colonisation of India. You have seen (Chapter 2) how the English East India Company's interest in trade led to occupation of territory, and how the pattern of trade changed over the decades. In the late eighteenth century the Company was buying goods in India and exporting them to England and Europe, making profit through this sale. With the growth of industrial production, British industrialists began to see India as a vast market for their industrial products, and over time manufactured goods from Britain began flooding India. How did this affect Indian crafts and industries? This is the question we will explore in this chapter.

# 6 చేనేత కార్మికులు, ఇనుము శుద్ధి చేయువారు, కర్మాగార యజమానులు

0864CH06



***చిత్రం 1–*** *పదిహేడవ శతాబ్దంలో సూరత్ ఓడరేవులోని వాణిజ్య నౌకలు*
హిందూ మహా సముద్ర వాణిజ్యానికి భారతదేశ పశ్చిమ తీరంలో గల గుజరాత్‌లోని సూరత్– అత్యంత ముఖ్యమైన ఓడరేవులలో ఒకటి. పదిహేడవ శతాబ్దం ప్రారంభం నుండి డచ్ వారి, ఇంగ్లీషు వారి వాణిజ్య నౌకలు ఈ ఓడరేవును వినియోగించుకునేవి. అయితే పద్దెనిమిదవ శతాబ్దంలో దీని ప్రాముఖ్యత తగ్గింది.

www.schools360.in

ఈ అధ్యాయం వస్త్రాలు, ఇనుము–ఉక్కు అనే రెండు పరిశ్రమలపై దృష్టిసారిస్తూ, బ్రిటీష్ పాలనలో భారతదేశంలోని కళలు, పరిశ్రమల గురించి చెబుతుంది. ఆధునిక ప్రపంచంలో పారిశ్రామిక విప్లవానికి ఈ రెండు పరిశ్రమలు కీలకమైనవి. యంత్రాల ద్వారా నూలు వస్త్రాల ఉత్పత్తి పంతొమ్మిదవ శతాబ్దంలో బ్రిటన్‌ను పారిశ్రామికంగా అగ్రస్థానంలో ఉంచింది. 1850 నుండి ఇనుము–ఉక్కు పరిశ్రమ అభివృద్ధి చెందడం ప్రారంభమైనప్పుడు, బ్రిటన్ "ప్రపంచ కర్మాగారం"గా ప్రఖ్యాతిగాంచింది.

బ్రిటన్ పారిశ్రామికీకరణకు, భారతదేశాన్ని ఆక్రమించి, వలస రాజ్యంగా చేసుకోవడానికి దగ్గరి సంబంధం ఉంది. వాణిజ్యంపై ఇంగ్లీష్ ఈస్టిండియా కంపెనీకి గల ఆసక్తిని, భూభాగాన్ని ఆక్రమించడానికి దారితీసిన విధానాన్ని, దశాబ్దాలుగా వాణిజ్య పద్ధతులలో మార్పును మీరు (అధ్యాయం 2లో) చూశారు. పద్దెనిమిదవ శతాబ్దపు చివరిలో కంపెనీ భారతదేశంలోని వస్తువులను కొనుగోలు చేసి, వాటిని ఇంగ్లాండ్, యూరోప్ లకు ఎగుమతి చేసేది. ఈ అమ్మకం ద్వారా లాభాలను గడించేది. పారిశ్రామిక ఉత్పత్తి పెరగడంతో, బ్రిటీష్ పారిశ్రామికవేత్తలకు తమ పారిశ్రామిక ఉత్పత్తుల విక్రయానికి భారతదేశం ఒక విస్తారమైన వాణిజ్య కేంద్రంగా కనిపించింది. కాలక్రమేణా బ్రిటన్‌లో తయారైన వస్తువులు భారతదేశాన్ని ముంచెత్తడం ప్రారంభించాయి. ఇది భారతదేశంలోని హస్త కళలను, పరిశ్రమలను ఎలా ప్రభావితం చేసింది అనేది మనం ఈ అధ్యాయంలో తెలుసుకోబోతున్నాం.

## Indian Textiles and the World Market

Let us first look at textile production.



***Fig. 2*** – Patola *weave, mid-nineteenth century*

*Patola* was woven in Surat, Ahmedabad and Patan. Highly valued in Indonesia, it became part of the local weaving tradition there.

Around 1750, before the British conquered Bengal, India was by far the world's largest producer of cotton textiles. Indian textiles had long been renowned both for their fine quality and exquisite craftsmanship. They were extensively traded in Southeast Asia (Java, Sumatra and Penang) and West and Central Asia. From the sixteenth century European trading companies began buying Indian textiles for sale in Europe. Memories of this flourishing trade and the craftsmanship of Indian weavers is preserved in many words still current in English and other languages. It is interesting to trace the origin of such words, and see what they tell us.

### Words tell us histories

European traders first encountered fine cotton cloth from India carried by Arab merchants in Mosul in present-day Iraq. So they began referring to all finely woven textiles as "muslin" – a word that acquired wide currency. When the Portuguese first came to India in search of spices they landed in Calicut on the Kerala coast in south-west India. The cotton textiles which they took back to Europe, along with the spices, came to be called "calico" (derived from Calicut), and subsequently calico became the general name for all cotton textiles.

There are many other words which point to the popularity of Indian textiles in Western markets. In Fig. 3 you can see a page of an order book that the English East India Company sent to its representatives in Calcutta in 1730.

The order that year was for 5,89,000 pieces of cloth. Browsing through the order book you would have seen a list of 98 varieties of cotton and silk cloths. These were known by their common name in the European trade as piece goods – usually woven cloth pieces that were 20 yards long and 1 yard wide.

www.schools360.in

## భారతీయ వస్త్రాలు- ప్రపంచ విపణి

ముందుగా వస్త్ర ఉత్పత్తిని చూద్దాం.



*చిత్రం 2* – పంతొమ్మిదవ శతాబ్దం మధ్యలో పటోలా పద్ధతిలో నేత విధానం.

పటోలా – సూరత్, అహ్మదాబాద్, పాటాన్‌లలో నేస్తారు. దీనికి ఇండోనేషియాలో చాల విలువ ఉండేది. అది అక్కడ స్థానిక నేత సంప్రదాయంలో ఒకటిగా అయిపోయింది.

1750 ప్రాంతంలో బ్రిటీష్‌వారు బెంగాల్‌ను ఆక్రమించడానికి ముందు నూలు వస్త్రాల ఉత్పత్తిలో భారతదేశం ప్రపంచంలోనే అగ్రగామిగా ఉండేది. భారతీయ వస్త్రాలు వాటి నాణ్యత, చక్కటి హస్తకళా నైపుణ్యానికి చాలాకాలంగా ప్రసిద్ధిచెందాయి. ఆగ్నేయ ఆసియా (జావా, సుమత్ర, పనాంగ్), పశ్చిమ, మధ్య ఆసియాలతోనూ విస్తృతంగా వర్తకం జరిగేది. పదహారవ శతాబ్దం నుండి యూరోపియన్ వర్తక సంస్థలు భారతీయ వస్త్రాలను కొనుగోలు చేసి యూరోప్‌లో విక్రయించడం ప్రారంభించాయి. ఈ విస్తరిస్తున్న వాణిజ్యం, భారతీయ నేత కార్మికుల నైపుణ్యపు జ్ఞాపకాలు ఇప్పటికీ ఆంగ్లంలోను, ఇతర భాషలలోను వ్యక్తమవుతున్నాయి. అటువంటి పదాల మూలాన్ని కనుగొనడం ఆసక్తికరంగా ఉంటుంది. అవి ఏమి చెబుతాయో చూద్దాం.

### చరిత్రలను తెలియజేసే పదాలు

మొదటగా యూరోపియన్ వ్యాపారులు, మోసుల్(ప్రస్తుత ఇరాక్)లోని అరబ్ వర్తకులు భారతదేశం నుండి తెచ్చిన నాణ్యమైన నూలు వస్త్రముల గురించి తెలుసుకున్నారు. కాబట్టి వారు నేసిన అన్ని చక్కని వస్త్రాలను “మస్లిన్”గా సూచించడం ప్రారంభించారు – ఈ పదం విస్తృతంగా ఆమోదించబడినది. పోర్చుగీసువారు సుగంధద్రవ్యాల కోసం మొదట భారతదేశానికి వచ్చినపుడు, వారు నైరుతి భారతదేశంలోని కేరళ తీరంలోని, కాలికట్ లో అడుగుపెట్టారు. వారు సుగంధద్రవ్యాలతో పాటు యూరప్‌కు తీసుకెళ్లిన నూలు వస్త్రాలను “కాలికో” (కాలికట్ నుండి ఉద్భవించింది) అని పిలిచారు. తదనంతరం కాలికో అన్న పదం అన్ని వస్త్రాలకు సాధారణ పేరుగా మారింది.

పాశ్చాత్య మార్కెట్లలో భారతీయ వస్త్రాల ప్రజాదరణను సూచించే ఇతర పదాలు చాలా ఉన్నాయి. 1730లో ఇంగ్లీష్ ఈస్టిండియా కంపెనీ కలకత్తాలోని తమ ప్రతినిధులకు పంపిన ఆర్డర్ పుస్తకంలోని పేజీని చిత్రం. 3లో చూడవచ్చు.

ఆ సంవత్సరం 5,89,000 వస్త్రాలకు ఆర్డర్ వచ్చింది. ఆర్డర్ పుస్తకాన్ని పరిశీలించినట్లయితే మీరు 98 రకాల నూలు, పట్టు వస్త్రాల జాబితాను చూడవచ్చు. వీటిని సాధారణంగా యూరోపియన్ వాణిజ్యంలో ముక్కల వస్త్రాలు అన్న పేరుతో పిలుస్తారు–సాధారణంగా ఇవి 20 గజాల పొడవు, 1 గజం వెడల్పు ఉండేలా నేసిన వస్త్రాలు.



List of Goods to be Provided in the Bay of Bengall for the Ships going out in the Year 1730.

| | | Pieces | £ | Tons |
|---|---|---|---|---|
| Addaties | of low Prices, Six thousand Pieces | 6000 | 2200 | 8 4/7 |
| Ditto | Fine, with Gold Heads, Three thousand | 3000 | 1500 | 4 2/7 |
| Alliballies | low Prices, Five hundred | 500 | 650 | 1 1/4 |
| Baftaes | of low Prices, Eighteen Yards long, Six thousand | 6000 | 1875 | 13 1/2 |
| Ditto | very fine with Gold heads, Fifteen hundred | 1500 | 625 | 3 3/4 |
| Ditto Jugdea | of Twelve Yards long such as receiv'd by the Heathcote, Ten thousand | 10000 | 3625 | 18 3/4 |
| Bandanoes | or Taffa de Foolas, as by the Eyles, Six thousand | 6000 | 3072 | 7 1/2 |
| Carridarries | very good, such as the Fine Bale by the Heathcote, or else none) One thousand | 1000 | 483 | 1 2/5 |
| Carridarrie | Sannoes, One thousand | 1000 | 470 | 1 2/5 |
| Chillaes | of the same goodness as the finest that came by the Heathcote, Three thousand | 3000 | 750 | 5 |
| Chowtars | of the low Price Sort, as by the Heathcote, Four thousand | 4000 | 1060 | 6 2/3 |
| Coopees | Two thousand | 2000 | 880 | 3 1/3 |
| Chints Patna | as directed last Year, Thirty thousand, and that Twenty thousand of them be glazed, and the following Chints in proportion | 30000 | 12000 | 73 3/4 |
| Ditto Cossimbuzar | Ten thousand | 10000 | 812 | 14 |
| Ditto Calcutta | as Order'd last Year, Six thousand | 6000 | 1254 | 6 |
| Cuttannees | Atlass Plain, well Cover'd, and good variety of Stripes and Colours, One thousand | 1000 | 700 | 1 1/4 |
| Ditto | Strip'd and Flower'd, also well Cover'd, Five hundred | 500 | 500 | 7/8 |
| Cossaes | Fine, Yard and half broad, with Gold heads, at least as good as those by the Heathcote, Four thousand | 4000 | 7000 | 10 |
| Ditto | of an inferiour Sort, better than the Heathcote, Six thousand | 6000 | 6000 | 15 |
| Ditto | Fine, Yard and three eighths broad with Gold head, better than the Heathcote, Two thousand | 2000 | 4000 | 5 |
| Ditto | of an inferiour Sort, Two thousand | 2000 | 1750 | 5 |
| Ditto Orua | Yard and eighth to Yard and three sixteenths broad, Fifteen thousand | 15000 | 12750 | 37 1/2 |
| Ditto | Yard broad, of the lowest Prices, Eight thousand | 8000 | 4440 | 20 |
| Ditto Chartpoore | Yard broad, as by the Heathcote, Two thous.d | 2000 | 4000 | 5 |
| Ditto | of the same Fabrick of a lower Sort, Two thousand | 2000 | 2500 | 5 |

Cossaes Sorry

***Fig. 3*** *– A page from an order book of the East India Company, 1730*

Notice how each item in the order book was carefully priced in London. These orders had to be placed two years in advance because this was the time required to send orders to India, get the specific cloths woven and shipped to Britain. Once the cloth pieces arrived in London they were put up for auction and sold.

www.schools360.in

Now look at the names of the different varieties of cloth in the book. Amongst the pieces ordered in bulk were printed cotton cloths called chintz, *cossaes* (or *khassa)* and *bandanna.* Do you know where the English term chintz comes from? It is derived from the Hindi word *chhint*, a cloth with small and colourful flowery designs. From the 1680s there started a craze for printed Indian cotton textiles in England and Europe mainly for their exquisite floral designs, fine texture and relative cheapness. Rich people of England including the Queen herself wore clothes of Indian fabric.

Similarly, the word *bandanna* now refers to any brightly coloured and printed scarf for the neck or head. Originally, the term derived from the word



***Fig. 4*** – Jamdani *weave, early twentieth century*

*Jamdani* is a fine muslin on which decorative motifs are woven on the loom, typically in grey and white. Often a mixture of cotton and gold thread was used, as in the cloth in this picture. The most important centres of *jamdani* weaving were Dacca in Bengal and Lucknow in the United Provinces.



List of Goods to be Provided in the Bay of Bengall for the Ships going out in the Year 1730.

| | | Pieces | £ | Tons |
|---|---|---|---|---|
| Addaties | of low Prices, Six thousand Pieces | 6000 | 2200 | 8 4/7 |
| Ditto | Fine, with Gold Heads, Three thousand | 3000 | 1500 | 4 2/7 |
| Alliballies | low Prices, Five hundred | 500 | 650 | 1 1/4 |
| Baftaes | of low Prices, Eighteen Yards long, Six thousand | 6000 | 1875 | 13 1/2 |
| Ditto | very fine with Gold heads, Fifteen hundred | 1500 | 625 | 3 3/4 |
| Ditto Jugdea | of Twelve Yards long such as receiv'd by the Heathcote, Ten thousand | 10000 | 3625 | 18 3/4 |
| Bandanoes | or Taffa de Foolas, as by the Lyles, Six thousand | 6000 | 3072 | 7 1/2 |
| Carridarries | very good, such as the Fine Bale by the Heathcote, (or else none) One thousand | 1000 | 483 | 1 2/3 |
| Carridarries | Sannoes, One thousand | 1000 | 470 | 1 2/3 |
| Chillaes | of the same goodness as the finest that came by the Heathcote, Three thousand | 3000 | 750 | 5 |
| Chowtars | of the low Price Sort, as by the Heathcote, Four thousand | 4000 | 1060 | 6 2/3 |
| Coopees | Two thousand | 2000 | 880 | 3 1/3 |
| Chints Patna | as directed last Year, Thirty thousand, and that Twenty thousand of them be glazed, and the following Chints in proportion | 30000 | 12000 | 73 3/4 |
| Ditto Cossimbuzar | Ten thousand | 10000 | 812 | 14 |
| Ditto Calcutta | as Order'd last Year, Six thousand | 6000 | 1254 | 6 |
| Cuttannees | Atlass Plain, well Cover'd, and good variety of Stripes and Colours, One thousand | 1000 | 700 | 1 1/4 |
| Ditto | Strip'd and Flower'd, also well Cover'd, Five hundred | 500 | 500 | 5/8 |
| Cossaes | Fine, Yard and half broad, with Gold heads, at least as good as those by the Heathcote, Four thousand | 4000 | 7000 | 10 |
| Ditto | of an inferiour Sort, better than the Heathcote, Six thousand | 6000 | 6000 | 15 |
| Ditto | Fine, Yard and three eighths broad with Gold head, better than the Heathcote, Two thousand | 2000 | 4000 | 5 |
| Ditto | of an inferiour Sort, Two thousand | 2000 | 1750 | 5 |
| Ditto Orua | Yard and eighth to yard and three sixteenths broad, Fifteen thousand | 15000 | 12750 | 37 1/2 |
| Ditto | Yard broad, of the lowest Prices, Eight thousand | 8000 | 4440 | 20 |
| Ditto Chartpoore | Yard broad as by the Heathcote, Two thous. | 2000 | 4000 | 5 |
| Ditto | of the same Fabrick of a lower Sort, Two thousand | 2000 | 2500 | 5 |

Cossaes Sorry

*చిత్రం 3* – *1730లోని ఈస్టిండియా కంపెనీ ఆర్డర్ పుస్తకం నుండి ఒక పేజీ.*

లండన్ లో ఆర్డర్ పుస్తకంలోని ప్రతి వస్తువుకు ధర ఏవిధంగా నిర్ణయించబడిందో గమనించండి. బ్రిటన్ రెండు సంవత్సరాల ముందుగానే ఆర్డర్లను ఉంచాలి. ఎందుకంటే భారతదేశానికి ఆర్డర్లను పంపడానికి, నిర్దిష్ట వస్త్రాలను నేయడానికి, బ్రిటన్‌కు రవాణా చేయడానికి ఆ సమయం అవసరం. వస్త్రాలు లండన్‌కు చేరిన తర్వాత అవి వేలంవేసి విక్రయించేవారు.

ఇప్పుడు పుస్తకంలోని వివిధ రకాల వస్త్రాల పేర్లను చూడండి. అధిక మొత్తంలో ఆర్డర్ చేసి, ముద్రించబడ్డ నూలు వస్త్రాలను చింట్జ్, కాస్సేస్ (ఖస్సా), బాంధన్నా అని పిలుస్తారు. చింట్జ్ అనే ఆంగ్ల పదం ఎక్కడ నుండి వచ్చిందో మీకు తెలుసా? ఇది హిందీ పదం చింట్ నుండి ఉద్భవించింది. చింట్ అనగా రంగురంగుల చిన్న పూల డిజైన్ల వస్త్రం. 1680ల నుండి భారతదేశంలో ముద్రించిన నూలు వస్త్రాలకు ఇంగ్లాండ్, యూరోప్‌లలో గిరాకీ పెరగడానికి, ముఖ్యంగా వాటి అందమైన పూల డిజైన్లు, చక్కటి ఆకృతి, సాపేక్ష చౌక ధరలే కారణం. ఇంగ్లాండ్‌లో మహారాణితో సహా ధనవంతులు అందరూ భారతీయ వస్త్రాలను, దుస్తులను ధరించేవారు.

అదేవిధంగా బాంధన్నా అనే పదం మెడ లేదా తలకు ధరించే ముదురురంగు కండువాను సూచిస్తుంది. వాస్తవానికి, ఈ పదం



*చిత్రం 4* – *ఇరవయ్యవ శతాబ్దం ప్రారంభంలో నేయబడిన జమ్దానీ నేత*

జమ్దానీ అనేది ఒక అలంకార మూలాంశాల మగ్గంపై నేయబడిన ఒక చక్కటి మస్లిన్. సాధారణంగా ఇవి బూడిద రంగు, తెలుపు రంగులలో ఉంటాయి. ఈ చిత్రంలోని వస్త్రం వలె దీనికి తరచుగా నూలు, బంగారు దారాల మిశ్రమం ఉపయోగించబడుతుంది. బెంగాల్లోని ఢాకా, యునైటెడ్ ప్రావిన్స్‌లోని లక్నోలు– జమ్దానీ నేసే అతి ముఖ్య కేంద్రాలు.



***Fig. 5** – Printed design on fine cloth (chintz) produced in Masulipatnam, Andhra Pradesh, mid-nineteenth century*

This is a fine example of the type of chintz produced for export to Iran and Europe.

"*bandhna*" (Hindi for tying), and referred to a variety of brightly coloured cloth produced through a method of tying and dying.

There were other cloths in the order book that were noted by their place of origin: Kasimbazar, Patna, Calcutta, Orissa, Charpoore. The widespread use of such words shows how popular Indian textiles had become in different parts of the world.



***Fig. 6** – Bandanna design, early twentieth century*

Notice the line that runs through the middle. Do you know why? In this *odhni*, two tie-and-dye silk pieces are seamed together with gold thread embroidery. Bandanna patterns were mostly produced in Rajasthan and Gujarat.

www.schools360.in



*చిత్రం* 5 – *పంతొమ్మిదవ శతాబ్దం మధ్యలో ఆంధ్రప్రదేశ్‌లోని మచిలీపట్నంలో తయారుచేయబడిన నాణ్యమైన పలచని వస్త్రం(చింట్జ్)పై ముద్రించిన డిజైన్.*

ఇరాన్, యూరోప్‌లకు ఎగుమతి చేసేందుకు ఉత్పత్తి చేయబడిన చింట్జ్ రకానికి చక్కటి ఉదాహరణ.

"బాంధ్నా"(హిందీలో ముడివేయడం)అనే పదం నుండి ఉద్భవించింది. ఇది ముడివేయడం – రంగువేయడం అనే పద్ధతి ద్వారా ఉత్పత్తి చేయబడే ఒక ప్రకాశవంతమైన రంగుల బట్టలను సూచిస్తుంది.

ఆర్డర్ పుస్తకంలో ఇతర బట్టలూ ఉన్నాయి. అయితే అవి వాటి తయారయ్యే స్థానం పేర్లతో గుర్తించబడ్డాయి: కాసీంబజార్, పాట్నా, కలకత్తా, ఒరిస్సా, చార్పూర్ వంటివి. ఇటువంటి పదాల విస్తృత ఉపయోగం ద్వారా, ప్రపంచంలోని వివిధ ప్రాంతాలలో భారతీయ వస్త్రాలు ఎంత ప్రజాదరణ పొందినవో తెలుస్తుంది.



***చిత్రం 6*** – *ఇరవయ్యవ శతాబ్దం ప్రారంభంలోని బాంధన్నా డిజైన్*

మధ్యలో నుండి వెళుతున్న గీతను గమనించండి. ఎందుకో మీకు తెలుసా? ఈ ఓడ్‌నీలో, రెండు టై –అండ్ –డై పట్టు ముక్కలను బంగారు దారపు ఎంబ్రాయిడరీతో కలిపి కుదతారు. బాంధన్నా నమూనాలు ఎక్కువగా రాజస్థాన్, గుజరాత్‌లలో ఉత్పత్తి చేయబడ్డాయి.



www.schools360.in

## Indian textiles in European markets

By the early eighteenth century, worried by the popularity of Indian textiles, wool and silk makers in England began protesting against the import of Indian cotton textiles. In 1720, the British government enacted a legislation banning the use of printed cotton textiles – chintz – in England. Interestingly, this Act was known as the Calico Act.

At this time textile industries had just begun to develop in England. Unable to compete with Indian textiles, English producers wanted a secure market within the country by preventing the entry of Indian textiles. The first to grow under government protection was the calico printing industry. Indian designs were now imitated and printed in England on white muslin or plain unbleached Indian cloth.

Competition with Indian textiles also led to a search for technological innovation in England. In 1764, the **spinning jenny** was invented by John Kaye which increased the productivity of the traditional spindles. The invention of the steam engine by Richard Arkwright in 1786 revolutionised cotton textile weaving. Cloth could now be woven in immense quantities and cheaply too.

However, Indian textiles continued to dominate world trade till the end of the eighteenth century. European trading companies – the Dutch, the French and the English – made enormous profits out of this flourishing trade. These companies purchased cotton and silk textiles in India by importing silver. But as you know (Chapter 2), when the English East India Company gained political power in Bengal, it no longer had to import precious metal to buy Indian goods. Instead, they collected revenues from peasants and zamindars in India, and used this revenue to buy Indian textiles.

**Activity**

**Why do you think the Act was called the Calico Act? What does the name tell us about the kind of textiles the Act wanted to ban?**

**Spinning Jenny –** A machine by which a single worker could operate several spindles on to which thread was spun. When the wheel was turned all the spindles rotated.

www.schools360.in




***Fig. 7** – A sea view of the Dutch settlement in Cochin, seventeenth century*

As European trade expanded, trading settlements were established at various ports. The Dutch settlements in Cochin came up in the seventeenth century. Notice the fortification around the settlement.

## యూరోపియన్ మార్కెట్లలో భారతీయ వస్త్రాలు

పద్దెనిమిదవ శతాబ్దం ప్రారంభం నాటికి, భారతీయ వస్త్రాలకున్న ప్రజాదరణను చూసి వ్యాకులపడిన ఇంగ్లాండ్ ఉన్ని, పట్టు తయారీదారులు భారతీయ నూలు వస్త్రాల దిగుమతికి వ్యతిరేకంగా నిరసనలు ప్రారంభించారు. 1720లలో బ్రిటీష్ ప్రభుత్వం ముద్రించిన నూలు వస్త్రాలు-చింట్జ్-వాడకాన్ని నిషేధిస్తూ ఇంగ్లాండ్ లో ఒక చట్టం రూపొందించింది. ఆసక్తిదాయకంగా ఈ చట్టాన్ని కాలికో చట్టంగా పిలుస్తారు.

ఈ సమయంలో ఇంగ్లాండ్‌లో వస్త్ర పరిశ్రమ అభివృద్ధి చెందడం ప్రారంభమయింది. ఇంగ్లాండ్ భారతీయ వస్త్రాలతో పోటీపడలేక పోయింది. భారతీయ వస్త్రాల దిగుమతిని అరికట్టి తమను కాపాడమని ఆంగ్లేయ వస్త్ర వ్యాపారులు బ్రిటీష్ ప్రభుత్వాన్ని కోరారు. వలసి ఉంటుందని భావించారు. ప్రభుత్వ రక్షణలో మొదటగా కాలికో ముద్రణా పరిశ్రమ అభివృద్ధి చెందినది. అప్పుడే భారతీయ డిజైన్లు అనుకరించబడ్డాయి. అవి ఇంగ్లాండ్‌లో తెల్లటి బ్లీచ్ చేయని సాదా మస్లిన్ బట్టలపై ముద్రించబడేవి.

భారతీయ వస్త్రాలతో పోటీ ఇంగ్లాండ్‌లో సాంకేతిక ఆవిష్కరణలకు దారితీసింది. 1764లో జాన్ కాయే, స్పిన్నింగ్ జెన్నీని కనుగొన్నాడు. ఇది సంప్రదాయ కుదురుల ఉత్పాదకతను పెంచింది. 1768లో రిచర్డ్ ఆర్క్‌రైట్ యొక్క ఆవిరి యంత్ర ఆవిష్కరణ, నూలు వస్త్రాలు నేయడంలో విప్లవాన్ని సృష్టించింది. బట్టలను ఇప్పుడు చాలా ఎక్కువ పరిమాణంలో, చౌకగా నేయడానికి వీలుపడింది.

అయినప్పటికీ, పద్దెనిమిదవ శతాబ్దం చివరి వరకు భారతీయ వస్త్రాలు ప్రపంచ వాణిజ్యంపై ఆధిపత్యాన్ని కొనసాగించాయి. డచ్ వారు, ఫ్రెంచ్ వారు, ఆంగ్లేయుల లాంటి యూరోపియన్ వర్తక కంపెనీలు వృద్ధి చెందుతున్న వాణిజ్యం నుండి అపారమైన లాభాలను ఆర్జించాయి. ఈ కంపెనీలు భారతదేశంలోకి వెండిని దిగుమతి చేసి నూలు, పట్టు వస్త్రాలను కొనుగోలు చేసేవారు. అయితే బెంగాల్‌లో ఇంగ్లీష్ ఈస్టిండియా కంపెనీ రాజకీయ అధికారం పొందినప్పుడు, భారతీయ వస్తువులను కొనుగోలు చేయడానికి విలువైన లోహాన్ని దిగుమతి చేసుకొనే అవసరం లేకుండా పోయిందని మీరు (అధ్యాయం 2లో) తెలుసుకున్నారు. దీనికి బదులుగా, వారు భారతదేశంలోని రైతులు, జమిందార్ల నుండి ఆదాయాన్ని పొంది, భారతీయ వస్త్రాలను కొనుగోలు చేయడానికి వినియోగించేవారు.

**కృత్యం**

ఈ చట్టాన్ని కాలికో చట్టంగా ఎందుకు పిలిచారని మీరు అనుకుంటున్నారు? చట్టానికి గల ఆ పేరును బట్టి ఎలాంటి వస్త్రాలను నిషేధించాలని చెబుతుంది?

**స్పిన్నింగ్ జెన్నీ** - ఒకే కార్మికుడి ద్వారా అనేక కుదురులను ఆపరేట్ చేయగల యంత్రం. దానిపై దారం తిప్పబడుతుంది. చక్రం తిప్పినప్పుడు అన్ని కుదురులు తిరుగుతాయి.

*చిత్రం 7* - పదిహేడవ శతాబ్దంలో కొచ్చిన్ లోని డచ్ స్థావరాల సముద్ర తీర దృశ్యం.

యూరోపియన్ వాణిజ్యం విస్తరించడంతో, వివిధ ఓడరేవులలో వాణిజ్య స్థిరనివాసాలు ఏర్పడ్డాయి. పదిహేడవ శతాబ్దంనాటికి కొచ్చిన్‌లో డచ్ స్థావరాలు ఏర్పడ్డాయి. జనావాసాల చుట్టూ ఉన్న కోటను గమనించండి.




www.schools360.in

**Where were the major centres of weaving in the late eighteenth century?**



www.schools360.in

***Fig. 8** – Weaving centres: 1500-1750*

If you look at the map you will notice that textile production was concentrated in four regions in the early nineteenth century. Bengal was one of the most important centres. Located along the numerous rivers in the delta, the production centres in Bengal could easily transport goods to distant places. Do not forget that in the early nineteenth century railways had not developed and roads were only just beginning to be laid on an extensive scale.

Dacca in Eastern Bengal (now Bangladesh) was the foremost textile centre in the eighteenth century. It was famous for its *mulmul* and *jamdani* weaving.

If you look at the southern part of India in the map you will see a second cluster of cotton weaving centres along the Coromandel coast stretching from Madras to northern Andhra Pradesh. On the western coast there were important weaving centres in Gujarat.

## పంతొమ్మిదవ శతబ్దం చివరిలో ప్రధాన నేత కేంద్రాలు ఎక్కడ ఉండేవి?



www.schools360.in

***చిత్రం 8 –*** *నేత కేంద్రాలు :1500–1750*

మీరు పటాన్ని పరిశీలిస్తే పంతొమ్మిదవ శతాబ్దం ప్రారంభంలో వస్త్ర ఉత్పత్తి నాలుగు ప్రాంతాలలో కేంద్రీకృతమై ఉండేదని గమనించవచ్చు. అతి ముఖ్యమైన కేంద్రాలలో బెంగాల్ ఒకటి. డెల్టా అనేక నదులతో ఉండుట వలన బెంగాల్‌లోని ఉత్పత్తి కేంద్రాలు సరుకును దూర ప్రాంతాలకు సైతం సులువుగా రవాణా చేయగలిగేవి. పంతొమ్మిదవ శతాబ్ద ప్రారంభంలో బెంగాల్‌లో రైల్వేలు అభివృద్ధి చెందలేదని, రోడ్డు వేయడం మాత్రమే ప్రారంభించారని మరచిపోవద్దు.

తూర్పు బెంగాల్ (ప్రస్తుత బంగ్లాదేశ్)లోని ఢాకా, పద్దెనిమిదవ శతాబ్దంలో వస్త్ర కేంద్రాలలో అగ్రగామి. అది ముల్ ముల్, జందాని నేత పద్ధతులకు ప్రఖ్యాతిగాంచింది.

మీరు పటంలో భారతదేశ దక్షిణ భాగాన్ని పరిశీలిస్తే మీకు ప్రత్తి నేత కేంద్రాల రెండవ సముదాయం కోరమాండల్ తీరం వెంబడి మద్రాసు నుండి ఉత్తర ఆంధ్రప్రదేశ్ వరకు విస్తరించి ఉండడం కనిపిస్తుంది. పశ్చిమ తీరాన గుజరాత్‌లో ముఖ్యమైన నేత కేంద్రాలు ఉన్నాయి.

## Who were the weavers?

Weavers often belonged to communities that specialised in weaving. Their skills were passed on from one generation to the next. The *tanti* weavers of Bengal, the *julahas* or *momin* weavers of north India, *sale* and *kaikollar* and *devangs* of south India are some of the communities famous for weaving.

The first stage of production was spinning – a work done mostly by women. The *charkha* and the *takli* were household spinning instruments. The thread was spun on the *charkha* and rolled on the *takli*. When the spinning was over the thread was woven into cloth by the weaver. In most communities weaving was a task done by men. For coloured textiles, the thread was dyed by the dyer, known as *rangrez*. For printed cloth the weavers needed the help of specialist block printers known as *chhipigars*. Handloom weaving and the occupations associated with it provided livelihood for millions of Indians.



***Fig. 9*** – *A* tanti *weaver of Bengal, painted by the Belgian painter Solvyns in the 1790s*

The *tanti* weaver here is at work in the pit loom. Do you know what a pit loom is?

## The decline of Indian textiles

The development of cotton industries in Britain affected textile producers in India in several ways. First: Indian textiles now had to compete with British textiles in the European and American markets. Second: exporting textiles to England also became increasingly difficult since very high duties were imposed on Indian textiles imported into Britain.

By the beginning of the nineteenth century, English-made cotton textiles successfully ousted Indian goods from their traditional markets in Africa, America and Europe. Thousands of weavers in India were now thrown out of employment. Bengal weavers were the worst hit. English and European companies stopped buying Indian goods and their agents no longer gave out

**Aurang** – A Persian term for a warehouse – a place where goods are collected before being sold; also refers to a workshop

**Source 1**

### "We must starve for food"

In 1823 the Company government in India received a petition from 12,000 weavers stating:

> Our ancestors and we used to receive advances from the Company and maintain ourselves and our respective families by weaving Company's superior assortments. Owing to our misfortune, the ***aurangs*** have been abolished ever since because of which we and our families are distressed for want of the means of livelihood. We are weavers and do not know any other business. We must starve for food, if the Board of Trade do not cast a look of kindness towards us and give orders for clothes.

*Proceedings of the Board of Trade, 3 February 1824*

www.schools360.in

## నేత కార్మికులు ఎవరు?

నేయడంలో నైపుణ్యం కలిగిన సముదాయాలకు చెందినవారిని నేత కార్మికులు అంటారు. వారు తమ నైపుణ్యాలను ఒక తరం నుండి మరొక తరానికి అందిస్తారు. బెంగాల్ లోని తంతి నేతకార్మికులు, ఉత్తర భారతదేశంలోని జులాహాలు లేదా మోమిన్ నేతకార్మికులు, దక్షిణ భారతంలోని సాలె, కైకోలర్, దేవాంగులు నేత పనిలో ప్రసిద్ధిచెందిన కొన్ని నేతకార్మిక సముదాయలు.

ఉత్పత్తిలో మొదటి దశ నూలు వడకడం–ఈ పనిని ఎక్కువగా మహిళలు చేస్తారు. చరఖా, తక్లీలు అనేవి గృహాలలో నూలు వడికే సాధనాలు. చరఖాపై దారం తిప్పబడుతుంది. అలాగే తక్లిపై దారం చుట్టబడుతుంది. వడకటం పూర్తయ్యాక, నేత కార్మికులు దారాన్ని వస్త్రంగా నేస్తారు. చాలా చోట్ల బట్టలు నేయడం అనేది పురుషులు చేసే పని. రంగు వస్త్రాలకు రంగులు అద్దకం వేసే వ్యక్తిని రంగ్రేజ్ అంటారు. ముద్రణ వస్త్రాలకు నేతవారు ఛిపిగార్స్ అనే ముద్రణా పనివారి చేత ముద్రణ చేయిస్తారు. చేనేత బట్టలు నేయడం, దానికి సంబంధించిన వృత్తులద్వారా లక్షలాది భారతీయులు జీవనోపాధి పొందుతున్నారు.



*చిత్రం 9 – బెంగాల్ లోని ఒక తంతి నేత, 1790లలో బెల్జియన్ చిత్రకారుడు సాల్విన్స్ చిత్రించినది*

ఇక్కడ తంతి నేత కార్మికుడు మగ్గంపై పనిచేస్తున్నాడు. మగ్గం అంటే ఏమిటో తెలుసా?

## భారతీయ వస్త్రాల క్షీణత

బ్రిటన్‌లో నూలు పరిశ్రమల అభివృద్ధి భారతదేశంలోని వస్త్ర ఉత్పత్తిదారులను అనేక విధాలుగా ప్రభావితం చేసింది. మొదటిది : ఐరోపా, అమెరికా మార్కెట్లలో భారతీయ వస్త్రాలు, బ్రిటీష్ వస్త్రాలతో పోటీపడవలసి వచ్చింది. రెండవది : దిగుమతి వస్త్రాలపై బ్రిటన్ అధిక సుంకాలు విధించడం వలన ఇంగ్లాండ్‌కు వస్త్రాల ఎగుమతి కష్టతరంగా మారింది.

పంతొమ్మిదవ శతాబ్దపు ప్రారంభం నాటికి ఆంగ్లేయులు తయారుచేసిన నూలు వస్త్రాలు భారతీయ వస్త్రాల సంప్రదాయ స్థానాలైన ఆఫ్రికా, అమెరికా, యూరోప్ లోని మార్కెట్లను విజయవంతంగా ఆక్రమించాయి. భారతదేశంలోని వేలాది మంది నేతకార్మికులు ఉపాధిని కోల్పోయారు. వారిలో బెంగాల్ నేతకార్మికులు దారుణంగా నష్టపోయారు. ఇంగ్లీష్, యూరోపియన్ కంపెనీలు భారతీయ వస్త్రాల కొనుగోలు ఆపేశాయి.

**ఔరంగ్** – గిడ్డంగికి ఒక పర్షియన్ పదం–అనగా విక్రయించే ముందు వస్తువులను సేకరించే ప్రదేశం. ఇది వర్క్ షాప్‌ను కూడా సూచిస్తుంది.

1వ ఆధారం

### మేము ఆహారం కోసం పస్తుండాలి

1823లో భారతదేశంలోని కంపెనీ ప్రభుత్వం 12,000 మంది కార్మికుల నుండి ఒక అర్జీ స్వీకరించింది. అది :

మా పూర్వీకులు, మేము కంపెనీ నుండి అడ్వాన్స్ లు పొందేవారము. కంపెనీకి అవసరమైన మేలు రకాలను నేయడం ద్వారా మమ్మల్ని, మా సంబంధిత కుటుంబాలను కాపాడుకునేవారము. మా దురదృష్టం కొద్దీ, అప్పటి నుండి ***ఔరంగులు*** రద్దు చేయబడ్డాయి. దీని కారణంగా మేము, మా కుటుంబాలు జీవనోపాధి లేక కష్టపడుతున్నాము. మేము చేనేత కార్మికులము, మాకు వేరొక పని తెలియదు. కావున బోర్డ్ ఆఫ్ ట్రేడ్ మా పట్ల దయచూపి, బట్టల కోసం ఆర్డర్లు ఇవ్వకపోతే ఆహారంలేక పస్తులుండక తప్పదు.

*బోర్డ్ ఆఫ్ ట్రేడ్ ప్రొసీడింగ్స్, 3 ఫిబ్రవరి 1824.*

www.schools360.in

**Source 2**

## "Please publish this in your paper"

One widowed spinner wrote in 1828 to a Bengali newspaper, *Samachar Darpan*, detailing her plight:

> To the Editor, *Samachar*,
>
> I am a spinner. After having suffered a great deal, I am writing this letter. Please publish this in your paper ... When my age was … 22, I became a widow with three daughters. My husband left nothing at the time of his death … I sold my jewellery for his *shraddha* ceremony. When we were on the verge of starvation God showed me a way by which we could save ourselves. I began to spin on *takli* and *charkha* ...
>
> The weavers used to visit our houses and buy the *charkha* yarn at three tolas per rupee. Whatever amount I wanted as advance from the weavers, I could get for the asking. This saved us from cares about food and cloth. In a few years' time I got together … Rs. 28. With this I married one daughter. And in the same way all three daughters ...
>
> Now for 3 years, we two women, mother-in-law and me, are in want of food. The weavers do not call at the house for buying yarn. Not only this, if the yarn is sent to market it is still not sold even at one-fourth the old prices.
>
> I do not know how it happened. I asked many about it. They say that Bilati 2 yarn is being imported on a large scale. The weavers buy that yarn and weave ... People cannot use the cloth out of this yarn even for two months; it rots away.

A representation from a suffering spinner

www.schools360.in

advances to weavers to secure supplies. Distressed weavers wrote petitions to the government to help them.

But worse was still to come. By the 1830s British cotton cloth flooded Indian markets. In fact, by the 1880s two-thirds of all the cotton clothes worn by Indians were made of cloth produced in Britain. This affected not only specialist weavers but also spinners. Thousands of rural women who made a living by spinning cotton thread were rendered jobless.

Handloom weaving did not completely die in India. This was because some types of cloths could not be supplied by machines. How could machines produce saris with intricate borders or cloths with traditional woven patterns? These had a wide demand not only amongst the rich but also amongst the middle classes. Nor did the textile manufacturers in Britain produce the very coarse cloths used by the poor people in India.

**Activity**

**Read Sources 1 and 2. What reasons do the petition writers give for their condition of starvation?**

2వ ఆధారం

## "దయచేసి దీనిని మీ పత్రికలో ప్రచురించండి"

1828లో ఒక వితంతు నూలు వడికే కార్మికురాలు, తన దీనస్థితిని వివరిస్తూ బెంగాలీ వార్తాపత్రిక "సమాచార్ దర్పణ్"లో ఇలా రాసింది:

సమాచార్ సంపాదకులకు,

నేను నూలు వడికే కార్మికురాలిని. చాలా కష్టాలు ఎదుర్కొన్న తర్వాత ఈ లేఖ రాస్తున్నాను. దయచేసి దీనిని మీ పత్రికలో ప్రచురించండి....నా వయస్సు....22 ఏళ్లప్పుడు వితంతువును అయ్యాను, నాకు ముగ్గురు కుమార్తెలు. నా భర్త చనిపోయేనాటికి ఏమీ మిగల్చలేదు. అతని శ్రాద్ధ కార్యక్రమానికి నా నగలను అమ్మాను. ఆకలితో అలమటిస్తున్నప్పుడు మమ్మల్ని మేము రక్షించుకోవడానికి దేవుడు నాకొక మార్గాన్ని చూపించాడు. నేను తక్లి, చరఖాపై నూలు వడకటం ప్రారంభించాను.

చేనేత కార్మికులు మా ఇళ్లకు వచ్చి రూపాయికి మూడు తులాలు చొప్పున చరఖా పై నేసిన నూలును కొనుగోలు చేసేవారు. నాకు కావలసిన మొత్తాన్ని చేనేత కార్మికుల నుండి ముందుగానే అడిగి తీసుకునేదాన్ని. ఇది మాకు ఆహారం, బట్టల గురించి చింతలేకుండ చేసింది. కొన్నేళ్లలోనే నేను మొత్తంగా.... రూ. 28 కూడగట్టాను. దీనితో ఒక కుమార్తెకు పెళ్లి చేశాను. ఇదే విధంగా ముగ్గురు కుమార్తెలకు.....

ఇప్పుడు 3 సంవత్సరాల నుండి అత్తగారు, నేను, మేము ఇద్దరు ఆడవాళ్ళం ఆహారం లేకుండా అలమటిస్తున్నాం. చేనేత కార్మికులు నూలు కొనడం కోసం ఇంటివద్దకు రావడం లేదు. అంతేకాదు, ఒకవేళ నూలును మార్కెట్‌కు పంపినా పాతధరలో నాలుగో వంతుకు కూడా అమ్ముడవడం లేదు.

ఇది ఎలా జరిగిందో నాకు తెలియదు. దాని గురించి చాలా మందిని అడిగాను. వారు బిలాతి 2 నూలు ఎక్కువ మొత్తంలో దిగుమతి కావడమే కారణంగా చెబుతున్నారు. చేనేత కార్మికులు దానినే కొని, బట్టలు నేస్తున్నారు... ప్రజలు రెండు నెలలుగా మా నూలును బట్టలకు వినియోగించడం లేదు. ఇది కుళ్ళిపోతున్నది.

*అవస్థ పడుతున్న ఒక నూలు కార్మికురాలు నుండి ఒక ప్రాతినిధ్యం*

వారి ఏజెంట్లు బట్టల సరఫరా కోసం నేత కార్మికులకు అడ్వాన్స్‌లు ఇవ్వలేదు. కష్టాల్లో ఉన్న నేత కార్మికులు తమను ఆదుకొమ్మని ప్రభుత్వానికి వినతి పత్రాలు సమర్పించారు.

ఇంకా పరిస్థితి దిగజారింది. 1830ల నాటికి బ్రిటీష్ నూలు వస్త్రాలు భారతదేశ మార్కెట్లను ముంచెత్తాయి. నిజానికి 1880ల నాటికి భారతీయులు ధరించే నూలు వస్త్రాలలో మూడింట రెండు వంతులు బ్రిటన్‌లో తయారైన వస్త్రాలే. ఇది నిపుణులైన నేత కార్మికులపైనే కాదు నూలువడికే వారి మీద కూడా ప్రభావం చూపింది. నూలు వడుకుతూ జీవనం సాగించే వేలాది గ్రామీణ మహిళలు ఉపాధి కోల్పోయారు.

భారతదేశంలో మగ్గంపై నేయడం అనేది పూర్తిగా ఆగిపోలేదు. ఎందుకంటే కొన్ని రకాల బట్టలు, యంత్రాల ద్వారా నేయలేరు. క్లిష్టమైన చీర అంచులను లేదా సంప్రదాయక నేత డిజైన్‌లను యంత్రాలు ఎలా ఉత్పత్తి చేయగలవు? ఇలాంటి వస్త్రాలకు ధనికులలోనే కాకుండ మధ్య తరగతి వారిలోనూ మంచి డిమాండ్ ఉంది. బ్రిటన్ వస్త్ర తయారీదారులు భారతదేశంలో పేద ప్రజలు వినియోగించే చాలా ముతక బట్టలను ఉత్పత్తి చేయలేరు.

**కృత్యం**

ఆధారం 1, 2లను చదవండి. విన్నపాలు రాసినవారు వారి ఆకలికి కారణాలుగా వేటిని పేర్కొన్నారు?

www.schools360.in

You must have heard of Sholapur in western India and Madura in South India. These towns emerged as important new centres of weaving in the late nineteenth century. Later, during the national movement, Mahatma Gandhi urged people to boycott imported textiles and use hand-spun and hand-woven cloth. *Khadi* gradually became a symbol of nationalism. The *charkha* came to represent India, and it was put at the centre of the tricolour flag of the Indian National Congress adopted in 1931.

What happened to the weavers and spinners who lost their livelihood? Many weavers became agricultural labourers. Some migrated to cities in search of work, and yet others went out of the country to work in plantations in Africa and South America. Some of these handloom weavers also found work in the new cotton mills that were established in Bombay (now Mumbai), Ahmedabad, Sholapur, Nagpur and Kanpur.

## Cotton mills come up

The first cotton mill in India was set up as a spinning mill in Bombay in 1854. From the early nineteenth century, Bombay had grown as an important port for the export of raw cotton from India to England and China. It was close to the vast black soil tract of western India where cotton was grown. When the cotton textile mills came up they could get supplies of raw material with ease.



***Fig. 10** – Workers in a cotton factory, circa 1900, photograph by Raja Deen Dayal*

Most workers in the spinning departments were women, while workers in the weaving departments were mostly men.

www.schools360.in

పశ్చిమ భారతదేశంలోని షోలాపూర్, దక్షిణ భారతంలోని మదురల గురించి వినే ఉంటారు. పంతొమ్మిదవ శతాబ్దం చివరిలో, ఈ పట్టణాలు ముఖ్యమైన నూతన నేత కేంద్రాలుగా ఆవిర్భవించాయి. తరువాత జాతీయోద్యమం సమయంలో, విదేశీ వస్త్రాలను బహిష్కరించాలని, చేతితో నేసిన బట్టలనే వినియోగించాలని మహాత్మా గాంధీ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. క్రమంగా ఖాదీ జాతీయతకు చిహ్నంగా మారింది. చరఖా భారతదేశానికి ప్రాతినిధ్యం వహించింది. దీనిని 1931లో భారత జాతీయ కాంగ్రెస్ ఆమోదించిన త్రివర్ణ పతాకం మధ్యలో ఉంచారు.

ఉపాధి కోల్పోయిన నేత కార్మికులు, నూలు వడికేవారు ఏమయ్యారు? చాలా మంది చేనేత కార్మికులు వ్యవసాయకూలీలుగా మారారు. కొందరు పనికోసం పట్టణలాకు వలస వెళ్లారు, మరి కొందరు ఆఫ్రికా, దక్షిణ అమెరికాలోని తోటల్లో పనిచేయడానికి దేశం దాటివెళ్లారు. కొంతమంది చేనేత కార్మికులు బొంబాయి (ఇప్పుడు ముంబాయి), అహ్మదాబాద్, షోలాపూర్, నాగపూర్, కాన్పూర్‌లలో స్థాపించిన నూతన ప్రత్తి మిల్లులలో పనికి చేరారు.

## ప్రత్తి మిల్లుల ప్రవేశం

భారతదేశంలో మొదటి ప్రత్తి మిల్లు బొంబాయిలో స్పిన్నింగ్ మిల్లుగా 1854లో ఏర్పాటయింది. పంతొమ్మిదవ శతాబ్ద ప్రారంభంలో భారతదేశం నుండి ఇంగ్లాండ్, చైనాలకు జరిగే ముడి ప్రత్తి ఎగుమతులకు బొంబాయి ప్రధాన ఓడరేవుగా ఎదిగింది. ఇది పశ్చిమ భారతదేశంలోని ప్రత్తిని ఉత్పత్తి చేసే ప్రదేశాలకు చేరే మార్గానికి దగ్గరగా ఉంది. కొత్తగా నూలు వస్త్ర మిల్లులు వచ్చినప్పుడు, వాటికి సులువుగా ముడిసరుకులు సరఫరా చేసాయి.



*చిత్రం 10 – 1900లో సిర్సాలోని ప్రత్తి కర్మాగారంలోని కార్మికులు.*

*రాజా దీన్ దయాల్ గారి ఛాయాచిత్రం*

నూలువడికే విభాగంలోని చాల మంది కార్మికులు మహిళలు కాగా, నేతపని చేసే విభాగాలలో ఎక్కువగా పురుషులే ఉన్నారు.

www.schools360.in

**Smelting** – The process of obtaining a metal from rock (or soil) by heating it to a very high temperature, or of melting objects made from metal in order to use the metal to make something new

By 1900, over 84 mills started operating in Bombay. Many of these were established by Parsi and Gujarati businessmen who had made their money through trade with China.

Mills came up in other cities too. The first mill in Ahmedabad was started in 1861. A year later a mill was established in Kanpur, in the United Provinces. Growth of cotton mills led to a demand for labour. Thousands of poor peasants, artisans and agricultural labourers moved to the cities to work in the mills.

In the first few decades of its existence, the textile factory industry in India faced many problems. It found it difficult to compete with the cheap textiles imported from Britain. In most countries, governments supported industrialisation by imposing heavy duties on imports. This eliminated competition and protected infant industries. The colonial government in India usually refused such protection to local industries. The first major spurt in the development of cotton factory production in India, therefore, was during the First World War when textile imports from Britain declined and Indian factories were called upon to produce cloth for military supplies.

www.schools360.in

## The sword of Tipu Sultan and Wootz steel



*Fig. 11* – *Tipu's sword made in the late eighteenth century*

Written with gold on the steel handle of Tipu's sword were quotations from the Koran with messages about victories in war. Notice the tiger head towards the bottom of the handle.

We begin the story of Indian steel and iron metallurgy by recounting the famous story of Tipu Sultan who ruled Mysore till 1799, fought four wars with the British and died fighting with his sword in his hand. Tipu's legendary swords are now part of valuable collections in museums in England. But do you know why the sword was so special? The sword had an incredibly hard and sharp edge that could easily rip through the opponent's armour. This quality of the sword came from a special type of high carbon steel called Wootz which was produced all over south India. Wootz steel when made into swords produced a very sharp edge with a flowing water pattern. This pattern came from very small carbon crystals embedded in the iron.

Francis Buchanan who toured through Mysore in 1800, a year after Tipu Sultan's death, has left us an account of the technique by which Wootz steel was produced in many hundreds of **smelting** furnaces in Mysore. In these furnaces, iron was mixed with charcoal and put inside small clay pots. Through an intricate control of temperatures the smelters produced steel ingots that were used for sword making not just in India but in West and Central Asia too. Wootz is an anglicised

స్మెల్టింగ్ – చాలా ఎక్కువ ఉష్ణోగ్రత దగ్గర వేడి చేసి శిలల (లేదా నేల) నుండి లోహాన్ని పొందే పద్ధతి, లేదా లోహపు వస్తువులను కరిగించి, ఆ లోహన్ని కొత్త వస్తువులు తయారుచేయుటకు వినియోగించుట.

1900 నాటికి బొంబాయిలో దాదాపు 84 మిల్లులు పనిచేయడం ప్రారంభించాయి. ఇవి చాలా వరకు పార్శి, గుజరాతీ వ్యాపారావేత్తల ద్వారా స్థాపించబడ్డాయి. వీరు చైనాతో వ్యాపారం చేయడం ద్వారా డబ్బు సంపాదించారు.

వేరే నగరాలలో కూడా మిల్లులు మొదలయ్యాయి. అహ్మదాబాద్‌లో మొదటి మిల్లు 1861లో ప్రారంభమైంది. ఒక సంవత్సరం తర్వాత, యునైటెడ్ ప్రావిన్స్ లోని కాన్పుర్‌లో ఒక మిల్లు స్థాపించారు. ప్రతి మిల్లుల పెరుగుదలతో కార్మికులకు డిమాండ్ ఏర్పడింది. వేలాదిగా పేద రైతులు, కళాకారులు, వ్యవసాయ కూలీలు మిల్లులలో పనిచేయుటకు నగరాలకు వెళ్ళారు.

భారతదేశంలోని వస్త్ర పరిశ్రమ, మొదటి కొన్ని దశాబ్దాలతో పాటు తన ఉనికి కోసం చాలా సమస్యలు ఎదుర్కొంది. బ్రిటన్ నుండి దిగుమతి అయ్యే చౌక వస్త్రాలతో పోటీపడడం కష్టంగా ఉండేది. చాలా దేశాలలో ప్రభుత్వాలు పారిశ్రామికీకరణకు మద్దతుగా దిగుమతులపై భారీ సుంకాలు విధించాయి. ఇది పోటీని నిర్మూలించి, చిన్న పరిశ్రమలను కాపాడింది. అయితే వలసరాజ్య ప్రభుత్వం భారతదేశంయొక్క స్వదేశీ పరిశ్రమలను కాపాడటానికి తిరస్కరించింది. మొదటి ప్రపంచ యుద్ధ సమయంలో బ్రిటన్ వస్త్ర దిగుమతులు తగ్గినప్పుడు, భారతదేశంలో నూలు వస్త్ర పారిశ్రామికాభివృద్ధిలో ప్రధాన పురోగమనం జరిగింది. సైనిక సామాగ్రి కోసం వస్త్రాలను ఉత్పత్తి చేయమని భారతదేశ కర్మాగారాలను బ్రిటీష్ వారు కోరారు.

## టిప్పు సుల్తాన్ కత్తి–వూట్జ్ ఉక్కు

మనం ముందుగా 1799 వరకు మైసూర్‌ను పాలించిన టిప్పు సుల్తాన్‌తో భారతీయ ఇనుము–ఉక్కు లోహశాస్త్ర కథను ప్రారంబిద్దాం. అతడు బ్రిటీష్ వారితో నాలుగు యుద్ధాలు చేసాడు. చేతిలో కత్తితో పోరాడుతూ మరణించాడు. టిప్పు పురాతన కత్తులు, ఇప్పుడు ఇంగ్లాండ్‌లోని మ్యూజియంలో విలువైన సేకరణలో భాగంగా ఉన్నాయి. ఆ కత్తి ఎందుకు అంత ప్రత్యేకమైనదో మీకు తెలుసా? ఆ కత్తి ప్రత్యర్థి కవచాన్ని సులువుగా చీల్చగల పదునైన, చాలా దృఢమైన అంచు కలిగి ఉంటుంది. దక్షిణ భారతంలో ఉత్పత్తి చేసే ఒక ప్రత్యేక రకపు కర్బన ఉక్కు వూట్జ్ వలన కత్తికి ఈ నాణ్యత వచ్చింది. వూట్జ్ ఉక్కు ద్వారా ప్రవహించే నీటి నమూనా లాంటి పదునైన అంచులు గల కత్తులను తయారుచేస్తారు. ఈ నమూనా ఇనుములో పొందుపరిచిన అతి చిన్న కర్బన స్ఫటికల నుండి వచ్చింది.

1800లో అనగా టిప్పుసుల్తాన్ చనిపోయిన సంవత్సరం తర్వాత, ఫ్రాన్సిస్ బుచానన్ మైసూర్‌ను పర్యటించారు. మైసూరులోని వందలాది స్మెల్టింగ్ కొలములలో వూట్జ్ ఉక్కును ఉత్పత్తి చేసే సాంకేతికతను మనకు వివరించారు. ఇనుమును బొగ్గుతో కలిపి చిన్న మట్టి కుండలలో కొలిమిపై పెడతారు. క్లిష్టతరమైన ఉష్ణోగ్రతల నియంత్రణ ద్వారా స్మెల్టర్లు ఉక్కు కడ్డీలను ఉత్పత్తి చేస్తారు, వాటిని ఉపయోగించి కత్తులను తయారు చేస్తారు. ఇది భారతదేశంలోనే కాదు, పశ్చిమ, మధ్య ఆసియాలలో కూడా జరిగేది. వూట్జ్ అనేది ఆంగ్లీకరించిన



*చిత్రం 11–పద్దెనిమిదవ శతాబ్దం చివరిలో తయారుచేయబడ్డ టిప్పు సుల్తాన్ కత్తి.*

టిప్పు కత్తి ఉక్కు పిడి పై ఖురాన్‌కు సంబంధించిన యుద్ధ విజయాల ఉల్లేఖనాలు బంగారంతో రాయబడ్డాయి. దాని చివర పులి తలను గమనించవచ్చు.

www.schools360.in

version of the Kannada word *ukku,* Telugu *hukku* and Tamil and Malayalam *urukku* – meaning steel.

Indian Wootz steel fascinated European scientists. Michael Faraday, the legendary scientist and discoverer of electricity and electromagnetism, spent four years studying the properties of Indian Wootz (1818-22). However, the Wootz steel making process, which was so widely known in south India, was completely lost by the mid-nineteenth century. Can you guess why this was so? The swords and armour making industry died with the conquest of India by the British and imports of iron and steel from England displaced the iron and steel produced by craftspeople in India.

**Activity**

**Why would the iron and steel making industry be affected by the defeat of the nawabs and rajas?**

## Abandoned furnaces in villages

Production of Wootz steel required a highly specialised technique of refining iron. But iron smelting in India was extremely common till the end of the nineteenth century. In Bihar and Central India, in particular, every district had smelters that used local deposits of ore to produce iron which was widely used for the manufacture of implements and tools of daily use. The furnaces were most often built of clay and sun-dried bricks. The smelting was done by men while women worked the **bellows**, pumping air that kept the charcoal burning.

**Bellows** – A device or equipment that can pump air

www.schools360.in



***Fig. 12*** – *Iron smelters of Palamau, Bihar*

కన్నడ పదం ఉక్కు, తెలుగులో హుక్కు, తమిళ్, మలయాళాలలో ఉరుక్కు–దీని అర్థం ఉక్కు.

భారతీయ వూట్జ్ ఉక్కు యూరోపియన్ శాస్త్రవేత్తలను ఆకర్షించింది. మైఖేల్ ఫారడే ప్రఖ్యాత శాస్త్రవేత్త, విద్యుత్ – విద్యుదయస్కాంత ఆవిష్కర్త. భారతదేశ వూట్జ్ ఉక్కు గురించిన లక్షణాలను తెలుసుకోవడానికి నాలుగు సంవత్సరాలు (1818–22) పరిశోధన చేసారు. అయినప్పటికీ దక్షిణ భారతదేశంలో ప్రాచుర్యం పొందిన వూట్జ్ ఉక్కు తయారీ విధానం పంతొమ్మిదవ శతాబ్దం మధ్యలో పూర్తిగా తన ప్రాముఖ్యతను కోల్పోయింది. ఎందుకు ఇలా జరిగిందో మీరు ఊహించగలరా? బ్రిటీష్‌వారు భారత దేశాన్ని ఆక్రమించడంతో కత్తులు, కవచాల తయారీ పరిశ్రమ ఆగిపోయింది. మన భారతదేశపు వృత్తి కళాకారులు ఉత్పత్తిచేసే ఇనుము–ఉక్కు స్థానాన్ని ఇంగ్లాండ్ నుంచి దిగుమతి చేసుకున్న ఇనుము–ఉక్కు ఆక్రమించింది.

**కృత్యం**

నవాబుల, రాజుల ఓటమితో, ఇనుము–ఉక్కు తయారీ పరిశ్రమ ఎందుకు ప్రభావితం అయ్యింది?

## గ్రామాలలో కొలిమిని విడిచిపెట్టారు

వూట్జ్ ఉక్కు ఉత్పత్తి కోసం ఇనుమును శుద్ధి చేసే ప్రత్యేక సాంకేతికత అవసరం. భారతదేశంలో పంతొమ్మిదవ శతాబ్దం చివరి వరకు ఇనుము శుద్ధి చేయుట అనేది చాలా సాధారణ ప్రక్రియ. ముఖ్యంగా బీహార్, మధ్య భారతదేశంలోని ప్రతి జిల్లాలో లోహాన్ని శుద్ధి చేసేవారు ఉండేవారు. వీరు స్థానిక ఖనిజ నిక్షేపాలను ఉపయోగించి ఇనుమును ఉత్పత్తి చేసి, దీనిని రోజువారీ వినియోగం కోసం అవసరమైన పనిముట్లు, సాధనాల తయారీకి ఉపయోగించే వారు. లోహమును శుద్ధి చేసే బట్టీలు సాధారణంగా మట్టి, ఎండబెట్టిన ఇటుకలతో నిర్మించబడేవి. పురుషులు లోహాన్ని కరిగించేవారు, అయితే మహిళలు తిత్తులను ఆడించేవారు (**బెల్లోస్**). అంటే బొగ్గును మండించేందుకు గాలిని పంపింగ్ చేస్తుండేవారు.

**బెల్లోస్** – గాలిని పంపుచేయు ఒక సాధనం లేదా ఉపకరణం

*చిత్రం 12* – బీహార్లోని పలమావులో ఇనుము శుద్ధిచేయువారు



www.schools360.in



***Fig. 13*** *– A village in Central India where the Agarias – a community of iron smelters – lived.*
Some communities like the Agarias specialised in the craft of iron smelting. In the late nineteenth century a series of famines devastated the dry tracts of India. In Central India, many of the Agaria iron smelters stopped work, deserted their villages and migrated, looking for some other work to survive the hard times. A large number of them never worked their furnaces again.

www.schools360.in

**Source 3**

## A widespread industry

According to a report of the Geological Survey of India:

> Iron smelting was at one time a widespread industry in India and there is hardly a district away from the great alluvial tracts of the Indus, Ganges and Brahmaputra, in which **slag heaps** are not found. For the primitive iron smelter finds no difficulty in obtaining sufficient supplies of ore from deposits that no European ironmaster would regard as worth his serious consideration.

By the late nineteenth century, however, the craft of iron smelting was in decline. In most villages, furnaces fell into disuse and the amount of iron produced came down. Why was this so?

One reason was the new forest laws that you have read about (Chapter 4). When the colonial government prevented people from entering the reserved forests, how could the iron smelters find wood for charcoal? Where could they get iron ore? Defying forest laws, they often entered the forests secretly and collected wood, but they could not sustain their occupation on this basis for long. Many gave up their craft and looked for other means of livelihood.

In some areas the government did grant access to the forest. But the iron smelters had to pay a very high tax to the forest department for every furnace they used. This reduced their income.

Moreover, by the late nineteenth century iron and steel was being imported from Britain. Ironsmiths in India began using the imported iron to manufacture utensils and implements. This inevitably lowered the demand for iron produced by local smelters.

By the early twentieth century, the artisans producing iron and steel faced a new competition.



**చిత్రం 13** – మధ్య భారతదేశంలో అగారియాలు – ఇనుము శుద్ధి చేసేవారి సముదాయం, నివసించు ఒక గ్రామం.

*అగారియాల లాంటి కొన్ని సముదాయాలు ఇనుము శుద్ధి చేసే కళలో నైపుణ్యం కలిగి ఉంటారు. పంతొమ్మిదవ శతాబ్దం చివరిలో కరువుల పరంపర భారతదేశంలోని మెట్ట ప్రాంతాలను నాశనం చేసింది. మధ్య భారతదేశంలో ఇనుము శుద్ధి చేసేవారు, చాలా మంది అగారియాలు ఈ పనిని ఆపేశారు. కష్టకాలంలో గ్రామాలు ఖాళీ చేసి మనుగడ కోసం వేరే పనులు వెతుక్కుంటూ వలస వెళ్లారు. వారిలో చాలామంది తిరిగి వారి కొలిమిలో పని చేయలేదు.*

3వ ఆధారం

## విస్తృత పరిశ్రమ

భారత భూవిజ్ఞానశాస్త్ర సర్వే యొక్క నివేదిక ప్రకారం :

భారతదేశంలో ఇనుము కరిగించడం అనేది విస్తృత పరిశ్రమంగా ఉండేది. గంగా, సింధు, బ్రహ్మపుత్రలోని ఒండ్రు ప్రాంతాలలో లోహ వ్యర్థ కుప్పలు లేకుండా ఒక్క జిల్లా కూడా ఉండేది కాదు. మొదటి ఇనుము స్మెల్టర్లు ఖనిజ నిక్షేపాల నుండి తగినంత ధాతువును పొందడంలో ఎటువంటి ఇబ్బందిని ఎదుర్కోలేదు. వీరి పరిశీలన విలువైనదిగా ఏ యూరోపియన్ ఐరన్ మాస్టర్ భావించరు.

పంతొమ్మిదవ శతాబ్దం చివరి నాటికి ఇనుము శుద్ధి చేసే వృత్తి క్షీణిస్తూ వచ్చింది. చాలా గ్రామాల్లో కొలిములన్నీ నిరుపయోగంగా పడి ఉండేవి. ఇనుము ఉత్పత్తి తగ్గింది. ఎందుకు ఇలా జరిగింది?

మీరు చదివినట్లుగా (అధ్యాయం4) నూతన అటవీ చట్టాలు ఒక కారణం. వలస ప్రభుత్వం ప్రజలను రిజర్వు అడవుల్లోకి వెళ్లకుండా నిరోధించినప్పుడు, ఇనుము శుద్ధిచేసేవారు బొగ్గుకోసం కలపను ఎలా తెచ్చుకోగలరు? అటవీ చట్టాలను ధిక్కరిస్తూ, వారు తరచూ అడవుల్లో రహస్యంగా ప్రవేశించి కలపను సేకరించేవారు. అయితే వారు ఈ వృత్తిని చాలాకాలం కొనసాగించలేకపోయారు. చాలామంది తమ వృత్తిని వదిలి, ఇతర జీవనోపాధి కోసం ప్రయత్నించారు.

కొన్ని ప్రాంతాలలో ప్రభుత్వం అడవిలో ప్రవేశించడానికి అనుమతి ఇచ్చింది. అయితే ఇనుము స్మెల్టర్లు వినియోగించే ప్రతి కొలిమికి ఎక్కువ మొత్తంలో అటవీశాఖకు పన్ను చెల్లించవలసి వచ్చేది. ఇది వారి ఆదాయాన్ని తగ్గించేది.

అంతేకాకుండా పంతొమ్మిదవ శతాబ్దం చివరి నాటికి బ్రిటన్ నుండి ఇనుము, ఉక్కు దిగుమతి చేయబడుతుండేది. భారతదేశంలో కమ్మరి వారు దిగుమతి చేసుకున్న ఇనుముతో పాత్రలు, పనిముట్లను తయారు చేసేవారు. ఇది స్థానికంగా ఉత్పత్తి చేసే ఇనుముకు డిమాండ్‌ను తగ్గించింది.

ఇరవయ్యవ శతాబ్దం ప్రారంభంలో ఇనుము–ఉక్కు ఉత్పత్తి చేసే కార్మికులకు కొత్త పోటీ ఎదురైంది.

www.schools360.in

## Iron and steel factories come up in India

The year was 1904. In the hot month of April, Charles Weld, an American geologist and Dorabji Tata, the eldest son of Jamsetji Tata, were travelling in Chhattisgarh in search of iron ore deposits. They had spent many months on a costly venture looking for sources of good iron ore to set up a modern iron and steel plant in India. Jamsetji Tata had decided to spend a large part of his fortune to build a big iron and steel industry in India. But this could not be done without identifying the source of fine quality iron ore.

One day, after travelling for many hours in the forests, Weld and Dorabji came upon a small village and found a group of men and women carrying basketloads of iron ore. These people were the Agarias. When asked where they had found the iron ore, the Agarias pointed to a hill in the distance. Weld and Dorabji reached the hill after an exhausting trek through dense forests. On exploring the hill the geologist declared that they had at last found what they had been looking for. Rajhara Hills had one of the finest ores in the world.

But there was a problem. The region was dry and water – necessary for running the factory – was not to be found nearby. The Tatas had to continue their search for a more suitable place to set up their factory. However, the Agarias helped in the discovery of a source of iron ore that would later supply the Bhilai Steel Plant.

A few years later a large area of forest was cleared on the banks of the river Subarnarekha to set up the factory and an industrial township – Jamshedpur. Here there was water near iron ore deposits. The Tata Iron and Steel Company (TISCO) that came up began producing steel in 1912.

TISCO was set up at an opportune time. All through the late nineteenth century, India was importing steel that was manufactured in Britain. Expansion of the railways in India

**Slag heaps** – The waste left when smelting metal



***Fig. 14*** *– The Tata Iron and Steel factory on the banks of the river Subarnarekha, 1940*

www.schools360.in

## భారతదేశంలో ఇనుము-ఉక్కు కర్మాగారాల ప్రవేశం

అది 1940వ సంవత్సరం. ఏప్రిల్ నెల మండువేసవిలో, అమెరికా భూగర్భ శాస్త్రవేత్త చార్లెస్ వెల్డ్, జమ్‌సెట్జీ టాటా పెద్ద కుమారుడు దొరాబ్జీ టాటా, ఇనుము ధాతువు నిక్షేపాల కోసం ఛత్తీస్‌గఢ్‌లో వెతుకుతూ ప్రయాణిస్తున్నారు. భారతదేశంలో ఆధునిక ఇనుము-ఉక్కు కర్మాగారాన్ని స్థాపించటానికి మేలైన ఇనుప ఖనిజం వనరుల కోసం వారు చాలా నెలలు తీవ్రంగా ప్రయత్నించారు. జమ్ సెట్జీ టాటా భారతదేశంలో పెద్ద ఇనుము-ఉక్కు పరిశ్రమను స్థాపించడానికి తన సంపదలో చాలా భాగాన్ని వెచ్చించాలని నిర్ణయించుకున్నారు. అయితే నాణ్యమైన ఇనుప ఖనిజ వనరులను గుర్తించకుండా ఇది సాధ్యం కాదు.

ఒకరోజు వెల్డ్, దొరాబ్జీ అడవుల్లో ఒక చిన్న గ్రామానికి వచ్చారు. అక్కడ బుట్టలలో ఇనుప ఖనిజాన్ని మోసుకుంటూ వెళుతున్న పురుషులు, మహిళల గుంపును చూశారు. వీరు అగారియాలు. వారిని ఖనిజం ఎక్కడిది అని అడుగగా, అగారియాలు దూరాన ఉన్న ఒక కొండను చూపించారు. వెల్డ్, దొరాబ్జీ దట్టమైన అడవుల గుండా సుదూర ప్రయాణం చేసిన తర్వాత కొండను చేరుకున్నారు. ఆ కొండను అన్వేషించిన తరువాత, వారు వెతుకుతున్నది లభించిందని భూగర్భ శాస్త్రవేత్త ప్రకటించాడు. రాఝారా కొండల్లో ప్రపంచంలోనే అత్యుత్తమ ఖనిజాలు ఉన్నాయి.

కానీ, అక్కడ ఒక సమస్య ఉంది. అది మెట్ట ప్రాంతం. పరిశ్రమ నడపడానికి కావలసిన నీరు అందుబాటులో లేదు. టాటాలు పరిశ్రమ నెలకొల్పేందుకు అనువైన స్థలం కోసం వెతకడం కొనసాగించారు. అయితే భిలాయి ఉక్కు పరిశ్రమకు సరఫరా చేయబడే ఇనుప ఖనిజాలు కనుగొనడంలో అగారియాలు సహాయపడ్డారు.

కొన్ని సంవత్సరాల తర్వాత పరిశ్రమ స్థాపనకు, సువర్ణరేఖ నది ఒడ్డున పెద్ద విస్తీర్ణంలో ఉండే అటవీ ప్రాంతాన్ని తొలగించారు. అదే పారిశ్రామిక పట్టణమైన జెంషెడ్‌పూర్. ఇక్కడ ఇనుప ఖనిజ నిల్వల దగ్గర్లోనే నీరు ఉంది. 1912లో టాటా ఇనుము-ఉక్కు కంపెనీ (TISCO) తన ఉక్కు ఉత్పత్తిని ప్రారంభించింది.

TISCO సరియైన సమయంలోనే ఏర్పాటు చేయబడింది. పంతొమ్మిదవ శతాబ్దం అంతా భారతదేశం, బ్రిటన్‌లో తయారైన ఉక్కును దిగుమతి చేసుకునేది.

**వ్యర్థ లోహ కుప్పలు** – లోహాలను శుద్ధి చేయునపుడు మిగిలిన వ్యర్థాలు



*చిత్రం 14 – 1940లో సువర్ణరేఖ నది తీరాన టాటా ఇనుము-ఉక్కు కర్మాగారం*

www.schools360.in

had provided a huge market for rails that Britain produced. For a long while, British experts in the Indian Railways were unwilling to believe that good quality steel could be produced in India.

By the time TISCO was set up the situation was changing. In 1914 the First World War broke out. Steel produced in Britain now had to meet the demands of war in Europe. So imports of British steel into India declined dramatically and the Indian Railways turned to TISCO for supply of rails. As the war dragged on for several years, TISCO had to produce shells and carriage wheels for the war. By 1919 the colonial government was buying 90 per cent of the steel manufactured by TISCO. Over time TISCO became the biggest steel industry within the British empire.

In the case of iron and steel, as in the case of cotton textiles, industrial expansion occurred only when British imports into India declined and the market for Indian




***Fig. 15** – Expansion at the end of the war*

To meet the demands of the war, TISCO had to expand its capacity and extend the size of its factory. The programme of expansion continued after the war. Here you see new powerhouses and boiler houses being built in Jamshedpur in 1919.

www.schools360.in

భారతదేశంలో రైల్వేల విస్తరణ రైలు పట్టాల ఉత్పత్తికి బ్రిటన్‌కు పెద్ద మార్కెట్‌ను ఏర్పాటు చేసింది. భారతీయ రైల్వేలోని బ్రిటీష్ నిపుణులు భారతదేశం మంచి నాణ్యత గల ఉక్కును ఉత్పత్తి చేయగలదని చాలా కాలం వరకు అంగీకరించలేకపోయారు.

TISCO స్థాపించిన తరువాత పరిస్థితి మారిపోయింది. 1914లో మొదటి ప్రపంచ యుద్ధం ప్రారంభమైంది. బ్రిటన్‌లో ఉత్పత్తి చేసే ఉక్కు ఇప్పుడు యూరప్‌లో యుద్ధ డిమాండ్లను తీర్చవలసి ఉంది. కాబట్టి భారతదేశానికి బ్రిటీష్ ఉక్కు దిగుమతులు తగ్గిపోయాయి. రైళ్ల పట్టాల సరఫరా కోసం భారతీయ రైల్వే TISCO వైపు చూసింది. యుద్ధం చాలా సంవత్సరాలు కొనసాగడంతో TISCO యుద్ధానికి కావలసిన కవచాలు, క్యారేజ్ వీల్స్ ఉత్పత్తి చేయవలసి వచ్చింది. 1919 సంవత్సరం నాటికి వలస ప్రభుత్వం TISCO తయారుచేసిన ఉక్కులో 90శాతం కొనుగోలు చేసేది. క్రమంగా TISCO బ్రిటీష్ సామ్రాజ్యంలో అతి పెద్ద ఉక్కు పరిశ్రమగా మారింది.

నూలు వస్త్రాల విషయంలో వలె ఇనుము–ఉక్కు విషయంలోనూ బ్రిటీష్ దిగుమతులు తగ్గినప్పుడే భారతదేశంలో పారిశ్రామిక విస్తరణ జరిగింది.

***చిత్రం 15*** *– యుద్ధం ముగింపులో విస్తరణ*

యుద్ధ డిమాండ్లను తీర్చడానికి, TISCO, దాని సామర్థ్యాన్ని, కర్మాగార పరిమాణాన్ని విస్తరించవలసి వచ్చింది. విస్తరణ కార్యక్రమం యుద్ధం తర్వాత కూడా కొనసాగింది. ఇక్కడ మీరు 1909లో జంషెడ్పూర్‌లో నిర్మించిన పవర్ హౌస్‌లు, బాయిలర్ హౌస్‌లు చూడవచ్చు.




www.schools360.in

industrial goods increased. This happened during the First World War and after. As the nationalist movement developed and the industrial class became stronger, the demand for government protection became louder. Struggling to retain its control over India, the British government had to concede many of these demands in the last decades of colonial rule.

## *ELSEWHERE*

### *Early years of industrialisation in Japan*

*The history of industrialisation of Japan in the late nineteenth century presents a contrast to that of India. The colonial state in India, keen to expand the market for British goods, was unwilling to support Indian industrialists. In Japan, the state encouraged the growth of industries.*

*The Meiji regime, which assumed power in Japan in 1868, believed that Japan needed to industrialise in order to resist Western domination. So it initiated a series of measures to help industrialisation. Postal services, telegraph, railways, steam powered shipping were developed. The most advanced technology from the West was imported and adapted to the needs of Japan. Foreign experts were brought to train Japanese professionals. Industrialists were provided with generous loans for investment by banks set up the government. Large industries were first started by the government and then sold off at cheap rates to business families.*

*In India colonial domination created barriers to industrialisation. In Japan the fear of foreign conquest spurred industrialisation. But this also meant that the Japanese industrial development from the beginning was linked to military needs.*

www.schools360.in

## Let's recall

1. What kinds of cloth had a large market in Europe?
2. What is *jamdani*?
3. What is *bandanna*?
4. Who are the Agaria?

## Let's imagine

Imagine you are a textile weaver in late-nineteenth-century India. Textiles produced in Indian factories are flooding the market. How would you have adjusted to the situation?

భారతీయ పారిశ్రామిక వస్తువుల మార్కెట్ పెరిగింది. ఇది మొదటి ప్రపంచ యుద్ధ సమయంలోను, దాని తర్వాత జరిగింది. జాతీయ ఉద్యమం విస్తరించడం, పారిశ్రామిక వర్గం వారు బలపడటం తద్వారా ప్రభుత్వ రక్షణ కొరకు డిమాండ్ పెరగడం జరిగింది. బ్రిటీష్ ప్రభుత్వం భారతదేశంపై తన నియంత్రణను నిలుపుకోవడానికి పోరాడుతూ, తన చివరి దశాబ్దాల వలసపాలనలో ఈ డిమాండ్లను చాలా వరకు అంగీకరించవలసి వచ్చింది.

## వేరేచోట

### *జపాన్ పారిశ్రామికీకరణలో ప్రారంభ దశ*

*పంతొమ్మిదవ శతబ్దం చివరలో జపాన్ పారిశ్రామికీకరణ చరిత్ర, జపాన్‌కు భారతదేశానికి గల వ్యత్యాసాన్ని తెలియజేస్తుంది. వలసరాజ్యమైన ఇంగ్లాండ్ భారతదేశంలో తన వస్తువులకు మార్కెట్‌ను విస్తరించుకోవడానికి ఆసక్తి చూపేది. అది భారతీయ పారిశ్రామికవేత్తలకు మద్దతివ్వడానికి సుముఖంగాలేదు. జపాన్‌లో ప్రభుత్వమే పరిశ్రమల అభివృద్ధిని ప్రోత్సహించింది.*

*1868లో జపాన్‌లో మీజీ అధికారం చేపట్టాక పాశ్చాత్య ఆధిపత్యాన్ని నిరోధించేందుకు జపాన్‌లో పారిశ్రామికీకరణ అవసరమని విశ్వసించింది. కాబట్టి పారిశ్రామికీకరణకు సహాయపడడం కోసం వరుస చర్యలు చేపట్టింది. పోస్టల్ సేవలు, టెలిగ్రాఫ్, రైల్వేలు, ఆవిరితో నడిచే ఓడల వంటివి అభివృద్ధి చేయబడ్డాయి. పశ్చిమం నుండి అత్యంత అధునాతన సాంకేతికతను దిగుమతి చేసుకొని, జపాన్ అవసరాలకు వినియోగించడం జరిగింది. జపాన్ నిపుణులకు శిక్షణ ఇచ్చేందుకై విదేశీ నిపుణులను తీసుకువచ్చింది. ప్రభుత్వం ఏర్పాటు చేసిన బ్యాంకుల ద్వారా పారిశ్రామికవేత్తలకు పెట్టుబడుల కోసం ఉదారంగా రుణాలు అందించింది. మొదటగా ప్రభుత్వం భారీ పరిశ్రమలు ప్రారంభించి తర్వాత వాటిని తక్కువ ధరలకు వ్యాపారకుటుంబాలకు విక్రయించింది.*

*భారతదేశంలో మాత్రం వలసవాద ఆధిపత్యం పారిశ్రామికీకరణకు అడ్డంకులు సృష్టించింది. విదేశీ ఆక్రమణ భయం జపాన్‌లో పారిశ్రామికీకరణను ప్రేరేపించింది. దీని అర్థం జపాన్ పారిశ్రామిక అభివృద్ధి మొదటి నుండి సైనిక అవసరాలతో ముడిపడి ఉంది.*

www.schools360.in

## గుర్తు చేసుకుందాం

1. ఏ రకపు వస్త్రాలకు యూరోప్ లో అధిక మార్కెట్ ఉండేది?
2. జమ్దాని అనగానేమి?
3. బాంధన్నా అనగానేమి?
4. అగారియాలు ఎవరు?

## ఊహించుకుందాం

నీవు పంతొమ్మిదవ శతాబ్దపు చివరిలో భారతదేశంలోని వస్త్ర నేతగానిగా ఊహించుకోండి. భారతీయ కర్మాగారాల్లో ఉత్పత్తి అయ్యే వస్త్రాలు మార్కెట్‌ను ముంచెత్తుతున్నాయి. నీవు ఈ పరిస్థితికి ఎలా సర్దుబాటు చేసుకోగలిగేవాడివి?

5. Fill in the blanks:

   (a) The word chintz comes from the word _________.

   (b) Tipu's sword was made of_________ steel.

   (c) India's textile exports declined in the _________ century.

## Let's discuss

6. How do the names of different textiles tell us about their histories?
7. Why did the wool and silk producers in England protest against the import of Indian textiles in the early eighteenth century?
8. How did the development of cotton industries in Britain affect textile producers in India?
9. Why did the Indian iron smelting industry decline in the nineteenth century?
10. What problems did the Indian textile industry face in the early years of its development?
11. What helped TISCO expand steel production during the First World War?

www.schools360.in

## Let's do

12. Find out about the history of any craft around the area you live. You may wish to know about the community of craftsmen, the changes in the techniques they use and the markets they supply. How have these changed in the past 50 years?
13. On a map of India, locate the centres of different crafts today. Find out when these centres came up.

5. ఖాళీలను పూరింపుము

(ఎ) చింట్జ్ అను పదం __________ పదం నుండి ఉద్భవించింది

(బి) టిప్పు కత్తి __________ ఉక్కుతో తయారుచేయబడింది.

(సి) _________ శతాబ్దం నుండి భారతదేశ వస్త్రాల ఎగుమతి క్షీణించింది.

## చర్చించుకుందాం

6. వివిధ వస్త్రాల పేర్లు, వాటి చరిత్రలను ఎలా చెబుతాయి?

7. పద్దెనిమిదవ శతాబ్దం ప్రారంభంలో ఇంగ్లాండులోని ఉన్ని, పట్టు ఉత్పత్తిదారులు భారతీయ వస్త్రాల ఎగుమతులను ఎందుకు వ్యతిరేకించారు?

8. బ్రిటన్ లో నూలు పరిశ్రమల అభివృద్ధి భారతీయ వస్త్ర ఉత్పత్తిదారులపై ఎలా ప్రభావం చూపింది?

9. పంతొమ్మిదవ శతబ్దంలో భారతదేశ ఇనుము శుద్ధిపరిశ్రమ ఎందుకు క్షీణించింది?

10. భారతదేశ వస్త్ర పరిశ్రమ అభివృద్ధి తొలిదశలో ఎలాంటి సమస్యలు ఎదుర్కొంది?

11. మొదటి ప్రపంచ యుద్ధ సమయంలో TISCO ఉక్కు ఉత్పత్తి విస్తరణకు తోడ్పడిన అంశాలు ఏవి?

## చేద్దాం

12. మీరు నివసించే ప్రాంతంలోని ఏదేని కళల చరిత్రను కనుగొనండి. మీరు కళాకారుల సముదాయం గురించి, వారు ఉపయోగించే పద్ధతులు, వారు సరఫరా చేయు మార్కెట్లో వచ్చిన మార్పుల గురించి తెలుసుకోవాలని కోరుకోవచ్చు? గత 50 సంవత్సరాలలో ఇవన్నీ ఎలా మారాయి?

13. ఇప్పుడున్న వివిధ రకాల కళల యొక్క కేంద్రాలను భారతదేశ పటంపై చూపించండి. ఈ కేంద్రాలు ఎప్పుడు మొదలైనవో కనుగొనండి.

www.schools360.in

# 7 Civilising the "Native", Educating the Nation

0864CH07

In the earlier chapters you have seen how British rule affected rajas and nawabs, peasants and tribals. In this chapter we will try and understand what implication it had for the lives of students. For, the British in India wanted not only territorial conquest and control over revenues. They also felt that they had a cultural mission: they had to "civilise the natives", change their customs and values.

What changes were to be introduced? How were Indians to be educated, "civilised", and made into what the British believed were "good subjects"? The British could find no simple answers to these questions. They continued to be debated for many decades.

**Linguist** – Someone who knows and studies several languages

www.schools360.in

## How the British saw Education

Let us look at what the British thought and did, and how some of the ideas of education that we now take for granted evolved in the last two hundred years. In the process of this enquiry we will also see how Indians reacted to British ideas, and how they developed their own views about how Indians were to be educated.

### The tradition of Orientalism

In 1783, a person named William Jones arrived in Calcutta. He had an appointment as a junior judge at the Supreme Court that the Company had set up. In addition to being an expert in law, Jones was a **linguist**. He had studied Greek and Latin at Oxford, knew French and English, had picked up Arabic from a friend, and had also learnt Persian. At Calcutta, he began spending many hours a day with pandits who taught him the subtleties of Sanskrit language, grammar and



***Fig. 1*** – *William Jones learning Persian*

# 7 "స్థానికులను" నాగరికులుగా చేయుట, దేశానికి విద్యను అందించడం

T4B4D6

రాజులు, నవాబులు, రైతులు, గిరిజనులను బ్రిటీష్ వారి పాలన ఎలా ప్రభావితం చేసిందో గత అధ్యాయాలలో మీరు చూశారు. ఈ అధ్యాయంలో మనం బ్రిటీష్ వారి పరిపాలన విద్యార్థుల జీవితాలపై ఎలా ప్రభావం చూపిందో అర్థం చేసుకోవడానికి ప్రయత్నిద్దాం. బ్రిటీష్ వారు భూభాగాలను జయించడమేకాక, ఆదాయాలపై కూడా నియంత్రణ సాధించాలని భావించారు. వారు సంస్కృతి పరంగా స్థానికులను నాగరికులుగా చేయాలని వారి ఆచారాలను, విలువలను మార్చాలని భావించారు.

బ్రిటీష్ వారు ఏ మార్పులు ప్రవేశపెట్టాలి? భారతీయులను విద్యావంతులుగా, "నాగరికులు"గా, బ్రిటీష్ వారి దృష్టిలో "ఉత్తములుగా" తయారు చేయడం ఎలా? అనే దానికి సమాధానం దొరకడం కష్టమైంది. అనేక దశాబ్దాలుగా వారికి వీటిపై చర్చలు జరిగాయి.

**బహుభాషావేత్త :** అనేక భాషలను అధ్యయనం చేసిన వ్యక్తి.

www.schools360.in

## బ్రిటీష్ వారి దృక్పథంలో విద్య:

ఇప్పుడు బ్రిటీష్ వారి ఆలోచనలను, ఆచరణలను పరిశీలిద్దాం. మనం విద్య గురించి సాధారణమైనదిగా నేడు భావిస్తున్న కొన్ని భావనలు గత 200 సంవత్సరాలలో ఎలా పరిణామం చెందాయో కూడా చూద్దాం! ఈ క్రమంలో బ్రిటీష్ వారి ఆలోచనలకు భారతీయులు స్పందించి, వారి సొంత అభిప్రాయాలను ఎలా అభివృద్ధి పరచుకుని విద్యావంతులవ్వాలని భావించారో కూడా మనం తెలుసుకుందాం.

### ప్రాచ్య వాద సంప్రదాయం

1783లో విలియం జోన్స్ అనే వ్యక్తి కలకత్తాకు వచ్చారు. అతడు కంపెనీవారు స్థాపించిన సుప్రీంకోర్టులో జూనియర్ జడ్జిగా నియమించబడ్డారు. ఇతడు న్యాయశాస్త్ర కోవిదుడే కాకుండా గొప్ప **బహుభాషావేత్త** కూడా. జోన్స్ గ్రీకు, లాటిన్ భాషలను ఆక్స్‌ఫర్డ్ విశ్వవిద్యాలయంలో అధ్యయనం చేశారు. ఇతనికి ఫ్రెంచ్, ఇంగ్లీష్ భాషలలో కూడా ప్రావీణ్యం ఉంది. పర్షియన్, అరబిక్ భాషలను తన స్నేహితునుంచి నేర్చుకున్నారు. అతడు కలకత్తాలో సంస్కృతం, వ్యాకరణం, కవిత్వాలలోని సూక్ష్మాలు నేర్పించే పండితులతో చర్చిస్తూ గంటల తరబడి గడిపేవారు.



*చిత్రం 1* – పర్షియన్ నేర్చుకుంటున్న విలియం జోన్స్



***Fig. 2*** *– Henry Thomas Colebrooke*

He was a scholar of Sanskrit and ancient sacred writings of Hinduism.

poetry. Soon he was studying ancient Indian texts on law, philosophy, religion, politics, morality, arithmetic, medicine and the other sciences.

Jones discovered that his interests were shared by many British officials living in Calcutta at the time. Englishmen like Henry Thomas Colebrooke and Nathaniel Halhed were also busy discovering the ancient Indian heritage, mastering Indian languages and translating Sanskrit and Persian works into English. Together with them, Jones set up the Asiatic Society of Bengal, and started a journal called *Asiatick Researches.*

Jones and Colebrooke came to represent a particular attitude towards India. They shared a deep respect for ancient cultures, both of India and the West. Indian civilisation, they felt, had attained its glory in the ancient past, but had subsequently declined. In order to understand India it was necessary to discover the sacred and legal texts that were produced in the ancient period. For only those texts could reveal the real ideas and laws of the Hindus and Muslims, and only a new study of these texts could form the basis of future development in India.

So Jones and Colebrooke went about discovering ancient texts, understanding their meaning, translating them, and making their findings known to others. This project, they believed, would not only help the British learn from Indian culture, but it would also help Indians rediscover their own heritage, and understand the lost glories of their past. In this process the British would become the guardians of Indian culture as well as its masters.

Influenced by such ideas, many Company officials argued that the British ought to promote Indian rather than Western learning. They felt that institutions should be set up to encourage the study of ancient Indian texts and teach Sanskrit and Persian literature and poetry. The officials also thought that Hindus and Muslims ought to be taught what they were already familiar with, and what they valued and treasured, not subjects that were alien to them. Only then, they believed, could the British hope to win a place in the hearts of the "natives"; only then could the alien rulers expect to be respected by their subjects.

With this object in view a **madrasa** was set up in Calcutta in 1781 to promote the study of Arabic, Persian and Islamic law; and the Hindu College was established in Benaras in 1791 to encourage the study of ancient Sanskrit texts that would be useful for the administration of the country.

**Madrasa** – An Arabic word for a place of learning; any type of school or college

www.schools360.in

అతికొద్ది కాలంలోనే అతడు ప్రాచీన భారతీయ గ్రంథాలైన న్యాయ శాస్త్రం, తత్వశాస్త్రం, మతం, రాజనీతి శాస్త్రం, నైతికత, అంకగణితం, వైద్యం, ఇతర శాస్త్రాలను అధ్యయనం చేశారు.



*చిత్రం 2* – హెన్రీ థామస్ కోల్‌బ్రూక్

ఇతను పురాతన ఆధ్యాత్మిక సాహిత్యంలో, సంస్కృతంలో గొప్ప పండితుడు

ఆ కాలంలో కలకత్తాలో నివసిస్తున్న చాలా మంది బ్రిటీష్ అధికారులు తనలానే ఆలోచిస్తున్నారని జోన్స్ గ్రహించారు. హెన్రీ థామస్ కోల్‌బ్రూక్, నథానియల్ హాల్హెడ్ వంటి ఆంగ్లేయులు కూడా ప్రాచీన భారతీయ వారసత్వాన్ని పరిశోధించడంలో, భారతీయ భాషలలో ప్రావీణ్యం సంపాదించడంలో, సంస్కృతం, పర్షియన్ రచనలను ఆంగ్లభాషలోకి తర్జుమాచేయడంలో తీరిక లేకుండా కాలం గడిపేవారు. వారితో కలిసి జోన్స్ "ఏషియాటిక్ సొసైటీ ఆఫ్ బెంగాల్"ను స్థాపించి, "ఏషియాటిక్ రీసెర్చ్‌లు" అనే పత్రికను ప్రారంభించారు. జోన్స్, కోల్‌బ్రూక్‌లు భారత దేశం పట్ల ఒక ప్రత్యేక వైఖరిని కలిగి ఉన్నారు. వారికి భారత, పాశ్చాత్య, ప్రాచీన సంస్కృతుల పట్ల అపారమైన గౌరవం ఉండేది. భారతీయ నాగరికత పురాతన కాలంలో అత్యున్నత వైభవ శిఖరాలను అధిరోహించిందని, ఆ తరువాత క్రమేణ క్షీణించిందని వారు భావించారు. భారతదేశాన్ని అర్థం చేసుకోవడానికి ప్రాచీన, ఆధ్యాత్మిక, న్యాయ శాస్త్ర గ్రంథాలను అధ్యయనం చేయాలని భావించారు. ఆ గ్రంథాలు మాత్రమే హిందూ, ముస్లింల వాస్తవికమైన ఆలోచనలను, చట్టాలను బహిర్గతం చేయగలవు. ఈ గ్రంథాల నూతన అధ్యయనం అనేది భారతదేశాభివృద్ధికి పునాది.

అందువలన జోన్స్, కోల్‌బ్రూక్‌లు పురాతన గ్రంథాల అర్థాన్ని అవగాహన చేసుకొని, వాటిని తర్జుమా చేసి, వాటిపై చేసిన పరిశోధనలను ఇతరులకు తెలియపరిచారు. ఈ ప్రయత్నం వలన బ్రిటీష్ వారు భారతీయ సంస్కృతిని అవగాహన పరుచుకోవడమే కాక భారతీయులు తమ వారసత్వాన్ని పునరన్వేషించుకోవడానికి, కోల్పోయిన పూర్వవైభవాన్ని తెలుసుకోగలగడానికి సహాయపడుతుందని భావించారు. ఈ క్రమంలో బ్రిటీష్ వారు భారతీయ సంస్కృతికి సంరక్షకులుగా, దానిలో ప్రవీణులుగా మారతారు.

ఇటువంటి ఆలోచనల ద్వారా ప్రభావితమైన అనేకమంది కంపెనీ అధికారులు బ్రిటీష్ వారి పాశ్చాత్య విద్య కంటే భారతీయ విద్యను ప్రోత్సహించాలని వాదించారు. ప్రాచీన భారతీయ గ్రంథాల అధ్యయనానికి కొన్ని సంస్థలు ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. ఆ సంస్థలలో సంస్కృతం, పర్షియన్‌భాషల సాహిత్యం, కవిత్వాలను బోధించేందుకు ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. హిందువులకు, ముస్లింలకు పరిచయంలో ఉన్న, విలువైనవిగా భావిస్తున్న విషయాలను బోధించాలని, వారికి పరిచయం కాని విదేశీ విషయాలను బోధించరాదని అధికారులు భావించారు. అప్పుడే బ్రిటీష్ వారు స్థానికుల హృదయాలను గెలుచుకోగలరని, అప్పుడు మాత్రమే పరాయి పాలకులైన తాము భారతీయుల ఆదరాభిమానాలను చూరగొనగలమని భావించారు.

ఈ ఉద్దేశ్యంతోనే అరబిక్, పర్షియన్, ఇస్లామిక్ చట్టాల అధ్యయనాన్ని ప్రోత్సహించడానికి 1781లో కలకత్తాలో ఒక **మదర్సా** స్థాపించబడింది. ప్రాచీన సంస్కృత గ్రంథాల అధ్యయనానికి 1791లో బెనారస్‌లో హిందూ కళాశాలను స్థాపించారు. ఇది దేశ పరిపాలనకు దోహదపడుతుందని భావించారు.

**మదర్సా** – విద్యను అభ్యసించే ప్రదేశమును తెలిపే అరబిక్ పదము. ముస్లింల పాఠశాల లేదా కళాశాల

www.schools360.in



***Fig. 3** – Monument to Warren Hastings, by Richard Westmacott, 1830, now in Victoria Memorial in Calcutta*

This image represents how **Orientalists** thought of British power in India. You will notice that the majestic figure of Hastings, an enthusiastic supporter of the Orientalists, is placed between the standing figure of a pandit on one side and a seated **munshi** on the other side. Hastings and other Orientalists needed Indian scholars to teach them the **"vernacular"** languages, tell them about local customs and laws, and help them translate and interpret ancient texts. Hastings took the initiative to set up the Calcutta Madrasa, and believed that the ancient customs of the country and Oriental learning ought to be the basis of British rule in India.

Not all officials shared these views. Many were very strong in their criticism of the Orientalists.

### "Grave errors of the East"

From the early nineteenth century many British officials began to criticise the Orientalist vision of learning. They said that knowledge of the East was full of errors and unscientific thought; Eastern literature was non-serious and light-hearted. So they argued that it was wrong on the part of the British to spend so much effort in encouraging the study of Arabic and Sanskrit language and literature.

James Mill was one of those who attacked the Orientalists. The British effort, he declared, should not be to teach what the natives wanted, or what they respected, in order to please them and "win a place in their heart". The aim of education ought to be to teach what was useful and practical. So Indians should be made familiar with the scientific and technical advances that the West had made, rather than with the poetry and sacred literature of the Orient.

By the 1830s the attack on the Orientalists became sharper. One of the most outspoken and influential of such critics of the time was Thomas Babington Macaulay. He saw India as an uncivilised country that needed to be civilised. No branch of Eastern knowledge, according to him could be compared to what England had produced. Who could deny, declared Macaulay, that

**Orientalists** – Those with a scholarly knowledge of the language and culture of Asia

***Munshi*** – A person who can read, write and teach Persian

**Vernacular** – A term generally used to refer to a local language or dialect as distinct from what is seen as the standard language. In colonial countries like India, the British used the term to mark the difference between the local languages of everyday use and English – the language of the imperial masters.

www.schools360.in

*చిత్రం 3 – 1830లో రిచర్డ్ వెస్ట్ మాకోట్‌చే స్థాపించబడిన వారన్ హేస్టింగ్స్ స్మారక చిహ్నం. ఇప్పుడు ఇది కలకత్తాలోని విక్టోరియా మెమోరియల్‌లో ఉంది.*

భారతదేశంలో బ్రిటీష్ వారి అధికారం గురించి **ప్రాచ్యవాదులు** ఎలా భావించారనేది ఈ చిత్రం సూచిస్తుంది. ఇక్కడ ఔత్సాహిక ప్రోత్సాహకుడైన హేస్టింగ్స్ యొక్క గొప్ప విగ్రహాన్ని మీరు గమనించవచ్చు. ఇది ఒక వైపు నిలబడిన పండితునికి ఇంకొక వైపు కూర్చున్న **మున్షి**కి మధ్య ఉంది. ఇక్కడ హేస్టింగ్స్, ఇతర ప్రాచ్య వాదులకు **స్థానిక** భాషలు బోధించడానికి, స్థానిక ఆచారాలు, చట్టాల గురించి చెప్పటానికి, పురాతన గ్రంథాలను అనువదించడానికి, వాటిని అర్థం చేసుకోవటంలో సహాయం చేయడానికి భారతీయ పండితులు అవసరం అయ్యారు. హేస్టింగ్స్ కలకత్తాలో మదర్సా స్థాపించడానికి చొరవ తీసుకున్నాడు. దేశంలోని పురాతన ఆచారాలు, ప్రాచ్య విద్యా విధానము భారతదేశంలోని బ్రిటీష్ పాలనకు ఆధారం కావాలని నమ్మాడు.



అధికారులందరూ ఈ అభిప్రాయాలతో ఏకీభవించలేదు. చాల మంది ప్రాచ్య వాదులను చాలా తీవ్రంగా విమర్శించేవారు.

## ప్రాచ్యుల భయంకరమైన తప్పులు

19వ శతాబ్దం ప్రారంభం నుండి చాలామంది బ్రిటీష్ అధికారులు ప్రాచ్యవాదుల అభ్యసన దృక్పథాన్ని విమర్శించడం ప్రారంభించారు. ప్రాచ్య వాదుల జ్ఞానము అశాస్త్రీయమైన ఆలోచనలతో, లోపాలతో నిండిఉందని, పాశ్చాత్యుల సాహిత్యంలా గంభీరంగా కాకుండా పసలేనిదిగా ఉందేదని వారు చెప్పారు. కాబట్టి అరబిక్, సంస్కృత భాషాసాహిత్యాలను అధ్యయనం చేయటానికి, ప్రోత్సహించడానికి బ్రిటీష్ వారు ఎక్కువ కృషి చేయటం తప్పు అని వారు వాదించారు.

ప్రాచ్య వాదులపై దాడి చేసిన వారిలో జేమ్స్ మిల్ ఒకరు. బ్రిటీష్ వారు భారతీయుల హృదయాలలో స్థానం పొందటానికి వారిని సంతోష పెట్టడానికి వారు కోరుకున్నది వారు గౌరవించేది ఇవ్వకూడదని, కోరుకున్నది బోధించకూడదని జేమ్స్ మిల్ ప్రకటించాడు. ఆచరణాత్మకంగా, ఉపయోగకరంగా ఉండే విషయాలను బోధించడమే విద్య యొక్క లక్ష్యం. కాబట్టి భారతీయులకు ప్రాచ్య దేశాల కవిత్వం, ఆధ్యాత్మిక సాహిత్యాలను గురించి కాకుండా పశ్చిమ దేశాలు సాధించిన శాస్త్ర, సాంకేతిక పురోగతిని బాగా నేర్చుకునేలా చేయాలి.

1830 నాటికి ప్రాచ్య వాదులపై దాడి మరింత తీవ్రమైంది. ఆ కాలంలో ఆంగ్ల విమర్శకులలో అత్యంత నిస్సంకోచంగా భావాలను బహిర్గతం చేసిన ప్రభావవంతమైన ఆంగ్ల విమర్శకులలో థామస్ బాబింగ్టన్ మెకాలే ఒకరు. ఇతను భారతదేశాన్ని అనాగరిక దేశంగా భావించి, భారతీయులను నాగరికులుగా చేయాలన్నాడు. ఇంగ్లాండ్ సాధించిన విజ్ఞానమును భారతదేశపు ఏ శాస్త్రజ్ఞానంతోను సరి పోల్చలేనంత గొప్పదని భావించాడు.

**ప్రాచ్యవాదులు** – ఆసియా భాష, సంస్కృతి నందు పాండిత్యం ఉన్నవారు

**మున్షి** – పర్షియన్ చదవగల, రాయగల బోధించగల వ్యక్తి

**స్థానిక భాష :** సాధారణంగా ప్రామాణిక భాషకు భిన్నంగా స్థానిక ప్రజలు మాట్లాడే బాషను లేదా మాండలికాన్ని సూచిస్తుంది. భారతదేశం లాంటి వలస దేశాలలో రోజువారి మాట్లాడే స్థానిక భాషలకు, బ్రిటీష్ అధికారులు మాట్లాడే భాషకు గల వ్యత్యాసాన్ని తెలియజేయడానికి బ్రిటీష్ వారు ఈ పదమును ఉపయోగించేవారు.

www.schools360.in



*Fig. 4 – Thomas Babington Macaulay in his study*

"a single shelf of a good European library was worth the whole native literature of India and Arabia". He urged that the British government in India stop wasting public money in promoting Oriental learning, for it was of no practical use.

With great energy and passion, Macaulay emphasised the need to teach the English language. He felt that knowledge of English would allow Indians to read some of the finest literature the world had produced; it would make them aware of the developments in Western science and philosophy. Teaching of English could thus be a way of civilising people, changing their tastes, values and culture.

Following Macaulay's minute, the English Education Act of 1835 was introduced. The decision was to make English the medium of instruction for higher education, and to stop the promotion of Oriental institutions like the Calcutta Madrasa and Benaras Sanskrit College. These institutions were seen as "temples of darkness that were falling of themselves into decay". English textbooks now began to be produced for schools.

**Source 1**

## Language of the wise?

Emphasising the need to teach English, Macaulay declared:

> All parties seem to be agreed on one point, that the dialects commonly spoken among the natives … of India, contain neither literary nor scientific information, and are, moreover, so poor and rude that, until they are enriched from some other quarter, it will not be easy to translate any valuable work into them …

*From Thomas Babington Macaulay, Minute of 2 February 1835 on Indian Education*

### Education for commerce

In 1854, the Court of Directors of the East India Company in London sent an educational despatch to the Governor-General in India. Issued by Charles Wood, the President of the Board of Control of the Company, it has come to be known as Wood's Despatch. Outlining the educational policy that was to be followed in India, it emphasised once again the practical benefits of a system of European learning, as opposed to Oriental knowledge.

One of the practical uses the Despatch pointed to was economic. European learning, it said, would enable Indians to recognise the advantages that flow from the expansion of trade and commerce, and make them see the importance of developing the resources of the country. Introducing them to European ways of life, would change their tastes and desires, and create a demand for British goods, for Indians would begin to appreciate and buy things that were produced in Europe.

www.schools360.in



*చిత్రం 4 – థామస్ బాబింగ్టన్ మెకాలే*

యూరప్‌లోని మంచి గ్రంథాలయపు ఒక అరలోని సాహిత్యంతో భారత, అరబిక్ దేశాల సాహిత్యం మొత్తంతో సమానమవుతుందని తనను వ్యతిరేకించిన వారితో మెకాలే అన్నారు. ఎటువంటి ఆచరణాత్మకం కాని ప్రాచ్యవిద్యపై భారతదేశంలోని బ్రిటీష్ ప్రభుత్వం ప్రజాధనాన్ని వృధాగా ఖర్చు చేయరాదని కోరారు.

మెకాలే ఆంగ్ల భాషను బోధించవలసిన అవసరాన్ని నొక్కి వక్కాణించారు. భారతీయులకు యావత్ ప్రపంచపు అత్యుత్తమ సాహిత్యాన్ని చదవటానికి ఇంగ్లీష్ భాషా పరిజ్ఞానం అవసరం అని, అది వారికి పాశ్చాత్య దేశాల విజ్ఞానశాస్త్రపు, తత్వశాస్త్రపు పురోగతిని తెలుసుకునేలా చేస్తుందని ఆయన అభిప్రాయపడ్డారు. ప్రజలను నాగరికులుగా చేయడానికి వారి యొక్క అభిరుచులను, విలువలను, సంస్కృతిని మార్చడానికి ఆంగ్ల బోధన ఒక రహదారి.

1వ ఆధారం

**మేధావుల భాష**

ఇంగ్లీషు బోధించవలసిన అవసరాన్ని నొక్కి చెబుతూ, మెకాలే ఇలా ప్రకటించాడు:

> భారతదేశంలోని స్థానికులలో సాధారణంగా మాట్లాడే మాండలికాలలో...సాహిత్యపరమైన లేదా శాస్త్రీయ సమాచారం ఉండదని, అది చాలా పేలవంగా మొరటుగా ఉంటుందని అన్నివర్గాలవారు ఏకాభిప్రాయానికి వచ్చారు. ఏదైనా విలువైన సమాచారాన్ని వాటిలోకి తర్జుమాచేయడం సులభం కాదు...
>
> *థామస్ బాబింగ్టన్ మెకాలే, మినిట్ ఆఫ్ 2 ఫిబ్రవరి, 1835 భారతీయ విద్య.*

మెకాలే సూచనలననుసరించి 1835 ఆంగ్లవిద్యా చట్టం ప్రవేశపెట్టబడింది. ఉన్నత విద్య కోసం ఆంగ్లాన్ని బోధనా మాధ్యమంగా మార్చాలని, కలకత్తా మదర్సా, బెనారస్ సంస్కృత కళాశాల వంటి ప్రాచ్య సంస్థలకు ప్రోత్సాహాన్ని నిలిపివేయాలని నిర్ణయం తీసుకున్నారు. అవి "అంధకార మందిరాలని, ఆ సంస్థలు వాటంతటవే శిథిలావస్థకు చేరి అంతర్ధానమవుతాయని" భావించారు. అప్పటి నుండి పాఠశాలకు ఆంగ్ల పాఠ్యపుస్తకాలను తయారు చేయడం ప్రారంభించారు.

## వ్యాపారాభివృద్ధికి విద్య

1854లో లండన్‌లోని ఈస్ట్ ఇండియా కంపెనీకి చెందిన బోర్డ్ ఆఫ్ డైరెక్టర్ల అధ్యక్షుడైన చార్లెస్ ఉడ్ భారతదేశపు గవర్నర్ జనరల్‌ను ఉద్దేశించి విద్యాపరమైన సందేశాన్ని జారీ చేసారు. అందువలన ఈ సందేశం "ఉడ్స్ డిస్పాచ్"గా పిలవబడింది. ప్రాచ్యవాదుల విద్యా విధానానికి విరుద్ధంగా భారతదేశంలో అనుసరించాల్సిన విద్యా విధానాన్ని వివరిస్తూ యూరోపియన్ అభ్యసనా పద్ధతి యొక్క ఆచరణాత్మక ప్రయోజనాలను మరొకసారి నొక్కి చెప్పింది.

ఉడ్స్ డిస్పాచ్ సూచించిన ఆచరణాత్మక ప్రయోజనాలలో ఒకటి ఆర్థికపరమైనది. యూరోపియన్ విద్య వలన భారతీయులు వ్యాపార, వాణిజ్యాభివృద్ధిలో కలిగే ప్రయోజనాలను గుర్తించగలుగుతారు. దేశ వనరుల అభివృద్ధి యొక్క ప్రాధాన్యతను గుర్తించగలుగుతారు. యూరోపియన్ జీవన విధానాలను వారికి పరిచయం చేయడం ద్వారా వారి అభిరుచులు, కోరికలు మారుతాయి, బ్రిటీష్ వస్తువులకు డిమాండ్ పెరుగుతుంది. దీనితో భారతీయులు ఐరోపా వస్తువుల పట్ల మక్కువ చూపి కొనుగోలు చేయటం ప్రారంభిస్తారు.

www.schools360.in

Wood's Despatch also argued that European learning would improve the moral character of Indians. It would make them truthful and honest, and thus supply the Company with civil servants who could be trusted and depended upon. The literature of the East was not only full of grave errors, it could also not instill in people a sense of duty and a commitment to work, nor could it develop the skills required for administration.

Following the 1854 Despatch, several measures were introduced by the British. Education departments of the government were set up to extend control over all matters regarding education. Steps were taken to establish a system of university education. In 1857, while the sepoys rose in revolt in Meerut and Delhi, universities were being established in Calcutta, Madras and Bombay. Attempts were also made to bring about changes within the system of school education.

**Activity**

**Imagine you are living in the 1850s. You hear of Wood's Despatch. Write about your reactions.**

**Source 2**

## An argument for European knowledge

Wood's Despatch of 1854 marked the final triumph of those who opposed Oriental learning. It stated:

> We must emphatically declare that the education which we desire to see extended in India is that which has for its object the diffusion of the improved arts, services, philosophy, and literature of Europe, in short, European knowledge.

*Fig. 5 – Bombay University in the nineteenth century*



www.schools360.in

యూరోపియన్ విద్య భారతీయుల నైతికతను మెరుగుపరుస్తుందని, వారిని సత్యవాదులుగా, నిజాయితీపరులుగా చేస్తుందని, తద్వారా అవసరమైన నిజాయితీపరులైన సేవకులు తయారవుతారని ఉడ్స్ డిస్పాచ్ భావించింది. ప్రాచ్య సాహిత్యం తీవ్రమైన లోపాలతో నిండి ఉండటమే కాక, అది ప్రజలలో కర్తవ్య భావాన్ని, పని పట్ల నిబద్ధతను కలిగించ లేదు, పరిపాలనకు అవసరమైన నైపుణ్యాలను కూడ పెంపొందించలేదు.

1854లో ఉడ్స్ డిస్పాచ్‌ను అమలుచేస్తూ బ్రిటీష్ వారు అనేక చర్యలు తీసుకున్నారు. విద్యా సంబంధమైన అన్ని విషయాలను నియంత్రించడానికి విద్యా శాఖలను ఏర్పాటు చేశారు. విశ్వవిద్యాలయాల విద్యా వ్యవస్థ ఏర్పాటుకు చర్యలు చేపట్టారు. 1857లో సిపాయిల తిరుగుబాటు మీరట్, ఢిల్లీలో జరుగుతూ ఉన్నప్పుడు కలకత్తా, మద్రాసు, బొంబాయిలలో విశ్వవిద్యాలయాలు స్థాపించబడుతూ ఉన్నాయి. పాఠశాల విద్యా వ్యవస్థలో కూడా మార్పులు తీసుకురావడానికి ప్రయత్నాలు జరిగాయి.

2వ ఆధారం

### యూరోపియన్ జ్ఞానం కోసం ఒక వాదన

ప్రాచ్య విద్యా విధానాన్ని వ్యతిరేకించిన వారి యొక్క చివరి విజయంగా 1854 ఉడ్స్ డిస్పాచ్‌ను గుర్తించవచ్చు. ఇది ఏం చెబుతోందంటే:

భారతదేశంలో విస్తరింపచేయాలని మనం కోరుకునే విద్యలో యూరోపియన్‌ల, మెరుగైన కళలు, సేవలు, తత్వశాస్త్రం, సాహిత్యం, సంక్షిప్తంగా ఐరోపా వారి విజ్ఞానం మిళితమై ఉందని మనం గట్టిగా ప్రకటించాలి.

### కృత్యం

మీరు 1850లలో పేద కుటుంబంలో నివసిస్తున్నట్లు ఊహించుకోండి. మీరు ఉడ్స్ డిస్పాచ్ గురించి విన్నారు. మీరు ఎలా స్పందిస్తారు?

*చిత్రం 5 – 19వ శతాబ్దంలో బొంబాయి విశ్వవిద్యాలయం*



www.schools360.in

## The demand for moral education



***Fig. 6** – William Carey was a Scottish missionary who helped establish the Serampore Mission*

The argument for practical education was strongly criticised by the Christian missionaries in India in the nineteenth century. The missionaries felt that education should attempt to improve the moral character of the people, and morality could be improved only through Christian education.

Until 1813, the East India Company was opposed to missionary activities in India. It feared that missionary activities would provoke reaction amongst the local population and make them suspicious of British presence in India. Unable to establish an institution within British-controlled territories, the missionaries set up a mission at Serampore in an area under the control of the Danish East India Company. A printing press was set up in 1800 and a college established in 1818.

Over the nineteenth century, missionary schools were set up all over India. After 1857, however, the British government in India was reluctant to directly support missionary education. There was a feeling that any strong attack on local customs, practices, beliefs and religious ideas might enrage "native" opinion.

www.schools360.in



***Fig. 7** – Serampore College on the banks of the river Hooghly near Calcutta*

## నైతిక విద్య కోసం డిమాండ్



చిత్రం 6 – విలియం క్యారీ స్కాటిష్ మిషనరీ, అతను సెరాంపూర్ మిషన్‌ను స్థాపించడంలో సహాయం చేశాడు.

19వ శతాబ్దంలో భారతదేశంలోని క్రైస్తవ మిషనరీలు ఆచరణాత్మక విద్యను తీవ్రంగా వ్యతిరేకించారు. విద్య ప్రజల నైతిక స్వభావాన్ని పెంపొందించేలా ఉండాలని, క్రైస్తవ విద్య ద్వారా మాత్రమే నైతికత మెరుగుపడుతుందని మిషనరీలు భావించారు.

1813 వరకు ఈస్టిండియా కంపెనీ భారతదేశంలో క్రైస్తవ మిషనరీ కార్యకలాపాలను వ్యతిరేకించింది. క్రైస్తవ మిషనరీ కార్యకలాపాల వలన స్థానిక ప్రజలలో వ్యతిరేకత వస్తుందని, తద్వారా భారతదేశంలో బ్రిటీష్ వారి మనుగడకే ప్రమాదం వస్తుందని భయపడ్డారు. క్రైస్తవ మిషనరీలు బ్రిటీష్ వారు నియంత్రించే ప్రాంతాలలో ఏ ఒక్క సంస్థను స్థాపించలేక డానిష్ ఈస్టిండియా కంపెనీ ఆధీనంలో ఉన్న ప్రాంతంలో సెరంపూర్ వద్ద ఒక మిషన్‌ను స్థాపించారు. 1800లో ప్రింటింగ్ ప్రెస్, 1818లో కళాశాల స్థాపించబడ్డాయి.

19వ శతాబ్దంలో భారతదేశం అంతటా మిషనరీ పాఠశాలలు స్థాపించబడ్డాయి. అయితే 1857 తర్వాత భారతదేశంలోని బ్రిటీష్ ప్రభుత్వం మిషనరీ విద్యకు నేరుగా మద్దతు ఇవ్వడానికి ఇష్టపడలేదు. స్థానిక ఆచారాలు, ఆచరణలు, నమ్మకాలు మతపరమైన ఆలోచనలపై బలమైన దాడి జరిగితే అది "స్థానిక" భావనకు విఘాతం కలిగిస్తుందని భావించారు.



చిత్రం 7 – కోల్‌కత్తాకు సమీపంలో హుగ్లీ నది ఒడ్డున సెరంపూర్ కళాశాల

www.schools360.in

## What Happened to the Local Schools?

Do you have any idea of how children were taught in pre-British times? Have you ever wondered whether they went to schools? And if there were schools, what happened to these under British rule?

### The report of William Adam

In the 1830s, William Adam, a Scottish missionary, toured the districts of Bengal and Bihar. He had been asked by the Company to report on the progress of education in vernacular schools. The report Adam produced is interesting.



***Fig. 8*** – *A village* pathshala

This is a painting by a Dutch painter, Francois Solvyn, who came to India in the late eighteenth century. He tried to depict the everyday life of people in his paintings.

Adam found that there were over 1 lakh *pathshalas* in Bengal and Bihar. These were small institutions with no more than 20 students each. But the total number of children being taught in these *pathshalas* was considerable – over 20 lakh. These institutions were set up by wealthy people, or the local community. At times they were started by a teacher *(guru)*.

The system of education was flexible. Few things that you associate with schools today were present in the *pathshalas* at the time. There were no fixed fee, no printed books, no separate school building, no benches or chairs, no blackboards, no system of separate classes, no roll-call registers, no annual examinations, and no regular time-table. In some places classes were held under a banyan tree, in other places in the corner of a village shop or temple, or at the *guru's* home. Fee depended on the income of parents: the rich had to pay more than the poor. Teaching was oral, and the *guru* decided what to teach, in accordance with the needs of the students. Students were not separated out into different classes: all of them sat together in one place. The *guru* interacted separately with groups of children with different levels of learning.

Adam discovered that this flexible system was suited to local needs. For instance, classes were not held during harvest time when rural children often worked in the fields. The *pathshala* started once again when the crops had been cut and stored. This meant that even children of peasant families could study.

www.schools360.in

## స్థానిక పాఠశాలలో స్థితిగతులు



బ్రిటీష్ వారు రాక పూర్వం విద్యార్థులకు బోధన ఎలా ఉండేదో మీకు తెలుసా! వారు పాఠశాలలకు వెళ్ళే వారు కాదంటే మీకు ఆశ్చర్యంగా ఉందా! ఒకవేళ పాఠశాలలు ఉంటే బ్రిటిష్ పాలనలో అవి ఏమయ్యాయి?

### విలియం ఆడమ్స్ నివేదిక

1830లలో విలియం ఆడమ్ అనే స్కాటిష్ మిషనరీకి చెందిన వ్యక్తి బెంగాల్, బీహార్ ప్రాంతాలలో పర్యటించారు. స్థానిక పాఠశాలలలో విద్యా పురోగతిపై నివేదిక ఇవ్వాలని కంపెనీ ఆయనను కోరింది.

*చిత్రం 8 – ఒక గ్రామ పాఠశాల ఇది. పద్దెనిమిదవ శతాబ్దం చివరలో భారతదేశానికి వచ్చిన ఒక డచ్ చిత్రకారుడు ఫ్రాంకోయిస్ సోల్విన్ వేసిన పెయింటింగ్. అతను తన చిత్రాలలో ప్రజల రోజువారీ జీవితాన్ని చిత్రీకరించడానికి ప్రయత్నించారు.*

ఆడమ్ రూపొందించిన నివేదిక ఆసక్తికరంగా ఉంది. బెంగాల్, బీహార్లలో ఒక లక్షకు పైగా **పాఠశాలలు** ఉన్నాయని ఆడమ్ చెప్పారు. వీటిలో ఒక్కొక్క దానిలో 20 కంటే తక్కువ మంది విద్యార్థులతో కూడిన చిన్న సంస్థలే ఉన్నాయి. కానీ ఈ **పాఠశాలలో** చదువుకుంటున్న పిల్లల సంఖ్య 20 లక్షలకు పైగా ఉంది. ఈ సంస్థలు సంపన్నులు లేదా స్థానిక సమాజం ద్వారా స్థాపించబడ్డాయి. ఆ రోజుల్లో అవి ఒక ఉపాధ్యాయునిచే (గురువు) ప్రారంభించబడ్డాయి.

ఈ విద్యా వ్యవస్థ సరళమైనది. నేడు మీ పాఠశాలలో అమలుచేస్తున్న కొన్ని విధానాలు ఆనాటి పాఠశాలలో కూడ కలవు. వీటికి నిర్ణీత రుసుము లేదు, ముద్రించిన పుస్తకాలు లేవు, ప్రత్యేక పాఠశాల భవనం లేదు, బెంచీలు, కుర్చీలు లేవు, నల్ల బల్లలులేవు, ప్రత్యేక తరగతుల వ్యవస్థ లేదు, హాజరు పట్టికలు లేవు, వార్షిక పరీక్షలు లేవు, సాధారణ కాలనిర్ణయ పట్టిక (Time table) లేదు. కొన్ని చోట్ల మర్రిచెట్టు కింద, మరికొన్ని చోట్ల గ్రామంలోని ఒక మూలలో ఉన్న దుకాణాలలో లేదా దేవాలయాలలోను, గురువుగారి ఇంటివద్ద తరగతులు నిర్వహించేవారు. పాఠశాలలకు చెల్లించే రుసుం అనేది తల్లిదండ్రుల ఆదాయంపై ఆధారపడి ఉండేది. పేదవారి కంటే ధనికులు ఎక్కువ ఫీజులు చెల్లించేవారు. బోధన మౌఖికమైనది. విద్యార్థుల అవసరాలకు అనుగుణంగా ఏమి బోధించాలి అనేది గురువు నిర్ణయిస్తారు. విద్యార్థులు వేర్వేరు తరగతులుగా విభజింపబడలేదు. అందరూ కలిసి ఒకే చోట కూర్చునేవారు. వేర్వేరు అభ్యసనా స్థాయిలలో ఉన్న విద్యార్థులతో ఉపాధ్యాయుడు వేరువేరుగా సంభాషించేవారు.

ఈ సౌకర్యవంతమైన వ్యవస్థ స్థానిక అవసరాలకు సరిపోతుందని ఆడమ్ చెప్పారు. గ్రామీణ పిల్లలు తరచుగా పొలాల్లో పని చేస్తారు, కాబట్టి పంట కోత సమయంలో తరగతులు నిర్వహించబడవు. పంటలు కోసి నిల్వ ఉన్న సమయంలో పాఠశాలలు తిరిగి ప్రారంభం అవుతాయి. ఇందువలన రైతు కుటుంబాల పిల్లలు కూడా చదువుకునే అవకాశం ఉండేది.

www.schools360.in

**Activity**

1. Imagine you were born in a poor family in the 1850s. How would you have responded to the coming of the new system of government-regulated *pathshalas*?
2. Did you know that about 50 per cent of the children going to primary school drop out of school by the time they are 13 or 14? Can you think of the various possible reasons for this fact?



*Fig. 9* – Sri Aurobindo Ghose

In a speech delivered on January 15, 1908 in Bombay, Aurobindo Ghose stated that the goal of national education was to awaken the spirit of nationality among the students. This required a contemplation of the heroic deeds of our ancestors. The education should be imparted in the vernacular so as to reach the largest number of people. Aurobindo Ghose emphasised that although the students should remain connected to their own roots, they should also take the fullest advantage of modern scientific discoveries and Western experiments in popular governments. Moreover, the students should also learn some useful crafts so that they could be able to find some moderately remunerative employment after leaving their schools.

### New routines, new rules

Up to the mid-nineteenth century, the Company was concerned primarily with higher education. So it allowed the local *pathshalas* to function without much interference. After 1854 the Company decided to improve the system of vernacular education. It felt that this could be done by introducing order within the system, imposing routines, establishing rules, ensuring regular inspections.

How was this to be done? What measures did the Company undertake? It appointed a number of government pandits, each in charge of looking after four to five schools. The task of the pandit was to visit the *pathshalas* and try and improve the standard of teaching. Each *guru* was asked to submit periodic reports and take classes according to a regular timetable. Teaching was now to be based on textbooks and learning was to be tested through a system of annual examination. Students were asked to pay a regular fee, attend regular classes, sit on fixed seats, and obey the new rules of discipline.

*Pathshalas* which accepted the new rules were supported through government grants. Those who were unwilling to work within the new system received no government support. Over time *gurus* who wanted to retain their independence found it difficult to compete with the government aided and regulated *pathshalas*.

The new rules and routines had another consequence. In the earlier system children from poor peasant families had been able to go to *pathshalas*, since the timetable was flexible. The discipline of the new system demanded regular attendance, even during harvest time when children of poor families had to work in the fields. Inability to attend school came to be seen as indiscipline, as evidence of the lack of desire to learn.

## The Agenda for a National Education

British officials were not the only people thinking about education in India. From the early nineteenth century many thinkers from different parts of India began to talk of the need for a wider spread of education. Impressed with the developments in Europe, some Indians felt that Western education would help modernise India. They urged the British to open more schools, colleges and universities, and spend more money on education. You will read about some of these efforts in

www.schools360.in

**కృత్యం**

1. మీరు 1850లలో పేద కుటుంబంలో జన్మించారని ఊహించుకోండి. ప్రభుత్వ నియంత్రిత పాఠశాలల నూతన విద్యా వ్యవస్థ రాకపై మీరు ఎలా స్పందించి ఉండేవాళ్ళు?
2. ప్రాథమిక పాఠశాలకు వెళ్లే పిల్లల్లో దాదాపు 50 శాతం మంది 13 లేదా 14 ఏళ్లకే బడి మానేస్తారని మీకు తెలుసా? దీనికి గల వాస్తవిక కారణాల గురించి మీరు ఆలోచించగలరా?



*చిత్రం 9 – శ్రీ అరవింద్ ఘోష్*

1908 జనవరి 15న బొంబాయిలో అరబిందో ఘోష్ చేసిన ప్రసంగంలో విద్యార్థుల్లో జాతీయతా స్ఫూర్తిని మేల్కొల్పడమే జాతీయ విద్య లక్ష్యమని పేర్కొన్నారు. దీనికి మన పూర్వీకుల వీరోచిత కార్యాల గురించి తెలియజేయడం అవసరం. ప్రజా బాహుళ్యానికివిద్య అందాలంటే ప్రాంతీయ భాషలో విద్యను అందించాలి. విద్యార్థులు తమ స్వంత మూలాలతో అనుసంధానించబడవలసిన అవసరం ఉన్నప్పటికీ, ఆధునిక శాస్త్రీయ ఆవిష్కరణలు పేరొందిన ప్రభుత్వాలందించే పాశ్చాత్య ప్రయోగాల నుండి లబ్ధి పొందాలని అరవిందులు నొక్కిచెప్పారు. అంతేకాకుండా, విద్యార్థులు కొన్ని ఉపయోగకరమైన చేతిపనులను కూడా నేర్చుకోవాలి. తద్వారా వారు తమ పాఠశాల విద్య పూర్తయిన తర్వాత కొంత తక్కువ వేతనంతో కూడిన ఉపాధిని పొందగలుగుతారు.

## కొత్త పద్ధతులు, కొత్త నియమాలు

19వ శతాబ్దం మధ్యకాలం వరకు కంపెనీ ప్రధానంగా ఉన్నత విద్యపై దృష్టి సారించింది కనుక ఇది స్థానిక పాఠశాలల విషయంలో ఎక్కువ జోక్యం చేసుకోలేదు. 1854 తర్వాత కంపెనీ స్థానిక విద్యా విధానాన్ని మెరుగుపరచాలని నిర్ణయించింది. నియమాలను రూపొందించి, నియమిత పర్యవేక్షణ విధి విధానాలను నిర్ధారించటం ద్వారా వ్యవస్థలో ఒక క్రమబద్ధతను ఏర్పరచవచ్చు అని భావించింది.

ఇది ఏ విధంగా నిర్వహించాలి? కంపెనీ ఎలాంటి చర్యలు తీసుకుంది? అనేకమంది ప్రభుత్వ పండితులను నియమించింది. ఒక్కొక్కరికీ నాలుగైదు పాఠశాలల పర్యవేక్షణా బాధ్యతను అప్పగించింది. పాఠశాలను సందర్శించి, బోధనా ప్రమాణాలు మెరుగు పరచటానికి ప్రయత్నించడం పండితుల పని. ప్రతి గురువు కాలానుగుణ నివేదికలు సమర్పించాలని, సాధారణ కాలనిర్ణయ పట్టిక (Time table) ప్రకారం తరగతులు తీసుకోవాలని కోరారు. బోధన అనేది పాఠ్యపుస్తకాలపై ఆధారపడి ఉంటుంది. అభ్యసనం వార్షిక పరీక్షా విధానం ద్వారా పరీక్షించ బడుతుంది. విద్యార్థులు నిర్ణీత ఫీజు చెల్లించాలని, తరగతులకు ప్రతిరోజు హాజరుకావాలని, కేటాయించబడిన స్థానాల్లోనే కూర్చోవాలనేటటువంటి క్రమశిక్షణతో కూడిన నిబంధనలను ప్రతి ఒక్కరు ఆమోదించాలని ప్రభుత్వం కోరింది.

కొత్త విధానాలను ఆమోదించిన పాఠశాలలకు మాత్రమే ప్రభుత్వ మద్దతు గ్రాంటు రూపంలో లభించింది. ఈ విధానాలను ఆమోదించని వారికి ప్రభుత్వ మద్దతు లభించలేదు, తాము స్వతంత్రంగా ఉండాలనుకున్న గురువులు కాలక్రమేణా ప్రభుత్వ నియంత్రణ, ప్రభుత్వ సహాయంతో నడిపే పాఠశాలలతో పోటీపడటం కష్టమయ్యింది.

కొత్త నియమాలు, నిబంధనలు మరియొక పరిణామానికి దారి తీసాయి. పాత విధానంలోని కాల నిర్ణయ పట్టిక సరళతరంగా ఉండటంవల్ల పేదరైతు కుటుంబాల పిల్లలు పాఠశాలలకు వెళ్ళే వారు. క్రమశిక్షణతో కూడిన కొత్త విధానం వలన పేద కుటుంబాల పిల్లలు పొలాల్లో పని చేయవలసి వచ్చినప్పుడు కూడా క్రమం తప్పకుండా పాఠశాలకు హాజరు కావాల్సి ఉండేది. పాఠశాలకు హాజరు కాకపోవటం అనేది క్రమశిక్షణారాహిత్యమని, చదువు పట్ల అయిష్టతకు చిహ్నమని భావించేవారు.

## జాతీయ విద్యకు ఎజెండా

భారతదేశంలోని విద్యావిధానం గురించి ఆలోచించినది బ్రిటీష్ అధికారులు మాత్రమే కాదు, 19వ శతాబ్దం ప్రారంభం నుండే భారతదేశంలోని వివిధ ప్రాంతాల నుండి చాలామంది ఆలోచనాపరులు విద్యా వ్యాప్తి గురించి చర్చించడం ప్రారంభించారు. యూరప్‌లోని అభివృద్ధి పరిణామాలతో ఆకర్షితులైన కొందరు భారతీయులు పాశ్చాత్య విద్య భారతదేశాన్ని ఆధునీకీకరించడానికి సహాయపడుతుందని భావించారు. మరిన్ని పాఠశాలలు, కళాశాలలు, విద్యాలయాలను స్థాపించాలని, విద్యపై ఎక్కువ ధనం ఖర్చు చేయాలని వారు బ్రిటీష్ వారిని కోరారు. ఇలాంటి ప్రయత్నాలలో కొన్నింటి గురించి మీరు 9వ అధ్యాయంలో చదువుతారు.

www.schools360.in

Chapter 9. There were other Indians, however, who reacted against Western education. Mahatma Gandhi and Rabindranath Tagore were two such individuals.

Let us look at what they had to say.

### "English education has enslaved us"

Mahatma Gandhi argued that colonial education created a sense of inferiority in the minds of Indians. It made them see Western civilisation as superior, and destroyed the pride they had in their own culture. There was poison in this education, said Mahatma Gandhi, it was sinful, it enslaved Indians, it cast an evil spell on them. Charmed by the West, appreciating everything that came from the West, Indians educated in these institutions began admiring British rule. Mahatma Gandhi wanted an education that could help Indians recover their sense of dignity and self-respect. During the national movement he urged students to leave educational institutions in order to show to the British that Indians were no longer willing to be enslaved.

Mahatma Gandhi strongly felt that Indian languages ought to be the medium of teaching. Education in English crippled Indians, distanced them from their own social surroundings, and made them "strangers in their own lands". Speaking a foreign tongue, despising local culture, the English educated did not know how to relate to the masses.

Western education, Mahatma Gandhi said, focused on reading and writing rather than oral knowledge; it valued textbooks rather than lived experience and practical knowledge. He argued that education ought to develop a person's mind and soul. Literacy – or simply learning to read and write – by itself did not count as education. People had to work with their hands, learn a craft, and know how different things operated. This would develop their mind and their capacity to understand.

*Fig. 10* – *Mahatma Gandhi along with Kasturba Gandhi sitting with Rabindranath Tagore and a group of girls at Santiniketan, 1940*



www.schools360.in

అయితే పాశ్చాత్య విద్యను వ్యతిరేకించిన, ఇతర భారతీయులు కూడా ఉన్నారు. మహాత్మా గాంధీ, రవీంద్రనాథ్ ఠాగూర్ ఇలాంటి వారే.

వారు ఏమి చెప్పారో ఇప్పుడు చూద్దాం!

### "ఇంగ్లీషు విద్య మనల్ని బానిసలుగా మార్చింది"

వలసవాద విద్య భారతీయుల మనస్సులలో న్యూనతా భావాన్ని సృష్టించిందని మహాత్మా గాంధీ వాదించారు. ఇది పాశ్చాత్య నాగరికతను ఉన్నతమైనదిగా చూసేలా చేసి, వారి స్వంత సంస్కృతిపై గౌరవాన్ని నాశనం చేసింది. ఈ విద్య విషపూరితమై పాపంతో నిండి ఉందని మహాత్మా గాంధీ చెప్పారు. ఇది భారతీయులను బానిసలుగా మార్చి వారిపై చెడు ప్రభావాన్ని చూపింది. పాశ్చాత్య దేశాలకు ఆకర్షితులైయి, పాశ్చాత్య దేశాల నుండి వచ్చిన ప్రతిదానిని మెచ్చుకుంటూ, వారి విద్యా సంస్థలలో చదువుకున్న భారతీయులు బ్రిటీష్ పాలనను మెచ్చుకోవడం ప్రారంభించారు. అయితే మహాత్మా గాంధీ భారతీయులు తమ ఘనతను, ఆత్మగౌరవాన్ని తిరిగి పొందడంలో సహాయపడే విద్యను కోరుకున్నారు. భారతీయులు బానిసలుగా ఉండటానికి ఇష్టపడరని బ్రిటీష్ వారికి చూపించడానికి విద్యాసంస్థలను విడిచిపెట్టమని జాతీయోద్యమ సమయంలో విద్యార్థులను కోరారు.

బోధనా మాధ్యమంగా భారతీయ భాషలే ఉండాలని మహాత్మా గాంధీ బలంగా భావించారు. ఇంగ్లీషులో విద్య భారతీయులను కుంగదీసింది. వారిని వారి స్వంత సామాజిక పరిసరాల నుండి దూరం చేసింది, "వారి మాతృభూమిలోనే వారిని పరాయి వారిగా" చేసింది. పరాయి భాష మాట్లాడుతూ, స్థానిక సంస్కృతిని ధిక్కరించిన, ఇంగ్లీషు విద్యావంతులకు జనంతో ఎలా మసలుకోవాలో తెలియలేదు.

పాశ్చాత్య విద్య మౌఖిక జ్ఞానం కంటే చదవడం వ్రాయడం పైనే ఎక్కువ దృష్టి సారించిందని, ఇది నిజ జీవిత అనుభవాలు, ఆచరణాత్మక జ్ఞానం కంటే పాఠ్య పుస్తకాలకే ఎక్కువ విలువనిస్తుందని మహాత్మా గాంధీ చెప్పారు. విద్య ఒక వ్యక్తి బుద్ధి, ఆత్మజ్ఞాన వికాసానికి దోహద పడాలని ఆయన భావించారు. అక్షరాస్యత – అంటే కేవలం చదవడం, వ్రాయడం – మాత్రమే విద్యగా పరిగణించబడదు. ప్రజలు చేతి పనులు నేర్చుకోవాలి, వివిధ పరికరాలు పని చేసే విధానం నేర్చుకోవాలి, చేతి వృత్తులను నేర్చుకోవాలి. ఇది వారి బుద్ధిని, అవగాహన సామర్థ్యాన్ని అభివృద్ధి చేస్తుంది.

*చిత్రం 10 – 1940లో శాంతినికేతన్ వద్ద రవీంద్రనాథ్ ఠాగూర్ , బాలికల బృందంతో ముచ్చటిస్తున్న మహాత్మా గాంధీ, కస్తూర్బా గాంధీ.*



www.schools360.in

**Source 3**

"Literacy in itself is not education"

Mahatma Gandhi wrote:

> By education I mean an all-round drawing out of the best in child and man – body, mind and spirit. Literacy is not the end of education nor even the beginning. It is only one of the means whereby man and woman can be educated. Literacy in itself is not education. I would therefore begin the child's education by teaching it a useful handicraft and enabling it to produce from the moment it begins its training … I hold that the highest development of the mind and the soul is possible under such a system of education. Only every handicraft has to be taught not merely mechanically as is done today but scientifically, i.e. the child should know the why and the wherefore of every process.
>
> *The Collected Works of Mahatma Gandhi,* Vol. 72, p. 79

As nationalist sentiments spread, other thinkers also began thinking of a system of national education which would be radically different from that set up by the British.

## Tagore's "abode of peace"

Many of you may have heard of Santiniketan. Do you know why it was established and by whom?

Rabindranath Tagore started the institution in 1901. As a child, Tagore hated going to school. He found it suffocating and oppressive. The school appeared like a prison, for he could never do what he felt like doing. So while other children listened to the teacher, Tagore's mind would wander away.

***Fig. 11*** *– A class in progress in Santiniketan in the 1930s*

Notice the surroundings – the trees and the open spaces.



The experience of his schooldays in Calcutta shaped Tagore's ideas of education. On growing up, he wanted to set up a school where the child was happy, where she could be free and creative, where she was able to explore her own thoughts and desires. Tagore felt that childhood ought to be a time of self-learning, outside the rigid

www.schools360.in

3వ ఆధారం

"అక్షరాస్యతే విద్య కాదు"

మహాత్మా గాంధీ ఇలా వ్రాశారు

నా ఉద్దేశంలో వ్యక్తి సర్వతో ముఖాభివృద్ధిని సాధించడమే విద్య... అంటే వ్యక్తి శారీరకంగా, మానసికంగా, ఆధ్యాత్మికంగా ఉన్నత స్థాయికి చేరుకోవడం. కేవలం అక్షరాస్యులు అవడం విద్య యొక్క అంతం కాదు, ఆరంభం కాదు. అక్షరాస్యత అంటే స్త్రీ పురుషులు విద్యావంతులు కావడానికి ఒక మార్గం. అక్షరాస్యతే విద్య కాదు. విద్యార్థికి ఉపయోగపడే ఒక చేతి వృత్తిని నేర్పించడం ద్వారా నేను శిశువుకు విద్య నేర్పడం ప్రారంభిస్తాను. శిక్షణ ప్రారంభం నుండే ఉత్పత్తి చేసేలా చేస్తాను... ఇటువంటి విద్యా విధానం వలన మాత్రమే మానసిక, ఆత్మ వికాసం సాధ్యపడుతుందని నేను భావిస్తున్నాను. ప్రతి చేతి వృత్తిని ఇప్పటిలాగ యాంత్రికంగా బోధించరాదు, శాస్త్రీయంగా బోధించాలి. అంటే ప్రతి విద్యార్థి ప్రతీ విధానం గురించి ఎందుకు, ఎలా అని తెలుసుకోవాలి .

*మహాత్మాగాంధీ రచనల నుంచి సేకరణ వాల్యూం. 72, p.79*

ఈ జాతీయత భావన వ్యాప్తిచెందేకొద్దీ, బ్రిటీష్ వారు ఏర్పాటు చేసిన దానికి భిన్నంగా ఉండే జాతీయ విద్యా విధానం గురించి మేధావులు ఆలోచించడం ప్రారంభించారు.

### ఠాగూర్ "శాంతినికేతనం"

మీలో చాలామంది శాంతినికేతన్ గురించి విని ఉంటారు. ఇది ఎందుకు, ఎవరిచే స్థాపించబడిందో మీకు తెలుసా?

రవీంద్రనాథ్ ఠాగూర్ 1901లో ఈ సంస్థను ప్రారంభించారు. చిన్నతనంలో, ఠాగూర్ పాఠశాలకు వెళ్లడానికి ఇష్టపడేవారు కాదు. పాఠశాల తనకు ఊపిరాడకుండా చేసి అణచివేసే ప్రదేశంగా భావించారు. పాఠశాల జైలులా కనిపించింది. ఎందుకంటే అతను చేయాలనుకున్నది ఎప్పుడూ చేయలేకపోయేవాడు. అందువల్ల పిల్లలంతా టీచర్ చెప్పేది వింటుంటే, ఠాగూర్ మనసు మాత్రం ఎక్కడెక్కడో తిరుగుతూ ఉండేది. కలకత్తాలో అతని పాఠశాల రోజుల అనుభవంతో ఈ విద్యా భావన రూపుదిద్దుకుంది. పిల్లలు సృజనాత్మకంగా ఉండి వారి కోరికలను, భావాలను స్వేచ్ఛగా వ్యక్తం చేయగలగాలని తాను పెద్దవాడైన తరువాత, తాను అటువంటి పాఠశాలను స్థాపించాలని అనుకున్నారు. అక్కడ మాత్రమే విద్యార్థి స్వేచ్ఛగా, సృజనాత్మకంగా ఉండి వారి సొంత ఆలోచనలకు, కోరికలకు అనుగుణంగా అన్వేషించగలడు.

*చిత్రం 11 – 1930లలో శాంతినికేతన్‌లో జరుగుతున్న ఒక తరగతి*

*పరిసరాలను –చెట్లు, బహిరంగ ప్రదేశాలను గమనించండి.*



www.schools360.in

and restricting discipline of the schooling system set up by the British. Teachers had to be imaginative, understand the child, and help the child develop her curiosity. According to Tagore, the existing schools killed the natural desire of the child to be creative, her sense of wonder.

Tagore was of the view that creative learning could be encouraged only within a natural environment. So he chose to set up his school 100 kilometres away from Calcutta, in a rural setting. He saw it as an abode of peace (*santiniketan*), where living in harmony with nature, children could cultivate their natural creativity.

In many senses Tagore and Mahatma Gandhi thought about education in similar ways. There were, however, differences too. Gandhiji was highly critical of Western civilisation and its worship of machines and technology. Tagore wanted to combine elements of modern Western civilisation with what he saw as the best within Indian tradition. He emphasised the need to teach science and technology at Santiniketan, along with art, music and dance.

Many individuals and thinkers were thus thinking about the way a national educational system could be fashioned. Some wanted changes within the system set up by the British, and felt that the system could be extended so as to include wider sections of people. Others urged that alternative systems be created so that people were educated into a culture that was truly national. Who was to define what was truly national? The debate about what this "national education" ought to be continued till after independence.

www.schools360.in



***Fig. 12*** *– Children playing in a missionary school in Coimbatore, early twentieth century*

By the mid-nineteenth century, schools for girls were being set up by Christian missionaries and Indian reform organisations.

బ్రిటీష్ వారు ఏర్పాటు చేసిన కఠినమైన క్రమశిక్షణతో కూడిన పాఠశాల విద్యా విధానం కాకుండా బాల్యంలో స్వీయ అభ్యసనం చేయడానికి సమయం ఉండాలని కోరుకున్నారు. ఉపాధ్యాయులు కల్పనాశక్తిగలవారిగానూ, విద్యార్థులను అర్థం చేసుకునేవారుగానూ ఉంటూ, వారిలో కుతూహలాన్ని పెంపొందించాలి. సృజనాత్మకంగా ఉండాలనే విద్యార్థి యొక్క సహజ కోరికను, అద్భుతాలను సృష్టించాలనే వారి భావనను ప్రస్తుతము ఉన్న పాఠశాల వ్యవస్థ నాశనం చేస్తున్నదని ఠాగూర్ అభిప్రాయపడ్డారు.

సహజవాతావరణం మాత్రమే సృజనాత్మక అభ్యసనాన్ని ప్రోత్సహిస్తుందని ఠాగూర్ భావించాడు. కాబట్టి అతను తన పాఠశాలను కలకత్తాకు 100 కి.మీ దూరంలో గ్రామీణ నేపథ్యంలో ఏర్పాటు చేయాలని ఎంచుకున్నారు. శాంతినికేతన్ అంటే శాంతికి నిలయంగా అతడు భావించాడు. ఇక్కడ ప్రశాంతమైన ప్రకృతితో మమేకమై జీవించడం ద్వారా పిల్లలు వారి సహజ సృజనాత్మకతను పెంపొందించుకోవచ్చు అని భావించారు.

విద్య పట్ల ఠాగూర్, మహాత్మాగాంధీల యొక్క ఆలోచనా విధానం చాలా అంశాలలో ఒకే విధంగా ఉన్నా, కొన్ని అంశాలలో తేడాలు కూడా ఉన్నాయి. గాంధీజీ పాశ్చాత్యుల యొక్క నాగరికతను వారికి యంత్రాలు, సాంకేతికతపట్ల గల ఆరాధనను చాలా తీవ్రంగా వ్యతిరేకించారు. ఠాగూర్ భారతీయ సంప్రదాయములోని అత్యుత్తమ జ్ఞానాన్ని ఆధునిక నాగరికతలోని అంశాలతో మిళితం చేయాలనుకున్నాడు. కళ, సంగీతము, నృత్యముతో పాటు శాంతినికతన్‌లో విజ్ఞానశాస్త్రాన్ని, సాంకేతికతను భోదించాల్సిన అవసరాన్ని ఆయన నొక్కి చెప్పాడు.

జాతీయ విద్యా వ్యవస్థను ఎలా రూపొందించాలా అని చాలా మంది వ్యక్తులు, తత్వవేత్తలు తర్జన భర్జన పడ్డారు. కొందరు బ్రిటీష్ వారు ఏర్పాటు చేసిన విధానంలోనే మార్పులు చేసి, దీనిని విభిన్న వర్గాల ప్రజలతో పాటు అందరికి అందుబాటులోకి తేవాలని భావించారు. మరికొందరు జాతీయ భావాలు నిండిన మరియొక విద్యావిధానం రూపకల్పన చేయాలని అభిప్రాయపడ్డారు. అసలైన జాతీయతను ఎవరు నిర్వచిస్తారు? "జాతీయ విద్య" ఎలా ఉండాలి అనే అంశంపై చర్చ స్వాతంత్ర్యం వచ్చిన తరువాత కూడా కొనసాగుతూనే ఉంది.

www.schools360.in



***చిత్రం 12*** – ఇరవయ్యవ శతాబ్దం ప్రారంభంలో కోయంబత్తూరులోని మిషనరీ పాఠశాలలో ఆడుకుంటున్న పిల్లలు. పంతొమ్మిదవ శతాబ్దపు మధ్యకాలంలో, క్రైస్తవ మిషనరీలు, భారతీయ సంస్కరణ సంస్థలచే బాలికల కోసం పాఠశాలలు ఏర్పాటు చేయబడ్డాయి.

## ELSEWHERE

### *Education as a civilising mission*

*Until the introduction of the Education Act in 1870, there was no widespread education for the population as a whole for most of the nineteenth century. Child labour being widely prevalent, poor children could not be sent to school for their earning was critical for the survival of the family. The number of schools was also limited to those run by the Church or set up by wealthy individuals. It was only after the coming into force of the Education Act that schools were opened by the government and compulsory schooling was introduced.*

*One of the most important educational thinkers of the period was Thomas Arnold, who became the headmaster of the private school Rugby. Favouring a secondary school curriculum which had a detailed study of the Greek and Roman classics, written 2,000 years earlier, he said:*

> *It has always seemed to me one of the great advantages of the course of study generally pursued in our English schools that it draws our minds so continually to dwell upon the past. Every day we are engaged in studying the languages, the history, and the thoughts of men who lived nearly or more than two thousand years ago…*

*Arnold felt that a study of the classics disciplined the mind. In fact, most educators of the time believed that such a discipline was necessary because young people were naturally savage and needed to be controlled. To become civilised adults, they needed to understand society's notions of right and wrong, proper and improper behaviour. Education, especially one which disciplined their minds, was meant to guide them on this path.*

*Can you suggest how such ideas might have influenced thinking about education of the poor in England and of the "natives" in the colonies?*

www.schools360.in

## Let's imagine

Imagine you were witness to a debate between Mahatma Gandhi and Macaulay on English education. Write a page on the dialogue you heard.

## Let's recall

1. Match the following:

| | |
|---|---|
| William Jones | promotion of English education |
| Rabindranath Tagore | respect for ancient cultures |
| Thomas Macaulay | *gurus* |
| Mahatma Gandhi | learning in a natural environment |
| *Pathshalas* | critical of English education |

## వేరేచోట

### నాగరికత కొరకు విద్య

*1870లో విద్యా చట్టం ప్రవేశపెట్టే వరకు 19వ శతాబ్దంలో విస్తృతమైన స్థాయిలో జనాభాకు విద్య లేదు. పిల్లల సంపాదనే కుటుంబ మనుగడకు కీలకమైనందున పిల్లలను బడికి పంపలేని పరిస్థితి ఏర్పడి బాలకార్మిక వ్యవస్థ ప్రబలింది. చర్చి ద్వారా, సంపన్నుల చేత నిర్వహించబడే పాఠశాలలు పరిమితంగా ఉండేవి. విద్యాచట్టం అమలులోకి వచ్చిన తర్వాతనే ప్రభుత్వం పాఠశాలను ప్రారంభించి, నిర్బంధ పాఠశాల విద్యను ప్రవేశపెట్టింది.*

*థామస్ ఆర్నాల్డ్ ఆ కాలం నాటి ప్రముఖ విద్యావేత్తలలో ఒకరు. ఆయన రగ్బి అనే ఒక ప్రైవేటు పాఠశాలలో ప్రధాన ఉపాధ్యాయునిగా పని చేశారు. 2000 సంవత్సరాల నాటి గ్రీకు రోమన్ సంప్రదాయ పాఠ్యాంశాలు గల ఆనాటి మాధ్యమిక పాఠశాల పాఠ్యప్రణాళికను చదవవలసిన అవసరాన్ని సమర్థిస్తూ ఆయన ఇలా అన్నారు.*

> *మన ఆంగ్ల పాఠశాలలలో అధ్యయనం చేస్తున్న ఈ పాఠ్యాంశాల వల్ల చాలా ఉపయోగం ఉన్నదని నాకు ఎప్పుడూ అనిపిస్తూ ఉంటుంది. ఈ పాఠ్యాంశాల ద్వారా విద్యార్థుల మనస్సులు నిరంతరం ఆ కాలం నాటి పరిస్థితులపై లగ్నమవుతూంటాయి. సుమారు 2000 సంవత్సరాలనాటి భాషలు, చరిత్ర, భావనలను అధ్యయనం చేయడటంలో వారి మనస్సులు నిరంతరం నిమగ్నం అవుతున్నాయి.*

*సంప్రదాయ గ్రంథాలు మన మనస్సులను క్రమశిక్షణలో ఉంచుతాయని ఆర్నాల్డ్ భావించేవారు. అటువంటి క్రమశిక్షణ అవసరమని ఆ కాలంలో ఎక్కువ మంది విద్యావేత్తలు భావించేవారు. ఎందుకంటే యువకులలో హింసాప్రవృత్తి ఉంటుంది. దానిని అదుపులో ఉంచవలసిన అవసరం ఉంది. వారు నాగరికులైన వయోజనులు కావాలంటే సమాజంలో ఏది మంచి, ఏది చెడు, ఏది తగినది, ఏది తగనిది అనే విషయం తెలుసుకోవాలి. వారి మనస్సులను క్రమశిక్షణ పరచిన ఈ విద్య వారిని సరైన మార్గంలో నడిపిస్తుందని ఆర్నాల్డ్ అభిప్రాయపడ్డాడు.*

*ఇలాంటి భావాలు ఆనాటి ఇంగ్లాండ్‌లో బీదల, వలసరాజ్యాల ప్రజల విద్యను ఎలా ప్రభావితం చేసి ఉంటాయో చెప్పగలవా?*

www.schools360.in

### ఊహించుకుందాం

ఆంగ్ల విద్యపై మహాత్మా గాంధీ, మెకాలేల మధ్య జరిగిన చర్చకు మీరు సాక్షిగా భావించండి. మీరు విన్న సంభాషణలపై ఒక పేజీ రాయండి.

## గుర్తుచేసుకుందాం

1. కింది వాటిని సరిపోల్చండి:

| | |
|---|---|
| విలియం జోన్స్ | ఆంగ్ల విద్యను ప్రోత్సహించడం |
| రవీంద్రనాథ్ ఠాగూర్ | ప్రాచీన సంస్కృతుల పట్ల గౌరవం |
| థామస్ మెకాలే | గురువులు |
| మహాత్మా గాంధీ | సహజ వాతావరణంలో నేర్చుకోవడం |
| పాఠశాలలు | ఇంగ్లీషు విద్యను విమర్శిస్తున్నారు |

2. State whether true or false:

   (a) James Mill was a severe critic of the Orientalists.

   (b) The 1854 Despatch on education was in favour of English being introduced as a medium of higher education in India.

   (c) Mahatma Gandhi thought that promotion of literacy was the most important aim of education.

   (d) Rabindranath Tagore felt that children ought to be subjected to strict discipline.

## Let's discuss

3. Why did William Jones feel the need to study Indian history, philosophy and law?

4. Why did James Mill and Thomas Macaulay think that European education was essential in India?

5. Why did Mahatma Gandhi want to teach children handicrafts?

6. Why did Mahatma Gandhi think that English education had enslaved Indians?

## Let's do

7. Find out from your grandparents about what they studied in school.

8. Find out about the history of your school or any other school in the area you live.

www.schools360.in

2. ఈ కింది వాక్యాలలో ఏది సత్యమో ఏది అసత్యమో గుర్తించండి.

(ఎ) జేమ్స్ మిల్ ఓరియంటలిస్టులను తీవ్రంగా విమర్శించేవాడు.

(బి) భారతదేశంలో ఉన్నత విద్యా మాధ్యమంగా ఆంగ్లాన్ని ప్రవేశపెట్టడానికి 1854 లో విద్యపై ఉడ్స్ డెస్పాచ్ అనుకూలంగా ఉంది.

(సి) మహాత్మా గాంధీ అక్షరాస్యతను ప్రోత్సహించడం విద్య యొక్క అత్యంత ముఖ్యమైన లక్ష్యం అని భావించారు.

(డి) పిల్లలు కఠినమైన క్రమశిక్షణకు లోబడి ఉండాలని రవీంద్రనాథ్ టాగూర్ భావించారు.

## చర్చిద్దాం

3. విలియం జోన్స్‌కు భారతీయ చరిత్ర, తత్వశాస్త్రం, చట్టాలను అధ్యయనం చేయాలని ఎందుకు అనిపించింది?

4. భారతదేశంలో యూరోపియన్ విద్య ఆవశ్యకమని జేమ్స్ మిల్, థామస్ మెకాలే ఎందుకు భావించారు?

5. మహాత్మా గాంధీ పిల్లలకు హస్తకళలను ఎందుకు నేర్పించాలనుకున్నారు?

6. ఆంగ్ల విద్య భారతీయులను బానిసలుగా చేసిందని మహాత్మా గాంధీ ఎందుకు భావించారు?

## చేద్దాం

7. మీ తాతయ్యలు పాఠశాలలో చదువుకొనే రోజుల్లో ఏమి చదువుకొని ఉండేవారో అడిగి తెలుసుకోండి?

8. మీ పాఠశాల లేదా మీరు నివసిస్తున్న ప్రాంతంలోని ఏదైనా ఇతర పాఠశాల చరిత్ర గురించి తెలుసుకోండి?

www.schools360.in

# 8 Women, Caste and Reform

0864CH08

Have you ever thought of how children lived about two hundred years ago? Nowadays most girls from middle-class families go to school, and often study with boys. On growing up, many of them go to colleges and universities, and take up jobs after that. They have to be adults before they are legally married, and according to law, they can marry anyone they like, from any caste and community, and widows can remarry too. All women, like all men, can vote and stand for elections. Of course, these rights are not actually enjoyed by all. Poor people have little or no access to education, and in many families, women cannot choose their husbands.



***Fig. 1** – Sati, painted by Balthazar Solvyn, 1813*

This was one of the many pictures of sati painted by the European artists who came to India. The practice of sati was seen as evidence of the barbarism of the East.

Two hundred years ago things were very different. Most children were married off at an early age. Both Hindu and Muslim men could marry more than one wife. In some parts of the country, widows were praised if they chose death by burning themselves on the funeral pyre of their husbands. Women who died in this manner, whether willingly or otherwise, were called "sati", meaning virtuous women. Women's rights to property were also restricted. Besides, most women had virtually no access to education. In many parts of the country people believed that if a woman was educated, she would become a widow.

www.schools360.in

# 8 మహిళలు, కులాలు- సంస్కరణలు

H9A2Y4

రెండు వందల సంవత్సరాల క్రితం పిల్లలు ఎలా మనుగడ సాగించేవారో మీరు ఎప్పుడైనా ఆలోచించారా ? ఈ రోజుల్లో చాలామంది మధ్యతరగతి కుటుంబాలకు చెందిన బాలికలు బాలురతో కలిసి చదువుకుంటున్నారు. పెద్దయ్యాక వీరిలో చాలామంది కళాశాలలకు, విశ్వవిద్యాలయాలకు వెళ్ళి తర్వాత ఉద్యోగాలను కూడా చేసుకుంటారు. చట్టబద్ధంగా నిర్ణీత వివాహ వయస్సు వచ్చిన తర్వాత వారికి నచ్చిన ఏ వర్గం వారినైనా, ఏ కులం వారినైనా వివాహం చేసుకోవచ్చు. వితంతువులు కూడా మళ్ళీ వివాహం చేసుకోవచ్చు. మహిళలు కూడా పురుషులతో పాటు ఓటు వేయవచ్చు, ఎన్నికలలో పోటీ కూడా చేయవచ్చు. వాస్తవానికి ఈ హక్కులను చాలామంది మహిళలు అనుభవించ లేకపోతున్నారు. పేద వారికి చదువుకునే అవకాశాలు చాలా తక్కువ. చాలా కుటుంబాలలో మహిళలు తమకు కాబోయే భర్తలను ఎంచుకునే అవకాశం లేదు.



*చిత్రం 1- సతి పైన 1813లో బల్తాజర్ సాల్విన్ గీసిన చిత్రం.*

భారత దేశానికి వచ్చిన యూరోపియన్ చిత్రకారుడు సతి గురించి వేసిన అనేక చిత్రాలలో ఇది ఒకటి. ఈ సతి ఆచారం తూర్పు దేశాలలో ఉండే అనాగరిక చర్యకు నిదర్శనం.

రెండు వందల సంవత్సరాల క్రితం పరిస్థితులు ఇందుకు భిన్నంగా ఉండేవి. చాలామంది పిల్లలకు బాల్య వివాహాలు చేసేవారు. హిందూ, ముస్లిం మతాలలోని పురుషులు ఒకరి కంటె ఎక్కువ మంది మహిళలను వివాహం చేసుకోవచ్చు. కొన్ని ప్రాంతాలలో (స్త్రీలు) చనిపోయిన తమ భర్తలతో పాటు చితిపై కూర్చొని మరణిస్తే ఆమెను కీర్తించేవారు. ఈ విధంగా మహిళలు తమ సమ్మతి ఉన్నా, లేకపోయినా మరణించే విధానాన్ని "సతి" అని పిలిచేవారు. అంటే పుణ్యస్త్రీ అని అర్థం. ఆస్తి హక్కు పైన కూడా మహిళలకు పరిమితులు ఉండేవి. ప్రత్యక్షంగా చదువుకొనే అవకాశం ఉండేది కాదు. దేశంలోని చాలా ప్రాంతాలలో మహిళలు విద్యావంతులైతే వారు వితంతువులు అవుతారని నమ్మేవారు.

www.schools360.in

Differences between men and women were not the only ones in society. In most regions, people were divided along lines of caste. Brahmans and Kshatriyas considered themselves as "upper castes". Others, such as traders and moneylenders (often referred to as Vaishyas) were placed after them. Then came peasants, and artisans such as weavers and potters (referred to as Shudras). At the lowest rung were those who laboured to keep cities and villages clean or worked at jobs that upper castes considered "polluting", that is, it could lead to the loss of caste status. The upper castes also treated many of these groups at the bottom as "untouchable". They were not allowed to enter temples, draw water from the wells used by the upper castes, or bathe in ponds where upper castes bathed. They were seen as inferior human beings.

Over the nineteenth and twentieth centuries, many of these norms and perceptions slowly changed. Let us see how this happened.

## Working Towards Change

From the early nineteenth century, we find debates and discussions about social customs and practices taking on a new character. One important reason for this was the development of new forms of communication. For the first time, books, newspapers, magazines, leaflets and pamphlets were printed. These were far cheaper and far more accessible than the manuscripts that you have read about in Class VII. Therefore ordinary people could read these, and many of them could also write and express their ideas in their own languages. All kinds of issues – social, political, economic and religious – could now be debated and discussed by men (and sometimes by women as well) in the new cities. The discussions could reach out to a wider public, and could become linked to movements for social change.

These debates were often initiated by Indian reformers and reform groups. One such reformer was Raja Rammohun Roy (1772-1833). He founded a reform association known as the Brahmo Sabha (later known as the Brahmo Samaj) in Calcutta. People such as Rammohun Roy are described as reformers because they felt that changes were necessary in society, and unjust practices needed to be done away with. They thought that the best way to ensure such changes was by persuading people to give up old practices and adopt a new way of life.

**Activity**

**Can you think of the ways in which social customs and practices were discussed in the pre-printing age when books, newspapers and pamphlets were not readily available?**

www.schools360.in

సమాజంలో స్త్రీ పురుషుల మధ్య అంతరాలు మాత్రమే కాకుండా చాలా ప్రాంతాలలో ప్రజలు కులాల వారీగా విభజింపబడ్డారు. బ్రాహ్మణులు, క్షత్రియులు తమను తాము "ఉన్నత కులాలకు" చెందిన వారిగా భావించారు. వీరి తర్వాత వ్యాపారులు, వడ్డీ వ్యాపారులు (వైశ్యులుగా పిలువబడేవారు) ఉన్నారు. ఆ తర్వాత స్థానంలో రైతులు, చేతివృత్తుల వారు, నేత కార్మికులు, కుమ్మరులు(శూద్రులుగా పిలవబడేవారు) ఉన్నారు. నగరాలను గ్రామాలను శుభ్రపరచే శ్రామికులను మలినమైన వారుగా ఉన్నత కులాలవారు పరిగణించారు. దీని వలన వారు వారి కులహోదాను కోల్పోవడం జరిగింది. అగ్ర కులాల వారు ఈ సమూహాలను "అంటరానివి"గా పరిగణించేవారు. దేవాలయాల లోనికి ప్రవేశించడానికి, అగ్రవర్ణాల వారు ఉపయోగించే బావుల నుంచి నీరు తాగడానికి, చెరువులలో స్నానం చేయడానికి వారికి అనుమతిలేదు. దీనితో వారు తక్కువ జాతి వారుగా చూడబడ్డారు .

పంతొమ్మిదవ, ఇరవయ్యవ శతాబ్దాలలో వీటికి సంబంధించిన చాలా విధానాలు, వీరి పట్ల దృక్పథం క్రమంగా మారాయి. ఇది ఎలా జరిగిందో చూద్దాం.

## మార్పు దిశగా పయనం

పంతొమ్మిదవ శతాబ్దం ప్రారంభం నుండి, సామాజిక ఆచారాలు, పద్ధతుల గురించి చర్చించి కొత్త పంథాను నెలకొల్పడం మనం గమనించవచ్చు. దీనికి ముఖ్య కారణం సమాచార వ్యవస్థ కొత్త రూపాలలో అభివృద్ధి చెందడమే. పుస్తకాలు, వార్తాపత్రికలు, మ్యాగజైన్లు, ప్రకటన పత్రాలు, కరపత్రాలు మొదటిసారిగా ముద్రించారు. మీరు 7వ తరగతిలో రాతప్రతుల గురించి చదువుకున్నారు కదా! వాటికంటే ఇవి తక్కువ ఖర్చుతో ఎక్కువ అందుబాటులో ఉండేవి. కాబట్టి సాధారణ ప్రజలు వీటిని చదవడం, వారి స్వంతభాషలలో వారి ఆలోచనలను వ్యక్త పరచడం, రాయడం చేయగలిగారు. కొత్త నగరాల్లో సామాజిక, రాజకీయ, ఆర్థిక, మతపరమైన అంశాలు పురుషుల చేత (కొన్నిసార్లు మహిళల చేత కూడా) చర్చించబడేవి. ఈ విస్తృత చర్చలు ప్రజానీకానికి చేరువయ్యాయి. సామాజిక మార్పు కోసం ఉద్యమాలతో ఇవి అనుసంధానించబడ్డాయి.

ఈ చర్చలు తరచుగా భారతీయ సంస్కర్తలు, సంస్కరణ సమూహాలచే ప్రారంభించబడ్డాయి. అలాంటి సంస్కర్తలలో ఒకరు రాజారామ్మోహన్ రాయ్ (1772-1833). అతను కలకత్తాలో బ్రహ్మ సభ అని పిలువబడే (తర్వాత బ్రహ్మ సమాజం అనేవారు) ఒక సంస్కరణ సంస్థను స్థాపించారు. ప్రజలు రామ్మోహన్ రాయ్ వంటి వారిని సంఘ సంస్కర్తలుగా అభివర్ణించారు. సమాజంలో మార్పులు అవసరమని, దురాచారాలు తొలగించాల్సిన అవసరం ఉంది అని వారు భావించారు. అటువంటి మార్పులను నిర్ధారించడానికి ఉత్తమ మార్గం పాత పద్ధతులను విడిచిపెట్టి, కొత్త జీవన విధానం అవలంబించేలా ప్రజలను పురికొల్పడం.

**కృత్యం**

పుస్తకాలు, వార్తా పత్రికలు, కర పత్రాలు ప్రచురణ లేని పూర్వ కాలంలో సమాజ ఆచారాలు, పద్ధతుల గురించి ఎలా చర్చించుకునేవారో నీవు ఆలోచించగలవా?

www.schools360.in



***Fig. 2*** *– Raja Rammohun Roy, painted by Rembrandt Peale, 1833*

Rammohun Roy was keen to spread the knowledge of Western education in the country and bring about greater freedom and equality for women. He wrote about the way women were forced to bear the burden of domestic work, confined to the home and the kitchen, and not allowed to move out and become educated.

### Changing the lives of widows

Rammohun Roy was particularly moved by the problems widows faced in their lives. He began a campaign against the practice of sati.

Rammohun Roy was well versed in Sanskrit, Persian and several other Indian and Europeon languages. He tried to show through his writings that the practice of widow burning had no sanction in ancient texts. By the early nineteenth century, as you have read in Chapter 7, many British officials had also begun to criticise Indian traditions and customs. They were therefore more than willing to listen to Rammohun who was reputed to be a learned man. In 1829, sati was banned.

The strategy adopted by Rammohun was used by later reformers as well. Whenever they wished to challenge a practice that seemed harmful, they tried to find a verse or sentence in the ancient sacred texts that supported their point of view. They then suggested that the practice as it existed at present was against early tradition.

www.schools360.in

### Girls begin going to school



***Fig. 3*** *– Hook swinging festival*

In this popular festival, devotees underwent a peculiar form of suffering as part of ritual worship. With hooks pierced through their skin they swung themselves on a wheel. In the early nineteenth century, when European officials began criticising Indian customs and rituals as barbaric, this was one of the rituals that came under attack.



*చిత్రం 2– రాజా రామ్ మోహన్ రాయ్ , గీసిన వారు రెమ్బ్రాండ్ పీల్, 1833*

దేశంలో మహిళలకు ఎక్కువ స్వేచ్ఛను, సమానత్వాన్ని తీసుకురావాలని పాశ్చాత్య విద్యను వ్యాప్తిచేయాలని రామ్మోహన్ రాయ్ భావించేవారు. స్త్రీలు ఇంటికి, వంటగదికి పరిమితం అవ్వడం, ఇంటి భారాన్ని మోయవలసి రావడం, వారిని బయటకు వెళ్లడానికి, విద్యావంతులుగా మారడానికి అనుమతించకపోవడం పరిస్థితులను గురించి రచనలు చేసారు.

## వితంతువుల జీవితాలలో మార్పులు

రామ్మోహన్ రాయ్ ప్రత్యేకించి వితంతువులు తమ జీవితంలో ఎదుర్కొన్న సమస్యలపై చలించిపోయారు. ఆయన సతి ఆచారానికి వ్యతిరేకంగా ప్రచారాన్ని ప్రారంభించారు.

రామ్మోహన్ రాయ్ సంస్కృతం, పర్షియన్, ఇతర భారతీయ, యూరోపియన్ భాషలలో ప్రావీణ్యం కలవారు. ఆయన సతీ సహగమనానికి సంబంధించిన ఆచరణలు ప్రాచీన గ్రంథాలలో లేవు అని చూపడానికి తన రచనల ద్వారా ప్రయత్నించారు. మీరు 7వ అధ్యాయంలో చదివినట్లుగా పంతొమ్మిదవ శతాబ్దం ప్రారంభంలో చాలా మంది బ్రిటీష్ అధికారులు కూడా భారతీయ సంప్రదాయాలు, ఆచారాలను విమర్శించడం ప్రారంభించారు. అందువలన వారు రామ్మోహన్ మాటలు విశ్వసించారు. చివరకు 1829లో సతిని నిషేధించారు.

రామ్మోహన్ రాయ్ రూపొందించిన వ్యూహాలను ఇతర సంస్కర్తలు కూడా అనుసరించారు. హానికరమైన ఏ ఆచారాన్ని అయినా ఎదిరించాలనుకున్నప్పుడు వారి వాదనను సమర్థించే శ్లోకాలను కానీ, వాక్యాలను కానీ ప్రాచీన గ్రంథాల నుండి సేకరించేవారు. ప్రస్తుతం అమలులో ఉన్న ఆచారము ప్రాచీన కాలపు విధానాలకు వ్యతిరేకమని తెలియపరచేవారు.

## బాలికలు బడికి వెళ్లడం ప్రారంభించారు



*చిత్రం 3– కొక్కాలతో ఊగే పండుగ*

ఈ ప్రసిద్ధిచెందిన పండుగలో, భక్తులు ఆరాధనలో భాగంగా ఒక విచిత్రమైన బాధను తమకు తామే పొందుతారు. కొక్కాలను వారి యొక్క చర్మానికి గుచ్చుకొని వేలాడుతూ వారు చక్రానికి అమర్చిన కొయ్యపై తిరుగుతారు. 19వ శతాబ్దం మొదట్లో యూరోపియన్ అధికారులు భారతీయుల పూజలను ఆటవికమైనవిగా విమర్శించారు. విమర్శకు లోనైన క్రతువులలో ఇది కూడా ఒకటి.

www.schools360.in

Source 1

## "We first tie them down to the pile"

Rammohun Roy published many pamphlets to spread his ideas. Some of these were written as a dialogue between the advocate and critic of a traditional practice. Here is one such dialogue on sati:

ADVOCATE OF SATI:

Women are by nature of inferior understanding, without resolution, unworthy of trust … Many of them, on the death of their husbands, become desirous of accompanying them; but to remove every chance of their trying to escape from the blazing fire, in burning them we first tie them down to the pile.

OPPONENT OF SATI:

When did you ever afford them a fair opportunity of exhibiting their natural capacity? How then can you accuse them of want of understanding? If, after instruction in knowledge and wisdom, a person cannot comprehend or retain what has been taught him, we may consider him as deficient; but if you do not educate women how can you see them as inferior.

**Activity**

This argument was taking place more than 175 years ago. Write down the different arguments you may have heard around you on the worth of women. In what ways have the views changed?

www.schools360.in

For instance, one of the most famous reformers, Ishwarchandra Vidyasagar, used the ancient texts to suggest that widows could remarry. His suggestion was adopted by British officials, and a law was passed in 1856 permitting widow remarriage. Those who were against the remarriage of widows opposed Vidyasagar, and even boycotted him.

By the second half of the nineteenth century, the movement in favour of widow remarriage spread to other parts of the country. In the Telugu-speaking areas of the Madras Presidency, Veerasalingam Pantulu formed an association for widow remarriage. Around the same time young intellectuals and reformers in Bombay pledged themselves to working for the same cause. In the north, Swami Dayanand Saraswati, who founded the reform association called Arya Samaj, also supported widow remarriage.

Yet, the number of widows who actually remarried remained low. Those who married were not easily accepted in society and conservative groups continued to oppose the new law.



***Fig. 4*** *– Swami Dayanand Saraswati*

Dayanand founded the Arya Samaj in 1875, an organisation that attempted to reform Hinduism.

1వ ఆధారం

## "వారిని మొదట చితికి బంధిస్తాం"

రామ్మోహన్ రాయ్ తన భావాలను ప్రచారం చేయడం కోసం అనేక కరపత్రాలను ప్రచురించాడు. వీటిలో కొన్ని సతిని సమర్థించే, విమర్శించే వారి మధ్య సంభాషణలుగా రాయబడ్డాయి. సతిపై అలాంటి ఒక సంభాషణ

సతిని సమర్థించేవాడు:

స్త్రీలకు స్వభావరీత్యా అవగాహన శక్తి తక్కువ, పట్టుదల ఉండదు. వారు నమ్మదగినవారు కాదు... వారిలో చాలా మంది భర్తల మరణానంతరం వారితో వెళ్లిపోవాలని అనుకుంటారు, కాని చితి నుండి తప్పించుకోకుండా తాళ్లతో బంధిద్దాము.

సతిని వ్యతిరేకించేవాడు:

స్త్రీలు తమ సామర్థ్యాన్ని ప్రదర్శించేందుకు ఎప్పుడైనా మీరు అవకాశాన్ని కల్పించారా? అటువంటప్పుడు అర్థం చేసుకోలేదని మీరు వారిని ఎలా నిందిస్తారు? వారికి సరైన రీతిలో విజ్ఞానాన్నందించి అప్పుడు కూడా వారు అర్థం చేసుకోనట్లు భావిస్తే వారిని అసమర్థులు అనవచ్చు. మీరు అసలు వారికి విద్యనే అందించకుండా వారిని తక్కువ వారుగా ఎలా చెప్తారు?

### కృత్యం

ఈ వాదన 175 సంవత్సరాల క్రితం ముందు నుంచి కొనసాగుతూ ఉన్నది.
మీ చుట్టూ ఉన్న మహిళల విలువ గురించి భిన్న వాదనలు మీరు విని ఉండవచ్చు.
ఈ అభిప్రాయాలు ఏ విధంగా మారాయో తెలపండి.

ఉదాహరణకు ఈశ్వరచంద్ర విద్యాసాగర్ అత్యంత ప్రసిద్ధ సంస్కర్తలలో ఒకరు. ప్రాచీన గ్రంథాలను ఉపయోగించి వితంతువులు మళ్లీ పెళ్లి చేసుకోవచ్చని సూచించారు. అతని సూచనను బ్రిటీష్ అధికారులు ఆమోదించారు. తర్వాత 1856లో వితంతు పునర్వివాహ చట్టం ఆమోదించబడింది. వితంతు పునర్వివాహానికి వ్యతిరేకంగా ఉన్నవారు విద్యాసాగర్‌ను వ్యతిరేకించి, అతనిని బహిష్కరించారు కూడా.

పంతొమ్మిదవ శతాబ్దం ద్వితీయార్ధం నాటికి వితంతు పునర్వివాహాల ఉద్యమం దేశంలోని ఇతర ప్రాంతాలకు వ్యాపించింది. తెలుగు మాట్లాడే మద్రాసు ప్రెసిడెన్సీ ప్రాంతాలలో వీరేశలింగం పంతులు వితంతు పునర్వివాహం కోసం ఒక సంఘం స్థాపించారు. అదే కాలంలో బొంబాయిలో యువ మేధావులు, సంస్కర్తలు అదే లక్ష్యంకోసం పనిచేస్తామని ప్రతిజ్ఞ చేశారు. ఉత్తరాన స్వామి దయానంద సరస్వతి స్థాపించిన ఆర్యసమాజం కూడా వితంతు పునర్వివాహానికి మద్దతు ఇచ్చింది.

అయినప్పటికీ, వాస్తవానికి పునర్వివాహం చేసుకున్న వితంతువుల సంఖ్య తక్కువగా ఉండిపోయింది. సమాజంలో పునర్వివాహం చేసుకున్న వితంతువులను సంప్రదాయవాదులు అంత తేలికగా ఆమోదించలేదు. ఈ కొత్త చట్టాన్ని వ్యతిరేకించారు.



*చిత్రం 4 – స్వామి దయానంద సరస్వతి*

దయానంద సరస్వతి 1875లో ఆర్యసమాజాన్ని స్థాపించారు. ఇది హిందూమతాన్ని సంస్కరించడానికి ప్రయత్నించింది.

www.schools360.in



*Fig. 5*
*Ishwarchandra Vidyasagar*

Many of the reformers felt that education for girls was necessary in order to improve the condition of women.

Vidyasagar in Calcutta and many other reformers in Bombay set up schools for girls. When the first schools were opened in the mid-nineteenth century, many people were afraid of them. They feared that schools would take girls away from home, prevent them from doing their domestic duties. Moreover, girls had to travel through public places in order to reach school. Many people felt that this would have a corrupting influence on them. They felt that girls should stay away from public spaces. Therefore, throughout the nineteenth century, most educated women were taught at home by liberal fathers or husbands. Sometimes women taught themselves. Do you remember what you read about Rashsundari Debi in your book *Social and Political Life* last year? She was one of those who secretly learned to read and write in the flickering light of candles at night.

In the latter part of the century, schools for girls were established by the Arya Samaj in Punjab, and Jyotirao Phule in Maharashtra.

In aristocratic Muslim households in North India, women learnt to read the Koran in Arabic. They were taught by women who came home to teach. Some reformers such as Mumtaz Ali reinterpreted verses from the Koran to argue for women's education. The first Urdu novels began to be written from the late nineteenth century. Amongst other things, these were meant to encourage women to read about religion and domestic management in a language they could understand.

**Fig. 6** – *Students of Hindu Mahila Vidyalaya, 1875*

When girls' schools were first set up in the nineteenth century, it was generally believed that the curriculum for girls ought to be less taxing than that for boys. The Hindu Mahila Vidyalaya was one of the first institutions to provide girls with the kind of learning that was usual for boys at the time.



### Women write about women

From the early twentieth century, Muslim women like the Begums of Bhopal played a notable role in promoting education among women. They founded a primary school for girls at Aligarh.Another remarkable woman, Begum Rokeya Sakhawat Hossain started schools for Muslim girls in Patna and Calcutta. She was a fearless critic of conservative ideas, arguing

www.schools360.in



*చిత్రం 5 – ఈశ్వర్ చంద్ర విద్యాసాగర్*

చాలామంది సంస్కర్తలు మహిళల పరిస్థితిని మెరుగుపరచడానికి బాలికలకు విద్య అవసరం అని భావించారు.

కలకత్తాలో విద్యాసాగర్, బొంబాయిలో ఇతర సంస్కర్తలు బాలికల కోసం పాఠశాలలు ఏర్పాటు చేశారు. పంతొమ్మిదవ శతాబ్దం మధ్యలో మొదట పాఠశాలలు ప్రారంభించబడినప్పుడు పాఠశాలలు బాలికలను ఇంటి నుండి దూరం చేస్తాయని, వారి గృహ విధులకు అవరోధం కలుగజేస్తాయని చాలామంది భయపడ్డారు. అంతేకాక అమ్మాయిలు పాఠశాలలను చేరుకోవడానికి బహిరంగ ప్రదేశాలలో ప్రయాణించాలి. ఇది బాలికలపై చెడు ప్రభావం చూపుతుందని భావించారు. స్త్రీలు బహిరంగ ప్రదేశాలకు దూరంగా ఉండాలని అభిప్రాయపడ్డారు. అందువలన పంతొమ్మిదవ శతాబ్దం అంతా చాలా మంది విద్యావంతులైన స్త్రీలకు తమ ఉదార వంతులైన తండ్రులు లేదా భర్తలు వారికి ఇంటి వద్దనే విద్యను చెప్పించేవారు. కొన్నిసార్లు మహిళలు తమంతట తామే నేర్చుకున్నారు. గత సంవత్సరం మీ సామాజిక, రాజకీయ జీవితం పుస్తకంలో రాష్‌సుందరీ దేవి గురించి చదివింది మీకు గుర్తుందా? రాత్రిళ్లు మిణుకు మిణుకు మనే కొవ్వొత్తుల వెలుగులో రహస్యంగా చదవడం, రాయడం నేర్చుకున్న వారిలో ఆమె ఒకరు.

శతాబ్దం చివరి భాగంలో, పంజాబ్ ఆర్యసమాజం, మహారాష్ట్రలో జ్యోతి రావ్ పూలే బాలికల కోసం పాఠశాలలు స్థాపించారు.

ఉత్తర భారతదేశంలోని సంపన్న ముస్లిం గృహాలలో మహిళలు అరబిక్‌లో ఖురాన్ చదవడం నేర్చుకున్నారు. వీరికి బోధించడానికి స్త్రీలు ఇంటికి వచ్చి నేర్పించేవారు. ముంతాజ్ అలీ వంటి కొంతమంది సంస్కర్తలు ఖురాన్ ఆధారంగా స్త్రీ విద్య కోసం వాదించారు. ఉర్దూ నవలలు మొదటగా పంతొమ్మిదవ శతాబ్దం చివరి నుండి రాయడం ప్రారంభించారు. ఇతర విషయాలతోపాటు, మతం, గృహ నిర్వహణకు సంబంధించిన విషయాలను మహిళలు వారు అర్థంచేసుకోగల భాషలో వారు చదవడాన్ని ప్రోత్సహించడానికి ఉద్దేశించినవి.

*చిత్రం 6 – 1875 లో హిందూ మహిళా విద్యాలయం విద్యార్థినులు*

మొదటగా 19వ శతాబ్దంలో బాలికల పాఠశాలలు స్థాపించినప్పుడు బాలికలు పాఠ్య ప్రణాళిక బాలుర పాఠ్య ప్రణాళిక కంటే సులభ రీతిలో ఉండాలని అనుకున్నారు. ఆ రోజుల్లో బాలురకు బాలికలకు ఒకే రకమైన విద్యను అందించిన సంస్థలలో హిందూ మహిళా విద్యాలయం మొదటిది.

### మహిళల గురించి మహిళలే వ్రాస్తున్నారు



ఇరవయ్యో శతాబ్దం ప్రారంభం నుండి ముస్లిం భోపాల్‌కు చెందిన బేగంలలాంటి మహిళలు మహిళావిద్యను ప్రోత్సహించడంలో చెప్పుకోదగ్గ పాత్ర పోషించారు. వీరు అలీగఢ్‌లో బాలికల కోసం ప్రాథమిక పాఠశాలను స్థాపించారు. మరొక ప్రఖ్యాత మహిళ బేగం రోకేయా శఖావత్ హుస్సేన్ ముస్లిం బాలికల కోసం పాట్నా, కలకత్తాలలో పాఠశాలలను ప్రారంభించారు. ఆమె సంప్రదాయవాద ఆలోచనలను నిర్భయంగా విమర్శించింది.

www.schools360.in

that religious leaders of every faith accorded an inferior place to women.

By the 1880s, Indian women began to enter universities. Some of them trained to be doctors, some became teachers. Many women began to write and publish their critical views on the place of women in society. Tarabai Shinde, a woman educated at home at Poona, published a book, *Stripurushtulna,* (A Comparison between Women and Men), criticising the social differences between men and women.



***Fig. 7***
*Pandita Ramabai*

Pandita Ramabai, a great scholar of Sanskrit, felt that Hinduism was oppressive towards women, and wrote a book about the miserable lives of upper-caste Hindu women. She founded a widows' home at Poona to provide shelter to widows who had been treated badly by their husbands' relatives. Here women were trained so that they could support themselves economically.

Needless to say, all this more than alarmed the orthodox. For instance, many Hindu nationalists felt that Hindu women were adopting Western ways and that this would corrupt Hindu culture and erode family values. Orthodox Muslims were also worried about the impact of these changes.

As you can see, by the end of the nineteenth century, women themselves were actively working for reform. They wrote books, edited magazines, founded schools and training centres, and set up women's associations. From the early twentieth century, they formed political pressure groups to push through laws for female suffrage (the right to vote) and better health care and education for women. Some of them joined various kinds of nationalist and socialist movements from the 1920s.

In the twentieth century, leaders such as Jawaharlal Nehru and Subhas Chandra Bose lent their support to demands for greater equality and freedom for women. Nationalist leaders promised that there would be full suffrage for all men and women after Independence. However, till then they asked women to concentrate on the anti-British struggles.

**Source 2**

## Once a woman's husband has died...

In her book, *Stripurushtulna,* Tarabai Shinde wrote:

> Isn't a woman's life as dear to her as yours is to you? It's as if women are meant to be made of something different from men altogether, made from dust from earth or rock or rusted iron whereas you and your lives are made from the purest gold. … You're asking me what I mean. I mean once a woman's husband has died, … what's in store for her? The barber comes to shave all the curls and hair off her head, just to cool your eyes. … She is shut out from going to weddings, receptions and other auspicious occasions that married women go to. And why all these restrictions? Because her husband has died. She is unlucky: ill fate is written on her forehead. Her face is not to be seen, it's a bad omen.

Tarabai Shinde, *Stripurushtulna*

www.schools360.in

మత పెద్దలు మహిళలకు తక్కువ స్థాయిని ఇచ్చారని వాదించింది.

1880 నాటికి, భారతీయ మహిళలు విశ్వవిద్యాలయాలలోకి అడుగు పెట్టారు. వారిలో కొందరు వైద్యులుగా, మరికొందరు ఉపాధ్యాయులుగా శిక్షణ పొందారు. చాలామంది మహిళలు సమాజంలో మహిళల స్థానంపై విమర్శనాత్మక అభిప్రాయాలను రాసి ప్రచురించారు. పూనాకు చెందిన విద్యావంతురాలైన తారాబాయి షిండే, స్త్రీపురుషతుల్నా (స్త్రీలు పురుషుల మధ్య పోలిక) అనే పుస్తకాన్ని ప్రచురించారు. స్త్రీలు, పురుషులు మధ్య గల సామాజిక వ్యత్యాసాలను విమర్శించారు.


చిత్రం 7 – పండిత రమాబాయి

సంస్కృతంలో పండితురాలైన రమాబాయి హిందూమతం వల్ల మహిళలు అణచివేతకు గురయ్యారని భావించారు. ఆమె అగ్రవర్ణ మహిళల దుర్భర జీవితాలను గురించి ఒక పుస్తకం రాశారు. భర్త బంధువుల చేత నిరాదరణకు గురైన వితంతువుల కోసం పూనాలో ఒక వితంతు శరణాలయాన్ని స్థాపించింది. తాము ఆర్థికంగా నిలదొక్కుకోడానికి మహిళలకు ఇక్కడ శిక్షణ ఇచ్చేవారు.

ఇవన్నీ సనాతనవాదులను అప్రమత్తం చేసిందని ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. ఉదాహరణకు చాలామంది హిందూ జాతీయ వాదులు హిందూ మహిళలు పాశ్చాత్య పద్ధతులను అవలంబిస్తున్నారని, హిందూ సంస్కృతిని భ్రష్టు పట్టించి కుటుంబ విలువలను నాశనం చేస్తున్నారని భావించారు. సనాతన ముస్లింలు కూడా ఈ మార్పులపట్ల ఆందోళన వ్యక్తం చేశారు.

మహిళలు సంస్కరణల కోసం చురుకుగా పనిచేశారని పంతొమ్మిదవ శతాబ్దం చివరి నాటికి మీరు గమనించవచ్చు. వారు పుస్తకాలు రాశారు, పత్రికలను నడిపారు, పాఠశాలలను, శిక్షణా కేంద్రాలను, మహిళా సంఘాలను స్థాపించారు. ఇరవయ్యవ శతాబ్దం ప్రారంభం నుండి వారు మహిళా ఓటు హక్కుకోసం(ఓటు హక్కు) మెరుగైన ఆరోగ్య సంరక్షణ, విద్య కోసం రాజకీయ సమూహాలుగా ఏర్పడ్డారు. వారిలో కొందరు 1920 ల నుండి వివిధ రకాల జాతీయవాద, సామ్యవాద ఉద్యమాలలో చేరారు.

ఇరవయ్యవ శతాబ్దంలో జవహర్‌లాల్ నెహ్రూ, సుభాష్ చంద్రబోస్ వంటి నాయకులు స్త్రీల సమానత్వం, స్వేచ్ఛ కోసం జరిగే డిమాండ్లకు మద్దతు ఇచ్చారు. జాతీయవాద నాయకులు స్వాతంత్ర్యానంతరం స్త్రీ, పురుషులందరికి పూర్తి ఓటు హక్కు ఉంటుందని హామీ ఇచ్చారు. అయితే అప్పటివరకు బ్రిటీష్ వ్యతిరేక పోరాటాలపై దృష్టి పెట్టాలని స్త్రీలందరిని వారు కోరారు.

2వ ఆధారం

## భర్త మరణించిన సందర్భంలో...

తారాబాయి షిండే స్త్రీ పురుషతుల్నా అనే తన పుస్తకంలో

ఒక స్త్రీ జీవితం మీ జీవితం లాగానే ఆమెకు అంతే విలువైనది కదా? ఇది ఎలా ఉందంటే స్త్రీ జీవితం ఏమో ధూళి నుంచి రాళ్ళ నుంచి లేక తుప్పు పట్టిన ఇనుము నుండి ఏర్పడినట్లు, పురుషుడి జీవితం బంగారం నుండి ఏర్పడినట్లు ...

నా ఉద్దేశం ఏమిటని నీవు అడిగితే "ఒకసారి ఒక స్త్రీ భర్త చనిపోతే... ఆమెకు మిగిలేవి". మంగలివాడు వచ్చి ఆమెకు గుండు గీయడం, వివాహిత స్త్రీలు హాజరయ్యే పెళ్ళిళ్ళకు, శుభకార్యములకు ఆమెను రాకుండా నిషేధించడం. అసలు ఈ పరిమితులన్నీ ఎందుకు విధించినట్లు? ఎందుకంటే ఆమె భర్త చనిపోయాడు, దురదృష్టం ఆమె నుదుటిన రాయబడింది, కాబట్టి ఆమె మొహం చూడకూడదు, చూస్తే అశుభం.

తారాబాయి షిండే, స్త్రీ పురుషతుల్నా

www.schools360.in

## Law against child marriage



With the growth of women's organisations and writings on these issues, the momentum for reform gained strength. People challenged another established custom – that of child marriage. There were a number of Indian legislators in the Central Legislative Assembly who fought to make a law preventing child marriage. In 1929 the Child Marriage Restraint Act was passed without the kind of bitter debates and struggles that earlier laws had seen. According to the Act no man below the age of 18 and woman below the age of 16 could marry. Subsequently these limits were raised to 21 for men and 18 for women.

***Fig. 8*** – *Bride at the age of eight*

This is a picture of a child bride at the beginning of the twentieth century. Did you know that even today over 20 per cent of girls in India are married below the age of 18?

www.schools360.in

## Caste and Social Reform

Some of the social reformers we have been discussing also criticised caste inequalities. Rammohun Roy translated an old Buddhist text that was critical of caste. The Prarthana Samaj adhered to the tradition of Bhakti that believed in spiritual equality of all castes. In Bombay, the Paramhans Mandali was founded in 1840 to work for the abolition of caste. Many of these reformers and members of reform associations were people of upper castes. Often, in secret meetings, these reformers would violate caste taboos on food and touch, in an effort to get rid of the hold of caste prejudice in their lives.

There were also others who questioned the injustices of the caste social order. During the course of the nineteenth century, Christian missionaries began setting up schools for tribal groups and "lower"-caste children. These children were thus equipped with some resources to make their way into a changing world.

At the same time, the poor began leaving their villages to look for jobs that were opening up in the cities. There was work in the factories that were coming up, and jobs in municipalities. You have read about

## బాల్య వివాహ వ్యతిరేక చట్టం



మహిళా సంఘాల పెరుగుదల వలన, ఈ సమస్యలపై రచనలవలన సంస్కరణలకోసం ఉద్యమం బలపడింది. ప్రజలు మరొక ఆచారంపై సవాల్ విసిరారు–అది బాల్య వివాహం. చాలా మంది భారతీయులు, కేంద్ర శాసనసభలోని సభ్యులు బాల్యవివాహ నిరోధక చట్టం చేయాలని పోరాడారు. 1929లో బాల్యవివాహ నిరోధక చట్టం మునుపటి చట్టాలలాగా కాకుండా ఎలాంటి వ్యతిరేక చర్చలు మరియు పోరాటాలు లేకుండ ఆమోదించబడింది. ఈ చట్టం ప్రకారం పురుషులు 18 సంవత్సరాల వయస్సు, స్త్రీ 16 సంవత్సరాల వయస్సులో పెళ్లి చేసుకోవచ్చు. ఆ తర్వాత ఈ పరిమితులను పురుషులకు 21, మహిళలకు 18కి పెంచారు.

***చిత్రం 8*** – ఎనిమిదేళ్ల వయసులో వధువు
ఇది ఇరవయ్యవ శతాబ్దం ప్రారంభంలో బాల వధువు చిత్రం. భారతదేశంలో నేటికీ కూడా 20 శాతం కంటే ఎక్కువమంది బాలికలు18 సంవత్సరాల వయస్సుకు ముందే వివాహం చేసుకుంటున్నారని మీకు తెలుసా?

## కులం, సామాజిక సంస్కరణ

మనం చర్చించుకుంటున్నట్లు కొందరు సంఘ సంస్కర్తలు కుల అసమానతలను కూడా విమర్శించారు. రామ్మోహన్ రాయ్ కులాలను విమర్శించే పాత బౌద్ధ గ్రంథాలను అనువదించారు. "ప్రార్థన సమాజం" భక్తిని అనుసరిస్తూ అన్ని కులాల యొక్క ఆధ్యాత్మిక సమానత్వానికి కట్టుబడి ఉంది. కులవ్యవస్థ నిర్మూలన కొరకు బొంబాయిలో 1840లో పరమహంస మండలిని స్థాపించారు. ఈ సంస్కర్తలు, సంస్కరణ సంఘాల సభ్యులు అగ్రవర్ణాలకు చెందినవారు. వీరు తరచుగా రహస్య సమావేశాలలో కుల నిషేధాలను ఉల్లంఘిస్తూ కలిసి ఆహారం తీసుకోవడం, తాకడం చేసేవారు. కుల దురభిమానం నుండి బయటకు రావడానికి ప్రయత్నించేవారు.

కుల వ్యవస్థలోని అన్యాయాలను ప్రశ్నించిన వారు కూడా ఉన్నారు. పంతొమ్మిదవ శతాబ్దంలో గిరిజనులు, "నిమ్న"–కులాల కోసం క్రైస్తవ మిషనరీలు పాఠశాలలను ఏర్పాటు చేశారు. ఈ పిల్లలకు మారుతున్న ప్రపంచంలోకి అడుగుపెట్టడానికి తగిన వనరులు కల్పించబడ్డాయి.

ఇదే సమయంలో నగరాలలో అప్పుడప్పుడే వస్తున్న ఫ్యాక్టరీల్లో పనికోసం, మున్సిపాలిటీలలో ఉద్యోగాల కోసం పేదలు తమ గ్రామాలను వదలి వలస వచ్చారు. వారికి ఫ్యాక్టరీలలో, మున్సిపాలిటీలలో పనులు దొరికాయి.

www.schools360.in

the expansion of cities in Chapter 6. Think of the new demands of labour this created. Drains had to be dug, roads laid, buildings constructed, and cities cleaned. This required coolies, diggers, carriers, bricklayers, sewage cleaners, sweepers, palanquin bearers, rickshaw pullers. Where did this labour come from? The poor from the villages and small towns, many of them from low castes, began moving to the cities where there was a new demand for labour. Some also went to work in plantations in Assam, Mauritius, Trinidad and Indonesia. Work inthe new locations was often very hard. But the poor, the people from low castes, saw this as an opportunity to get away from the oppressive hold that upper-caste landowners exercised over their lives and the daily humiliation they suffered.



***Fig. 9** – A coolie ship, nineteenth century*

This coolie ship – named *John Allen* – carried many Indian labourers to Mauritius where they did a variety of forms of hard labour. Most of these labourers were from low castes.

www.schools360.in

## Who could produce shoes?

Leatherworkers have been traditionally held in contempt since they work with dead animals which are seen as dirty and polluting. During the First World War, however, there was a huge demand for shoes for the armies. Caste prejudice against leather work meant that only the traditional leather workers and shoemakers were ready to supply army shoes. So they could ask for high prices and gain impressive profits.



***Fig. 10** – Madigas making shoes, nineteenth-century Andhra Pradesh*

Madigas were an important untouchable caste of present-day Andhra Pradesh. They were experts at cleaning hides, tanning them for use, and sewing sandals.

There were other jobs too. The army, for instance, offered opportunities. A number of Mahar people, who were regarded as untouchable, found jobs in the Mahar Regiment. The father of B.R. Ambedkar, the leader of the Dalit movement, taught at an army school.

6వ పాఠంలో నగరాల విస్తరణ గురించి మీరు చదివారు. కాలువలు తవ్వడానికి, రోడ్లు వేయడానికి, భవనాలు నిర్మించడానికి, నగరాలు శుభ్రం చేయడానికి కార్మికులు కావలసి వచ్చారు. గుంతలు తవ్వేవారు, సామానులు మోసేవారు, ఇటుకలు తయారు చేసేవారు, మురుగు కాలువలు శుభ్రపరచేవారు, ఊడ్చేవారు, రిక్షా లాగేవారు అవసరమయ్యారు. ఈ శ్రామికులు ఎక్కడ నుండి వచ్చారు? వీరిలో చాలా మంది అట్టడుగు కులాల వారు, పేదలు. అవసరం మేరకు గ్రామాలు, చిన్న పట్టణాలు నుండి వచ్చారు. కొందరు అస్సాం, మారిషస్, ట్రినిడాడ్, ఇండోనేషియాలో తోటల పనులకు కూడా వెళ్లారు. తరచుగా క్రొత్త ప్రాంతాలలో నిమ్న కులాల పేద ప్రజలు చేసే పని చాలా కష్టంగా ఉండేది. కానీ అగ్రవర్ణాల భూస్వాముల అణచివేత నుండి రోజూ వారు పడే అవమానాల నుండి తప్పించుకునేందుకు దీనిని ఒక అవకాశంగా భావించారు.



*చిత్రం 9* – *కూలీ నౌక, పంతొమ్మిదవ శతాబ్దం*

ఈ కూలీ నౌక పేరు జాన్ అలెన్ –ఇది చాలా మంది భారతీయ కూలీలను మారిషస్‌కు తీసుకెళ్లింది. అక్కడ వారు చాలా రకాలుగా శ్రమపడేవారు. ఈ కూలీలలో ఎక్కువ మంది నిమ్న కులాలకు చెందిన వారు.

www.schools360.in

### బూట్లు ఎవరు ఉత్పత్తి చేయగలరు?

సంప్రదాయకంగా చర్మకారులను ప్రజలు అసహ్యంగా చూసేవారు. ఎందుకంటే వీరు చనిపోయి మురికిగా, కాలుష్యకారకంగా ఉన్న జంతు చర్మాలతో పని చేసేవారు. మొదటి ప్రపంచ యుద్ధం జరుగుతుండగా సైనికుల యొక్క బూట్ల కొరకు విపరీతమైన డిమాండ్ ఏర్పడింది. చర్మకారులకు వారి వృత్తిపై గల నైపుణ్యం/మోజు వల్ల సైన్యానికి బూట్లు సరఫరా చేసి అధిక లాభాలు పొందేవారు.



*చిత్రం 10 – 19 వ శతాబ్దంలో ఆంధ్ర ప్రదేశ్ లో మాదిగలు చెప్పులు తయారు చేయడం.*

మాదిగలు ప్రస్తుత ఆంధ్రప్రదేశ్‌లోని ఒక ముఖ్యమైన అంటరాని కులంగా ఉండేవారు. వారు చర్మాలను శుద్ధిచేయడం, వాటిని ఉపయోగించడానికి వీలుగా చర్మ శుద్ధి చేయడం, చెప్పులు కుట్టడంలో నిపుణులు.

ఇతర ఉద్యోగ అవకాశాలు కూడా ఉండేవి. ఉదాహరణకు సైన్యంలో అవకాశాలు ఉండేవి. అంటరానివారుగా పరిగణించబడిన మహార్ కులానికి చెందిన చాలా మంది మహార్ రెజిమెంట్‌లో ఉద్యోగ అవకాశాలు పొందారు. దళిత ఉద్యమ నాయకుడు B.R అంబేద్కర్ తండ్రి సైనిక పాఠశాలలో విద్యను బోధించారు.

## No place inside the classroom

In the Bombay Presidency, as late as 1829, untouchables were not allowed into even government schools. When some of them pressed hard for that right, they were allowed to sit on the veranda outside the classroom and listen to the lessons, without "polluting" the room where upper-caste boys were taught.

**Activity**

1. **Imagine that you are one of the students sitting in the school veranda and listening to the lessons. What kind of questions would be rising in your mind?**
2. **Some people thought this situation was better than the total lack of education for untouchable people. Would you agree with this view?**



***Fig. 11*** *– Dublas of Gujarat carrying mangoes to the market.*

Dublas laboured for upper-caste landowners, cultivating their fields, and working at a variety of odd jobs at the landlord's house.

www.schools360.in

## Demands for equality and justice

Gradually, by the second half of the nineteenth century, people from within the Non-Brahman castes began organising movements against caste discrimination, and demanded social equality and justice.

The Satnami movement in Central India was founded by Ghasidas who worked among the leatherworkers and organised a movement to improve their social status. In eastern Bengal, Haridas Thakur's Matua sect worked among Chandala cultivators. Haridas questioned Brahmanical texts that supported the caste system. In what is present-day Kerala, a guru from Ezhava caste, Shri Narayana Guru, proclaimed the ideals of unity for his people. He argued against treating people unequally on the basis of caste differences. According to him, all humankind belonged to the same caste. One of his famous statements was: *"oru jati, oru matam, oru daivam manushyanu"* (one caste, one religion, one god for humankind).



***Fig. 12*** *– Shri Narayana Guru*

All these sects were founded by leaders who came from Non-Brahman castes and worked amongst them. They tried to change those habits and practices which provoked the contempt of dominant castes. They tried to create a sense of self-esteem among the subordinate castes.

### తరగతి గదిలోకి రాకూడదు

బాంబే ప్రెసిడెన్సీలో 1829 వరకు అంటరాని వారికి ప్రభుత్వ పాఠశాలలలో ప్రవేశం ఉండేది కాదు. వారిలో కొందరు వారి హక్కులకై ఒత్తిడి తెచ్చినపుడు బయట వరండాలో కూర్చోబెట్టి అగ్రవర్ణాలు కూర్చొన్న గదులు మలినం కాకుండా విననిచ్చేవారు.

### కృత్యం

1. స్కూల్ వరండాలో కూర్చొని పాఠాలు వింటున్న విద్యార్థిగా మిమ్మల్ని మీరు ఊహించుకోండి. ఎలాంటి ప్రశ్నలు మీ మనస్సులో మెదులుతాయి.
2. అంటరాని ప్రజలకు అసలు విద్య లేకపోవడం కంటే ఈ పరిస్థితి కొంత మెరుగైనదని కొందరు భావించారు. మీరు దీనితో అంగీకరిస్తారా?



**పటం 11** – *గుజరాత్‌లోని దుబ్లస్‌లు మామిడి పండ్లను మార్కెట్‌కు తరలించుట*
దుబ్లస్‌లు అగ్రవర్ణ భూస్వాములకు సాగు పనులే కాకుండా వారి ఇండ్లలో రకరకాల పనులు చేసేవారు.

### న్యాయం, సమానత్వం కొరకు డిమాండ్

క్రమేపీ 19వ శతాబ్దం ద్వితీయార్థంలో, బ్రాహ్మణేతర కులాల వారు కుల వివక్షతకు వ్యతిరేకంగా ఉద్యమాలను చేపట్టి సామాజిక సమానత్వం, న్యాయాలకై డిమాండ్ చేశారు.

ఘాసీదాస్‌చే మధ్య భారత దేశంలో మొదలైన సత్నామీ ఉద్యమం చర్మకారుల యొక్క స్థాయి పెంపుదలకు కృషి చేసింది. తూర్పు బెంగాల్‌లో మత్వా తెగకు చెందిన హరిదాస్ ఠాకూర్ చండాల తెగ వారి అభివృద్ధి కోసం పని చేసాడు. హరిదాస్ కుల వ్యవస్థను ప్రోత్సహించే బ్రాహ్మణ రచనలను ప్రశ్నించాడు. ప్రస్తుత కేరళలోని ఎళవ కులానికి చెందిన నారాయణ గురు తన ప్రజల మధ్య ఐక్యతా భావనను చాటి చెప్పాడు. ఆయన కులాల ఆధారంగా ప్రజలను తక్కువగా చూడడాన్ని వ్యతిరేకించాడు. సమస్త మానవాళి ఒకే కులానికి చెందినది అని చెప్పాడు. "ఒరు జాతి, ఒరు మతం, ఒరు దైవం మనుష్యను" (సమస్త మానవాళిది 'ఒకటే కులం, ఒకటే మతం, ఒకటే దేవుడు) అన్న ఆయన ప్రవచనము గొప్ప ప్రాచుర్యము పొందింది.



**పటం 12** – *శ్రీ నారాయణ గురు*

ఈ తెగలు బ్రాహ్మణేతర నాయకుల ద్వారా స్థాపించబడి వారి చేతనే నడపబడ్డాయి. కులాధిక్యతను ప్రేరేపించే అలవాట్లను పద్ధతులను మార్చడానికి ప్రయత్నించారు. నిమ్న కులాలలో ఆత్మాభిమాన్నాన్ని పెంచే ప్రయత్నం చేశారు.

www.schools360.in

### *Gulamgiri*

One of the most vocal amongst the "low-caste" leaders was Jyotirao Phule. Born in 1827, he studied in schools set up by Christian missionaries. On growing up he developed his own ideas about the injustices of caste society. He set out to attack the Brahmans' claim that they were superior to others, since they were Aryans. Phule argued that the Aryans were foreigners, who came from outside the subcontinent, and defeated and subjugated the true children of the country – those who had lived here from before the coming of the Aryans. As the Aryans established their dominance, they began looking at the defeated population as inferior, as low-caste people. According to Phule, the "upper" castes had no right to their land and power: in reality, the land belonged to indigenous people, the so-called low castes.



*Fig. 13* – *Jyotirao Phule*

Phule claimed that before Aryan rule there existed a golden age when warrior-peasants tilled the land and ruled the Maratha countryside in just and fair ways. He proposed that Shudras (labouring castes) and Ati Shudras (untouchables) should unite to challenge caste discrimination. The Satyashodhak Samaj, an association Phule founded, propagated caste equality.

**Source 3**

## "Me here and you over there"

Phule was also critical of the anti-colonial nationalism that was preached by upper-caste leaders. He wrote:

> The Brahmans have hidden away the sword of their religion which has cut the throat of the peoples' prosperity and now go about posing as great patriots of their country. They ... give this advice to ... our Shudra, Muslim and Parsi youth that unless we put away all quarrelling amongst ourselves about the divisions between high and low in our country and come together, our ... country will never make any progress ... It will be unity to serve their purposes, and then it will be me here and you over there again.

*Jyotiba Phule,* The Cultivator's Whipcord

**Activity**

Carefully read Source 3. What do you think Jyotirao Phule meant by "me here and you over there again"?

In 1873, Phule wrote a book named *Gulamgiri*, meaning slavery. Some ten years before this, the American Civil War had been fought, leading to the end of slavery in America. Phule dedicated his book to all

www.schools360.in

## గులాంగిరి

నిమ్న కుల నాయకులలో అత్యంత ప్రాచుర్యం పొందిన వారిలో జ్యోతి రావుపూలే ఒకరు. 1827లో జన్మించిన ఆయన క్రిస్టియన్ మిషనరీలచే ఏర్పాటు చేయబడిన పాఠశాలలో చదువుకున్నాడు. ఆయన పెరుగుతున్న కొద్దీ అన్యాయంతో కూడిన కులవ్యవస్థ గురించి స్వంత అభిప్రాయాలను ఏర్పరచుకున్నాడు. ఆర్యులు కాబట్టి ఇతరుల కంటే తాము గొప్ప వారమనే బ్రాహ్మణుల వాదనను ఆయన ఖండించారు. ఆర్యులు విదేశీయులని వాదించాడు. పూలే ఆర్యులు ఇతర దేశస్థులని, భారత ఉప ఖండానికి వెలుపలి నుండి వచ్చారని, ఇక్కడ భారత దేశ ప్రజలను ఓడించి కష్టాలకు గురి చేశారని వాదించాడు. ఆర్యుల కంటే పూర్వం ఇక్కడ నివసించిన వారు భారతీయులని చెప్పారు. ఆర్యులు తమ అధికారం చూపిస్తూ ఇక్కడి ప్రజలను ఓడించి, ఓడిపోయిన వారిని తక్కువ వారుగా చూడటం ప్రారంభించారు. వాస్తవంగా ఈ నేల తక్కువ కులాలుగా పిలువబడే స్థానికులది అని, అగ్రవర్ణాలకు ఈ నేలపై హక్కు లేదని పూలే అభిప్రాయం.



చిత్రం 13 – జ్యోతి రావు పూలే

ఆర్యుల పాలనకు ముందు వీర సైనికులు, శ్రామికులు భూమి దున్నుతూ మరాఠా ప్రాంతాన్ని న్యాయంగా చక్కగా పాలించేవారని, అది ఒక స్వర్ణయుగం అని చెప్పారు. శూద్రులు (శ్రమ జీవులు) అతి శూద్రులు (అంటరానివారు) కలిసి కుల వివక్షతను ఎదుర్కొని పోరాడాలని ఆయన సూచించారు. ఆయన సత్య శోధక సమాజ్ అనే సంస్థను స్థాపించి కుల సమానత్వానికై పోరాడారు.

3వ ఆధారం

### "నేను ఇక్కడ, నీవు మళ్ళా అక్కడే "

పూలే అగ్ర వర్ణాలచే ప్రబోధించబడిన వలస వాద వ్యతిరేక జాతీయ వాదాన్ని విమర్శించాడు. అతను ఈ విధంగా వ్రాశాడు:

> బ్రాహ్మణులు మతం అనే కత్తితో ప్రజల అభివృద్ధి అనే గొంతులను కత్తిరించి ఆపై మేము దేశాలు ఉద్ధరించామని దేశ భక్తులమని చెప్పేవారు. మనం కొట్లాడు కోవడం ఆపేసి ఎక్కువ తక్కువ అనే భావనను విడనాడి అందరం ఒక్కటి కాకపోతే మన దేశం ముందుకు పోదు అని శూద్రులు, ముస్లిలు, పార్శీ యువతకు సలహానిచ్చేవారు. వారి లక్ష్యాలను సాధించాలంటే ఐక్యత అవసరం అన్నారు. లేకపోతే ఆపై నీవక్కడ నేను ఇక్కడ అని తిరిగి మొదలు పెడతారు అన్నారు.

**కృత్యం**

ఆధారం 3ను మీరు జాగ్రత్తగా చదవినట్లైతే జ్యోతి రావు పూలే ఉద్దేశంలో "నేను ఇక్కడ, నీవు మళ్ళా అక్కడ" గురించి నీవు ఏమనుకుంటున్నావు?

1873 లో ఆయన *గులాంగిరి* అనగా 'బానిసత్వం' అనే పుస్తకం రాశారు. ఈ పుస్తకానికి 10 సంవత్సరాలకు ముందు అమెరికాలో పౌర యుద్ధం జరిగి బానిసత్వానికి స్వస్తి పలికింది.

www.schools360.in

Source 4

## "We are also human beings"

In 1927, Ambedkar said:

> We now want to go to the Tank only to prove that like others, we are also human beings ... Hindu society should be reorganised on two main principles – equality and absence of casteism.

those Americans who had fought to free slaves, thus establishing a link between the conditions of the "lower" castes in India and the black slaves in America.

As this example shows, Phule extended his criticism of the caste system to argue against all forms of inequality. He was concerned about the plight of "upper"-caste women, the miseries of the labourer, and the humiliation of the "low" castes. This movement for caste reform was continued in the twentieth century by other great dalit leaders like Dr B.R. Ambedkar in western India and E.V. Ramaswamy Naicker in the south.

### Who could enter temples?

Ambedkar was born into a Mahar family. As a child he experienced what caste prejudice meant in everyday life. In school he was forced to sit outside the classroom on the ground, and was not allowed to drink water from taps that upper-caste children used. After finishing school, he got a fellowship to go to the US for higher studies. On his return to India in 1919, he wrote extensively about "upper"-caste power in contemporary society.

In 1927, Ambedkar started a temple entry movement, in which his Mahar caste followers participated. Brahman priests were outraged when the Dalits used water from the temple tank.

Ambedkar led three such movements for temple entry between 1927 and 1935. His aim was to make everyone see the power of caste prejudices within society.



***Fig. 14** – The gateway to the Madurai temple, drawn by Thomas Daniell, 1792*

"Untouchables" were not allowed anywhere near such gateways until the temple entry movement began.

www.schools360.in

4వ ఆధారం

**"మేము కూడా మనుషులమే"**

1927లో అంబేద్కర్ ఇలా అన్నారు:

వేము కూడా ఇతరుల లాగే మనుషులమని నిరూపించడానికి మాత్రమే ఇప్పుడు మనం చెరువుకు వెళ్లాలనుకుంటున్నాము, మనం కూడా మనుషులమే... హిందూ సమాజం సమానత్వం, కులతత్వం లేకపోవడం అనే రెండు ప్రధానసూత్రాల ఆధారంగా పునర్వ్యవస్థీకరించబడాలి.

పూలే ఈ పుస్తకాన్ని బానిసత్వానికై పోరాడిన అమెరికా జాతీయులకు అంకితం ఇవ్వడం వలన ఇండియాలో నిమ్నకులాల వారికి, అమెరికాలో నల్ల జాతీయులకు ఒక సంబంధం ఏర్పడినట్లుగా భావించవచ్చు.

ఈ ఉదాహరణ ప్రకారం పూలే కుల వ్యవస్థను విమర్శిస్తూ అన్ని అసమానతలపై పోరాడారు. ఆయన అగ్ర వర్ణాలలోని మహిళల పరిస్థితులు, శ్రామికుల కష్టాలు, నిమ్న కులాల వారి అసమానతలకు సంబంధించిన అంశాలపై దృష్టి పెట్టేవారు. ఈ కుల సంస్కరణ ఉద్యమం 20వ శతాబ్దం వరకు పశ్చిమ భారతదేశంలో Dr.B.R అంబేద్కర్, దక్షిణాన E.V.రామ స్వామి నాయకర్ వంటి గొప్ప దళిత నాయకులచే కొనసాగించబడింది.

## ఆలయంలోకి ఎవరికి ప్రవేశం ఉండేది?

అంబేద్కర్ మహార్ కుటుంబంలో జన్మించారు. ఆయన బాల్యంలో కుల వివక్షతను ప్రతి దినం అనుభవించారు. బడిలో అతనిని తరగతి గదిలో కాకుండ బయట నేలపైన కూర్చో పెట్టేవారు. అతనిని అగ్రవర్ణాలు వాడే కుళాయిల నీళ్ళు త్రాగడానికి అనుమతిచ్చేవారు కాదు. పాఠశాల విద్యానంతరం అమెరికా వెళ్ళి పై చదువులు చదవడానికి ఫెలోషిప్ సాధించారు. 1919లో ఇండియాకు తిరిగి వచ్చిన తర్వాత భారతదేశంలో అగ్ర వర్ణాల అధికారం గురించి విస్తృతంగా రచనలు చేసారు.

ఆయన 1927లో ఆలయ ప్రవేశ ఉద్యమం మొదలు పెట్టగా అందులో ఆయన కులానికి చెందిన మహార్ కులస్తులు పాల్గొన్నారు. దళితులు ఆలయ కోనేరులో నీళ్ళు వాడినప్పుడు బ్రాహ్మణ పూజారులు ఆగ్రహం వ్యక్తం చేసారు.

1927–1935 మధ్య అంబేద్కర్ ఇటువంటి మూడు ఉద్యమాలు చేపట్టారు. ప్రతి ఒక్కరూ సమాజంలోని కుల వివక్షత గురించి తెలుసు కోవడం ఆయన ముఖ్య ఉద్దేశం.



*చిత్రం .14– గేట్‌వే టు ది మధురై దేవాలయం, 1792 లో థామస్ డేనియల్ గీసినది.*

ఆలయ ప్రవేశ ఉద్యమం మొదలయ్యేంత వరకు "అంటరానివారిని" ఇటువంటి ఆలయ ముఖ ద్వారాల దరిదాపులకు కూడా రానిచ్చేవారు కాదు.

www.schools360.in

## The Non-Brahman movement

In the early twentieth century, the non-Brahman movement started. The initiative came from those non-Brahman castes that had acquired access to education, wealth and influence. They argued that Brahmans were heirs of Aryan invaders from the north who had conquered southern lands from the original inhabitants of the region – the indigenous Dravidian races. They also challenged Brahmanical claims to power.

E.V. Ramaswamy Naicker, or Periyar, as he was called, came from a middle-class family. Interestingly, he had been an ascetic in his early life and had studied Sanskrit scriptures carefully. Later, he became a member of the Congress, only to leave it in disgust when he found that at a feast organised by nationalists, seating arrangements followed caste distinctions – that is, the lower castes were made to sit at a distance from the upper castes. Convinced that untouchables had to fight for their dignity, Periyar founded the Self Respect Movement. He argued that untouchables were the true upholders of an original Tamil and Dravidian culture which had been subjugated by Brahmans. He felt that all religious authorities saw social divisions and inequality as God-given. Untouchables had to free themselves, therefore, from all religions in order to achieve social equality.

Periyar was an outspoken critic of Hindu scriptures, especially the Codes of Manu, the ancient lawgiver, and the *Bhagavad Gita* and the *Ramayana*. He said that these texts had been used to establish the authority of Brahmans over lower castes and the domination of men over women.

These assertions did not go unchallenged. The forceful speeches, writings and movements of lower-caste leaders did lead to rethinking and some self-criticism among upper-caste nationalist leaders. But orthodox Hindu society also reacted by founding Sanatan Dharma Sabhas and the Bharat Dharma Mahamandal in the north, and associations like the Brahman Sabha in Bengal. The object of these associations was to uphold caste distinctions as a cornerstone of Hinduism, and show how this was sanctified by scriptures. Debates and struggles over caste continued beyond the colonial period and are still going on in our own times.



***Fig. 15*** – *E.V. Ramaswamy Naicker (Periyar)*

**Source 5**

### Periyar on women

Periyar wrote:

> Only with the arrival of words such as Thara Mukurtham our women had become puppets in the hands of their husbands … we ended up with such fathers who advise their daughters … that they had been gifted away to their husbands and they belong to their husband's place. This is the … result of our association with Sanskrit.

*Periyar, cited in* Periyar Chintahnaikal

**Activity**

**Why does caste remain such a controversial issue today? What do you think was the most important movement against caste in colonial times?**

www.schools360.in

## బ్రాహ్మణేతర ఉద్యమాలు

20వ శతాబ్దం ప్రారంభంలో బ్రాహ్మణేతర ఉద్యమాలు మొదలయ్యాయి. బ్రాహ్మణేతర కులాల అందుబాటులోకి విద్య, సంపద పెరగడం ద్వారా వీటికి అంకురార్పణ జరిగింది. బ్రాహ్మణులు ఉత్తరాది నుంచి దండెత్తి వచ్చిన ఆర్యులు అని, దక్షిణాదిన ఉన్న స్థానికులను అనగా ద్రావిడ జాతులను ఓడించి భూములను ఆక్రమించారని వీరు వాదించారు. వీరు బ్రాహ్మణుల అధికారాన్ని కూడా ప్రశ్నించారు.

పెరియార్ గా పిలువబడే E.V రామస్వామి నాయకర్ ఒక మధ్య తరగతి కుటుంబం నుంచి వచ్చారు. ఆయన బాల్య దశలో సంస్కృత గ్రంథాలను చదివి ఒక సన్యాసిగా ఉండేవారు. తర్వాత కాంగ్రెస్‌లో సభ్యుడిగా చేరారు. ఒక సందర్భంలో జాతీయ వాదులు ఏర్పాటు చేసిన ఒక విందులో పాల్గొన్నారు. అక్కడ కులాల వారీగ కూర్చోబెట్టారు. నిమ్న కులాల వారిని అగ్రవర్ణాల వారికి దూరంగా కూర్చోబెట్టారు. దీని వల్ల అసహ్యంతో ఆయన కాంగ్రెస్‌ను వదిలేశారు. అంటరానివారు తమ యొక్క గౌరవం కొరకు పోరాడాల్సిన ఆవశ్యకతను గమనించి ఆత్మగౌరవ ఉద్యమాన్ని మొదలుపెట్టారు. ఆయన కేవలం అంటరాని వారిని అసలైన తమిళ, ద్రవిడ సంస్కృతిని నిలబెట్టే వారని వాదించారు. సమాజ విభజనలు, అసమానతలు దేవుడు ఇచ్చినవిగా భావించడం ఆయన అన్ని మతాలలో గమనించారు. కాబట్టి సామాజిక సమానత సాధించాలంటే అంటరానివారు అన్ని మతాల నుండి విముక్తులు కావాలని అన్నారు.

పెరియార్ హిందూ స్మృతులు ముఖ్యంగా మను స్మృతిని తీవ్రంగా వ్యతిరేకించారు. మనువు ఏర్పరచిన ప్రాచీన కాల చట్టాలను, భగవద్గీతను, రామాయణాన్ని పెరియార్ విమర్శించారు. ఈ స్మృతులు బ్రాహ్మణులు తక్కువ కులాల వారిపై, పురుషులు మహిళలపై అధికారాన్ని చలాయించడానికి వాడుతారని ఆయన అభిప్రాయపడ్డారు.

ఈ ఉద్ఘాటనలు వివాదాస్పదమయ్యాయి. పెరియార్ తీవ్రమైన ప్రసంగాలు, కింది కులాల నాయకుల యొక్క రచనలు, ఉద్యమాలు అగ్రవర్ణ జాతీయ నాయకులను పునరాలోచింపచేశాయి. అయితే సనాతన ధర్మ సభలు ఉత్తరాన భారత మహా మండలి బెంగాల్‌లో బ్రాహ్మణ సభ వంటి సంఘాలను స్థాపించడం ద్వారా సనాతన హిందూ సమాజం కూడా ప్రతిస్పందించింది. వీటి యొక్క ముఖ్య ఉద్దేశ్యం కుల వ్యవస్థ హిందూ ధర్మానికి మూల స్తంభాలని చెప్పడం, దీనిని స్మృతులు ఎలా సమర్థించాయో తెలియ చెప్పడం. కుల వ్యవస్థపై చర్చలు, పోరాటాలు వలస పాలన కాలం నుండి ఇప్పటికీ కూడా కొనసాగుతూనే ఉన్నాయి.



*చిత్రం 15- E.V రామస్వామి నాయకర్ (పెరియార్)*

5వ ఆధారం

### మహిళలపై పెరియార్

పెరియార్ ఇలా రాశారు:

తారా ముకుర్తం వంటి పదాల ఆగమనంతో మహిళలు వారి భర్తల చేతిలో కీలుబొమ్మలుగా మారడం .... చివరికి మనం మన కుమార్తెలను వారి భర్తలకు బహుమతిగా ఇచ్చే తండ్రులుగా మారాము, ఆడపిల్లలు అత్త వారింటికి చెందిన వారిగా చూసేవారమయ్యాము. ఇది సంస్కృతం తెలుసుకోవడం వలన సంభవించిన పరిణామమని వాపోయారు.

### కృత్యం

ఇప్పుడు కులం ఎందుకు వివాదాస్పదంగా తయారైంది? బ్రిటీష్ వారి కాలంలో ముఖ్యమైన కుల వ్యతిరేక ఉద్యమం గురించి మీరు ఆలోచించారా ?

www.schools360.in



*Fig. 16 – Keshub Chunder Sen – one of the main leaders of the Brahmo Samaj*

## Organising for reform

### The Brahmo Samaj

The Brahmo Samaj, formed in 1830, prohibited all forms of idolatry and sacrifice, believed in the Upanishads, and forbade its members from criticising other religious practices. It critically drew upon the ideals of religions – especially of Hinduism and Christianity – looking at their negative and positive dimensions.



*Fig. 17*
*Henry Derozio*

### Derozio and Young Bengal

Henry Louis Vivian Derozio, a teacher at Hindu College, Calcutta, in the 1820s, promoted radical ideas and encouraged his pupils to question all authority. Referred to as the Young Bengal Movement, his students attacked tradition and custom, demanded education for women and campaigned for the freedom of thought and expression.



*Fig. 18 Swami Vivekananda*

### The Ramakrishna Mission and Swami Vivekananda

Named after Ramakrishna Paramhansa, Swami Vivekananda's guru, the Ramakrishna Mission stressed the ideal of salvation through social service and selfless action.

Swami Vivekananda (1863-1902), whose original name was Narendra Nath Dutta, combined the simple teachings of Sri Ramakrishna with his well founded modern outlook and spread them all over the world. After hearing him in the World Parliament of Religions at Chicago in 1893, the New York Herald reported, "We feel how foolish it is to send missionaries to this learned nation". Indeed, Swami Vivekananda was the first Indian in modern times, who re-established the spiritual pre-eminence of the Vedanta philosophy on a global scale. But his mission was not simply to talk of religion. He was extremely pained at the poverty and the misery of his country men. He firmly believed that any reform could become successful only by uplifting the condition of the masses. Therefore, his clarion call to the people of India was to rise above the narrow confines of their 'religion of the kitchen' and come together in the service of the nation. By sending out this call he made a signal contribution to the nascent nationalism of India. His sense of nationalism was, however, not narrow in its conception. He was convinced that many of the problems facing the mankind could only be overcome if the nations of the world come together on an equal footing. Therefore, his exhortation to the youth was to unite on the basis of a common spiritual heritage. In this exhortation he became truly 'the symbol of a new spirit and a source of strength for the future'.

### The Prarthana Samaj

Established in 1867 at Bombay, the Prarthana Samaj sought to remove caste restrictions, abolish child marriage, encourage the education of women, and end the ban on widow remarriage. Its religious meetings drew upon Hindu, Buddhist and Christian texts.

### The Veda Samaj

Established in Madras (Chennai) in 1864, the Veda Samaj was inspired by the Brahmo Samaj. It worked to abolish caste distinctions and promote widow remarriage and women's education. Its members believed in one God. They condemned the superstitions and rituals of orthodox Hinduism.

www.schools360.in



*చిత్రం 16* – కేశవ చంద్రసేన్ – బ్రహ్మ సమాజంలో ఒక ముఖ్యమైన నాయకుడు

## సంస్కరణల నిర్వహణ

### బ్రహ్మ సమాజం

1830లో ఏర్పడిన బ్రహ్మ సమాజం ఇతర మతాల ఆచారాలను విమర్శించకుండా దాని సభ్యులను నిషేధించింది. అన్ని రకాల విగ్రహారాధనను, ఉపనిషత్తులలో చూపిన బలులను నిషేధించింది ముఖ్యంగా హిందూమతం, క్రైస్తవ మతాలలోని ఆదర్శాలను వాటి అనుకూలతలు, ప్రతికూలతలను విమర్శనాత్మకంగా చూసింది.



*చిత్రం 17* – హెన్రీ డేరొజియో

### డెరోజియో, యంగ్ బెంగాల్

హెన్రీ లూయిస్ వివియన్ డెరోజియో, కలకత్తాలోని హిందూ కళాశాలలో ఉపాధ్యాయుడు. 1820లలో తీవ్రవాద భావాలను ప్రేరేపిస్తూ ఆధిపత్య భావనను ప్రశ్నించమని తన విద్యార్థులను ప్రోత్సహించేవాడు. యంగ్ బెంగాల్ ఉద్యమంగా పేర్కొంటూ, అతని విద్యార్థులు సంప్రదాయాలు, ఆచారాలపై దాడి చేశారు. మహిళా విద్యను డిమాండు చేశారు, భావ వ్యక్తీకరణ స్వేచ్ఛ కోసం ప్రచారం చేశారు.



*చిత్రం 18* – స్వామి వివేకానంద

### రామకృష్ణ మిషన్, స్వామి వివేకానంద

స్వామి వివేకానంద రామకృష్ణ మిషన్‌కు తన గురువు రామకృష్ణ పరమహంస పేరు పెట్టారు. రామకృష్ణ మిషన్ సామాజిక సేవ, నిస్వార్థ జీవనం ద్వారా మోక్షాన్ని పొందవచ్చని నొక్కి చెప్పింది.

స్వామి వివేకానంద (1863–1902) అసలు పేరు నరేంద్రనాథ్ దత్తా. శ్రీ రామకృష్ణుని బోధనలకు తన ఆధునిక భావాలు జోడించి ప్రపంచవ్యాప్తంగా ప్రచారం చేసారు. తర్వాత 1893లో చికాగోలో జరిగిన విశ్వ మత మహాసభలో ఆయన ప్రసంగం తరువాత న్యూయార్క్ హెరాల్డ్ పత్రిక భారత దేశాన్ని ఉద్దేశించి "అంతటి జ్ఞానవంతమైన ఆ దేశానికి మిషనరీలను పంపడం ఎంత తెలివితక్కువ పని" అని నివేదించింది. నిజానికి ఆధునిక కాలంలో వేదాంతానికి ప్రపంచ స్థాయిలో ఆధ్యాత్మిక పూర్వ వైభవాన్ని తీసుకువచ్చిన మొదటి భారతీయుడు స్వామి వివేకానంద. కానీ ఆయన లక్ష్యం కేవలం మతం గురించి మాట్లాడటమే కాదు. ఆయన తన దేశ ప్రజల పేదరికం, కష్టాలను చూసి చాలా బాధపడ్డాడు. ప్రజల స్థితిగతులను మెరుగుపరచడం ద్వారా మాత్రమే ఏ సంస్కరణ అయినా విజయవంతం అవుతుందని ఆయన దృఢంగా విశ్వసించారు. కావున తమ సంకుచిత భావాల నుండి బయటపడి కలిసి కట్టుగా దేశ సేవకు కృషిచేయాలని భారత ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ పిలుపు ద్వారా ఆయన నూతన జాతీయ వాదానికి చేయూతను అందించాడు. ఆయన జాతీయ వాదం సంకుచితమైనది కాదు. ప్రపంచ దేశాలు సమాన స్థాయిలో కలిసి వస్తేనే మానవజాతి ఎదుర్కొంటున్న సమస్యలను అధిగమించగలం అని ఆయన విశ్వసించారు. అందువల్ల, ఒక సమాన ఆధ్యాత్మిక వారసత్వ ప్రాతిపదికగా ఏకం కావాలని యువతకు ఆయన ఉద్బోధించారు. ఈ ప్రబోధం ద్వారా ఆయన 'ఒక నూతన స్ఫూర్తికి సంకేతంగా, భవిష్యత్ శక్తికి ఆధారంగా' నిలిచారు.

### ప్రార్థన సమాజం

1867లో బొంబాయిలో స్థాపించబడిన ప్రార్థన సమాజం కుల పరిమితులను తొలగించాలని, బాల్య వివాహాలు రద్దు చేయాలని, స్త్రీ విద్యను ప్రోత్సహించాలని, వితంతు పునర్వివాహాల నిషేధానికి అంతం పలకాలనీ కోరింది. వీటి మతపరమైన సమావేశాలు హిందూ, బౌద్ధ, క్రైస్తవ గ్రంథాలపై ఆధారపడి ఉండేవి.

### వేద సమాజం

1864లో మద్రాసు (చెన్నై)లో స్థాపించబడిన వేద సమాజం బ్రహ్మసమాజం నుండి ప్రేరణ పొందింది. ఇది కుల భేదాలను తొలగించి వితంతు పునర్వివాహాలు, స్త్రీల విద్యను ప్రోత్సహించడానికి కృషి చేసింది. దాని సభ్యులు ఒకే దేవుణ్ణి విశ్వసించారు. వారు సనాతన మూఢ నమ్మకాలను, హిందూమత ఆచారాలను ఖండించారు.

www.schools360.in

### The Aligarh Movement

The Mohammedan Anglo-Oriental College, founded by Sayyid Ahmed Khan in 1875 at Aligarh, later became the Aligarh Muslim University. The institution offered modern education, including Western science, to Muslims. The Aligarh Movement, as it was known, had an enormous impact in the area of educational reform.



*Fig. 19*
*Sayyid Ahmed Khan*

### The Singh Sabha Movement

Reform organisations of the Sikhs, the first Singh Sabhas were formed at Amritsar in 1873 and at Lahore in 1879. The Sabhas sought to rid Sikhism of superstitions, caste distinctions and practices seen by them as non-Sikh. They promoted education among the Sikhs, often combining modern instruction with Sikh teachings.



***Fig. 20*** *– Khalsa College, Amritsar, established in 1892 by the leaders of the Singh Sabha movement*

www.schools360.in

## *ELSEWHERE*

### *Black slaves and white planters*

*You have read about how Jyotirao Phule established a connection in his book Gulamgiri between caste oppression and the practice of slavery in America. What was this system of slavery?*

*From the time that European explorers and traders landed in Africa in the seventeenth century, a trade in slaves began. Black people were captured and brought from Africa to America, sold to white planters, and made to work on cotton and other plantations – most of them in the southern United States. In the plantations they had to work long hours, typically from dawn to dusk, punished for "inefficient work", and whipped and tortured.*



***Fig. 21*** *– Slave Sale, South Carolina, USA, 1856*

Here you see potential buyers examining African slaves at an auction.

*Many people, white and black, opposed slavery through organised protest. In doing so, they invoked the spirit of the American Revolution of 1776, exhorting: "See your Declaration, Americans! Do you understand your own language?" In his moving Gettysburg Address, Abraham Lincoln held that those who had fought slavery had done so for the cause of democracy. He urged the people to strive for racial equality so that "government of the people, by the people, for the people, shall not perish from the earth".*

## ఆలీగఢ్ ఉద్యమం

1875లో ఆలీగఢ్‌లో సయ్యద్ అహ్మద్ ఖాన్ స్థాపించిన మహమ్మదీయ ఆంగ్లో-ఓరియంటల్ కళాశాల, తర్వాత ఆలీగఢ్ ముస్లిం విశ్వవిద్యాలయంగా మారింది. ఈ సంస్థ ముస్లింలకు పాశ్చాత్య విజ్ఞానంతో సహా ఆధునిక విద్యను అందించింది. ఆలీగఢ్ ఉద్యమం విద్యా సంస్కరణల రంగంలో అపారమైన ప్రభావాన్ని చూపింది.



*చిత్రం 19* – సయ్యద్ అహ్మద్ ఖాన్

## సింగ్ సభ ఉద్యమం

సిక్కుల సంస్కరణ సంస్థలయిన మొదటి సింగ్ సభలు 1873లో అమృత్‌సర్‌లో, 1879లో లాహోర్‌లో ఏర్పడ్డాయి. ఈ సభలు సిక్కులు కానివారిలో ఉన్న మూఢనమ్మకాలు, కుల వ్యత్యాసాలను సిక్కు మతంలో నిర్మూలించడానికి ప్రయత్నించారు. సిక్కుల విద్యను ప్రోత్సహించారు. సిక్కు బోధనలతో పాటు ఆధునిక అంశాలను మేళవించారు.



*చిత్రం 20* – ఖల్సా కళాశాల, అమృత్ సర్, 1892లో సింగ్ సభ ఉద్యమ నాయకులచేత స్థాపించబడింది.

www.schools360.in

## వేరేచోట

### నల్లజాతి వారు బానిసలు, తెల్ల పోషకులు

*జ్యోతి రావు పూలే తన గులాంగిరి పుస్తకంలో కుల అణచివేత, అమెరికా బానిసత్వం మధ్య సంబంధాన్ని ఎలా ఏర్పరచారో మీరు చదివారు. అసలు ఈ బానిసత్వ వ్యవస్థ అంటే ఏమిటి?*

*పదిహేడవ శతాబ్దంలో యూరోపియన్ అన్వేషకులు, వ్యాపారులు ఆఫ్రికాలో అడుగుపెట్టిన సమయం నుండి బానిసల వ్యాపారం ప్రారంభమైంది. ఆఫ్రికా నుండి నల్ల జాతీయులను పట్టుకుని తీసుకు వచ్చి అమెరికాలోని తెల్ల పెంపకం దారులకు విక్రయించేవారు. వారు పత్తి, ఇతర తోటలలో పని చేయాల్సి వచ్చింది. ఈ తోటలు ఎక్కువ భాగం దక్షిణ యునైటెడ్ స్టేట్స్‌లో ఉన్నాయి. వారు తోటలలో చాలా గంటలు పని చేయాల్సి వచ్చింది, సాధారణంగా తెల్లవారుజాము నుండి సాయంత్రం వరకు, ఎక్కువ గంటలు పని చేయించారు. "అసమర్థ పని" నెపంతో కొరడా దెబ్బలు కొడుతు హింసించేవారు.*



*చిత్రం 21 – స్లేవ్ సేల్, సౌత్ కరోలినా, USA,* 1856 ఆఫ్రికన్ కొనుగోలుదారులు వేలంలో బానిసలను పరిశీలించడాన్ని ఇక్కడ మీరు చూస్తారు

*చాలామంది తెల్లవారు, నల్లవారు వ్యవస్థీకృత నిరసన ద్వారా బానిసత్వాన్ని వ్యతిరేకించారు. అలా చేయడం ద్వారా వారు 1776 నాటి అమెరికన్ విప్లవ స్ఫూర్తిని చాటాలని ఉద్బోధించారు. అమెరికా వాసులారా!"మీ ప్రకటన చూడండి, మీ భాష మీకు అర్థం అవుతుందా?" అబ్రహం లింకన్ గెట్టిస్బర్గ్‌లో ప్రసంగిస్తూ ఎవరైతే బానిస వ్యతిరేకంగా పోరాడారో వారు ప్రజాస్వామ్యానికై పోరాడినట్లే అని చెప్పారు. ఆయన జాతి ప్రజలందరూ సమానత్వానికై పోరాడాలని చెప్తూ ప్రజల చేత, ప్రజల కొరకు పోరాడే ప్రభుత్వం భూమిపై ఎప్పటికీ అంతరించి పోదు అని నినాదం ఇచ్చారు.*

## Let's imagine

Imagine you are a teacher in the school set up by Rokeya Hossain. There are 20 girls in your charge. Write an account of the discussions that might have taken place on any one day in the school.

## Let's recall

1. What social ideas did the following people support.
   Rammohun Roy
   Dayanand Saraswati
   Veerasalingam Pantulu
   Jyotirao Phule
   Pandita Ramabai
   Periyar
   Mumtaz Ali
   Ishwarchandra Vidyasagar
2. State whether true or false:
   (a) When the British captured Bengal they framed many new laws to regulate the rules regarding marriage, adoption, inheritance of property, etc.
   (b) Social reformers had to discard the ancient texts in order to argue for reform in social practices.
   (c) Reformers got full support from all sections of the people of the country.
   (d) The Child Marriage Restraint Act was passed in1829.

## Let's discuss

3. How did the knowledge of ancient texts help the reformers promote new laws?
4. What were the different reasons people had for not sending girls to school?
5. Why were Christian missionaries attacked by many people in the country? Would some people have supported them too? If so, for what reasons?
6. In the British period, what new opportunities opened up for people who came from castes that were regarded as "low"?
7. How did Jyotirao the reformers justify their criticism of caste inequality in society?
8. Why did Phule dedicate his book *Gulamgiri* to the American movement to free slaves?
9. What did Ambedkar want to achieve through the temple entry movement?
10. Why were Jyoti rao Phule and Ramaswamy Naicker critical of the national movement? Did their criticism help the national struggle in any way?

www.schools360.in

## ఊహించుకుందాం

మీరు రోకియా హుస్సేన్ ఏర్పాటు చేసిన పాఠశాలలో ఉపాధ్యాయునిగా ఊహించుకోండి. మీ బాధ్యత 20 మంది అమ్మాయిలను చూసుకోవటం. పాఠశాలలో ఏదైనా ఒక రోజు జరిగిన చర్చల గురించి రాయండి.

## గుర్తుచేసుకుందాం

1. కింది వ్యక్తులు ఏ సామాజిక ఆలోచనలకు మద్దతు ఇచ్చారు.
   - రామ్మోహన్ రాయ్
   - దయానంద్ సరస్వతి
   - వీరేశలింగం పంతులు
   - జ్యోతిరావు పూలే
   - పండిత రమాబాయి
   - పెరియార్
   - ముంతాజ్ ఆలీ
   - ఈశ్వరచంద్ర విద్యాసాగర్
2. తప్పు ఒప్పు తెలియజేయండి
   - (ఎ) బ్రిటీష్ వారు బెంగాల్‌ను స్వాధీనం చేసుకున్నప్పుడు వివాహం, దత్తత, ఆస్తి వారసత్వం మొదలైన నిబంధనలను నియంత్రించేందుకు అనేక కొత్త చట్టాలు వారు రూపొందించారు.
   - (బి) సంఘ సంస్కర్తలు సామాజిక పద్ధతుల్లో సంస్కరణ కోసం వాదించడానికి ప్రాచీన గ్రంథాలను విస్మరించవలసి వచ్చింది.
   - (సి) సంస్కర్తలకు దేశంలోని అన్ని వర్గాల ప్రజల నుండి పూర్తి మద్దతు లభించింది.
   - (డి) 1829లో బాల్య వివాహ నిరోధక చట్టం ఆమోదించబడింది.

## చర్చిద్దాం

3. కొత్త చట్టాలను ప్రోత్సహించడంలో ప్రాచీన గ్రంథాల పరిజ్ఞానం సంస్కర్తలకు ఎలా సహాయపడింది?
4. బాలికలను పాఠశాలకు పంపక పోవడానికి వ్యక్తులకు ఉన్న వివిధ కారణాలు ఏమిటి?
5. దేశంలో చాలా మంది క్రైస్తవ మిషనరీలపై ఎందుకు దాడి చేశారు? మరి కొంత మంది వారికి మద్దతు ఇచ్చారా? అలా అయితే, కారణాలు ఏమిటి ?
6. బ్రిటీష్ కాలంలో నిమ్న కులాల ప్రజలకు ఎలాంటి కొత్త అవకాశాలు అందుబాటులోకి వచ్చాయి?
7. సమాజంలో కుల అసమానతపై తన విమర్శలను సంస్కర్త అయిన జ్యోతిరావు ఎలా సమర్థించారు?
8. పూలే తన గులాంగిరి పుస్తకాన్ని బానిసల విముక్తి కోసం చేసిన అమెరికన్ ఉద్యమానికి ఎందుకు అంకితం చేశారు?
9. ఆలయ ప్రవేశ ఉద్యమం ద్వారా అంబేద్కర్ ఏమి సాధించాలనుకున్నారు?
10. జ్యోతి రావ్ పూలే, రామస్వామి నాయకర్ జాతీయతా ఉద్యమాన్ని ఎందుకు విమర్శించారు? వారి విమర్శలు జాతీయ పోరాటానికి ఏవిధంగానైనా సహాయపడ్డాయా?

www.schools360.in

# 9 The Making of the National Movement: 1870s--1947

0864CH09



*Fig. 1* – *Police teargas demonstrators during the Quit India movement*

www.schools360.in

In the previous chapters we have looked at:

- The British conquest of territories, and takeover of kingdoms
- Introduction of new laws and administrative institutions
- Changes in the lives of peasants and tribals
- Educational changes in the nineteenth century
- Debates regarding the condition of women
- Challenges to the caste system
- Social and religious reform
- The revolt of 1857 and its aftermath
- The decline of crafts and growth of industries

On the basis of what you have read about these issues, do you think Indians were discontented with British rule? If so, how were different groups and classes dissatisfied?

# 9 భారత జాతీయ ఉద్యమం: 1870--1947

I1V6X1



*చిత్రం 1*– క్విట్ ఇండియా ఉద్యమ సమయంలో ప్రదర్శనకారులపై పోలీసుల టియర్ గ్యాస్ ప్రయోగం.

www.schools360.in

మునుపటి అధ్యాయాలలో మనం ఈ క్రింది విషయాలను పరిశీలించాం. అవి:

- బ్రిటీష్ వారి సామ్రాజ్య విస్తరణ, రాజ్యాలను విలీనం చేసుకోవడం
- నూతన చట్టాలు, పరిపాలనా వ్యవస్థలు
- రైతుల, గిరిజనుల జీవితాలలో వచ్చిన మార్పులు
- పందొమ్మిదవ శతాబ్దంలో విద్యా రంగంలో వచ్చిన మార్పులు
- మహిళల స్థితిగతులపై చర్చలు
- కుల వ్యవస్థకు సవాళ్ళు
- సామాజిక, మత సంస్కరణలు
- 1857 తిరుగుబాటు, దాని పరిణామాలు
- చేతివృత్తుల క్షీణత, పరిశ్రమల వృద్ధి

మీరు చదివిన విషయాల ఆధారంగా పై అంశాలపై భారతీయులు బ్రిటీషు పాలన పట్ల అసంతృప్తితో ఉన్నారని మీరు అనుకుంటున్నారా? అలా అయితే విభిన్న సమూహాల, వర్గాల ప్రజలు ఏవిధమైన అసంతృప్తితో ఉన్నారు?

## The Emergence of Nationalism

The above-mentioned developments led the people to ask a crucial question: what is this country of India and for whom is it meant? The answer that gradually emerged was: India was the people of India – *all the people* irrespective of class, colour, caste, creed, language, or gender. And the country, its resources and systems, were meant for all of them. With this answer came the awareness that the British were exercising control over the resources of India and the lives of its people, and until this control was ended India could not be for Indians.

This consciousness began to be clearly stated by the political associations formed after 1850, especially those that came into being in the 1870s and 1880s. Most of these were led by English-educated professionals such as lawyers. The more important ones were the Poona Sarvajanik Sabha, the Indian Association, the Madras Mahajan Sabha, the Bombay Presidency Association, and of course the Indian National Congress.

Note the name, "Poona Sarvajanik Sabha". The literal meaning of "*sarvajanik*" is "of or for all the people" (*sarva* = all + *janik* = of the people). Though many of these associations functioned in specific parts of the country, their goals were stated as the goals of all the people of India, not those of any one region, community or class. They worked with the idea that the people should be **sovereign** – a modern consciousness and a key feature of nationalism. In other words, they believed that the Indian people should be empowered to take decisions regarding their affairs.

**Sovereign** – The capacity to act independently without outside interference

The dissatisfaction with British rule intensified in the 1870s and 1880s. The Arms Act was passed in 1878, disallowing Indians from possessing arms. In the same year the Vernacular Press Act was also enacted in an effort to silence those who were critical of the government. The Act allowed the government to confiscate the assets of newspapers including their printing presses if the newspapers published anything that was found "objectionable". In 1883, there was a furore over the attempt by the government to introduce the Ilbert Bill. The bill provided for the trial of British or European persons by Indians, and sought equality between British and Indian judges in the country. But when white opposition forced the government to withdraw the bill, Indians were enraged. The event highlighted the racial attitudes of the British in India.

www.schools360.in

## జాతీయవాదం యొక్క ఆవిర్భావం

పైన పేర్కొన్న పరిణామాలన్నీ ప్రజలను ఒక కీలకమైన ప్రశ్నను సంధించడానికి పురికొల్పాయి. "భారతదేశం అంటే ఏమిటి? ఇది ఎవరికోసం ఉద్దేశించబడినది?" కుల, మత, వర్గ, వర్ణ, భాష భేధాలు లేకుండా భారతీయ ప్రజలందరూ కలిపి భారతదేశమని క్రమంగా వారికి అవగతమైంది. భారతదేశం, అందలి వనరులు, వ్యవస్థలూ భారత ప్రజలందరికీ చెందినవని తెలుసుకున్నారు. వారి ప్రశ్నకు తగిన సమాధానం లభించిన తర్వాత భారతదేశ వనరులు, భారతీయుల జీవితాలూ బ్రిటీషు వారి నియంత్రణలో ఉన్నాయని, బ్రిటీషువారి నియంత్రణ ముగిసే వరకూ భారతదేశం భారతీయులకు చెందదని భావించారు.

ఈ విధమైన చైతన్యం 1850 తర్వాత ఏర్పడిన రాజకీయ సంఘాలు, ముఖ్యంగా 1870–1880లలో ఉనికిలోకి వచ్చిన రాజకీయ సంఘాల వలన ప్రారంభమైంది. ఈ సంఘాలు చాలా వరకూ ఆంగ్ల విద్యను అభ్యసించిన ముఖ్యంగా న్యాయవాదులు వంటి వృత్తినిపుణుల నాయకత్వంలో నడుపబడ్డాయి. వాటిలో పూనా సార్వజనిక సభ, ఇండియన్ అసోసియేషన్, మద్రాసు మహాజన సభ, బాంబే ప్రెసిడెన్సీ అసోసియేషన్, భారత జాతీయ కాంగ్రెస్ వంటివి ముఖ్యమైనవి. పూనా సార్వజనిక సభ పేరును ఒకసారి గమనించండి. సార్వజనిక్ అనగా ప్రజలందరికీ చెందినది అని అర్థం.

ఈ సంఘాలు చాలా వరకూ దేశంలో కొన్ని నిర్దిష్ట ప్రాంతాలనుండి పనిచేసినప్పటికీ అవి ఒక ప్రాంతానికో, ఒక వర్గానికో పరిమితం కాకుండా భారత ప్రజలందరి లక్ష్యాలే తమ లక్ష్యాలుగా పేర్కొన్నాయి. జాతీయ వాదానికి కీలకాంశమైన 'ప్రజల చేతిలోనే **సార్వభౌమాధికారం**' అనే ఆధునిక చైతన్యంతో వారు పనిచేసారు. భారతదేశ వ్యవహారాలకు సంబంధించి భారతీయులే విధాన నిర్ణేతలుగా అధికారం కలిగి ఉండాలని వారు విశ్వసించారు.

**సర్వసత్తాక** : బయట జోక్యంలేకుండా స్వతంత్ర్యంగా వ్యవహరించగలిగే సామర్థ్యం.

1870–1880 లలో బ్రిటీష్ పాలన పట్ల భారతీయులలో అసంతృప్తి మరింత తీవ్రమయింది. 1878 లో ఆమోదించబడిన "ఆయుధాల చట్టం" భారతీయులు ఆయుధాలు కలిగి ఉండడాన్ని నిషేదించింది. అదే ఏడాది "ప్రాంతీయ భాషా పత్రికల చట్టం" కూడా చేయబడింది. దీని ద్వారా ప్రభుత్వం, బ్రిటీషు వారి చర్యలను విమర్శించిన వారి నోరు నొక్కే ప్రయత్నం చేసింది. ఏ వార్తా పత్రికలో నైనా "అభ్యంతరకరమైన" వార్తలు ప్రచురిస్తే ఆ వార్తా పత్రిక ఆస్తులను, ముద్రణాలయాలతో సహా జప్తుచేయడానికి ఈ చట్టం ప్రభుత్వానికి అనుమతి ఇచ్చింది. 1883లో ప్రభుత్వం "ఇల్బర్ట్ బిల్" ను ప్రవేశపెట్టడానికి ప్రయత్నించినప్పుడు యూరోపియన్లలో ఆగ్రహం పెల్లుబికింది. ఈ బిల్లు బ్రిటీషు లేదా యూరోపియన్లను భారతీయులచే విచారించడానికి అవకాశం కల్పించింది. దేశంలో బ్రిటీషు, భారతీయ న్యాయమూర్తుల మధ్య సమానత్వాన్ని కోరింది. కానీ శ్వేత జాతీయుల ఒత్తిడి మేరకు ప్రభుత్వం ఈ బిల్లును ఉపసంహరించుకోవడంతో భారతీయులు ఆగ్రహించారు. ఈ ఇల్బర్ట్ బిల్లు సంఘటన భారతదేశంలో బ్రిటీషువారి జాత్యాహంకార దోరణులకు నిదర్శనం.

www.schools360.in

The need for an all-India organisation of educated Indians had been felt since 1880, but the Ilbert Bill controversy deepened this desire. The Indian National Congress was established when 72 delegates from all over the country met at Bombay in December 1885. The early leadership – Dadabhai Naoroji, Pherozeshah Mehta, Badruddin Tyabji, W.C. Bonnerji, Surendranath Banerji, Romesh Chandra Dutt, S. Subramania Iyer, among others – was largely from Bombay and Calcutta. Naoroji, a businessman and **publicist** settled in London, and for a time member of the British Parliament, guided the younger nationalists. A retired British official, A.O. Hume, also played a part in bringing Indians from the various regions together.

**Publicist** – Someone who publicises an idea by circulating information, writing reports, speaking at meetings

**Source 1**

## Who did the Congress seek to speak for?

A newspaper, *The Indian Mirror,* wrote in January 1886:

> The First National Congress at Bombay … is the nucleus of a future Parliament for our country, and will lead to the good of inconceivable magnitude for our countrymen.

Badruddin Tyabji addressed the Congress as President in 1887 thus:

> this Congress is composed of the representatives, not of any one class or community of India, but of all the different communities of India.



***Fig. 2*** – Dadabhai Naoroji

Naoroji's book *Poverty and Un-British Rule in India* offered a scathing criticism of the economic impact of British rule.

## A nation in the making

It has often been said that the Congress in the first twenty years was "moderate" in its objectives and methods. During this period it demanded a greater voice for Indians in the government and in administration. It wanted the Legislative Councils to be made more representative, given more power, and introduced in provinces where none existed. It demanded that Indians be placed in high positions in the government. For this purpose it called for civil service examinations to be held in India as well, not just in London.

The demand for Indianisation of the administration was part of a movement against racisim, since most important jobs at the time were monopolised by white

**Activity**

**From the beginning the Congress sought to speak for, and in the name of, *all* the Indian *people*. Why did it choose to do so?**

www.schools360.in

భారతీయ విద్యావంతులచే ఒక అఖిల భారత సంస్థ ఏర్పరచాలనే భావన 1880 నుండీ ఉన్నప్పటికీ, ఇల్బర్ట్ బిల్లు వివాదం ఈ కోరికను మరింత దృఢ పరిచింది. భారత జాతీయ కాంగ్రెస్, 1885 డిసెంబరులో బొంబాయిలో స్థాపించబడింది. దీనికి దేశవ్యాప్తంగా వివిధ ప్రాంతాలనుండి 72 మంది ప్రతినిధులు హాజరయ్యారు. భారత జాతీయ కాంగ్రెస్‌కు ప్రారంభంలో నాయకత్వం వహించిన దాదాభాయ్ నౌరోజీ, ఫిరోజ్ షా మెహతా, బదురుద్దీన్ త్యాబ్జీ, ఉమేష్ చంద్ర బెనర్జీ, రమేష్ చంద్ర దత్, ఎస్. సుబ్రమణ్య అయ్యర్ మొదలగువారిలో ఎక్కువ మంది బొంబాయి, కలకత్తాల నుండి వచ్చినవారే. దాదాబాయ్ నౌరోజీ, ఒక వ్యాపార వేత్తే కాక లండన్‌లో స్థిరపడిన ప్రచార కర్త కూడా. ఈయన కొంతకాలం పాటు బ్రిటీషు పార్లమెంటు సభ్యునిగా వ్యవహరించారు. యువ జాతీయ వాదులకు మార్గదర్శనం చేసారు. పదవీ విరమణ చేసిన బ్రిటీషు అధికారి ఎ.ఓ.హ్యూమ్ కూడా వివిధ ప్రాంతాలలోని భారతీయులను ఒకే తాటిపైకి తీసుకురావడంలో పాటుపడ్డారు.

**ప్రచారకర్త :** ఒక ఆలోచనను నివేదికలు రాయడం ద్వారా, సమావేశాలలో మాట్లాడటం ద్వారా ప్రచారం చేసే వ్యక్తి.

1వ ఆధారం

### కాంగ్రెస్ ఎవరి కోసం మాట్లాడాలని కోరింది?

ది ఇండియన్ మిర్రర్ వార్తా పత్రిక 1886 జనవరిలో ఇలా రాసింది.

బొంబాయిలో జరిగిన మొదటి జాతీయ కాంగ్రెస్...మన దేశ భవిష్యత్ పార్లమెంటుకు మూలము. ఇది మన దేశ ప్రజలకు ఊహించలేని మంచి పరిణామాలకు దారితీస్తుంది.

1887లో కాంగ్రెస్ అధ్యక్షుడైన బద్రుద్దీన్ త్యాబ్జి ఈవిధంగా ప్రసంగించారు.

ఈ కాంగ్రెస్ భారతదేశంలోని ఏ ఒక్క వర్గం లేదా సమూహానికి చెందిన ప్రతినిధులతో కాకుండా భారతదేశంలోని అన్ని విభిన్న వర్గాల ప్రతినిధులతో కూడి ఉన్నది.



**చిత్రం 2:** దాదాభాయి నౌరోజీ

నౌరోజీ రాసిన 'పావర్టీ అండ్ అన్ బ్రిటీష్ రూల్ ఇన్ ఇండియా' పుస్తకం ఆర్థికపరంగా బ్రిటీష్ పాలన ప్రభావంపై ఘాటైన విమర్శ చేసింది.

## రూపుదిద్దుకుంటున్న దేశం

భారత జాతీయ కాంగ్రెస్ ఏర్పడిన మొదటి ఇరవై సంవత్సరాల కాలంలో అనుసరించిన పద్ధతులు, ఏర్పరచుకున్న లక్ష్యాలు "మితవాద" పరమైనవి. ఆకాలంలో ప్రభుత్వంలోనూ, పరిపాలనలోనూ భారతీయులకు తగిన స్థానం కావాలని కాంగ్రెస్ నాయకులు డిమాండు చేసారు. లెజిస్లేటివ్ కౌన్సిల్ నందు మరింత మందికి భాగస్వామ్యం కల్పించాలని, వాటికి మరిన్ని అధికారాలు ఇవ్వాలని, లేని ప్రావిన్సులలో లెజిస్లేటివ్ కౌన్సిళ్ళు ఏర్పాటుచేయాలని కోరారు. ప్రభుత్వంలో ఉన్నత పదవులలో భారతీయులకు స్థానం కల్పించాలని డిమాండు చేసారు. దీని కొరకై లండన్‌తో పాటూ భారతదేశంలో కూడా సివిల్ సర్వీస్ పరీక్ష నిర్వహించాలని సూచించారు. పరిపాలనలో భారతీయులను భాగస్వామ్యం చేయడం అంటే బ్రిటీషువారి జాత్యాహంకారానికి వ్యతిరేకంగా ఉద్యమించినట్లే. ఆ సమయంలో ముఖ్యమైన ఉద్యోగాలలో శ్వేతజాతీయుల గుత్తాధిపత్యం ఉండేది. భారతీయులకు భాధ్యతాయుతమైన పదవులు ఇవ్వకూడదని భావించేవారు.

**కృత్యం**

మొదటి నుండి కాంగ్రెస్ భారతీయులందరి తరపున మాట్లాడాలని కోరింది. అలాంటి పంథాను కాంగ్రెస్ ఎందుకు ఎంచుకుంది?

www.schools360.in

**Repeal** – To undo law; to officially end the validity of something such as a law

Source 2

## In pursuit of gold

This is what a Moderate leader, Dinshaw Wacha, wrote to Naoroji in 1887:

> Pherozeshah is nowadays too busy with his personal work … They are already rich enough … Mr. Telang too remains busy. I wonder how if all remain busy in the pursuit of gold can the progress of the country be advanced?

**Activity**

**What problems regarding the early Congress does this comment highlight?**

officials, and the British generally assumed that Indians could not be given positions of responsibility. Since British officers were sending a major part of their large salaries home, Indianisation, it was hoped, would also reduce the drain of wealth to England. Other demands included the separation of the judiciary from the executive, the **repeal** of the Arms Act and the freedom of speech and expression.

The early Congress also raised a number of economic issues. It declared that British rule had led to poverty and famines: increase in the land revenue had impoverished peasants and zamindars, and exports of grains to Europe had created food shortages. The Congress demanded reduction of revenue, cut in military expenditure, and more funds for irrigation. It passed many resolutions on the salt tax, treatment of Indian labourers abroad, and the sufferings of forest dwellers – caused by an interfering forest administration. All this shows that despite being a body of the educated elite, the Congress did not talk only on behalf of professional groups, zamindars or industrialists.

The Moderate leaders wanted to develop public awareness about the unjust nature of British rule. They published newspapers, wrote articles, and showed how British rule was leading to the economic ruin of the country. They criticised British rule in their speeches and sent representatives to different parts of the country to mobilise public opinion. They felt that the British had respect for the ideals of freedom and justice, and so they would accept the just demands of Indians. What was necessary, therefore, was to express these demands, and make the government aware of the feelings of Indians.

### "Freedom is our birthright"

By the 1890s many Indians began to raise questions about the political style of the Congress. In Bengal, Maharashtra and Punjab, leaders such as Bepin Chandra Pal, Bal Gangadhar Tilak and Lala Lajpat Rai were beginning to explore more radical objectives and methods. They criticised the Moderates for their "politics of prayers", and emphasised the importance of self-reliance and constructive work. They argued that people must rely on their own strength, not on the "good" intentions of the government; people must fight for *swaraj*. Tilak raised the slogan, "Freedom is my birthright and I shall have it!"

www.schools360.in

**రద్దు చేయడం**– ఒక చట్టం చెల్లకుండా చేయడం, ఒక చట్టానికి అధికారికంగా విలువ లేకుండా చేయడం.

బ్రిటీష్ అధికారులు వారు తీసుకోనే భారీ జీతాలలో సింహ భాగాన్ని తమ మాతృ దేశాలలో ఉన్న వారి కుటుంబాలకు తరలించేవారు. కనుక, పరిపాలనలో భారతీయ అధికారులు నియమించబడటం వలన ఇంగ్లాండుకు 'తరలిపోయే సంపద' తగ్గుతుందని భావించారు. కార్య నిర్వాహక శాఖ నుండి న్యాయ శాఖను వేరుపరచడం, ఆయుధాల చట్టాన్ని రద్దు పరచడం, భావ వ్యక్తీకరణ, వాక్ స్వాతంత్ర్యం మొదలైనవి మితవాదుల ఇతర డిమాండ్లు.

ప్రారంభంలో కాంగ్రెస్ అనేక ఆర్థిక పరమైన అంశాలను కూడా లేవనెత్తింది. బ్రిటీష్ పాలన భారతదేశంలో పేదరికం, కరువుకాటకాలకు కారణమని ప్రకటించింది. భూమి శిస్తు ద్వారా ఆదాయాన్ని పెంచుకునే చర్యలు రైతులు, జమిందారులను పేదవారిగా మార్చాయి. యూరోపుకు ఆహార ధాన్యాల ఎగుమతి వల్ల ఆహార కొరత ఏర్పడింది. భూమి శిస్తును, సైనిక ఖర్చును తగ్గించాలని, నీటి పారుదలకు నిధులు కేటాయింపు ఎక్కువగా చేయాలని కాంగ్రెస్ డిమాండ్ చేసింది. ఉప్పుపై పన్ను, విదేశాలలో భారతీయ కార్మికుల స్థితిగతులు, అటవీ ప్రాంతంలో జోక్యం కలుగజేసుకొనుట వలన అటవీ ప్రాంత వాసులు పడే కష్ట నష్టాలు వంటి అంశాలపై కాంగ్రెస్ అనేక తీర్మానాలు చేసింది. దీనిని బట్టి కాంగ్రెస్ విద్యావంతులైన ఉన్నత వర్గాల సంస్థ అయినప్పటికీ అది వృత్తి పరమైన సమూహాలు, జమిందార్లు, పారిశ్రామికవేత్తల తరపున మాత్రమే మాట్లాడలేదని తెలుస్తోంది.

బ్రిటీషు వారి అన్యాయపూరిత పాలనా స్వభావాన్ని వివరించి ప్రజలలో చైతన్యం తీసుకురావడానికి మితవాద నాయకులు సంకల్పించారు. వార్తా పత్రికలను ముద్రించడం ద్వారా, వార్తా పత్రికలలో వ్యాసాలు వ్రాయడం ద్వారా బ్రిటీష్ పాలన భారతదేశ ఆర్థిక వినాశనానికి ఏవిధంగా కారణమవుతుందో తెలియపరిచారు. తమ ఉపన్యాసాలలో బ్రిటీషు పాలనను విమర్శించారు, బ్రిటీషు పాలనకు వ్యతిరేకంగా ప్రజాభిప్రాయాన్ని సమీకరించడానికి దేశ నలుమూలలకూ తమ ప్రతినిధులను పంపారు. బ్రిటీషు వారికి స్వాతంత్ర్యం, న్యాయం వంటి ఆదర్శాల పట్ల గౌరవభావం ఉంటుందని, వారు భారతీయుల న్యాయపరమైన డిమాండ్లను అంగీకరిస్తారని భావించారు. కనుక ఈ డిమాండ్లను, భారతీయుల భావాలను ప్రభుత్వానికి తెలియజేయడం తప్పనిసరి అని వారు భావించారు.

2వ ఆధారం

### బంగారం కొరకు వెతుకులాట

ఇది ఒక మితవాద నాయకుడైన దిన్షా వాచా 1887లో నౌరోజీకి వ్రాసినది.

ఫిరోజ్ షా ప్రస్తుతం తన వ్యక్తిగత పనులలో తీరికలేకుండా ఉన్నారు. ఆయన అప్పటికే ధనవంతుడు. తెలాంగ్ కూడా తీరికలేకుండా ఉన్నారు. అందరూ బంగారం సమకూర్చుకొనడంలో నిమగ్నమై ఉంటే భారతదేశ అభివృద్ధిలో పురోగతి ఉంటుందా?

**కృత్యం**

ప్రారంభంలో కాంగ్రెస్ ఎదుర్కొన్న ఎలాంటి సమస్యలను ఈ వ్యాఖ్య ఎత్తి చూపుతోంది?

## స్వరాజ్యం నా జన్మహక్కు

1890ల నాటికి చాలా మంది భారతీయులు కాంగ్రెస్ రాజకీయ శైలి గురించి ప్రశ్నలను లేవనెత్తడం ప్రారంభించారు. బెంగాల్, మహారాష్ట్ర, పంజాబ్‌లలో బిపిన్ చంద్రపాల్, బాల గంగాధర్ తిలక్, లాలా లజపతిరాయ్ వంటి నాయకులు మరింత తీవ్రమైన లక్ష్యాలను, పద్ధతులను అన్వేషించడం ప్రారంభించారు. వారు మితవాదుల " రాజకీయ ప్రార్ధనల"లను విమర్శించారు. స్వావలంబన, నిర్మాణాత్మకమైన చర్యల ప్రాముఖ్యతను నొక్కిచెప్పారు. ప్రజలు తమ స్వశక్తి మీద ఆధారపడాలని, ప్రభుత్వ ఉదారత్వంపై కాదని వాదించారు. ప్రజలు స్వరాజ్యం కోసం పోరాడాలని పిలుపునిచ్చారు. బాల గంగాధర్ తిలక్ "స్వరాజ్యం నా జన్మహక్కు, దానిని సాధించి తీరుతాను" అని నినదించారు.

www.schools360.in

In 1905 Viceroy Curzon partitioned Bengal. At that time Bengal was the biggest province of British India and included Bihar and parts of Orissa. The British argued for dividing Bengal for reasons of administrative convenience. But what did "administrative convenience" mean? Whose "convenience" did it represent? Clearly, it was closely tied to the interests of British officials and businessmen. Even so, instead of removing the non-Bengali areas from the province, the government separated East Bengal and merged it with Assam. Perhaps the main British motives were to curtail the influence of Bengali politicians and to split the Bengali people.

The partition of Bengal infuriated people all over India. All sections of the Congress – the Moderates and the Radicals, as they may be called – opposed it. Large public meetings and demonstrations were organised and novel methods of mass protest developed. The struggle that unfolded came to be known as the Swadeshi movement, strongest in Bengal but with echoes elsewhere too – in deltaic Andhra for instance, it was known as the Vandemataram Movement.



***Fig. 3*** *– Balgangadhar Tilak*

Notice the name of the newspaper that lies on the table. *Kesari*, a Marathi newspaper edited by Tilak, became one of the strongest critics of British rule.

www.schools360.in



***Fig. 4*** *– Thousands joined the demonstrations during the Swadeshi movement*

1905లో అప్పటి వైస్రాయ్ లార్డ్ కర్జన్ బెంగాల్ విభజన చేసారు. ఆప్పటి బ్రిటీష్ ఇండియాలో బెంగాల్ అతి పెద్ద రాష్ట్రం. ఇందులో బీహార్, ఒరిస్సాలలోని కొన్ని ప్రాంతాలు చేర్చబడ్డాయి. పరిపాలనా సౌలభ్యం కొరకే బెంగాల్‌ను విభజించుట జరిగిందని బ్రిటీషు వారు వాదించారు. "పరిపాలనా సౌలభ్యం" అర్థం ఏమిటి? ఇది ఎవరి సౌలభ్యాన్ని సూచిస్తుంది? సుస్పష్టంగా ఇది బ్రిటీషు అధికారులు, వ్యాపారవేత్తల ప్రయోజనాలకు అనుకూలంగా ఉంది. బెంగాల్ నుండి బెంగాలేతర ప్రాంతాలను తొలగించడానికి బదులుగా బ్రిటీషు ప్రభుత్వం తూర్పు బెంగాల్‌ను అస్సాంతో విలీనం చేసింది. బెంగాల్‌ను విభజించుటలో బిటీషు వారి ప్రధాన ఉద్దేశ్యాలు బెంగాల్ నందు రాజకీయ నాయకుల ప్రభావాన్ని తగ్గించడం, బెంగాల్ ప్రజలను విభజించడం.



*చిత్రం 3* – *బాలగంగాధర తిలక్*

బల్లపై ఉన్న వార్తా పత్రిక పేరును గమనించండి. ఇది తిలక్ సంపాదకుడుగా ఉన్న కేసరి అనే ఒక మరాఠీ వార్తాపత్రిక. ఈ పత్రిక బ్రిటీష్ పాలనను తీవ్రంగా విమర్శించేది.

బెంగాల్ విభజన భారతదేశమంతటా ప్రజలను ఆగ్రహానికి గురిచేసింది. కాంగ్రెస్‌లోని అన్ని వర్గాలు – మితవాదులు, అతివాదులు – ఈ చర్యను వ్యతిరేకించారు. పెద్ద పెద్ద బహిరంగ సభలు, ప్రదర్శనలు జరిగాయి. సామూహిక నిరసన తెలుపుటకు కొత్త పద్ధతులను అవలంబించారు. ఈ పోరాటాన్నే స్వదేశీ ఉద్యమం అని పిలిచారు. ఇది బెంగాల్‌లో బలంగా ఉంది. ఇతర ప్రాంతాలలో కూడా దీని ప్రభావం ఉంది. ఉదాహరణకు, కోస్తా ఆంధ్ర ప్రాంతంలో దీనిని 'వందేమాతరం' ఉద్యమమని పిలిచారు.



*చిత్రం 4* – *స్వదేశీ ఉద్యమంలో పాల్గొన్న వేలాది మంది ఉద్యమకారులు*

www.schools360.in



***Fig. 5*** – *Lala Lajpat Rai*
A nationalist from Punjab, he was one of the leading members of the Radical group which was critical of the politics of petitions. He was also an active member of the Arya Samaj.

**Revolutionary violence** The use of violence to make a radical change within society

**Council** – An appointed or elected body of people with an administrative, advisory or representative function

**Activity**

Find out which countries fought the First World War.

The Swadeshi movement sought to oppose British rule and encourage the ideas of self-help, *swadeshi* enterprise, national education, and use of Indian languages. To fight for *swaraj*, the radicals advocated mass mobilisation and boycott of British institutions and goods. Some individuals also began to suggest that **"revolutionary violence"** would be necessary to overthrow British rule.

The opening decades of the twentieth century were marked by other developments as well. A group of Muslim landlords and nawabs formed the All India Muslim League at Dacca in 1906. The League supported the partition of Bengal. It desired separate electorates for Muslims, a demand conceded by the government in 1909. Some seats in the **councils** were now reserved for Muslims who would be elected by Muslim voters. This tempted politicians to gather a following by distributing favours to their own religious groups.

Meanwhile, the Congress split in 1907. The Moderates were opposed to the use of boycott. They felt that it involved the use of force. After the split the Congress came to be dominated by the Moderates with Tilak's followers functioning from outside. The two groups reunited in December 1915. Next year the Congress and the Muslim League signed the historic Lucknow Pact and decided to work together for representative government in the country.

## The Growth of Mass Nationalism

After 1919 the struggle against British rule gradually became a mass movement, involving peasants, tribals, students and women in large numbers and occasionally factory workers as well. Certain business groups too began to actively support the Congress in the 1920s. Why was this so?

The First World War altered the economic and political situation in India. It led to a huge rise in the defence expenditure of the Government of India. The government in turn increased taxes on individual incomes and business profits. Increased military expenditure and the demands for war supplies led to a sharp rise in prices which created great difficulties for the common people. On the other hand, business groups reaped fabulous profits from the war. As you have seen (Chapter 7), the war created a demand for industrial goods (jute bags, cloth, rails) and caused a decline of imports from other countries into India. So

www.schools360.in



*చిత్రం 5* – *లాలా లజపతిరాయ్* పంజాబ్‌కు చెందిన ఒక జాతీయవాది. అభ్యర్థనా రాజకీయాలను తీవ్రంగా విమర్శించే అతివాదులలో ఇతడు ఒక ప్రముఖ సభ్యుడు. ఇతడు ఆర్య సమాజంలో కూడా క్రియాశీల సభ్యుడు.

బ్రిటీషు పాలనను వ్యతిరేకిస్తూ, స్వయం సహాయం, స్వదేశీ విద్య, భారతీయ వస్తు వినియోగం, స్వదేశీ ఉత్పత్తి, భారతీయ భాషల వాడుకను ప్రోత్సహించడం వంటి భావాలను స్వదేశీ ఉద్యమం ప్రోత్సహించింది. పెద్ద ఎత్తున ప్రజలను సమీకరించడం, బ్రిటీషు సంస్థలను, వస్తువులను బహిష్కరించడం ద్వారా స్వరాజ్యం కోసం పోరాడాలని అతివాదులు వాదించారు. బ్రిటీషు పాలనను కూలద్రోయడానికి **"హింసాత్మక విప్లవం"** అవసరమని కొందరు సూచించారు.

ఇరవయ్యవ శతాబ్దపు తొలి దశాబ్దాలలో ఇతర ముఖ్యపరిణామాలు చోటుచేసుకున్నాయి. 1906లో కొందరు ముస్లిం భూస్వాములు, నవాబులతో ఆలిండియా ముస్లిం లీగ్ ఢాకా నందు ఏర్పడింది. బెంగాల్ విభజనకు ముస్లింలీగ్ మద్దతు ప్రకటించింది. ముస్లింలకు ప్రత్యేక నియోజక వర్గాలను ఏర్పరచాలని ముస్లిం లీగ్ కోరింది. ఈ డిమాండును 1909లో ప్రభుత్వం అంగీకరించింది. **శాసన మండలిలో** కొన్ని స్థానాలు ముస్లింలకు రిజర్వు చేయబడ్డాయి. అక్కడ అభ్యర్థులను ముస్లిం ఓటర్లు మాత్రమే ఎన్నుకుంటారు. దీనితో స్వంత మతస్థులకు ప్రయోజనాలు చేకూర్చిపెట్టడం వంటి అంశాలు రాజకీయనాయకులను ప్రలోభాలకు గురిచేసాయి.

ఇంతలో కాంగ్రెస్ 1907లో చీలిపోయింది. 'బహిష్కరణ' ను ఉద్యమ విధానంలో ఉపయోగించడాన్ని మితవాదులు వ్యతిరేకించారు. ఆ ఉద్యమ మార్గంలో 'బలప్రయోగం' ఉంటుందని భావించారు. విభజన తరువాత కాంగ్రెస్‌లో మితవాదుల ఆధిపత్యం పెరిగింది. తిలక్ అనుచరులు బయటనుండి పనిచేసారు. 1915, డిసెంబరులో ఈ రెండు వర్గాలూ మరలా ఐక్యమయ్యాయి. తర్వాతి సంవత్సరం కాంగ్రెస్, ముస్లింలీగ్ చారిత్రాత్మక లక్నో ఒప్పందాన్ని చేసుకుని ప్రాతినిధ్య ప్రభుత్వం కోసం కలిసి పనిచేయాలని నిర్ణయించుకున్నాయి.

**హింసాత్మక విప్లవం :** సమాజంలో సమూలమైన మార్పును తీసుకురావడానికి హింసను ఉపయోగించడం.

**కౌన్సిల్ :** పాలనా పరమైన, సలహాపూర్వక ప్రాతినిధ్య సంఘం. ఇందులోని సభ్యులు ప్రజలచే ఎన్నుకోబడవచ్చు. లేదా నియమించబడవచ్చు.

## సామూహిక జాతీయవాద అభివృద్ధి

1919 తర్వాత బ్రిటీషు వ్యతిరేక పోరాటం ప్రజా ఉద్యమంగా మారింది. ఈ పోరాటంలో పెద్దఎత్తున రైతులు, ఆదివాసీలు, విద్యార్థులు, మహిళలు, అప్పుడప్పుడూ ఫ్యాక్టరీ కార్మికులు పాలుపంచుకొన్నారు. 1920లో కొన్ని వ్యాపార సమూహాలు కూడా కాంగ్రెస్‌కు చురుకుగా మద్దతు ఇవ్వడం ప్రారంభించాయి. ఇది ఎందుకు జరిగింది?

మొదటి ప్రపంచయుద్ధం భారతదేశ ఆర్థిక, రాజకీయ పరిస్థితులను మార్చివేసింది. ఇది భారత ప్రభుత్వ రక్షణ ఖర్చుల భారీ పెరుగుదలకు దారితీసింది. దీనికి ప్రతిగా ప్రభుత్వం వ్యక్తిగత ఆదాయంపై, వ్యాపార లాభాలపై పన్నులు పెంచింది. పెరిగిన సైనిక ఖర్చు, యుద్ధ పరికరాల సరఫరాల కోసం ఏర్పడిన డిమాండు ధరల పెరుగుదలకు దారితీసింది. ఈ ధరల పెరుగుదల సామాన్య ప్రజలకు తీవ్ర ఇబ్బందులు సృష్టించింది. మరోవైపు వ్యాపార వర్గాలు యుద్ధం వలన విపరీతమైన లాభాలను సంపాదించారు (అధ్యాయం 7లో) మీరు తెలుసుకున్న విధంగా. యుద్ధం పారిశ్రామిక వస్తువులకు (జనపనార సంచులు, గుడ్డలు, రైలు పట్టాలు) డిమాండును సృష్టించింది. ఇతర దేశాల నుండి భారతదేశానికి దిగుమతులు తగ్గుముఖం పట్టాయి.

**కృత్యం**

ఏఏ దేశాలు మొదటి ప్రపంచ యుద్ధంలో పోరాడాయో తెలుసుకోండి.

www.schools360.in

Indian industries expanded during the war, and Indian business groups began to demand greater opportunities for development.

The war also lead the British to expand their army. Villages were pressurised to supply soldiers for an alien cause. A large number of soldiers were sent to serve abroad. Many returned after the war with an understanding of the ways in which imperialist powers were exploiting the peoples of Asia and Africa and with a desire to oppose colonial rule in India.

Furthermore, in 1917 there was a revolution in Russia. News about peasants' and workers' struggles and ideas of socialism circulated widely, inspiring Indian nationalists.

## The advent of Mahatma Gandhi

It is in these circumstances that Mahatma Gandhi emerged as a mass leader. As you may know, Gandhiji, aged 46, arrived in India in 1915 from South Africa. Having led Indians in that country in non-violent marches against racist restrictions, he was already a respected leader, known internationally. His South African campaigns had brought him in contact with various types of Indians: Hindus, Muslims, Parsis and Christians; Gujaratis, Tamils and north Indians; and upper-class merchants, lawyers and workers.

Mahatma Gandhi spent his first year in India travelling throughout the country, understanding the people, their needs and the overall situation. His earliest

***Fig. 6*** *– Founders of the Natal Congress, Durban, South Africa, 1895*

In 1895, along with other Indians, Mahatma Gandhi established the Natal Congress to fight against racial discrimination. Can you identify Gandhiji? He is standing at the centre in the row at the back, wearing a coat and tie.



www.schools360.in

కనుక యుద్ధ సమయంలో భారతీయ పరిశ్రమలు విస్తరించాయి. భారతీయ వ్యాపార వర్గాలు తమ అభివృద్ధికై విరివిగా అవకాశాలను డిమాండు చేయడం ప్రారంభించాయి.

ఈ యుద్ధం బ్రిటీష్ వారి సైనిక విస్తరణకు కూడా దారితీసింది. ఒక పరాయి దేశం తన అవసరాలకు సైనికులను సరఫరా చేయాలని గ్రామాలపై ఒత్తిడి తీసుకొనివచ్చింది. విదేశాలలో పనిచేయడానికి అనేక మంది సైనికులను పంపించారు. యుద్ధం నుండి తిరిగివచ్చిన సైనికులు ఆసియా ఆఫ్రికా ప్రజలను సామ్రాజ్యవాద శక్తులు ఏవిధంగా దోపిడి చేస్తున్నారో అవగాహన చేసుకున్నారు. భారతదేశంలో వలస పాలనను వ్యతిరేకించాలని కోరుకున్నారు.

అంతేకాక, 1917లో రష్యాలో ఒక విప్లవం జరిగింది. రైతులు, కార్మికుల పోరాటాల గురించిన వార్తలు, సోషలిస్టు భావాలు విస్తృతంగా వ్యాపించాయి. అవి భారత జాతీయ వాదులకు స్ఫూర్తినిచ్చాయి.

## మహాత్మా గాంధీ ఆగమనం

ఈ పరిస్థితుల్లో మహాత్మా గాంధీ ప్రజానాయకునిగా ఎదిగారు. 46 సంవత్సరాలవయసులో 1915లో గాంధీజీ దక్షిణాఫ్రికా నుండి భారతదేశానికి వచ్చారని మీకు తెలిసి ఉండవచ్చు. అప్పటికే జాత్యాహంకార దేశంలో ఆంక్షలకు వ్యతిరేకంగా భారతీయులను అహింసా మార్గంలో నడిపిన గాంధీజీ అంతర్జాతీయంగా ప్రసిద్ధి చెందిన నాయకుడైనాడు. గాంధీజీ దక్షిణాఫ్రికాలో నడిపిన ఉద్యమాలు విభిన్న రంగాలకు చెందిన భారతీయులను దగ్గర చేసాయి. హిందువులు, ముస్లింలు, పార్సీలు, క్రైస్తవులు, గుజరాతీలు, తమిళులు, ఉత్తర భారతీయులు, ఉన్నత వర్గాలకు చెందిన వ్యాపారులు, న్యాయవాదులు, కార్మికులతో గాంధీజీకి పరిచయాలు ఏర్పడ్డాయి.

మహాత్మా గాంధీ, దక్షిణాఫ్రికా నుండి తిరిగి వచ్చిన తరువాత మొదటి సంవత్సరం దేశమంతా పర్యటించి ప్రజలను, వారి అవసరాలను, దేశపు మొత్తం పరిస్థితిని అవగాహన చేసుకున్నారు.

*చిత్రం 6 – నాటల్ కాంగ్రెస్ వ్యవస్థాపకులు, డర్బన్, దక్షిణాఫ్రికా, 1895.*

1895లో భారతీయులతో కలిసి మహాత్మాగాంధీ నాటల్ కాంగ్రెస్‌ను స్థాపించారు. జాతి వివక్షకు వ్యతిరేకంగా పోరాడారు.

వీరిలో గాంధీజీని మీరు గుర్తించగలరా? ఆయన వెనుక వరుసలో నిలబడి ఉన్న వారిలో మధ్యన ఉన్నారు. నల్లరంగు కోటు, టై ధరించి ఉన్నారు.



www.schools360.in

interventions were in local movements in Champaran, Kheda and Ahmedabad where he came into contact with Rajendra Prasad and Vallabhbhai Patel. In Ahmedabad he led a successful millworkers' strike in 1918.

Let us now focus in some detail on the movements organised between 1919 and 1922.

### The Rowlatt Satyagraha

In 1919 Gandhiji gave a call for a *satyagraha* against the Rowlatt Act that the British had just passed. The Act curbed fundamental rights such as the freedom of expression and strengthened police powers. Mahatma Gandhi, Mohammad Ali Jinnah and others felt that the government had no right to restrict people's basic freedoms. They criticised the Act as "devilish" and tyrannical. Gandhiji asked the Indian people to observe 6 April 1919 as a day of non-violent opposition to this Act, as a day of "humiliation and prayer" and *hartal* (strike). *Satyagraha Sabhas* were set up to launch the movement.

**Activity**

**Find out about the Jallianwala Bagh massacre. What is Jallianwala Bagh? What atrocities were committed there? How were they committed?**



***Fig. 7** – The walled compound in which General Dyer opened fire on a gathering of people*

The people are pointing to the bullet marks on the wall.

www.schools360.in

The Rowlatt Satyagraha turned out to be the first all-India struggle against the British government although it was largely restricted to cities. In April 1919 there were a number of demonstrations and *hartals* in the country and the government used brutal measures to suppress them. The Jallianwala Bagh atrocities, inflicted by General Dyer in Amritsar on Baisakhi day (13 April), were a part of this repression. On learning about the massacre, Rabindranath Tagore expressed the pain and anger of the country by renouncing his **knighthood**.

**Knighthood** – An honour granted by the British Crown for exceptional personal achievement or public service

గాంధీ మహాత్ముడు చంపారన్, ఖేడా, అహ్మదాబాద్ ప్రాంతాలలో స్థానిక ఉద్యమాలతో తన పోరాటాలను మొదలుపెట్టారు. అక్కడే బాబూ రాజేంద్ర ప్రసాద్, సర్దార్ వల్లభాయ్ పటేల్‌లతో పరిచయం ఏర్పడింది. 1918 లో గాంధీజీ నాయకత్వం వహించిన అహ్మదాబాద్ మిల్లు కార్మికుల సమ్మె విజయవంతమైంది.

ఇప్పుడు 1919 –1922ల మధ్య నిర్వహించబడిన ఉద్యమాల గురించి వివరంగా తెలుసుకుందాం.

## రౌలత్ సత్యాగ్రహం

1919లో బ్రిటీషువారు జారీచేసిన రౌలత్ చట్టానికి వ్యతిరేకంగా గాంధీజీ సత్యాగ్రహానికి పిలుపునిచ్చారు. ఈ చట్టం భావ వ్యక్తీకరణ స్వేచ్ఛ వంటి ప్రాథమిక హక్కులను కాలరాసింది. పోలీసు అధికారాలను బలోపేతం చేసింది. ప్రజల ప్రాథమిక స్వేచ్ఛలపై ఆంక్షలు విధించే అధికారం ప్రభుత్వానికి లేదని గాంధీజీ, మహ్మద్ ఆలీ జిన్నా, ఇతర నాయకులు భావించారు. వారు ఆ చట్టాన్ని నిరంకుశమైన, పైశాచికమైన చట్టంగా విమర్శించారు. 1919 ఏప్రిల్ 6వ తేదీని ఈ చట్టానికి వ్యతిరేకంగా "అవమానం, ప్రార్థన" దినంగా, సమ్మెగా పాటించి అహింసా పద్ధతిలో అసమ్మతి తెలపాలని గాంధీజీ ప్రజలను కోరారు. సత్యాగ్రహ సభలు ఏర్పాటు చేయడం వంటి చర్యల ద్వారా రౌలత్ చట్ట వ్యతిరేక ఉద్యమాన్ని ప్రారంభించారు.

**కృత్యం**

జలియన్ వాలాబాగ్ నరమేధం గురించి తెలుసుకోండి. జలియన్ వాలాబాగ్ అంటే ఏమిటి? అక్కడ ఎలాంటి అకృత్యాలు జరిగాయి? వారు ఎంత నిబద్ధతతో ఉన్నారు?



***చిత్రం 7 –*** *జనరల్ డయ్యర్ జలియన్ వాలాబాగ్‌లో చుట్టూ గోడలతో ఉన్న ప్రదేశంలో గుమిగూడిన ప్రజలపై కాల్పులు జరిపిన ప్రదేశం.*

గోడలపై బుల్లెట్ గుర్తులు చూపిస్తున్న ప్రజలు.

**నైట్ హుడ్** – ప్రజాసేవ లేదా వ్యక్తిగతంగా అసాధారణ కార్యాలు సాధించిన వారికి బ్రిటీషు రాణి ఇచ్చే బిరుదు.

ఈ రౌలత్ సత్యాగ్రహం కేవలం పెద్ద నగరాలకే పరిమితమైనప్పటికీ, ఇది బ్రిటీషు ప్రభుత్వానికి వ్యతిరేకంగా జరిగిన మొదటి అఖిల భారత ఉద్యమం. 1919, ఏప్రిల్‌లో దేశ వ్యాప్తంగా అనేక హర్తాళ్ళు, ప్రదర్శనలు జరిగాయి. వీటిని అణచివేయడానికి బ్రిటీషు ప్రభుత్వం క్రూరమైన చర్యలు తీసుకుంది. ఈ అణచివేతలో భాగమే ఏప్రిల్ 13, 1919 బైసాఖి రోజున అమృత్ సర్‌లో జనరల్ డయ్యర్ చేసిన "జలియన్ వాలాబాగ్ దురంతం". ఈ మారణకాండ గురించి తెలుసుకొని రవీంద్రనాథ్ ఠాగూర్ తన నైట్ హుడ్ బిరుదును త్యజించారు. ఈ విధంగా ఆయన ఈ సంఘటన పట్ల తన బాధను కోపాన్ని వ్యక్తం చేశారు.

www.schools360.in

During the Rowlatt Satyagraha the participants tried to ensure that Hindus and Muslims were united in the fight against British rule. This was also the call of Mahatma Gandhi who always saw India as a land of *all* the people who lived in the country – Hindus, Muslims and those of other religions. He was keen that Hindus and Muslims support each other in any just cause.

### Khilafat agitation and the Non-Cooperation Movement

The Khilafat issue was one such cause. In 1920 the British imposed a harsh treaty on the Turkish Sultan or Khalifa. People were furious about this as they had been about the Jallianwala massacre. Also, Indian Muslims were keen that the Khalifa be allowed to retain control over Muslim sacred places in the erstwhile Ottoman Empire. The leaders of the Khilafat agitation, Mohammad Ali and Shaukat Ali, now wished to initiate a full-fledged Non-Cooperation Movement. Gandhiji supported their call and urged the Congress to campaign against "Punjab wrongs" (Jallianwala massacre), the Khilafat wrong and demand *swaraj*.

The Non-Cooperation Movement gained momentum through 1921-22. Thousands of students left government-controlled schools and colleges. Many lawyers such as Motilal Nehru, C.R. Das, C. Rajagopalachari and Asaf Ali gave up their practices. British titles were surrendered and legislatures boycotted. People lit public bonfires of foreign cloth. The imports of foreign cloth fell drastically between 1920 and 1922. But all this was merely the tip of the iceberg. Large parts of the country were on the brink of a formidable revolt.

### People's initiatives

In many cases people resisted British rule non-violently. In others, different classes and groups, interpreting Gandhiji's call in their own manner, protested in ways that were not in accordance with his ideas. In either case, people linked their movements to local grievances. Let us look at a few examples.

In Kheda, Gujarat, Patidar peasants organised non-violent campaigns against the high land revenue demand of the British. In coastal Andhra and interior Tamil Nadu, liquor shops were **picketed**. In the Guntur district of Andhra Pradesh, tribals and poor peasants staged a number of "forest *satyagrahas*", sometimes sending their cattle into forests without paying grazing fee. They were protesting because the colonial state

**Source 3**

## The eternal law of suffering

What did Mahatma Gandhi mean by *ahimsa* (non-violence)? How could *ahimsa* become the basis of struggle? This is what Gandhiji said:

> Non-violence comes to us through doing good continually without the slightest expectation of return. ... That is the indispensable lesson in non-violence ... In South Africa ... I succeeded in learning the eternal law of suffering as the only remedy for undoing wrong and injustice. It means positively the law of non-violence. You have to be prepared to suffer cheerfully at the hands of all and sundry and you will wish ill to no one, not even to those who may have wronged you.

*Mahatma Gandhi, 12 March 1938*

**Picket** – People protesting outside a building or shop to prevent others from entering

www.schools360.in

రౌలత్ సత్యాగ్రహ కాలంలో బ్రిటీషు పాలనకు వ్యతిరేకంగా జరిగే పోరాటంలో హిందువులు, ముస్లింలు ఐక్యంగా పాల్గొనేలా ప్రయత్నించారు. మహాత్మా గాంధీ కూడా ఇలాంటి పిలుపునే ఇచ్చారు. హిందువులు, ముస్లింలు, అనేక ఇతర మతాలవారు నివసించే అందరి భూమిగా భారతదేశాన్ని మహాత్మా గాంధీ భావించారు. ప్రతీ న్యాయబద్ధమైన సన్నివేశంలో హిందువులు ముస్లింలు ఒకరి కొకరు మద్దతు ఇవ్వాలని గాంధీజీ కోరుకున్నారు.

## ఖిలాఫత్ ఉద్యమం, సహాయ నిరాకరణ ఉద్యమం

ఖిలాఫత్ సమస్య అలాంటి ఒక సన్నివేశం. టర్కీ సుల్తాను లేదా ఖలీఫాపై బ్రిటీషు వారు 1920లో ఒక కఠినమైన ఒప్పందాన్ని రుద్దారు. జలియన్ వాలాబాగ్ ఊచకోత పట్ల కోపోద్రిక్తులైనట్లే ప్రజలు ఈ అంశం పట్ల కూడా ఆగ్రహం వ్యక్తం చేసారు. పూర్వపు ఒట్టోమాన్ సామ్రాజ్యంలో ఉన్న ముస్లిం పవిత్ర స్థలాలపై ఖలీఫా నియంత్రణను పునరుద్ధరించాలని భారతీయ ముస్లింలు కోరారు. దీనితో ఖిలాఫత్ ఉద్యమ నాయకులైన మహ్మద్ ఆలీ, షౌకత్ ఆలీ మొదలగు వారు పూర్తిస్థాయిలో సహాయ నిరాకరణ ఉద్యమం చేయాలని సంకల్పించారు. గాంధీజీ వారు ఇచ్చిన పిలుపుకు మద్దతు ప్రకటించారు. గాంధీజీ 'పంజాబు తప్పులు' (జలియన్ వాలాబాఘ్ ఊచకోత), ఖిలాఫత్ తప్పులకు వ్యతిరేకంగా ప్రచారం చేయాలని, స్వరాజ్యం కోసం పోరాడాలని కాంగ్రెస్‌ను కోరారు.

1921-22 నాటికి సహాయ నిరాకరణ ఉద్యమం ఊపందుకుంది. వేలాది మంది విద్యార్థులు ప్రభుత్వ ఆధీనంలోని పాఠశాలలు, కళాశాలలను విడిచిపెట్టారు. మోతీలాల్ నెహ్రూ, సి.ఆర్. దాస్, సి. రాజగోపాలాచారి, ఆసఫ్ ఆలీ వంటి న్యాయవాదులు తమ వృత్తులను వదిలిపెట్టారు. శాసన మండళ్ళను బహిష్కరించారు. బ్రిటీషు వారు ఇచ్చిన బిరుదులను త్యజించారు. ప్రజలు విదేశీ వస్త్రాలను బహిరంగంగా దహనం చేసారు. దీనితో 1920-22 మధ్య విదేశీ వస్త్రాల దిగుమతులు బాగా పడిపోయాయి. అయితే ఇదంతా సముద్రంలో పైకి కనపడే తేలియాడే మంచు కొండ కొన మాత్రమే. దేశంలోని అధిక ప్రాంతాలు తిరుగుబాటు అంచున ఉన్నాయి.

## ప్రజలు చేపట్టిన కార్యక్రమాలు

అనేక సందర్భాలలో ప్రజలు బ్రిటీషు పాలనను అహింసాయుతంగా ప్రతిఘటించారు. మరి కొందరు గాంధీజీ పిలుపును తమదైన రీతిలో, మార్గాలలో అన్వయించుకున్నారు. అది గాంధీజీ ఆలోచనలకు అనుగుణంగా లేదు. రెండు సందర్భాలలో ప్రజలు వారి ఉద్యమాన్ని తమ స్థానిక సమస్యలతో ముడిపెట్టుకొన్నారు. కింది కొన్ని ఉదాహరణలను చూద్దాం.

గుజరాత్ లోని ఖేడాలో పాటిదార్ రైతులు బ్రిటీషు వారు పెంచిన భూమి శిస్తుకు వ్యతిరేకంగా అహింసాయుతంగా ప్రదర్శనలు చేశారు. కోస్తా ఆంధ్రలోనూ, తమిళనాడులోనూ మద్యం దుకాణాలవద్ద **పికెటింగ్** చేసారు. ఆంధ్ర ప్రదేశ్‌లోని గుంటూరు జిల్లాలో గిరిజనులు, పేద రైతులు అనేక సార్లు 'అటవీ సత్యాగ్రహాలు' నిర్వహించారు. కొన్ని సార్లు మేత రుసుము (పుల్లరి) చెల్లించకుండా పశువులను అడవుల్లోకి వదిలేవారు. బ్రిటీషు వలసవాదులు అటవీ సంపదలను

3వ ఆధారం

### బాధితుల విముక్తి సూత్రం

గాంధీ మహాత్ముడు అనుసరించిన అహింస అంటే అర్థమేమి? పోరాటానికి అహింస ఎలా ఆధారమవుతుంది? దీనికి గాంధీ ఇలా చెప్పారు:

ఎటువంటి ప్రతిఫలం ఆశించకుండా నిరంతరంగా మంచి చేయడం ద్వారానే అహింసను అలవరచుకోగలం ... అదే అహింసలో అనివార్యమైన పాఠం ... దక్షిణాఫ్రికాలో ... తప్పునులేదా అన్యాయాన్ని సరిదిద్దడానికి అహింస మాత్రమే (బాధితుల విముక్తి సూత్రం) సమాధానమని నేర్చుకోవడంలో నేను విజయం సాధించాను. ఇదే సానుకూలమైన అహింసా విధానం. మీకు అన్యాయం చేసిన వారితో సహా ఏ ఒక్కరి చెడు కోరుకోకుండా బాధను భరించేందుకు ఆనందంగా సిద్ధపడి ఉండాలి.

*మహాత్మా గాంధీ,*
*12 మార్చి 1938*

**పికెట్** – ఇతరులు భవనంలోపలికి లేదా దుకాణం లోపలికి ప్రవేశించకుండా ప్రజలు వారిని బయటే అడ్డగించి నిరసన వ్యక్తం చేయడం.

www.schools360.in

***Mahants*** – Religious functionaries of Sikh gurdwaras

**Illegal eviction** – Forcible and unlawful throwing out of tenants from the land they rent

had restricted their use of forest resources in various ways. They believed that Gandhiji would get their taxes reduced and have the forest regulations abolished. In many forest villages, peasants proclaimed *swaraj* and believed that "Gandhi Raj" was about to be established.

In Sind (now in Pakistan), Muslim traders and peasants were very enthusiastic about the Khilafat call. In Bengal too, the Khilafat-Non-Cooperation alliance gave enormous communal unity and strength to the national movement.

In Punjab, the Akali agitation of the Sikhs sought to remove corrupt ***mahants*** – supported by the British – from their gurdwaras. This movement got closely identified with the Non-Cooperation Movement. In Assam, tea garden labourers, shouting *"Gandhi Maharaj ki Jai"*, demanded a big increase in their wages. They left the British-owned plantations amidst declarations that they were following Gandhiji's wish. Interestingly, in the Assamese Vaishnava songs of the period the reference to Krishna was substituted by "Gandhi Raja".

## The people's Mahatma

We can see from the above that sometimes people thought of Gandhiji as a kind of messiah, as someone who could help them overcome their misery and poverty. Gandhiji wished to build class unity, not class conflict, yet peasants could imagine that he would help them in their fight against zamindars, and agricultural labourers believed he would provide them land. At times, ordinary people credited Gandhiji with their *own* achievements. For instance, at the end of a powerful movement, peasants of Pratapgarh in the United Provinces (now Uttar Pradesh) managed to stop **illegal eviction** of tenants; but they felt it was Gandhiji who had won this demand for them. At other times, using Gandhiji's name, tribals and peasants undertook actions that did not conform to Gandhian ideals.

***Fig. 8*** – *A popular representation of Mahatma Gandhi*

In popular images too Mahatma Gandhi is often shown as a divine being occupying a place within the pantheon of Indian gods. In this image he is driving Krishna's chariot, guiding other nationalist leaders in the battle against the British.




www.schools360.in

**మహంత్‌లు** – గురుద్వారాలలో మత కార్యక్రమాలు నిర్వహించే సిక్కు మత పెద్దలు.

**చట్ట విరుద్ధంగా ఖాళీ చేయించుట** – రైతులు కౌలుకు తీసుకున్న భూమిని బలవంతంగా ఖాళీ చేయించి బయటకు నెట్టుట.

వినియోగించుకోకుండా అనేక విధాలుగా నియంత్రణలు విధించడం పట్ల వారు నిరసన వ్యక్తం చేసారు. గాంధీజీ తమ పన్నులు తగ్గింపచేస్తారని, అటవీ నిబంధనలు రద్దు చేయిస్తారని వారు నమ్మారు. అనేక అటవీ గ్రామాలలో రైతులు స్వరాజ్యం ప్రకటించారు. 'గాంధీ రాజ్యం' స్థాపించబడుతుందని విశ్వసించారు.

ప్రస్తుతం పాకిస్తాన్‌లో ఉన్న సింధ్ ప్రాంతంలో ముస్లిం వ్యాపారులు, రైతులు ఖిలాఫత్ పిలుపు పట్ల చాలా ఉత్సాహంగా ఉన్నారు. బెంగాల్‌లో కూడా ఖిలాఫత్–సహాయనిరాకరణ కూటమి జాతీయ ఉద్యమానికి అపారమైన మత ఐక్యతను, బలాన్ని అందించింది.

పంజాబులోని గురుద్వారాలలో బ్రిటీషువారి మద్దతుతో ఉన్న అవినీతి **మహంత్‌లను** తొలగించాలని సిక్కులలోని అకాలీలు ఉద్యమించారు. ఈ ఉద్యమం సహాయ నిరాకరణ ఉద్యమాన్ని పోలి ఉంది. అస్సాంలోని తేయాకు తోటలలోని కార్మికులు, "గాంధీ మహారాజ్ కీ జై" అంటూ నినదిస్తూ తమ వేతనాలు పెంచాలని డిమాండు చేసారు. గాంధీ సూచనలను పాటిస్తున్నామని భావిస్తూ వారు బ్రిటీషు యాజమాన్యంలో గల టీ తోటలను విడిచి పెట్టారు. ఆసక్తికరంగా, ఆ కాలంలోని అస్సామీ వైష్ణవ పాటలలో కృష్ణ అని ఉన్నచోట 'గాంధీ రాజా' అన్న పదంగా మార్చుకున్నారు.

## ప్రజల మహాత్ముడు

కొన్ని సార్లు ప్రజలు గాంధీజీని తమ కష్టాలు, పేదరికాన్ని అధిగమింపచేయడానికి సహాయపడగల దైవంగా భావించారని మనం కొన్ని విషయాలను బట్టి చూడవచ్చు. గాంధీజీ వర్గ సంఘర్షణ కాకుండా వర్గ ఐక్యతను నిర్మించాలని ఆకాంక్షించారు. అయినప్పటికి జమిందార్లకు వ్యతిరేకంగా తాము చేసే పోరాటంలో గాంధీజీ సహాయపడతారని తమకు భూమి ఇప్పిస్తారని రైతులు, వ్యవసాయ కార్మికులు ఊహించి ఉండవచ్చు. కొన్ని సార్లు, సాధారణ ప్రజలు తమ సొంత విజయాలను గాంధీజీకి ఆపాదించారు. ఉదాహరణకు, శక్తివంతమైన ఈ ఉద్యమ ముగింపు దశలో ప్రతాప్ గడ్ రైతులు యునైటెడ్ ప్రావిన్స్ లోని (ప్రస్తుతం ఉత్తర ప్రదేశ్) అద్దె దారులను **అన్యాయంగా ఖాళీ చేయించడాన్ని** ఆపగలిగారు. కానీ, గాంధీయే తమ డిమాండుని నెరవేర్చారని వారు భావించారు. కొన్ని సందర్భాలలో గిరిజనులు, రైతులు గాంధీజీ పేరును ఉపయోగించి చేపట్టిన చర్యలు గాంధేయవాద ఆదర్శాలకు తగినట్టు లేవు.

*చిత్రం 8 – గాంధీ మహాత్ముని ఘనతను తెలియపరిచే చిత్రం*

ప్రముఖ చిత్రాలలో కూడా మహాత్మా గాంధీని తరచుగా దైవంగా చూపిస్తారు. భారతీయ దేవతల సరసన ఒక స్థలాన్ని కేటాయిస్తూ గాంధీని చిత్రాలలో చూపేవారు. ఈ చిత్రంలో గాంధీజీ కృష్ణుడిలా రథాన్ని నడుపుతూ వ్యతిరేకంగా జరుగుతున్న యుద్ధంలో ఇతర జాతీయ నాయకులకు, బ్రిటీషు వారికి మార్గ నిర్దేశం చేస్తున్నట్లుగా చూపబడింది.




www.schools360.in

**Source 4**

## "It was he who got *bedakhli* stopped in Pratapgarh"

The following is an extract from a CID report on the kisan movement in Allahabad district, January 1921:

> The currency which Mr. Gandhi's name has acquired even in the remotest villages is astonishing. No one seems to know quite who or what he is, but it is an accepted fact that what he says is so, and what he orders must be done. He is a Mahatma or *sadhu*, a Pundit, a Brahmin who lives at Allahabad, even a *deota* … the real power of his name is to be traced back to the idea that it was he who got *bedakhli* [illegal eviction] stopped in Pratapgarh … as a general rule, Gandhi is not thought of as being antagonistic to Government, but only to the *zamindars* … We are for Gandhiji and the Sarkar.

**Activity**

Read Source 4. According to this report, how did people view Mahatma Gandhi? Why do you think they felt that he was opposed to zamindars but not to the government? Why do you think they were in favour of Gandhiji?

### The happenings of 1922-1929

Mahatma Gandhi, as you know, was against violent movements. He abruptly called off the Non-Cooperation Movement when in February 1922 a crowd of peasants set fire to a police station in Chauri Chaura. Twenty-two policemen were killed on that day. The peasants were provoked because the police had fired on their peaceful demonstration.

Once the Non-Cooperation movement was over, Gandhiji's followers stressed that the Congress must undertake constructive work in the rural areas. Other leaders such as Chitta Ranjan Das and Motilal Nehru argued that the party should fight elections to the councils and enter them in order to influence government policies. Through sincere social work in villages in the mid-1920s, the Gandhians were able to extend their support base. This proved to be very useful in launching the Civil Disobedience movement in 1930.

Two important developments of the mid-1920s were the formation of the Rashtriya Swayamsevak Sangh (RSS), a Hindu organisation, and the Communist Party of India. These parties have held very different ideas about the kind of country India should be. Find out about their ideas with the help of your teacher. The revolutionary nationalist Bhagat Singh too was active in this period.



***Fig. 9*** *– Chitta Ranjan Das*

A major figure in the freedom movement, Das was a lawyer from East Bengal. He was especially active in the Non-Cooperation Movement.

www.schools360.in

4వ ఆధారం

**" ప్రతాప్‌గఢ్‌లోని అక్రమతొలగింపులను ఆపింది ఆయనే "**

ఈ కింది విషయం జనవరి 1921లో అలహాబాద్ జిల్లాలో జరిగిన కిసాన్ ఉద్యమం పై సి.ఐ.డి రిపోర్టు నుండి సేకరించబడినది.

గాంధీజీ ఘనత మారు మూల గ్రామీణ ప్రాంతాలలో కూడా ప్రాచుర్యం పొందడం ఆశ్చర్యపరచింది. అతను ఎవరో, ఏమిటో ఎవరికీ తెలియనప్పటికీ అతని ఆదేశాలను అందరూ అంగీకరించేవారు, చేసేవారు. అతడు ఒక మహాత్ముడు, ఒక సాధువు, ఒక పండితుడు లేదా అలహాబాద్‌లో నివసించే బ్రాహ్మణుడు, ఒక దేవత. ప్రతాప్ గఢ్‌లోని అక్రమ తొలగింపులను ఆపగలగడం వలన ఆయన శక్తి తేట తెల్లమవుతుంది. గాంధీజీ ప్రభుత్వానికి వ్యతిరేకం కాదు. కేవలం జమిందార్లకు మాత్రమే వ్యతిరేకం. మనం ఉండేది గాంధీ కొరకు, ప్రభుత్వం కొరకు.

**కృత్యం**

ఈ నివేదిక ప్రకారం, ప్రజల దృష్టిలో మహాత్మా గాంధీ ఎలా ఉండేవారు? అతడు జమిందార్లనే వ్యతిరేకిస్తున్నాడు కానీ ప్రభుత్వాన్ని కాదా? వారు గాంధీజీకి అనుకూలమని నీవెలా అనుకుంటావు?

www.schools360.in

## 1922-29 నాటి సంఘటనలు

మనందరికీ తెలిసినట్లుగా మహాత్మా గాంధీ హింసాత్మక ఉద్యమాలకు వ్యతిరేకం. 1922 ఫిబ్రవరిలో రైతుల సమూహం చౌరీ చౌరాలోని పోలీస్ స్టేషన్‌కు నిప్పు పెట్టిన సంఘటనతో గాంధీజీ సహాయ నిరాకరణ ఉద్యమాన్ని హఠాత్తుగా విరమించాడు. ఆ రోజు 22 మంది పోలీసులు చనిపోయారు. రైతులు నిర్వహించిన శాంతియుత ప్రదర్శనపై పోలీసులు కాల్పులు జరపడం ద్వారా రైతులను రెచ్చగొట్టారు.

సహాయ నిరాకరణ ఉద్యమం ముగిసిన తర్వాత, గాంధీ అనుచరులు గ్రామ ప్రాంతాలలో నిర్మాణాత్మక పనులు చేపట్టాలని కాంగ్రెస్‌ను ఒత్తిడి చేశారు. చిత్తరంజన్ దాస్, మోతీలాల్ నెహ్రూ వంటి ఇతర నాయకులు పార్టీ శాసన మండళ్ళ ఎన్నికలలో పోటీ పడాలని, సభలో ప్రవేశించి ప్రభుత్వ విధానాలను ప్రభావితం చేయాలని వాదించారు. 1920ల మధ్య కాలంలో గాంధేయవాదులు గ్రామాలలో నిజాయితీగా సామాజిక సేవ చేయడం ద్వారా తమ మద్దతును విస్తరించగలిగారు. 1930లో సహాయనిరాకరణ ఉద్యమాన్ని ప్రారంభించడానికి ఇది చాలా ఉపయోగపడింది.

హిందూ సంస్థ రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ ఏర్పాటు (ఆర్.ఎస్.ఎస్) భారతీయ కమ్యూనిస్ట్ పార్టీ ఏర్పాటు 1920 మధ్యకాలంలో జరిగిన రెండు ముఖ్యమైన పరిణామాలు. భారతదేశం ఎలాంటి దేశంగా ఉండాలనే దానిపై ఈ పార్టీలకు చాలా భిన్నమైన ఆలోచనలు ఉన్నాయి. వాటి ఆలోచనల గురించి మీ ఉపాధ్యాయుని సహాయంతో తెలుసుకోండి. విప్లవకారుడైన జాతీయవాది భగత్ సింగ్ కూడా ఈ కాలంలో చాలా చురుకుగా ఉన్నారు.



*చిత్రం 9* – చిత్తరంజన్ దాస్

స్వతంత్ర పోరాటంలో ప్రముఖమైన వ్యక్తి. తూర్పు బెంగాల్‌కు చెందిన న్యాయవాది సహాయనిరాకరణ ఉద్యమంలో చురుకుగా పాల్గొన్నారు.




***Fig. 10*** *– Demonstrators oppose the Simon Commission*

In 1927 the British government in England decided to send a commission headed by Lord Simon to decide India's political future. The Commission had no Indian representative. The decison created an outrage in India. All political groups decided to boycott the Commission. When the Commission arrived it was met with demonstrations with banners saying "Simon Go Back".

The decade closed with the Congress resolving to fight for *Purna Swaraj* (complete independence) in 1929 under the presidentship of Jawaharlal Nehru. Consequently, "Independence Day" was observed on 26 January 1930 all over the country.



***Fig. 11*** *– Bhagat Singh*

"It takes a loud voice to make the deaf hear. *Inquilab Zindabad !*"

Revolutionary nationalists such as Bhagat Singh, Chandra Shekhar Azad, Sukhdev and others wanted to fight against the colonial rule and the rich exploiting classes through a revolution of workers and peasants. For this purpose they founded the Hindustan Socialist Republican Association (HSRA) in 1928 at Ferozeshah Kotla in Delhi. On 17 December, 1928, Bhagat Singh, Azad and Rajguru assassinated Saunders, a police officer who was involved in the lathi-charge that had caused the death of Lala Lajpat Rai.

On 8 April, 1929, Bhagat Singh and B.K. Dutt threw a bomb in the Central Legislative Assembly. The aim, as their leaflet explained, was not to kill but "to make the deaf hear", and to remind the foreign government of its callous exploitation.

Bhagat Singh, Sukhdev and Rajguru were executed on March 23, 1931. Bhagat Singh's age at that time was only 23.

www.schools360.in




*చిత్రం 10* – *సైమన్ కమీషన్‌ను వ్యతిరేకించిన నిరసనకారులు.*

భారతదేశ రాజకీయ భవిష్యత్తును నిర్ణయించడానికి 1927లో బ్రిటీష ప్రభుత్వం లార్డ్ సైమన్ నేతృత్వంలో ఒక కమీషన్‌ను పంపాలని నిర్ణయించింది. అందులో ఒక్క భారతీయ ప్రతినిధి కూడా లేడు. ఈ నిర్ణయం భారతదేశంలో ఆగ్రహాన్ని సృష్టించింది. అన్ని రాజకీయ పార్టీలు కమీషన్‌ను బహిష్కరించాలని నిర్ణయించాయి. సైమన్ గో బ్యాక్ అన్న బ్యానర్లతో కమీషన్ వెళ్ళిన చోట్ల నిరసకారులు ప్రదర్శనలు జరిపారు.

1929లో జవహర్ లాల్ నెహ్రూ అధ్యక్షతన జరిగిన కాంగ్రెస్ సమావేశంలో **పూర్ణ స్వరాజ్యం** ( సంపూర్ణ స్వాతంత్ర్యం) కోసం పోరాడాలన్న తీర్మానంతో ఈ దశాబ్దం ముగిసింది. పర్యవసానంగా 1930, జనవరి 26న దేశవ్యాప్తంగా స్వాతంత్ర్య దినోత్సవం నిర్వహించబడింది.

" చెవిటివారికి వినపడాలంటే పెద్ద స్వరంతో చెప్పాలి.
*ఇన్‌క్విలాబ్ జిందాబాద్ !* "



*చిత్రం 11* – *భగత్ సింగ్*

భగత్ సింగ్, చంద్రశేఖర్ ఆజాద్, సుఖ్ దేవ్ మొదలగు విప్లవ జాతీయవాదులు వలస పాలనకు, దోపిడీ చేసే ధనిక వర్గాలకు వ్యతిరేకంగా రైతు కార్మిక విప్లవం ద్వారా పోరాడాలనుకున్నారు. దీని నిమిత్తం వారు హిందూస్థాన్ సోషలిస్టు రిపబ్లికన్ అసోసియేషన్(HSRA) ను 1928లో డిల్లీలో ఫిరోజ్ షా కోట్లా వద్ద ప్రారంభించారు. లాలాలజపతిరాయ్ పై లాఠీచార్జీ చేసి ఆయన మరణానికి కారణమైన సౌండర్స్ అనే పోలీసు అధికారిని 1928 డిసెంబరు 17 న భగత్ సింగ్, ఆజాద్, రాజ్ గురు హత్య చేసారు.

1929 ఏప్రిల్ 8న సెంట్రల్ లెజిస్లేటివ్ అసెంబ్లీపై భగత్ సింగ్, బి.కె.దత్ ఒక బాంబును విసిరారు. వారి ఉద్దేశ్యం ఎవరినీ చంపడం కాదు. 'చెవిటి వారికి వినిపించడానికి', 'విదేశీ ప్రభుత్వ నిర్లక్ష్య దోపిడీని గుర్తుచేయడానికి' అని వారి లక్ష్యాన్ని వారి కరపత్రం వివరించింది..

భగత్ సింగ్, సుఖ్ దేవ్, రాజ్ గురులను మార్చి 23, 1931లో ఉరితీసారు. ఆ సమయంలో భగత్ సింగ్ వయస్సు 23 మాత్రమే.

## The March to Dandi

*Purna Swaraj* would never come on its own. It had to be fought for. In 1930, Gandhiji declared that he would lead a march to break the salt law. According to this law, the state had a monopoly on the manufacture and sale of salt. Mahatma Gandhi along with other nationalists reasoned that it was sinful to tax salt since it is such an essential item of our food. The Salt March related the general desire of freedom to a specific grievance shared by everybody, and thus did not divide the rich and the poor.

Gandhiji and his followers marched for over 240 miles from Sabarmati to the coastal town of Dandi where they broke the government law by gathering natural salt found on the seashore, and boiling sea water to produce salt.



***Fig. 12*** *– Mahatma Gandhi breaking the salt law by picking up a lump of natural salt, Dandi, 6 April 1930*

www.schools360.in

### Women in the freedom struggle: Ambabai from Karnataka

Women from diverse backgrounds participated in the national movement. Young and old, single and married, they came from rural and urban areas, from both conservative and liberal homes. Their involvement was significant for the freedom struggle, for the women's movement, and for themselves personally.

Both British officials and Indian nationalists felt that women's participation gave the national struggle an immense force. Participation in the freedom movement brought women out of their homes. It gave them a place in the professions, in the governance of India, and it could pave the way for equality with men.

What such participation meant for women is best recounted by them. Ambabai of Karnataka had been married at age twelve. Widowed at sixteen, she picketed foreign cloth and liquor shops in Udipi. She was arrested, served a sentence and was rearrested. Between prison terms she made speeches, taught spinning, and organised *prabhat pheris*. Ambabai regarded these as the happiest days of her life because they gave it a new purpose and commitment.

Women, however, had to fight for their right to participate in the movement. During the Salt Satyagraha, for instance, even Mahatma Gandhi was initially opposed to women's participation. Sarojini Naidu had to persuade him to allow women to join the movement.

## దండి యాత్ర

**పూర్ణ స్వరాజ్యం** ( సంపూర్ణ స్వాతంత్ర్యం) దానంతట అది రాదు. దానికోసం పోరాడి తీరవలసినదే. ఉప్పు చట్టాన్ని ఉల్లంఘించడానికి పాదయాత్రకు నాయకత్వం వహిస్తానని 1930లో గాంధీజీ ప్రకటించారు. ఈ చట్టం ప్రకారం ఉప్పు తయారీ, అమ్మకంపై ప్రభుత్వానికి గుత్తాధిపత్యం ఉండేది. ఉప్పు ప్రజల ఆహారంలో అత్యంత ముఖ్యమైన వస్తువు అని, అందువల్ల ఉప్పుపై పన్ను విధించడం పాపమని మహాత్మాగాంధీతో పాటూ మరికొందరు జాతీయవాదులు వాదించారు, పేద ధనిక తారతమ్యం లేకుండా ప్రతిఒక్కరి సమస్యనూ, స్వేచ్ఛా కాంక్షను ఉప్పు సత్యాగ్రహం సమన్వయం చేసింది.

గాంధీజీ తన అనుచరులతో సబర్మతీ ఆశ్రమం నుండి 240 మైళ్ళకు పైగా పాదయాత్ర చేసి తీర ప్రాంత పట్టణం దండికి చేరారు, అక్కడ సముద్ర తీరంలో లభించే సహజ ఉప్పును సేకరించడం ద్వారా, సముద్ర నీటిని మరిగించడం ద్వారా ఉప్పు తయారు చేసి ప్రభుత్వ చట్టాన్ని ఉల్లంఘించారు.



*చిత్రం 12 – ఏప్రిల్ 6, 1930 న సహజమైన ఉప్పు ముద్దను తీయడం ద్వారా మహాత్మా గాంధీ ఉప్పు చట్టాన్ని ఉల్లంఘించుట.*

www.schools360.in

### స్వాతంత్ర్య పోరాటంలో మహిళలు – కర్ణాటకు చెందిన అంబా బాయి.

జాతీయ ఉద్యమంలో విభిన్న నేపథ్యాలు గల మహిళలు పాల్గొన్నారు. వారిలో యువతులు, ముసలివారు, ఒంటరి మహిళలు, వివాహితలు, గ్రామీణ పట్టణ ప్రాంతాల వారు, సంప్రదాయ, ఉదార వాద గృహాల నుండి వచ్చిన వారు ఉన్నారు. వారి పాత్ర వ్యక్తిగతంగానూ, మహిళా ఉద్యమంలోనూ స్వాతంత్ర్య పోరాటంలోనూ ప్రముఖమైనది.

జాతీయ ఉద్యమంలో మహిళల భాగస్వామ్యం అపారమైన శక్తినిచ్చిందని బ్రిటీషు అధికారులు, భారత జాతీయవాదులు భావించారు. జాతీయ ఉద్యమంలో భాగస్వామ్యం మహిళలను ఇళ్ళనుండి బయటకు తీసుకువచ్చింది. ఇది వారికి వృత్తులలో, భారతదేశ పాలనలో స్థానం కల్పించింది. పురుషులతో సమానత్వానికి మార్గం సుగమం చేసింది.

మహిళల భాగస్వామ్య ప్రభావం ఎలా ఉంటుందో వారు ఆచరణ ద్వారా చూపించారు. కర్ణాటకకు చెందిన అంబాబాయికి పన్నెండేళ్ళ వయసులో వివాహమైంది. పదహారేళ్ళకు వితంతువుగా మారింది. ఆమె ఉడిపి నందు విదేశీ వస్త్రాలకు, మద్యం దుకాణాలకు వ్యతిరేకంగా పికెటింగ్ నిర్వహించింది. ఆమెను అరెస్టు చేశారు, శిక్ష విధించారు. మళ్లీ అరెస్టు చేశారు. జైలు శిక్షల మధ్య ఆమె ప్రసంగాలు ఇవ్వడం, చరఖా తిప్పడం, ప్రభాత భేరి నిర్వహించడం వంటివి చేసారు. అంబాబాయి వీటిని తన జీవితంలో అత్యంత సంతోషకరమైన రోజులుగా భావించింది. ఎందుకంటే అవి ఆమె జీవితానికి ఒక కొత్త ప్రయోజనాన్ని, నిబద్ధతను కల్పించాయి.

అయితే మహిళలు ఉద్యమంలో పాల్గొనే హక్కు కోసం పోరాడవలసి వచ్చింది. ఉప్పు సత్యాగ్రహ సమయంలో గాంధీజీ కూడా మొదట్లో మహిళల భాగస్వామ్యాన్ని వ్యతిరేకించారు. మహిళలు ఉద్యమంలో చేరడానికి అనుమతించమని సరోజిని నాయుడు గాంధీజీని ఒప్పించవలసి వచ్చింది.



*Fig. 13 – Sarojini Naidu with Mahatma Gandhi, Paris, 1931*

Active in the national movement since the early 1920s, Naidu was a significant leader of the Dandi March. She was the first Indian woman to become President of the Indian National Congress (1925).

Peasants, tribals and women participated in large numbers. A business federation published a pamphlet on the salt issue. The government tried to crush the movement through brutal action against peaceful *satyagrahis*. Thousands were sent to jail.

The combined struggles of the Indian people bore fruit when the Government of India Act of 1935 prescribed **provincial autonomy** and the government announced elections to the provincial legislatures in 1937. The Congress formed governments in 7 out of 11 provinces.

In September 1939, after two years of Congress rule in the provinces, the Second World War broke out. Critical of Hitler, Congress leaders were ready to support the British war effort. But in return they wanted that India be granted independence after the war. The British refused to concede the demand. The Congress ministries resigned in protest.

**Provincial autonomy**
Capacity of the provinces to make relatively independent decisions while remaining within a federation

**Source 5**

## Veer Lakhan Nayak was hanged

Baji Mohammed, President of the Nabrangpur Congress, Orissa in the 1930s, reports:

> On August 25, 1942 ... nineteen people died on the spot in police firing at Paparandi in Nabarangpur. Many died thereafter from their wounds. Over 300 were injured. More than a thousand were jailed in Koraput district. Several were shot or executed. Veer Lakhan Nayak (a legendary tribal leader who defied the British) was hanged.

Nayak, Baji tells us, was not worried about being executed, only sad that he would not live to see freedom's dawn.

Baji Mohammad mobilised 20,000 people to join the national struggle. He offered *satyagraha* many times over. He participated in protests against the Second World War and in the Quit India movement, and served long jail terms.

www.schools360.in



*చిత్రం 13 – 1931 వ సం. ప్యారిస్‌లో మహాత్మా గాంధీతో సరోజిని నాయుడు.*

1920ల ప్రారంభం నుండి జాతీయ ఉద్యమంలో చురుకుగా పాల్గొన్న సరోజిని నాయుడు దండి పాదయాత్రలో ఒక ప్రముఖ నాయకురాలు. భారత జాతీయ కాంగ్రెస్‌కు అధ్యక్షురాలైన మొదటి మహిళ (1925)

ఈ ఉద్యమంలో రైతులు, గిరిజనులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఉప్పు సమస్యపై ఒక వ్యాపార సమాఖ్య ఒక కరపత్రాన్ని ప్రచురించింది. శాంతియుత సత్యాగ్రహులపై క్రూరమైన చర్యలద్వారా ఉద్యమాన్ని అణచివేసేందుకు ప్రభుత్వం ప్రయత్నించింది. వేలమంది జైళ్ళకు పంపబడ్డారు.

భారత ప్రజల సమిష్టి పోరాటాలు ఫలించాయి. 1935 భారత ప్రభుత్వ చట్టం **రాష్ట్రాలకు స్వయం ప్రతిపత్తిని** కల్పించింది. 1937లో రాష్ట్రాల శాసన మండళ్ళకు ప్రభుత్వం ఎన్నికలను ప్రకటించింది. మొత్తం 11 రాష్ట్రాలకు గానూ ఏడింటిలో కాంగ్రెస్ ప్రభుత్వాలను ఏర్పరిచింది.

సెప్టెంబరు 1939లో రాష్ట్రాలలో రెండు సంవత్సరాల కాంగ్రెస్ పాలన తర్వాత, రెండవ ప్రపంచయుద్ధం ప్రారంభమైంది. హిట్లర్ చర్యలు తీవ్రంగా మారడంతో కాంగ్రెస్ నాయకులు బ్రిటీష్ వారి యుద్ధ ప్రయత్నానికి మద్దతు ఇవ్వడానికి సిద్ధపడ్డారు. కానీ, దీనికి ప్రతిగా యుద్ధం తర్వాత భారతదేశానికి స్వాతంత్ర్యం ఇవ్వాలని వారు కోరారు. బ్రిటీషు వారు కాంగ్రెస్ డిమాండును అంగీకరించడానికి నిరాకరించారు. దీనికి నిరసనగా కాంగ్రెస్ మంత్రి వర్గాలు రాజీనామా చేశాయి.

www.schools360.in

5వ ఆధారం

## వీర్ లఖన్ నాయక్‌ను ఉరితీసారు

ఒరిస్సాలోని నవరంగపూర్ అధ్యక్షుడు బాజీ మహమ్మద్ 1930లలో ఇచ్చిన, నివేదికలు.

> 1942 ఆగస్టు 25న... నవరంగపూర్ లోని పాపరాండి వద్ద జరిగిన పోలీసు కాల్పులలో పందొమ్మిది మంది మరణించారు. అనేకమంది గాయాలతో తర్వాత మరణించారు. 300 మందికి పైగా గాయపడ్డారు. కోరాపుట్ జిల్లాలో వెయ్యి మందికి పైగా ఖైదు చేయబడ్డారు. అనేకమంది కాల్చి చంపబడ్డారు లేదా ఉరితీయబడ్డారు. బ్రిటీషు వారిని ధిక్కరించిన గిరిజన నాయకుడు వీర్ లఖన్ నాయక్‌ను ఉరితీసారు.

తాను ఉరితీయబడుతున్నందుకు చింతించడం లేదని, స్వాతంత్ర్య ఉషస్సును చూడకుండానే మరణిస్తున్నాననే బాధ ఉందని నాయక్ అన్నాడని బాజీ చెప్పాడు.

బాజీ మహమ్మద్ జాతీయ పోరాటానికి ఇరవై వేల మందిని సమీకరించాడు. అతను ఎన్నోసార్లు సత్యాగ్రహం చేసాడు. రెండవ ప్రపంచయుద్ధానికి వ్యతిరేకంగా జరిగిన పోరాటంలోనూ, క్విట్ ఇండియా ఉద్యమంలోను పాల్గొన్నాడు. అనేక సార్లు జైలుకు వెళ్ళాడు.

**ప్రాంతీయ స్వయంప్రతిపత్తి**

ఒక సమాఖ్యలో ఉంటూనే రాష్ట్రాలు స్వతంత్ర నిర్ణయాలు చేసుకునే అధికారం ఉండటం.



***Fig. 14*** *– Quit India movement, August 1942*

Demonstrators clashed with the police everywhere. Many thousands were arrested, over a thousand killed, many more were injured.

## Quit India and Later

Mahatma Gandhi decided to initiate a new phase of movement against the British in the middle of the Second World War. The British must quit India immediately, he told them. To the people he said, "do or die" in your effort to fight the British – but you must fight non-violently. Gandhiji and other leaders were jailed at once but the movement spread. It specially attracted peasants and the youth who gave up their studies to join it. Communications and symbols of state authority were attacked all over the country. In many areas the people set up their own governments.

The first response of the British was severe repression. By the end of 1943 over 90,000 people were arrested, and around 1,000 killed in police firing. In many areas orders were given to machine-gun crowds from airplanes. The rebellion, however, ultimately brought the Raj to its knees.

### Towards Independence and Partition

Meanwhile, in 1940 the Muslim League had moved a resolution demanding "Independent States" for Muslims in the north-western and eastern areas of the country. The resolution did not mention partition or Pakistan. Why did the League ask for an autonomous arrangement for the Muslims of the subcontinent?

From the late 1930s, the League began viewing the Muslims as a separate "nation" from the Hindus. In developing this notion it may have been influenced by the history of tension between some Hindu and Muslim groups in the 1920s and 1930s. More

### Bose and the INA



***Fig. 15*** *– Subhas Chandra Bose*

A radical nationalist, with socialist leanings, Bose did not share Gandhiji's ideal of *ahimsa,* though he respected him as the "Father of the Nation". In January 1941, he secretly left his Calcutta home, went to Singapore, via Germany, and raised the Azad Hind Fauj or the Indian National Army (INA). To free India from British control, in 1944, the INA tried to enter India through Imphal and Kohima but the campaign failed. The INA members were imprisoned and tried. People across the country, from all walks of life, participated in the movement against the INA trials.

www.schools360.in



*చిత్రం 14* – ఆగష్టు 1942, క్విట్ ఇండియా ఉద్యమం, ప్రదర్శనకారులు ప్రతీచోటా పోలీసులతో ఘర్షణ పడ్డారు. అనేక వేలమందిని అరెస్టు చేసారు. ఒక వేయి మందికిపైగా చంపబడ్డారు. ఇంకా అనేక మంది గాయపడ్డారు.

## క్విట్ ఇండియా ఉద్యమం – తదనంతర పరిస్థితులు

రెండవ ప్రపంచ యుద్ధం మధ్యలో బ్రిటీషు వారికి వ్యతిరేకంగా కొత్త ఉద్యమ పథాన్ని ప్రారంభించాలని గాంధీజీ నిర్ణయించారు. బ్రిటీషు వారు భారతదేశాన్ని వెంటనే విడిచి పెట్టాలని పిలుపునిచ్చారు. బ్రిటీష్ వారికి వ్యతిరేకంగా జరుగుతున్న పోరాటంలో "సాధించు లేక మరణించు" అని నినదించారు. కానీ ఈ పోరాటం అహింసాయుతంగా ఉండాలన్నారు. గాంధీజీని, ఇతర నాయకులనూ వెంటనే ఖైదు చేసారు. అయినా ఉద్యమం విస్తరించింది. ఈ ఉద్యమం రైతులను ఆకర్షించింది. చదువును వదిలిపెట్టిన యువత విశేషంగా ఉద్యమంలో చేరారు. ప్రభుత్వ సమాచార వ్యవస్థ, అధికార చిహ్నాలపై దేశవ్యాప్తంగా దాడి జరిగింది. చాలా ప్రాంతాలలో ప్రజలు తమ స్వంత ప్రభుత్వాలను ఏర్పాటు చేసుకున్నారు. తీవ్రమైన అణచివేతే బ్రిటీషువారి మొదటి ప్రతిస్పందన.

1943 నాటికి 90,000 మంది అరెస్టయ్యారు, పోలీసుకాల్పులలో సుమారు 1000 మంది మరణించారు. అనేక ప్రాంతాలలో విమానాలలో మెషీన్ గన్ సమూహాలకు ఆర్డర్లు ఇవ్వబడ్డాయి. అయితే ఈ తిరుగుబాటు ప్రభుత్వాన్ని మోకాళ్ళపైకి తెచ్చింది.

### స్వాతంత్ర్యం, విభజన దిశగా

ఇంతలో, 1940లో ముస్లింలీగ్ ముస్లింల కోసం భారత తూర్పు వాయువ్య ప్రాంతాలలో "స్వతంత్ర రాష్ట్రాలను" డిమాండు చేస్తూ ఒక తీర్మానాన్ని ప్రవేశపెట్టింది. ఈ తీర్మానంలో దేశ విభజన లేక పాకిస్తాన్ ఏర్పాటు ప్రస్తావన లేదు. ఉపఖండంలో ముస్లింలకోసం ముస్లిం లీగ్ స్వయంప్రతిపత్తి కావాలని ఎందుకు కోరింది?

1930ల చివరి నుండి, ముస్లిం లీగ్, హిందువులనుండి ముస్లింలకు ప్రత్యేక "దేశం"ను ఆశించడం ప్రారంభించింది. ఈ భావనలను 1920 –1930 లలోని కొన్ని హిందూ ముస్లిం సమూహాల మధ్య జరిగిన కొన్ని ఉద్రిక్త సంఘటనలు ప్రభావితం చేసి ఉండవచ్చు.

**బోస్, INA**



*చిత్రం 15* – సుభాష్ చంద్రబోస్

ఇతడు సోషలిష్టు ధోరణి కలిగిన తీవ్ర జాతీయవాది. గాంధీజీ అహింసా ఆదర్శాలను బోస్ ఆమోదించలేదు. కానీ గాంధీజీని జాతిపితగా గౌరవించాడు. జనవరి 1941లో రహస్యంగా తన ఇంటిని విడిచి మొదట జర్మనీకీ అక్కడనుండి సింగపూర్‌కీ వెళ్ళారు. అజాద్ హింద్ ఫౌజ్ (భారత జాతీయ సైన్యం) ను స్థాపించారు. 1944లో బ్రిటీషు నియంత్రణ నుండి భారతదేశానికి విముక్తి కల్పించేందుకు అజాద్ హింద్ ఫౌజ్ ఇంఫాల్, కోహిమా ద్వారా భారతదేశంలో ప్రవేశించడానికి ప్రయత్నం చేసింది. కానీ ఈ దాడి విఫలమయింది. అజాద్ హింద్ ఫౌజ్ సైనికులు ఖైదుచేయబడ్డారు. అజాద్ హింద్ ఫౌజ్ సైనికులను విచారించడానికి జరిగిన ప్రయత్నాలకు వ్యతిరేకంగా జరిగిన ఉద్యమానికి దేశవ్యాప్తంగా అన్ని వర్గాల ప్రజలు పాల్గొన్నారు.



www.schools360.in



***Fig. 16*** *– Maulana Azad with other members at the Congress Working Committee, Sevagram, 1942*

Azad was born in Mecca to a Bengali father and an Arab mother. Well-versed in many languages, Azad was a scholar of Islam and an exponent of the notion of *wahadat-i-deen*, the essential oneness of all religions. An active participant in Gandhian movements and a staunch advocate of Hindu-Muslim unity, he was opposed to Jinnah's two-nation theory.

***Fig. 17*** *– Chakravarti Rajagopalachari speaking to Gandhiji before the Gandhi-Jinnah talks, 1944*

A veteran nationalist and leader of the Salt Satyagraha in the south, C. Rajagopalachari, popularly known as Rajaji, served as member of the Interim Government of 1946 and as free India's first Indian Governor-General.





***Fig. 18*** *– Sardar Vallabhbhai Patel played an important role in the negotiations for independence during 1945-47*

Patel hailed from an impoverished peasant-proprietor family of Nadiad, Gujarat. A foremost organiser of the freedom movement from 1918 onwards, Patel served as President of the Congress in 1931.



***Fig. 19*** *– Mohammad Ali Jinnah with Mahatma Gandhi, Bombay, September 1944*

An ambassador of Hindu-Muslim unity until 1920, Jinnah played an important role in the making of the Lucknow Pact. He reorganised the Muslim League after 1934, and became the major spokesperson for the demand for Pakistan.

www.schools360.in



**చిత్రం 16** – *కాంగ్రెస్‌లోని ఇతర కార్యవర్గం సభ్యులతో మౌలానా ఆజాద్, సేవాగ్రామ్, 1942*

ఆజాద్ మక్కాలో ఒక బెంగాలీ తండ్రికి, అరబ్ తల్లికి జన్మించారు. అనేక భాషలలో ప్రావీణ్యంకలవారు. ఆజాద్ ఇస్లాం పండితుడు, వహదత్-ఇ-దీన్‌ను ప్రతిపాదించారు. అంటే అన్ని మతాల ఏకత్వం అనే భావనను ప్రతిపాదించారు. గాంధేయవాద ఉద్యమాలలో చురుకుగా పాల్గొనేవారు. హిందూ ముస్లిం ఐక్యత గురించి బలంగా ప్రవచించేవారు. జిన్నా రెండు-దేశాలు సిద్ధాంతాన్ని వ్యతిరేకించారు.

**చిత్రం 17** – *చక్రవర్తి రాజగోపాలాచారి గాంధీజీతో మాట్లాడుతూ– గాంధీ జిన్నాతో చర్చలకు ముందు, 1944*

రాజాజీగా పిలువబడే సి. రాజగోపాలాచారి ఒక ప్రముఖ జాతీయవాది. దక్షిణ భారతదేశంలో ఉప్పు సత్యాగ్రహాన్ని నడిపిన నాయకుడు. 1946లో స్వేచ్ఛా భారతదేశంలో ఏర్పడిన మధ్యంతర ప్రభుత్వంలో సభ్యునిగా, మొదటి భారతీయ గవర్నర్ జనరల్‌గా పనిచేసారు.





**చిత్రం 18** – *1945-47 మధ్య జరిగిన స్వాతంత్ర్యం కోసం జరిగిన చర్చలలో సర్దార్ వల్లభాయ్ పటేల్ కీలక పాత్ర పోషించారు.*

పటేల్ గుజరాత్ లోని నడియాద్ లోని ఒక పేద రైతు కుటుంబం నుండి వచ్చారు. 1918 నుండీ స్వాతంత్ర్య పోరాటంలో అగ్ర నాయకుడు. 1931లో కాంగ్రెస్‌కు అధ్యక్షునిగా పని చేసారు.



**చిత్రం 19** – *గాంధీజీతో మహ్మద్ ఆలీ జిన్నా, బొంబాయి, సెప్టెంబరు 1944*

1920 వరకు హిందూ ముస్లిం ఐక్యతకు రాయబారిగా ఉన్న జిన్నా లక్నో ఒప్పందంలో కీలక పాత్ర పోషించారు. 1934 తర్వాత ముస్లిం లీగ్‌ను పునర్వ్యవస్థీకరించారు. ఆ తర్వాత పాకిస్తాన్ కోసం డిమాండు చేసారు.

www.schools360.in



***Fig. 20*** *– Jawaharlal Nehru listens to Mahatma Gandhi before the Bombay session of the Congress, July 1946*

Gandhiji's disciple, a Congress Socialist, and an internationalist, Nehru was a leading architect of the national movement and of free India's economy and polity.

**"General" constituencies**
Election districts with no reservations for any religious or other community

importantly, the provincial elections of 1937 seemed to have convinced the League that Muslims were a minority, and they would always have to play second fiddle in any democratic structure. It feared that Muslims may even go unrepresented. The Congress's rejection of the League's desire to form a joint Congress-League government in the United Provinces in 1937 also annoyed the League.

The Congress's failure to mobilise the Muslim masses in the 1930s allowed the League to widen its social support. It sought to enlarge its support in the early 1940s when most Congress leaders were in jail. At the end of the war in 1945, the British opened negotiations between the Congress, the League and themselves for the independence of India. The talks failed because the League saw itself as the sole spokesperson of India's Muslims. The Congress could not accept this claim since a large number of Muslims still supported it.

Elections to the provinces were again held in 1946. The Congress did well in the **"General" constituencies** but the League's success in the seats reserved for Muslims was spectacular. It persisted with its demand for "Pakistan". In March 1946 the British cabinet sent a three-member mission to Delhi to examine this demand and to suggest a suitable political framework for a free India. This mission suggested that India should remain united and constitute itself as a loose confederation with some autonomy for Muslim-majority areas. But it could not get the Congress and the Muslim League to agree to specific details of the proposal. Partition now became more or less inevitable.



***Fig. 21*** *– Khan Abdul Ghaffar Khan, the Pashtun leader from the North West Frontier Province, with his colleagues at a peace march through Bihar, March 1947*

Also known as Badshah Khan, he was the founder of the Khudai Khidmatgars, a powerful non-violent movement among the Pathans of his province. Badshah Khan was strongly opposed to the Partition of India. He criticised his Congress colleagues for agreeing to the 1947 division.

www.schools360.in



*చిత్రం 20 – జూలై 1946 లో ముంబాయిలో జరిగిన కాంగ్రెస్ సమావేశంలో గాంధీజీ మాటలు వింటున్న జవహర్ లాల్ నెహ్రూ.*

నెహ్రూ గాంధీజీ శిష్యుడు. ఒక కాంగ్రెస్ సోషలిస్ట్. ఒక అంతర్జాతీయవాది. భారత జాతీయ ఉద్యమాన్ని నిర్మించడంలోనూ, స్వాతంత్ర్యానంతరం దేశ ఆర్థిక రాజకీయ రంగాలలోనూ ముఖ్య భూమిక వహించారు.

**జనరల్ నియోజక వర్గాలు**

ఎన్నికలలో ఏ మతానికి, ఏ వర్గానికీ ఎటువంటి రిజర్వేషన్లు లేని నియోజకవర్గాలు.

ముఖ్యంగా, 1937లో జరిగిన రాష్ట్రాల ఎన్నికలు, ముస్లింలు మైనారిటీ వర్గానికి చెందినవారని, అందువల్ల ప్రజాస్వామ్య వ్యవస్థలో ఎల్లప్పుడూ వారి పాత్ర అప్రధానమౌతుందని ముస్లింలీగ్ భావించేలా చేశాయి. ముస్లింలకు ప్రాతినిధ్యం కూడా లభించకపోవచ్చని లీగ్ భయపడింది. 1937లో యునైటెడ్ ప్రావిన్స్ లో కాంగ్రెస్–లీగ్ ఉమ్మడి ప్రభుత్వం ఏర్పాటుచేయాలనే లీగ్ కోరికను కాంగ్రెస్ తిరస్కరించడం కూడా లీగ్‌కు కోపం తెప్పించింది.

1930లలో ముస్లిం ప్రజలను సమీకరించడంలో కాంగ్రెస్ వైఫల్యం, ముస్లింలీగ్ తన సామాజిక మద్దతు విస్తరించుకోవడానికి వీలు కల్పించింది. 1940 ప్రారంభంలో చాలా మంది కాంగ్రెస్ నాయకులు జైలులో ఉన్నప్పుడు తన మద్దతును పెంచుకోవడానికి లీగ్ ప్రయత్నించింది. 1945లో యుద్ధం ముగిసిన తర్వాత భారతదేశ స్వాతంత్ర్యం గురించి కాంగ్రెస్, లీగ్‌లతో బ్రిటీషు వారు చర్చలు ప్రారంభించారు. భారతదేశంలో ముస్లింలందరికీ లీగ్ ఏకైక ప్రతినిధిగా భావించడం వల్ల చర్చలు విఫలమయ్యాయి. అప్పటికీ పెద్ద సంఖ్యలో ముస్లింలు కాంగ్రెస్‌కు మద్దతు ఇవ్వడం వలన కాంగ్రెస్‌లీగ్ వాదనను అంగీకరించలేదు.

1946లో రాష్ట్రాల శాసన సభలకు మళ్ళీ ఎన్నికలు జరిగాయి. **సాధారణ నియోజక వర్గాలలో** కాంగ్రెస్ మంచి ఫలితాలు సాధించింది. కానీ ముస్లింలకు రిజర్వు చేయబడిన సీట్లలో లీగ్ అద్భుతమైన విజయం సాధించింది. ఈ విజయంతో లీగ్ "పాకిస్తాన్" కోసం తన డిమాండును కొనసాగించింది. మార్చి 1946లో వీరి డిమాండును పరిశీలించడానికి, స్వతంత్ర భారతదేశానికి తగిన రాజకీయ చట్రాన్ని సూచించడానికి ఒక మంత్రిత్రయ రాయబారాన్ని బ్రిటీషు క్యాబినెట్ పంపింది. క్యాబినెట్ మిషన్ భారతదేశం ఐక్యంగా ఉండాలని, ముస్లిం మెజారిటీ ప్రాంతాలకు స్వయంపతిపత్తినిచ్చే ఒక సరళమైన సమాఖ్యగా ఏర్పరచాలని సూచించింది. కానీ కొన్ని నిర్దిష్టమైన వివరాలపై కాంగ్రెస్, ముస్లింలీగ్‌లు ఈ ప్రతిపాదనకు అంగీకరించలేదు. ఫలితంగా విభజన దాదాపు అనివార్యమైంది.



*చిత్రం 21 – ఖాన్ అబ్దుల్ గఫార్ ఖాన్, వాయువ్య ప్రాంతానికి చెందిన పఠాన్ నాయకుడు, 1947 లో బీహార్ నందు తన సహచరులతో శాంతి యాత్ర చేపడుతున్న చిత్రం.*

బాద్షాఖాన్‌గా పిలువబడే ఈయన ఖుదాయి ఖిద్మత్ గార్‌లు అనే అహింసాయుతమైన ఉద్యమాన్ని తన రాష్ట్రంలోని పఠాన్‌లతో నడిపారు. దేశ విభజనను ఇతను తీవ్రంగా వ్యతిరేకించారు. 1947లో దేశ విభజనకు అంగీకరించిన తన తోటి కాంగ్రెస్ నాయకులను ఇతడు విమర్శించారు.

www.schools360.in



*Fig. 22* – *Refugees from riot-torn Punjab gather in New Delhi, in search of shelter and food*

After the failure of the Cabinet Mission, the Muslim League decided on mass agitation for winning its Pakistan demand. It announced 16 August 1946 as "Direct Action Day". On this day riots broke out in Calcutta, lasting several days and resulting in the death of thousands of people. By March 1947 violence spread to different parts of northern India.

Many hundred thousand people were killed and numerous women had to face untold brutalities during the Partition. Millions of people were forced to flee their homes. Torn asunder from their homelands, they were reduced to being refugees in alien lands. Partition also meant that India changed, many of its cities changed, and a new country – Pakistan – was born. So, the joy of our country's independence from British rule came mixed with the pain and violence of Partition.

www.schools360.in

## ELSEWHERE

### *Nationalism in Africa: The case of Ghana*

*The late nineteenth and early twentieth centuries witnessed the rise of nationalism in many Afro-Asian countries. In many of these, nationalism arose as a part of the anti-colonial struggles for independence.*

*Colonial rule in Africa was dictatorial. Only the "Chiefs" were allowed to rule on behalf of the foreign powers. Alternately, laws affecting Africans were created in all-white legislatures. Africans had no decision-making powers or representation, not until after the Second World War at least. The forcible takeover of land from local owners or users, increased taxation and poor working conditions led to many African protests.*

*In 1957, Ghana, known until then as the Gold Coast, became the first sub-Saharan African country to gain independence. The freedom movement was led by Kwame Nkrumah's Convention People's Party through strikes, boycotts and mass rallies. In 1951 this party won a huge electoral victory. It opposed the existing system in which the British rulers had allowed the Chiefs to nominate representatives to the legislature. It pressed the British to grant a legislature that contained no nominated or special members and won this demand in 1954. Elections to the new Legislative Council were held in 1956. The Convention People's Party won these, thus paving the way for the proclamation of an independent nation under the name "Ghana".*



*చిత్రం 22* – మతకల్లోలిత పంజాబ్ నుండి న్యూఢిల్లీ చేరిన శరణార్థులు-ఆహారం, ఆశ్రయం కోసం అన్వేషణ

క్యాబినెట్ మిషన్ వైఫల్యం తరువాత, పాకిస్తాన్ డిమాండును నెరవేర్చుకోవడం కోసం ముస్లింలీగ్ సామూహిక ఆందోళన చేయాలని నిర్ణయించింది. 1946, ఆగష్టు 16వ తేదీని ప్రత్యక్ష చర్యా దినోత్సవంగా ప్రకటించింది. ఆ రోజున కలకత్తాలో చెలరేగిన అల్లర్లు అనేక రోజులపాటు కొనసాగి అనేక వేల మంది మరణాలకు కారణమయ్యాయి. 1947 మార్చి నాటికి ఈ హింస ఉత్తర భారతదేశంలో వివిధ ప్రాంతాలకు వ్యాపించింది. విభజన సమయంలో అనేక లక్షల మంది మరణించారు. చాలా మంది స్త్రీలు చెప్పలేని క్రూరత్వాలను ఎదుర్కొనవలసి వచ్చింది. లక్షలాది మంది ప్రజలు తమ స్వస్థలాలను బలవంతంగా విడిచిపెట్టవలసి వచ్చింది. తమ స్వస్థలాలను విడిచి పరాయి ప్రాంతాలలో శరణార్థులుగా మారారు. విభజన వలన భారతదేశం, అందులోని పట్టణాలు మారాయి. పాకిస్థాన్ అనే ఒక కొత్త దేశం ఆవిర్భవించింది. భారతదేశానికి బ్రిటీషువారి నుండి స్వాతంత్ర్యం లభించింది. ఈ ఆనందంతో పాటు దేశవిభజనతో ఆవేదననూ, హింసనూ అనుభవించింది.

www.schools360.in

## వేరేచోట

### ఆఫ్రికాలో జాతీయ వాదం : ఘనా ఉదంతం

*పంతొమ్మిదవ శతాబ్దపు చివరిలో, ఇరవయ్యవ శతాబ్దపు ఆరంభంలో అనేక ఆఫ్రో ఆసియా దేశాలు జాతీయతా వాదం యొక్క పెరుగుదలను చూసాయి. ఈ దేశాలలో చాలా వరకూ, స్వాతంత్ర్యం కోసం వలసవాద వ్యతిరేక సంఘర్షణలలో భాగంగానే జాతీయవాదం ఉద్భవించింది.*

*ఆఫ్రికాలో నియంతృత్వపు వలస పాలన ఉండేది. విదేశీ శక్తుల తరపున తెగల నాయకులు మాత్రమే పరిపాలించడానికి అనుమతించబడ్డారు. దీనికి ప్రత్యామ్నాయంగా ఆఫ్రికన్లను ప్రభావితం చేసే చట్టాలను శ్వేత జాతి శాసన శాఖలు చేసేవి. రెండవ ప్రపంచ యుద్ధానికి ముందు ఆ తర్వాత కూడా ఆఫ్రికన్లకు ప్రాతినిథ్యం కానీ నిర్ణయాలను తీసుకునే అధికారం కానీ లేదు. బలవంతంగా స్థానిక భూయజమానులనుండి భూమిని లాక్కోవడం, పన్నుల పెంపు, దుర్భరమైన పని పరిస్థితులు ఆఫ్రికన్‌లు పోరాటాలు చేయడానికి దారితీసాయి.*

*1957లో గోల్డ్ కోస్ట్‌గా పిలువబడే సబ్ సహారా ఆఫ్రికన్ దేశం, ఘనా మొదటగా స్వాతంత్ర్యం పొందింది. స్వాతంత్ర్య ఉద్యమానికి నేతృత్వం వహించిన క్వామెన్ క్రుమాకు చెందిన పీపుల్స్ కన్వెన్షన్ పార్టీ సమ్మెలు, బహిష్కరణలు, భారీ ర్యాలీల ద్వారా స్వతంత్ర ఉద్యమాన్ని నడిపింది. 1951లో జరిగిన ఎన్నికలలో ఈ పార్టీ ఘన విజయం సాధించింది. తెగల నాయకులు శాసన సభలకు ప్రతినిధులను పంపే బ్రిటీషు పాలకుల విధానాన్ని ఇది వ్యతిరేకించింది. ఇది నామినేటెడ్ సభ్యులు, ప్రత్యేక సభ్యులు లేని శాసన సభను ఏర్పాటుచేయాలని బ్రిటీషు ప్రభుత్వంపై ఒత్తిడి చేసింది. 1954లో ఈ డిమాండును సాధించుకొంది. ఫలితంగా నూతన లెజిస్లేటివ్ కౌన్సిల్‌కు 1956లో ఎన్నికలు జరిగాయి. కన్వెన్షన్ పీపుల్స్ పార్టీ ఎన్నికలలో విజయం సాధించింది. ఇది ఘనా పేరుతో ఒక స్వతంత్ర్య దేశం ఏర్పడడానికి దారితీసింది.*

## Let's recall

1. Why were people dissatisfied with British rule in the 1870s and 1880s?
2. Who did the Indian National Congress wish to speak for?
3. What economic impact did the First World War have on India?
4. What did the Muslim League resolution of 1940 ask for?

## Let's imagine

Imagine that you are involved in the Indian national movement. Based on your reading of this chapter, briefly discuss your preferred methods of struggle and your vision of a free India.

## Let's discuss

5. Who were the Moderates? How did they propose to struggle against British rule?
6. How was the politics of the Radicals within the Congress different from that of the Moderates?
7. Discuss the various forms that the Non-Cooperation Movement took in different parts of India. How did the people understand Gandhiji?
8. Why did Gandhiji choose to break the salt law?
9. Discuss those developments of the 1937-47 period that led to the creation of Pakistan.

## Let's do

10. Find out how the national movement was organised in your city, district, area or state. Who participated in it and who led it? What did the movement in your area achieve?
11. Find out more about the life and work of any two participants or leaders of the national movement and write a short essay about them. You may choose a person not mentioned in this chapter.

www.schools360.in

## గుర్తు చేసుకుందాం

1. 1870-1880 లలో బ్రిటీష్ పాలన పట్ల ప్రజలు ఎందుకు అసంతృప్తి చెందారు?
2. ఎవరి తరపున భారత జాతీయ కాంగ్రెస్ మాట్లాడాలని కోరుకుంది?
3. భారతదేశంపై మొదటి ప్రపంచ యుద్ధం ఎటువంటి ఆర్థిక ప్రభావాన్ని చూపింది?
4. 1940లో ముస్లింలీగ్ తీర్మానం దేనిని కోరింది?

### ఊహించుకుందాం

మీరు భారత జాతీయ ఉద్యమంలో పాల్గొన్నారని ఊహించుకోండి. ఈ పాఠ్యాంశ పఠనం ఆధారంగా మీరు ప్రాధాన్యత నిచ్చే పోరాట పద్ధతులపై, మీ దృష్టికోణంలో స్వేచ్ఛా భారతదేశం ఎలా ఉండాలి అనే అంశాలపై చర్చించండి.

## మనం చర్చిద్దాం

5. మితవాదులు ఎవరు? బ్రిటీష్ పాలనకు వ్యతిరేకంగా వారు ఎలా పోరాడాలని ప్రతిపాదించారు?
6. కాంగ్రెస్ లోని అతివాద రాజకీయాలు మితవాదుల రాజకీయాలకు ఏ విధంగా భిన్నంగా ఉన్నాయి?
7. భారతదేశంలో వివిధ ప్రాంతాలలో జరిగిన సహాయనిరాకరణ ఉద్యమంలోని వివిధ రూపాలను చర్చించండి. గాంధీజీని ప్రజలు ఏవిధంగా అర్థం చేసుకున్నారు?
8. గాంధీజీ ఉప్పు చట్టాన్ని ఎందుకు ఉల్లంఘించారు?
9. 1937-47 కాలంలో జరిగిన పరిణామాలు పాకిస్తాన్ ఏర్పాటుకు ఏవిధంగా దారితీసాయో చర్చించండి.

## మనం చేద్దాం

10. మీ నగరం, జిల్లా, ప్రాంతం లేదా రాష్ట్రంలో జాతీయ ఉద్యమం ఎలా నిర్వహించబడిందో తెలుసుకోండి. దానిలో ఎవరు పాల్గొన్నారు, ఎవరు నాయకత్వం వహించారు? మీ ప్రాంతంలో ఆ ఉద్యమం ఏమి సాధించింది?
11. జాతీయ ఉద్యమంలో పాల్గొన్న లేదా నాయకత్వం వహించిన ఇద్దరి జీవితాలు, వారి కృషి గురించి చిన్న వ్యాసం వ్రాయండి. ఈ అధ్యాయంలో పేర్కొనబడని వ్యక్తిని ఎన్నుకోవచ్చు.

www.schools360.in

# 10 India After Independence

0864CH10

## A New and Divided Nation

When India became independent in August 1947, it faced a series of very great challenges. As a result of Partition, 8 million refugees had come into the country from what was now Pakistan. These people had to be found homes and jobs. Then there was the problem of the princely states, almost 500 of them, each ruled by a maharaja or a nawab, each of whom had to be persuaded to join the new nation. The problems of the refugees and of the princely states had to be addressed immediately. In the longer term, the new nation had to adopt a political system that would best serve the hopes and expectations of its population.

www.schools360.in



***Fig. 1*** – *Mahatma Gandhi's ashes being immersed in Allahabad, February 1948*

Less than six months after independence the nation was in mourning. On 30 January 1948, Mahatma Gandhi was assassinated by a fanatic, Nathuram Godse, because he disagreed with Gandhiji's conviction that Hindus and Muslims should live together in harmony. That evening, a stunned nation heard Jawaharlal Nehru's moving statement over All India Radio: "Friends and comrades, the light has gone out of our lives and there is darkness everywhere … our beloved leader … the Father of the Nation is no more."

# 10 స్వాతంత్ర్యానంతర భారతదేశం

Q8T9V9

## నూతన మరియు విభజించబడిన దేశం

1947 ఆగస్టులో భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చినప్పుడు అనేక పెద్ద సవాళ్లను ఎదుర్కోవలసి వచ్చింది. దేశ విభజన ఫలితంగా ఇప్పుడు పాకిస్తాన్ అని పిలువబడే దేశం నుండి 80 లక్షల మంది శరణార్థులు భారత దేశంలోకి వచ్చారు. వారికి ఇండ్లు, ఉపాధి అవసరమైనాయి. నాడు స్వదేశీ సంస్థానాల సమస్య ఉన్నది. దాదాపు 500 స్వదేశీ సంస్థానాలు ఉండేవి. వాటిని మహారాజులు, నవాబులు పరిపాలించేవారు. వాటన్నిటినీ భారత దేశంలో విలీనం చేయడానికి ఒప్పించవలసి వచ్చింది. శరణార్థుల, స్వదేశీ సంస్థానాల సమస్యలను తక్షణమే పరిష్కరించవలసి వచ్చింది. దీర్ఘకాలంలో ప్రజల ఆశలను, ఆకాంక్షలను అత్యున్నతంగా నెరవేర్చడానికి దేశం ఒక రాజకీయ వ్యవస్థను ఏర్పరచుకోవలసి వచ్చింది.

www.schools360.in



*చిత్రం 1* – 1948 ఫిబ్రవరి 12 న అలహాబాద్‌లోని త్రివేణి సంగమంలో మహాత్మా గాంధీ చితాభస్మ నిమజ్జనం చేస్తున్న దృశ్యం. స్వాతంత్ర్యం వచ్చి ఆరు నెలలైనా నిండకముందే దేశం శోకసంద్రంలో మునిగిపోయింది. హిందూ ముస్లింలు సామరస్యంగా జీవించాలనే మహాత్మా గాంధీ విశ్వాసంతో విభేదించిన మతోన్మాది నాథూరామ్ గాడ్సే చేతిలో 1948 జనవరి 30న గాంధీజీ హత్య చేయబడ్డాడు. ఆ సాయంత్రం ఆల్ ఇండియా రేడియోలో జవహర్‌లాల్ నెహ్రూ “మిత్రులారా మన జీవితాల నుండి వెలుగు దూరమైంది. అంతటా చీకటి అలుముకొంది. మన ప్రియతమ నాయకుడు ... జాతిపిత ఇక లేరు.” అని ప్రకటించడంతో దేశం మొత్తం దిగ్భ్రాంతికి గురైంది.

India's population in 1947 was large, almost 345 million. It was also divided. There were divisions between high castes and low castes, between the majority Hindu community and Indians who practised other faiths. The citizens of this vast land spoke many different languages, wore many different kinds of dress, ate different kinds of food and practised different professions. How could they be made to live together in one nation-state?

To the problem of unity was added the problem of development. At Independence, the vast majority of Indians lived in the villages. Farmers and peasants depended on the monsoon for their survival. So did the non-farm sector of the rural economy, for if the crops failed, barbers, carpenters, weavers and other service groups would not get paid for their services either. In the cities, factory workers lived in crowded slums with little access to education or health care. Clearly, the new nation had to lift its masses out of poverty by increasing the productivity of agriculture and by promoting new, job-creating industries.

Unity and development had to go hand in hand. If the divisions between different sections of India were not healed, they could result in violent and costly conflicts – high castes fighting with low castes, Hindus with Muslims and so on. At the same time, if the fruits of economic development did not reach the broad masses of the population, it could create fresh divisions – for example, between the rich and the poor, between cities and the countryside, between regions of India that were prosperous and regions that lagged behind.

**Activity**

**Imagine that you are a British administrator leaving India in 1947. You are writing a letter home where you discuss what is likely to happen to India without the British. What would be your views about the future of India?**

## A Constitution is Written

Between December 1946 and November 1949, some three hundred Indians had a series of meetings on the country's political future. The meetings of this "Constituent Assembly" were held in New Delhi, but the participants came from all over India, and from different political parties. These discussions resulted in the framing of the Indian Constitution, which came into effect on 26 January 1950.

One feature of the Constitution was its adoption of universal adult **franchise**. All Indians above the age of 21 would be allowed to vote in state and national elections. This was a revolutionary step – for never before had Indians been allowed to choose their own leaders. In other countries, such as the United Kingdom and

**Franchise** – The right to vote

www.schools360.in

1947లో భారతదేశం జనాభాలో ఒక పెద్ద దేశం. ఆనాటి మన జనాభా దాదాపు 34.5 కోట్లు. అది కూడా విభజించబడి ఉంది. ఉన్నత, నిమ్న కులాల మధ్య, హిందువులు, ఇతర మతస్తుల మధ్య విభేదాలు ఉండేవి. ఈ విశాల భారతావనిలో అనేక భాషలు మాట్లాడే, అనేక రకాల దుస్తులను ధరించే, వివిధ రకాల ఆహారాన్ని తీసుకునే, వివిధ వృత్తులను అనుసరించే ప్రజలున్నారు. వారందరినీ ఈ దేశంలో కలిసి నివసించేలా ఎలా చేయగలము?

'సమైక్యత' అనే సమస్యకు 'అభివృద్ధి' అనే సమస్య కూడా తోడయ్యింది. స్వాతంత్ర్యం వచ్చేనాటికి ఎక్కువ మంది భారతీయులు గ్రామాలలో నివసించేవారు. రైతులు, రైతు కూలీలు వ్యవసాయంకోసం ప్రధానంగా ఋతుపవనాలపై ఆధారపడేవారు. గ్రామీణ వ్యవసాయేతర ఆర్థిక వ్యవస్థ కూడా అదే విధంగా ఉంది. పంటలు పండనప్పుడు క్షురకులు, వడ్రంగులు, చేనేత కార్మికులు, ఇతర వృత్తుల వారి సేవలకు కూడా తగిన ప్రతిఫలం లభించేది కాదు. పట్టణ కర్మాగారాల్లో పనిచేసే కార్మికులు తక్కువ విద్య, వైద్య సదుపాయాలు కలిగిన క్రిక్కిరిసిన మురికివాడలలో నివసించేవారు. అప్పుడే స్వాతంత్ర్యం పొందిన మన దేశం వ్యవసాయ ఉత్పాదకతను పెంచుతూ, కొత్త పరిశ్రమలను ప్రోత్సహిస్తూ, అధిక ఉపాధిని కల్పిస్తూ జన బాహుళ్యాన్ని దారిద్ర్యం నుంచి విముక్తి చేయవలసి వచ్చింది.

సమైక్యత, అభివృద్ధి కలిసి పయనించాలి. భారతదేశంలో వివిధ వర్గాల మధ్య గల విభేదాలు తొలగించకపోతే, అవి హింసకు, సంఘర్షణలకు దారితీయవచ్చు. ఉన్నత, నిమ్న కులాల మధ్య, హిందు, ముస్లింల మధ్య ఘర్షణలు ఏర్పడవచ్చు. అదే సమయంలో అభివృద్ధి ఫలాలు ప్రజలందరికీ సమానంగా అందకపోతే అది సరికొత్త విభజనలకు కారణమౌతుంది. ఉదాహరణకు ధనికులు పేదల మధ్య, పట్టణాలు గ్రామాల మధ్య, అభివృద్ధి చెందిన వెనుకబడిన ప్రాంతాల మధ్య విభజనలు ఏర్పడవచ్చు.

## రాజ్యాంగం వ్రాయబడింది!

1946 డిసెంబర్ నుండి 1949 నవంబర్ వరకు దాదాపు 300 మంది రాజ్యాంగ పరిషత్తు సభ్యులు భారత రాజకీయ భవిష్యత్తుకోసం అనేక సార్లు సమావేశమయ్యారు. ఈ "రాజ్యాంగసభ" సమావేశాలు న్యూఢిల్లీలో జరిగాయి. ఈ సమావేశాల్లో పాల్గొన్నవారు దేశం నలుమూలల నుండి, వివిధ రాజకీయ పార్టీల నుండి వచ్చారు. ఈ చర్చల ఫలితంగా భారత రాజ్యాంగం తయారయింది. ఇది 1950 జనవరి 26న అమల్లోకి వచ్చింది.

సార్వత్రిక వయోజన **ఓటుహక్కును** కల్పించడం భారత రాజ్యాంగం యొక్క ఒక లక్షణం. 21 సంవత్సరాలు నిండిన భారతీయులందరూ రాష్ట్ర, జాతీయ ఎన్నికలలో ఓటు వేయడానికి అర్హులు. ఇది ఒక విప్లవాత్మకమైన అడుగు-గతంలో ఎప్పుడూ భారతీయులకు తమ స్వంత నాయకులను ఎన్నుకునే అవకాశం రాలేదు. ఇంగ్లాండ్, అమెరికా లాంటి దేశాలలో కూడా

### కృత్యం

1947లో భారతదేశాన్ని వదిలిపోతున్న బ్రిటిష్ పాలకునిగా నిన్ను ఊహించుకో. బ్రిటీషు వారు లేకుంటే భారతదేశం ఏమవుతుందో చర్చిస్తూ నీవు మీ ఇంటికి ఉత్తరం రాస్తున్నావు. భవిష్యత్తు భారతదేశంపై మీ అంచనాలు ఏమిటి?

**ఫ్రాంచైజ్** – ఓటుహక్కు

www.schools360.in



***Fig. 2** – Jawaharlal Nehru introducing the resolution that outlined the objectives of the Constitution*

the United States, this right had been granted in stages. First only men of property had the vote. Then men who were educated were also added on. Working-class men got the vote only after a long struggle. Finally, after a bitter struggle of their own, American and British women were granted the vote. On the other hand, soon after Independence, India chose to grant this right to all its citizens regardless of gender, class or education.

A second feature of the Constitution was that it guaranteed equality before the law to all citizens, regardless of their caste or religious affiliation. There were some Indians who wished that the political system of the new nation be based on Hindu ideals, and that India itself be run as a Hindu state. They pointed to the example of Pakistan, a country created explicitly to protect and further the interests of a particular religious community – the Muslims. However, the Indian Prime Minister, Jawaharlal Nehru, was of the opinion that India could not and must not become a "Hindu Pakistan".

Besides Muslims, India also had large populations of Sikhs and Christians, as well as many Parsis and Jains. Under the new Constitution, they would have the same rights as Hindus – the same opportunities when it came to seeking jobs in government or the private sector, the same rights before the law.

A third feature of the Constitution was that it offered

www.schools360.in



***చిత్రం 2*** – జవహర్‌లాల్ నెహ్రూ రాజ్యాంగ లక్ష్యాల తీర్మానాన్ని ప్రవేశపెడుతున్న దృశ్యం.

ఈ ఓటు హక్కు దశలవారీగా కల్పించారు. మొదటగా ఆస్తి ఉన్న పురుషులకు మాత్రమే ఓటు హక్కు ఉండేది. తర్వాత చదువుకున్న పురుషులకు కూడా ఓటుహక్కును కల్పించారు. సుదీర్ఘ పోరాటాల తరువాత మాత్రమే పురుష కార్మికులకు ఓటు హక్కు కల్పించారు. చివరగా తీవ్ర పోరాటాల తర్వాతే అమెరికా, ఇంగ్లాండులలోని మహిళలకు ఓటు హక్కు కల్పించారు. మరోవైపు, స్వాతంత్ర్యం వచ్చిన వెంటనే, భారతదేశం లింగం, ఆర్థిక స్థితి లేదా విద్యతో సంబంధం లేకుండా పౌరులందరికీ ఈ హక్కును ప్రసాదించాలని నిర్ణయించింది.

కుల మతాలతో సంబంధం లేకుండా 'పౌరులందరు చట్టం ముందు సమానం' అనే హామీ ఇవ్వడం రాజ్యాంగం యొక్క రెండవ లక్షణం. భారత రాజకీయ వ్యవస్థ హిందూ మతం ఆధారంగా ఉండాలని, దేశం కూడా హిందూ దేశంగా కొనసాగాలని కొంతమంది భారతీయులు కోరుకున్నారు. వారు నిర్దిష్ట మత సమాజం, ముస్లింల ప్రయోజనాల రక్షణకు, అభివృద్ధికి స్పష్టంగా ఏర్పాటుచేయబడిన దేశం పాకిస్తాన్‌ను వారు ఉదాహరణగా చూపారు. అయితే, భారత ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ మాత్రం, భారతదేశం "హిందూ పాకిస్తాన్"గా మారదని, కాకూడదని అభిప్రాయపడ్డారు.

భారతదేశంలో ముస్లింలతో పాటు సిక్కులు, క్రైస్తవులు, పార్సీలు, జైనులు కూడా ఎక్కువ సంఖ్యలో నివసిస్తున్నారు. నూతన రాజ్యాంగం ప్రకారం ప్రభుత్వ, ప్రైవేటు ఉద్యోగాలలో హిందువులతో పాటు అందరికీ సమాన అవకాశాలు ఉంటాయి. చట్టపరమైన హక్కులు అందరికీ సమానం.

భారత దేశంలో నిరుపేద, వెనుకబడిన వర్గాల వారికి ప్రత్యేక హక్కులను కల్పించడం భారత రాజ్యాంగం మూడవ లక్షణం.

www.schools360.in

special privileges for the poorest and most disadvantaged Indians. The practice of untouchability, described as a "slur and a blot" on the "fair name of India", was abolished. Hindu temples, previously open to only the higher castes, were thrown open to all, including the former untouchables. After a long debate, the Constituent Assembly also recommended that a certain percentage of seats in legislatures as well as jobs in government be reserved for members of the lowest castes. It had been argued by some that Untouchable or as they were now known, Harijan, candidates did not have good enough grades to get into the prestigious Indian Administrative Service. But, as one member of the Constituent Assembly, H.J. Khandekar, argued, it was the upper castes who were responsible for the Harijans "being unfit today". Addressing his more privileged colleagues, Khandekar said:

> We were suppressed for thousands of years. You engaged us in your service to serve your own ends and suppressed us to such an extent that neither our minds nor our bodies and nor even our hearts work, nor are we able to march forward.

Along with the former Untouchables, the *adivasis* or Scheduled Tribes were also granted reservation in seats and jobs. Like the Scheduled Castes, these Indians too had been deprived and discriminated against. The tribals had been deprived of modern health care and education, while their lands and forests had been taken away by more powerful outsiders. The new privileges granted them by the Constitution were meant to make amends for this.

The Constituent Assembly spent many days discussing the powers of the central government versus those of the state governments. Some members thought that the Centre's interests should be foremost. Only a strong Centre, it was argued, "would be in a position to think and plan for the well-being of the country as a whole". Other members felt that the provinces should have greater autonomy and freedom. A member from Mysore feared that under the present system "democracy is centred in Delhi and it is not allowed

**Source 1**

## We must give them security and rights

Nehru wrote in a letter to the Chief Ministers of states:

> … we have a Muslim minority who are so large in numbers that they cannot, even if they want, go anywhere else. That is a basic fact about which there can be no argument. Whatever the provocation from Pakistan and whatever the indignities and horrors inflicted on non-Muslims there, we have got to deal with this minority in a civilised manner. We must give them security and the rights of citizens in a democratic State.

**Activity**

**Imagine a conversation between a father and son in a Muslim family. After Partition, the son thinks it would be wiser for them to move to Pakistan while the father believes that they should continue to live in India. Taking information from the chapter so far (and Chapter 11), act out what each would say.**

www.schools360.in

భారతదేశ మహోన్నతికే 'కళంకం'గా భావించబడే అంటరానితనం అనే దురాచారాన్ని నిషేధించారు. ఉన్నత కులాల వారికి మాత్రమే ప్రవేశం గల హిందూ దేవాలయాలలో అందరికీ గతంలో అంటరాని వారుగా పిలువబడిన వారికి కూడా ప్రవేశం కల్పించారు. సుదీర్ఘ చర్చ అనంతరం చట్టసభల్లో, ప్రభుత్వ ఉద్యోగాల్లో కొంత శాతం సీట్లను నిమ్న కులాల వారికి రిజర్వు చేయాలని రాజ్యాంగ సభ సిఫార్సుచేసింది. అంటరానివారు లేదా హరిజనులుగా ప్రస్తుతం పిలువబడుతున్న అభ్యర్థులు ప్రతిష్ఠాత్మకమైన ఇండియన్ అడ్మినిస్ట్రేటివ్ సర్వీస్‌లోకి ప్రవేశించడానికి తగిన అర్హతలు లేవని కొందరు వాదించారు. కానీ రాజ్యాంగ పరిషత్‌లోని సభ్యుడైన H.J. ఖండేకర్ హరిజనులు "నేడు అనర్హులుగా" ఉండటానికి అగ్రవర్ణాలవారే కారణమని వాదించారు. తన సహసభ్యులను ఉద్దేశించి ఖండేకర్ ఇలా అన్నారు:

> వేల సంవత్సరాల పాటు మేము అణచివేయబడ్డాం. మీరు మీ స్వంత ప్రయోజనాల కోసం మమ్మల్ని మీ సేవలో నిమగ్నం చేసారు. మా మనస్సులు లేదా మా శరీరాలు, మా హృదయాలు కూడా పని చేయని లేదా మేము ముందుకు సాగడానికి వీలులేని స్థాయిలో మమ్మల్ని అణచివేశారు.

షెడ్యూల్డ్ కులాల వారితో పాటు ఆదివాసీలు లేదా షెడ్యూల్డ్ తెగల వారికి కూడా చట్ట సభలలో సీట్లు, ఉద్యోగాలలో రిజర్వేషన్ కల్పించబడింది. షెడ్యూల్డ్ కులాల వారి మాదిరిగానే భారతీయ షెడ్యూల్డ్ తెగల వారు కూడా అణచివేతకు, వివక్షతకు గురయ్యారు. గిరిజనులకు ఆధునిక విద్య, వైద్యం అందలేదు. శక్తివంతులైన స్థానికేతరులు వారి భూములను, అడవులను ఆక్రమించుకున్నారు. వీటన్నిటిని సరిదిద్దడానికి రాజ్యాంగం వారికి ప్రత్యేక హక్కులు కల్పించింది.

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల అధికారాల విభజనపై రాజ్యాంగ సభ చాలా రోజులు చర్చించింది. కేంద్రానికే ఎక్కువ అధికారాలు ఉండాలని కొందరు సభ్యులు భావించారు. ఒక బలమైన కేంద్రమే "దేశం మొత్తం యొక్క శ్రేయస్సు గురించి ఆలోచించి ప్రణాళిక వేయగలుగుతుంది" అని కొందరు వాదించారు. ఇతర సభ్యులు రాష్ట్రాలకు ఎక్కువ స్వయం ప్రతిపత్తి, స్వేచ్ఛ ఉండాలని భావించారు. మైసూర్‌కు చెందిన ఒక సభ్యుడు ప్రస్తుత వ్యవస్థలో "ప్రజాస్వామ్యం ఢిల్లీలో కేంద్రీకృతమై ఉంది. అది దేశంలోని మిగిలిన ప్రాంతాలలో అదే కోణంలో, అదే స్ఫూర్తితో పనిచేయడానికి అనుమతించదు" అని భయపడ్డాడు.

1వ ఆధారం

### మనం వారికి భద్రత, హక్కులు కల్పించాలి

రాష్ట్రాల ముఖ్యమంత్రులకు నెహ్రూ రాసిన లేఖ.

... మన దేశంలో పెద్ద సంఖ్యలో ముస్లింలు ఉన్నారు. వారు కోరుకున్నప్పటికీ, ఇంకెక్కడికీ పోలేరు. ఇది అందరూ నిర్ద్వంద్వంగా అంగీకరించాల్సిన వాస్తవం. పాకిస్తాన్‌లో ముస్లిమేతరులను బాధ పెట్టినా, అవమానించినా, భయాందోళనలకు గురిచేసినా, మనం మాత్రం భారతదేశంలో మైనారిటీ ప్రజలతో నాగరికంగా వ్యవహరించాలి. ఒక ప్రజాస్వామ్య దేశంగా మనం వారికి భద్రతను, పౌర హక్కులను తప్పక కల్పించాలి.

### కృత్యం

దేశవిభజన తర్వాత ఒక ముస్లిం కుటుంబంలోని తండ్రి, కుమారుల మధ్య జరిగిన సంభాషణలో కుమారుడు పాకిస్థాన్‌కు వెళ్ళిపోదామని, తండ్రి భారతదేశంలోనే ఉందామని మాట్లాడుకుంటున్నట్లు ఊహించుకోండి. ఈ అధ్యాయం, (పదకొండవ అధ్యాయం) చదివిన తర్వాత వారి సంభాషణలను నాటక రూపంలో ప్రదర్శించండి.

www.schools360.in



***Fig. 3*** *– Dr B.R. Ambedkar*

Dr. B.R. Ambedkar (1891-1956), respectfully referred to as Babasaheb, belonged to a Marathi-speaking *dalit* family. A lawyer and economist, he is best known as a revered leader of the Dalits and the father of the Indian Constitution

to work in the same sense and spirit in the rest of the country". A member from Madras insisted that "the initial responsibility for the well-being of the people of the provinces should rest with the Provincial Governments".

The Constitution sought to balance these competing claims by providing three lists of subjects: a Union List, with subjects such as taxes, defence and foreign affairs, which would be the exclusive responsibility of the Centre; a State List of subjects, such as education and health, which would be taken care of principally by the states; a Concurrent List, under which would come subjects such as forests and agriculture, in which the Centre and the states would have joint responsibility.

Another major debate in the Constituent Assembly concerned language. Many members believed that the English language should leave India with the British rulers. Its place, they argued, should be taken by Hindi. However, those who did not speak Hindi were of a different opinion. Speaking in the Assembly, T.T. Krishnamachari conveyed "a warning on behalf of people of the South", some of whom threatened to separate from India if Hindi was imposed on them. A compromise was finally arrived at: namely, that while Hindi would be the "official language" of India, English would be used in the courts, the services, and communications between one state and another.

Many Indians contributed to the framing of the Constitution. But perhaps the most important role was played by Dr B.R. Ambedkar, who was Chairman of the Drafting Committee, and under whose supervision the document was finalised. In his final speech to the Constituent Assembly, Dr Ambedkar pointed out that political democracy had to be accompanied by economic and social democracy. Giving the right to vote would not automatically lead to the removal of other inequalities such as between rich and poor, or between upper and lower castes. With the new Constitution, he said, India was

> going to enter into a life of contradictions. In politics we will have equality and in social and economic life we will have inequality. In politics

**Activity**

**Discuss in your class, one advantage and one disadvantage today of the decision to keep English as a language of India.**

www.schools360.in



*చిత్రం 3* – బాబాసాహెబ్ అని గౌరవప్రదంగా పిలువబడే డాక్టర్ బి. ఆర్. అంబేద్కర్ (1891–1956) మరాఠీ దళిత కుటుంబానికి చెందినవారు. వీరు న్యాయవాది, ఆర్థిక శాస్త్రవేత్త. వీరు గౌరవప్రదమైన దళిత నాయకునిగా, భారత రాజ్యాంగ పితామహునిగా ప్రసిద్ధి చెందారు.

మద్రాసుకు చెందిన ఒక సభ్యుడు "రాష్ట్ర ప్రజల శ్రేయస్సు బాధ్యత ప్రాథమికంగా స్థానిక ప్రభుత్వాలపై ఉండాలి" అని పట్టుబట్టారు.

ఈ విభిన్న భావాలను సమన్వయం చేస్తూ రాజ్యాంగం మూడు రకాల జాబితాలను రూపొందించింది. వన్నులు, రక్షణ, విదేశీ వ్యవహారాలు మొదలగు అంశాలతో కేంద్ర జాబితా – వీటిపై కేంద్రానికే పూర్తి అధికారం ఉంటుంది. విద్య, వైద్యం మొదలగు అంశాలతో రాష్ట్ర జాబితా – వీటిపై రాష్ట్రానికే అధికారం ఉంటుంది. అడవులు, వ్యవసాయం మొదలగు అంశాలతో ఉమ్మడి జాబితా – వీటిపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఉమ్మడిగా బాధ్యత వహిస్తాయి.

రాజ్యాంగ సభలో మరో ప్రధాన చర్చ భాషపై జరిగింది. బ్రిటీష్ పాలకులతో పాటు ఇంగ్లీషు భాషను కూడా భారతదేశం నుంచి వెళ్ళగొట్టాలని చాలా మంది సభ్యులు అన్నారు. ఆంగ్ల భాష స్థానంలో హిందీ ఉండాలని వారు వాదించారు. అయితే హిందీ మాట్లాడని వారి అభిప్రాయం దీనికి భిన్నంగా ఉంది. టి.టి. కృష్ణమాచారి రాజ్యాంగ సభలో మాట్లాడుతూ "దక్షిణ భారత ప్రజల తరఫున హెచ్చరిక" చేశారు. హిందీని తమపై బలవంతంగా రుద్దితే భారతదేశం నుండి విడిపోతామని కొందరు బెదిరించారు. చివరికి ఒక రాజీకి వచ్చారు. దీని ప్రకారం హిందీ భారత "అధికార భాష"గా ఉంటుంది. కోర్టులలో, సర్వీసులలో, రాష్ట్రాల మధ్య సంప్రదింపులలో ఆంగ్లభాష ఉపయోగించబడుతుంది.

రాజ్యాంగ రూపకల్పనకు చాలా మంది భారతీయులు తమ సేవలను అందించారు. అయితే ముసాయిదా కమిటీ ఛైర్మన్ అయిన డాక్టర్ బి. ఆర్. అంబేద్కర్ రాజ్యాంగ రచనలో ముఖ్య పాత్రను పోషించారు. వీరి పర్యవేక్షణలో ముసాయిదా పత్రానికి తుది రూపం ఇవ్వబడింది. రాజ్యాంగ పరిషత్తులో తన చివరి ప్రసంగంలో, అంబేద్కర్ కింది విధంగా సూచించారు. రాజకీయ ప్రజాస్వామ్యమునకు ఆర్థిక, సామాజిక ప్రజాస్వామ్యము కూడా అవసరం. ఓటు హక్కు కల్పించినంత మాత్రమున పేద ధనిక, ఉన్నత నిమ్న వర్గాల మధ్య భేదాలు సమసిపోవు. కొత్త రాజ్యాంగం వలన భారతదేశం

> మనం వైరుధ్యాలతో కూడిన జీవనంలోకి ప్రవేశించబోతున్నాం. రాజకీయాల్లో సమానత్వం ఉంటోంది, కానీ సామాజిక, ఆర్థిక అంశాల్లో అసమానత్వం ఉంటోంది. రాజకీయాలలో

### కృత్యం

ఇంగ్లీషును జాతీయ భాషగా గుర్తించాలనే నిర్ణయంలో గల లాభాలు, నష్టాలు గురించి మీ తరగతిలో చర్చించండి.

www.schools360.in

we will be recognising the principle of one man one vote and one value. In our social and economic life, we shall, by reason of our social and economic structure, continue to deny the principle of one man one value.

## How were States to be Formed?

Back in the 1920s, the Indian National Congress – the main party of the freedom struggle – had promised that once the country won independence, each major **linguistic** group would have its own province. However, after independence the Congress did not take any steps to honour this promise. For India had been divided on the basis of religion: despite the wishes and efforts of Mahatma Gandhi, freedom had come not to one nation but to two. As a result of the partition of India, more than a million people had been killed in riots between Hindus and Muslims. Could the country afford further divisions on the basis of language?

**Linguistic** – Relating to language

Both Prime Minister Nehru and Deputy Prime Minister Vallabhbhai Patel were against the creation of linguistic states. After the Partition, Nehru said, "disruptionist tendencies had come to the fore"; to check them, the nation had to be strong and united. Or, as Patel put it:

> … the first and last need of India at the present moment is that it should be made a nation … Everything which helps the growth of nationalism has to go forward and everything which throws obstacles in its way has to be rejected … We have applied this test to linguistic provinces also, and by this test, in our opinion [they] cannot be supported.

That the Congress leaders would now go back on their promise created great disappointment. The Kannada speakers, Malayalam speakers, the Marathi speakers, had all looked forward to having their own state. The strongest protests, however, came from the Telugu-speaking districts of what was the Madras Presidency. When Nehru went to campaign there during the general elections of 1952, he was met with black flags and slogans demanding "We want Andhra". In October of that year, a veteran Gandhian named Potti Sriramulu went on a hunger strike demanding the formation of Andhra state to protect the interests of Telugu speakers. As the fast went on, it attracted much support. *Hartals* and *bandhs* were observed in many towns.

***Fig. 4*** *– Potti Sriramulu, the Gandhian leader who died fasting for a separate state for Telugu speakers*



www.schools360.in

ఒక వ్యక్తి – ఒక ఓటు, ఒక ఓటు – ఒకే విలువ అన్న సూత్రాన్ని గుర్తించబోతున్నాం. అయితే సామాజిక, ఆర్థిక జీవితంలో మనకున్న సామాజిక, ఆర్థిక వ్యవస్థ వల్ల ఒక వ్యక్తి-ఒక విలువ అన్న సూత్రాన్ని తిరస్కరిస్తూనే ఉంటాం.

## రాష్ట్రాలను ఎలా ఏర్పరచాలి?

1920లలో భారత స్వాతంత్ర్య పోరాటంలో ప్రముఖ పాత్ర పోషించిన భారత జాతీయ కాంగ్రెస్ స్వాతంత్ర్యానంతరం ప్రధాన **భాషా** సమూహాలకు ప్రత్యేక రాష్ట్రాలను ఏర్పాటు చేస్తానని వాగ్దానం చేసింది. కానీ స్వాతంత్ర్యానంతరం ఈ హామీని నిలబెట్టుకోవడానికి కాంగ్రెస్ ఎలాంటి చర్యలు తీసుకోలేదు. మహాత్మా గాంధీ ఆశయాలకు, ప్రయత్నాలకు భిన్నంగా భారతదేశం మత ప్రాతిపదికన విభజించబడింది. ఒక దేశానికి కాక రెండు దేశాలకూ స్వాతంత్ర్యం వచ్చింది. దేశ విభజన ఫలితంగా, హిందువులు, ముస్లింల మధ్య జరిగిన అల్లర్లలో పది లక్షల కంటే ఎక్కువ మంది ప్రజలు మరణించారు. ఈ పరిస్థితుల్లో దేశం భాషా ప్రాతిపదికన మరిన్ని విభజనలను ఎదుర్కోగలదా?

**లింగ్విస్టిక్** – భాషకు సంబంధించిన

భాషా ప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటును ప్రధాని నెహ్రూ, ఉప ప్రధాని వల్లభ్‌భాయ్ పటేల్‌లు వ్యతిరేకించారు. "దేశ విభజన తర్వాత విచ్ఛిన్నకర ధోరణులు తెరపైకి వచ్చాయి. వీటిని నిరోధించడానికి దేశం బలంగా, సమైక్యంగా ఉండాలి" అని నెహ్రూ అన్నారు. పటేల్ అన్నారు :

> ...ప్రస్తుత పరిస్థితులలో భారతదేశాన్ని ఒక జాతిగా నిర్మించడమే మన అతి ప్రధాన అవసరం. జాతీయతా భావాన్ని పెంపొందించడానికి దోహదం చేసే ప్రతి అంశాన్ని స్వాగతించాలి, దీనికి విఘాతం కలిగించే ప్రతి అడ్డంకిని వ్యతిరేకించాలి. భాషా ప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటును కూడా ఇదే గీటురాయిపై పరీక్షించాము. మా అభిప్రాయం ప్రకారం మేము మద్దతు ఇవ్వలేము."

కాంగ్రెస్ నేతలు ముందు ఇచ్చిన వాగ్దానంపై వెనక్కి తగ్గడం ప్రజలలో తీవ్ర నిరాశను కలిగించింది. కన్నడ, మలయాళం, మరాఠీ మాట్లాడేవారంతా తమకు సొంత రాష్ట్రాలు ఏర్పడతాయని ఎదురుచూశారు. అయితే మద్రాసు ప్రెసిడెన్సీలోని తెలుగు ప్రజలున్న జిల్లాల నుండి బలమైన నిరసనలు ప్రారంభమైనాయి. 1952 సార్వత్రిక ఎన్నికల సమయంలో నెహ్రూ అక్కడికి ప్రచారానికి వెళ్లినప్పుడు "మాకు ఆంధ్ర రాష్ట్రం కావాలి" అంటూ నల్లజెండాలు ప్రదర్శిస్తూ నినాదాలు చేశారు. అదే సంవత్సరం అక్టోబర్‌లో పొట్టి శ్రీరాములు అనే ప్రముఖ గాంధేయవాది తెలుగు ప్రజల ప్రయోజనాలను కాపాడేందుకు ఆంధ్ర రాష్ట్రాన్ని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ నిరాహార దీక్ష ప్రారంభించారు. ఆ నిరాహార దీక్షకు తెలుగు ప్రజలు పెద్ద ఎత్తున మద్దతు ప్రకటించారు. పలు పట్టణాల్లో హర్తాళ్లు, బంద్‌లు జరిగాయి.

***చిత్రం 4*** – పొట్టి శ్రీరాములు – గాంధేయ వాద నాయకుడు, తెలుగు మాట్లాడే వారికి ప్రత్యేక రాష్ట్రం కోసం ఆమరణనిరాహార దీక్ష చేసి మరణించాడు.



www.schools360.in

On 15 December 1952, fifty-eight days into his fast, Potti Sriramulu died. As a newspaper put it, “the news of the passing away of Sriramulu engulfed entire Andhra in chaos”. The protests were so widespread and intense that the central government was forced to give in to the demand. Thus, on 1 October 1953, the new state of Andhra came into being, which subsequently became Andhra Pradesh.

After the creation of Andhra, other linguistic communities also demanded their own separate states. A States Reorganisation Commission was set up, which submitted its report in 1956, recommending the redrawing of district and provincial boundaries to form compact provinces of Assamese, Bengali, Oriya, Tamil, Malayalam, Kannada and Telugu speakers respectively. The large Hindi-speaking region of north India was also to be broken up into several states. A little later, in 1960, the bilingual state of Bombay was divided into separate states for Marathi and Gujarati speakers. In 1966, the state of Punjab was also divided into Punjab and Haryana, the former for the Punjabi speakers (who were also mostly Sikhs), the latter for the rest(who spoke not Punjabi but versions of Haryanvi or Hindi).

www.schools360.in

**The making of Linguistic States**




***Fig. 5 (a)***
*Indian Provinces and Princely States before 14 August 1947*

| | |
|---|---|
| (pink) | Princely States |
| (yellow) | British India |

యాభై ఎనిమిది రోజులు నిరాహార దీక్ష చేసిన పొట్టి శ్రీరాములు 1952 డిసెంబర్ 15న మరణించారు. ఒక వార్త పత్రిక వ్రాసినట్లుగా " శ్రీరాములు మరణ వార్త ఆంధ్ర ప్రాంతాన్ని గందరగోళంలోకి నెట్టివేసింది". ఆంధ్ర రాష్ట్రమంతటా వ్యాపించిన తీవ్రమైన నిరసనల కారణంగా కేంద్ర ప్రభుత్వం వారి డిమాండ్‌ను అంగీకరించవలసి వచ్చింది. ఆ విధంగా అక్టోబర్ 1, 1953న ఆంధ్ర రాష్ట్రం ఏర్పడింది ఆ తరువాత అది ఆంధ్రప్రదేశ్ అయింది.

ఆంధ్ర రాష్ట్రం ఏర్పడిన తర్వాత ఇతర భాషలు మాట్లాడేవారు కూడా తమకూ ప్రత్యేక రాష్ట్రం కావాలని ఒత్తిడి చేశారు. అందువల్ల కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాల పునర్వ్యవస్థీకరణ కమీషన్‌ను ఏర్పాటు చేసింది. ఈ కమీషన్ 1956లో తన నివేదికను సమర్పించింది. అందులో అస్సామీ, బెంగాలీ, ఒరియా, తమిళం, మలయాళం, కన్నడ, తెలుగు మాట్లాడే వారికి ప్రత్యేక రాష్ట్రాలను ఏర్పాటు చేయాలని, అందుకు జిల్లాల, రాష్ట్రాల సరిహద్దులను పునర్వ్యవస్థీకరించాలని సిఫారసు చేసింది. ఉత్తర భారతదేశంలోని హిందీ మాట్లాడే విశాల ప్రాంతం కూడా అనేక రాష్ట్రాలుగా విభజించవలసి ఉంది. మరికొంత కాలం తర్వాత 1960లో ద్విభాషా రాష్ట్రమైన బొంబాయి నుంచి మరాఠీ మాట్లాడేవారి కోసం మహారాష్ట్రను, గుజరాతీ మాట్లాడేవారి కోసం గుజరాత్‌ను ఏర్పాటు చేసారు. 1966లో పంజాబ్ రాష్ట్రాన్ని పంజాబ్, హర్యానా రాష్ట్రాలుగా విభజించారు. పంజాబీ మాట్లాడేవారికి పంజాబ్ రాష్ట్రాన్ని (వీరిలో ఎక్కువగా సిక్కులు ఉన్నారు), మిగిలిన వారికి (పంజాబీ కాకుండా హిందీ మాట్లాడే వారికి) హర్యానా రాష్ట్రాన్ని ఏర్పాటు చేశారు.

www.schools360.in

**భాషాప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటు**




*పటం 5 (ఎ)*

1947 ఆగస్ట్ 14కి ముందు ప్రత్యక్షంగా బ్రిటీష్ పాలనలో ఉన్న ప్రాంతాలు, స్వదేశీ సంస్థానాలు

| | |
|---|---|
| (గులాబీ) | స్వదేశీ సంస్థానాలు |
| (పసుపు) | బ్రిటీష్ ఇండియా |




| | |
|---|---|
| (pink) | Erstwhile Princely States* |
| (yellow) | Other States |

*A state ceased to be a "princely state" as and when its prince agreed to merger with India or Pakistan or was defeated. But many of these states were retained as administrative units until 31 October 1956. Hence the category, "erstwhile princely states" for the period 1947-48 to 31 October 1956.

***Fig. 5 (b)*** *– Indian States before 1 November 1956*

## Activity

**Look at Figs. 5 (a), 5 (b) and 5 (c). Notice how the Princely States disappear in 5 (b). Identify the new states that were formed in 1956 and later and the languages of these states.**




***Fig. 5 (c)*** *– Indian States in 1975*

www.schools360.in




| | |
|---|---|
| పూర్వపు స్వదేశీ సంస్థానాలు * | |
| ఇతర రాష్ట్రాలు | |

* ఏదైనా ఒక స్వదేశీ సంస్థానం భారతదేశంలో లేక పాకిస్తాన్ లతో విలీనం కావడానికి అంగీకరిస్తే అది "స్వదేశీ సంస్థానం" గా పిలువబడదు. 1956 అక్టోబర్ 31 వరకు వీటిలో చాలా ప్రాంతాలను ప్రత్యేక పరిపాలనా విభాగాలుగా ఉంచారు. 1947–48 నుండి 1956 అక్టోబర్ 31 వరకు "గత స్వదేశీ సంస్థానాలు" గా పిలిచేవారు.

***పటం. 5 (బి)*** 1956 నవంబర్ 1 కి ముందు భారత దేశంలోని రాష్ట్రాలు

### కృత్యం

5 (ఎ), 5 (బి) మరియు 5 (సి) పటాలను పరిశీలించండి. 5 (బి) లో స్వదేశీ సంస్థానాలు ఎలా అదృశ్యమయ్యాయో గమనించండి. 1956లోనూ, ఆ తరువాత ఏర్పడిన కొత్త రాష్ట్రాలను, వాటి భాషలను గుర్తించండి.




***పటం 5 (సి)*** – 1975లో భారతీయ రాష్ట్రాలు

www.schools360.in



***Fig. 6** – The bridge on the Mahanadi river constructed to control the flow of water*

Bridges and dams became the symbol of development in independent India.

**State** – Concerned with the government. (Note that used in this sense, the word does not refer to the different states which are found in a country.)

## Planning for Development

Lifting India and Indians out of poverty, and building a modern technical and industrial base were among the major objectives of the new nation. In 1950, the government set up a Planning Commission to help design and execute suitable policies for economic development. There was a broad agreement on what was called a "mixed economy" model. Here, both the **State** and the private sector would play important and complementary roles in increasing production and generating jobs. What, specifically, these roles were to be – which industries should be initiated by the state and which by the market, how to achieve a balance between the different regions and states – was to be defined by the Planning Commission.



***Fig. 7** – Work going on at the Gandhi Sagar* bandh

This was the first of the four dams built on the Chambal river in Madhya Pradesh. It was completed in 1960.

In 1956, the Second Five Year Plan was formulated. This focused strongly on the development of heavy industries such as steel, and on the building of large dams. These sectors would be under the control of the State. This focus on heavy industry, and the effort at state regulation of the economy was to guide economic policy for the next few decades. This approach had many strong supporters, but also some vocal critics.

www.schools360.in

**చిత్రం 6** – మహానది నీటి ప్రవాహాన్ని నియంత్రించడానికి నిర్మించిన ఆనకట్ట. స్వతంత్ర భారతదేశంలో వంతెనలు ఆనకట్టలు అభివృద్ధికి సంకేతాలయ్యాయి.



**రాజ్యం** – ప్రభుత్వానికి సంబంధించిన. (సూచన ఇది దేశంలోని వివిధ రాష్ట్రాలకు సంబంధించినది కాదు)

## అభివృద్ధి కోసం ప్రణాళిక

భారతదేశాన్ని, భారతీయులను పేదరికం నుండి దూరంచేసి, ఆధునిక సాంకేతిక, పారిశ్రామిక పునాది నిర్మించడం ఆనాటి ప్రధాన లక్ష్యం. ఆర్థికాభివృద్ధికి తగిన విధానాలను రూపొందించి అమలు చేయడంలో సహకరించడానికి ప్రభుత్వం 1950లో ప్రణాళికా సంఘాన్ని ఏర్పాటు చేసింది. విస్తృత ప్రాతిపదికపై "మిశ్రమ ఆర్థిక వ్యవస్థ" నమూనా ఆమోదించబడింది. వీటి ప్రధాన అంశాలు ఉత్పత్తిని పెంచడం, ఉపాధిని కల్పించడంలో **ప్రభుత్వ**, ప్రైవేటు రంగాలు రెండు ముఖ్యమైన, పరస్పర పరిపూరకరమైన పాత్రలను పోషిస్తాయి. వీనిలో ఏ రంగం పాత్ర ఎంతవరకు అనేది ప్రణాళికా సంఘం నిర్ధారిస్తుంది. అంటే ప్రభుత్వ రంగంలో ఏ పరిశ్రమ ఉండాలి, ప్రయివేటు రంగంలో ఏవి ఉండాలి, వివిధ ప్రాంతాలు, రాష్ట్రాల మధ్య సమతుల్యతను ఎలా సాధించాలనే విషయాలను ప్రణాళికా సంఘం నిర్ధారిస్తుంది.

**చిత్రం 7** – నిర్మాణ దశలో ఉన్న గాంధీ సాగర్ ఆనకట్ట.
ఇది మధ్యప్రదేశ్‌లోని చంబల్ నదిపై నిర్మించిన నాలుగు డ్యామ్‌లలో మొదటిది. ఇది 1960లో పూర్తయింది.



1956లో రెండవ పంచవర్ష ప్రణాళికను ప్రారంభించారు. ఇందులో ఇనుము–ఉక్కు వంటి భారీ పరిశ్రమల అభివృద్ధిపై, పెద్ద ఆనకట్టల నిర్మాణంపై ప్రముఖంగా దృష్టి సారించారు. ఈ రంగాలు ప్రభుత్వ నియంత్రణలో ఉంటాయి. భారీ పరిశ్రమలపై దృష్టి, ఆర్థిక వ్యవస్థపై ప్రభుత్వ నియంత్రణ తర్వాత దశాబ్దాలలో ఆర్థిక విధానానికి మార్గదర్శకమైంది. ఈ విధానాన్ని అనేక మంది సమర్థించినప్పటికీ, వీటిపై అనేక విమర్శలు కూడా ఉన్నాయి.

www.schools360.in

**Source 2**

## Nehru on the Five Year Plans

Prime Minister Jawaharlal Nehru was a great supporter of the planning process. He explained the ideals and purposes of planning in a series of letters he wrote to the chief ministers of the different states. In a letter of 22 December 1952, he said that:

> ... behind the First Five Year Plan lies the conception of India's unity and of a mighty co-operative effort of all the peoples of India ... We have to remember always that it is not merely the governmental machinery that counts in all this, but even more so the enthusiasm and co-operation of the people. Our people must have the sensation of partnership in a mighty enterprise, of being fellow-travellers towards the next goal that they and we have set before us. The Plan may be, and has to be, based on the calculations of economists, statisticians and the like, but figures and statistics, very important as they are, do not give life to the scheme. That breath of life comes in other ways, and it is for us now to make this Plan, which is enshrined in cold print, something living, vital and dynamic, which captures the imagination of the people.

*Fig. 8– Jawaharlal Nehru at the Bhilai Steel Plant*

The Bhilai steel plant was set up with the help of the former Soviet Union in 1959. Located in the backward rural area of Chhattisgarh, it came to be seen as an important sign of the development of modern India after Independence.

Some felt that it had put inadequate emphasis on agriculture. Others argued that it had neglected primary education. Still others believed that it had not taken account of the environmental implications of economic policies. As Mahatma Gandhi's follower Mira Behn wrote in 1949, by "science and machinery he [mankind] may get huge returns for a time, but ultimately will come desolation. We have got to study Nature's balance, and develop our lives within her laws, if we are to survive as a physically healthy and morally decent species."



**Activity**

**Discuss in your class whether Mira Behn was right in her view that science and machinery would create problems for human beings. You may like to think about examples of the effects of industrial pollution and de-forestation on the world today.**

www.schools360.in

2వ ఆధారం

## పంచవర్ష ప్రణాళికలపై నెహ్రూ

ప్రణాళిక ప్రక్రియకు ప్రధానమంత్రి జవహర్ లాల్ నెహ్రూ గొప్ప సమర్థకుడు. వివిధ రాష్ట్రాల ముఖ్యమంత్రులకు నెహ్రూ రాసిన అనేక లేఖలలో ప్రణాళికల ఆశయాలు, ప్రయోజనాలను వివరించారు. నెహ్రూ 1952 డిసెంబర్ 22 వ తేదిన రాసిన ఉత్తరంలో క్రింది విధంగా తెలియచేశారు:

> ...మొదటి పంచవర్ష ప్రణాళిక వెనుక భారతదేశ సమైక్య భావన, ప్రజలందరి బృహత్తర సహకార ప్రయత్నం ఉన్నాయి...వీటిని అమలు చేయడానికి కేవలం ప్రభుత్వ యంత్రాంగం మాత్రం సరిపోదని, ప్రజల ఉత్సాహం, సహకారం కూడా ఎంతో అవసరం అని మనం ఎల్లప్పుడూ గుర్తుంచుకోవాలి. మనం నిర్దేసించుకున్న తదుపరి లక్ష్యాలను సాధించడానికి ప్రజలు ఒక బృహత్తర కార్యంలో భాగస్వాములమనే భావనతో ప్రభుత్వంతో కలిసి ప్రయాణించాలి. అర్థ శాస్త్రవేత్తలు, గణాంక శాస్త్రవేత్తలు తదితరుల అంచనాల ఆధారంగా ప్రణాళికలు తయారు కావచ్చు, తయారు కావాలి కూడా. అంకెలు, గణాంకాలు చాలా ముఖ్యమే అయినప్పటికీ అవి ఈ పథకానికి జీవాన్ని ఇవ్వవు. అవి ఇతర మార్గాల ద్వారా ప్రాణం పోసుకుంటాయి. కాగితాలలో నిర్జీవంగా పడి ఉండే ఈ ప్రణాళికలు ప్రజల అంచానాలకు చేరువైనప్పుడే అవి సజీవమైన, కీలకమైన, చురుకైనవిగా పిలువబడుతాయి.

*చిత్రం 8* – భిలాయ్ ఇనుము-ఉక్కు కర్మాగారంలో జవహర్‌లాల్ నెహ్రూ.
భిలాయ్ ఇనుము-ఉక్కు కర్మాగారాన్ని రష్యా సహాకారంతో 1959లో స్థాపించారు. ఛత్తీస్‌గఢ్‌లోని గ్రామీణ ప్రాంతంలో గల ఈ కర్మాగారం స్వతంత్రం తర్వాత ఆధునిక భారతదేశ అభివృద్ధికి ఒక సంకేతంగా భావిస్తారు.



ఇది వ్యవసాయానికి తగిన ప్రాధాన్యత ఇవ్వలేదని కొందరు భావించారు. ఇది ప్రాథమిక విద్యను నిర్లక్ష్యం చేసిందని మరికొందరు వాదించారు. ఆర్థిక విధానాలు పర్యావరణంపై చూపే ప్రభావాలను ఇది పరిగణనలోకి తీసుకోలేదని మరికొందరు భావించారు. మహాత్మా గాంధీ అనుచరురాలైన మీరా బెహెన్ 1949లో క్రింది విధంగా రాసారు: "విజ్ఞానశాస్త్రం, యంత్రాల వల్ల కొంతకాలం మానవుడు భారీ రాబడిని పొందగలడు, కానీ అంతిమంగా అవి నిర్జనీకరణకు దారితీస్తాయి. మనం శారీరకంగా ఆరోగ్యంగా ఉండాలన్నా, నైతికత గల మానవ జాతిగా మనుగడ సాగించాలన్నా ప్రకృతి సమతౌల్యాన్ని అధ్యయనం చేయాలి, ప్రకృతి నియమాలకు అనుగుణంగా మన జీవితాలను మలుచుకోవాలి."

### కృత్యం

విజ్ఞాన శాస్త్రం, యంత్రాలు మానవులకు సమస్యలను సృష్టిస్తాయన్న మీరా బెహెన్ అభిప్రాయం సరైనదేనా? నేడు ప్రపంచంపై పారిశ్రామిక కాలుష్యం, అటవీ నిర్మూలనలు ఎలాంటి ప్రభావాలను చూపుతున్నాయో ఉదాహరణలతో మీ తరగతి గదిలో చర్చించండి.

www.schools360.in

## The search for an independent foreign policy



***Fig. 9** – Jawaharlal Nehru and Krishna Menon arriving at the United Nations*

Krishna Menon led the Indian delegation to the UN between 1952 and 1962 and argued for a policy of non-alignment.

India gained freedom soon after the devastations of the Second World War. At that time a new international body – the United Nations – formed in 1945 was in its infancy. The 1950s and 1960s saw the emergence of the Cold War, that is, power rivalries and ideological conflicts between the USA and the USSR, with both countries creating military alliances. This was also the period when colonial empires were collapsing and many countries were attaining independence. Prime Minister Jawaharlal Nehru, who was also the foreign minister of newly independent India, developed free India's foreign policy in this context. Non-alignment formed the bedrock of this foreign policy.

Led by statesmen from Egypt, Yugoslavia, Indonesia, Ghana and India, the non-aligned movement urged countries not to join either of the two major alliances. But this policy of staying away from alliances was not a matter of remaining "isolated" or "neutral". The former means remaining aloof from world affairs whereas non-aligned countries such as India played an active role in mediating between the American and Soviet alliances. They tried to prevent war — often taking a humanitarian and moral stand against war. However, for one reason or another, many non-aligned countries including India got involved in wars.

By the 1970s, a large number of countries had joined the non-aligned movement.



***Fig. 10** – Leaders of Asian and African countries meet at Bandung, Indonesia 1955*

Over 29 newly independent states participated in this famous conference to discuss how Afro-Asian nations could continue to oppose colonialism and Western domination.

www.schools360.in

## స్వతంత్ర విదేశాంగ విధానం కోసం అన్వేషణ



*చిత్రం 9* – ఐక్యరాజ్యసమితికి చేరుకున్న జవహర్‌లాల్ నెహ్రూ, కృష్ణ మీనన్.

కృష్ణ మీనన్ 1952–62 మధ్యకాలంలో ఐక్యరాజ్య సమితి భారత ప్రతినిధి బృందానికి నాయకత్వం వహించారు, అలీన విధానాన్ని సమర్థించారు.

రెండవ ప్రపంచ యుద్ధం యొక్క వినాశనం తరువాత భారతదేశం స్వాతంత్ర్యం పొందింది. అదే సమయంలో, 1945లో ఏర్పడిన కొత్త అంతర్జాతీయ సంస్థ – ఐక్యరాజ్యసమితి – శైశవదశలో ఉంది. అమెరికా, రష్యాల మధ్యగల అధికార, సైద్ధాంతిక వైరుధ్యాల వల్ల రెండు దేశాలూ సైనిక కూటములను ఏర్పాటు చేసుకున్నాయి. దీంతో 1950–60ల మధ్య ప్రచ్ఛన్న యుద్ధం ఆరంభమైనది. అదే సమయంలో, వలస సామ్రాజ్యాలు అంతమవుతూ అనేక దేశాలు స్వాతంత్ర్యం పొందుతూ ఉన్నాయి. నూతన స్వతంత్ర భారత దేశానికి ప్రధానమంత్రి, విదేశాంగ మంత్రి కూడా అయిన జవహర్ లాల్ నెహ్రూ భారతదేశానికి విదేశాంగ విధానాన్ని రూపొందించారు. భారత విదేశాంగ విధానానికి అలీన విధానమే పునాదిగా ఉంది.

ఈజిప్ట్, యుగోస్లేవియా, ఇండోనేషియా, ఘనా, భారతదేశ రాజనీతిజ్ఞుల నేతృత్వంలో రూపుదిద్దుకున్న అలీన విధానం రెండు ప్రధాన కూటములలోనూ చేరవద్దని ప్రపంచ దేశాలను కోరింది. ఈ కూటములకు దూరంగా ఉండడం అంటే "ఒంటరిగా" లేదా "తటస్థంగా" ఉండడం కాదని ఈ విధానం భావించింది. ప్రపంచ వ్యవహారాలకు దూరంగా ఉండడమే అలీనవిధానం అని అనుకున్నారు, కానీ అటు అమెరికా ఇటు రష్యాల మధ్య మధ్యవర్తిత్వం వహించడంలో భారతదేశం వంటి అలీన దేశాలు క్రియాశీల పాత్ర పోషించాయి. అలీన దేశాలు యుద్ధాలను నివారించడానికి ప్రయత్నించాయి. వారు మానవత, నైతిక దృక్పథంతో యుద్ధాలను నివారించడానికి ప్రయత్నించారు. అయితే వేర్వేరు కారణాలతో భారతదేశంతో సహా అనేక అలీన దేశాలు యుద్ధాల్లో పాల్గొనాల్సి వచ్చింది.

1970ల నాటికి అనేక దేశాలు అలీన ఉద్యమంలో చేరాయి.



*చిత్రం 10* – ఇండోనేషియాలోని బాండుంగ్‌లో 1955లో సమావేశమైన ఆసియా, ఆఫ్రికన్ దేశాల నాయకులు.

ఈ ప్రసిద్ధ సమావేశంలో కొత్తగా స్వాతంత్ర్యం పొందిన 29 కి పైగా ఆసియా, ఆఫ్రికన్ దేశాలు పాల్గొన్నాయి. వారు 'వలస పాలన – పాశ్చాత్య ఆధిపత్యాన్ని నిలువరించడం' అనే అంశంపై చర్చించారు.

www.schools360.in

## The Nation, Sixty Years On

On 15 August 2007, India celebrated sixty years of its existence as a free nation. How well has the country done in this time? And to what extent has it fulfilled the ideals set out in its Constitution?

That India is still united, and that it is still democratic, are achievements that we might justly be proud of. Many foreign observers had felt that India could not survive as a single country, that it would break up into many parts, with each region or linguistic group seeking to form a nation of its own. Others believed that it would come under military rule. However, as many as thirteen general elections have been held since Independence, as well as hundreds of state and local elections. There is a free press, as well as an independent judiciary. Finally, the fact that people speak different languages or practise different faiths has not come in the way of national unity.

On the other hand, deep divisions persist. Despite constitutional guarantees, the Untouchables or, as they are now referred to, the Dalits, face violence and discrimination. In many parts of rural India they are not allowed access to water sources, temples, parks and other public places. And despite the secular ideals enshrined in the Constitution, there have been clashes between different religious groups in many states. Above all, as many observers have noted, the gulf between the rich and the poor has grown over the years. Some parts of India and some groups of Indians have benefited a great deal from economic development. They live in large houses and dine in expensive restaurants, send their children to expensive private schools and take expensive foreign holidays. At the same time many others continue to live below the poverty line. Housed in urban slums, or living in remote villages on lands that yield little, they cannot afford to send their children to school.



***Fig. 11*** *– Dharavi in Bombay is one of the world's largest slums*

Notice the high-rise buildings in the background.

The Constitution recognises equality before the law, but in real life some Indians are more equal than others. Judged by the standards it set itself at Independence, the Republic of India has not been a great success. But it has not been a failure either.

www.schools360.in

## ఒక దేశం – అరవై ఏళ్లు

భారతదేశానికి స్వతంత్ర్యం వచ్చి 2007 ఆగస్టు 15 నాటికి అరవై వసంతాలు పూర్తయింది. ఈ కాలంలో భారతదేశం ఏమేరకు అభివృద్ధి చెందింది? రాజ్యాంగంలో నిర్దేశించిన ఆదర్శాలను దేశం ఎంతవరకు నెరవేర్చింది?

భారతదేశం ఇప్పటికీ సమైక్యంగానే ఉంది, ప్రజాస్వామ్య దేశంగానూ కొనసాగుతూ ఉంది. ఇవి రెండూ మనం గర్వించదగిన విజయాలు. భారతదేశం ఒకే దేశంగా కొనసాగలేదని, ప్రాంతం, భాష ఆధారంగా అనేక ముక్కలుగా విడిపోతుందని చాలా మంది విదేశీ పరిశీలకులు భావించారు. మరికొందరు అది సైనిక పాలనలోకి వెళ్లిపోతుందని ఊహించారు. స్వాతంత్ర్యం వచ్చిన నాటి నుండి పదమూడు సాధారణ ఎన్నికలు జరిగాయి. అలాగే వందలాదిగా రాష్ట్ర ఎన్నికలు, స్థానిక ఎన్నికలు జరిగాయి. భారతదేశంలో పత్రికా స్వేచ్ఛతో పాటు స్వతంత్ర న్యాయవ్యవస్థ కూడా ఉంది. చివరిగా ప్రజలు అనేక భాషలు మాట్లాడుతున్నప్పటికీ, విభిన్న మతాలను ఆచరిస్తున్నప్పటికీ అవేవీ జాతీయ సమైక్యతకు అడ్డురాలేదు.

www.schools360.in

మరోవైపు అనాదిగా భారతదేశంలో అనేక రకాల విభేధాలున్నాయి. రాజ్యాంగపరమైన హామీలు ఉన్నప్పటికీ అంటరానివారు, దళితులు అనేక రూపాల్లో హింసను, వివక్షను ఎదుర్కొంటున్నారు. భారతదేశంలోని అనేక గ్రామాలలో వారికి బావులు, చెరువులు, దేవాలయాలు, ఉద్యానవనాలు మరియు ఇతర బహిరంగ ప్రదేశాలకు కూడా ప్రవేశం లేదు. రాజ్యాంగంలో లౌకికవాద భావాలు పొందుపరచిఉన్నప్పటికీ అనేక రాష్ట్రాల్లో వివిధ మతాల మధ్య ఘర్షణలు జరుగుతున్నాయి. అన్నింటికీ మించి చాలా మంది పరిశీలకులు గుర్తించినట్లు ధనికులు, పేదల మధ్య అగాధం ఇంకా పెరిగింది. ఆర్థికాభివృద్ధి వల్ల భారతదేశంలోని కొన్ని ప్రాంతాలు, కొన్ని వర్గాలు మాత్రమే ఎక్కువ ప్రయోజనం పొందాయి. వారు పెద్ద పెద్ద ఇళ్లలో ఉంటూ, ఖరీదైన రెస్టారెంట్లలో భోజనం చేస్తూ, తమ పిల్లలను ఖరీదైన ప్రైవేటు స్కూళ్లకు పంపుతూ, ఖరీదైన విదేశీ యాత్రలకు వెళుతున్నారు. అదే సమయంలో చాలా మంది దారిద్ర్యరేఖకు దిగువన కూడ జీవిస్తున్నారు. మరికొందరు పట్టణ మురికివాడల్లో, బంజరు భూముల్లో, మారుమూల గ్రామాల్లో నివసిస్తూ తమ పిల్లలను పాఠశాలలకు కూడా పంపలేని స్థితిలో ఉన్నారు.



**చిత్రం 11** – ప్రపంచంలోని అతిపెద్ద మురికివాడలలో ఒకటైన బొంబాయిలోని ధారావి ప్రాంతం.
వీటి వెనుక ఎత్తైన భవనాలను కూడా గమనించ గలరు.

రాజ్యాంగం ప్రకారం 'చట్టం ముందు పౌరులందరూ సమానం', కానీ నిజ జీవితంలో మాత్రం కొంతమంది గొప్పవారుగా చెలామణి అవుతున్నారు. స్వాతంత్ర్యం సమయంలో మనం నిర్దేశించుకున్న ప్రమాణాల ప్రకారం గణతంత్ర భారతదేశం అనుకున్న స్థాయిలో విజయం సాధించలేదు. అలాగని విఫలం కూడా కాలేదు.

## ELSEWHERE

### *What happened in Sri Lanka*

*In 1956, the year the states of India were reorganised on the basis of language, the Parliament of Sri Lanka (then Ceylon) introduced an Act recognising Sinhala as the sole official language of the country. This made Sinhala the medium of instruction in all state schools and colleges, in public examinations, and in the courts. The new Act was opposed by the Tamil-speaking minority who lived in the north of the island. "When you deny me my language," said one Tamil MP, "you deny me everything." "You are hoping for a divided Ceylon," warned another, adding: "Do not fear, I assure you [that you] will have a divided Ceylon." An Opposition member, himself Sinhala speaking, predicted that if the government did not change its mind and insisted on the Act being passed, "two torn little bleeding states might yet arise out of one little state".*



***Fig. 12** – Gun-carrying Tamil militant – a symbol of the civil war in Sri Lanka*

*For several decades now, a civil war has raged in Sri Lanka, whose roots lie in the imposition of the Sinhala language on the Tamil-speaking minority. And another South Asian country, Pakistan, was divided into two when the Bengali speakers of the east felt that their language was being suppressed. By contrast, India has managed to survive as a single nation, in part because the many regional languages were given freedom to flourish. Had Hindi been imposed on South India, in the way that Urdu was imposed on East Pakistan or Sinhala on northern Sri Lanka, India too might have seen civil war and fragmentation. Contrary to the fears of Jawahalal Nehru and Sardar Patel, linguistic states have not threatened the unity of India. Rather, they have deepened this unity. Once the fear of one's language being suppressed has gone, the different linguistic groups have been content to live as part of the larger nation called India.*

## Let's imagine

You are witness to an argument between an adivasi and a person who is opposed to the reservation of seats and jobs. What might be the arguments you heard each of them put forward? Act out the conversation.

## Let's recall

1. Name three problems that the newly independent nation of India faced.
2. What was the role of the Planning Commission?
3. Fill in the blanks:

   (a) Subjects that were placed on the Union List were _________, _________ and _________.

   (b) Subjects on the Concurrent List were _________ and _________.

www.schools360.in

## వేరేచోట

### శ్రీలంకలో ఏమి జరిగిందంటే?

1956లో భారతదేశంలో భాషా ప్రాతిపదికన రాష్ట్రాల పునర్వ్యవస్థీకరణ జరిగింది. శ్రీలంక పార్లమెంటు (అప్పటి సిలోన్) సింహళ భాషను దేశంలోని ఏకైక అధికారిక భాషగా గుర్తిస్తూ ఒక చట్టాన్ని ప్రవేశపెట్టింది. ఈ చట్టం ప్రకారం ప్రభుత్వ పాఠశాలల్లో, కళాశాలల్లో, పబ్లిక్ పరీక్షల్లో, న్యాయస్థానాల్లో సింహళం అధికార భాష అయింది. ఈ చట్టాన్ని ద్వీపం ఉత్తర ప్రాంతంలో నివసించే తమిళం మాట్లాడే మైనారిటీ ప్రజలు వ్యతిరేకించారు. "మీరు మా భాషను తిరస్కరిస్తున్నారు అంటే.., మాకు అన్నీ తిరస్కరించినట్లే" అని ఒక తమిళ పార్లమెంటు సభ్యుడు ఆవేదన వ్యక్తం చేశారు. "వారు శ్రీలంక విభజనను కోరుకుంటున్నారు, భయపడకండి విభజించిన శ్రీలంకను మీరు పొందుతారని నేను హామీ ఇస్తున్నాను." అని మరొకరు హెచ్చరించారు. సింహళం ప్రతిపక్ష సభ్యుడు ఒకరు "ప్రభుత్వం తన మనసు మార్చుకోకుండా భాషా చట్టాన్ని అమలుచేస్తే ఈ చిన్న దేశం రక్త సిక్తమైన రెండు దేశాలు కావచ్చు" అని భవిష్యత్తును అంచనా వేశాడు.



**చిత్రం 12** – శ్రీలంకలో జరిగిన అంతర్యుద్ధంలో తుపాకీతో ఉన్న తమిళ ఉగ్రవాది

సింహళ భాషను తమిళం మాట్లాడే మైనారిటీలపై బలవంతంగా రుద్దడం వలన అనేక దశాబ్దాల పాటు శ్రీలంకలో అంతర్యుద్ధం చెలరేగింది. దీని మూలాలు తమిళం మాట్లాడే మైనారిటీలపై సింహళ భాషను తప్పనిసరి చేయడంలో ఉన్నాయి. బెంగాలీ మాట్లాడే తూర్పు ప్రాంత ప్రజలు తమ భాష అణచివేయబడుతోందని భావించినప్పుడు దక్షిణాసియా దేశమైన పాకిస్తాన్ కూడా రెండుగా విభజించబడింది. వీటన్నటికీ భిన్నంగా, భారత్ ఒకే దేశంగా మనుగడ సాగించగలిగింది, ఎందుకంటే మన దేశంలో అనేక ప్రాంతీయ భాషలకు స్వేచ్ఛ ఇవ్వబడింది. తూర్పు పాకిస్తాన్‌పై ఉర్దూ లేదా ఉత్తర శ్రీలంకపై సింహళం విధించిన విధంగా దక్షిణ భారతదేశంపై హిందీని బలవంతం చేసి ఉంటే భారతదేశం కూడా అంతర్యుద్ధం లేదా విచ్ఛిన్నతను ఎదుర్కోవలసి ఉండేది. నెహ్రూ, పటేల్ భయపడినట్లు భాషాప్రయుక్త రాష్ట్రాలు జాతీయ సమైక్యతకు ముప్పు కలిగించక మరింత బలపరిచాయి. భారతదేశం వంటి పెద్ద దేశంలో ఒక భాష అణచివేయబడుతుందనే భయంలేక పోతే, వివిధ భాషలు మాట్లాడే వారు సంతోషంగా, సమైక్యంగా జీవిస్తారు.

www.schools360.in

### ఊహించుకుందాం

విద్య, ఉద్యోగాలలో రిజర్వేషన్లను వ్యతిరేకిస్తున్న ఒక వ్యక్తికి, ఒక ఆదివాసీకి మధ్య జరిగిన వాగ్వాదానికి మీరు సాక్షిగా ఊహించుకోండి. వారి మధ్య జరిగిన వాదనలు ఏమై ఉంటాయి? వారి వాదోపవాదాలకు అనుగుణంగా నటించండి.

### గుర్తు చేసుకుందాం

1. స్వతంత్ర భారతదేశం ఎదుర్కొన్న మూడు సమస్యలను పేర్కొనండి.
2. ప్రణాళికా సంఘం పాత్ర ఏమిటి?
3. ఖాళీలను పూరించండి:

   (ఎ) కేంద్ర జాబితాలోని అంశాలు __________ , __________ మరియు __________.

   (బి) ఉమ్మడి జాబితాలోని అంశాలు __________, __________.

(c) Economic planning by which both the state and the private sector played a role in development was called a _________ _________ model.

(d) The death of _________ sparked off such violent protests that the government was forced to give in to the demand for the linguistic state of Andhra.

4. State whether true or false:

(a) At independence, the majority of Indians lived in villages.

(b) The Constituent Assembly was made up of members of the Congress party.

(c) In the first national election, only men were allowed to vote.

(d) The Second Five Year Plan focused on the development of heavy industry.

## Let's discuss

5. What did Dr Ambedkar mean when he said that "In politics we will have equality, and in social and economic life we will have inequality"?

6. After Independence, why was there a reluctance to divide the country on linguistic lines?

7. Give one reason why English continued to be used in India after Independence.

8. How was the economic development of India visualised in the early decades after Independence?

## Let's do

9. Who was Mira Behn? Find out more about her life and her ideas.

10. Find out more about the language divisions in Pakistan that led to the creation of the new nation of Bangladesh. How did Bangladesh achieve independence from Pakistan?

www.schools360.in

(సి) అభివృద్ధిలో ప్రభుత్వ, ప్రైవేటు రంగాలు కలిసి ఉండే ఆర్థిక విధానాన్ని __________, __________ అంటారు.

(డి) __________ మరణంతో ఆంధ్రాలో నిరసనలు హింసాత్మకంగా మారి, భాషాప్రయుక్త రాష్ట్ర కోరికను కేంద్రం బలవంతంగా అంగీకరించవలసి వచ్చింది.

4. కింద ఇవ్వబడిన వాక్యాలు సత్యమో / అసత్యమో గుర్తించండి:

(ఎ) స్వాతంత్ర్యం వచ్చినప్పుడు ఎక్కువ మంది భారతీయులు గ్రామాలలో నివసించేవారు.

(బి) కాంగ్రెస్ పార్టీ సభ్యులతో రాజ్యాంగ సభ ఏర్పడింది.

(సి) మొదటి సాధారణ ఎన్నికలలో ఓటు వేయడానికి పురుషులను మాత్రమే అనుమతించారు.

(డి) రెండవ పంచవర్ష ప్రణాళిక భారీ పరిశ్రమల అభివృద్ధిపై దృష్టి సారించింది.

## చర్చిద్దాం

5. "రాజకీయాల్లో సమానత్వం ఉంటుంది, కానీ సామాజిక, ఆర్థిక అంశాల్లో అసమానత్వం ఉంటుంది." అని చెప్పిన డాక్టర్ అంబేద్కర్ మాటల్లోని అర్థం ఏమిటి?

6. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత భాషా ప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటులో అయిష్టత ఉండేది. ఎందుకు?

7. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత కూడా భారతదేశంలో ఆంగ్ల భాషను కొనసాగించడానికి గల ఒక కారణాన్ని తెలపండి.

8. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత తొలి దశాబ్దాలలో భారతదేశ ఆర్థికాభివృద్ధి ఎలా ఉండాలని భావించారో తెలపండి.

## ఇది చేద్దాం

9. మీరా బెహెన్ ఎవరు? ఆమె జీవితం, ఆదర్శాల గురించి మరింత తెలుసుకోండి.

10. పాకిస్తాన్‌లోని భాషా విభజనల వల్ల బంగ్లాదేశ్ ఏర్పాటుకు దారితీసిన పరిస్థితుల గురించి మరింత తెలుసుకోండి. బంగ్లాదేశ్ పాకిస్తాన్ నుండి ఎలా స్వాతంత్ర్యాన్ని సాధించింది?

www.schools360.in

## Notes

www.schools360.in

# Notes

www.schools360.in

# FUNDAMENTAL DUTIES

**Fundamental duties: It shall be the duty of every citizen of India-**

(a) to abide by the Constitution and respect its ideals and institutions, the National Flag and the National Anthem;

(b) to cherish and follow the noble ideals which inspired our national struggle for freedom;

(c) to uphold and protect the sovereignty, unity and integrity of India;

(d) to defend the country and render national service when called upon to do so;

(e) to promote harmony and the spirit of common brotherhood amongst all the people of India transcending religious, linguistic and regional or sectional diversities; to renounce practices derogatory to the dignity of women;

(f) to value and preserve the rich heritage of our composite culture;

(g) to protect and improve the natural environment including forests, lakes, rivers and wild life, and to have compassion for living creatures;

(h) to develop the scientific temper, humanism and the spirit of inquiry and reform;

(i) to safeguard public property and to abjure violence.

(j) to strive towards excellence in all spheres of individual and collective activity so that the nation constantly rises to higher levels of endeavour and achievement;

(k) who is a parent or guardian, to provide opportunities for education to his child or, as the case may be ward between the age of six and fourteen years;

## Right of Children to Free and Compulsory Education (RTE) Act, 2009

The RTE Act provides for the right of children to free and Compulsory Education to every child in the age group of 6 – 14 years which came into force from 1st April 2010 in Andhra Pradesh.

**Important provisions of RTE Act**

- Ensure availability of schools within the reach of the children. • Improve School infrastructure facilities.
- Enroll children in the class appropriate to his / her age.
- Children have a right to receive special training in order to be at par with other children.
- Providing appropriate facilities for the education of children with special needs on par with other children.
- No child shall be liable to pay any kind of fee or charges or expenses which may prevent him or her from pursuing and completing the elementary education. No test for admitting the children in schools.
- No removal of name and repetition of the child in the same class.
- No child admitted in a school shall be held back in any class or expel from school till the completion of elementary education. • No child shall be subjected to physical punishment or mental harassment.
- Admission shall not be denied or delayed on the ground that the transfer and other certificates have not been provided on time. • Eligible candidates alone shall be appointed as teachers.
- The teaching learning process and evaluation procedures shall promote achievement of appropriate competencies.
- No board examinations shall be conducted to the children till the completion of elementary education.
- Children can continue in the schools even after 14 years until completion of elementary education.
- No discrimination and related practices towards children belonging to backward and marginalized communities.
- The curriculum and evaluation procedures must be in conformity with the values enshrined in the constitution and make the child free of fear and anxiety and help the child to express views freely.

www.schools360.in